౮

# ఆంధ్రమహాభారతము

## సుబోధిత మహాద్రణములు

చతుర్థసంపుటము

పీఠిక - ద్రోణపర్వములు

294.5923
AND

భారత ప్రభుత్వ - ఆంధ్ర ప్రభుత్వముల
సహకారముతో ముద్రితము
1970

CI

# ANDHRA MAHABHARATAMU

*(Bhishma - Drona Parvas)*

**Vol. IV**

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No
10247

*Critically edited by*

Prof. D. Venkatavadhani
Prof. B. Rama Raju
Dr. P. Durgaiah
Dr. P. Madhava Sarma
Dr. M. Kulasekhara Rao
Sri C. Rangacharyulu
Dr. B. V. Kutumba Rao
Dr. K. V. Ramakoti Sastry
Dr. K. Suprasanna Charya
Dr. M. Ranga Rao
Prof. K. Lakshmi Ranjanam

**TELUGU DEPARTMENT**
**Osmania University**
**Hyderabad (India)**
**1970**

111

**First Edition**
**Copies 2000**
**Price Rs. 15/- (Rupees Fifteen only)**

294.5923
AND

***All rights Reserved***

**Printed at Andhra Writers' Co-operative Society Limited, Printing Press; 5-1-655, Troop Bazar, Hyderabad - 1, A. P.**

AOUA102B141

# ఆంధ్ర మహాభారతము

## సంశోధిత ముద్రణము

### చతుర్థ సంపుటము

### భీష్మ - ద్రోణ పర్వములు

# ఆంధ్ర మహాభారతము

## సంశోధిత ముద్రణము

కార్యవర్గ సంపాదకులు

ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం (అధ్యక్షులు)

ఆచార్య దివాకర్ల వేంకటావధాని

సలహా సంఘము

శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ

శ్రీ వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి

శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి

భారత ప్రభుత్వ - ఆంధ్ర ప్రభుత్వముల
ధనసహాయముతో ముద్రితము
1970

VI

# ఆంధ్ర మహాభారతము

## సంశోధిత ముద్రణము

సంపాదకవర్గము

ఆచార్య దివాకర్ల వేంకటావధాని
ఆచార్య బిరుదురాజు రామరాజు
డాక్టరు పల్లా దుర్గయ్య
డాక్టరు పాటిబండ మాధవశర్మ
డాక్టరు మడుపు కులశేఖరరావు
శ్రీ చెలమచెర్ల రంగాచార్యులు
డాక్టరు బొడ్డపాటి కుటుంబరావు
డాక్టరు కేతవరపు వేంకట రామకోటిశాస్త్రి
డాక్టరు కోవెల సుప్రసన్నాచారి
డాక్టరు మాదిరాజు రంగారావు
ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం



తెలుగు శాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయము
హైదరాబాదు
1970


V1/

ప్రథమ ముద్రణము.
ప్రతులు, 2000.
వెల. రూ. 15/– (పదిహేను రూపాయలు).

పర్వస్థామ్యములు

ఉస్మానియా విశ్వవిద్యాలయము వారివి

ఆంధ్రరచయితల సహకారసంఘ ముద్రణాలయము
5–1–655లో, ట్రూపు బజారు. హైదరాబాదు - 1.
1970

VVI

## RASHTRAPATI'S BLESSINGS

I am delighted to go through the Volumes of Andhra Mahabharata edited by Professor K. Lakshmi-Ranjanam and other scholars. I wish this great work by these estimable persons and scholars every success.

*(Sd.)* V. V. GIRI

Rashtrapati Nilayam
Bolarum (A. P.)
*9–10–1969.*

కి మస్థిమాలాం కిము కౌస్తుభం వా
పరిష్కృియాయాం బహుమన్యసేత్వమ్
కిం కాలకూటః కిము వా యశోదా
స్తన్యం తవ స్వాదు వదప్రభోమే

4–1–11

ప్రాంశుఁ బయోదనీలతనుభాసితు నుజ్జ్వలదండధారుఁ బిం
గాంశు జటాచ్ఛటాభరణు నాగమపుంజ పదార్థతత్త్వ ని
స్సంశయకారుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశవందితు సాత్యవతేయుఁ గొల్చెదన్.

6–1–71.

# FOREWORD

The publication of Volumes 3 and 4 of the Critical Edition of Andhra Mahabharata, in quick succession, is an achievement, which the Editorial Board can be proud of. Volume 3 consists of Virata and Udyoga parvas and Volume 4 consists of Bhishma and Drona Parvas. As scholars are aware the entire Telugu Mahabharata from Virata parva is the work of poet Tikkana Somayaji who rendered it in Telugu from the Original Sanskrit. The poet has succeeded in preserving the Original beauty so well that even scholars find it difficult to imagine that the work is a translation. Tikkana is, therefore, rightly acclaimed as one of the greatest of Telugu poets.

It is hardly necessary for me to re-iterate that the Mahabharata is among the world's greatest epics. It is not only a Poetical record of great deeds but a treasure of knowledge and wisdom revealing a great philosophical and psychological insight into human nature. It upholds the great moral and ethical values that should guide human conduct, which are of relevance even in the contemporary world. The book is, therefore, worthy of study not merely because it is a master-piece of poetry but because it is also a source of inspiration and even solace in life's struggle.

These two volumes like the earlier ones are based on a critical study of a large number of palm-leaf manuscripts, collected from different parts of the State and edited by a team of competent scholars in Telugu, I again thank the Government of India and the Government of Andhra Pradesh for providing the necessary financial assistance to enable the Publication of this great work and it is my hope that the aid will continue till the entire work is published as planned. The progress made so far would, I have no doubt, convince the Governments of the quality of the work. I am also deeply grateful to the authorities for having given me the privilege

of writing the foreword for these two volumes even though my own connection with the University is now remote.

I take this opportunity to congratulate the Editors and their colleagues for an excellent collaborative performance. I get vicarious satisfaction from the success of this project, as it was initiated in my time, though the credit for convincing me and the Syndicate of the Osmania University of the worthwhileness of the project should go to Prof. K. Lakshmi Ranjanam whose persistent advocacy overcame our doubts about the feasibility of so vast a project as this. When completed it will be more than a critical edition of Andhra Mahabharata but will, I am confident, be a Definitive Edition.

*D. S. REDDI*
13—11—1970

# విషయసూచిక

## భీష్మపర్వము - ప్రథమాశ్వాసము


| విషయము. | | పుట. |
|---|---|---|
| ధృతరాష్ట్రునికడకు వేదవ్యాసుండు వచ్చుట | 6-2-1 | 1 |
| సంజయుఁడు ధృతరాష్ట్రునకు భూపరిమాణంబు సెప్పుట | 6-5-9 | 4 |
| సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతవర్షంబునం గలవిశేషంబులు సెప్పుట | 6-10-1 | 7 |
| ధృతరాష్ట్రుఁడు భీష్మమరణంబు విని విలపించుట | 6-14-1 | 10 |
| సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతయుద్ధంబు సెప్పఁ బూనుట | 6-16-7 | 16 |
| భీష్ముఁడు నిజయోధులకెల్ల నుత్సాహంబుగాఁ దెగువ సెప్పుట | 6-17-7 | 19 |
| పాండవయోధులు యుద్ధంబునకు వెడలుట | ... | 20 |
| ధర్మజునకు నర్జునుఁ డుత్సాహంబు గలిగించుట | 6-1-93 | 25 |
| ధర్మరాజు పాదచారియై భీష్మునియొద్దకుఁ బోవుట | 6-41-6 | 30 |
| ధర్మరాజు గురుకృపశల్యులచేత యుద్ధమున కనుజ్ఞాతుం డగుట | 6-41-43 | 32 |
| అర్జునుఁడు స్వజనసంహారంబునకు శంకించి మోహావిష్టుం డగుట | 6-23-30 | 36 |
| శ్రీకృష్ణుఁ డర్జునునకుఁ ద త్త్వజ్ఞానోపదేశంబు సేయుట | 6-24-19 | 39 |
| అర్జునుఁడు శ్రీకృష్ణునివిశ్వరూపంబు గనుంగొని స్తుతించుట | 6-33-5 | 41 |
| భీష్ముని ప్రథమదివసయుద్ధము | 6-42-1 | 45 |
| భీష్ముఁడు దుర్యోధనప్రేరితుం డై పాండవవీరుల నొప్పించుట | 6-45-1 | 53 |


## భీష్మపర్వము - ద్వితీయాశ్వాసము


| | | |
|---|---|---|
| ధర్మజుఁడు గోపాలదేవుపాలికిం జనుట | 6-46-1 | 59 |
| భీష్ముని ద్వితీయదివసయుద్ధక్రమము | 6-47-1 | 64 |
| అర్జునుఁడు భీష్మునిమీఁదికి రథంబు దోలించి విజృంభించుట | 6-48-2 | 66 |
| ధృష్టద్యుమ్న ద్రోణాచార్యులయుద్ధము | 6-49-1 | 70 |
| భీమసేనునిచేత భానుమంతుండు చచ్చుట | 6-50-30 | 73 |
| భీష్మునితృతీయదివసయుద్ధము | 6-52-1 | 80 |
| దుర్యోధనుఁడు భీమునితో యుద్ధముసేసి మూర్ఛిల్లుట | 6-54-15 | 84 |
| అర్జునుఁడు శ్రీకృష్ణప్రేరితుఁడై భీష్మునిపైఁ గవియుట | 6-55-40 | 91 |
| శ్రీకృష్ణుఁడు చక్రంబు ధరించి భీష్మునిమీఁది కురుకుట | 6-55-84 | 94 |

| విషయము | | పుట |
|---|---|---|
| భీష్ముని చతుర్థదివసయుద్ధము | 6-56-1 | 97 |
| శల్యనందనుఁడు ధృష్టద్యుమ్ననితో యుద్ధంబుసేసి చచ్చుట | 6-57-25 | 101 |
| దుర్యోధనుఁడు భీముని మార్కొని మూర్ఛఁ బొందించుట | 6-60-7 | 108 |
| ఘటోత్కచుండు మాయాబలంబున గౌరవసేనపై విజృంభించుట | 6-68-40 | 111 |
| భీష్ముని పంచమదివసయుద్ధక్రమము | 6-65-1 | 117 |
| ద్రోణుండు దుర్యోధనప్రేరితుండై పాండవసైన్యంబుపైఁ గవియుట | 6-65-21 | 119 |
| అభిమన్యుశతృణకుమారులయుద్ధము | 6-69-30 | 126 |
| భీష్ముని షష్ఠదివసయుద్ధక్రమము | 6-71-1 | 130 |
| ధృష్టద్యుమ్నుఁడు భీమసేనునకుఁ దోడ్పడుట | 6-73-31 | 135 |
| ధృష్టద్యుమ్నుఁడు ద్రోణునితో యుద్ధముసేయుట | 6-73-67 | 138 |

## భీష్మపర్వము - తృతీయాశ్వాసము

| | | |
|---|---|---|
| భీష్మగాంధారేయులసంవాదము | 6-76-3 | 145 |
| భీష్ముని సప్తమదివసయుద్ధక్రమము | 6-77-11 | 146 |
| ధృష్టద్యుమ్ననిచే దుర్యోధనుఁడు విరథుఁడై పోవుట | 6-78-44 | 149 |
| చేకితాన కృపాచార్యుల ద్వంద్వయుద్ధము | 6-80-20 | 153 |
| భీష్ముని యష్టమదివసయుద్ధక్రమము | 6-83-1 | 159 |
| సునాభుఁడు మొదలగుకురుకుమారులు భీమునిచేఁ జచ్చుట | 6-84-12 | 160 |
| అలంబుసునిచేత నిరావంతుఁడు మృతుం డగుట | 6-86-48 | 164 |
| ఘటోత్కచుఁడు ద్రోణాచార్యప్రభృతులతో యుద్ధంబుసేయుట | 6-88-25 | 168 |
| అర్జునుఁ డిరావంతునిచచ్చుట భీమునిచే విని దుఃఖించుట | 6-92-1 | 174 |
| భీష్ముని నవమదివసయుద్ధము | 6-95-1 | 180 |
| అలంబుసుఁడు దుర్యోధనప్రేరితుఁడై యభిమన్యుపైఁ గవియుట | 6-96-24 | 183 |
| అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధముసేయుట | 6-98-4 | 186 |
| దుర్యోధనుఁడు శకునిదుశ్శాసనుల భీష్మునకు సహాయంబుగాఁ బంపుట | 6-101-1 | 190 |
| శ్రీకృష్ణుఁడు రథంబు డిగి భీష్మునిపైకిఁ బోవుట | 6-102-52 | 196 |
| ధర్మరాజు రహస్యప్రకారంబున భీష్మునియొద్దకుఁ బోవుట | 6-103-50 | 202 |
| భీష్మునిదశమదివసయుద్ధానుక్రమము | 6-104-2 | 207 |
| అర్జునుఁడు శిఖండికి బ్రోత్సాహంబు గలిగించి భీష్మునిపైఁ గవియించుట | 6-104-51 | 210 |
| ద్రోణాచార్యులశ్వత్థామను భీష్మునకు సహాయంబుగాఁ బంపుట | 6-108-1 | 214 |
| విరటుతమ్ముఁ డగుశతానీకుండు భీష్మునిచేఁ జచ్చుట | 6-113-24 | 222 |

| విషయము | | పుట |
|---|---|---|
| భీష్ముఁడు శరతల్పముఁ డగుట | 6-114-80 | 226 |
| కర్ణుఁడు భీష్మునియొద్దకుఁ బోయి వినతుం డగుట | 6-117-1 | 232 |

## ద్రోణపర్వము - ప్రథమాశ్వాసము

| | | |
|---|---|---|
| సంజయుఁడు యుద్ధభూమికిఁ బోయి మరలివచ్చి యందలివృత్తాంతంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట | 7-1-5 | 239 |
| ద్రోణాచార్యులకు సర్వసేనాధిపత్యంబు నిర్ణయించుట | 7-5-8 | 250 |
| ద్రోణాచార్యునిమరణంబు విని ధృతరాష్ట్రుండు పరితపించుట | 7-8-1 | 254 |
| ద్రోణుఁడు దుర్యోధనునకు ధర్మరాజుం బట్టియిచ్చునట్లు వరం బిచ్చుట | 7-11-1 | 289 |
| అర్జునుఁడు ధర్మరాజుతో ద్రోణునిప్రతిజ్ఞకు వెఱవకుండునట్లు సెప్పుట | 7-12-7 | 262 |
| ద్రోణుఁడు పాండవసైన్యంబుపైఁ రేఁగి దివ్యాస్త్రంబులఁ బన్నిరూపుట | 7-13-1 | 268 |
| భీమసేనశల్యులగదాయుద్ధము | 7-14-4 | 276 |
| ద్రోణాచార్యులు ధర్మరాజుతో యుద్ధంబుసేయుట | 7-15-19 | 280 |
| ద్రోణాచార్యులరెండవనాఁటియుద్ధము | 7-16-3 | 284 |
| అర్జునుఁడు ధర్మరాజుచేఁ ననుజ్ఞాతుండై సంశప్తకులపైఁ బోవుట | 7-16-44 | 287 |
| సంశప్తకు లందఱు నొక్కఁ బెట్ట యర్జునురథంబుపైఁ బడుట | 7-18-20 | 292 |
| ద్రోణాచార్యునిచేత సత్యజిత్తు సచ్చుట | 7-20-1 | 297 |
| ద్రోణాచార్యునిచేత సూర్యదత్తుఁడు సచ్చుట | 7-20-20 | 299 |
| భగదత్తుఁడు సుప్రతీకముఁ బఱపి పాండవసైన్యంబులం గలంచుట | 7-25-19 | 304 |
| అర్జునుఁడు భగదత్తునిదెస రథంబు దోలు మని కృష్ణునితోఁ జెప్పుట | 7-26-1 | 308 |
| భగదత్తుండు సుప్రతీకంబుతోడ నర్జునుచేఁ జచ్చుట | 7-28-40 | 313 |
| కర్ణార్జునులయుద్ధము | 7-31-49-50 | 318 |

## ద్రోణపర్వము - ద్వితీయాశ్వాసము

| | | |
|---|---|---|
| ద్రోణునిమూఁడవనాఁటియుద్ధము | 7-32-25 | 323 |
| అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించుకొని చొచ్చుట | 7-35-12 | 326 |
| దుర్యోధనప్రభృతిమహారథికు లందఱు నొక్కుమ్మడి నభిమన్యునిపైఁ గవియుట | 7-36-22 | 329 |
| దుశ్శాసనుఁ డభిమన్యునితోడం బోరి పాఱిపోవుట | 7-38-26 | 333 |
| పద్మవ్యూహ ము సొచ్చుపాండవులకు సైంధవుం డడ్డపడుట | 7-41-3 | 336 |
| వృషసేనుం డభిమన్యుం దాఁకి మూర్ఛితుండగుట | 7-43-5 | 338 |

| విషయము | | పుట |
|---|---|---|
| దుర్యోధనపుత్రుం డగులక్ష్మణకుమారుం డభిమన్యునిచేఁ జచ్చుట | 7-45-8 | 342 |
| కర్ణుఁడు మొదలగు యోధులు వంచనచే నభిమన్యుని విరథుఁ జేయుట | 7-47-31 | 346 |
| అభిమన్యుదుశ్శాసనసుతు లిరువురుఁ జచ్చుట | 7-48-8 | 349 |
| అభిమన్యునిమరణమునకు ధర్మరాజు దుఃఖించుట | 7-49-1 | 352 |
| నారదుఁ డకంపనునకు మృత్యుదేవతాప్రభావం బెఱింగించుట | 1-8-67 | 357 |
| వేదవ్యాసమునీంద్రుడు ధర్మరాజునకు సువర్ణష్ఠీవిచరిత్రంబు | 1-8-300 | 364 |
| షోడశరాజచరిత్రము | 1-8-360 | 366 |
| అర్జునుఁడు శిబిరంబునకు వచ్చునెడ దుర్నిమిత్తంబులం గని కృష్ణునితోఁ జెప్పుట | 7-50-1 | 374 |
| అర్జునుఁడు ధర్మరాజు నభిమన్యుండు చచ్చినవిధంబు నడుగుట | 7-50-45 | 378 |
| ధర్మ రా జర్జునుని కభిమన్యుండు చచ్చినవిధంబు చెప్పుట | 7-51-1 | 383 |
| అర్జునుని ప్రతిజ్ఞ విని సైంధవుఁడు భయపడి దుర్యోధనునితోఁ జెప్పికొనుట | 7-52-1 | 387 |
| అర్జునుడు కృష్ణునితోఁ దనప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులు చెప్పుట | 7-53-31 | 391 |
| శ్రీకృష్ణుఁడు పుత్రశోకాతుర యైనసుభద్ర నూఱడించుట | 7-54-11 | 394 |
| శ్రీకృష్ణుఁడు దారుకుతో నర్జునప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులు గొన్ని చెప్పుట | 7-56-27 | 400 |
| కృష్ణార్జునులు స్వప్నమందుఁ గైలాసంబునకుఁ బోవుట | 7-57-24 | 408 |


## ద్రోణపర్వము - తృతీయాశ్వాసము


| | | |
|---|---|---|
| అర్జునుఁడు నిజస్వప్నవృత్తంబు ధర్మరాజాదులతోఁ జెప్పుట | 7-58-1 | 409 |
| అర్జునుఁడు సాత్యకిని ధర్మరాజురక్షణంబునకు నియోగించుట | 7-60-27 | 414 |
| ద్రోణుని నాల్గవనాటి యుద్ధము | 7-63-28 | 417 |
| అర్జునుఁడు ద్రోణునిచే ననుజ్ఞాతుండై మొగ్గరంబు సొచ్చుట | 7-66-1 | 423 |
| అర్జునుఁడు ద్రోణాచార్యుల నతిక్రమించి గురుసైన్యంబు సొచ్చుట | 7-66-30 | 426 |
| అర్జునుఁడు శ్రుతాయుధప్రముఖమహారథికులం జంపుట | 7-67-36 | 420 |
| దుర్యోధనుఁడు ద్రోణుని దూఱనాడుట | 7-69-1 | 434 |
| ధృష్టద్యుమ్న ద్రోణాచార్యులయుద్ధము | 7-72-22 | 439 |

| విషయము | | పుట |
|---|---|---|
| విందానువిందు లర్జునుచేత మృతింబొందుట | 7-74-17 | 443 |
| అర్జునుఁడు దివ్యాస్త్రముల ధరఁ బగిల్చికొల నుత్పాదించుట | 7-74-32 | 447 |
| కవచధారణంబున దుర్యోధనుం డర్జునుతోఁ దలపడుట | 7-76-37 | 451 |
| దుర్యోధనుఁ డర్జునుం దలపడి యధిక్షేపించుట | 7-77-35 | 454 |
| వృషసేనుండు లోనగునెనమండ్రు రథికులొక్క పెట్ట యర్జునుపైఁ గవియుట | 7-79-1 | 459 |
| ధర్మరాజు ద్రోణునితో యుద్ధముచేసి యోడిపోవుట | 7-81-18 | 465 |
| అలంబుసుఁడు ఘటోత్కచునితో యుద్ధముసేసి చచ్చుట | 7-84-1 | 470 |
| ధర్మరాజు సాత్యకి నర్జునునకుఁ దోడ్పడఁ బొమ్మని ప్రార్థించుట | 7-85-41 | 475 |
| సాత్యకి ధర్మరాజు వేడినచొప్పున నర్జునుకడకుఁ బోవ సమ్మతించుట | 7-86-1 | 480 |
| **ద్రోణపర్వము – చతుర్థాశ్వాసము** | | |
| సాత్యకి మొగ్గరంబు సొరం దొడంగుట | 7-89-38 | 484 |
| జలసంధుం డనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట | 7-91-24 | 490 |
| సుదర్శనుం డనురాజు సాత్యకితో యుద్ధంబుసేసి చచ్చుట | 7-94-6 | 495 |
| దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధము సేసి పాటిపోవుట | 7-97-29 | 499 |
| దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడుట | 7-99-28 | 503 |
| ధర్మరాజు భీముని నర్జునునకుఁ దోడ్పడఁ బుచ్చుట | 7-102-4 | 507 |
| భీముఁడు ద్రోణాదిరథికుల నతిక్రమించి యర్జునుఁ జేరఁబోవుట | 7-102-88 | 512 |
| దుర్యోధనుఁడు ద్రోణుని దూఱనాడుట | 7-105-1 | 514 |
| భీమసేనుచేత శత్రుంజయాదికురుకుమారులు చచ్చుట | 7-112-30 | 525 |
| కర్ణుండు భీమసేను నవమానించి నీచోక్తులు పలుకుట | 7-114-69 | 529 |
| భూరిశ్రవుఁడు సాత్యకితో యుద్ధంబుసేసి మడియుట | 7-117-1 | 532 |
| సంజయుఁడు ధృతరాష్ట్రునకు సాత్యకిపరాభవకారణంబు చెప్పుట | 7-119-1 | 537 |
| కర్ణుడు సాత్యకితో యుద్ధంబుసేసి యోడిపోవుట | 7-120 | 539 |
| కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము | 7-120 | 543 |
| అర్జునుఁడు సైంధవునితలఁ దునుముట | 7-121-31 | 547 |
| **ద్రోణపర్వము – పంచమాశ్వాసము** | | |
| కృష్ణార్జునులు సల్లాపము లొనరించుచు ధర్మజుకడ కరుగుచుండుట | 7-122-1 | 552 |
| సైంధవుని సంహరించి కృష్ణార్జునులువచ్చి ధర్మరాజునకు నమస్కరించుట | 7-124-1 | 555 |

| విషయము | | పుట |
|---|---|---|
| ద్రోణుఁడు పాంచాలురఁ జంపక కవచంబు విడువ ననిప్రతిజ్ఞసేయుట | 7–126–32 | 560 |
| భీమసేనుఁడు దుర్మదదుష్కర్ణులం జంపుట | 7–130–22 | 566 |
| అంజనపర్వం డశ్వత్థామతో యుద్ధంబుసేసి చచ్చుట | 7–131–44 | 569 |
| భీమసేనునిచేత బాహికుఁడు చచ్చుట | 7–132–8 | 573 |
| కృపాచార్యుండు కర్ణునుపాలంభించుట | 7–133–12 | 576 |
| సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట | 7–136–12 | 582 |
| పాండవకౌరవవీరులద్వంద్వయుద్ధము | 7–139–22 | 586 |
| కర్ణుఁడు సహదేవుని వింటికోపునం బొడుచుచు నవమానించుట | 7–141–12 | 589 |
| కర్ణదుర్యోధనులు దురాలోచనచేసి సాత్యకిం దలపడుట | 7–145–55 | 593 |
| అలంబుసుండు ఘటోత్కచునిచేతఁ జచ్చుట | 7–149–15 | 597 |
| అలాయుధాసురుఁడు ఘటోత్కచునితో యుద్ధముచేసి చచ్చుట | 7–151–1 | 600 |
| కర్ణుఁ డింద్రదత్తంబైనశక్తిచేత ఘటోత్కచునిం జంపుట | 7–154–5 | 605 |
| కృష్ణుండు ఘటోత్కచుండు పడఁ దాను సంతసించుటకు నిమిత్తం – బర్జునుతోఁ జెప్పుట | 7–155–11 | 607 |
| విరాటద్రుపదులు ద్రోణునిచేతఁ జచ్చుట | 7–161–34 | 616 |
| ద్రోణార్జునులద్వంద్వయుద్ధము | 7–163–20 | 618 |
| ధర్మజుఁడు ద్రోణునితో నశ్వత్థామచచ్చెనని యేనుఁగునెపంబునఁ జెప్పుట | 7–164–105 | 623 |
| ధృష్టద్యుమ్నుఁడు మృతుండైన ద్రోణునికంఠంబుఁ దునుముట | 7–165–47 | 626 |
| అశ్వత్థామపూర్వవలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట | 7–166–43 | 630 |
| ద్రోణుపరిభవంబునకుఁ గోపించి సాత్యకి ధృష్టద్యుమ్ననాజ్ఞాపించుట | 7–169–8 | 634 |
| నారాయణాస్త్రపీడితుం డగుభీముఁ గృష్ణార్జునులు రథంబు డిగ్గఁ జేయుట | 7–171–12 | 639 |
| అశ్వత్థామకు వ్యాసుఁడు కృష్ణార్జునులమహిమ చెప్పుట | 7–172–43 | 643 |
| వేదవ్యాసమునీంద్రుఁ డర్జునునకుఁ బరమేశ్వరమహిమ చెప్పుట | 7–173–2 | 646 |


---

గమనిక :- 95 పుట, 161, చంపకమాల

పుట యవలీల నాకు ననుఁ బొల్లుగఁ జేయుట నీకుఁ బాడియే
కటకట నాపరాక్రమము గాసిగఁ జక్రముచేత నంటితే

ఈ రెండు పాదములను జేర్చి చదువుకొనవలెను

పంబులునుం గలిగి వీనివలన నానాముఖంబులు ధనధాన్యాది సంపదాగమం బులు సొంపు మిగిలి యుండు.

39. క. ఎడ నెడఁ బఱు పైఁ యొప్పెడి, యడవు లనేకములు వానియం దర్థము నే రెడువెరవులు పెక్కులు సొ,ప్పడి యుండు నయంబుతోడిబలిమి గలిగినన్.

40. వ. పాంచాల బర్బర వత్స మత్స్య మగధ మళయాళ కళింగ కుళింగ కురు కోంకణ చేంకణ త్రిగర్త సాముద్ర సాళ్వ శూరసేన సుదేష్ణ సుహ్మ కురు కరూశ కాశ కోసల యవన యుగంధ రాంధ్ర సింధు చేది చోళ పుళింద పుండ్ర పాండ్యాభీర సౌవీర సౌరాష్ట్ర మహారాష్ట్ర విదేహ విదర్భ ద్రవిళ దశార్ణ కర్ణాట గౌళాంగ వంగ వరాట లాట బాహ్లీక బహుదాన కిరాత కేతయాళ్మంత కాశ్మీర గాంధార కాంభోజ కేరళ మాళవ నేపాళ ఘూర్జర కుంత లావంతికానూపాది జనపదంబులు సమస్తవస్తుసంపత్సంపాదనంబు లయిన గుణవిశేషంబుల వెలసి పురుషార్థంబు లగు ధర్మార్థకామంబులకుం గారణంబు లై కమనీయంబు లగుచుండు.

41. క. వినికి గలిగి రక్షించుచు, ననువున దయతోడిపాడి నాయతు లెల్లం గొనుచు దగ నేలి పొగ డొం,దినరాజున కుర్వి గామధేనువు గాదే.

42. ఆ. వెరవు లావుఁ గలుగు నరనాథు లింతదే, శంబు గలదు [1]తమకుఁ జాలు ననరు దండ్రి బిడ్డ యన్నదమ్ముఁడు [2]నా కెత్తి, పోయి పోటులాడి పుడమిఁ గొండ్రు.

43. క. కావునఁ గౌరవపాండవు, లీవసుధకు నై పెనంగు నెగ్గే దైవం బేవంక [1]వ్రాలె వారిక, [2]పోవుం గా కిది నరేంద్ర పొగులకు మింకన్.

44. వ. అనిన విని యాంబికేయుండు సంజయుతో నీ వింక సంగరంబుఁ జూడం బొమ్మని సముచితంబుగ వీడుకొలిపినం బోయి భారతరణప్రకారం బను సంధించి యతండు కతిపయదినంబులకుం జనుదెంచి తగిన తెఱంగునం గాంచి.

---

42. 1. మనకు - శర. పెక్కు ప్రతులు. 2. ననకెత్తి - ఆ. ఔ. గ. జ. శ. శర. ష; నని కెత్తి - ఆ. ఈ. ద. న.

43. 1. వ్రాలు - డ. న; వ్రాసె - త. వ. 2. భూవర విను జయము గలుగు పొగులకు మింకన్ - కొన్ని ప్రతులు.

45. క. కొడుకులదెస నెవ్వగఁ జే,డ్పడి వందురి యున్న యానృపాలునడుగులం
బడి భీష్ముపాటు సెప్పుచు, నడలి [1]కరుణనాద మెసఁగ నాక్రందించెన్.

46. వ. అయ్యేడ్పుతో ని ట్లని విలాపంబు సేయు.

47. సీ. ఆత్మ[1]యోధు లకెల్ల నాధార మగునట్టి తనకు [2]నస్త్రంబు లాధార మయ్యెఁ
బరశు[3]రామునకు మే ల్సరియైనతనయందుఁ గలిగె భంగంబు శిఖండిచేత
జనపతి దను [4]నచ్చి మును జూద మొసఁ[5]రించెఁ దాను
[6]గయ్యంపుజూదమున నోడెఁ
దనయూర్పు [7]సెలుఁగునఁ దలఁకువై రులు వొంగ నొఱలుచు నేలకు
నొఱగె నేఁడు

ఆ. తీవ్రబాణజాలదీప్తులు [8]పరగించి, పాండుతనయ సైన్యబహుళతమము
లీలఁ బది[9]దినంబు లోలి [10]వినోదించి, యధిప భీష్మభానుఁ డస్తమించె.

48. క. పదివేవురు రాజులు దన, కెదిరి పొలిసి రాశిఖండి యేమిటివాఁ డై
తుదిఁ బోయి తన్ను నాఁటం,[1]గదియుచుఁ బొలియించెనియతిఁ గడవఁగ వశమే

49. తే. చాపవక్త్రుండు భల్లదంష్ట్రావితాన, ఘోరమూర్తి నారాచనఖుండు ఖడ్గ
జిహ్వికాభీషణుఁడు నరసింహమూర్తి, గాక కేవలనరుఁడె గంగాసుతుండు.

-: ధృతరాష్ట్రుఁడు భీష్మ మరణంబు విని విలపించుట :-

సం. 6-14-1

50. వ. అని సంజయుండు పలవించుపలుకులకుఁ జిత్తంబు [1]జిల్లనియొల్లంబోయి
మూర్ఛిల్లి కొండొకసేపునకు శిశిరవిధానంబుల నేద దేఱి ధృతరాష్ట్రుండు
గన్నీరు దొరంగ గద్గదకంఠుండై.

---

45. 1. మహానాద - ఉ. ఎ. ఒ. ఓ. చ. జ; కడున్నాద - ఆ. ఔ. క. న. వ. శ. శర. ష.

47. 1. యోధల - ఇ. ఈ. గ. ఘ. చ. ప. 2. శస్త్రంబు - ఏ. ఖ. ఘ. చ. 3. రాముని గెల్వ భరమైన - న (అర్థము సరిగా కుదురదు). 4. నమ్మి - ఖ. 5. రింప - చ; రించు - శ. 6. గయ్యంబు - జ. 7. సెలుగుల - కొన్ని ప్రతులు. 8. వలగించి - బ. శ. ష. 9. దినములు దోలి - ఆ. ఊ. ఒ. క. త. న. ల; దినంబు లోలై - ఐ. శ. ష. స. సూ. 10. విరియించి - ణ. శ. ష. స. సూ.

48. 1. గదియుడు - ఈ. గ. ద; గదిసిన - ప; గదిసియు - క; గదియగ - ఇ.

50. 1. ఝల్లని - పెక్కు ప్రతులు.

51. క. దేవాసురవరు లొక్కటి, యై వచ్చినఁ జిక్కువఱుచు నాహవమున నా
దేవవ్రతుఁడు శిఖండి శ, రావలిపా లయ్యె నేమి యనఁ గల దింకన్.

52. ఉ. అంచితతాలకేతుకిరణాళి మెఱుంగులు గాఁగ మ్రొగ్వి [1]మ్రో
యించుట గర్జచందముగ నేచి విరోధిదవానలంబు మా
యించు శితాస్త్రవర్షమున నిట్టిది భీష్మవఁహోభ్ర మె ట్లడం
గించెనొకో శిఖండి యనుకృత్రిమవాయువు [2]దాఁకి దైవమా.

53. తే. [1]పెరిఁగి పాండవాంబుధి వెల్లివిరిసినపుడు, నిలువనిమ్మగుదీవిగా నిన్నుఁదలఁచి
[2]యుండ నత్యంతతుచ్ఛశిఖండి [3]పల్వ, లాక్రమంబున మునిఁగితే యకట తండ్రి.

54. ఉ. వీరరసాంబు[1]పూరము ను విశ్రుతబాహు [2]మహోగ్రసత్త్వముం
జారుగదాధ్వజాచలవిశాలము నంబకజాలవీచికా
స్ఫారము నై నభీష్ముఁడనుసాగరముం గడవంగ నీఁదఁగా
నేరిమి యెట్లొకో [3]కలుగ నేర్చె శిఖండికి నేమి సేయుదున్.

55. తే. అంబకై పూని వచ్చి బలాధికుండు, జామదగ్న్యుండు సాధింపఁ జాల[1]కున్న
వాని భీష్ముఁ బాండవులకై పూనివచ్చి, [2]కడిమి సాధిం[3]చి తౌర శి[4]ఖండి
[4]పోర.

56. క. ఆశౌర్యం బాసత్త్వం, బాశీలం బాపరాక్రమాభీలత్వం
బాశుద్ధవ్రత మెందు [1]న, వాళము [2]లని భీష్ముఁ [3]బెద్ద నమ్మితిమి గదే.

---

52. 1. మ్రోయించిన – కొన్ని ప్రతులు. 2. సోకి – ద.

53. 1. పరగి – పెక్కు ప్రతులు; పరగ – కొన్ని ప్రతులు. 2. యుండు నాసుతుం
డెపుడు – ఆ. జ. న. వ. 3. పల్వలాంతరంబున – ఆ. జ. న; పల్వలాంబువుల – ణ;

54. 1. పూర్ణము – కొన్ని ప్రతులు. 2. సమగ్ర – ఎ. ఏ. ఓ. ఘ. ప. వ. హ.
3. కలిగె నేడు – ఆ. ఔ. జ. వ.

55. 1. నట్టి – ఝ. డ. 2. కడగి – ఉ. ఎ. చ. 3. చెనేడు – అ. ఈ. గ. ద.
4. యౌర – పెక్కు ప్రతులు.

56. 1. ను నాళము లే దనియు భీష్ము నమ్మితిమి గదే – వ. 2. గాదనుచు భీష్ము నమ్మితి
గదవే – మ. 3. జాల నమ్మితిమి గదే – ణ. ర.

57. వ. అని బహుప్రకారంబులం బలవించి యాసూతనందను చేసేతం గీలించి.

58. సీ. అతఁడు నొచ్చినతటి నడ్డంబు [1]సొచ్చెద మని వచ్చువారు లేరై రె [2]యచట
నడరి [3]పోరాడక యన్నియఁ జూహిణు లొప్పరికించెనె యొకనిఁ గలన
నతని నోర్వఁగఁ జాల [4]వని నిశ్చయించితి మంతకు నో వెనే యరిబలములు
ద్రోణుండుఁ గృపుఁడును ద్రోణసుతుండును శల్యుండుఁ [5]గ్రేడించి చనిరె
యపుడు

తే. పాండుసుతులు శిఖండియుఁ జండశ క్తి, మెఱయ నొక్కటఁ బై ఁబడ్డ
వెఱచి తాత
విడిచి నాపుత్త్రులందఱు విఱిగి యడవిఁ, గలిసిరొకొ యాతనికిఁ
బడవలసె నకట.

59. వ. దేవవ్రతుండు దెగినయప్పుడ తక్కినయంతవట్టునుం [1]దెగియెనకాఁ దలంచెద
నని మఱియు ని ట్లనియె.

60. సీ. [1]కులగురు వృద్ధు నిర్మలచిత్తు గాంగేయుఁ జంపి రాజ్యము సేయ సమ్మతించి
[2]తొడరినపాండుపుత్రులకును బై వంబుఁ దోడయ్యె ధర్మంబు గీడుపఱిచి
[3]పరగి యధర్మంబు పెరిఁగిన ట్లున్నది వార లాతనిఁ గూల్చి వసుధఁ గొనఁగ
నిశ్చయించుట గడు నిష్ఠురత్వము దానికంటెను పాపంబు గాదె [4]మనకు

తే. సంగరంబున నాతండు సచ్చుటోర్చి, సంపదకుఁ గాఁ బెనంగినచంద మరయఁ
గులము లందెల్ల నీరాచకులము సాల, బెట్టిదం బిక్కలంబునఁ బుట్ట [5]నగునె.

61. వ. అని పలుమాట లాడి వెండియు.

---

58. 1. వచ్చెద - ఎ. స. 2. యకట - ఇ. ఒ. ల. 3. పోరాడుచో నలిగి - ఆ. జ; పోరాడుచో నన్ని - ఉ. ఎ. ఓ. వ. 4. రని - కొన్ని ప్రతులు. 5. గేడించి - పెక్కు ప్రతులు.

59. 1. దెగినయదియ కాఁ - చ. ఝ. ట. డ. ద. స.

60. 1. కులవృద్ధు గురువు - ఐ; కులవృద్ధు తాత - ఆ. ఉ.ఎ. ఓ. ట. వ. 2.తొడగిన - కొన్ని ప్రతులు. 3. పెరిగి యధర్మంబు పరగి నట్లున్నది - కొన్ని ప్రతులు. 4. మనము - పెక్కు ప్రతులు. 5. దగునె - పెక్కు ప్రతులు.

62. ఆ. మగఁడు లేనిమగువమాడ్కి గాకున్నె నా,నేన భీష్ములేమిఁ జేసి నేఁడు
కురుకుమారు లెంత గుందిరో యెవ్వ రే,మైరొ యింక నెట్టు లగుదు రొక్కొ.

63. క. రాజులు మంత్రులు ననియెడు, నాజూవరు లాత్మ నేమి యని తలఁచిరొ యే
యోజం [1]బలికి రొకో తమ, కాజికి నిట మీఁద నెవ్వ రాధారంబో.

64. వ. అని పలికి సంజయుకరంబు విడిచి కయ్యం బెయ్యెడం బొడిచిరి పదిదినం
బులు నుభయబలంబువారును నెవ్వితంబున మోహరించి రెవ్వ రెవ్వ రెప్పు
డెప్ప డేమి సేసి రిన్నాళ్లు గాంగేయుఁ డెబ్భంగుల సంగరంబు సేసెఁ దుది
నె త్తెఱంగునం దెగియె నంతయు వివరించి పరిపాటిం దేటపడం జెప్పుము.

65. ఉ, నెట్టన యాపగాసుతుఁడు నేలకు ద్రోలె నసంగ విన్న నా
కట్టిఁడి వీను లేమి వినుకాఱియ కోర్వవు దుర్వినీతికిం
బుట్టిన[1]యిల్ల నై వినక పోవఁగ వచ్చునె యింక నాకు నే
దిట్టఁడ నై తి నెల్లవియుఁ దెల్లముగా [2]విన నేర్తు సంజయా.

66. వ. అనిన విని సంజయుం డతని కిట్లనియె.

67. ఆ. అధిప నీవు సెప్పినట్టిద నీయవి,నీతిఁ జేసి ధర్మనిరతు లై న
పాండుసుతుల కన్ని పాటులు వాటిల్లె, నింత దెచ్చికొంటి [1]వంత సేసి.

68. క. కీ డొనరించినవాఁకిఁ, గీ డగు టరుదయ్య మేలు గీ డేమియు నీ
వాడక విను ననుఁ గయ్యముఁ, జూడఁగఁ బుచ్చుట వినంగఁ జూచియ కాదే.

69. క. [1]వేదవ్యాసమునీశ్వరు, పాదంబులు దలఁచి ద్రొక్కి భక్తిరసై కా
స్వాదనసుకరానందో, త్పాద[2]నదివ్యమతి నగుచుఁ దగ నెఱిఁగింతున్.

70. వ. అనిన నాంబికేయుం[1]డు నట్లకాక యెఱింగింపు మనుటయు సంజయుండు.

---

63. 1. దలచిరొకో – ఏ; బోదురొకో – ప. స.

65. 1. యట్లనై – కొన్ని ప్రతులు. 2. వివరింపు – అ. ఈ. గ. ద.

67. 1. మంత – కొన్ని ప్రతులు.

69. 1. ఈ పద్యమునకు ముందు "అని వెండియు సంజయుం డాంబికేయున కిట్లనియె" అను వచనము, య. వ. హ, ప్రతులలో నధికముగా నున్నది. 2. న మతినగుచు నేను – ఆ. ఔ. వ.

70. 1. డట్ల – వెక్కు ప్రతులు.

-: సంజయుఁడు ధృతరాష్ట్రునకు భారతయుద్ధంబు సెప్పఁబూనుట :-

సం. 6-16-7

71. ఉ. ప్రాంశుఁ బయోదనీలతనుభాసితు నుజ్జ్వలదండధారుఁ బిం
గాంశుజటాచ్ఛటాభరణు నాగమపుంజపదార్థతత్త్వని
స్సంశయ[1]కారుఁ గృష్ణమృగచర్మకృతాంబరకృత్యు భారతీ
వంశవివర్ధనుం ద్రిదశపండితు సాత్యవతేయుఁ గొల్చెదన్.

72. వ. అని పలికి పారాశర్యుం జిత్తంబున నిలిపి నమస్కరించి ధృతరాష్ట్రున కిట్లనియె.

73. క. వినినదియును [1]నెయ్యెడ నేఁ, గనినదియును మునికృపం బ్రకాశం బై తోఁ
చిన యదియును విశదంబుగ, [2]వినిపించెద మొదలుకొని స[3]విస్తారముగన్.

74. వ. ఆరాత్రి నిన్ను వీడుకొని మనదండునకుం జని నీకొడుకు నగరు సముచిత ప్రకారంబునం బ్రవేశించునప్పు డతండు గాంగేయాది కౌరవులును దగు [1]రాజులును బరివేష్టింపం బరిమితస్థానంబున నుండ నేనును బొడసూపి యతని యాదరణంబు వడసి కొలిచియుండితిం బదంపడి సమరవిషయంబు లై న సంభాషణంబుల సమయంబున నమ్మేదినీశ్వరుండు దుశ్శాసనుం గనుం గొని యిట్లనియె.

75. ఆ. మనకుఁ బాండురాజతనయవర్గమునకుఁ, గయ్య మయ్యెఁ బెద్ద [1]కాలమేని
నెదురుచూచుచుండ నొదవె నివ్విధ [2]మిందుఁ,బూని చేయవలయుదాని
వినుము.

---

71. 1. కారి - కొన్ని ప్రతులు.

73. 1. నయ్యెడ - పెక్కు ప్రతులు; నయ్యెడలం - అ. బొ. జ. వ. 2. వినుపించెద - పెక్కు ప్రతులు. 3. విస్తరభంగిన్ - ఝు. డ.

74. 1. రాజులును దొరలును - పెక్కు ప్రతులు.

75. 1. కాలమునకు - ఆ. బొ. జ. వ. హ. 2. మందు - కొన్ని ప్రతులు; మెందు - ఎ. ఏ. ఒ. ఖ. ఘ. వ; మున - ట. ప; మెడ్డ - డ; మీవు - త. ద.

76. క. [1]కన్నాకు మనకు భీష్ముం, డిన్నరవరుఁ గావవలయు నెమ్మొయి నైనం
దన్నుం గాచిన నితఁడు జ, గన్నుతముగ రణమునం బగఅ [2]నడఁగించున్.

77. ఆ. ఎల్లవారిఁ గాచు నితఁ డని యెప్పుడుఁ, దలఁతు మితనిఁ గావవలయు జేమి
[1]యని తలంచెదేని విను మింకఅకు నిది, వినఁగవలయు నట్టిపని కుమార.

78. వ. సత్యవ్రతుం డగు నిమ్మహానుభావుండు.

79. క. [1]వినుఁ డన్య లెవ్వరును నా, మునుమునఁ బడి[2]బ్రదుక రాలమున నేను శిఖం
డిని నోర్వఁ జాలఁ జుండి, యని మనయుద్యోగవేళ యప్పుడచెప్పెన్.

80. ఉ. ఏమటి [1]రక్ష సాలనిమృగేంద్రుని నక్కయుఁ గోలుపుచ్చు సం
గ్రామములోనఁ గస్గలిగి [2]కావక తక్కిన నాశిఖండిచే
నీమనుజేంద్రుఁ గోల్పడమె [3]యిట్టిది గోల్పులి నిద్రవోవ ను
ద్దామబలంబుమై గొటియ చాఁకి వధించినయట్లు లుండదే.

81. క. కావున నీయుభటరథి, కావలి నివ్విభునిఁ గాచునట్లుగఁ బనుపం
గావలయు [1]మీర లంచఅు, నేవలఁ జూచిన శిఖండి కెదురుం డెపుడున్.

82. వ. అని నియమించి కొలువు [1]విరిసి చని యుచితవిధంబున నుండె నంతఁ బ్రభాతం
బగుటయు నమ్మహీపతి పడవాళ్లం [2]బనిచి బలుమానిపులను బలంబులను
బవరంబునకు వెడల నియోగించిన శంఖదుందుభి [3]ప్రముఖమంగళతూర్య

---

76. 1. కన్నాక – ఆ. ఎ. న. మ. వ; కన్నట్లు – ప. 2. యే పణచున్ – ఊ. ఓ. క. ర.

77. 1. యనియె దేని తెలియ విను – ల. స. కొన్ని ప్రతులు; యనుచు బలికెదేని – ఆ. జ; యనుచు బలుకవలదు – ఉ. ఓ.

79. 1. విను డేర్పడ నన్యులు నా – ఈ. ఘ. ద; విను మన్య లెవ్వ – ఇ. ఎ. ల.
2. బ్రతుక – పెక్కు ప్రతులు.

80. 1. యున్నవేళల మృగేంద్రుని నక్కయ కోలు – వ. 2. కానక – హా; కావగ – ఇ; కావక – పెక్కు ప్రతులు. 3. యిట్టిద బెబ్బులి – ఆ. ఔ. ద. వ.

81. 1. ను మీరందరు – ఐ. గ. ఝ. ట. త; ను మీరిందరు – కొన్ని ప్రతులు.

82. 1. విడిచి – ఈ. ఖ. ట. 2. బుచ్చి – పెక్కు ప్రతులు. 3. ప్రభృతి – పెక్కు ప్రతులు.

నిస్వనంబులను నయ్యోసాధనంబులు సమకట్ట సముచిత పరివారంబునకుం
జెప్పెడు దొరల పలుకుల గంభీరనాదంబులను [4]గట్టుమట్లుకదలఁ దిగిచినం
జెలంగుకరితురంగంబుల బృంహిత హేషితఘోషంబులను బూన్పం దిగుచు
రథంబులసేమిస్వనంబులను బెలుచ నొండొరులం బిలుచు పదాతుల
యెలుంగుల విపులధ్వనులనుం బేర్చిన మహారవంబున శిబిరంబు చంద్రోదయ
పూర్ణమానమహార్ణవంబును గ్రైణి సేయుచుండ సూర్యోదయం బైన
సైన్యంబులు [5]సెలంగుచు వెడలునప్పుడు.

83. తే. కనకభూషణజాలంబుకతన గజము, [1]లెరవళులు వోవు కొండల నెనసి యొప్పె
వల్గనంబుల హేషలవలన నబ్ధి, ఘనతరంగంబు లనఁ దురంగములు వొలిచె.

84. క. అరదములు సవరణలతోఁ, బర పై యొక్కొక్క యూరిపరపున నరిగెం
బరుసనిపలుకుల నాకృతి, పరుషత నసురాలివోలె భటతతి మెఱసెన్.

85. వ. అట్టియెడ.

86. మ. పరిధానంబును దేరు నశ్వములుఁ జాపంబుం బరిస్ఫీతవ
ర్ణరుచివ్యాప్త సువర్ణతాళమయచంచత్కేతువున్ వర్మముం
గర మొప్పం దెలుపారు వెల్గొడఁగుతో గంగాసుతుం డాసుధా
కరుఁడుంబోలె వెలింగె దర్ప మెసగం గౌరవ్యసైన్యాబ్ధికిన్.

87. సీ. కాంచనమయవేదికాకనత్కేతనోజ్జ్వల [1]విభ్రమం బొప్పఁ గలశజుండు
గనకగోవృషసాంద్రకాంతికాంతధ్వజ విభవవిలాసంబు వెలయఁ గృపుఁడు
మణిసింహలాంగూలమహిత కేతుప్రభాస్ఫురణంబు మెఱయంగ
గురుసుతుండు

రత్నశిలారశ్మి రాజితకదళికామహిమ శోభిల్లంగ మద్ర[2]విభుఁడు

---

4. కట్టుబండ్లు కదల – ఇ. ఉ. ఊ. చ. ద. బ; కట్టుమట్లు కదల – ఆ. ఐ. ఖ. ఘ. జ. శ; కట్టుపట్టుగదల – ఝు. మ. ప; గట్టుఁబట్లు కడల – హా. 5. సెలంగుచు – వెక్కు ప్రతులలో లేదు.

83. 1. లెరవళులప్రోవు – స; కొండ లెరుగళ్ళు పోయినకొలది నొప్పె – ఒ. జ; కొండ లెరుగళ్ళు బొదివినకొలది నొప్పె – ఝు. డ.

87. 1. విభ్రమమువాడు కలశజుండు – ఇ. ల. 2. పతియు – వెక్కు ప్రతులు.

122. వ. దాని కయ్యుధిష్ఠిరుండు ప్రముదితచిత్తుం డగుచుఁ బ్రీతచేతస్కులగు తమ్ము
లుం బాంచాలమాత్స్యాధి[1]పతులును సకలజనంబులును బరివేష్టింపం
దూర్పు మొగం బై కొరవు లున్న చక్కటికిం గఱ్ఱెదురుగా నిలిచి యెల్ల
వారిసైన్యంబులుం గ్రమంబునఁ గొలంది వెట్టుకొనుచు [2]నందఱకు సంజ్ఞలు
నడియాలంబులుం గల్పించి దొరలదెసం గనుంగొని మన మిరణంబునందు
ధరణీరాజ్యంబు వడసెద మొండెఁ బూజ్యం బగునాకలోకనివాసంబు గని
యెదమొండె ననిని నిశ్చయించి నాకెలంకుల నిలువుం డని పలికిన విని
వారలు [3]ధీరోదాత్తంబు లగు వివిధవాక్యంబులం బ్రతిజ్ఞలు సేసి నిజశంఖం
బులు పూరించి తమతమ బలంబులలోనికిం జని రజ్జనపతియును దన [4]కమర్చిన
కజ్జంబులును బుష్పఫలకర్పూర కస్తూరికాదులును వారలకుం [5]బుచ్చుచుండె.

123. క. అనిన విని యాంబికేయుఁడు, మనమొన గడుఁ బెద్ద దీని మార్కొనం గుంతీ
తనయులు గొంచెం బయ్యెను, ననుమానింపక కడంగు టది యెట్లొక్కో.

124. వ. అనుటయు సంజయుం డదియునుం జెప్పెద విను మని యతని కిట్లనియెఁ
గాంతేయాగ్రజుండు గురుబలంబు గనుంగొని కొండొక విన్న నై వివ్వచ్చు
నాలోకించి.

125. చ. ఘన [1]మయి తోఁచుచున్నయది కౌరవసైన్యము చూడ్కి కందు శాం
తనవుని తాలకేతన ముదగ్రత [2]ముందటఁ బొల్చెఁ జూచితే
యన[3]వుడుఁ బిన్ననవ్వు [4]నగి యన్నరుఁ డన్న మొగంబుఁ జూచి నె
ట్టన బలుమాట లా[5]డఁగఁ గడంగఁగ నొల్లక యత్యుదాత్తతన్.

-: ధర్మజునకు నర్జునుఁ డుత్సాహంబు గలిగించుట :-

సం 6_1_93.

126. వ. అతనితో ని ట్లనియె.

---

122. 1. పరిజనంబులు – పెక్కు ప్రతులు. 2. జూచి యందరకును – పెక్కు ప్రతులు
3. వీరోదాత్తంబు – త. మ. ర. ల. 4. కు వచ్చిన – పెక్కు ప్రతులు; కు దెచ్చిన–
ఏ. ప. 5. పంచుచుండె – వ.

125. ముగ – ఎ. ఓ. ఝు. డ. శ. ష. 2. ముందర నిల్చె – ఐ. వ; ముందట నిల్చె –
ఊ. ట. ణ. 3. విని – ఆ. ఔ. జ. 4. నగుచున్నరుడ – ర; 5. డుట కడంగగ – ఙ.
ఈ. ఏ. గ. ఘ. చ. న. ప. బ. మ. ల.

127. చ. మునివరుఁ డైననారదుఁడు[1] ము న్నొకయప్పుడు నెప్పె ధర్మనా
శను లగు[2]వారలం బ్రబలసైన్యము [3]గల్గినయేనిఁ గొంచె మై
నను రిపుసేన గెల్చు నని నాకు గురుండును దేవతానదీ
తనయుఁడు నేర్పడన్ వినఁగఁ దాను బరాశరసూనుఁడుం గృపన్.

128. వ. అది [1]యట్లుండె నమానుషశక్తిసముద్దామం బగు భీముగదావిహారంబు వైరిదుస్సహంబు ధృష్టద్యుమ్న శిఖండిప్రముఖపాంచాలవర్గం బనర్గళవిక్ర మంబు విరాటశంఖముఖ్యమాత్స్యానికరం బరిభయంకరంబు సాత్యకిచేకితా నాది యాదవనివహంబు భవజ్జయావహం బభిమన్యు నైడింబప్రభృతి కుమారలోకం బలోకసామాన్య బలశౌర్యధుర్యంబు నీ కటాక్షంబును గృష్ణు సంరక్షణంబునుం గలిగి గాండివం బనుపామునకు ఱెక్కలు వచ్చి నట్లున్న యది యట్లుం గాక యేనుఁగుంబోలె నీలావు నీవెఱుంగవు దివిజులకు నజయ్యుండవు నీ వలగిన నెవ్వ రె ట్లయ్యెదరో యటు సూడు మనినం దెలి వొంది సంక్రందననందనునకు ధర్మనందనుం డి ట్లనియె.

129. తే. కౌరవవ్యూహమునకుఁ దగంగ నొక్కబంధురవ్యూహ [1]మొనరింపఁ
బంపు మనిన
నతఁడు ద్రుపదాత్మజుని నచలాఖ్య మైన ఘనతరవ్యూహ మొనరింపఁ
బనుచుటయును.

130. వ. ఆ ధృష్టద్యుమ్నుండును గలయ మెలంగి మోహరం బమర్చె నయ్యచల వ్యూహంబునందుఁ దానగ్రభాగంబున నభిమన్యు ప్రభృతికుమార నకుల సహదేవసహితంబుగా భీమసేనపరిపాలితుండై నిలిచెఁ దమతమబధువులకును బలంబులకును బలువుతోడి చెలువు గలుగఁ జేసి తాన సాత్యకి సమేతం బుగాఁ బాంచాలమాత్స్యాదిపతులు దక్షిణోత్తరభాగంబుల నిలచిరి నడుమ నడగొండగమియుబోని గజరాజితో రాజు రథారూఢుం డై ధవళచ్ఛత్ర చామరంబులు మెఱయ విప్రవర్గంబునకు నంబరజాంబూనదంబు లొసంగుచు

---

127. 1. ముందొకనాడును జెప్పె – ఋ. డ. 2. వారికిన్ – ఇ. ఉ. ఓ. చ. బ. య. ల;
3. గల్గినయేని – పెక్కు ప్రతులు.

128. 1. యట్లుండ నిమ్మి యమానుష – జ. న. వ.

129. 1. మొనగూర్ప – ఇ. ఖ. జ. ఋ. ద. ప. మ. శ. ష.

విజయాశీర్వాదంబు లాదరించు చుండె [1]ముందటఁ బురందరనందన సంరక్షి
తుం డై శిఖండి గాంగేయునకుఁ గట్టెదురుగా నిలిచి గండు మిగిలి యొప్పె
నపరభాగస్థు లై మాగధసహదేవధృష్టకేతు లవష్టంభవిజృంభణంబునఁ
బొలిచి రివ్విధంబునం జారుభీషణం బై.

131. క. అరదములు దీవు లున్నత, కరులు గిరులు హరులు వీచికలు [1]సుభటసము
త్కర ముగ్రసత్త్వములుగా, శరనిధిగతిఁ బాండుపుత్త్రసైన్యం బొప్పెన్.

132. క. ఉభయబలదీప్తకేతు, ప్రభలం గీడ్పఱచి కురుధరావల్లభ సై
న్యభయంకర మై శక్ర, ప్రభవుకపిధ్వజము వెలిఁగె బ్రకటస్ఫురణన్.

133. తే. అరుణములును సితంబులు నసితములును నై న జోడులతో దొర లందు నిందు
నాలలోనియాఁబోతులఁ బోలి పొలిచి రెసఁగు బెడిదంపుమాట
లాకసము ముట్ట.

134. తే. కొన్నిభూములబలములు గురున్నృపాలుఁ, బాండవులఁ గొన్ని భూముల
బలము లీసు
గలిగి పాయ లై కొన్నిభూములబలములు, రెండుదిక్కులయందుఁ
జేరినవి యధిప.

135. వ. కావున.

136. క. బాలురు వృద్ధులుఁ దక్కఁగ, వ్రాలి యిలం గలుగు పురుషవర్గంబు జయ
శ్రీలోలత నేతెంచుట, నేల యవిసి మూఁగినట్లు నెఱసె బలంబుల్.

137. వ. అనిన విని ధృతరాష్ట్రుం డప్పు డప్పాండవకౌరవసైన్యంబులలో నెయ్యది
యుబ్బు గలిగి యుండె నని యడిగిన సంజయుం డతని కిట్లనియె.

138. క. రెండు[1]బలంబుల[2] వారలు, నొండొరువులకంటెఁ జాల [3]నుక్కు మిగిలి యొఁ
డొండ కడంగుచు నుజ్జ్వల, చండస్థితి [4]నొప్పి రపుడు జగతీనాథా.

---

130. 1. నతనిముందట – పెక్కు వ్రతులు.

131. 1. విభట – వా; సుభట – కొన్ని వ్రతులు.

138. 1. దెరంగుల – ఒ. ఓ. ఐ. 2. వారును – ఆ. ఇ. ఉ. ఓ. చ. జ. బ. ల. 3. నుబ్బు గలిగి – ఉ. ఖ. చ. వ; నుబ్బు మిగిలి – కొన్ని వ్రతులు; నొప్పు మిగిలి – క. 4. నడచి రపుడు – ఆ. జ. వ; నుండి రపుడు – ఝు. ఢ.

139. వ. [1]అని వెండియు.

140. క. ఆ రెండుబలములందును, డొరం బై యున్న యట్లు దోఁచెం బాండు
ఫ్ఫాల్గుణసుతు[1]బలము నర, [2]నారాయణు లునికిఁ జేసి నాకుం జూడన్.

141. క. [1]ఎలసి పయి వారిదంతిఘ, టల[2]మదముల [3]రాహు వెట్టుటయుఁ కారవ సే
నలయేనుంగుల మదధా, రలు[4]డొంకెం బొలయుమధుకరములు బ్బడఁగన్.

142. తే. అధిప నీతనయుండు గయ్యంబు [1]వొడుచు, తెంపు [2]వదలక విభవంబు
[3]పెంపు [4]మెఱసె
సారసానకు వచ్చినచందమునను, నెలమిఁ బొందిరి పాండవేయులును
హరియు.

143. వ. అట్టియెడఁ గృష్ణార్జునులు పాంచజన్యదేవద త్తంబులు పూరించిన.

144. క. ఆనినదము విని పాండవ, సేన లలరె ధార్తరాష్ట్ర [1]సేనాగతహో
ధానీక [2]ముల్కె నెత్తురు, వాన గురిసె నంతఁ గౌరవవ్యూహమునన్.

145. వ. మఱియు ననేక దుర్నిమి త్తంబులు వుట్టెఁ బుట్ట కేల తక్కు దేవవ్రతుం
డును గురుండును గురునందనుండును గృపుండును నిచ్చలుఁ గయ్యంబునకు
వెడలు నప్పుడు పాండవులకు [1]జయం బవశ్యంబు నయ్యెడు మనుచు వెడ

---

139. 1. ఈ వచనము కొన్ని ప్రతులలో లేదు.

140. 1. బలంబులు నారాయణు డునికి – ర. 2. నారాయణు డుంటజేసి – ఝు. బ.

141. 1. ఎలమి మెయి – ఇ. స; చెలువలర దంతి ఘనఘట – ల; బలసి పయిబాఱి – వీ. శ. ష; పొలసి – స. 2. మదమున – ఒ. ఐ. ల. వీ. శ. ష. 3. జెలగ బెంప డర – ఇ; గాలివెట్టు – కొన్ని ప్రతులు; తావివెట్టు – ఖ. ఘ. ట. డ. ప. వ; రాపు పెట్టు – వీ. స. హూ; రాహువట్టు – క. మ. స; వాయవెట్టు – ర. 4. డొక్కెం– కొన్ని ప్రతులు; టొక్కెం – ఉ; డొల్లెన్ – గ; జొక్కెన్ – బ.

142. 1. సేయు – ప. ర. ల. 2. గనికొని – ఉ. ఓ. చ; దలకక – బ. 3. తెరగు – అ; సొంపు – ఇ. ఎ. ఘ. త. 4. మెఱయ – ఇ. ఎ. త. వీ. శ. శ. ర. ష.

144. 1. సేనలగల – ఏ. ల. శ. ష; సేనంగల – క. న. ప. 2. మలికె – ఈ. ఖ. గ. త. ద ముప్పై నెత్తురు – ఏ. ర; ములో నెత్తురు – ఝు. డ; మడరె – న; ములకు–బ.

145. 1. జయం బయ్యెడు – పెక్కు ప్రతులు.

లుదు రది య ట్లుండె నయ్యశుభసూచకంబులకు ధార్తరాష్ట్రులు దలంకక తూర్యంబులు మొరయింప నియోగించిన.

146. ఉ. అప్పుడు రెండుసైన్యములు నాహవకేళికి నుత్సహించి [1]పె
ల్లొప్పెఁ జెలం[2]గి యుబ్బినసముద్ధతిఁ బొల్పగుతొంటిచందముల్
దప్పి యుగాంతకాల [3]చలితత్వము నొంది పరస్పరాకృతుల్
గప్ప నెదుర్చునంబుధియుగంబు [4]మహోగ్రతఁ [5]గ్రేణిసేయుచున్.

147. వ. తదవసరంబున నుభయబలంబుల వారును.

148. చ. బవరము సేయుచుండియును భాషణముల్ దగఁ బల్కుచుండఁగా
నవినయవృత్తి మై వలవ దాయుధ మార్చుటఁ దాఁకి పడ్డఁ గై
దువు వడినం దొలంగినను దోర్బల మేది భయంబుఁ బొందినం
గవియక [1]బీఱువోయినను గాదు వధింపఁగ నెట్టిశత్రునిన్.

149. వ. అని సమయంబు సేసి రాసమయంబున.

150. క. పలుచాయల నొప్పినయా,బలము లొకటికొకటి కెదురఁ బల్లవపుష్పా
వలి గలవనములక్రియ ని,శ్చలత నిలిచి పోలిచె [1]నసమసమధైర్యములన్.

151. క. అత్తఱి సురభిచరాదుల, చిత్తము లనిఁ జూచువేడ్కఁ బిడిముడి వడఁగా
[1]నొత్తొరవున నిరుదెఱఁగుల, యుత్తమవీరులును దాఁక [2]సుంకింపంగన్.

---

146. 1. పెంపొప్ప – కొన్ని ప్రతులు; సందొప్ప – ఈ. ఏ. గ. ద. 2. గనుజ్జ్వల – కొన్ని ప్రతులు; గి యుబ్బున – ఈ. ఐ. ర; గి యుండుచు – న. 3. సముద్రగత – ఙ; చరితత్వము – ఖ. చ. న; కలితత్వము – వ. 4. గతిన్ మెరసెన్ మహోగ్రతన్ – ఆ. ఈ. గ. ఘు. ద; ల కైవడి నై మహోగ్రతన్ – ఐ. న. 5. చాపు కైవడిన్ –ఏ.

148. 1. పాసిపోయినను – ఉ. ఓ; పారిపోయినను – ఎ. ఒ.

150. 1. నుగ్ర – క; సమర – ఝు. డ.

151. 1. నొత్తొరువున – ఇ. ఊ. ఏ. ఒ. ట. ప. ర. ల; నత్తెరగున – కొన్ని ప్రతులు
2. నూహింపంగన్ – కొన్ని ప్రతులు.

-: ధర్మరాజు పాదచారి యై భీష్మునియొద్దకుఁ బోవుట :-

పం. 6_41_6

152. తే. సమరకౌతుకి యైనయజాతశత్రుఁ డొప్పు మిగిలెడు మైమఱు
వూడ్చియాయు
ధములతోఁ గూడఁ దనయరదమునఁ బెట్టి యిల[1]కు డిగి మౌని యై
కరంబులు మొగిడ్చి.

153. వ. భీష్మదెసకుం జనుచున్నం గనుంగొని యమ్మహీవల్లభుతమ్ములును శౌరి సాత్యకులును బరమాప్త లగుధరణీశులు నతనిచేతోవృత్తం బెఱుంగమి నుత్తలపడు చిత్తంబులతో వాహనంబులు డిగ్గి యతనిం గూడం జని యప్పుడు.

154. సీ. ఏ మెల్ల [1]నుండ నీ వి ట్లొంటి గాల్నడ నేఁగుచున్కికి గత [2]మెద్ది యొక్కొ
పన్నినపగఱపై సన్నాహ మంతయు నెడలించి నడచుట యెట్టులొక్కొ
రిపులు దేఁకువ నెడఁ గృపణత దుర్బలుచాడ్పునఁ జను శేమిచంద మొక్కొ
యడరి పోరాటకు నదనై నచో నొప్పు పొలివోవఁ బోవుట వోలునొక్కొ

తే. యని క్రమంబున నామరుత్తనయవిజయనకులసహదేవు లడుగ
భూనాథుఁ డొక్క
పలుకుఁ బలుకక యరుగంగఁ బద్మనాభుఁ డక్కుమారుల[3]తో నిట్టు లనియె
నగుచు.

155. వ. ఇతనితలం పే నెఱింగితి నితండు భీష్మద్రోణకృపశల్యులకు నమస్కరించి వారలచేత ననుజ్ఞాతుం డై భండనంబు సేయువాఁడు గాఁ దలంచి చని యెడుఁ బెద్దలయనుజ్ఞ గొని కయ్యంబు సేసిన జయం బగుట నిశ్చయం బని యార్యులు సెప్పుదురు గావున నాసుకర్మం బాచరించుట మేల కాక యనిన విని యజాతశత్రు వెనుక నప్పు డరిగినవారలు పలుకు లుడిగి నిలిచి వెఱగుపడి చిత్రరూపంబుల చందం బై చూచుచుండిరి కృష్ణార్జునులును

---

152. 1. కురికి - ఘ. ట. ర.

154. 1. నుండంగ నిట్లొంటి - ఏ. ఖ. జ. మ. ల. వ. 2. మేమి - కొన్ని ప్రతులు.
3. తోడ నిట్లనియె - వెక్కు ప్రతులు.

భీముండును గవలును దోన చనం గాంతేయాగ్రజుండు గాంగేయుతేరు
సేరంబోవం గౌరవ సైన్యజనంబు లేపు మిగిలి మెడ లెత్తి కనుంగొని
రయ్యవసరంబున నందలియోధవీరు లితం డింత వెఱచునే యనువారును
వెఱవ నిప్పు డితని కేమి వచ్చె ననువారును వృకోదరుండు వివ్వచ్చుండు
గవలు సౌభద్రుండు సాత్యకి విరాటుండు ద్రుపదుండు ధృష్టద్యుమ్నుండు
శిఖండియుం గలుగఁ దన కింత యేల యనువారును ధర్మతనయుండు
భీతుండు గాఁ డేమితలంపున వచ్చెనో యనువారును మఱియు ననేక
ప్రకారంబులం బలుకువారును నై యుండిరి పాండవసైనికులు
మానధనుం డగు నిమ్మానవనాథుండు నదీనందనుతో నే మనువాఁ డతం
డితని నేమిభంగి సమ్మానించు మాధవధనంజయు లెట్లు పలుకువారు
మారుతసుతుండును మాద్రీసూనులును నెత్తెఱంగున మాట లాడుదురు
వీ రేమిటి కివ్విధంబునకుం దొడంగి రనుచు వగచి వెండియు వివిధవచనము
ఖరు లగుచుండి రయ్యుధిష్ఠిరుండు సముద్యతనానాయుధబాహుళం బైన
కురువ్యూహంబు దఱిసి పితామహుపాలికిం బోయి తత్పాదంబులకుఁ
బ్రణామంబు సేసి సవినయంబుగా నతని కిట్లనియె.

156. ఆ. అనఘ నీ కెదిర్చి యని సేయువాఁడనై, మున్ననుజ్ఞ గొనఁగ నిన్నుఁ గాన
నెమ్మి వచ్చినాఁడ నీచేత దీవన, వడసి చనిన [1]నేను బగఱ గెలుతు.

157. సీ. అన విని గాంగేయుఁ డక్కట నీ విట్లు సనుదేక [1]తక్కిన శాప మిత్తు
వచ్చితి మే లయ్యె వైరుల నిర్జింపు మిది గాకయును వర మెద్ది యైన
నడుగుము నీకుఁగా ననిసేయు టొక్కటి దక్కంగ నావుడు ధర్మసుతుఁడు
రారాజుపక్షమై రణముసేయుము నాకు హిత మగు కార్యంబు మతిఁ
దలంపు

ఆ. [2]మనుడు నట్ల కాక [3]యట నీ తలం పేమి,యనిన భీష్ముతోడ నతఁడు నిన్నుఁ
బోర గెలుచువిధము బోధింపు మనుటయు, సస్మితాస్యుఁ డగుచు
శాంతనవుఁడు.

---

156. 1. బగర నొడిచి గెలుతు – ఇ.

157. 1. యుండిన – కొన్ని ప్రతులు. 2. మనిననట్లకాక – కొన్ని ప్రతులు. 3. యని కొన్ని ప్రతులు.

158. క. నను మార్కొని గెలువఁగ న, య్యనిమిషులకు నరిది యనుఁడు నట్లగుటఁగదా
నిను[1]వేఁడెద నని కుంతీ, తనయుఁడు వలుకుటయు [2]విని పితామహుఁడు
గృపన్.

159. ఉ. చుట్టరికంబునన్ [1]మనసు సొచ్చి ననుం గరఁగించి వేఁడినన్
దిట్టతనంబు వోవిడిచి తీవ్రరణంబుకడంక దక్కఁ నేఁ
బట్టినయాయుధంబు పెడఁ బాసినఁ గాని వధింపఁ బోల [2]ద
ట్టిట్టన కేఁగు మిప్పరుస యింతక కాలము గాదు దానికిన్.

-: ధర్మరాజు గురుకృపశల్యాలచేత యుద్ధమున కనుజ్ఞాతుం డగుట :-

సం. 6_41_43

160. తే. క్రమ్మఱంగ నేతెంచెదు గాక యనుఁడు, నతిముదంబునఁ బ్రణమిల్లి యతనివాక్య
మపుడు దలనిడుకొనినవాఁ డగుచు నప్పి, తామహుని నెమ్మి వీడ్కొని ధర్మసుతుఁడు.

161. వ. కృష్ణార్జునాదులుం దోడన చనుదేర గురుకృపశల్యుల కడకుం గ్రమంబున నరిగి పాదప్రణామంబు లాచరించి వారలచేత రణంబునకు ననుజ్ఞ వడసి యమ్మనుజపతి దనకు జయం బాశాసింపు మని యభ్యర్థించిన నయ్యాచార్యుండు నీకుం గృష్ణుండు మంత్రి యై యుండ నొరుల జయం బాశాసింపు మన నేల ధర్మం బేవలనం గలుగు నవ్వలన కృష్ణుండు గైకొను నవ్వలనికి జయం బగు ననియె నిజవధోపాయంబు వేఁడిన నతండు నాచేత నాయుధం బున్నంతనేపు నన్నుం జంప నెట్టివారికి నశక్యం బను బ్రాయోపవేశంబున సన్న్యస్తశస్త్రుండ నై నం జంపుటకు నోపు నట్టివారికి నది దొరఁకొనుఁ బెద్దయు నమ్మఁ గలవాఁడు నెప్పనత్యంతదుస్సహం బై నకీడుమాట వింటి నేని నట్టివాఁడ నగుదు నప్పు డట్టిపగఱకు నప్పనిదీర్ప ననువై యుండు నని చెప్పినఁ గృపాచార్యునిం బరిమార్చుతెఱంగు నడుగం దొడంగి యేర్ప

---

158. 1. నడిగెద - పెక్కు ప్రతులు. 2. దత్పితా - వా; విని పితా - పెక్కు ప్రతులు.

159. 1. మనము - పెక్కు ప్రతులు. 2. దిట్టట్టనకేగు మివ్వరుసయంతక - పెక్కు ప్రతులు.

209. క. వినుమానుషచతుర్గతి, గనుఁగొన శక్యంబు గాదు గావున దానిం
గనుట కయి దివ్యచక్షు, ర్జననం బొనరింతు నీకు శత్రువిదారీ.

210. వ. అని యతనికి దివ్యదృష్టి యొసంగి యోగీశ్వరేశ్వరుం డైనయా లక్ష్మీశ్వ
రుండు దనదివ్యరూపంబు సూపె నా విశ్వరూపుని దివ్యతేజంబు సహస్ర
సూర్యప్రభానిభం బనుటయుం జాల కుండుం గావున వాక్రువ్వం గొఁలది
గా దట్టిమహామూర్తిఁ గనుంగొని ధనంజయుండు విస్మయరోమహర్షణ
ప్రహర్షోత్కర్షంబులతో దండప్రణామంబులు సేసి నిలిచి కేలు మొగిడ్చి
యిట్లనియె.

-: అర్జునుఁడు శ్రీకృష్ణుని విశ్వరూపంబు గనుంగొని స్తుతించుట :-

సం: 6_33_5

211. సీ. దేవ నీవగు దివ్యదేహంబునందు సురాసురగంధర్వ లాది గాఁగఁ
[1]గలదేవమౌనులుఁ గమలాసనుండును సచరాచరం బైన జగము నాకు
దోఁచె [2]మొగంబులు దోర్దండములును బాదములుఁ గన్నులు
ననేకములు గంటి
[3]మకుటాది భూషణనికరంబుఁ జక్రగదాద్యాయుధములు [4]మాల్యాం
బరములుఁ

ఆ. బెక్కు గాన[5]వచ్చె నక్కజ మై యిది, నడుము మొదలు
[6]దుది యనంగ రాదు
తేజ మప్రమేయదేదీప్యమానని, ర్వికృతి[7]మహిమ దుర్నిరీక్ష్య మయ్యె.

212. క. జగములకు [1]నాదికారణ,మగు [2]పరమజ్ఞేయ మీవ యని కనియెద భూ
గగనదిగంతర మంతయు, నగణిత[3]మూర్తి భవన్మయం బై తోఁచెన్.

---

211. 1. కలుగు భూతంబులు గమలా – హ. 2. ముఖంబులు – ఒ. 3. మకుటవిభూ
షణ – ఐ. ఝు. డ. మ. ల. హ. 4. పీతాంబరములు – ఏ. 5. నయ్యె – చ. బ.
6. తుదయు నరయరాదు – న. 7. కలన – ఉ. ఓ.

212. 1. మూలకారణ – అ. 2. మూలజ్ఞేయ – వ. 3. మగుచనుభవన్మ – వ.

213. వ. చంద్రార్కులు లోచనంబులు గాఁ గలిగి దంష్ట్రాకరాళంబు లైన నీముఖం
బులు [1]ప్రజ్వరిల్లుచున్న యని నిన్ను రుద్రాదిత్య [2]మరుద్వసువులు [3]ప్రవేశిం
చెదరు సంఘంబు లై వచ్చి మహోమునులు ప్రస్తుతించెదరు సిద్ధసాధ్యవియచ్చ
రులు వెఱఁగంది వీక్షించెద రిట్లు దీప్తోగ్రం బగుభవదీయదివ్యరూపంబు
[4]గనుంగొని నాకు విభ్రాంతి వొడమి ధృతి [5]దూలి సుఖంబు వడయ నేరక
చిక్కువడి యున్న వాఁడఁ బ్రసన్నుండ [6]వగుము రక్షింపుమ.

214. మ. అనలజ్వాలలు పర్వు నీముఖములం దాధార్తరాష్ట్రవ్రజం
బును భీష్మాదులు నిద్దెసం గలుగు నీభూపాలలోకంబు గ్ర
క్కున నొక్కుమ్మడి వచ్చి చొచ్చెదరు నాకుం జెప్పవే యెవ్వరో
యని శంకించెద నిన్ను భూరికరు[1]ణాయత్తైకచిత్తుండ వై.

215. వ. అనవుడు నప్పరమేశ్వరుం డేను లోకత్రయకర్త యగు కాలుండ నిచ్చో
జనసమాజ[1]సమాహరణంబునకుఁ బ్రవృత్తుండ నై తి నీవు సంపవలయు నని
లే దీగురుభీష్మాదు లెట్లును లేకుండువార నాచేతం జచ్చినవీరి నెల్లను జయిం
చినవాఁడ వగుటకు నిమిత్తమాత్రమ్మ గమ్మ లెమ్మ రాజ్యమ్మ
గై కొను మనిన విని [2]వడవడ వడంకుచుం జేతులు [3]మొగిడ్చి గద్గదకంఠం
బుతో గాండీవి యి ట్లనియె,

216. తే. అంబుపవమానసూర్యచంద్రానలాది, వివిధ [1]తత్త్వంబులును నీవ విశ్వలోక
సంప్రవర్తనకరుఁడవు శాశ్వతుండ. వచ్యుతుండవు పుండరీకాక్షు నీవు.

---

213. 1. ప్రజ్వలింపుచున్న, ప్రజ్వలించుచున్న - కొన్ని ప్రతులు. 2. మరుద్విశ్వేదేవా
శ్వినులు - ఆ. ఔ. జ. ల. వీ. శ. ష. 3. ప్రశంసించెదరు - వ; పరివేష్టించె
దరు - చ. బ. 4. పొడగని నాకు - ఓ. 5. మాలి - ఝు, న. వ. 6. వైరక్షిం
పుము - కొన్ని ప్రతులు.

214. 1. నై కాయత్తచి - పెక్కు ప్రతులు. ణాయత్తుండవై యిత్తరిన్ - బ.

215. 1. సంహారంబునకు - స. కొన్ని ప్రతులు. వడ వడ - పెక్కు ప్రతులలో లేదు.
3. మొగిచి - ఆ. ఒ. ఓ. ఔ. జ. త. వ; మొగుడ్చుచు - ఐ. క; మొగుచుచు - డ. ర;
మోడ్చుచు - బ.

216. భూతంబులును నీవ - వ.

217. క. నిను నెఱుఁగ[1]కుండి యాదవుఁ, డని [2]సభుఁ డని మేనభావ యని
[3]యే సభాభో
జనములు సల్లాపంబులు, నొన[4]రించుచు మేలమాడుచుండుదు నెపుడున్.

218. తే. మఱియుఁ బెక్కులు లోకసామాన్యభంగు, లాచరించితి నీదెస నంతవట్టుఁ
దల్లిదండ్రులు ప్రజలకుఁ దప్పుదారు, లెల్ల సైరించునట్లు సహింపవలయు.

219. వ. అని సంప్రార్థనంబు సేసి పార్థుండు వెండియు నిట్లను నదృష్టపూర్వం బైన భవ[1]దీయరూపంబు గనుంగొనం బడయుటం బ్రమోదంబును బిట్టు చూచిన వెక్కసంబును హృదయ[2]వ్యథయునుం బుట్టియున్నయది నీతొంటిసౌమ్యాకారంబు గైకొని నిలిచి నాకు నాహ్లాదంబు సేయుము.

220. చ. అనుడు దయార్ద్రచిత్తుఁ డగునప్పరమేశ్వరుఁ డక్కిరీటి కి
ట్లనుఁ దప మాచరించి నిగమాధ్యయనం బొనరించి కానరా
దనఘ మదీయదివ్యపరమాకృతి వేర్చిన యేకభక్తిభా
వనమునఁ దోఁచు దీని జనవర్గము గానదు నీక చూపితిన్.

221. వ. నీకు హృదయవ్యథం బొంద నేల మూఢత్వంబు విడిచి విగతభయుండ వై సంప్రీతచేతస్కుండవు గమ్మని [1]చెప్పి [2]పూర్వప్రకారరూపంబు దాల్చి నిల్చినం గనుంగొని కౌంతేయుం డాసౌమ్యరూపంబు సూచి సచేతనత్వంబు నొందితిఁ బ్రకృతిస్థుండ నై తి నని పలుకుటయు వాసుదేవుండు మత్కర్మపరుండును మద్భక్తుండును నైనవానికి నన్నుఁ బడయవచ్చు నని యతని నాశ్వాసించి.

222. తే. అతఁడు మఱియును బ్రహ్మవిద్యాన్వయమునఁ, దనకు సందిగ్ధ మైనట్టి
దాని నెల్ల

---

217. 1. కుండ – వ. 2. సభ వని – హ. 3. యేను సభా, జనములు – ఉ. ఒ. క. వీ శ. స; యాసన, భోజనములు – ణ. 4. రింపుచు – ల.

219. 1. దీయదివ్య – పెక్కు ప్రతులు. 2. వేదనయునుం – ఒ. న.

221. 1. చెప్పి విశ్వమయుండైన సర్వేశ్వరుండు సర్వతోముఖం బైన సర్వలోకపరిపూరితం బైన సర్వయోగీంద్రమనోనివాసం బై యవాఙ్మనసగోచరం బైన సర్వోత్కృష్టమూర్తి నుపసంహరించి పూర్వప్రకారంబు – ఉ. ఒ. ఓ. పొ. జ. ప్రతులలో గల యధిక పాఠము. 2. పూర్వప్రకారంబు దాల్చి – పెక్కు ప్రతులు.

నడుగఁగా నమ్మహాత్మఁ డత్యంతకరుణఁ, దెలియఁ జెప్పుచు
హృదయసంచలత మాన్పె.

223. వ. ఇవ్విధంబునఁ బార్థున [1]కుపనిషదర్థజాతం బవగతంబు సేసి మనసుకసటు వాపి వివేకంబునకుం జేవ గలిగించి కృష్ణుం డీగుహ్యాతరజ్ఞానం బుపదేశించితి దీని నెఱింగికొని నీ కెట్లు సూడం బోలె నట్లు [2]ప్రవర్తింపు మనుపలుకు వలికి యింతకంఁటెం బరమరహస్యం బొక్కటి నెప్పెద విను మని యతని కిట్లనియె.

224. తే. క్రందుకొను సర్వధర్మవికల్పములను, నెడల విడిచి [1]దృఢంబుగ నే నొకండ
శరణముగ నాశ్రయింపుము సకలదురిత, ములకుఁ దొలఁగింతు నిన్నుఁ
బ్రమోద మొంద.

225. వ. ఇ ప్పరమోపాయంబు.

226. క. నియతియుఁ దపమును నీదెస, భయభక్తులుఁ గలిగి నాకు భక్తుం డై ని
శ్చయనిపుణుఁ డయినవానికిఁ, బ్రియమున నెఱిఁగింపు వలదు
పెఱవారలకున్.

227. వ. [1]అని వెండియుఁ బుండరీకాక్షుండు నాచెప్పిన [2]యది లెస్సగా నాకర్ణించితే నీయజ్ఞాన[3]సమ్మోహం బంతయుం బాసెనే యనవుడు నర్జునుండు.

228. ఉ. మోహతమంబు వాసెఁ దుది ముట్టిననీదుప్రపత్తి వీతసం
దేహుఁడ నై తి గాఢపరిదీప్త [1]మహోక్తిఁ గాంచి బోధస
న్నాహనిరామయస్థిరమనస్థితిఁ బొందితి సర్వలోకని
ర్వాహవినోద నీవిమలవాక్యము చొప్పున నెల్లఁ జేసెదన్.

---

223. 1. కు పరమజ్ఞానంబు కలుగుట కుపనిష - కొన్ని ప్రతులు. 2. ప్రవర్తిల్లు మను - కొన్ని ప్రతులు.

224. ధృవంబుగ - కొన్ని ప్రతులు.

227. 1. అని చెప్పి వెండియు - కొన్ని ప్రతులు. 2. దీని లెస్స, వాని లెస్స - కొన్ని ప్రతులు. 3. సమ్మోహ తిమిరం బంత - ఇ. ఊ. ఎ. త. వీ. శ.

228. 1. మహాస్మృతి - ఈ. ఖ. ఘ. ట. ద.

229. వ. అని పలికి యప్పర[1]మపురుషునకు సభక్తికసాష్టాంగదండప్రణామంబు సేసి పార్థుండు గృతార్థుం డై ధృతాయుధుం డయ్యె నని చెప్పి సంజయుండు వెండియు నిట్లనుం గురుకులేశ్వరా యేను మునిగణేశ్వరుం డైన పారాశర్యు[2]కారుణ్యంబునఁ గృష్ణార్జునుల యద్భుతపుణ్యసంవాదంబు వినుటకు మహాయోగీంద్రహృదయానందకరుం డైన యద్దేవుని దివ్యరూపంబు గనుటకుం బాత్రభూతుండ నైతి నమ్మహాత్ముండు దనమధురవాక్యంబుల నుపదేశింప నత్యంతగుహ్యం బైన యోగప్రకారంబు విశదంబుగా ననుసంధించితి నమ్మహానుభావులసంభాషణములు నవ్విశ్వరూపుని మహానీయాకారంబునుం దలంచి తలంచి యచ్చెరు వందుచుఁ బ్రియం బందుచునుండుదు నని మఱియును.

230. తే. అధిప యోగీశ్వరేశ్వరుం డైన కృష్ణుఁడును ధనుర్ధరవర్యుఁ డర్జునుఁడు నెచట
నిలిచి రచ్చట విజయంబు నీతి సిరియు, భూతి నిత్యంబు లగు నిది నాతలంపు.

231. వ. అనిన విని ధృతరాష్ట్రుం డిట్లనియె.

232. క. ఇవ్విధమున నాయిత మై, [1]క్రొ వ్వెలరారంగ నిలిచి కురుపాండవులం
దెవ్వరు మునుగడఁగిరి రణ, మెవ్విధి [2]నూలుకొని చెల్లె నెఱిఁగింపు తగన్.

-: భీష్మని ప్రథమదివసయుద్ధము :-

సం. 6–42–1

233. వ. [1]అనుటయు సంజయుం డతని కిట్లనియె భవదగ్రనందనుం [2]డత్యంతోదగ్ర వ్యగ్రుం డై యాగ్రహంబునం బనిచినం బ్రకటి[3]దోర్గర్వదుర్దముం డగు

---

229. 1. మేశ్వరునకు - కొన్ని ప్రతులు. 2. ప్రసాదంబున - ఒ. ఓ. ఔ. ల.

232. 1. క్రొవ్వలరారంగ - ఉ. ఊ. ఏ. ఝ. డ. 2. నూల్కొనియె పిదప నెటి - ఏ. ఐ.

233. 1. అనవుడు - పెక్కు ప్రతులు. 2. డత్యంతవ్యగ్రుం డై - కొన్ని ప్రతులు. 3. దోర్దర్పదుర్ద - వీ. శ. ష.

దుశ్శాసనుండు పురికొలుపం గురుసైన్యంబులు శంఖభేరీమృదంగాదినిస్వ
నమ్ములు సెలంగ గాంగేయుండు దొలు[4]తం గదలఁ గేతుశోభాభిరాముం
డగుచు నుద్దామ [6]గతిం గవిసినం గనుంగొని.

234. ఉ. పాండునృపాలనందనులు పావని మున్నగ నేచి యప్డు భీ
ష్ముండు గడంక మై నడచుచోటికిఁ [1]జక్కటి గాఁగఁ ద్రోచి యొం
డొండ కడంగి సేన తమయుబ్బున [2]కుబ్బఁగ నన్యసైన్యవే
దండముఖాంగముల్ దృణవితానముగాఁ గొని నిర్వికారు లై.

235. వ. ఉరవటించు సమయంబున.

236. క. ఘనతరగర్జాధ్వానులును, ఘనపథమఖిలంబుఁ దూఁటుకట్టెడు తూర్య
స్వనములునుం గబలించుచు, ననిలతనయు సింహనాద మడరెం బెలుచన్.

237. వ. ఇట్లు ప్రతిభట[1]తురంగమాతంగంబుల గుండియ లవియ నందంద యార్చి
[2]వేర్చిన భీము నెదిర్చి దుశ్శాసనుండును [3]దుర్ముఖుండును దుష్ప్రహుం
డును దుర్మర్షణుండును వివింశతియు వృషసేనుండును జిత్రసేనుండును
[4]వికర్ణుండును [5]బురుమిత్రుండును దుర్యోధను చూడ్కికి వేడ్క సేయుచుం
దాఁకిన.

238. క. ఉద్యతు లై కవలును ధృ, ష్టద్యుమ్నుఁడుఁ గడఁగఁ దోన సౌభద్రుండున్
మాద్యద్గతిఁ గవియుడు నే,కోద్యోగత ద్రౌపదీసుతోత్కర [1]మడరెన్.

239. వ. ఇవ్విధంబున వృకోదరునకుం దలకడచి తాఁకి వజ్రనిభమ్ము లగువాలమ్ములు
సైలోపము లగు కౌరవవీరులపయిం గురియ నక్కుమారవర్గంబు ననర్గళ
ప్రసారం బగు శరాసారంబుల వారలఁ గప్పె నట్టియెడం గొండొకసేపు.

---

4. త వెడలి (లె) - జ. శ. ష. 5. రాముం డగుచు - ఈ. గ. ద; రామంబగుచు వా. పెక్కు ప్రతులు. 6. వృత్తింగ - గ. ద.

234. నడ్డము గాగ - చ. 2. కుండగ నవ్య - ఈ. ఏ. గ. ద.

237. తురంగ - పెక్కు ప్రతులు; కురంగ - వా. 2. వేర్చు - పెక్కు ప్రతులు. 3. దుర్ముఖుండును - కొన్ని ప్రతులలో లేదు. 4. వికర్ణుండును - పెక్కు ప్రతులలో లేదు. 5. బురమిత్రుం - పెక్కు ప్రతులు.

238. 1. ముపెసన్ - ఈ. గ. ఘ.

240. క. ఱిచ్చవడి యుభయబలములు, నచ్చెరువు[1]గఁ జిత్రరూపు లట్లుండ శర
ప్రోచ్చలితచండదీప్తిస, ముచ్చయములు పెలుచఁ బరగె ముసుఁగు
వడంగాన్.

241. క. పదపడి దుర్యోధనుఁ డు,న్మ[1]దుఁ డై తఱుమంగ ధర్మనందనుఁడు జయా
స్పదముగఁ బురికొల్పఁగ బె,ట్టిదముగ నొండొంటిఁ దలపడియె
సైన్యంబుల్.

242. సీ. కప్పారు రేణువు గమలాప్తబింబంబు రాహుమండల [1]మన రమణఁ గప్పుఁ
దెల్లనిరజము శోభిల్లు సంగ్రామ[2]రంగమునకుఁ దగు మేలుకట్టునట్లు
ఖచరకాంతలయలకములందుఁ గెందూళియళులపై పుప్పొడి ననుకరించు
నడరి పచ్చనిపాంసు వమరు దిశాభిత్తితలములఁ గనకంపుఁదగడుపగిదిఁ

తే. పాండవానీకమును గురుబలము నొక్క, పెట్ట రథగజహయభటాళీలచటుల
గతిఁ బరిఘుణ్ణసంగరక్షితితలముగ, వీఁక బెరసిన యత్తొలుతాఁకు నపుడు.

243. మ. కరిఘంటానిచయస్వనంబులుఁ దురంగస్ఫీతహేషాసము
త్కరనాదంబులు హేతిపంక్తిపటుసంఘట్టో[1]త్థరావంబులున్
ధరణీభాగనభోంతరం బడరి యుద్యత్తూర్యనానాధ్వని
స్ఫురణం బేమియుఁ దోఁప నీవ మొనలఁ భూపాలచూడామణీ.

244. వ. తదనంతరంబ.

245. క. కరికరశీకరతురగో, త్కరలాలాజాలరక్తధారాపటలీ
పరిషిక్తం బై సంగర, ధరణీరజ మడఁగె నద్భుతం బలరారన్.

246. క. కురుపాండవసైన్యంబుల, దొర లడియాలముల నొప్పుతో మెఱయుసము
ద్ధురవీరధ్వజములఁ బొలి,చిరి శౌర్యస్ఫూర్తి మూర్తి నేకొన్నక్రియన్.

---

240. 1. న – పెక్కు ప్రతులు.

241. 1. దమున – ఐ. ఘు.

242. 1. మనరమణ – పెక్కు ప్రతులు; మునరమణ – వా. కొన్ని ప్రతులు. 2. రంగమునకు మేల్కట్లు గట్టినట్లు – ఉ. ఎ. చ. ఝు. డ.

243. 1. గ్ర – ఎ. ఒ. ఓ. ఔ. చ.

247. వ. అట్టియెడ.

248. క. మీతండ్రి భవత్సుతులకుఁ, జేతోముద మెదవఁ గడఁగి సేన మిగిలి ప్ర
ద్యోతనుఁడు నభోమధ్య, స్థితుం డైనట్లు వెలిఁగె భీషణమూ ర్తిన్.

249. వ. ఇట్లు మెఱసిన.

250. ఉ. అర్జునుఁ డప్డు భీష్ముఁ గని యగ్గలికన్ గుణరావసంగమ
స్ఫూర్జితదేవద త్తరవళోభితుఁ డై రణకేళికౌతుకా
వర్జితచి త్తవృ త్తి ననివార్యపరాక్రమలీలఁ దాఁక న
స్ఫూర్జితరౌద్ర మయ్యె బహుళోగ్రమహాస్త్రగతాగతంబులన్.

251. తే. తఱిమి సాత్యకి గృతవర్మ్ముఁ దాఁక నతఁడు
నేచి మార్కొన[1] నిరుమేను పూచి యొప్పు
మిగులు మోదుగుప్రూఁతల పగిది గాఁగ
నడరె [2]మార్కొన్న రెండువాలంపగములు.

252. చ. మదమునఁ [1]గోసలేంద్రు నభిమన్యుఁడు దాఁకిన నాబృహద్బలుం
డెదిరి కడంగి సూతుఁ బడ నేసి హయంబులఁ [2]జంపఁ [3]జూడ్కిఁ గెం
పొదవఁగఁ [4]బార్థసూనుఁడు మహోగ్రత నట్టుల చేసి కేతనం
బు దునిమి విల్లు ద్రుంచి శరపూరితగాత్రునిఁ జేసె నాతనిన్.

253. తే. [1]భీమసేనునిపై మనభీష్ముఁ డలుక, నడరె నక్కురుముఖ్యుల యస్త్రశస్త్ర
కౌశలంబులు సూడ నక్కజము లైన, నచ్చెరువు నొంది సేనలు పిచ్చలింప.

254. సీ. వీఁకమై నకులునిఁ దాఁకి దుశ్శాసనుఁ డత్యుగ్రబాణచయమునఁ బొదివె
నక్కుమారుఁడు దరహాసాభిరాముఁ డై భల్ల మొక్కటి దొడ్డి విల్లు దునిమి
యే డ్తెఱ నిరువదియేనుదూపులు వడి నడరింప రయమున నతఁడు నొండు
వి ల్లెత్తికొని శరవితతి నంతంతన నఱకి పాండవు కేతనంబు ద్రుంచె

---

251. 1. న్న - పెక్కు ప్రతులు. 2. మార్పడి - పెక్కు ప్రతులు.

252. 1. కారవేంద్రు - ఒ. ఝ. ట. డ. 2. ద్రుంచి - ఈ. ద. 3. జూడ్కి కింపొదవ - ఐ. గ. జ. ద. మ. శ. 4. పాండుపౌత్రుడు - డ.

253. 1. భీముపై నుగ్రముగమన - కొన్ని ప్రతులు.

297. తే. ఇట్లు పాండవసైన్యంబు లెల్లఁ గలఁగి, యిక్కడక్కడఁ బడుచుండ
నక్కజంపుఁ
గడిమి కచ్చెరువడి యొక్కకడకు వచ్చి, పాండుసూనులు నివ్వెఱపాటు
నొంద.

298. క. శాంతనవుఁడు దేజోదు,ర్దాంతుం డై నావెలుంగు ధర కెల్లను జా
లింతు నినుఁ డస్తశై లో,పాంతమునకుఁ జనిన నేమి యనిన ట్లుండెన్.

299. క. సోమాన్వయప్రదీపకుఁ, డీమెయిఁ దేజోవిశేష మెసకం బెసఁగం
గా మెఱయుట గనుఁగొని సి,గ్గై మఱువడు మాడ్కిఁ గ్రుంకె నర్కుం
డంతన్.

300. తే. జలరుహాంబులు పాండవసైనికుల మొ,గంబు లట్టుల విన్న నై
కాంతి దఱిఁగె
వారిమనముల భీత్యంధకార మడరు,కరణిఁ జీఁకటి యెడనెడఁ
గవియుఁ దెంచె.

301. వ. అప్పుడు గయ్యంబు సాలించి.

302. తే. ఉభయసేనలుఁ దమతమయునికిపట్ల, కరిగెఁ దాతపరాక్రమస్ఫురణమునకుఁ
గురువిభుండును దమ్ములుఁ బరమహర్ష, భరితహృదయు లై
యుండిరి భరతముఖ్య.

303. వ. అని సంజయుండు భీష్మాటోపంబు నెఱ్ఱె నని పలుకుటయుఁ దొలునాఁటి
కయ్యంబున గాంగేయుచేత న ట్లయినఁ బాండునందనులు పదంపడి యేమి
సేసి రని యడిగిన.

304. చ. నిగమశిఖావిహారమహనీయ మునీశ్వరభావనీయ స
ర్వగురుమహానుభావ మధురప్రకటాప్రతిమస్వభావ దే
వగణని షేవ్య వారిగిరివాసవినోదవిభావ్య విశ్వలో
కగతవపుర్వికస్వర వికారవిదూరవిలాసభాస్వరా.

305. క. దూరాంతికదుర్గమవి,స్తార సుగమసన్నివేశతావదచలస
ర్వారంభక నిష్క్రియ సం,స్కారోజ్జ్వల విశ్వసంప్రకాశనమూర్తి.

306. మాలిని. నిరతిశయమహత్త్వోన్మేష నిర్ధూతదోషా
విరతిహృదయరమ్యావేశ నిత్యప్రకాశా
భరితభువనతేజోభవ్య యోగానుభావ్యా
స్ఫురితగుణ[1]నమశ్రీపుణ్యనైపుణ్యగణ్యా.

గద్యము : ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన
శ్రీ మహాభారతంబున భీష్మపర్వంబునందుఁ
బ్రథమాశ్వాసము.

# శ్రీమదాంధ్ర మహాభారతము

## భీష్మపర్వము - ద్వితీయాశ్వాసము

—o—o—o—

1. క. శ్రీ నిర్మాణ విచక్షణ
తా[1]నిష్టాపరకటాక్ష ధర్మసరోజా
సీన [2]నిరంజన [3]భక్తో
ద్యానవసంతాయమాన హరిహరనాథా.

-: ధర్మజుఁడు గోపాలదేవుపాలికిం జనుట :-

సం. 6-46-1

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కి ట్లనియె.

3. తే. అట్లు [1]దనవారు మేలుచే యైనభంగి
[2]వినినధృతరాష్ట్రుఁ డాసూతతనయుతోడ
నెలమి నఁటమీఁదివృత్తాంత మెట్లు [3]సెప్పు
మనినఁ గురువంశ[4]వర్య యి ట్లనియె నతఁడు.

4. వ. ఆరాత్రి ధర్మ[1]తనయుండు విషణ్ణ[2]చిత్తుం డై తమ్ములం దగు[3]వారలం
[4]గూర్చికొని [5]గోపాలదేవుపాలికిం [6]జని [7]యతనితో ని ట్లనియె.

---

1. 1. నిస్తారక - ఆ; నిర్హేతుక - న. 2. నిరంతర - ఉ. య. 3. భక్తధ్యాన-న. ప.

3. 1. దమ - స; తమ - పెక్కు ప్రతులు. 2. వినియు - ఊ. జ. త. ద. 3. చెల్లె ననిన - ఉ. య. 4. వర్యున కనియె - ఇ. గ. శ; వరున కిట్లనియె - ఉ. ఎ. బ. య; విభున కిట్లనియె - ఐ; ముఖ్య - ష.

4. 1. పుత్రుండు - పెక్కు ప్రతులు. 2. హృదయుం డై - ట. త. ద. 3. రాజులం - బ. 4. గూర్చుకొని - పెక్కు ప్రతులు. 5. ఆపచ్ఛరణ్యుం డైన గోపాల - ఔ. య; ఆపచ్ఛరణుం డైన గోపాల - ఉ. ఒ. చ. 6. బోయి - ఎ. త. 7. యతని కిట్ల నియె - క. ఝ. ప.

5. చ. ఎరగలి[1]చిచ్చు [2]గాఁటడవి [3]యెల్లను బెల్లుగ నొక్కపాయగా
దరికొని [4]రూపడంచినవిధంబున [5]నిక్కడిసేన యంతయుం
దరమిడి [6]చంపె భీష్మ్మ[7]బలదర్పమహోగ్రత [8]గంపె [9]నింక నే
బిరుదొకొ నీలమేఘ మనఁ బేర్చి యనిం దెగటార్చు నాతనిన్.

6. చ. అలవి యెఱుంగ నేరక మహాత్ముని లోకముతోడి[1]పాటిగాఁ
దలఁచితి బేల నై తి శర[2]తాడనపీడితు లై రి నీమఱం
దులు నమరాపగాతనయుతోడిరణంబునకుఁ దిశాధినా
థులు [3]నఱుమంగఁ జాల రని తోఁచుచునున్న ది నామనంబునన్.

7. చ. అతని జయించు నంచు [1]మన మర్జును [2]నెంతయు నమ్మి[3]యుండఁగా
నితఁడును సంగరంబున [4]నుపేఱుకుఁ డయ్యె వృకోదరుం డొకం
[5]డ తటికిఁ జొచ్చి [6]దోర్బలము డాఁపక పోరెడు నేమి సేయు నా
కితనిని [7]నితనిం దడవ నేటికిఁ [8]గయ్యపు[9]జోలి మానెదన్.

8. క. [1]నరపతుల నెల్ల భీష్మ్మ[2]న, కెరగా నొప్పింపఁజాల నే నడవులకుఁ
[3]మరలం [4]బోయెద [5]నచటం, దిరిగెదఁ గూరాకు గోసి తినియెద ననఘా.

---

5. 1. వచ్చి – ఆ. ఓ. న. 2. కారడవి – పెక్కు ప్రతులు. 3. నేర్చుచు – ఐ; నెల్లను–ఝ. 4. రూపణంచిన – ఏ. చ. ట. న. బ. మ. య. 5. నీకడి – ఆ. 6. చంప – ఊ; చంపి – ఏ. 7. భుజ – ఉ. ఏ. య. 8. కంపె – పెక్కు ప్రతులు. 9. యింక – పెక్కు ప్రతులు.

6. 1. వానిగా – ఈ. క. గ. ద. 2. తాడిత – ఊ. ఓ. ఝ. ద. బ. 3. నమరంగ – అ. ఎ; నడరంగ – ట; నెదురంగ – ప; నడుపంగ – మ.

7. 1. మన యర్జును – పెక్కు ప్రతులు. 2. బెద్దయు – పెక్కు ప్రతులు. 3. యున్నచో – ఝ. డ. 4. నుపేఱితు డయ్యె – ఆ. ఏ. శ. ష. స. 5. డతనిని డాసి – ఊ; డతనికి జొచ్చి – ఎ. ఏ. క. న. ప. ర. వ. 6. ప్రాణములు డాపక – ఇ. 7. నాతనిం – జ. ట. ప. వ. శ. 8. కయ్యము – పెక్కు ప్రతులు. 9. జూడ – గ. ద; జాలి – న. ప. బ. వ.

8. 1. పర – న. 2. న కరిగా – ఘ. 3. మరలగ – అ. ఓ. న. బ. ల. హ. 4. జని యెద – ఒ. ప; జని విను మచ్చట – మ. 5. నచటన తిరిగెద – పెక్కు ప్రతులు.

9. క. నీమాట [1]మెయిన [2]చేయుదు, [3]మే మెయ్యది యైన
నెందు నెప్పుడు మాకుఁ
దామోదర యశుభస్థితి, లేమి శుభము [4]కలిమి నీదులీలయ కాదే.

10. వ. చేయం గలపని యెయ్యది పనుపు [1]మనినం[2] బద్మనాభుండు పాండవాగ్ర
జున కిట్లనియె.

11. ఉ. నెవ్వగ యింత యేల విను నీ కెదు రెవ్వరు నీదుతమ్ములం
[1]దెవ్వరు సూచినఁ జగము [2]లన్నియు గెల్వఁ గ[3]లారు లావునం
[4]గ్రొవ్విన భీష్మ నోర్చు రణకోవిదుఁ డైన శిఖండి యేను నీ
కొవ్వనివారి నెల్లఁ గ్రమయుక్తి లయం బొనరింతు నెమ్మెయిన్.

12. క. సత్యపరాక్రముఁ డగునీ, సాత్యకిబాహాబలంబు సమరవిహారా
ద్యత్యముఁ జూచెదు గాదే, యత్యాశ్చ[1]ర్యంబు లితనియస్త్ర[2]విధంబుల్.

13. శా. ఉద్యద్విక్రము లైన[1]యీ ద్రుపదమత్స్యోర్వీపతుల్ [2]నిన్ను సం
పద్యోగోజ్జ్వలుఁ జేయఁ బూని [3]కడఁకం బ్రాణంబు [4]లీనున్న ని
ట్లుద్యోగం బెడలంగ [5]నేమిటికి నీ కుర్వీశ [6]వే యేల ధృ
ష్టద్యుమ్నుం డొకరుండ విద్విషదవష్టంభంబు [7]మాన్పింపఁడే.

14. వ. అనవుడు ధర్మ[1]తనయుండు ధృష్టద్యుమ్ను [2]నాలోకించి.

---

9. 1. మైన – ఎ. క. జ. ల; యైన – బ; మీద – హ. 2. నడచెద – ఉ. ఎ. ఐ. ఓ. 3. నే మెయ్యది – ఘ. జ. వ. ల; మే మెయ్యెడ నైన – ఒ. వ. 4. గలిమి – వా; కలిమి – పెక్కు ప్రతులు.

10. 1. మనుటయు – ఉ. ఎ. ఒ. ఔ. మనిన పద్మ – పెక్కు ప్రతులు. 2. న నప్పద్మ – ఇ;

11. 1. దెవ్వడు చూ – పెక్కు ప్రతులు. 2. లెన్నియు – వ. శ; లెల్లను – బ. 3. జాలు– పెక్కు ప్రతులు. 4. గ్రొవ్వున – ద. వ. శ.

12. 1. ర్యములు నితని – డ. 2. బలంబుల్ – ఉ. ఏ. డ. వ.

13. 1. యాద్రుపద – పెక్కు ప్రతులు. 2. సర్వ – ఐ. వ. 3. కణకన్ – పెక్కు ప్రతులు; యనికిం–శ. ష. 4. లీనుండ – పెక్కు ప్రతులు. 5. నేమిటికి నోయుర్వీశ – హ. 6. వెయ్యేల – ఒ. ఔ. ఘ. డ. బ. మ. 7. మాయింపడే – ఉ. ఔ. జ. డ.

14. 1. సూనుండు – ఊ; నందనుండు – ఎ. ఒ. డ. 2. నవలోకించి – ఖ. ఝ. డ. ల.

15. ఉ. పాండవసైన్యసంఘపరిపాలన సేయు నితండ యంచుఁ గృ
ష్ణుం డభిషేకసంపదుపళోభితుఁ జేయఁగ నాధిపత్య ము
ద్దండతఁ [1]బూని తీన్నృపులుఁ దమ్ములు నేనును [2]జుట్టి రాఁ జమూ
మండలి నూలు[3]కొల్పికొని మార్తుర [4]నోర్చినఁ గాక యెయ్యనే.

16. వ. అని యగ్గించినం బొంగి [1]పృషతపౌత్రుండు గుంతీపుత్రున కిట్లనియె.

17. చ. జగ మెఱుఁగంగ ద్రోణు ననిఁ జంపుట[1]కై సృజియించె ధాత న
న్మగఁటిమి గాఁగ [2]దీనిఁ బలుమాఱు ననం బని లేదు భీష్మఁ డా
దిగఁ గురుసేనలోన గణుతింపఁగఁ బేర్చినయోధకోటి నా
మొగమునఁ బడ్డ [3]నెట్లడరి [4]ముట్టెదనో యటు [5]సూచుచుండుమీ.

18. [1]పృషతకులముఖ్యుఁ డిమ్మెయిఁ బేర్చి [2]పలుకు
సంగరోత్సాహకరవాక్యభంగి కపుడు
పాండుసుతులును సకలభూపతులు సంత
[3]సంబు నొందిరి హరియుఁ[4]బ్రియంబు[5]నొందె.

19. వ. [1]తదనంతరంబ యుధిష్ఠిరుండు ధృష్టద్యుమ్ను [2]న కిట్లనియె.

---

15. బూనితిన్ – ఏ. ఒ. మ. ల. 2. జూడ నీచమూ – ఈ. ఐ. గ. ఘ. ద. వ. 3. కొల్పుకొని – పెక్కు ప్రతులు; కొల్పితిమి – మ; కొల్పు మని – ర. 4. గెల్చిన– గ. ద.

16. 1. ద్రుపదపుత్త్రుండు– ఈ. గ. ద.

17. 1. టకున్ – పెక్కు ప్రతులు. 2. దాని – పెక్కు ప్రతులు. 3. యట్లడరి – ఈ. ఊ. ఏ; నెట్లదరి – వ; నెట్టడరి – ర. 4. ముట్టుదునో – ఈ. ఝ. 5. చూచి యుండుమీ – పెక్కు ప్రతులు.

18. 1. పృషద – ఈ; పృషధ – పెక్కు ప్రతులు; వృషత – ప. 2. పలుక – క. న. ప. మ. ల. హ. 3. సమున – ఓ. చ. న. హ. 4. ముదంబు – ఒ. ఓ; నుత్సవము బొందె – జ. 5. బొందె – ఆ. ఊ. క. డ. న. హ.

19. 1. తదవసరంబున – త. బ. 2. నకు యుధిష్ఠిరుం డిట్లనియె. – ఊ.

20. ఉ. తొల్లి గురుండు దానవులతోడిరణంబున వజ్రపాణికిం
[1]దెల్లమి గాఁగఁ [2]జెప్పె నది దీప్తతరం బగు[3]నొడ్డనంబు [4]శో
భిల్లుచు వైరిదృష్టులకు [5]భీకర మై చనుఁ [6]గ్రౌంచనామకం
బెల్లి ఘటింపు నీదువెర వేర్పడ [7]నమ్మొన [8]యద్భుతంబుగన్.

21. వ. అనిన విని యతం డట్లు చేయువాఁడ నని పలికె నట్లు గలంకదేటి కృష్ణు
వీడ్కొని యెల్లవారల నిజనివాసంబులకుం బోవం బనిచి ధర్మతనయుం
డభ్యంతరావాసంబున కరిగెఁ బ్రభాతం బగుటయుఁ బాండవసైనికుల
కెందంబులతోడన యరవిందంబులు వికాసంబు నొందెం బదంపడి తదీయ
ప్రతాపోదయసహవర్తి యగుచు మార్తాం[1]డోదయంబు వెలుంగుటయుం
గాలోచితకృత్యంబులు నిర్వర్తించి కౌంతేయాగ్రజుండు [2]వెడలెఁ గ్రౌంచ
వ్యూహంబు [3]సంఘటించు నెడం జంచుత్వంబు [4]భజించి ఫల్గునుండు గాండీ
వకపిధ్వజంబులు [5]మెఱయం బొలిచి నిలిచెఁ గుంతిభోజుండును [6]శైబ్యుం
డును జతుస్థానం[7]బులం [8]దేజరిల్లిరి [9]ద్రుపదుండు [10]శిఖకు నమరె దశార్ణ
[11]శూరసేనకిరాత[12]దేశాధీశులు కంఠాకారంబుఁ [13]దాల్చిరి భీమసేనుండును
ధృష్టద్యుమ్నుండును దక్షిణవామపక్షంబు [14]లయిరి సౌభద్రసాత్యకిద్రౌప
[15]దేయ పౌండ్రచోళ[16]పాండ్యులు భీమసేను[17]వలను నకులసహదేవసై
డింబళంబరవత్సమహీ[18]పతులు ధృష్టద్యుమ్ను[19]దిక్కునం [20]బన్నిరి కేకయ

---

20. 1. దెల్లము – పెక్కు ప్రతులు. 2. జెప్పినది – ఇ. ఊ. క. శ; జెప్పె నతి – ఈ. గ. ఘ. చ; జెప్పిన ప్ర – ఆ. వ. 3. నొడ్డణంబు – ఆ. ఓ. ఔ. ద. ప. మ. శ. 4. శోభిల్లను – ఝు. డ. వ; శోభిల్లగ – ప. శ. ష. 5. భీషణ – వీ. శ. ష. స. 6. క్రౌంచ – పెక్కు ప్రతులు. 7. నిమ్మొన – ఇ. ఎ. ఏ. బ. మ. ష; నెమ్మొయి – జ. ద. 8. యుద్భటంబుగన్ – ఖ. ఝు. మ. య. వ. హ; కద్భుతంబుగన్ – ర. ల; నొడ్డణంబుసన్ – ద; నొడ్డణంబులన్ – గ.

21. 1. డుండుదయం బు – ఒ. గ. చ. ద; డోదయం బై – ల; డోదయం బగుటయు – ఈ. ఎ. 2. వెడలి క్రౌంచ – పెక్కు ప్రతులు. 3. సమకట్టించునెడ – ఐ. 4. వహించి – ఉ. ఒ. చ; భజియించి – ఖ. 5. మెరయ నెరయంబొలిచి – మ. 6. శైభ్యుండును – పెక్కు ప్రతులు; సౌభ్యుండును – ఊ. 7. బునం – ఆ. ఊ. ఐ. 8. శోభిల్లిరి – ఇ. 9. ధృష్టద్యుమ్నుండును శిఖండియు శిఖకు – ఏ. 10. శిఖండియు నడుమ – ఐ; శిఖండి నడుమ – వ. 11. శూర సూపకిరాత – ఆ. ఇ. ఉ. ఔ. చ; దేశంబు రాజులు – అ; కిరాతసూపాది – ద. 12. దేశంబుల రాజులు – ఐ. 13. నం బొలిచిరి – అ. 14. లైరి – పెక్కు ప్రతులు. 15. దేయులును బుండ్ర– పెక్కు ప్రతులు. 16. పాండ్యులును – ఊ. క. ఖ. గ. వ. 17. వలనను – పెక్కు ప్రతులు. 18. పతులును – పెక్కు ప్రతులు. 19. వలననుం – త. వ. 20. జనిరి – ఊ.

కాశిరాజుల[21]తోడం [22]గూడి విరాటుండు జఘన[23]భాగభంగికిం దగియుండె హూణపతిప్రముఖులు పరివేష్టింప [24]వెన్నయి యుధిష్ఠిరుం [25]డొప్పె నివ్వి ధంబున మోహరించిన యప్పుడు.

## -: భీష్ముని ద్వితీయదివస యుద్ధక్రమము :-

సం. 6_47_1

22. తే. పుండరికంబు లుద్దండపుండరీక, చారుభంగి [1]లేయెండ కెంజాయ [2]నొప్పె
నంత నక్కడఁ గురుబల మధికరభస, తుములముగఁ [3]ద్రోచి
నడతెంచె సమరమునకు.

23. వ. అయ్యవసరంబున దుర్యోధనుండు భీష్మద్రోణాశ్వత్థామకృపశల్యకృతవర్మల నాలోకించి.

24. క. ఒకఁ డొ[1]కడ పాండు[2]పుత్త్రుల, సకలబలంబులను [3]గెలువఁ జాలుదు [4]రుగ్రా
ధికశౌర్య[5]సత్త్వు లందఱు, నొకతల[6]యఁచె మిమ్ము నోర్వ నోపునె
హరుఁడున్.

25. క. ఐనను గ్రౌంచవ్యూహవి, [1]ధానంబున మోహరించి దారుణచారు
స్థానక మై కుంతీ[2]సుత, సేన యొలిచె మనము[3]నిర్విశేషంబునకున్.

---

21. నొడఁ – స. 22. గూడ – పెక్కు ప్రతులు. 23. భాగంబునకుం – ఖ. ల; భాగంబునం దనరి – ఝు. డ; భాగంబునకుం దగి – ఖ. త. వ; భాగంబున దగిలి – ఊ. 24. వెన్నై – పెక్కు ప్రతులు. 25. డు నిలిచె – ట; డు వెన్నుదన్ని యొప్పె – వ.

22. 1. లేయెండ – పెక్కు ప్రతులు; నియుండె – ల. 2. నొప్పి – వ. 3. ద్రోచె – ఒ. ల.

24. 1. కడె – ల. 2. పుత్త్రులు – వ. 3. గలప – ఏ; గెల్వ – న. 4. రస్త్రాధిక – ట. వ. 5. శక్తులిందఱు – పెక్కు ప్రతులు. 6. యట – ఆ. ఏ. మ; యై – వ; యై నడ మిమ్ము – న; యై మిమ్ము – బ. వ.

25. 1. ధానమునను – ఏ. 2. సుతుసేన – ఇ. ఉ. ఎ. 3. నవ్విశేషంబునకున్ – ఉ. ద. వ. వీ. ష.

26. క. అనురూపము లగుమాటొడ్డొ,నమల్ ప్రస్ఫురితములు
దృఢంబులుగాఁ దీ
ర్చినఁ గాక తెలిం గగునే, యని మొన లేర్పటిచెఁ
గౌరవాన్వయముఖ్యా.

27. వ. దుశ్శాసనవికర్ణవిందానువిందులును శూరసేనయవనత్రిగర్తకురుదేశం
బులవారు నొక్కవలనను ద్రోణాచార్యుండును గుంతలదశార్ణవిదర్భు
లును గాంధారసింధుసౌవీరపతులు నొక్కదిక్కునను భీష్ముండు మహా
సైన్యంబుతో నడుమనుం గా మూఁడుమోహరంబు లయ్యెఁ గృత
వర్మయు శల్యుండును నశ్మంతకాశ్మీరులు గొందఱు దమ్ములుం దానును
మానవేంద్రుండును వెనుకదెస నిలిచె ని త్తెఱంగున రెండుబలంబులు నా
యితంబు లై శంఖభేరీమృదంగాది తూర్యస్వనంబులు సెలంగ నొం
డొంటిం గదియనడచె ననిన విని ధృతరాష్ట్రుం డివ్విధంబునం గదిసి
యెవ్వ రెట్లు గయ్యంబు సేసి రని యడిగిన నతనికి సంజయుం డి ట్లనియె.

28. తే. ఏచి దుర్యోధనుండు చేవీచి యెలుఁగు, సూపి పురికొల్ప నెంతయు
నేపుమిగిలి
మనబలంబులు పాండుకుమారసైన్య, సమితితోఁ దాఁకె నత్యంత
సంకులముగ.

29. వ. అట్టియెడ.

---

26. 1. రూపంబుగ – పెక్కు ప్రతులు. 2. నములు – పెక్కు ప్రతులు; నమున్ – వ; నముంబ్ర – ఐ. ఓ. న. మ. 3. మును – పెక్కు ప్రతులు. 4. దృఢంబును – పెక్కు ప్రతులు. 5. లేర్పించె – ఆ; యేర్పరచె – ఉ. ఓ. చ; దీర్పించె – ఇ. ఐ. గ. జ. ద. వ.

27. 1. సుందోప సుందులును – పెక్కు ప్రతులు. 2. తికర్త – పెక్కు ప్రతులు. 3. వారలు – పెక్కు ప్రతులు. 4. వలనను – ఈ. ఎ. త. ద. 5. సైన్యంబులతో– క. వ; సైన్యంబులతో డ – ట; వ్యూహంబుతో – బ. 6. మొగంబు – మ. స. 7. సంశప్త – జ; నశ్వత్థామయు – ట. 8. నాయితం బై – పెక్కు ప్రతులు. 9. మృదంగ ప్రముఖ – క. వ; మృదంగ తూర్య – ఒ. ఔ. 10. తూర్యంబులు – అ. ఏ. 11. నొండొంటికిం – జ. 12. నడిచె – ఎ.

30. ఉ. ఱెక్కలు [1]సించి కంఠమున ఱేకులు వాపి శిరంబు [2]వ్రచ్చి వే
రుక్కునఁ [3]గ్రొంచచంప మగు[4]నొడ్డు గలంగఁగఁ జేసి భీష్ముఁ డే
[5]దిక్కునఁ దాన యై [6]దళలు దీటుకొనఁ శర[7]కోటి నింపఁ గెం
వెక్కినకంటిక్రేవ చెలు వెక్కుడు సేయఁగఁ గ్రీడి కృష్ణుతోన్.

-: అర్జునుఁడు భీష్మునిమీఁదికి రథంబు దోలించి విజృంభించుట :-

సం. 6-48-2

31. మ. మనసేనం [1]గలగంగఁ [2]జేయుచు మదిఁ మందాకినీనందనుం
డు [3]నసుం గైకొనకున్న వాఁ [4]డితనియాటోపం [5]బడంగించెదఁ
నిను [6]మెప్పించెదఁ [7]జూడు ఖేచరులు వర్ణింపన్ విజృంభించెదఁ
దనుజధ్వంసి రథంబు వే [8]పఱపు ముద్యద్విక్రమ[9]ప్రక్రియన్.

32. క. అనిన విని [1]విష్ణుఁ డాజి,ష్ణునిఁ గనుఁగొని యేను నీమనోరథము తెఱం
గువకుఁ దగ రథము గడవెద, వినుఁ తిర మై నాదు పఱుకు వీర[2]వినోదీ.

33. చ. గజిబిజి లేక [1]యుబ్బక యఖండితశౌర్యము [2]నస్త్ర[3]పీర్యమున్
భుజబలముం బొగడ్త [4]వడ భూరిపరాక్రమ[5]శాలి భీష్ము న
క్కజముగఁ దాఁకి యద్దెస నకంపితు లై [6]నడతెంచుశల్యకుం
భజకురురాజు లచ్చెరువు[7]పాటు భయంబును బొందఁ జేయుమీ.

---

30. 1. నుల్చి - బ. 2. వుచ్చి - ల; వుచ్చి - ద. 3. క్రౌంచ - ఇ. ఈ. ఉ. ఎ. క. గ. ఘ. జ. ఝ. డ. ల; గ్రౌంచ - ఏ. ఐ. ఒ. ఓ. ఔ. ఖ. చ. ట. త. బ. మ; గొంచ - శ. 4. నొడ్డణముం గలగంగ భీష్ముడే - ఆ. ఔ. జ. న. 5. దిక్కునఁ-అ. 6. దెసలు - ఈ. క. ఖ. ఝ. డ. బ. వ. 7. వృష్టి - మ. స.

31. 1. దలగంగ - ఈ; కలగుండు - ఉ. చ. 2. జేయుడు - ల. 3. నునన్ - ల. 4. డతని - ఇ. న. బ. మ. వ. 5. బణంగించెదన్ - వెక్కు ప్రతులు. 6. మెచ్చిం చెద - వెక్కు ప్రతులు. 7. జూచు - వెక్కు ప్రతులు; జూచి - ఉ. 8. వనుపు-ఒ; పరపు - ఐ. గ. వీ; పరుపు - ద. న. వ. 9. క్రీడకున్ - అ. ఎ. శ. ష.

32. 1. కృష్ణుం - ఐ. గ. చ. త. ద. మ. ష. 2. విచారా - ఏ; వినోదా - ఈ.

33. 1. యుబ్బునన - ఈ. వ; యుండక - ఉ. 2. చూవి యేపుతో - ఊ. 3. విద్య యున్ - ఆ. వ. 4. పడ - ఈ. ఖ. ఝ. డ. ద; గన - జ. 5. భాసి - ఆ. ఊ. ఓ. క. య. వ. 6. జనుదెంచె - అ; జనుదెంచు - ఏ. ఔ; చనుదెంచు - ఐ. ల. 7. వాటు - జ.

34. వ. అని పలికి యచ్యుతుం డు[1]చితరయంబున రథంబు నడప ధనంజయుండు దన కడ్డం బై నకూరసేనసేనా[2]కాననంబు [3]పటుబాణపరంపర యను మహో [4]వాతవేగంబున బడలుపడం జేయుచుఁ గవిసినం గని గాంగేయుం [5]డెదిర్చి పేర్చి [6]డెబ్బదేడుక్రూరనారాచంబు లేసిన నప్పుడు గూడుకొని ద్రోణుం డిరువదేనింటను శార[7]ద్వతుం డేనూటను [8]వికర్ణుండు మూఁటను శల్యుండు తొమ్మిదింటను దుర్యోధనుం డటువదినాల్గింటను రభసోల్లాసంబున నేసిన.

35. క. అవి యెల్లను [1]బైఁ గురియఁగ, నవికలమూ ర్తి యగు
[2]ననిమిషాధిప[3]తనయుం
[4]డవిరళవర్ష ము మీఁదం, [5]గవియంగా నొప్పునగము[6]కరణిం [7]బొలిచెన్.

36. వ. ఇట్లు సుస్థిరుం డై.

37. సీ. ఇరువదే[1]నమ్ముల సురనదీ[2]నందను ద్రోణుని నటువదిబాణములను
దొమ్మిదిసునిశితాస్త్రమ్ములఁ గృపుని వికర్ణశల్యుల విశిఖత్రయములఁ
రారాజు [3]నై దునారసముల నొప్పించె నప్పుడు గడఁగి సాత్యకియు మత్స్య
జనపాలకుండు ధృష్టద్యుమ్నుఁడును ద్రౌపదీ[4]సూనులును సుభద్రాసుతుండు
తే. [5]భీష్మునకుఁ దోడుపడువారి [6]బెట్టుదాఁక, నతఁడు ఫల్గును నేఁబదిశితశరముల
నేసి [7]పేర్చినఁ గౌరవు లెల్ల నార్వ, నటుక [8]యాతఁడు గురుసేనఁ దటియఁ జొచ్చె.

---

34. 1. రథం బతిరయంబున – ఈ. గ. ఘ; రథం బధికరయంబున – ల. 2. సముదయంబు – మ. 3. బడలు వడం జేయుచు – ఒ. 4. వర్తపవనవేగంబున – ఈ. గ. ద. 5. డు పేర్చి యెదిర్చి – పెక్కు ప్రతులు. 6. డెబ్బదియేడు – పెక్కు ప్రతులు; డెబ్బదేను – ఏ. ఓ. గ. జ. డ. 7. ద్వతుండు మూటను – పెక్కు ప్రతులు. 8. వికర్ణశల్యులు తొమ్మిదింటను – పెక్కు ప్రతులు.

35. 1. బయి – ఔ. ఘ. 2. ననిమిషాధిపు – ఉ. వ. 3. సూనుం – ల. 4. డవిరత – ఉ. 5. గవియు మెరువు కరణి బొలిచె గడుసుస్థిరుడై – వ. 6. కైవడి నొప్పెన్ – ఉ. ఘ; కయివడి నొప్పెన్ – ఎ. 7. నిల్చెన్ – ల.

37. 1. నంబుల – ఈ. ఉ. 2. సూనుని – పెక్కుప్రతులు. 3. నయిదు – ఔ. 4. సుతు – మ. 5. భీష్మునికి – ఇ. 6. బిట్టు దాకి రతడు – పెక్కు ప్రతులు. 7. యార్చిన – ఈ. ఏ. ఒ. శ. 8. యాతండు – ఎ. ఓ. ఔ.

38. వ. ఇట్లు [1]క్రేడించి గాంగేయు డించి గాండీవి దనయరదంబు రయంబున.

39. క. వఱపి [1]రథికులను సూతుల, నటీకిన క్రమోడుపడి యుండె నానారథముల్
వెఱ చఱచిరి కురువీరులు, పఱిపఱి యై మనబలంబు [2]భయముం
బొందెన్.

40. వ. అట్టియెడ నీకొడుకు [1]నీతండ్రితో ని ట్లనియె.

41. చ. తన భుజసార మేర్పడఁగ దర్పితుఁ డై మనయందుఁ జేయఁగ
లిగినృపకోటి [1]నెల్ల నవలీలమెయిఁ [2]మును మించి క్రుంచె న
ర్జునుఁ [3]డదె నీవు [5]సూడ ననురూపమె నీ కిది మున్ను కర్ణ భం
డనము దొలంగఁ జేసి తకటా [5]యిటు లొప్పరికింపఁ బాడియే.

42. వ. అనిన విని యనిమిషనదీనందనుం డితం డింత యొప్పనిపల్కు వల్కనే
యని మనంబునం గుత్సించుచు [1]భీభత్సుదెసకు నడరుటయు దుర్యోధన
వికర్ణులు వలపటను గురుపుత్రుండు దాపటను గూడ [2]కొని యా[3]క్రీడివైఁ
బటుశరపరంపరలు పరగించి రతనికి నన్నలుఁ దమ్ములు బాసట యయి
కడంగి కవిసి రిట్లుదొరలు దల[4]పడిన నిరువాఁగు[5]ను జిందమ్ములు గర్జిల్ల
సందడికయ్యంబుగాఁ జెనంగిన గాండీవిగాంగేయు లొండొరులచండబాణం
బులఁ ద్రుంచుచు [6]వర్మంబులు సించుచు నొకళ్లొకళ్ల [7]వెలిమావులం బడ
గలం దాఁక [8]నేయుచుం జేసి పోరుసమయంబున.

---

38. 1. గేడించి – పెక్కు ప్రతులు.

39. 1. యోధులను – ఉ; వెస సూతురథికుల – ఎ. ట. 2. భయమును బొందెన్ – ఊ. ట; భయమునఁ బొదలెన్ – ష.

40. 1. మీ – పెక్కు ప్రతులు.

41. 1. కెల్ల – ఈ. 2. నిను నెంచక – ఎ. 3. డిటు – ఔ. జ. న. వ. శ. ష; డిదె– ఇ. ఈ. ఏ. 4. సూడుమ – ఝు. డ. 5. మరి నీటు లొప్ప – బ.

42. 1. వివ్వత్సు (చ్చు) నిదెస – గ. ఘ. ద. 2. కొనియాడం బోవక తోడన యాక్రీ
డివై – ఒ. చ. జ. య. 3. కిరీటివై – ఓ. 4. పడ్డ నిరు – ఏ. వ. 5. లంజిం
దంబులు – ఆ; లచిందంబులు – ఈ; నుంజిందంబులు – క. 6. మర్మంబులు – ఓ.
క. చ. జ. ఝు. ట. డ. వ. 7. చేచేతి తూపులు పడగలం – గ. 8. నెగయుచు – ఐ.

43. తే. ఆపగానందనుండు మురారియురమ, బాణవితతి[1]ని భేదింప శోణితమునఁ
[2]దోఁగి యతఁ డొప్పె దలిరాకు [2]దుఅఁగలింప, మెఱయు
నవపారిజాతంబు తెఱఁగు దాల్చి.

44. క. కనుఁగొని కోపంబున న,ర్జునుఁ డమరనదీతనూజసూతుని నొప్పిం
చిన నాతఁ డతనియరదము, మునుఁగంగాఁ [1]జేసె బాణముల[2]వెల్లువలన్.

45. క. ఆ[1]వెల్లువ శరజిహ్వాల, ద్రావి ధనంజయ[2]మహోగ్ని దరికొని [3]కవియం
గా వెగ డొందెడుకురుబల,దావము [4]శాంతనవు, డంబుదముక్రియఁ[5]గాచెన్.

46. వ. [1]ఇ త్తెఱంగున నెక్కువదక్కువలు లేక యక్కజంబుగాఁ బో[2]రు[3]వారిం జారణ
సిద్ధగంధర్వాదులు [3]గనుగొనుంచుండి తమలో[4] ని ట్లనిరి.

47. ఉ. ఒండొరుచండవిక్రమము [1]లో[2]ర్తురు వీరల కాక [2]వీరితో
నొండొకరుండు మార్కొనఁగ [3]నోపునె పూని కృతాంతుఁ డైన నా
ఖండలుఁ డైన [4]నివ్విధపుఁగయ్యము [5]లెక్కఁడ [6]నై నఁ [7]గంటిమే
పాండవకౌరవో[8]త్తములబాహువిలాసము [8]లిట్టు లుండునే.

---

43. 1. నాటించిన – ఝ. డ. 2. దొరగి యొప్పెను – ఏ. ఐ. 3. దొంగలింప – ఆ. ఎ. ఐ. గ. చ. జ. త. బ.

44. 1. నేసె – పెక్కు ప్రతులు. 2. వెల్లువునన్ – ఆ. ష; వెల్లొదవన్ – వ; వెల్లువునన్ – త; వెల్లెసగన్ మ.

45. 1. వెల్లువు – ఆ. ఝ. మ. వ. 2. దవాగ్ని – ఐ. వ. 3. కదియన్ – ఆ. జ. ట. శ. ష; కవయన్ – ఊ. 4. గాంగేయు డంబుదము – ఖ. వ. 5. నార్చెన్ – ఆ. ఎ. శ; మార్చెన్ – న.

46. 1. ఇవ్విధంబున – పెక్కు ప్రతులు. 2. వారలం జూచి వారణసిద్ధ – ఊ; వాని ఖచర చారణసిద్ధ – త. 3. కనుంగొని తమలో – ఈ. ఘ. త. ద. శ. ష.

47. 1. లొప్పగ – ప. 2. వీరిలో – ఆ. ఊ. ఏ. 3. నొప్పునె – ఎ; నోర్చునె – ఐ. వ. 4. నివ్విధము కయ్యము – పెక్కు ప్రతులు. 5. లెయ్యడ – ఈ; లెచ్చట – శ. 6. నేని – బ. 7. గంటిరే – ఆ. ఉ. 8. లిట్ల యుండునే – ఆ. ఒ. ఓ. క. ఘ. చ. ట; లిట్టు నుండునే – ఐ. వ; నింత యొప్పునే – ఝ; లింత యొప్పునే – డ. త.

## :- ధృష్టద్యుమ్న ద్రోణాచార్యుల యుద్ధము :-

సం. 6_49_1

48. వ. అని [1]యగ్గించి [2]రంత మార్తాండుండు గగనమధ్యవర్తి యయ్యె [3]నప్పుడు ధృష్టద్యుమ్నుండు ద్రోణాచార్య[4]పయిం గవిసిన నతండు.

49. తే. [1]సూతు నొక్కవాలమ్మున ప్రుక్కసేసి, యశ్వముల నాలుగింట [2]ను
బడఁగఁ జేసి
సిడము నడిమికి వెసఁ ద్రుంచె వెడఁదవాతి,దొడ్డ[3]తూపునఁ గురుసేన
[4]దొంగలింప.

50. క. ఆధృష్టద్యుమ్నుఁడు స,క్రోధుం డై బాణ[1]వితతి గురిసిన దృఢసం
వేధం బగునారస మ,య్యోధాగ్రణి యేసి నఱకె నుఱక యతండున్.

51. క. ఆచార్యుఁ దీవ్రఘననా,రాచము [1]లేయంగఁ ద్రుంచె ప్రగ్గున నవి వ
మ్మై చెడి[2]పోయిన నార్చెం, జూచి భవద్బలముఁ బాండుసుతసైన్యంబున్.

52. వ. ద్రోణుం డలిగి శరాసనంబు ద్రుంచిన.

53. ఆ. పార్షతుండు శక్తిఁ బరగింప [1]నతఁడు ము,త్తునియఁ జేసె మఱియు
ద్రుపదసుతుడు
వెక్కుశక్తి లొక్కవెట్ట[2]వైచినఁ దును,మాడె రయము మెఱయ
నగ్గురుండు.

---

48. 1. యెరిగించి రపుడు – ఐ; నిశ్చయించి రంత – ఖ. ఝు. వ; యుగ్గడించి – వ
2. రప్పుడు – అ. ఏ. ఓ. ఔ. ల. 3. నంత – క. 4. ను చాకిన నతండు – ట.

49. 1. సూతు నొకనారసంబున – ఏ; సూతు నొక వాలురమ్మున – ల. 2. క్రొవ్వి
డఁగ – అ. త; క్రొవ్వణఁగ – ఈ. ఎ. ఐ. ఓ; నునవని గూల్చె–ట; బడంగ నేసి – ప. వ.
3. యమ్మున – ఎ. ర. 4. తురు (ర) గలింప – ఒ.

50. 1. సమితి – ఏ. ఝు. ట. డ. త. బ. ల.

51. 1. గతి జేసినపుడు గ్ర – అ; వై గవిసినపుడు గ్రక్కున–ఐ; వడి నేసె నపుడు గ్రక్కున–
ఖ. గ. ద; పొడిచేసె నపుడు గ్రక్కున – మ. 2. నప్పుడ యార్చె – ఆ.

53. 1. నడుమ ముత్తునియ గాఁగ జేసి ద్రుపదసుతుడు – ఎ. 2. వేసిన దును – ఆ.

54. తే. వృషత[1]పౌత్రుండు గద వైవఁ [2]బిడుగుఁ బోలె నడరునెడఁ బొడిగాఁ
జేసె నస్త్రగురుఁడు
భల్లముల గట్టి మైమఱు వెల్లఁ [3]జించి యతని [4]నెత్తుటిలో ముంచె
శితశరములు.

55. ఉ. ఒండొకచాప [1]మెత్తికొని [2]యుగ్రత నాపృషతాన్వయాగ్రగ
ణ్యుం డడరించు[3]నారసము లుచ్చి చనంగ గురుండు గ్రొవ్విరుల్
నిండినకింశుకంబురమణీయతఁ జూడఁగ నొప్పి వానివి
ల్వించియు రెండు సేసి యవలీల హయంబుల సూతుఁ జంపినన్.

56. మ. విరథుం డై పొలివోనిబంటుతన[1]మునఁ వేగంబు [2]నొప్పంగ బి
ట్టరదంబున్ [3]డిగునప్డు చేతిగద ను గ్గి రాల నేసెన్ ధను
ర్ధరుఁ డవ్వీరుఁడు వాలునుం బలుకయుఁ ఘోరాకృతిం [4]బుచ్చికొం
చు రయంబారఁ గడంగి బె ట్టడర సంక్షోభించె నీసైన్యముల్.

57. క. గురుఁ డను నురుతక[1]గిరి ని,ష్ఠురభంగిం [2]బుట్టి వచ్చు సునిశితబాణో
[3]త్కరచండవేగనదికి నె,దురు చన రా దయ్యె నపుడు ధృపదసుతునకున్.

58. క. గతి [1]గుందియుఁ [2]బై ఁ దొరఁగెడు, శితశరములు పలకజడియఁ
జేయుచు ద్రుపద
క్షితిపతి[3]సుతుండు మెఱయఁగ, నతిరయమున ననిల[4]తనయుఁ
డడ్డము సొచ్చెన్.

---

54. 1. పుత్రుండు – ఉ. ఓ. న. మ. వ. 2. బిడుగువోలె – ఇ. ఐ. ఔ. ఘ. ఝ. ట. న. ప. మ. ల. 3. ధృం (త్రుం) చి – పెక్కు ప్రతులు. 4. మే నెల్ల ముంచెను శిత – ఎ; నెత్తుటిలో దోచె – ల.

55. 1. మెత్తుకొని – పెక్కు ప్రతులు. 2. యొక్కట నా – డ. 3. సాయక – అ. ఐ. వ.

56. 1. ముద్వేగంబు – పెక్కు ప్రతులు. 2. నుప్పొంగ – గ. 3. దిగు – ఱి. 4. బుచ్చు– పెక్కు ప్రతులు.

57. 1. గతి – ఎ. ఖ. ఘ. బ. 2. గప్పనేయు – ఉ. ఎ. 3. తక్కరవేగంబున నతనికి – ఆ. ఒ. జ.

58. 1. గురియంపై – ఎ. 2. పై గురిసిన – ల; పై గురిసెడు – క; పై దొరిసిన – వం 3. తనయుడు – ఉ. 4. సుతుడు నడ్డము – ఇ.

59. వ. ఇట్లు [1]సొచ్చి వృకోదరుండు గురుం గ్రూరాస్త్రప్రకంబున నొప్పించి పాంచాలపతిసుతు నొండొకయఁదం బెక్కిం చుట యుఁ గనుంగొని [2]సికొడుకు కళింగపతికిం జేయి వీచి వాయుతనయుం దలపడ నియోగించిన నతండు మహాసైన్యసహాయత్వంబునం బేర్చి భీమసేనుపై [3]నురవడించి నడచేఁ గుంభసంభవుండును [4]విజృంభితుం డై విరాటద్రుపదులం దాఁకె ధర్మ[5]తనయుఁడు ధృష్టద్యుమ్నుం [6]గలసికొని వెన్ను దన్ని నిలిచేఁ జేది కరూశదేశంబులబలంబులు మహాబలనందను[7]ముందటికి వచ్చె నట్టియెడ.

60. తే. [1]అడరెఁ గాళింగనాయకుం డగు శ్రుతాయు
వునకుఁ దో డయి వీఁక మైఁ దనిపాద
సైన్యమును దామ భీముపై సరభసముగఁ
గేతుమంతుండు ఫణిరాజకేతుఁ డలర.

61. క. భీమునిముందటిబల ము,ద్దామతఁ గాళింగసేనఁ దలపడి [1]హోతి
స్తోమావృత మై వ్రాలెను, భూమిపయిఁ [2]సగముసగము
పొలుపటి విటిగెన్.

62. ఆ. మదము మిగిలి [1]కేతుమంతుఁడు [2]గొంతేయు, వైకిఁ గవిసి
యతనిబాణశిఖల
[3]వ్రమంది[4]పోయెఁ గడఁగి [5]మంటలో నుటికిన, మిడుతవోలె
మెలఁగ మిడుక లేక.

---

59. 1. వచ్చి – పెక్కు ప్రతులు. 2. నీతనయుండు – పెక్కు ప్రతులు. 3. నురువణించి – పెక్కు ప్రతులు. 4. విజృంభితు లయిన – పెక్కు ప్రతులు. 5. పుత్రుండు– పెక్కు ప్రతులు. 6. గలపికొని – ఈ. ఎ. ఔ. చ. ఝు. ఢ. ద. బ. వ. వీ. శ. ష. 7. ముందరికి – పెక్కు ప్రతులు.

60. 1. అడరికా – పెక్కు ప్రతులు.

61. 1. హోమ – గ; హస్తి – ఝు. ఢ. 2. సామజములు పొలుపరి – ఇ. ఒ. ఝు. ధ.

62. 1. కేతుమంతుండు – పెక్కుప్రతులు. 2. భీముని – అ. ఏ. కి. మండి – వ 4. పోయి– ఈ. ఊ. ఒ. 5. మంటల – అ; మంటల కురికిన – ఏ; మంటపై – ఘ.

63. చ. పవనసుతుం గళింగనరపాలసుతుం డగు [1]శ్రక్రదేవుఁ డు
గ్రవిశిఖవృష్టిఁ [2]దేల్చి తురంగంబులఁ [3]గూల్చినఁ గ్రోధదీప్తుఁ డై
[4]యవిహతభంగి భూరిగద నాతఁడు వై చినఁ గూలె వాఁడు వ
ఱ్రవిహతిఁ గూలుచో ల మన సారథికేతుయుతంబుగా నిలన్.

64. వ. ఇవ్విధంబున నద్భుత[1]భయావహం బగు[2]పరాక్రమంబునం బేర్చి భీమసే
నుఁడు ఘటితకాంచనబిందుసందోహసుందరంబును దృఢవిశాలంబును నగు
పలకయుం గల్పాంతకృతాంత[3]జిహ్వాభీలం బగుకరవాలంబును [4]బుచ్చికొని
హతహాయం బగునరదంబు డిగ్గిన.

65. ఆ. కొడకుపాటుఁ జూచి కోపించి కాళింగ,పతి రయమునఁ దేరు వఱపి భీముఁ
[1]బొదివి పిడుగుఁ గొదమ వోని నారసము బి, ట్టేసె నది యతండు
వేసెఁ దునియ.

66. క. మదమున శ్రుకాయు వొక్కటఁ, బదునాలుగుతోమరములు వఱగించిననే
ర్పొదవఁగఁ బవనజుఁ డన్నిటిఁ, జిదురుపలుగఁ జేసె ఖడ్గచిత్రనిహతులన్.

-: భీమసేనునిచేత భానుమంతుండు సచ్చుట :-

సం 6-59-30

67. వ. అప్పు డాకళింగపతియనుజుం డగు భానుమంతుండు దంతి నికరంబుతో
నగ్రజునకుం దల మిగిలి పవమానసూను పై నడరి నిజఘటలకుం దలకడచి
యతనిమేన [1]నారాచంబు[2]లు వాటించుచుఁ [3]గదిసి [4]తన యెక్కిన
యేనుంగు నేపునం బురికొల్పిన.

---

63. 1. చక్ర – ఉ. ద. న; నగ్ర – బ. 2. ముంచి – గ. ద. 3. జంపిన – వ. 4. యవ
హత – పెక్కు ప్రతులు.

64. 1. విహారం బగు – ఎ. 2. రణంబు చెల్లిన – ఝ. డ. 3. జిహ్వాసమాభీలం బగు –
పెక్కు ప్రతులు. 4. బుచ్చుకొని – పెక్కు ప్రతులు.

65. 1. పిడుగు గొదమవోని పెట్టునారసమున నేసె – ఆ. ఔ. వ; పిడుగు గొదమవోని
పెద్ద నారసమున నేసె – ట; పిడుగు గొదమవోని బిట్టు నారసమున నేసె – జ. వ.

67. 1. నారసంబులు – ఎ. క. ఝ. డ. వ. 2. లేసి నొ (యొ) ప్పించుచు – గ. ద.
3. గవిసి – ఉ. ఊ. ఘ. ద. న. 4. తా నెక్కిన – ఈ. ఉ. ఘ.

68. శా. కుంతీసూనుఁడు సింహనాదమున దిక్కుల్ పిక్కటిల్లంగ దు
ర్దాంత[1]స్ఫారగతిం గరిం గదిసి [2]రౌద్రస్ఫూర్తి లంఘించి త
ద్దంతంబుల్ వెస [3]నెక్కి త్రొక్కి తునిమెఁ ధారాళర క్తచ్ఛటా
[4]క్రాంతం బై నభ మొప్ప వానిఁ బటుఖడ్గస్ఫారధారాహతిన్.

69. వ. [1]ఇట్లు భానుమంతు నంతకు[2]పురికిం బనిచి.

70. తే. మలఁగి గజకంథరము ద్రుంచి తొలఁగ నటికి,
కెంపు [1]దళుకొ త్త [2]వానితోఁ ద్రెగ్గులవాలు
నావృకోదరుపైఁ గవియంగఁ [3]జేయి, వీచె సేనకుఁ గాళింగవిభుఁడు గడఁగి.

71. వ. ఇట్లు ద్రుతాయువు [1]సేయి వీచినఁ దచ్చతురంగఁబులు వొదివినం బవనతన
యుండు నిజభుజశిఖరంబులు వెఱుగం దాను బాదచారి యగుటయు
నొంటి యైన తెఱంగునుం [2]దలంపనిదర్పంబునం బేర్చి రణక్రీడకుం జొచ్చి
కరవాలంబు శుండాలకుంభస్థలంబులు పగుల వ్రేసిన [3]మెదడంటి [4]మొదుక
నై నం గేతఁదండంబులు నటికి చులుకం జేయుచు రథికసారథిసహితంబుగా
నరదంబులు చక్కడంచి మొక్కలు వోయిన నస్థిసారంబు లగునశ్వశరీరం
బులు గోసి పారవైచి వాఁడి సేయుచు నుబ్బున [5]గుజ్జంబుల కుటికి
బడలుపడ నటిమఱి విసరిన [6]నోర వోయిన [7]సురియం జెరివి యవలీలం
గాలుబలంబులపైఁ బడి చక్కం జేయుచు మఱియు నానాప్రకారంబు
లగుచిత్రవధవిహారంబుల నమ్మోహరంబు విఘటితవిశ్రాంతపలాయితంబు
గావించి యపరాహ్ణంబునం గళింగపతిం గవియు నవసరంబున.

---

68. 1. స్ఫైర - పెక్కు ప్రతులు; స్థైర్య - ఝ. 2. చిత్ర - ఈ. క. ఖ. ఘ. ఝ. వ.
3. ద్రొక్కి యెక్కి - పెక్కు ప్రతులు. 4. కాంతుల్ బెట్టగ నొప్పి - ఐ; కాం
తంబై - పెక్కు ప్రతులు.

69. 1. ఇత్తెరంగున - పెక్కు ప్రతులు. 2. పురంబునకుం బుచ్చిన - పెక్కు ప్రతులు.

70. 1. దళుకొత్తు - పెక్కు ప్రతులు. 2. వాలుతో - పెక్కు ప్రతులు. 3. జేయు -
పెక్కు ప్రతులు.

71. 1. సేయు - పెక్కు ప్రతులు. 2. దలంపక - పెక్కు ప్రతులు. 3. మొదళ్లంట
నరికి - ఎ, మొదళ్లంటి - చ. జ. ట. డ. త. వ. 4. మోదుకొని - ఆ. ఉ. ఙ. వ;
ముదుక - ఆ. ఎ. జ. ఝ. డ. 5. నరుముచు నొండొరులకు - అ; నురుము జోదు
లకు - ఈ. 6. నొఱవలు - బ. స. 7. జేరియు జెరివియు - పెక్కు ప్రతులు.

72. తే. వివిధసన్నాహయుత[1]ముగాఁ బవనతనయు
తేరు [2]చగురథ్యములఁ బూన్చి తెచ్చి సూతుఁ
[3]డతనిముండట [4]నిలిపిన [5]నతఁడు [6]వాని
[7]నాదరంబునఁ గనుగొని యరద [8]మెక్కె.

73. ఉ. చాపము వేడ్కఁ [1]బుచ్చికొని సజ్యము సేయు నెడం గళింగుఁ డ
ప్లాపద[2]దీ ప్తపుంఖనవశాతశరంబులు నాట నేసినం
గోపితుఁ డై [3]కడంగి [4]బరగోలల[5]పోటుల [6]నుగ్రవారణా
టోప[7]ము [8]పేర్చునట్లుగఁ గడుఁ బెన డగ్గలి భీముఁ డుద్ధతిన్.

74. ఆ. అయిదునారసముల నాతనిఁ జదికిలఁ, బడఁగ నేసి మూర్ఛపాలు సేసి
యతని చక్రరథు లై నసత్యుని సత్య, దేవుఁ జంపి నభము [1]దివుర వాఱెఁ.

75. వ. అట్లు [1]శుశాయువు మూర్ఛిల్లినం దదీయసారథి రథంబు [1]దొలంగం దోలి
కొనిపోయినఁ గర్ణధారుండు లేనియానపాత్రంబునుం బోలెఁ [2]చదృలంబు
దిరుగుడు వడియె నప్పుడు కిమ్మీరవైరి శంఖంబు పూరించిన.

76. క. విని గాంగేయుం [1]డడరినఁ, గని ధృష్టద్యుమ్నుఁడును శిఖండియు నరిభం
జనుఁ డగు సాత్యకియు మరు, త్తనయుఁ గడచి [2]యతనిఁ
దాఁకి [3]దర్వ మెలర్పన్.

---

72. 1. ముగ – పెక్కు ప్రతులు. 2. వారువముల బూన్చి – త. 3. నతని – గ. ల; డతడు – ఐ; డరయ – ఒ. 4. బెట్టిన – ఆ; నిల్పిన – అ. ఉ. ఎ. ఐ. ట. 5. నపుడు–ఇ. 6. దాని – అ. ఒ. ఖ. చ. ప. వ. 7. నతిరయంబున – ఆ. ఒ. వ. 8. మెక్క – పెక్కు ప్రతులు.

73. 1. బుచ్చుకొని – పెక్కు ప్రతులు. 2. పుంఖదీప్త – ఉ. బ; లిప్తపుంఖ – పెక్కు ప్రతులు; పుంఖలిప్త – ఎ. 3. యతండు – ఉ. ఎ. ఒ. చ. మ. 4. పిడి – ఇ; పది – ఒ. గ. 5. పోట్లనుగ్రదారుణా – ఐ; పోట్లను నుగ్రవారణా – ఈ. ఒ. క. గ. ద. న. 6. మత్తవారణా – ఈ. బ. 7. మెలర్చు – వ; మదేభమట్లుగ – ఝు. డ. 8. పేర్చి – పెక్కు ప్రతులు; తీర్చి తానటు – ఐ; చేసి పేర్చిరి – మ.

74. 1. దిరుగనాచె – ఐ; దిరుగ నాఱ్చె – వ.

75. 1. దోలుకొని – అ. మ. 2. దద్బలంబులు – ఒ. త. ప.

76. 1. డెరిగిన – ఆ; డలిగిన – బ. 2. తాకి రతని – పెక్కు ప్రతులు. 3. దర్పం బలరన్ – పెక్కు ప్రతులు.

77. తే. బెడిదముగ [1]నేయ రథములపిండు మఱియుఁ,
[2]గవిసి [3]తోడ్పడ నతఁడు శిఖండి యొకడు
దక్క నందఱతనువులఁ బెక్కునిశితవిశిఖములు [4]నాటి బకరిపు వెగడుపఱిచి.

78. వ. అతనియరదంబు గుఱ్ఱంబులం గూల నేసిన వతండు కోపించి.

79. క. ఘనశక్తి వైవ నది శాం,తనవుఁడు ముత్తునియ నేయ దానం గోపం
బినుమడి[1]గా నుజ్జ్వలగదఁ, గొని యరదము డిగ్గి కవిసె ఘోరాకృతి యై.

80. క. [1]తదవసరంబున సాత్యకి, మదమునఁ గాంతేయుఁ గడచి [2]మంత్రంబున బె
ట్టిదముగఁ బడవైచిన[3]యెు, ప్పిదమున నస్త్రమునఁ గూల్చె భీష్ముని సూతున్.

81. వ. ఇట్లు సారథి వడటయు.

82. తే. వాయువేగంబు లైన[1]తద్వాహనములు, భీష్మతే [2]రెత్తికొని [3]పాఱఁ
బృథివి యద్రువ నపుడు మనసైనికులు గీచకారి [4]నెదుర, [5]నలికి [6]పాసిన బయ లయ్యె నతని మునుము.

83. వ. అట్టియెడ ధృష్టద్యుమ్నుండు గారవంబున నమ్మారుతిం దనరథం బెక్కించు
కొనియె నంతఁ గృష్ణానుజుండు దనతేరు సేరం దెచ్చి యాపృకోదరు
నుపలఱించి.

---

77. 1. వేయు - ల; నొరయు - గ; మెరయు - ద; నయిదు - బ; నేయు - పెక్కు ప్రతులు. 2. గదిసె - పెక్కు ప్రతులు. 3. తోడ్వడ - ఇ. ఈ. ఘ; తోడ్పడ్డ - క. త. ప. మ. 4. నించి - ఉ; ల నించి - ఎ. ఐ.

79. 1. యైయు - ఉ. ఎ. ఒ.

80. 1. తదనంతరంబ సాత్యకి - ఉ. ఊ. ఏ. ఐ. వ. 2. మార్గణములు - గ. జ. 3. యెుప్పిదముగ నొకయంత గూల్చె - ఆ. ఇ. ఈ. ఏ. ఐ. జ; యెుప్పిదముగ నొక కోల గూల్చె - ఉ. చ. ఝ. డ. ల; యెుప్పిదమున నొకకోల గూల్చె - ఎ. ఒ. ఖ. ట. న; యెుప్పిదమున నొకయంత గూల్చె - ఓ. ఐ. ఘ.

82. 1. యవ్వాహ - పెక్కు ప్రతులు. 2. రెత్తుకొని - పెక్కు ప్రతులు. 3. పోయె బెదరువడుచు - ఆ. ఓ. ఔ. న; పారె బెండువడగ - ఏ. ఖ. వ; పారె బెండువడగ-ద. 4. కెదురు - పెక్కు ప్రతులు. 5. నని - ఒ. గ; నవిసి - ఆ. ప. 6. పాటివ - వి. శ. ష.

84. ఆ. ఒంటిమైఁ గళింగు [1]నురవడిఁ దలపడి, పుత్రసోదరా
ప్తభూరిసైన్య
[2]హానుఁ జేసి కౌరవానీకములు సూడ, నుఱక [3]భంగపెట్టి [4]పఱపు టొప్పె.

85. వ. అని యగ్గించె నంతఁ గడంగి వచ్చుళల్యకృపాశ్వత్థామలం గని పార్షతుండు
దనయరదంబున నున్న భీమసేనుని సవినయంబుగా డించి నీవు నన్ను
వెన్ను దన్ని [1]చూడు మని పలికి యద్దెసం దేరు వఱపి యశ్వత్థామరథ్యం
బులం బదిబాణంబులం [2]బడ నేసిన నతండు శల్యునిరథంబు[3]పైకిం బోయి
పాంచాలపతి[4]సూనుమేన నిశితాస్త్రంబులు నినిచేఁ దక్కటియిరువురు నట్లు
చేసి రివ్విధంబున నమ్మువ్వురచేత నతం డొక్కరుండును బొదువం[5]బడి
యుంట దవ్వులం జూచి [6]విజయనందనుండు నిజస్యందనంబు [7]దోలికొని
వచ్చి కృపాశ్వత్థామలం [8]దొమ్మిదేసి యమ్ములఁ నొప్పించి మద్రపతి
[9]యంగమునఁ బంచవింశతివిశిఖంబులు [10]నాటించె వారును నతనిఁ బండ్రెండు
[11]శరంబు లేసి రాసమయంబున భవదీయపౌత్రుం డగులక్ష్మణకుమారుం
డయ్యభిమన్యుం దలపడి [12]మర్మభేదు లయిన[13]నారాచమ్ములఁ నొప్పించిన
నతం [14]డక్కుమారుఁ [15]బంచాశత్సాయకంబులం గప్పి తన[16]హస్తలాఘ
వంబు ప్రకటించిన.

86. తే. [1]లస్తకంబున కొలఁదికి లక్ష్మణుండు, వెడఁదయమ్మున నభిమన్యుతనయుఁ దనియ
నేసి యార్చినఁ గౌరవు లెల్ల [2]నార్వ, నతఁడు [3]పోకార్చి నతనిఁ బొంచి

---

84. 1. నురువడి – పెక్కు ప్రతులు; నురవడిమై దాకి – ఏ. [illegible] హతుని జేసి – ఆ. ఉ. ఓ. చ. ట. న. ప. ఫ. 3. భంగి – ఈ. ల. 4. పరచు – ఆ. ఉ. ఓ. చ. ట. న. [illegible]

85. 1. చూడుమీ యని – ఎ. ఔ. క. చ. 2. గూల – ఆ. ఇ. ఓ. [illegible] 3. [illegible]దిక్కు ఉ. ఎ. ఏ. చ. 4. సుతు – అ. ఎ. 5. బడుట – పెక్కు ప్రతులు. 6. విజయుండు గనుంగొనుచుండ సౌభద్రుండు – త. 7. దోలుకొని – పెక్కు పతులు; 8. దొమ్మిది యమ్ములు – ఎ. ఏ. వ; తొమ్మిది తొమ్మిది – ఈ. శ. ష. 9. యంగంబుల – పెక్కు ప్రతులు. 10. నాటించిన – పెక్కు ప్రతులు; నాటింప – ఉ. ఔ. వ. 11. సాయకంబుల నేసి–ఉ. ఎ. చ; శరంబుల నేసి – పెక్కు ప్రతులు. 12. మర్మభేదంబు లైన – పెక్కు ప్రతులు. 13. నారాచంబుల – పెక్కు ప్రతులు. 14. డక్కుమారునంగంబున – ఈ. 15. పంచవింశత్సాయకంబులం – ఊ; పంచశత – ల. 16. యస్త్ర–ల.

86. 1. లస్తకంబున్న – పెక్కు ప్రతులు. 2. నార్చిర – పెక్కు ప్రతులు. 3. పోక్కు– పెక్కు ప్రతులు.

V.R. NARLA MEMORIAL LIBRARY V.R. NARLA DPRI Acc. No. 10247

87. క. తనయుఁడు నొచ్చిన దుర్యో,ధనుఁ డర్జునతనయు[1]మీఁదఁ దనతే రలుకం
జన [2]నిచ్చుట గనుఁగొని [3]శాం,తనఁ[4] ద్రోణముఖరథికతతి వెసఁ గవిసెన్.

88. క. అటిముటి [1]నడరిన[2]రథికల, [3]తఱచునకు సుభద్ర[4]కొడకు దలఁకక తా నం
దఱ కన్ని రూపు లై యే, డ్తెఱ నవ్వుచు [5]నేటులాడె ధీరత మెఱయన్.

89. వ. [1]తదవసరంబున.

90. మ. కని తే రుప్పర[1]వీదిఁ [2]దోలుకొని యాకౌరవ్య[3]సైన్యంబు న
జ్జననాథుం దటిసీతనూజు [4]గురుఁ జంచద్బాణ[5]వర్షంబులన్
మునుఁగం జేయుచు దేవదత్త మెలమిన్ [6]మ్రోయించుచున్ సంగరా
వని యల్లాడ వియచ్చరుల్ వొగడ వివ్వచ్చుండు వచ్చెన్ వడిన్.

91. వ. అంతయుఁ గనుంగొని యధిష్ఠిరుండు [1]గడంగి సేనల కెల్లను [2]జేయి
వీచిన నొక్కఁ డెట్ట [3]యురవడించి కురు[4]సైన్యంబు దలంకం దలపడియె
నప్పు [5]డాదిత్యం గప్పి ధరణీరేణుపులు చీఁకట్లు [6]గవియింపం గరితురగ
నరగాత్రగళిత[7]రుధిరధారాసారం బది యడంగునట్లు సేసె నంత నర్జును
విధబాణపాతంబులఁ గౌరవానీకంబునం దునియ లైన శరాసనశరకర
వాలపరిఘపరశ్వధాదులును బటీయ లయినహరిశిరఃకుంభికుంభపదాతి

---

87. 1. దాకి – గ. ద. 2. నిచ్చిన – ఇ. ఈ. ఘ. వ. 3. శాంతనవుడు ద్రోణాది రథిక – కొన్ని ప్రతులు. 4. కృపద్రోణ రథికతతి – ఎ. ఔ. చ. బ.

88. 1. గవిసిన – ల. 2. రథికులు – మ. వ. 3. తరు (ఱు) ములు – ఐ. వ. 4. సుతుడు – ఇ. ఔ. జ. న. 5. వేటులాడె – ఒ. ఓ.

89. 1. తదనంతరంబున – ఊ. ద. య. వీ. శ. ష. హ; అంత – ఇ.

90. 1. వీధి – పెక్కు ప్రతులు (?) 2. దోలుకొని – పెక్కు ప్రతులు. 3. సైన్యం బులన్ జన – ఊ. చ. హ; సైన్యంబు లజ్జన – ఔ. 4. నని – న. శ; గురుచం – త. మ. ర. 5. వర్షంబునన్ – ఈ. ట. ప. 6. బూరింపుచున్ – ఇ; మ్రోయింపు చున్ – ఊ. ఎ. శ. ష.

91. 1. గణంగి – పెక్కు ప్రతులు. 2. జేయు – పెక్కు ప్రతులు. 3. యురువణించి– పెక్కు ప్రతులు. 4. సైన్యంబులు – పెక్కు ప్రతులు. 5. డాదిత్యునిం – పెక్కు ప్రతులు. 6. గప్పిన – అ. 7. రక్త – ఈ. ఘ; రుధిరాసారం – ఇ. ఏ. చ. ఝం. డ. ప.

కపాలప్రభృతులును [8]దుముురు లైనరథాంగధ్వజచ్ఛత్ర[9]చామరప్రముఖం
బులుం గలిగి కయ్యంపునేల కరంబు ఘోరం బయ్యె నట్టియెడఁ దమమీఁది
మానుషులు వడినం [10]జెడి [11]తిరిగెడుహాయగజస్యందనంబులును దురంగ
[12]మాతంగ[13]స్యందనంబులు రూపఱిన నేపఱి మెలంగునయ్యోయారోహ
కులును నె యాకులతం బొంది మనబలంబు దెరలి మరల వెఱచఱచి
కనుకనిం బఱచినం గృష్ణార్జునులు పాంచజన్యదేవదత్తంబులు పూరించిన
మందాకినీనందనుండు గుంభసంభవున కిట్లనియె.

92. తే. [1]కృష్ణసారథ్యమున [2]నొప్పుక్రీడి యిపుడు, కౌరవానీకముల [3]నెల్లఁ
[4]గసిమసంగి

కృష్ణసారథ్యమున నొప్పుక్రీడి [5]యైన, నెట్లు సేయంగవలయుఁ దా
నట్లు సేసె.

93. క. వినుమలుక వొడమి మిక్కిలి, కనుదెఱచిన [6]త్రిపుర[1]వైరికైవడి [2]యీ[3]య
ర్జునునందుఁ దోఁచుచున్నది, మన[4]మొనలుఁ బళము [5]గావు [6]మరలుపు
మింకన్.

---

8. దుము లైన – ఒ. చ. ఝు. వి; దుము ల్లైన – ఇ. ఖ. ప. న. వి. శ. ష. హ.

9. చామరంబులును – ఊ. ప. 10. జెనటిం – పెక్కు ప్రతులు.

11. తిరుగు హయ – అ. ఇ. ఉ. ఎ. ఢ. 12. వాహనంబులు రూపరిన – ఎ. ఒ.

13. రథంబులు – పెక్కు ప్రతులు.

92. 1. కృష్ణు – ఈ. 2. నొప్పి – ఈ. ఊ; జేసి – ఇ. య. 3. కెల్ల – ఎ. ఐ. వ. వి.
4. గసిమసంగె – అ. ఎ. ఔ. క. చ. ఢ. త. ద. న. వి. శ. 5. తనకు – ఇ. ఈ. క; దనకు – ఇ. ఈ. క. న. వి; తనను – ఘ; యెనసి – ఆ. ఓ. జ; యిపుడు – ష; యెపుడు – శ.

93. 1. విజయు – ఐ. మ. వ; దహను – ఊ. క. ఝు. ఢ. వ. 2. నయ్య – ఐ; నీయ–
బ. వ. వి. శ. ష. 3. యర్జున నందనుండు దోచెను – ఊ. జ. 4. మొనలును –
పెక్కు ప్రతులు; మొనలకు – ఉ. ఎ. ఔ. చ. జ. ఝు. ఢ. ల. 5. గాదు – పెక్కు
ప్రతులు. 6. మరలుప నింకన్ – ఇ. క. వి. ష; మరలుపు డింకన్ – ఈ. ఘ. వ;
మరలుప మనకున్ – ట.

94. వ. [1]పోక [2]నిలిచిన బలు[3]మానసులం [4]బెద్దయు [5]డస్సి యోహటించిన[6]య ట్లున్న వారు వారిజమిత్రుండు నపరగిరిశిఖరంబునకుం జేరె నేఁటికిఁ గయ్యంబు సాలింత మని [7]చెప్పి యతం [8]డియ్యకొన నెల్ల[9]వారలం దివియ నియమించి [10]నడపించె నప్పుడు పాండవులు పాంచాల[11]మాత్స్యాదిపరి వార[12]సహితంబుగా వార్పులు నెలంగి [13]నింగి మట్ట మరలి రిట్లు రెండవ నాఁటిసంధ్యాసమయంబున రెండుదెఱంగులవారును దమతమ[14]శిబిరంబుల కుం జనిరి మఱునాఁడు.

-: భీష్ముని తృతీయదివసయుద్ధము :-

పం. 6_62_1

95. క. రేపకడ రభసమున గం,గాపుత్త్రుఁడు సేనఁ గూర్చి గరుడవ్యూహం బేపారఁ [1]దీర్చికొని [2]ము,కై క [3]పొలుపును [4]బలుపు మెఱయునట్లుగ నిలిచెన్.

96. వ. దానికి ద్రోణకృతవర్మలు కన్ను లయిరి కృపాశ్వత్థామలు శిరం బయి నిలిచిరి తిగ ర్తులతోఁ [1]గూడి భూరిశ్రవశ్శల్యభగదత్తులను సౌవీరజయద్రథులును గంఠత్వంబు నొందిరి మనుజపతి యనుజులం దానును వె న్న య్యె విందా

---

94. 1. పోనీక – ఐ. చ. 2. నిలిపిన – ఆ. న; నిలిపినం – వ; నిల్చిన – చ. ద. 3. మానసులుం – పెక్కు ప్రతులు; మానసులును – ఉ. ఊ. ఐ. గ. ద. బ. మ. వ. 4. బెద్దయుం – న. 5. డప్పిపొంది – ఉ. ఎ. చ. జ. 6. వారగుదురు – ఘ. 7. చెప్పినన – ఊ. గ. ద. న. ల. 8. డియ్యకొనిన – ఒ. ఔ. డ. ల. 9. వారి నిం – ఉ. ఒ. ఔ. వారిని – ఈ. 10. తివియించె – ఆ. ఓ. ఔ. క. ఖ. న. వ. మరలించిన – ఉ. ఎ. ఒ. చ. జ; దీపించిన – ఝు; మరలి రట్లు – ల. 11. మత్స్యాది– ఊ. ఐ. చ. జ. త. న. 12. సమేతంబుగా – అ. ఊ. ఏ. 13. నింగి ముట్టి – ఈ. ఉ. ఒ. ఖ. ఘ. న. 14. విడిదల – ఊ. గ. ద.

95. 1. దీర్చుకొని – పెక్కు ప్రతులు; నందమర్చి – ఐ. 2. మూకై – ఆ. ఐ. ఓ. జ. వ. శ. 3 పొలుపున – ఊ. ఐ. ఒ. గ; పొల్చుచు – ప. 4. బలువునెరయు – ఆ. ఇ. ఝు. డ. న; బలుపునెరయు – ఖ. జ. బ. ల.

96. 1. గూడ – పెక్కు ప్రతులు.

నువిందులుం [2]గాంభోజుండును శూరసేనుండునుం బుచ్చం [3]బైరి మాగధ కళింగాది[4]గణంబులు దక్షిణపక్షం [5]బయ్యును గర్ణాటకోసలప్రముఖనికాయంబులు వామపక్షం బయ్యును [6]బొలిచిరి తక్కునుం[7]గలవారలుఁ గలయం బన్ని రంతం బాండవబలంబులును భండనంబునకు వెడలె [8]నయ్యవసరంబున నర్జునుండు.

97. క. మనమొనఁ గని ధృష్టద్యు,మ్ను న కి ట్లనుఁ బన్నఁ [1]బంపు మోహర మర్దేం
దుని [2]చందంబున దుర్యో,ధనుసై న్యముఁ బొదువుననువు దలకొనవలయున్.

98. వ. అనిన విని యతం డట్ల చేసినం బాండ్యమగధబలపరివృతుం డై భీమసేనుండు దక్షిణశృంగంబున నిలిచెఁ దదనంతరంబ విరాట్ద్రుపదులును మఱియు నీలుం[1]డును గాశకరూశగణసమేతుం డై ధృష్టకేతుండును నిలిచిరి శిఖండి సహితుం డగుధృష్టద్యుమ్ను [2]మున్నిడికొని యుధిష్ఠిరుండు శుండాలమాలికా [3]భీలంబుగా మధ్యప్రదేశం బలంకరించె నవ్వలన సాత్యకి మొదలుకొని యోలిన కవలును ద్రౌపదేయులు [4]నభిమన్యుండు [5]ఘటోత్కచుండుఁ గేకయ[6]పతులుం బన్నిరి సకల[7]లోకంబులకు రక్షకుం డైన రాజీవాక్షుం డెవ్వానికి రక్షణం [8]బొనర్చు నట్టి రథికశ్రేష్ఠుండు [9]డాపలికొమ్మునం బన్నెఁ దక్కటి[10]దొరలుం గలయమోహరించి రి ట్లుభయసైన్యంబులు

---

2. గాంభోజపతియు – ఈ. ట. ప; గాంభోజరాజు – ఉ; గాంభోజవిభుండును – ఘ. 3. బయ్యును – పెక్కు ప్రతులు. 4. బలంబులు – పెక్కు ప్రతులు. 5. బయ్యె – పెక్కు ప్రతులు. 6. నెడ నెడ – ఎ; బొల్చి నిల్చిరి – ప. 7. గలుగు వారలు – పెక్కు ప్రతులు. 8. నట్టిసమయంబున – గ.

97. 1. బనుపు – పెక్కు ప్రతులు. 2. చందమ్మున – ఎ; చందం బగు–న. వ; చందం బుగ – ఆ. ఐ. ఒ. బ; చందంబన – వ.

98. 1. డును నట చనంగాశ – పెక్కు ప్రతులు. 2. మున్నిడుకొని – పెక్కు ప్రతులు. 3. నిలయంబుగా – అ. ఏ; నీలంబుగా – ఏ. ఓ. ఔ. గ. చ. మ. వ; కారంబుగా – త. న; భిరామంబుగా – ప; భీల నీలంబుగా – ఖ. 4. ను నభిమన్యుడును – పెక్కు ప్రతులు. 5. ఘటోత్కచుండును – పెక్కు ప్రతులు. 6. పతులును – పెక్కు ప్రతులు. 7. లోకములకు – పెక్కు ప్రతులు. 8. బాచరించు – ఈ. ఔ. వ; బొనరించు–పెక్కు ప్రతులు; బు సేయు – ఉ. ఝ. 9. డాపటి – పెక్కు ప్రతులు. 10. వారలం – ఈ; వారలును – వా; వారును – ఇ. ఊ. ఒ. ఖ.

సన్నద్ధంబు లయి నడచి [11]నిస్సాణాదులరావంబులు సెలంగ రౌద్రంబు దలకొనం దార్కొనియెఁ దత్సమయంబున ధనంజయుండు మన[12]పదాతులు బడలువడం దనరథంబు వఱపించి శరంబులు [13]నిగిడించి.

99. క. అరదములు రథికవరులును, [1]హరిసారథి కేతుసహిత మై [2]పొడిపొడిగా,
గరులును జోదులు [3]డొల్లఁగఁ, దురగంబులు [4]రావుతులును
[5]దుత్తునియలుగన్.

100. క. [1]చేయఁ [2]దొడంగిన గాంధా, రేయులు వెస నొక్కఁ బెట్ట రేఁగి యతనిపైఁ
[3]గో యని [4]కవిసినఁ [5]గని కౌం, తేయులు [6]నందఱుఁ గడంగి తేరులు
పఱపన్.

101. వ. కని తమకించి బలంబులు రెండును గలయఁ [1]బెరయఁ [2]గెందూళి [3]యెగసిన.

102. క. [1]నామములఁ బితృపితామహ, [2]నామంబుల నుగ్రబిరుద[3]నామంబుల [4]సాం
గ్రామికు లెఱిఁగింతురు దము, నా మొన నీ మొనను [5]జూపు లడరక యున్నన్.

---

11. నిస్సాణాదిరావంబులు – పెక్కు ప్రతులు. 12. పదాతులం – ఖ. గ. ఘ. జ. ద. 13. నిగుడించి – పెక్కు ప్రతులు.

99. 1. హరులును సారథులు సహిత మై – ఈ. 2. పొడివొడిగా – జ. బ. వ; పొడి వడిగా – ఆ. ఏ. ఖ; పొడివడగా – న; పొడిగాగన్ – ఝు. ఢ. 3. డ్రొల్లఁగ – శ. ష; డుల్లగ – వ. 4. రాహుతులును – పెక్కు ప్రతులు. 5. తునియలుగాగన్ – ఏ. చ. ట.

100. 1. చేయం – ద. 2. దొణంగిన – పెక్కు ప్రతులు; దొడరిన – ద; దొరంగిన – ఖ. 3. కోయని – పెక్కు ప్రతులు. 4. కవియగ – పెక్కు ప్రతులు. 5. నా కాంతే యులు – పెక్కు ప్రతులు. 6. నందరును గూడి తెరలుపగన్ – ఉ; నందరును గడగి – అ; నందరును గూడి – చ.

101. 1. బెరసిన – పెక్కు ప్రతులు. 2. గెంధూళి – పెక్కు ప్రతులు. 3. గవిసిన – పెక్కు ప్రతులు.

102. 1. నామములు – పెక్కు ప్రతులు. 2. నామంబులు – పెక్కు ప్రతులు. 3. నామం బులు – ఉ. ఊ. ఐ; నామములను – ఇ. ఔ. క. ఘ. న. ప. మ. వ. 4. సంగ్రా మోత్సకు లెరిగింతురు నామొన – అ. ల; సంగ్రామోత్తము లెరిగింతురు నామొన – ఏ. ఐ. మ; సంగ్రామకు లెరిగింతురు – ల. 5. జూడ్కు – పెక్కు ప్రతులు.

103. తే. ఇవ్విధంబునఁ [1]గ్రందుపా టింత యైన, భీష్మ[2]కడఁక నీ[3]సై న్యంబు
భీముబలిమిఁ
జేసి యా[4]సేనయును నఫ్డు సిక్కు వడక, [5]పోరె నేమని చెప్పుదుఁ
[6]గౌరవేంద్ర.

104. క. శోణితము [1]వెల్లి [2]గవిసిన, రేణు వడంగుటయు మొనలు [3]ప్రియపడి వెస గీ
ర్వాణాసుర[4]సమరముక్రియ, బాణాదినిశాతహేతిపంక్తులు మెఱయన్.

105. వ. [5]పెనంగునట్టియెడ గాంగేయుండును గురుండును బురుమిత్రుండును సై ంధవుండును సౌబలుండును వికర్ణుండును పాండవసేనపయి నడరిన భీమసేనఘటోత్కచసాత్యకిశైబ్యచేకితానద్రౌపదేయులు వారిం దలపడినం బోరు ఘోరం బయ్యె నప్పుడు రథబృందంబులతో[2] భవదగ్రనందనుండు వాయునందనతదీయనందను లున్నయెడకు [3]నురవడించినం గని భీష్మద్రోణు [4]లతనిమించి వారలం దాఁకినం జూచి సవ్యసాచి యగ్రజునగ్రభాగంబునకు వచ్చి.

106. క. భూరిశరా[1]సారంబునఁ, గౌరవులకడంక [2]యుడిపె గాంధార[3]బలాం
భోరాశిఁ దటీయఁ జొచ్చిరి, వీరాగ్రణి సాత్యకియును [4]విజయసుతుండున్.

---

103. 1. గ్రందుపాటింత యైన – పెక్కు ప్రతులు. 2. కతన – పెక్కు ప్రతులు; కతమున– ఉ. ఒ. త. 3. బలమును – ఒ. 4. సైన్యము – ఆ. ఘ. 5. పోరిరేమని – ఎ. ఏ. మ. 6. భూపవర్య – ఐ. ఝు. డ. మ. వ; భూవరేంద్ర – అ.

104. 1. వెల్లు – పెక్కు ప్రతులు. 2. విరిగిన – ఏ; దొరగిన – ఒ. జ. త. వ; పెరిగిన – ఝు. డ; గురిసిన – బ; డొల్లిన – ఖ. 3. ప్రేయగ పడిగే – ఆ. 4. సమరక్రియ బాణౌఘనిశాత – ఝు.

105. 1. పెనంగి రట్టి – పెక్కు ప్రతులు; పెనంగెనట్టి – ఆ. ఈ. ఊ. క ఖ. గ. త. ద. బ. వ. 2. తోడ – పెక్కు ప్రతులు. 3. నురువణించినం – పెక్కు ప్రతులు. 4. లతనికి – పెక్కు ప్రతులు.

106. 1. సారంబుల – ఎ. ఒ. ఐ. చ. ప. 2. యుడిపి – పెక్కు ప్రతులు. 3. సుతాం–ఊ. 4. విజయుడును వడిన్ – అ. ఏ.

107. క. పొదివికొని శకునిబలము, న్మదగతి సాత్యకి[1]రథంబు నఱికిన నాతం
డది [2]దిగ్గదాఁటి ధై ర్య్యా,స్పద[3]మతి నభిమన్యు[4]తేరిపై కిం జనియెన్.

108. క. వారిరువురుఁ[1] జలమున గాం,ధారపతిప్రముఖరథిక[2]తతులఁ జంచ
[3]న్నారాచతతుల నొంచిరి, క్రూరతఁ [4]గవిసెన్ యుధిష్ఠిరుఁడు
[5]భీష్ముపయిన్.

109. క. భూరిబలఘోర [1]మగునా,భూరమణుని[2]కోలుతలుకుఁ బోవక భీష్మ
స్ఫారబలము ద్రోణునిదో,స్సారంబు[3]ను నచ్చి నిదుసై న్యము [4]పెనఁగెన్.

:- దుర్యోధనుఁడు భీమునితో యుద్ధము సేసి మూర్ఛిల్లుట :-

సం 6_54_15

110. చ. తదవసరంబునం బతి యుదగ్రత [1]భీమునిఁ దాఁకి [2]విస్ఫుర
ద్ప్రదరము లేసినఁ నగుచుఁ బాండవవీరుఁడు రాజు[3]మేన బె
ట్టిద [4]మగుబాణ మొక్కటి వడిం [5]గొని [6]తూఱఁగ నేయఁ [7]దేరిపై ఁ
జదికిలఁ బడ్డ మూర్ఛ నృపసత్తము లేవఁగ నీక కప్పినన్.

---

107. 1. బలంబు – జ. 2. దిగి కడింది – ఈ; దిగ్గద్రోవి – ఏ. ఖ. ఝు. త. ద; దిగ్గద్రోచి– చ. వ. 3. గతి – ఊ. ఖ. ఘ. ఝు. ట. ర. 4. తేరు పయికిం – త. జ. మ; 5. తేరుపై – వ; తేరువయి – ఊ.

108. 1. రక్కజముగ – ఐ. మ. వ. 2. వరులను – ఎ; తతులును – పెక్కు ప్రతులు; తతి చెన్నొందన్ – జ; తతులు చలింపన్, నారాచ – ఊ; ముఖ్యుల జించెన్, నారాచ – ల; తతులం జింపన్, నారాచ – వ. 3. న్నారాచంబుల – ఆ. ఏ; న్నారాచసమితి – ద. 4. గవిసెను – పెక్కు ప్రతులు. 5. భీష్మునిపైన్ – అ. ఉ. క. మ.

109. 1. ముగ – ఐ. 2. కోల్తలకును – పెక్కు ప్రతులు. 3. న నచ్చి – అ. గ. వ; న నేచి – ఈ. 4. లెసగెన్ – వ; లెసగన్ – ఐ. జ. బ. మ.

110. 1. భీము నెదిర్చి – క. వ. 2. యుగ్రతన్ ప్రదర – గ. ద; నిష్ఠుర ప్రదర – ఊ. ట. బ. 3. మేను – ఓ. న. ల. 4. ముగ – ఔ. ఘ. జ. ల. 5. దొడి – ఈ. ఘ. 6. తూలగ – వ. 7. దేరుపై – ఐ.

111. ఆ. [1]సంభ్రమమున [2]నపుడు సారథి [3]యచ్చోటు
దొలఁగ [4]బెలుచఁ దేరు దోలుటయును
గని [5]భయంబు [6]నొంది కలఁగి యొక్కుమ్మడి
బలము [7]లెల్ల దెరలి పాఱఁ జొచ్చె.

112. క. వెనుకొని విఱిగిన[1]సైన్యము, [2]గనుకనిఁ [3]బాఱంగఁ [4]జేసి క్రొత్తోద్రేకం
బున ధృష్టద్యుమ్నుండును, దన[5]కెలనం దఱుమ వాయు[6]తనయుం డెగిచెన్.

113. క. అదలిచి ద్రోణుఁడు భీష్ముఁడు, మదమున నిలు[1]నిలు మనంగ
మఱియును మొగక
[2]ట్టదసేన భీమసేనుఁడు, గదిసి పిఱుఁద నంట నార్వఁ గౌరవనాథా.

114. క. [1]సభయ మయి శకుని[2]సైన్యం, బభిమన్యుఁడు సాత్యకియు
రయంబునఁ [3]దోలం
బ్రభ [4]నెడి [5]పఱచుట గని యా,[6]ప్రభువు [7]చలం బెడలి [8]విఱిగె
బంధులుఁ దానున్.

---

111. 1. సరభసమున – ఘు. ఝు. డ. 2. నిపుణ – గ. 3. యచ్చట – అ. ఆ. ఏ; యచ్చోట – ఎ. వ. 4. దేరు బెలుచ – పెక్కు ప్రతులు; దేరు పెలుచ–గ. బ. ల; బెలుచరథము – ఘు. 5. భయమున – ఖ. ఝు. డ. 6. బొంది–పెక్కు ప్రతులు. 7. తెరలి మరలి – పెక్కు ప్రతులు.

112. 1. బలములు – ఈ. ఘు. 2. గనుగొని – పెక్కు ప్రతులు; గనికని – ట; కనికని – వ. 3. పాఱంగ – న. ప. మ. ల. శ. 4. నేసి – అ. ఐ. మ. వ; నేసె – ఖ; జేసె – ట. త. ద. ప. 5. కెలనను – ఈ; కెలకు లదర – ఝు. ద. 6. తనయుండు వెసన్– పెక్కు ప్రతులు; తనయుడు నేసెన్ – ఐ. ఘు. మ. వ; తనయుడు బెలుచన్ – ఊ; తనయుడు వేగన్ – గ. ద.

113. 1. నిలువు మనగ – అ. ఇ. ఊ. ఏ. ద; నిలువు డనగ–చ. ట. 2. ట్టెద భీమసేను– ఉ. ఐ. ట. మ; ట్టద భీమసేనుడు – అ. ఏ; ట్టదనిన భీమసేనుడు వెస – ఆ. ఇ.

114. 1. సభయ మై శకుని – పెక్కు ప్రతులు. 2. సైన్యము నభి – ఇ. చ. త; సైన్య మ్మభి – మ. 3. దొలగన్ – గ; దలగన్ – వ. 4. చెడి – న. ప. బ. మ. వ. శ. 5. పారుట – క. ఝు. 6. ప్రభులు – వ. 7. బలంబె – ట. ప. మ. వ. 8. తిరిగె– పెక్కు ప్రతులు; పరచె – ఊ. ఖ. ఝు. డ.

115. క. [1]ఊర్జితశాత్రవ[2]సేనా,దుర్జయుఁ డగునర్జునుండు దోర్బల[3]లీలా
[4]స్ఫూర్జితుఁ డై [5]యొక్కడెసన్, [6]గర్జాకాంద్రముగఁ [7]దోలెఁ
గౌరవ[8]బలమున్.

116. తే. అంతఁ దెప్పిఱి నీకొడు కనికి రథము
దొలఁగఁ దెచ్చుట గనుఁగొని[1]యలిగి సూతుఁ
[2]బలికి సరభసముగ నడుకలని [3]కేఁగి
యెలుఁగు సూపిన బలములు నిలిచి [4]పొదివె.

117. తే. ఉన్న [1]చోటన కదలకయున్న ద్రోణ, భీష్మాలును [2]గోలుతల సేయఁ
[3]బెట్టిగి సేన
చంద్రుఁ డుదయింపఁ [4]బెట్టిగిన[5]శరధి[6]యట్లు, దోడు[7]తోడుతఁ
బొంగారి చూడ నొప్పె.

118. వ. ఇట్లు [1]బలంబుల నిలిపి [2]సుయోధనుండు సత్వరంబుగా భీష్మద్రోణుల పాలికిం [3]జని వారలతో ని ట్లనియె.

---

115. 1. స్ఫూర్జిత – ఐ. మ. వ. 2. సేనన్ – ఏ; సేనను – ఐ. వ. 3. లీలన్ – ఘు. 4. స్ఫూర్జిత మై గుణరవమును గర్జితకా – ఒ. 5. యొకటం జ్యా – ఊ; యొక్కటనుద్గర్జిత – ఝు. డ; యురుతర్జా గర్జా – చ. 6. గర్జిత – ఖ. ట. ర. 7. దాకె–ఊ; బోలె – వ. 8. నాథా – క. గ.

116. 1. యరిగి – ల. 2. బలికె బరవసంబుగ – ట. 3. కరిగి – ఈ. 4. పొలిచె – పెక్కు ప్రతులు.

117. 1. చోటనె – ఆ. గ; చోటున – ద. ల. శ. 2. గోల్తల – ఒ. ట. ల; గోలతల – ఓ. చ. 3. బ్రిదిలె – జ; బెదరి – న; బెరిగెనేని – ఐ; బెరగె సేన – ద. 4. బొంగెడుశరధి – ఉ. ఊ. ఎ; బెరిగెడు – పెక్కు ప్రతులు; బొంగారు – ఖ. ఝు. డ. వ. ళ. జలధి – ఎ. ప. 6. కరణి – ఈ. 7. తోడనె – చ. న. వ; తోడన–పెక్కు ప్రతులు.

118. 1. బలంబులు – ఈ. ఉ. ఎ. చ. న. ల. 2. దుర్యోధనుండు – ఔ. వ. 3. పోయి–క.

119. ఉ. ఉక్కున మూఁడులోకములు నొక్కటఁ [1]దాఁకెన [2]యేనిఁ బోర మీ
[3]రొక్కఁ డొకండ [4]గెల్చటకు నోపుదు రభ్రమవృత్తి [5]నిట్టి మీ
ముక్కున నూర్పు గల్గ మనమోహర [6]మిదురవస్థఁ బొందునే
యక్కట [7]మున్న పాండవుల [8]కల్గఁగ నొల్లమి సెప్ప [9]రైతిరే.

120. వ. అని పలికి గాంగేయుం గనుంగొని.

121. ఆ. [1]నాఁడె చెప్పఁ గన్ననాకు రాధేయున, కెట్లు సూడఁ [2]బోలె నట్లు వోలెఁ
బడిన[3]పాటుఁ బడుదు మడియూస నీచేత, భంగపడితి మింకఁ [4]బలుకు లేల.

122. వ. అనిన విని [1]చిఱునవ్వు [2]నవ్వుచు మీతండ్రి నీకొడుకును బ్రియభాషణం
బులం [3]దేర్చి యిట్లనియె.

123. క. [1]పురుహూత[2]సహిత మగుని,ర్జర[3]బలమున [4]కైన గెలువ శక్యమె సమర
స్థిరు లగు పాండు[4]తనూజుల, నరనాయక [5]నీకు ని ట్లనం దగ వగునే.

124. క. వృద్ధులు గతాయువులు దు,ర్బుద్ధులు నగువారిచేతఁ బోదురె శస్త్రా
స్త్రోద్ధతియు బహుగర్వ[1]స,మృద్ధియుఁ గలపాండుసుతు లమిత్రధ్వంసీ.

---

119. 1. దాకినయేని – పెక్కు ప్రతులు; దాకిన యైన – గ; దాకిరయేని – ల. 2. బోరు మీర – ఐ. మ. వ. 3. రొక్కొకరుండు – ఐ. వ; రొక్కొకరుండ – జ; రొక్క రొకండ – ఉ. గ. ట. బ. 4. గెల్పులకు – ఐ. మ. వ. 5. నిట్లు – ఆ. ఓ. ఔ. జ. న. మ; నట్టి – ఇ. ట. డ. త. ప. 6. మిద్దురవస్థ – ఒ. వ. 7. మున్నె – ఝు. హ; మున్న - పెక్కు ప్రతులు. 8. కల్గమి యొ – ఎ. గ. ట. ప. బ.

121. 1. నాడ చెప్ప గన్న–ఓ. త. ల. 2. బోరి – పెక్కు ప్రతులు; చేసె – చ. 3. పాట్లు– ఉ. ఎ. చ. న. ప; పాట్ల – ఆ. ఔ. జ. శ. ష; దోడు – వ. 4. భయము – ఎ.

122. 1. చిరినవ్వు – ల. 2. నవ్వి నీతండ్రి – ఐ. ఝు. వ; నవ్వుచు నీ తండ్రి – ఆ. 3. దేల్చి – ఎ. ట; దీర్చుచు – బ.

123. 1. పురుహూతు సహితు లగు – ఉ. 2. సహితముగ – ఊ. ట. న. ల. 3. వరులకు నైన – ఇ. ద; బలముల నైన – చ. ఝు. డ. 4. కుమారుల – ఓ. 5. నీ కిట్టు లనన్ – వ; నీకు నట్టు లనం – ఏ. వ; నీకు ని ట్లనంగా దగునే – వ.

124. 1. సమృద్ధులు – ఏ.

125. క. [1]ఐనను నోపినభంగిని, భూనాయక పాండురాజ[2]పు త్రసముద్య
[3]త్సేనలఁ [4]గూల్చెదఁ గనుఁగొను,మీ నీవును [5]బంధులును సమీపస్థుల రై.

126. వ. అని పలికి సంరంభంబున విజృంభించిన ధా ర్తరాష్ట్రులు ముదిత[1]మానసు
లై శంఖంబులు [2]పూరింప భేరీమృదంగాది[3]తూర్యస్వనంబులు సెలంగుట
యును.

127. క. [1]విని పాండునందనులు శం,ఖనినాదము లుల్లసిల్లఁగా బహుతూర్య
[2]ధ్వను [3]లడరఁగఁ దిర మై తమ, [4]మొన నిరతముగా నొనర్చి ముదము
దలిర్పన్.

128. వ. [1]నడచి రనిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె.

129. క. దుర్యోధనుమాటకు భుజ,వీర్యోద్ధతి భీష్ముఁ డేచి విక్రమలీలా
[1]ధుర్యతఁ గడఁగినఁ గయ్యం, బార్య స్తవనీయ యెట్టు లయ్యెం జెపుమా.

130. వ. అనిన విని సంజయుం డతని కి ట్లనియె నప్పుడు ప్రభాకరుండు నభో
మధ్యంబునకు వచ్చి [1]వెలుంగు[2]చున్న నతనితోడిపురుడునం దేజోమహిమ

---

125. 1. (యే) ఏనును – ఈ. ఉ. గ. ద. 2. పుత్రులమాద్య – అ. ఈ. ఊ. ఔ. ఎ; పుత్రుల సముద్య – ల. 3. త్సేనం గూర్చెద – ఎ. ఖ. ఝ. డ. 4. నోర్చెద–గ. ద. 5. సంధువులు సమీప – ట. వ.

126. 1. మూర్తు లై – పెక్కు ప్రతులు. 2. పూరించిన – పెక్కు ప్రతులు. 3. తూర్యం బులు సెలంగుటయును – పెక్కు ప్రతులు.

127. 1. విను – ఇ. వ; కని – ల. 2. స్వనము లడర దిర మై – ఈ. ఘ. 3. లడరం దిర మై – పెక్కు ప్రతులు. 4. మొనం దిరముగా – ఆ. ఓ. ఔ. జ.

128. 1. నడచె నన – గ. ఝ.

129. 1. ధుర్యగతి నడవ – త; ధుర్యగతి గడగు – జ.

130. 1. మెలంగు – ట. 2. చున్నంత – ఊ; చుండ – ఒ. ట.

దలకొన్న తెఱంగునం దనమెఱుంగు [3]వాలమ్ము లను[4]కిరణమ్ములు వర
గించుచుఁ బ్రతాపదీపితుం డగు దేవవ్రతుండు [5]దేవేంద్ర[6]సుతుం దాఁకిన.

131. చ. కడఁగి సుయోధనప్రభృతికౌరవవీరులు భీష్మ[1]తోన [2]బె
ట్టడరిన భీమముఖ్యు లగు [3]నక్కడియోధులు నొక్కయుమ్మడిఁ
వడిఁ దలపడ్డ సైన్యము లవారణ రెండును నేచి [4]త్రోచి య
ప్పుడు రథసంబునఁ బెరసి పోరె వియచ్చరకోటి మెచ్చఁగన్.

132. వ. అట్టియెడ.

133. క. హుంకారములు నదల్పులు, [1]జంకెలు [2]ధిక్కరణములును సంస్తుతులును వీ
రాంకోక్తులు నిస్సాణ[3]జ, ఢాంక్రృతులను [4]గలసి యుద్భటంబుగఁ [5]బెలిగెన్.

134. క. తునిసిన[1]బాహామస్తక,తనుచరణంబులను బాఁ[2]తరవారిగదా
ధనువులఁ గిరీటకంకణ, కనదంగదములును దఱుచుగా ధరఁ దొరఁగెన్.

135. తే. సగము [1]సచ్చిన యొడళులు జలచరములు, రక్తపూరంబు దోయంబు
ప్రచురమాంస
పటలిపంకంబుగాఁ గఁబహునదీప్ర,వాహములు [2]వాఱె సంగరావని నృపాల.

---

3. వాలంబులను – ఊ. ఏ. 4. కిరణంబులు – పెక్కు ప్రతులు. 5. నరుం దాకిన– ఆ. న. వ. శ. ష. 6. పుత్రుం – ఖ; సూనుం – ఘ; నందనుం – త.

131. 1. తోడ – పెక్కు ప్రతులు. 2. బిట్ట – ఏ. ఒ. ఔ. ఝ. డ. ద, ల. 3. నక్కరు వీరులు – ఉ. ఎ. చ; నక్కడి వీరులు – ఇ. ఖ. ఝ. డ. ర. వ. 4. త్రోచె న–ఆ. జ.

133. 1. ఝంకెలు – పెక్కు ప్రతులు. 2. దిఃక (క్క) రణంబులు – పెక్కు ప్రతులు. 3. ధణం – పెక్కు ప్రతులు; ధణాం – బ; ధనుష్టంకృతులు – ఝ. 4. గడచి – పెక్కు ప్రతులు; గడచి యుల్బణంబుగ – ఈ. ఘ; గడచి భీషణంబుగ – క. ఖ. ట. వ; గడు విభీషణంబుగ – ఝ. డ. 5. జెలగన్ – పెక్కు ప్రతులు; నడరెన్ – ఉ. ఎ. ఔ. చ.

134. 1. మస్తకబాహా – పెక్కు ప్రతులు. 2. దళితాని – ఎ. ఔ. చ; తతిపోతి – ఒ. ఖ. ఝ. ట. డ.

135. 1. వ్రచ్చిన – చ. 2. బుట్టి – పెక్కు ప్రతులు; పుట్టి – ఉ. ఐ. ఒ. ఓ. ట. న. ప. మ. శ. ష; వుట్టి – ఖ. జ. బ. వ.

136. క. అఱవఱ లైన రథంబులు, నెఱి దప్పఁగఁ బఱినయళ్వనికరంబులు బెం
దఱచుగఁ గూలిన [1]కరులు, నిగ్గి[2]గొనియెఁ సమరమేదినీతల మెల్లన్.

137. వ. ఇట్లిద్ధంబున విషమం బగురణభూభాగంబునం జరియింపం జతురులు గాఁ
రథిఁ[1]జను లంతంత గుంపులు[2]గట్టిరి గాంగేయుండు ప్రతియోధులం
బేరువేరం బిఱుచుచు నుక్కుమిగిలి [3]దిక్కు లమ్మూలం బిక్కటిల్లం జేయుచు
నెక్కడఁ జూచినం దానయై మెఱుంగు మెఱసిన[4]తెఱంగునం గొఱవి
ద్రిప్పినయెప్పున నింద్రజాలంబు సూపిన[5]చందంబునం దనరథంబు [6]నెఱయ
శక్తిశౌర్యంబులు నెఱయ నెవ్వరికి నిలువరింపరాక యెదిరిన[7]రూపంబులం
బెక్కింటి నొక్కబాణంబునం బెక్కుబాణంబుల [8]నొక్కింటిఁ గూల్చి కేళి
[9]సలుపుచు [10]నటిమిపయిం బడినవీరులం [11]గీ లెడలినజంత్రం[12]బులుంబోలె
నేలం గూల నేయుచు దృఢత్వలఘ్వ్య[13]శుద్ధిలాఘవంబులకు వియచ్చరులు
పిచ్చలింప ననేకప్రకారంబు లగుక్రూరశరంబులఁ జతురంగంబులుం దుని
యలుం బటీయలుం దునురులుం గుదులు నై బడలువడం [14]జేయుచుం
గార్చిచ్చు పోదివినపోలిక మాయ గావించిన మాడ్కి మంత్రించి పడవైచిన
పగిదిం గసిమసంగి [15]కౌంతేయసేనం గనుపుకొట్టుచుఁ బ్రళయకాలతాండవ
[16]ప్రవర్తి యైన ఫాలలోచనులీల [17]నాజిరంగంబునం బరాక్రమ[18]నృత్యంబు
సేయుమన్నం బాంచాలయాదవాదియోధులు [19]వెఱఁగు[20]పడి చూచు
చుండఁ బాండవులునుం జేయునదిలేక చేష్టలు దక్కినం దదీయసైన్యంబులు

---

136. 1. కరులును గిరి – పెక్కు ప్రతులు. 2. గొనియెను – పెక్కు ప్రతులు.

137. 1. జనంబు లంతంత – పెక్కు ప్రతులు. 2. గట్టియున్న – ఉ. ఎ. ఔ. చ; గట్టి
యుండ – ఘ; గట్ట గాంగేయుండు – ఏ. ఒ. ట. ఝు. ట. డ. న. బ. వ. 3. దిక్కులు
బిక్కటిల్ల – అ. ఉ. ఎ. ఏ. ఐ. ఘ. మ. వ. 4. చందంబు – ఔ. ఝు. డ. 5. తెరం
గున – పెక్కు ప్రతులు; చాడ్పున – క; విధంబున–ట. ఖ. గ. ట. జ. ద. 6. మెరయ–
ఈ. ఉ. చ. ట. 7. రూపులం – పెక్కు ప్రతులు. 8. నొక్కటిం – పెక్కు
ప్రతులు. 9. సల్పు – ఊ. ఏ. ప. మ. 10. దరిమి – ఈ. ఉ. 11. గీ లెడపిన–
పెక్కు ప్రతులు; గేలణపిన – వ. 12. బుల – పెక్కు ప్రతులు. 13. శుద్ధి చిత్ర
త్వ లాఘవంబులు–పెక్కు ప్రతులు; శుద్ధి చిత్రలాఘవంబు – ఐ. మ. వ. 14. నడ
చుచుం – పెక్కు ప్రతులు. 15. కౌంతేయుల – ఇ. క. 16. మూర్తి – ఆ. ఏ;
ప్రచండవర్తి – వ. 17. నాభీల – ఐ. మ. వ. 18. కృత్యంబు – ఐ. వ.
19. వెగడు – ఉ. ఔ, చ. డ. 20. పడుచున్న – ఉ.

రూపటి భయభ్రాంతంబు లై దీనదళకు వచ్చె నప్పుడు శౌరి యుగ్యంబుల పగ్గంబు[21]లఁ బట్టి [22]పార్థునితో ని ట్లనియె.

188. చ. కృపగురుభీష్మయు క్తముగ గెల్తు సుయోధను[1]సేన నంచు నీ
వపరిమితోగ్రశ క్తి మెఱయం దఱి గోరుచు నుండు దెప్పుడుం
గుపిత[2]యుగాంతరుద్రు[3]గతిఁ గోలుమసంగినవాఁడు భీష్మునిఁ జే
చి పటుభుజాబలంబు [4]విలసిల్లఁగ మార్కొన కున్కి [5]యొప్పునే.

-: అర్జునుఁడు శ్రీకృష్ణప్రేరితుం డై భీష్మునిపైఁ గవియుట :-

సం 6–55–40

189. క. అనిన విని యర్జునుం డి, ట్లను [1]నీ విం తనఁగ నేల యాతనిమీఁదఁ
మనరథముఁ బఱపు [2]మిప్పుడ, పునిసితబాణముల [3]నతని సొం పడఁగింతున్.

140. చ. అనుటయు [1]నట్లకాక యని యచ్యుతుఁ డుద్ధతిఁ దేరు వోవ ని
చ్చినఁ గని పొంగి యారథికసింహుఁ డు[2]దంచితసింహనాదుఁ డై
నినిచెఁ దురంగ[3]దేహముల నీరజనాభునిమేనఁ బాండునం
దను నొడలం బ్రదీప్తఘనదారుణమార్గణ [4]పుంజముల్ వడిన్.

141. తే. తనదునొవ్వున కలుకక ధైర్యవృత్తి, నయ్యశ్వేంద్రుండు నొచ్చిన
హయచయంబుఁ
[1]దడవి [2]తేర్చి యుదగ్రతఁ దఱుముటయును, గుణరవం బుల్లసిల్ల
ఫల్గునుఁడు గడఁగి.

---

21. లు వట్టి – న. బ.మ. వ; లు పట్టి – ల. 22. పార్థున కి – అ. ఏ. చ.

188. 1. నాజి – ఎ. క. న. వ. 2. యుగాంత్య – వెక్కు ప్రతులు. 3. క్రియ – వెక్కు ప్రతులు. 4. వికసిల్లగ – ఐ. ద. 5. పాడియే – ఉ. జ; యుక్తమే – ల.

189. 1. నీవును వగవ నేల – గ. ద. 2. మిప్పుడు – వెక్కు ప్రతులు. 3. మదము – వెక్కు ప్రతులు; ముదము – వ.

140. 1. భీష్ము తేరుదెస కచ్యుతు డు – గ; భీష్మతేరుదెస కర్జును డెంతయు – ద. 2. భీకర – వ. 3. మాంగముల – ఎ. ఔ. చ. జ. 4. పుంఖముల్ – న. వ. శ.

141. 1. దర (ఠ) మి – వెక్కు ప్రతులు. 2. తేర్చి – వెక్కు ప్రతులు.

142. క. భల్లం బొకటఁ బితామహు, విల్లు దునుమ [1]వేఱొకండు వెస నెత్తిన న
[2]వ్విల్లును [3]దునిమినలాఘవ, ముల్లంబునఁ [4]బొగడి యేసె నొండొకవింటన్.

143. తే. ఇట్లు గాంగేయుఁ డేయునవేకవిశిఖ,[1]వితతి యసురారిరథచిత్రగతుల దప్పి
65. వ. ఇవ్విధంబున నాచార్యుం డేచిన నతనిప్రాపున భవత్సేనలు [1]సెలంగి పైకొ నియె నయ్యవసరంబున ధర్మతనయుండు దనయెలుంగు సూపిన నగ్గలిక వాతనిమొగ్గరంబు[2]న మొనలు బెరసి [3]పరుసఁదనంబు సూపి యేపునం బెనంగుచుండ నినుండు దర్శనీయమండలుం డగుచు [4]నపరశై లశిఖరగతుం డయ్యె నయ్యెడ సంజకెంజాయ [5]నెఱయ నెత్తురుచేఱులపయి వడిం దేలి పోవుపీనుంగులం దివిచికొని చనుభూతభేతాళసమ్మర్దంబులను సమరతల ప్రాంత[6]పతితంబు లైనశవంబులం గైకొని చెలంగు సృగాలంబులరవంబు లను దత్సమయం బతిఘోరం బగుటయుఁ ద్రిగర్తపతి[7]ప్రముఖు లగుజగ తీశుల వెగడుపఱచి మెఱసినసవ్యసాచియు సైంధవాదివసుంధరాపతులం [8]జిక్కువడం జేసి యుక్కు[9]మిటినమారుతియుం దమయన్నకుం బొడ సూపి నిలిచిన నతండు సైన్యంబుల [10]నివర్తింప నియమించి సమస్తపరిజన పరివృతుం డై.

66. తే. విడిదలకుఁ బోయె నపుడు నీకొడుకు లెల్ల, నాపగానందనునికడ కరుగుదెంచి
బలము లన్నింటిఁ [1]దివియంగఁ బనిచి మరలి, రాత్మసన్నివేశంబుల
కతఁడుఁ దారు.

67. వ. సప్తదివసరజనీసమయావసానం బగుటయు.

---

3. సకలసేన – ఝు. డ. ల. 4. విహితముగ – మ. వ. వీ. శ; నిహితముగ – త. వ.

65. 1. గడంగి – మ. వ. 2. ల. – కొన్ని ప్రతులు. 3. పరవసంబులు సూపి – వ. 4. చరమశైల, పరమశైల, పశ్చిమ శిఖరి (శైల) – అని పాఠములు. 5. రంజిల్లు – క. వ; నిగుడ – ద. 6. పతితశవభాదనవిలాసంబు లైన – ఔ; పతిత శబరబంధన లోలంబు లైన–చ. 7. ప్రభృతు లగు – ఖ. ల. 8. జిక్కు–పరచి – ఇ. ఉ. ఎ. వ. 9. మిగిలిన – ఇ. ఈ. ద. ర. వ. వీ. 10. నిర్వర్తింప – వీ. శ. ష. పెక్కు ప్రతులు.

66. 1. మరలంగ – పెక్కు ప్రతులు.

## -: భీష్ముని యష్టమదివస యుద్ధక్రమము :-

సం. 6–83–1

68. క. [1]భూపోత్తమ విను పాండు,ష్మాపాలతనూభవులును గౌరవులును వా
టోపంబున సంగరకే,లీపరు లై వెడలి రుగ్రలీలలు మెఱయన్.

69. వ. అట్టియెడం గురుపితామహుండు గూర్మవ్యూహం[1]బు దీర్చినం గనుంగొని ధర్మతనయుండు ధృష్టద్యుమ్ను నాలోకించి కౌరవవ్యూహంబు సూచితే దీనికిఁ బ్రతివ్యూహం బెయ్యది దాని సంఘటింపు మనిన నతండు శృంగాటక వ్యూహంబు [2]వన్నె నిట్లు రెండుసైన్యంబులు మోహరించి యుత్సాహంబులు మెఱయ భేరిమృదంగాది[3]తూర్యంబులు మొరయం దలపడినఁ బటుహేతివ్రాత[4]పరస్పరసంఘట్టనంబులం బొగ లేమి మంట లెగయం జటులస్యందనమాతంగతురంగభటకదంబకంబుల గమనవేగంబున [5]నెగయుపరాగపటలంబు లంబరంబునం బరగ నీక తత్తదనీకానేకరక్తధారాసారంబు లడరి యడంగించిన నతిరౌద్రంబునఁ బెనంగు నాసమయంబున.

70. క. మీతండ్రి సింహనాద,స్ఫీతముఖుం డగుచు నాత్మసేన గడచినన్
భీతిం బాండవయోధ,వ్రాతము మార్కొనక యొదిఁగె వసుధాధీశా.

71. చ. అనిలతనూజుఁ డొక్కరుఁడు నార్చుచు భీష్మ నెదిర్చి సూతుఁ జం
పిన రథ మీడ్చికొంచుఁ గురుబృందము [1]గొందల మంద నశ్వముల్
వెనుకకుఁ బాఱె నప్డు పృథివీవర పాండవసేన యుబ్బె నీ
తనయుఁడు భీముకట్టెదురఁ దాఁకె సునాభుఁడు విక్ర[2]మోద్ధతిన్.

---

68. 1. భూపాలోత్తమ పాండుష్మాపాల – కొన్ని ప్రతులు.

69. 1. బమర్చినం – ఊ. 2. దీర్చె – కొన్ని ప్రతులు. 3. నాదంబులు, వివిధ నాదంబులు – అని పాఠములు. 4. పరంపరా సంఘట్టనంబుల – ల. 5. నెగయు ధరాపరాగ – వీ.

71. 1. తల్లడమంద – ఉ. ఏ. య. 2. మోన్నతిన్ – హ.

-: సునాభుఁడు మొదలగు కురుకుమారులు భీమునిచేఁ జచ్చుట :-

సం. 6_84_12

72. ఆ. అట్లు దాఁకుటయు బకాంతకుఁ డంత్యకా,లాంతకుండు వోలె నలిగి బొమలు
ముడి వడంగ నొక్కవెడఁదయమ్మునఁ దల,నటికి వై చి పెలుచ నవ్వె నధిప.

73 వ. ఇట్లు సునాభుండు [1]వడుట గనుంగొని కోపాటోపంబునఁ దత్సోదరులగు [2]నాదిత్యకేతుండును నపరాజితుండును బహ్వాశియుఁ [3]బండితుండును [4]గుండధారుండును విశాలాక్షుండును మహోదరుండును వృకోదరుపై నొక్కపెట్ట కదిసి పెక్కువిధమ్మ్ల లగునమ్మ్లలం బెక్కింట నొప్పించిన నప్పాండవవీరుండు రోషాతిభీష[5]ణుం డై యేరికిం దేటి చూడ రాక పటుభల్లంబున నతినిశితక్షుర[6]ప్రముఖంబున శిత[7]ప్రదరంబున శాతక్షురికాముఖంబున దీప్తార్ధచంద్రాంబకంబున ఖరనారాచంబునఁ గ్రూరబాణంబున నక్కుమార సప్తకంబు సమవర్తి సమీపంబున కనిచినం దక్కటికుమారు లుక్కుదక్కి వెఱఁగుపడి యంతంత నొదిఁగిన.

74. తే. నాఁడు సభ నాడినంతయు నేఁడ చేయు, నట్టు లున్నాఁడు [1]మొనతల
ననిలసుతుఁడు.
విదురుపలుకులు దలకూడె వేయు నేల, యనుచు వెఱఁ జూచు
చుండిరి మనుజపతులు.

75. క. నీవు తనూ[1]జుల దుర్వినఁయూవేళం బుడుప వై తి వది దుర్ధశలం
గావింప నింకఁ జావక, పోవచ్చునె వారి కనిలపుత్త్రుని చేతన్.

---

73. 1. వడుటయుం - కొన్ని ప్రతులు. 2. ఇచ్చట నీయబడిన ధృతరాష్ట్రుని తనుజులలో "పండితకుడు" అనువాడుగాక మిగిలినవారిపేరులు 1-5-107 నందలి పేర్లతో సరిపడుచున్నవి. 3. బండితకుండును, ఖండితకుడుంను - అని పాఠములు. 4. గుండోదరుండును - ఇ. ఏ. 5. ణుండై పటుభల్లంబున శాత - అని పెక్కుప్రతులు. 6. దృఢ విశిఖంబున, దృఢద్విముఖంబున, దృఢలిప్తవిశిఖంబున - అని భిన్న పాఠములు. 7. సమీపవర్తులం జేసిన - కొన్ని ప్రతులు.

74. 1. చెలరేగి - అ.

75. 1. జుని - వ.

76. వ. అది యట్లుండె నప్పుడు సుయోధనుండు దనచుట్టు నున్న యోధవీరులం గల యంగనుంగొని భీమసేను మార్కొనం బంచి భీష్మ[1]కడకుం జని [2]శోకగద్గద కంఠుం డగుచు నతనితో ని ట్లనియె.

77. ఉ. ఇమ్మెయిఁ గిట్టి వాయుసుతుఁ డేపునఁ గోలుమసంగి పొంగి నా
తమ్ములఁ జంపఁగా నకట తప్పక చూచెదు గాని రోషతో
కమ్ములు లేవు తోడుపడఁ గా దని నిల్చితొ యున్న[1]వారు నొ
క్కుమ్మడిఁ జావఁ గోరి యిటు లూరక యుండితొ కౌరవోత్తమా.

78. వ. అనిన విని నదీసూనుండు దాను నెదురు శోకించి యతని కి ట్లనియె.

79. క. ఇది మున్న [1]యేను ద్రోణుఁడు, విదురుండును [2]జెప్పి[3]నదియ విన వప్పుడు బె
ట్టిదు లగుపాండుతనూజుల, కెదు రై నిర్జింప వశమె యీశున కైనన్.

80. తే. మనకుమారులలోన నయ్యనిలతనయు, బారి [1]కగపడువాని నెవ్వారి కైనఁ
గావఁ దలకొన శక్యంబు గాదు మనకు, నడలఁ బనిలేదు దీనికి నధిపతనయ.

81. క. వీరస్వర్గము ధనముగఁ, [1]బోరుము నీ వింక నొండుబుద్ధు [2]లుడుగు మేఁ
బోరెద నోపినమెయిఁ దెగి, పోరఁగ జయ మైన దానిఁ బోఁ [3]ద్రోచెదమే.

82. వ. [1]అనియె నని [2]చెప్పిన విని వై చిత్రవీర్యుండు.

---

76. 1. దెస కరిగి – ఎ. ఓ. ద; కడ కరిగి – కొన్ని ప్రతులు. 2. వగచి – వ.

77. 1. వారి నొక్కుమ్మడి – కొన్ని ప్రతులు.

79. 1. నీకు – హ. 2. జాటి చెప్ప విన వప్పుడు – ఔ. ల. వీ. శ. ష. స. 3. నదియె, నదియు – అని పాఠములు.

80. 1. కగపడ్డవాని – కొన్ని ప్రతులు.

81. 1. బోరుట దగు గాక యొండు – ఇ; బోరుము మదిలోన నొండుబుద్ధు లుడిగి(గు) నేఁ బోరెద – శ. వ; బోరుము మదిలోన నొండు బుద్ధులు దగునే–న. 2. లుడిగి నే బోరెద – లు. వీ. ష. 3. ద్రోచెదనే – శ. ష. కొన్ని ప్రతులు.

82. 1. ఈ వచనము'ల' ప్రతిలోలేదు. 2. చెప్పిన విన్న నై వైచిత్ర – ప.

83. తే. గురుఁడు భీష్ముండుఁ గలుగంగఁ గురుకుమారు, లిట్టు వొలిసెదఁ దే
మున్న యింతవట్టు
దల్లియును నేనుఁ [1]జెప్పినఁ [2]బొల్లు సేసి, దానిఫల మిప్పు
[3]డాసుయోధనుఁడు గనియె.

84. వ. ఇంక నమ్మాట లాడుట గతజలసేతుబంధనంబు దానిం జాలింపు మట్లు కురుకుమారులచావు గనుంగొని గాంగేయకుంభసంభవులు పదంపడి యేమి సేసి [1]రని యడుగుటయు సూతనందనుం డంబికానందనున కిట్లను భీష్ముండు భయంకరాకారుం డై మారుతి[2]పయిం దేరు వఱుపె నతనిం గని ధర్మనంద నుండు సేయి వీచిన ధృష్టద్యుమ్న శిఖండిసాత్యకులు దలకడచి యతనితోఁ దలపడి రంతకు మున్న దుర్యోధనుపనుపునఁ గవిసినరథికులమీఁదం జేకితాన ద్రౌపదేయసహితంబుగా సవ్యసాచి యడరె నభిమన్యుండును హైడింబుం డును ధార్తరాష్ట్రులదెసం దటిమి రిత్తెఱంగున మూఁడుగట్టిమొత్తమ్ములు బెట్టిదంబు సేయ మనబలంబులుం [3]బోక పెనంగు[4]చుండె నట్టియెడ.

85. క. ద్రోణాచార్యుఁడు ద్రుపద,[1]క్ష్మోణీశ్వరుమోహరంబు సుడివడి దివి గీ
ర్వాణులు గీర్తింపఁగఁ బటు,బాణపరంపర [2]లనేకభంగులఁ బఱపెన్.

86. క. కరిఘటలు మీఁద భీముఁడు, సరభసముగ [1]నేయునారసంబుల ద్రెళ్లై
ధరఁ బడి రూపఱినను దిన,కరుకరములఁ దమము విరియుగతి [2]దోచె నృపా.

87. క. అటిమిటి గుట్టుపు[1]దడముల, కుటికి కవలు [2]రౌద్రరసమహోగ్రాకృతు లై
నటుకిన నచ్చట రథములు, వటపఁగ రా దయ్యె నుభయబలయోధులకున్.

---

83. 1. జెప్పితి మెల్లభంగి-ల. 2. బొల్లు సేసి - ద. వ. 3. డొగి సుయోధనుఁడు - వ.

84. 1. రనుటయు సూత - పెక్కు ప్రతులు. 2. మీద - ఇ. న. వ. 3. బోనీక - ఇ; పోరికమరి పెనంగు - ఈ. 4. చుండి రట్టియెడ-కొన్ని ప్రతులు.

85. 1. క్ష్మోణీవిభు - ల. 2. ల నెల్లభంగుల - డ.

86. 1. వరుసన్, దూసై, నోడై - అని పాఠములు. 2. పొలిచె నృపా - ల.

87. 1. దళముల కురికి - కొన్ని ప్రతులు. 2. రౌద్రభంగి నుగ్రాకృతు లై - ల.

88. తే. నరుఁడు రథికజనంబుపై సరభసముగ, నేయఁ
గేయూరహారతతాక్యుళకల
వితతి నిల యొప్పె రాలినవివిధపుష్ప, పుంజమునఁ బొల్పు
[1]నుద్యానభూమి వోలె.

89. వ. అప్పు [1]డిరావంతుండు.

90. క. తురగనికరంబుతోడం, గురుసైన్యము దటియఁ జొచ్చుకోల్తల సూడం
గర మొప్పె [1]లఘువిహంగో,త్కరముపయిం గవియు డేగ [2]తండంబుగతిన్.

91. వ. ఇట్లుక్కు మిగిలి యొక్కినయర్జునునందనుం గనుంగొని శకునితమ్ములు [1]శకుండును [2]శర్మవంతుండును వృషకుండును [3]నార్జవుండును గజుండును గవాక్షుండును గుట్టపు[4]మొత్తంబులతో నగ్గలిక నతనిపై వాహనంబులం బఱపి పిఱుదివియక [5]రాయిరాయి దాఁకినట్లు దాఁకి రయ్యారువాఁగును విచిత్రంబుగాఁ బోర నయ్యార్వురు గాంధారకుమారులు నయ్యిరావంతుం బొదివి సెలకట్టెలవాట్ల డొంకెనపోట్ల నొప్పిం[6]చిన బరిగోలలపోటులు దాఁకి నం గినిసిన[7]గంధగజంబుచందం బై.

92. ఆ. అతఁడు ధన్వి యగుట నశ్వంబుఁ దొలఁగ దా,టించి తిరిగి యాకడిందిమగల
నారసములు పెక్కు నాఁటించి నొప్పించి, వెగడు వఱచె సురలు
వొగడుచుండ.

93. వ. అట్టియెడ.

---

88. 1. నున్నతభూమివోలె – న.

89. 1. డిలావంతుండు – పెక్కు ప్రతులు.

90. 1. లఘువిహంగోత్కరము – ఈ. ఉ. పెక్కు ప్రతులు; ఘనవిహంగోత్కర – వా. కొన్ని ప్రతులు. 2. తండము పగిదిన్ – ఇ.

91. 1. శకుండును – కొన్ని ప్రతులు 2. శరవంతుండును – హ. 3. సంజయుండును – శ. కొన్ని ప్రతులు; సృంజయుడును – ష. 4. మొత్తంబులతో – ఓ. ల. వీ. శ. ష; మొగ్గరంబులతో – వా. కొన్ని ప్రతులు. 5. రాయి రాతిం దాకినట్లు – ఐ. ర; రాతం దాకినట్లు – మ. ల; కొరవి కొరవిం దాకినట్లు – ఎ. 6. చి వెగడు పరచిన నతండు బరిగోలపోట్లు దాకినం గినిసి – ఇ. ఈ. వ. 7. భద్రగజంబు – ఎ. ద.

94. క. మునుపోటులఁ బడి నొచ్చుటఁ, దనగుఱ్ఱము [1]వడినఁ బడక ధరణికి లంఘిం
చెను [2]వెఱపు లేక వేరు,క్కునఁ బటుఖడ్గంబు వెటికికొనుచు రయమునన్.

95. వ. ఇట్లు భూచారి యయిన భుజగరాజదౌహిత్రుం జూచి యేచి యాసుబల
సూనులు సుట్టు ముట్టి.

96. క. [1]పొడువఁగ [2]ద్రేయఁగ నతఁడుం, గడు[3]నుఱ వగునేర్పు కడిమికలిమిం
దనపైఁ
బడకుండఁ గృపాణమ్మునఁ, గడుఁజిత్రపుగతుల [4]జడిసెఁ గైదువు లెల్లన్.

97. వ. ఆ[1]రౌతులు వీఁడు గాలుమానిసి యగుటం జేసి మనకు నొప్పింప [2]వెరవుగా
దయ్యెడు ననుదుర్విచారంబున.

98. ఆ. ఆర్వురును గడంగి హయముల డిగి పటు,ఖడ్గదీప్తి లడరఁ [1]గదియుటయును
బ్రమరి తిరిగి వారిఁ బంద్రెండుదునియలు, సేసి క్రీడికొడుకు సెలఁగి యార్చె.

99. క. వెక్కస మందుచుఁ గురుపతి, రక్కసుతో ననియె నియ్యురగదౌహిత్రుం
డొక్కఁడ మనసైన్యంబు, ల్సక్కడఁచుచు నున్న వాఁ డలంబున కంచే.

-: అలంబసునిచేత నిరావంతుఁడు మృతుం డగుట :-

సం. 6_86_48

100. వ. అని యాతనివలనను సూపినం గనుంగొని దైతేయనాథుండు.

---

94. 1. నడువకున్న - బ; ధరణి వడిన ధాత్రికలంఘిం - వ. మ. 2. వెఱపులేక - ల. శ. ష. హ; మరువులేక - న. మ; మఱపులేక - వా. కొన్ని ప్రతులు.

96. 1. పొడ వడగ జేయ నాతడు - ఉ. 2. నడువగ నాతడు - ఆ. ఓ. ఔ. న. ల. 3. వడినేర్పు నను బలిమి కడిమిం దనపై - ఇ. ఈ; వడి నేర్పు నను కడిమి - శ. 4. నడచె - ఇ. ఈ. ద.

97. 1. రాహుత్తులు - అ. ఇ. బ. ర. ల, రావుతులు - ఎ. వ. 2. ననువు గా దయ్యెడు - వ.

98. 1. గడగుటయును - ర. వ.

101. ఆ. కడఁగి నడచి మాయ గావింప నయ్యిరా,వంతు నశ్వ[1]సేనయంతసేన
పుట్టి వారిమీఁదఁ బురికొని తలపడి, సమయఁ[2]జేసె నదియు
సమసె నధిప.

102. వ. అయ్యిరావంతుం డొక్కరుండును బొలి వోనివిక్రమంబున నలంబుసుని మార్కొని రయంబు మెఱయ మెఱుంగు మెఱసినట్లు గవిసి కరవాలంబున విల్లు దునిమిన దనుజుండు వినువీథి కెగసి మాయాశరంబుల నతని నొప్పించి నం గోపించి గగనంబునకు లంఘించి.

103. క. ఘనఖడ్గంబున వానిం, [1]దునుమ నలంబుసుఁడు దోడుతో నుజ్జ్వల యా
వనరూపము గ్రొత్తగఁ గై,కొని [2]పెనఁగం బెనఁగఁ బార్థుకొడు
కచలుం డై.

104. క. జననీవంశంబునఁ గల,యనుపమమాయానుభావ మాత్మఁ దలఁచి శే
షునిచందం బగురూపం,బున బేర్చి యనేకనాగ[1]పుంజముతోడన్.

105. చ. అడరిన దానవుండు గరుఁ[1]డాకృతిఁ గై కొని మాయతోడ [2]లో
పడ భుజగంబులం బొదివి పట్టి రయంబున క్రుంగి యప్డు చే
డ్పడు నరుపట్టి కంఠము గృపాణమునం దెగ[3]వ్రేయ మేదినిం
బడి మొగ మెప్పొఁ బూర్ణశశిభాతి [4]వికారము లేని[5]చెన్నునన్.

106. వ. అంత వియత్తలం బుదాత్తమిహిరమండలమండితమధ్యం బయ్యె నని చెప్పిన విని ధృతరాష్ట్రుం డయ్యిరావంతుండు వడినం బాండవులును వారి యోధవీరులును జేసినతెఱంగు సెప్పు మనవుడు సంజయుఁ డతని కిట్లనియె.

---

101. 1. సైన్య మంత-ఝ. ల. 2. జేసి తాను సమసె నధిప - గ. జ. డ. ద. బ. ల.ర. హ; జేసి వారు సమసి రధిప - అ. ఎ. ఝ.

103. 1. దునుమందునుమ - ర. వ. హ; నడుమను దునుమ - ఐ. మ. వ. 2. తనతోఁ బెనఁగ - ఆ. ఒ. న. ల. వ. వీ. శ. ష; వడితో బెనగ ర. వ; వడితో జనగ - వ; పెనగగ జూచి పార్థు - మ.

104. 1. పుంజంబులతోన్ - ఇ. ఊ. ఎ. ఖ.

105. 1. డాకృతి యై వెస మాయ - ల. వీ. శ. ష. స. 2. లోఁబడ-వీ. శ. ష. సూ; లోబడు - అ. ల. వ. 3. వ్రేయ - పెక్కు ప్రతులు; వైవ - వా. 4. వికాసము లేని - ఈ. వ. 5. చూపునన్ - ద; చెల్వునన్ - ఏ.

107. శా. తోడంబుట్టువు[1]పాటు సూచి యలుకఁ దుర్వారశుంభద్గతిన్
పైడింబుండు మహాసురేంద్రులు గజేంద్రారూఢు లై సంగర
క్రీడాలోలతఁ దన్ను మీటి విలయాగ్నిం బోల దిక్చక్రమ
ల్లాడఁ బెట్టుగ నార్చి చొచ్చె గురుసైన్యంబుఁ [2]మహోగ్రంబుగన్.

108. చ. కరమున నున్నశూలమునఁ గ్రమ్మఁ మెఱుంగులు [1]శత్రుసై న్యభీ
కరములుగా గజాశ్వభటకాయములఁ గుది గ్రుచ్చినట్లుగాఁ
[2]జెరువుచు వచ్చువానిఁ గురుసింహుఁడు సూచి మదాంధసింధురో
త్కరరభసాతిభీషణముగాఁ గవిసెం బటువిక్రమోద్ధతిన్.

109. క. వంగా[1]ధిపతియు శౌర్యో,త్తుంగతనుం డగుచు నీసుతుం డలరఁగ దై
త్యుం గదిసె గాఢమదమా,తంగఘటలతోడ [2]నపుడు దారుణభంగిన్.

110. వ. ఇట్లు దన్ను బెట్టు గిట్టిన[1]కరినికరంబులం గని పొంగి కరవాలంబు గొని
యడరి ఘటోత్కచుండు.

111. క. కరదంతకర్ణమస్తక,చరణము [1]లవి తోఁపకుండుచందముగా ని
ష్ఠురవిక్రమకేలీవి,స్ఫురణంబున రూపుమాపె సురలు నుతింపన్.

112. వ. ఇవ్విధంబున గజంబులు వొలిసిన గజపురనాథుండు [1]రోషంబున నురవడించి
నారాచవృష్టి ముంచి వేగవంతుండును విద్యుజ్జిహ్వుండును [2]బహ్వోశియు నను
దనుజప్రధాననాయ[3]కులం బ్రేతపతిపురంబున [4]కనిచి యాభీమసేనతనయు

---

107. 1. సాపు జూచి – ఋ. న. బ. య. ల. హ. 2. మహోద్రగతన్ – ఇ. ఎ. ల.

108. 1. శత్రుసంఘభీ – పెక్కు ప్రతులు. 2. జెరుపుచు – కసం. న. బ. మ. ల.

109. 1. ధీశుడు – హ. 2. శీఘ్రదారుణభంగిన్ – చ. ల.

110. 1. కరిసేనానికరంబు – చ. వ; కరిసేనానీకంబు గని – ల.

111. 1. లని తోపకుండ – న. బ. మ. శ. ష. ళ.

112. 1. క్రోధంబున – హ. 2. బ్రహరియు నను దనుజ – ఎ. జ. ఋ. ట. డ. త. ద. ర. ల; బ్రహసి–వ. 3. కు లుద్రేకంబునం గదిసినవారిం బ్రేతపతిపురంబున కనిచి రణ ప్రారంభంబునం గదిసి యా – న. వ. వీ. స. ళ. 4. కనిచి రణప్రారంభంబునం గదిసి– శ. ష. హ.

తనువున నిశాతశరములు నించినం గోదండపాణి యై క్రోధాగ్ని జ్వాలలు [5]నిగుడువడువునఁ బటుబాణజ్వాలలు నిగిడించి కదిసి కురుపతి నవలోకించి [6]యాఘటోత్కచుం డిట్లనియె.

113. ఉ. పాడియు సత్యముం గలుగు [1]పాండుతనూజుల కీవు దొల్లి యె
ప్పాడిమెయిన్ సభం గరము భంగ మొనర్చితి నాఁటియందఱుం
జూడఁగ నేఁడు [2]తత్ఫలము సూవెద ని కని మూదలించి [3]మై
నాడఁగ నేసెఁ గృష్ణభుజగావలిఁ బోలిననారసంబులన్.

114. క. దానికిఁ జల [1]మెడలక నీ,సూనుం డాపవనసూనుసూనునిమేనం
దా నుగ్రశరము లిరువది,యేను వెసం గీలుగొలిపె నిభపురనాథా.

115. తే. అసుర కినిసి కృతాంతజిహ్వాయునుబోని, శక్తి యొత్తిన నమ్మహీశ్వరున కపుడు
వంగపతి యడ్డపడుటయు వానిగజముఁ, గూల వైచిన నాతండు నేల కుటికె.

116. క. ఏనుంగు వడిన నచ్చటి, సేనలు దెరలుటయు రాజసింహుఁడు [1]దన్నుం
దాన పురికొల్పికొని వెఱ, పూనక దానవునియెదుర నొక్కఁడ నిలిచెన్.

117. క. నిలిచి మహాస్త్రం బెఱమం,టలు గ్రమ్మఁగఁ బెలుచ నేయుటయు నడుమన చె
క్కలు గాఁగ నేసి దిక్కులు, నలిగులిగా నతఁడు సింహనాదము సేసెన్.

118. వ. [1]ఇట్లు సేసిన విని గాంగేయుండు గురుపక్షయోధవీరులం గలయం గనుంగొని.

---

5. నిగిడించి – వీ; నిగిడించి కదిసి – న. బ. ర. ల. శ. ష. హ; నిగుడం బ్రబలాగ్ని పరంపరలు – ఇ. వ. 6. యతండు – వా. కొన్ని ప్రతులు; యాఘటోత్కచుం డిట్లనియె – ఈ. త.

113. 1. పాండుతనూజుల కీవు–ఆ. ఓ. జ. ఝు. త. న. బ. వీ. శ. ష; పాండవకోటికి నీవు – వా. కొన్ని ప్రతులు. 2. తత్ఫలం బిపుడ సూవెద – ల. 3. నోనాడగ – ల.

114. 1. మొదవగ, ముడపగ, మెడపక – అని పాఠములు.

116. 1. దనకుం దాన – వీ. శ. ష.

118. 1. ఇట్లు సేసిన – ఇది పెక్కు ప్రతులలో లేదు.

119. క. భీమునితనయుం డత్యు
[1]ద్దామగతిన్ రాజుఁ [2]దొడరి తత్కరటిఘటా
[3]స్తోమంబు గూల్చి యాతని
పై మారి మసంగినట్లు బలువిడిఁ గవిసెన్.

120. వ. ఆఘటోత్కచుండు దివిజులకు [1]దుర్జయుండు మీరు వేవేగ రారాజుం గూడి కొనుం డనిన సేనాపతి పలుకులకు గురుకృపాశ్వత్థామ చిత్రసేనులు బృహద్బల బాహ్లికావంతీనాథభూరిశ్రవసులును సైంధవసోమదత్తవివింశతి వికర్ణులు నేకోద్యోగంబునం దమతమ యనుచరు లైనయోధవీరసమూహంబులతో రథంబులు [2]దోలికొని చని భవత్తనయుం బరివేష్టించి హిడింబాతనయుం డాఁకిన నతండును [3]దై తేయబలంబులం గొని బలిమి మెఱసి నిలిచి మార్కొనియె నారెండుసైన్యంబులు నొండొం[4]టి కెదిర్చి వేర్చి వెనంగుచుండ నాభీమసేననందనుం డాచార్యప్రభృతు లగునా[5]పన్నిద్దఱపై బహుప్రకారక్రూరబాణంబులు వరగింప నందు.

-: ఘటోత్కచుండు ద్రోణాచార్యప్రభృతులతో యుద్ధంబు సేయుట :-

సం. 6_88_25

121. క. [1]కొందఱసూతులు వొలిసిరి
కొందఱిచాపములు దునిసెఁ గొందఱ చటుల
స్యందనహయాళి వడియెను
గొందఱ యంగములు వ్రస్సెఁ [2]గురుకులముఖ్యా.

---

119. 1. ద్దామత రారాజు - ఘ. బ. ర. 2. బొదివి - అ. ఏ; దాకి - ఎ. గ. ద. 3. స్తోమముల - కొన్ని ప్రతులు.

120. 1. దుర్జయుండు - పెక్కు ప్రతులు; నజయ్యుండు - వా. 2. దరిమి-ఇ. కైదైత్య - ఇ. న. ల. 4. టిగడచి - వీ. శ. ష. కొన్ని ప్రతులు; టికింబేర్చి - ర. హ; టికిం గవిసి వేర్చి - న. వ. 5. పన్నిరువురపై - పెక్కు ప్రతులు.

121. 1.కొందటి - శ. ష. కొన్ని ప్రతులు. 2. గురువంశనిధీ - ల. శ. ష. కొన్ని ప్రతులు.

122. వ. ఇట్లతిరథమహారథు[1]లం జిక్కుపఱచినరక్కసున కలిగి రయంబున సాధనంబులు సమకట్టికొని [2]రభసంబున నాకుంభసంభవాది ద్వాదశ రథికవరులు నొక్కపెట్ట చుట్టుముట్టి మహాస్త్రజ్వాలాజాలంబులం బొదివిన.

123. ఆ. టర్వ[1]రాక దానవోత్తముఁ డంబర
వీథి [2]కెగసి పోయి విపులరవము
సెలఁగఁ బెలుచ [3]నడరి జీమూతభంగి దు
ర్దాంతుఁ డైనఁ జూచి ధర్మసుతుఁడు.

124. వ. భీమసేనుతో నిట్లనియె నిక్కడ భీష్మభారిం బడిన పాంచాల బలంబులఁ [1]బరిపాలింపను నక్కడనాచార్య[2]దుల కగపడ్డ ఘటోత్కచుం గావను వలసియున్నయది యివ్వలనకిం గవ్వడి గలండు నీ వవ్వలనికి వేగంబ యరుగుమనిన సింహనాదంబు సేయుచు.

125. క. కౌరవబలము[1]లు సుడివడ
మారుతి గవియుటయు మెఱసి మార్కొని కురుధా
త్రీరమణుఁ డర్ధచంద్రా
కారశరము దొడిగి ధనువు గ్రక్కునఁ దునిమెన్.

126. తే. తునిమి తోడన క్రొవ్వాఁడిదొడ్డనార
సంబు భీమునివఱుస్థ్సలంబు దూఱి
నేయుటయు [1]సోలఁ గని ద్రౌపదేయు లడరఁ
గడఁగె సౌభద్రుఁడును ఘటోత్కచుఁడుఁ [2]గలసె.

127. వ. ఇట్లు దండ్రి నొచ్చినఁ బాండుపౌత్త్రులు నీపుత్త్రునిపై నొక్కపెట్ట మిక్కుటం బగుకోపంబునం గవిసిన.

---

122. 1. లనెల్ల జిక్కు – ర. 2. సంరంభంబున – ఇ; సరభసంబున – ఒ. ఘ. చ. వ.

123. 1. లేక – కొన్ని ప్రతులు. 2. కెగిరి – అని పాఠములు. 3. నొదరి, నుదరి, నొదిగి, నెదిరి, నుగ్ర – అని పాఠములు.

124. 1. రఱింపను – ఘ. 2. దిరథికుల కగ, దియోధవీరుల కగ – అని పాఠములు.

125. 1. లజదుపుచు – ఈ.

126. 1. సోలె గని – పెక్కు ప్రతులు. 2. గదిసె, గవిసె – అని పాఠములు.

వ. కని కృపభాహ్లికాదిరథికప్రకరంబు గడంగి వారి మా
ర్కొని పెనఁగంగ దేఱి కడుఁ గ్రూర[1]త నేచిన మారుతాత్మజుం
డెనసి గురుండు రక్త [2]పరిషిక్తునిఁ జేసిన నాతఁ డల్లి యా
తని నొకనారసంబున నుదగ్రత మూర్ఛ మునుంగ నేసినన్.

129. మ. ధనురాచార్యునిఁ [1]జూచి తత్తనయుఁడుఁ ధాత్రీశుఁడుఁ భీము మా
ర్కొని రాతం డెలనవ్వు [2]చెన్నుగ గదాఘోరాకృతిం దేరు డి
గ్గిన యాలోనన తేఱి ద్రోణుఁడు గడంగెం జూచి తో డై కృపా
దినికాయంబుఁ [3]గడంగి వాయుసుత[4]పైఁ దీవ్రాస్త్రముల్ నింపఁగన్.

130. క. ఏపున హిడింబసుతుఁడును
ద్రౌపదిపుత్త్రులు సుభద్రతనయుఁడుఁ గోపో
ద్దీపితు లై వారలయా
టో[1]పముఁ గుదియించి రతిపటుప్రదరములన్.

131. వ. అప్పు [1]డనూపభూపాలుండును భీమసేనసఖత్వలోలుండు నగునీలుండు నశ్వ
త్థామం దొడరి నొచ్చినం గని ఘటోత్కచుండు.

132. క. తలపడి యగ్గురునందనుఁ
జలమున నొప్పింప గురుఁడు సరభసముగ ను
జ్జ్వలబాణావృతుఁ జేసిన
బలమఱి దనుజుండు మాయఁ బన్నెఁ గుపితుఁ డై

133. వ. ఇవ్విధంబున హిడింబాసూనుం[1]డు సేసినమాయం జేసి.

---

128. 1. తఁ బేర్చిన–శ. ష. 2. పరిషి క్తి(క్త)త గాత్రుని జేయ నల్లి – ఖ. ఝ. ట. డ. వ.

129. 1. గాంచి – పెక్కు ప్రతులు. 2. చెన్నలర దా ఘోరా – ఓ; చెన్నొసగ ఝ. బ; చెన్ను గదురన్ – న. 3. నుగిట్టి – చ. ర. 4. మై – కొన్ని ప్రతులు.

130. 1. పముగుందించి రతి – ఘ. ల. శ; పం బుడిగించి రతి – గ. ద.

131. 1. డువివిధానూప – కొన్ని ప్రతులు; డు దశార్ణభూపాలుడు – ఆ. ఐ. ఔ. చ. న. మ. ర. ల. శ. ష. హ.

133. 1. డొనర్చిన, డుపన్నిన – అని పాఠములు.

134. క. గురుఁడు మొదలై నయాప
న్నిరువురుఁ గురుపతియు నొవ్వ నేటులఁ బడి నె
త్తురు దొరఁగ సోలి సంగర
ధరణిం బడినట్లు దోఁచెఁ దత్సేనలకున్.

135. చ. కనుఁగొని సైన్యముల్ విఱిగి క్రందుకొనఁ వెసఁ బాఱ నాపగా
తనయుఁడు సేన [1]నాఁగి [2]యివి దైత్యులమాయలు గాని [3]బొంకు బొం
కని యెలుఁగెత్తి చెప్పఁగ భయంబున నమ్మక [4]పోయె నట్లువో
యినఁ జనుదెంచెఁ గౌరవమహీశుఁడు [5]దీనత భీష్మపాలికిన్.

136. వ. వచ్చి యి ట్లనియె.

137. క. నీవును ద్రోణుఁడు గలుగం
గా వైరులచేత నేను [1]గష్టపడితిఁ గా
దే వారితోడఁ దలపడి
చా వొండెను విజయ మొండె సంపాదింతున్.

138. చ. [1]అన విని [2]నవ్వి పాండవులయంతటివారి[3]కిఁ గాక నీకు మా
ర్కొ-న నగు నయ్య [4]యిప్పరుసు కుత్సితవర్తన మిట్టి[5]దు స్తరం
బునఁ [6]దగులావు సేయ మముబోఁటులులేరె చలంబు డింపు మీ
వని [7]పతితోడఁ జెప్పి సరిదాత్మజుఁ డప్పుడు ప్రాభవంబునన్.

139. వ. భగదత్తు నాలోకించి.

---

135. 1. జూచి – అ. ఏ. 2. యిది దైత్యుని – కొన్ని ప్రతులు. 3. పోకుపో కని–కొన్ని ప్రతులు. 4. పోయి రట్లు – ఊ. ఐ. త. మ. 5. భీతిని – వ.

137. 1. గప్పబడితి నింకేవారిం – చ. ర. ల.

138. 1. అనవుడు – పెక్కు ప్రతులు. 2. వించు – ఐ. ఓ. ఔ. మ. 3. నెరిర్చి బెట్టు– అ. ఇ. ఈ. ఏ. 4. యీపడుచుకుత్సిత – పెక్కు ప్రతులు; యి ట్లగుట – ఏ. వీ. ష; యి ట్లనుట – అ. 5. దుస్థలంబున – ఆ. ఒ. ఔ. ఖ. ఘ. న. ర. హ; దుస్తలంబున– ఊ. ఐ. చ. బ. మ. 6. గడులావు – వీ. శ. ష. 7. నృపుతోడ – పెక్కు ప్రతులు; నియమించి చెప్పి – ఎ.

140. క. దనుజు [1]లొనరించుమాయలు
నినుఁ జేరవు వారి గెలుతు నీ [2]విప్పుడ యీ
జనపతి మెచ్చఁగ [3]నాదై
త్యుని గెలువుము నీదుసేనతో నడరి వడిన్.

141. వ. [1]అనినం బ్రాగ్జ్యోతిషపతి [2]మేటిమగండు గావున నమ్మాటకుం బొంగి సింగం
[3]బడరినచందంబున నార్చి ప్రతీకంబు నెక్కి సేనాసమేతుం డై.

142. తే. [1]పరగి [2]తోఁతెంచుపాండవబలముమీఁదఁ
గవియుటయు నంత[3]నంతఁ గౌరవుల[4]మూఁక
మరలి యేర్పడఁ జూచి యమ్మాట యపుడు
నిజముగాఁ గొని యాజికి నిగిడె మగుడ.

143. వ. ఇట్లుభయసైన్యంబులుం దలపడిన సందడికయ్యంబున నపరాహ్ణం [1]బగుచు
నుండ.

144. క. నగపతియుఁ బోనిగజపతిఁ
దగ నేఁ డైఱు నెక్కి ప్రబలదైత్యబలముతో
నిగుడఁగ ఘటోత్కచుం డా
భగదత్తునిమీఁదఁ గవిసెఁ బార్థివముఖ్యా.

145. వ. తదవసరంబున వృకోదరుం డరదంబు రయంబు మెఱయ నయ్యభిమన్యు
ద్రౌపదేయప్రముఖులుం దానును హైడింబునకుం దోడై [1]కడంగె నట్టి
యెడ.

---

140. 1. లునొనర్చు - కొన్ని ప్రతులు. 2. వెప్పుడు - కొన్ని ప్రతులు, 3. దైత్యు
ని దునిమి గెలుము నీదు - జ. ర. వ.

141. 1. అనినం బ్రాగ్జ్యోతిష - వెక్కు ప్రతులు; అని భీష్ముండు వలికినం బ్రాగ్జ్యోతిష -
వా. 2. మంచిమగండు-ఱు. 3. బు బొదివిన, బు గదిరిన, బు బొదలిన, బు డగ్గరిన-
అని పాఠములు.

142. 1. పరగ - కొన్ని ప్రతులు. 2. నేతెంచి - ర. 3. లోన - అ. ర. ళ. ష. 4. సేన -
ఇ. ఈ. క. ద.

143. 1. బునం బెనంగుచుండ - వెక్కు ప్రతులు.

145. 1. కడంగి రట్టియెడ - కొన్ని ప్రతులు.

148. ఆ. పొదివి పలువు రేయఁ బొడువ వ్రేయఁగ భగ
దత్తుదంతిరక్తధార లొప్పెఁ
జెలువు రెట్టి గాఁగ [1]జేవుఱు సెలయేఱు
లున్న తాచలమున [2]నురులునట్లు.

147. క. శూలంబున వ్రైడింబుఁడు
గాలాకృతితోడ వైవఁగా నది పొడి యై
రా లెడునట్లుగ మగఁటిమి
వ్రాలినభగదత్తుఁ డేసె వడి భల్లమునన్.

148. వ. ఇ ట్లేసి యార్చి వెండియు.

149. ఆ. భీముహారులఁ గూల్చి వేర్చి సౌభద్రాది
యోధవరుల నెల్ల నుఱక తఱచు
టంపవానఁ [1]దడిపి హయరథభటసమూ
హంబుఁ జంపె సముదవాస్తిఁ బఱపి.

150. క. మందరము మహోంభోనిధి
యందుఁ దిరుగునట్లు పాండవానీకములో
నం దిరిగి సుప్రతీక మ
మందగతిం జంపెఁ బెక్కుమాతంగములన్.

151. క. అలిగి దశార్ణాధీశుఁడు
గొలిచెను భగదత్తుమీఁదఁ గ్రూరగజము ను
జ్జ్వలము లగునతనితోమర
ములతాఁకున [1]నది చలించి [2]మొగతిరిగె వెసన్.

---

146. 1. జేగురు – కొన్ని ప్రతులు. 2. నురులు – పెక్కు ప్రతులు; నురలు – వా.

149. 1. ముంచి – ఖ. ఝ. ట. డ. వ. 2. హాముల జదివె – పెక్కు ప్రతులు; హాముల ద్రివ్వె – జ. ర. వ.

151. 1. గది చలించె – శ. ష; సంచలించి మొగ – వ; కోర్వకదియు మొగ – క. న. 2. మొన – డ. ణ.

152. వ. ఇవ్విధంబునం బోరుభగదత్తుం గనుంగొని గండుమిగిలి కురువిభుండు గురు
కృపాదియోధవిరసమేతంబుగాఁ దటీమినం దమబలంబులు గోలాహలబహు
ళంబు లగుటయుఁ బాండవాగ్రజుండు పార్థపాంచాలపురస్సరుం డై యవ్వ
లనికిం గ్రొవ్వలరం గోల్తల సేసె నట్టిసమయంబున.

-: అర్జునుఁ డిరావంతునిచచ్చుట భీమునిచే విని దుఃఖించుట :-

సం. 6-92-1

153. క. నరుఁడు ధనుర్గుణరావ
స్ఫురణంబును దేవదత్తభూరిరవము నం
బరము పగిలింప నానా
శరములఁ గురుసైన్యసరభసత్వం బుడిపెన్.

154. ఆ. అపుడు సేరి భీముఁ డతనికి భుజగేంద్ర
కన్యకాసుతుండు గలనఁ బడుట
నల్లఁ జెప్పుటయును నడలి యెచ్చట నని
యడిగి యతఁడు సూప నచటి కరిగి.

155. వ. దనుజఖండితుం డయి పడియున్న యయ్యిరావంతు శరీరంబు గనుంగొని
యాధనంజయుండు[1].

156. చ. ఘనతర[1]శోకవేగమునఁ గన్నుల నీరులు నించి యాసుయో
ధనునవినీతియుం బిదప ధర్మతనూజుఁడు సంధి గోరి ప
ల్కిన[2]తగవుం గడంగి యసికిం దలకొన్ననిజోద్యమంబుఁ దో
చిన[3]విధిఁ దిట్టుచున్ వినుతి సేయుచు [4]రోయుచు నుండె నయ్యెడన్.

---

155. 1. ఈ వచనము తరువాత - "బొ. ఘు, చ. ఝు. ల వీ(పాదసూచి)శ. ష. స. ళ" ప్రతులలో నీ క్రింది పద్యము అధికముగా కలదు.

క. నీ చెలువును, నీ బలువును, నీ చతురత నీగుణంబు నీ సాహసమున్
నీ చక్కదనము నే నే,రాచూలికి గలుగ గందురా నాకుఱ్ఱా.

156. 1. మైన శోకమున గన్నుల - ర. 2. యదియుం - ఇ. ఈ. 3. విధి దిట్టుచున్ - ఒ. చ. న. ప. ర. ల; మదిఁ దిట్టుచున్-వా. కొన్ని ప్రతులు. 4. దీనత నుండె - హ.

157. వ. ఇట్లు పుత్రశోకానలసంతప్తచిత్తుం డగుసవ్యసాచిం జూచి గోవిందుండు మందస్మితంబు సేసిన.

158. క. కని యతఁడు దెలిసి నీచే
వినినది యిది [1]మున్ను [2]దీని విడిచితి [3]నహితం
జన తేరు [4]నడపు కురుబల
వినిపాతనపాటవమున విహరించుటకున్.

159. వ. అని పలికినం బద్మనాభుండు రథంబు రయంబున మనమొనపయిం బఱపం బార్థుండు పటుబాణపరంపరలు వరగింప భగదత్తుండును గృపాచార్యుం డును ద్రిగర్తపతియును భీష్మం గూడుకొని యాక్రీడి నెదిర్చి సాత్యకి యడరినం గృతవర్మబాహ్లికులు మార్కొనిరి మారుతి గవిసినం గుంభసంభ వుండు దలపడియె నతనిప్రాపున నేపు మిగిలి నీపుత్రకు లాబకమర్దను మర్దింపం గడంగి కవిసిన.

160. క. గురువంపవెల్లి నాఁగుచు
సరభసముగ వారిమీఁద శరవర్షంబుల్
గురియుచు వారలయమ్మలఁ
దెరలక భీముండు పటుగతిస్యందనుఁ డై.

161. వ. సమరక్రీడ సలిపి కురుకుమారులు దొరఁగించునారాచధారల నొచ్చి యాజ్యధారాక్రాంతుం డై నయర్చిష్మంతుండునుంబోలె మండి యుద్దండ కోదండనై పుణ్యంబు సూపినం గుండభేదియు [1]ననాధృష్యుండును గనకధ్వ జుండును [2]విరావియు సుబాహుండును దీర్ఘబాహుండును దీర్ఘలోచనుం డును దీర్ఘనిద్రం బొందిరి వెఱవారు వెఱచఱచి [3]విటిగి పఱచిన [4]నజంబుల వెనుకొనువృకంబువిధంబున వృకోదరుం[5]డు దోర్విలాసంబు మెఱసె నప్పుడు

---

158. 1. మున్న – కొన్ని ప్రతులు. 2. భ్రాంతి – ప. 3. నరి భంజన – కొన్ని ప్రతులు. 4. గడపు – అ. ఎ. గ. జ. ద. ర; పరపు – ఇ. ఈ. ఐ. ఒ. మ.

161. 1. ననాధృష్టుండును – ఘ. వ. ష; ననాదృశ్యుండు – శ. కొన్ని ప్రతులు. 2. వైరాటుండును – వ(మూలము) విరోధియును – శ. ష; విశాలి – కొన్ని ప్రతులు. 3. విటిగి – కొన్ని ప్రతులలో లేదు. 4. మృగేంద్రు – కొన్ని ప్రతులు; గజంబుల వెనుకొను సింగంబునుం(మృగేంద్రుడుం)బోలె – ఆ. ఇ. ఒ. ఓ. ఔ. ర. వ. శ. 5. డు దోలి దోర్విలాసంబు–కొన్ని ప్రతులు; డు దోర్లీల మెరసె–కొన్ని ప్రతులు.

ప్రొద్దుగ్రుంకుచుండ నీవెద్దకొడుకు బలుమొనలం బురికొల్పికొని చలంబున గోత్తల సేసినం గాంతేయవ్యూహంబులు నభినవోత్సాహంబునం బోక వెనంగిన.

162. తే. ధరణి నెత్తుటఁ దోఁగి యాభరణకాయ
శస్త్రఖండజాలంబులఁ జాలఁ [1]బొలిచెఁ
బలుచ గాకుండఁ గుంకుమ మలఁది పెక్కు
తెఱఁగుతొడవులు [2]దొడిగినతెఱవవోలె.

163. వ. అంత.

164. క. తిమిరము గవిసినఁ బాండవ
సమితియుఁ గౌరవులు రణము సాలించి నివా
సములకుఁ దగఁ జని రయ్యా
ప్టమయామిని నుదితపటువిషాదుం డగుచున్.

165. క. కురువిభుఁడు నగరు సొచ్చియుఁ
[1]జొరమిన గాంధారవిభుని సూతతనూజుం
ద్వరితముగఁ బిలువు మని యా
తురతం బలుమాఱుఁ జెప్పె దుశ్శాసనుతోన్.

166. వ. చెప్పిన నతండు వారిం గూర్చికొని వచ్చుటయు నేకాంతంబున నమ్మహీకాంతుండు వారలతో [1]ని ట్లనియె గాంగేయ గురుకృపాశ్వత్థామలు మధ్యస్థు లై పాండవబలంబులం జెలుచునట్టి[2]సంరంభంబునకుం జొరరు మనసేనలు నానాఁటికి సన్నంబు లై సమయుచు వచ్చె నేమి సేయంగల వార మనిన నిని రాధేయుండు రణక్రీడాలంపటుం డై.

---

162. 1. నొప్పె - వా; బొలిచె - పెక్కు ప్రతులు. 2. తొడిగొప్పు తెఱవ - ఆ. ఓ. ఔ. న. ర; తొడియొప్పు - అ. ఇ. ఒ. ఖ. కొన్ని ప్రతులు.

165. 1. జొరమియ - ష; జొరమియు - కొన్ని ప్రతులు.

166. 1. ని ట్లను - పెక్కు ప్రతులు. 2. సమరంబునకు - ప.

167. క. [1]నరనాథ యింక భీష్ముని
దురమునకుం దేకు మేను దోర్బలవిభవో
ద్ధురతం బాండుకుమారో
త్కరముం దత్సేనలఁ మదం బడఁగింతున్.

168. క. అని పలికిన విని దుశ్శా
సనుఁ గనుఁగొని మనము వోయి శాంతనవునిభం
డన ముడిపి వత్త మని చె
ప్పి నరేంద్రుఁడు వీడుకొల్పఁ బెఱవారిఁ దగన్.

169. వ. ఇట్లు కర్ణసౌబలులనిజనివాసంబులకుం బోవం బనిచి బహుప్రకారసౌరభసం
వాసితంబు లగుజలంబుల జలకం బాడి పరమసురభిచందనానులేపంబులను
జీనిచీనాంబరపరిధానంబులను మహనీయమాల్యాభరణంబులను బ్రస్ఫీత
మణిమయభూషణధారణంబులను దగ నలంకృతుం డై తమ్ములుం దగు
వారలుం బరివేష్టింపఁ బరిమళపరంపరా[1]భాసితనూతనతై లధారాభిషేకప్రదీ
పితంబు లయిన కరదీపికా[2]సహస్రంబులు వెలుంగ వేత్రహస్తులు దొలంగు
[3]తొలంగుం డని సందడి నెడ గలుగ జడియ వందిసందోహంబులు సంకీర్త
నంబులు సేయ మాగధమంజులగానంబులు వీనులం [4]బొరయఁ జాతకపఠన
రవంబుల మనంబు రంజిల్ల రమణీయరత్నఖచితం బగురథం బెక్కి మంద
మందగమనంబున మందాకినీనందనమందిరంబు సేరం జని తదీయద్వారం
బునం దేరు డిగ్గి దుశ్శాసనుముం జేయి కరతలంబున నవలంబించి యల్లన
నడచి యుచితప్రకారంబునం బ్రవేశించి యప్పితామహపాదంబులకుం
బ్రణామంబులు సేసి తత్పితసమీపంబున సమంచితకనకాసనంబున [5]నతం
డనుప నాసీనుం డై చేతులు మొగిచి యమ్మనుజపతి యతనితో ని
ట్లనియెఁ.

---

167. 1. కురునాథ – ఔ. ఘ. చ.

169. 1. భావిత – కొన్ని ప్రతులు. 2. నికరంబులు – పెక్కు ప్రతులు. 3. తొలంగు మని – పెక్కు ప్రతులు. 4. బొలయ – కొన్ని ప్రతులు. 5. నతం డనుప – కొన్ని ప్రతులు.

167. క. [1]నరనాథ యింక భీష్ముని
దురమునకుం దేకు మేను దోర్బలవిభవో
ద్ధురతం బాండుకుమారో
త్కరముం దత్సేనలఁ మదం బడఁగింతున్.

168. క. అని పలికిన విని దుశ్శా
సనుఁ గనుఁగొని మనము వోయి శాంతనవునిభం
డన ముడిపి వత్త మని చె
ప్పి నరేంద్రుఁడు వీడుకొల్పఁ బెఱవారిఁ దగన్.

169. వ. ఇట్లు కర్ణసౌబలులనిజనివాసంబులకుం బోవం బనిచి బహుప్రకారసౌరభసం
వాసితంబు లగుజలంబుల జలకం బాడి పరమసురభిచందనానులేపంబులను
జీనిచీనాంబరపరిధానంబులను మహనీయమాల్యాభరణంబులను బ్రస్ఫీత
మణిమయభూషణధారణంబులను దగ నలంకృతుం డై తమ్ములుం దగు
వారలుం బరివేష్టింపఁ బరిమళపరంపరా[1]భాసితనూతనతై లధారాభిషేకప్రదీ
పితంబు లయిన కరదీపికా[2]సహస్రంబులు వెలుంగ వేత్రహస్తులు దొలంగు
[3]తొలంగుం డని సందడి నెడ గలుగ జడియ వందిసందోహంబులు సంకీర్త
నంబులు సేయ మాగధమంజులగానంబులు వీనులం [4]బొరయఁ బాతకపవన
రవంబుల మనంబు రంజిల్ల రమణీయరత్నఖచితం బగురథం బెక్కి మంద
మందగమనంబున మందాకినీనందనమందిరంబు నేరం జని తదీయద్వారం
బునం దేరు డిగ్గి దుశ్శాసనుముంజేయి కరతలంబున నవలంబించి యల్లన
నడచి యుచితప్రకారంబునం బ్రవేశించి యప్పితామహపాదంబులకుం
బ్రణామంబులు సేసి తత్పితసమీపంబున సమంచితకనకాసనంబున [5]నతం
డనుప నాసీనుం డై చేతులు మొగిచి యమ్మనుజపతి యతనితో ని
ట్లనియె.

---

167. 1. కురునాథ – ఔ. ఘ. చ.

169. 1. భావిత – కొన్ని ప్రతులు. 2. నికరంబులు – పెక్కు ప్రతులు. 3. తొలంగు మని – పెక్కు ప్రతులు. 4. బొలయ – కొన్ని ప్రతులు. 5. నతం డునుప – కొన్ని ప్రతులు.

170. మ. నిను ము న్నెంతయు నమ్మి పాండవులయున్మేషంబు నేఁ జీరికిం
గొన నీపోరెడుచందముల్ దెలియఁ బెక్కుల్ సూచితిం జేరి చే
రి నయం బిచ్చుచు నొంప నూల్కొనక వారిం బట్టి [1]పాలార్చె దొం
డన నేరం గురుముఖ్య యింక నిట నీవాలంబు సాలింపవే.

171. చ. అనిమొన దేవదానవుల కైనను మార్కొన రాదు నిన్ను నేఁ
డెనిమిది[1]నాళ్ళు లయ్యె సమయింపవు నొంపవు సవ్యసాచి న
ప్పని యటు లుండనిమ్మ [2]నినుఁ బ్రార్థన నేసెద నింతవట్టు నా
చనవునఁ బోవ నిచ్చి నృపసత్తమ పోరికిఁ గర్ణుఁ బంపవే.

172. వ. అనవుడు.

173. క. అమ్మాట మనమునకు వా
ల మ్మై తాఁకుటయు భీష్ముఁ డత్యంతవిషా
దమ్మున నించుకవడి మౌ
నమ్మ్ర దగం దాల్చియుండె నతవదనుం డై.

174. వ. పదంపడి నిట్టూర్పు నిగిడించి మొగం బెగయించి భూపాలు నాలోకించి.

175. క. తలకొని [1]నీకుం బ్రాణం
బులు డాఁపక యోపినట్లు పోరఁగ నిమ్మ్రేఁ
బలుకఁ దగునె యక్కట నా
వలనం గలభక్తి యెల్ల వమ్మునఁ [2]గలయన్.

176. వ. అని పలికి యలుక వొడమి వెండియు.

177. సీ. కాల్పఁడే మహనీయఖాండవం బింద్రుని నమరగణంబుతో విముఖుఁ జేసి
బహుదివ్యశరములు వడయఁడే యొక్కటి బవరాన మెప్పించి శివునిచేత

---

170. 1. పల్లార్చె - కొన్ని ప్రతులు.

171. 1. నాళు లయ్యె - ష. సూ; నాడులేని - శ; నాళ్ల యేని-కొన్ని ప్రతులు. 2. తగ, విను - అని పాఠములు.

175. 1. నీకుగ(ను) - కొన్ని ప్రతులు. 2. బోవన్ - శ. ష.

గంధర్వులకు నోడి కర్ణుండు నీతమ్ములును బాఱ విడిపించికొనఁడె నిన్ను
నిను ననుఁ ద్రోణు నాతనిపుత్రుఁ గృపుఁ గర్ణు గెలిచి విరాటుగోవులఁ
గొనండె

ఆ. తక్కుఁ బెక్కులెడలఁ బెక్కండ్ర నేమేమి
నేసె వినమె యట్టి జెట్టి నిన్ని
దినము [1]లిట్లు దొడరి పెనఁగియు నీచేత
నేఁడు వినఁగ వలసె వేఁడిపలుకు.

178. క. తగ[1]నిపని యని తలంపక
పగగొంటి వ[2]జేయు లైన పాండుసుతులతోఁ
దెగి యింక నీవు రణమున
మగఁటిమి వాటింపు రిత్తమాటల నగునే.

179. వ. అని మఱియును.

180. క. గాండీవి గెలువ రాదు శి
ఖండిని [1]జంపంగ నాకుఁ గాదు వినుము న
న్నొండుమగలు మార్కొనినం
జెండుదు నుగ్రముగ మున్న చెప్పితి నీకున్.

181. క. [1]ఏనును నాదళమున ద్రుప
దానీకవిరాటసైన్యయాదవబలసం
తానములతోడఁ బెనఁగెదఁ
బూనుఁడు మీ రెల్లఁ బాండుపుత్రుల గెలువన్.

---

177. 1. లోర్చి తొడరి – ఒ. ఔ. చ.

178. 1. దీపని యని తలఁపక – ఝ. న. వీ. 2. జేయు – శ. ష. పెక్కు ప్రతులు: జయ్యు – వా

180. 1. నొంపగ – ర.

181. 1. ఐనను నాబలమున – ర. స. ఇచ్చట మూలము. అహం తు సోమకాన్ సర్వాన్ పాంచాలాం శ్చ సమాగతాన్ నిహ నిష్యేన రవ్యాగ్రు వర్జయిత్వా శిఖండినం.

182. ఆ. నడికిఁ దేయి వచ్చి నను నొవ్వఁ బలికినఁ
గలుగునయ్య [1]జయము గడఁగి నీవు
నడవు మనికి నెల్లి నాచేతిఁ [2]బలుపు సూ
చెదవుగాక వేయి నెప్ప నేల.

183. క. అనినఁ బ్రియమంది [1]నగరికిఁ
జని [2]పతి సుఖనిద్ర సేసి సముచితసమయం
బున మేలు కాంచి కయ్యం
బున కాయిత మయ్యె [3]మేను వొంగారంగన్.

184. వ. ఇట్లు సన్నద్ధుం డయి బలంబుతో వెడలి నీపుత్రుండు భీష్మ నుపలఱించి భూపతిప్రకరంబులతో ని ట్లనియె.

-: భీష్మని నవమదివస యుద్ధము :-

సం. 6_95_1

185. తే. ఇతఁడు పాంచాలు రాదిగ నెల్లబలముఁ
జంపి పాండుతనూజుల సమర[1]భూమి
గెలువఁ గలవాఁడ నని రాత్రి వలికె నేఁడు
దటిమి [2]మనలావుఁ జేవయు మెఱయవలయు.

186. క. [1]అని యూడుతులువమాటలు
విని భీభత్సంబు సిగ్గు విపులవిషాదం
బును [2]నొక్కఁ బెట్ట వుట్టఁగ
ననిమిషతటినీతనూజుఁ డతిదుఃఖితుఁ డై

---

182. 1. గెలుపు - కొన్ని ప్రతులు. 2. బలుపు - కొన్ని ప్రతులు.

183. 1. వీడొక్కని - పెక్కు ప్రతులు. 2. సుఖతరనిద్ర - న. 3. మెనలు - చ. ట.

185. 1. కేలి - ర. 2. మనమును లావులు - ఐ, ఒ. ర; మనమన లావులు - శ. కొన్ని ప్రతులు; మనమొన లావులు - గ. ట.

186. 1. అనునతని తులువ - ఒ. చ. శ. ష. 2. మనమున బెనగొనగా - ఇ. ఈ.

187. వ. తన్నుం దాన యుపశమించు[1]కొని యున్నం గనుంగొని కారవేశ్వరుం డ
తని క న్నెటింగినవాఁ డై దుశ్శాసనునితో ని ట్లనియె.

188. క. మన మెల్లఁ బితామహునొ
ద్దన యుండుద మదియుఁ గా కితనిముందటఁ బె
[1]ట్టన వలయు శత్రుబలమ
ర్దను లిరువదిరెండువేలరథములవారిన్.

189. వ. అని నియోగించిననతం డట్ల చేసె నద్దరణీశుండు గురుకృపాశ్వత్థామల నాలో
కించి గాంగేయుం జూపి సత్యవ్రతుం డగునీతండు శిఖండి [1]పని మన మెత్తి
విడియునాఁడ చెప్పుట మిరెఱుంగుదుర కాదె యన్నీచునకు గోచరంబు
గాకుండ నిమ్మహానుభావుం బొదివికొని రావలయు ననిన వారలు నట్లకాక
యని [2]రయ్యమరనదీసూనుండు సర్వతోభద్రవ్యూహం [3]బొనర్చె నందుఁ
గృపాచార్యకృతవర్మ[4]శల్యశకునిసుదక్షిణసైంధవులును గురుకుమారులుం
దానును ముందట నిలిచెఁ దదనుమతిం గుంభసంభవభూరిశ్రవోభగదత్తులు
వలపటను సోమదత్తద్రోణపుత్రవిందానువిందులు దాపటను [5]హలాయుధా
లంబుసశ్రుతాయువులు వెనుకను ద్రిగర్తప్రకరపరివృతుం డై జననాథుండు
నడుమను నిలిచి రంతకు మున్న కౌంతేయులు సైన్యసమేతంబుగా వెడలి
రట్టియెడ నర్జునుండు మన[6]మొగ్గరంబు సూచి ధృష్టద్యుమ్ను న కి ట్లనియె.

190. తే. కంఱె గాంగేయు నతనిచక్కటి శిఖండిఁ
బెట్టు మీతని మన మెల్లఁ బిండుగట్టి
పొదివికొని వత్త మివ్విధంబునకుఁ [1]దగ ద
ళంబుగా మోహరింపు బలంబు నెల్ల.

---

187. 1. కొనుచున్నం – కొన్ని ప్రతులు.

188. 1. ట్టనువలయు – శ. కొన్ని ప్రతులు.

189. 1. పనిమనమెత్తి – శ. ష. పెక్కు ప్రతులు; పైనేయ నని మనమెత్తి – వా.
2. రయ్యనిమిషనదీ – వి. శ. ష; రయ్యవసరంబుననది – అ. ర. వ. కి. బమర్చె-
బమర్చి – అని పాఠములు; బు పన్ని యందు – వ. 4. శైబ్య – మూలము. ల;
శల – కొన్ని ప్రతులు. 5. మూలమునందు హలాయుధుని పేరు లేదు. 6. మోహా
రంబు – పెక్కు ప్రతులు.

190. 1. దగవ, లయముగా మోహరింపు బలంబు నెల్ల – ఇ.

191. **వ.** అనిన విని యతం డట్ల చేయుదు నని సాత్యకివిరాటులు వలపటను నభిమన్యుపాంచాలకేకయులు దాపటను నకులసహదేవద్రౌపదేయపురస్సరుండై న యుధిష్ఠిరుండు నడుమను జేకితానకుంతిభోజులు వెనుకనుంగా [1]నొనర్చి యగ్రభాగంబున శిఖండి నునిచి యతనికెలంకుల డాసి భీమసేనఘటోత్కచు [2]లొక్కవలనను ఖార్ధుండుఁ దాను నొక్కదిక్కునను నిలిచి తక్కినయోధవీరు[3]ల గలయం జేర్చి గట్టిమొనగా నమర్చె ని ట్లుభయసైన్యంబులుం బన్నిభేరీభాంకారశంఖాదినిస్వనగర్జాస్ఫూర్జితబహుళంబుగా నొండొంటిం దాఁకె నట్టిసమయంబున.

192. **క.** చెంగట నభిమన్యుండు పి
శంగతురంగప్రచారచంచద్రథుఁ డై
పొంగి మనదిక్కుఁ ప్రజమీఁ
దం గవిసెం జిచ్చు దూది దరికొనుమాడ్కిన్.

193. **వ.** ఇట్లు గవిసి.

194. **తే** మెఱసి మండలచారి యై కొఱిని ద్రిప్పి
నట్లు గురుకృపసింధురాజాదు లైన
యోధవీరులు వెగడంద నులివు మిగిలి
తరువఁబడ న[1]బ్భిక్రియ సేన [2]దిరుగఁ బడఁగ.

195. **వ.** ఇట్లు మాఱు లేక తఱుముచున్న సౌభద్రుం గనుంగొని కారవపతి యలంబుసుతో ని ట్లనియె వీఁడు రెండవయర్జునుం డై మనబలంబులఁ గలంచుచున్న వాఁ డర్జున[1]నందను నెదుర్కొన నీవకాని [2]మాఱు లే దేము పాండవుల కడ్డపడియెదము నీవు వీనిం బొదివి [3]భంజింపుము.

---

191. 1. మోహరించి - క. వ. 2. లొక్కవంకను - ఖ. చ. ఝు. డ. వ. హ. 3. లం గలిపి కదియం బేర్చి గట్టి - కొన్ని ప్రతులు.

194. 1. నట్టిక్రియ - కొన్ని ప్రతులు. 2. దిరుగు బడగ, దిరుగ బడియె - అని పాఠములు.

195. 1. నందనునకు నీవకాని-కొన్ని ప్రతులు; నందను నెదుర్కొను మే మందు రాలేము, ఐ. ఓ. మ. శ. 2. మందు - పెక్కు ప్రతులు. 3. బంధింపుము - వ.

-: అలంబిసుఁడు దుర్యోధనప్రేరితుం డై యభిమన్యునిపైఁ గవియుట :-

సం. 6_96_24

196. క. అనవుడు నతండు దుర్దమ
దనుజావలి మున్ను గాఁగఁ దలిమెం గుంతీ
తనయబలము గారాకులు
వెనుగాలిం దూలునట్లు భీతిం [1]జెదరన్.

197. ఉ. అప్పుడు ద్రౌపదేయులు రయంబున నడ్డము [1]సొచ్చి దైత్యులం
గుప్పలుగా మహిం బెలుచఁ గూల్చిన దానవనాథుఁ డమ్మలం
గప్పెఁ గడంగి వారల నఖండపరాక్రమలీల వారు వాఁ
డొప్పటి తేరికూబరము యూఁతగ [2]వ్రాలఁగ నేసి యార్చినన్.

198. క. ఆలోనన తెప్పిటి లయ
కాలుండునుఁ బోలె నసురగన్నుల నిప్పుల్
రాలఁగ వారలసిడములు
నేలం బడనేసి చాపనికరము ద్రుంచెన్.

199. వ. త్రుంచి నవ్వుచు.

200. తే. ఒకనినొకని నై దైదు మహోగ్రభాసు
రాస్త్రముల [1]నేసి నొంచిన నతనిమదము
సొంపు సోదరవ్యథయును [2]జూచి యడరె[3]
నప్పు డాతనిపై సుభద్రాత్మజుండు.

201. వ. అప్పు డుభయసై న్యంబులవారును [1]వెఱఁగంది.

---

196. 1. బరవన్ – కొన్ని ప్రతులు.

197. 1. వచ్చి – కొన్ని ప్రతులు. 2. గ్రక్కున – ఆ. ఐ. ఓ. న. మ.

200. 1. నొంచి యేసిన–అ; నేసి యార్చిన – ఇ. 2. జూచి యేచి యడరె నాతని–వెక్కు ప్రతులు. 3. రెఁదాను నాతనిపై సుభద్రాసుతుండు – ఏ. న. ర. శ. ష. హ.

201. 1. వెగడంది – ఖ. ట. న. హ; వెఱగొంది – కొన్ని ప్రతులు.

202. క. దనుజుఁడు మాయాధికుఁ డ
ర్జున[1]తనయుఁడు దివ్య[8]శరధరుం డెట్లగునో
యనుచుండఁగ నయ్యిరువురు
నని సేసిరి వృత్రవాసవాకృతి దోఁపన్.

203. క. ఇత రేతరశరకృత్తో
ణీతధారలు నిగుడ నపుడు నిర్ఝర[1]దావ
ద్ద్యుతు లడరఁ బొలుచునగముల
గతిఁ [2]బొలిచిరి వా[3]ర లభ్ర[4]కంపోన్నతు లై.

204. క. దనుజేశ్వరుండు మాయం
బొనరించినఁ దమము గవిసె భూనాయక ఫ
ల్గునసుతుఁడు భాస్కరాంబక
మున వెలుఁ గొనరించె సురసమూహము వొగడన్.

205. తే. అసుర వెండియుఁ బెక్కుమాయ[1]లు ఘటింప
శక్రపౌత్రుండు దివ్యాస్త్ర[2]జాల మడరఁ
జేసి యన్నింటి నడఁగించి చెలఁగి నొంప
రథము డిగి పాఱెఁ బెలుచ నారాతిసుండు.

206. క. రక్కసుఁడు విఱిగినం గడు
నుక్కున సౌభద్రుఁ డడరునురవడి గని న
ల్దిక్కులఁ బఱచెం దమలో
ఁ జిక్కువడుచుఁ గౌరవేంద్రసేనలు భీతిన్.

207. వ. అప్పుడు పెక్కుఁద్రురథికులతోడం గూడి గాంగేయుం డభిమన్యుపయిం గవిసిన.

---

202. 1. సూనుడు – పెక్కు ప్రతులు. 2. చాపధరు డెట్లగునో – హ; శరవిందుం డెట్లగునో, శరనిరూఢు డెట్లగునో – అని పాఠములు.

203. 1. ధాతుద్యుతు లడర – ఒ. ఖ. ఝు. ట. డ. వ. వీ. శ. ష. 2. నొప్పిరి – పెక్కు ప్రతులు. 3. రఖండ గరోన్నతులన్ – మ. 4. కంపితు లగుచున్ – ఎ.

205. 1. ల నొనర్ప – ఉ. 2. సమితి యడర – క.

208. తే. అతఁడు దానికిఁ [1]దలఁకక యందఱకును
నన్నిరూపు లై పోరంగ నర్జునుండు
సరభసంబుగ భీష్ముపై నురవడింపఁ
బొంగి యిరువాఁగు నిరువురఁ బొదివె బెరసి.

209. వ. అట్టిసంకులసమరంబున నభిమన్యుపై నడరుకృపాచార్యుం దాఁకి సాత్యకి [1]బెడిదంపునారసంబు లేసిన వాని నన్నింటిని నశ్వత్థామ తునిమి యతని [2]విల్లు ద్రుంచినం గోపించి.

210. క. ఆసాత్యకి వేఱొకవి
ల్లాసురగతి నెత్తి యుగ్రమగునారాచం
బేసిన [1]నాతఁడు కేతు
వ్యాసక్తుం డయ్యె మూర్ఛ వచ్చి నరేంద్రా.

211. క. ఆలోనన తెలిసి మెఱుఁగు
వాలిక[1]తూ పాతఁ డతనివఱుము[2]నడుమం
గీలించి సిడము గ్రక్కున
నేలం బడ నేసి యార్చె నింగి వడంకన్.

212. వ. దానికిం గినిసి [1]శినిమనుమఁడు పొగరు మిగులునారాచనిచయంబులం బొదివిన నశ్వత్థామ రాహుగ్రస్తుం డగు నుగ్రగభస్తియుంబోలె [2]నైనం గనుం[3]గొని.

213. క. ద్రోణాచార్యుండు సుత
త్రాణపరత్వమునఁ గృష్ణుతమ్మునిపై న

---

208. 1. గలగక – ఊ. ఏ. త. బ. హ

209. 1. బెట్టిదంపు – క. హ. 2. ధనువు దునిమిన – కొన్ని ప్రతులు.

210. 1. నతండు – కొన్ని ప్రతులు.

211. 1. శరజాల మతని–ద; తూ పడర నతని – ఏ. 2. నాటం – ఆ. ఐ. ఓ. న. మ. వ.

212. 1. శినివరుండు – శ. ష. 2. నున్న గనుంగొని – కొన్ని ప్రతులు. 3. గొని కోపించి – ఉ. క. వ.

ఖీణోద్ధతిఁ గవియుడు గీ
ర్వాణాధిపసుతుఁడు వచ్చి వడి నెడఁ బొంచెన్.

214. చ. [1]అనవుడు నాంబికేయవసుధాధిపుఁ డిట్లను ద్రోణుఁ డాత్మ న
ర్జునునకుఁ గూర్చునాతఁడు [2]గురుం గని యెంతయు భక్తి సేయు వా
రనిఁ దమలోన నట్లు వెస నప్పుడు [3]దార్కొని [4]యెట్లు వోరిరో
వినఁ గల దేర్పడం జెపుమ విశ్రుతభంగిగ నాకు సంజయా.

215. వ. అనిన నాసూతనందనుం డతని కిట్లనియె.

216. క. శాత్రము దలకొని సంగర
ధాత్రికి నేతెంచి గురులు దండ్రులు దమ్ముల్
పౌత్రులు శిష్యులు మామలు
పుత్ర లనం గలదె తొడరి [1]పోరనవలయున్.

-: అర్జునుఁడు ద్రోణాచార్యులతో యుద్ధము సేయుట :-

సం. 6_98_4

217. వ. వినుము.

218. సీ. అర్జునుం [1]డడరి ద్రోణాచార్యు [2]మూఁడు నారసముల నేసి యుగ్రంపుటంప
వెల్లువ వఱపిన వెగ డొంద [3]కాతఁ డాతని[4]మేనఁ దూపులు దఱుచు గాఁగ
నాఁటించె నంత భూనాథుండు పురికొల్పఁ గాఁ ద్రిగర్తులు గురుఁ గడచి కవియ
నరుఁ డేచి వాయుబాణమ్మున నమ్మొనఁ దూలింపఁ గుంభజుఁ డైలశరము

---

214. 1. అనుటయు - వ. 2. గురుం డని - వ. 3. మార్కొని - ల. శ. ష. కొన్ని ప్రతులు. 4. యేమి సేసిరో - ఇ. జ. ర. వ.

216. 1. పోరఁగ - వీ. ష. కొన్ని ప్రతులు.

218. 1. డేచి - ఆ. ఓ. ఔ. వ. 2. నైదునారసముల - చ. ల. శ. ష. 3. కాతని తనువున దూపులు - ఎ. గ. ద. మ. 4. మేనఁ దూపులు-వీ. శ. ష. పెక్కు ప్రతులు; మేనిఁ దూపులు - వా.

ఆ. [5]వై చి యుడుప నలిగి వాసవినారాచ
వర్ష మునఁ ద్రిగర్తవరునిపుత్ర
చయముఁ [6]దెరలుచుటయు జనపతి కృపశల్య
బాహ్లికులునుఁ దానుఁ బార్థుఁ దాఁకె.

219. వ. అట్లు [1]దాకుటయు వారల నతండు గన్నెరాకమ్మల జీకాకుపఱిచె నట్లు గురుండు మొద లై నయందఱుకును నాధనంజయుపోరు దలమునుక లయ్యెఁ గురుపితామహుండు ధర్మసూతి యున్న [3]తిట్ట కుఱికి తలలు చెండాడె శకునిభూరిశ్రవసులు గవల దలపడిరి కళింగపతియును భగదత్తుండును నిభ సేనలతోడం దొడరి భీమసే[4]నుం బొదివిన.

220. క. గిరి డిగు కేసరిచాడ్పున
నరదము డిగి భ్రమితపటుగదాభీలత నా
కరువలిపట్టియుఁ గవిసినఁ
గరులుఁ దెరలెఁ బవనధూతఘనపం క్తిగతిన్.

221. తే. క్రందుకొని యిట్లు మాతంగఘటులు విఱుగ
నాశ్రుకాయువుఁ బ్రాగ్జ్యోతిషాధిపతియుఁ
బోక నిలిచి యమ్మారుతపుత్రజోడుఁ
[1]దనువుఁ జించిరి వివిధాస్త్రతతులు వఱపి.

222. వ. అప్పుడు గాంగేయుండు సేయుదారుణ[1]రణంబు ధర్మపుత్రునకు భరం బై న నతం డెలుం గెత్తి [2]పేరువేరం బిలిచి చేయి వీచిన నాకళింగనాథభగదత్తుల విడిచి యవుడుగఱచుచు.

---

5. వై చి యుడుప – ఊ. ఏ. వ; వచ్చి – వా. కొన్ని ప్రతులు. 6. దెల్పుట యును – కొన్ని ప్రతులు; తేల్పుటయును – శ. ష.

219. 1. దాకిన – పెక్కు ప్రతులు. 2. పేరాకుటమ్ములం – ఐ. న. మ. వ. 3. తెట్ట – ఆ. వ; దిక్కు – ఇ. ఈ. 4. ను పై నురవడించిన – ఈ.

221. 1. దారు చించిరి – కొన్ని ప్రతులు.

222. 1. రణంబు సమ్మర్దం బై ధర్మ – క. వ. 2. వేఱువేఱ – వీ. శ. ష.

223. క. కలయఁగఁ గరములఁ జరణం
బుల నురమున శోణితంబు బోరనఁ దొరఁగం
[1]దలి రెసఁగిననడమామిడి
చెలువునఁ [2]బఱతెంచె భీమసేనుఁ డచటికిన్.

224. వ. అంతకు మున్న ధృష్టద్యుమ్న శిఖండి విరాటద్రుపదులు ధర్మనందనున [1]కడ్డ పడి భీష్మునపై నడరి బహుప్రకారవిశిఖంబుల వెగడు పఱచిన నతం డలిగి శిఖండి [2]నేయనొల్లక యమ్మువ్వురను మూఁడేసివాఁడితూపుల నేసిన నా వీరరథికులు హుతాగ్నిత్రయంబునుం బోలెఁ [3]బ్రజ్వలించి బాణజ్వాలలు నిగిడించి యతని [4]నొప్పించిరి వృకోదరుఁ డద్దెసం గవియుటం గనుంగొని కేకయగణాశ్వ నేయద్రౌపదేయులు గూడుకొని కవిసినం గౌరవసేనం జేయం గలమేటిమగ లెల్లను మిన్నేటికొడుకునకుం దలకడచి వారిం దలపడిన నిరు దెఱంగులదొరలును బలంబులును నొక్కుమ్మడిం గ్రందుకొన బెరసి పోట్లాడు చుండం [5]జండరశ్మి వినువీథి చక్కనగంబునకుం [6]జనుదెంచె నట్టియెడ.

225. తే. రథములను సామజములఁ దురంగమముల
నుఱక [1]నెత్రుచేఱుల నీఁది తటీయ నడచి
పోరి చేటును ద్రవేటును బోటు నొక్క
[2]యలవిఁ జెలఁగంగ నుభయసైన్యములవారు.

226. వ. అప్పుడు మనబలంబులజనంబులు.

227. క. ధృతరాష్ట్రుండును బుత్రులు
నతిలోభంబునఁ బజాఱుయము సేసిరి ధ
ర్మ్మతనూజు గెలువ[1]వచ్చునె
మతి [2]లేశై రింక నేటిమాటలు మనకున్.

---

223. 1. దలిరుల నలరెడు - ఝ. 2 జనుదెంచె - ఈ. ఉ. ఐ.

224. 1. కడ్డం బై తలకడచి - ల. శ. ష. కొన్ని ప్రతులు. 2. నేయక యమ్మువ్వుర - కొన్ని ప్రతులు. 3. బ్రజ్వరిల్లి - పెక్కు ప్రతులు. 4. నొంచిరి - కొన్ని ప్రతులు. 5. జండరశ్మిరథంబు వినువీథి - ల. వ. కొన్ని ప్రతులు. 6. కరుగుదెంచె - కొన్ని ప్రతులు.

225. 1. నెత్తురుటేరుల దటీయ నడచి - ల. వీ. శ. ష. స. శ. 2. యలమిఁ జెల్లంగ నుభయ సైన్యములవారు - ఆ. ఈ. ల.

227. 1. వశమే - ఆ. ఓ. ఔ. న. మ. వ. 2. దలపగ నింక - వ.

228. ఆ. అనుచు వగచుపలుకు [1]లాలించుభీష్మాది
యోధవరులతోఁ సుయోధనుండు
చెనఁటిమాట లేమి వినియెద రనిన వా
రదియు [2]నదియు విననియట్లు పోలె.

229. వ. [1]పరాక్రమక్రీడలు సలుపుచుండి [2]రాసందడికయ్యంబునం గిమ్మీరమర్దనుండు గదపండువు సేయుచుండె నప్పుడు.

230. క. సరభసముగ సారథి దన
యరదముఁ దెచ్చుటయు నెక్కి [1]యతనిశితశర
స్ఫురణాపరిణతి బాహ్లీకు
విరథుం గావించె సురలు వినుతింపంగన్.

231. తే. చిత్రసేనుండు సౌభద్రుఁ జిత్రబాణ
పాతమున నొంచి యార్చినఁ బాండుపౌత్రుఁ
డతనిసారథిఁ బడ నేసి యంతఁ బోక
తురగము లఁ జంపి యాతనిత్రుళ్లడంచె.

232. వ. అక్కుమారుండును దుర్ముఖునిరథం బెక్కిఁ బాంచాలపతి గుంభసంభవుపై నడరి యతనిమేన వానాస్త్రంబులు [1]నించిన.

233. క. ద్రోణుఁడు గోపించి తను
త్రాణం బటువుళ్లు సేసి తనువున [2]రాజ
ద్బాణంబులు గ్రుచ్చిన సం
క్షీణబలుం డై యతండు సిగ్గటి [3]తోలఁగెన్.

---

228. 1. లాలించి – పెక్కు ప్రతులు. 2. వినియు విననివి – ఆ. ఐ. ఓ. న. మ. వ.

229. 1. సమరక్రీడలు – ఇ. ఐ. మ. 2. రాసమయంబున – ఇ. ఈ. వ.

230. 1. యతినిశిత, యతిశాత, యలిగి శితశర – అనిపాఠములు.

232. 1. కీలించిన – అ. ఏ. ఘ. వ; ప్రయోగించిన – ఇ; నిగుడించిన – ట.

233. 1. ణము పరియలుగ జేసి – ఊ. 2. చంచద్బాణంబుల – అ. ఇ. ఎ. ఏ. ఘ. ర. ల. 3. పాఱెన్ – ప.

234. సీ. తఱిమి సుశర్ముండు దాఁకి యర్జును నొంచి కృష్ణు[1]పై నమ్మ్లులు గీలుగొలుప
నలిగి యన్నరుఁడు వాలంపకాలువ లోలి నడరించుటయు

వానియఖిలబలముఁ
[2]జేతిసమ్మెటలను చేరుకోలల వ్రేసి యంకుశంబుల [3]నూఁటి యతిరయమున
వాహనంబులఁ దోలువారును విండ్లను బలకలు వైచుఁ [4]బఱచువారు
తే. [5]నైన మీతండ్రి క్రీడివై నడర నడుమఁ
జొచ్చె సాత్యకి యన్నదీసుతుఁడు శక్తి
వైవ [6]మెయి వాల్చి యది పట్టి వైచె [7]మగుడ
నాతఁ డాభీష్మ్ఁ డెడఁ దునుమాడె నధిప.

235. వ. ఇట్లు ద్రుంచి.

236. క. ఆలోనన మెయిఁ దొమ్మిది
వాలమ్ములు నాఁటఁ బాండవవ్యూహము శుం
డాల[1]రథఘోటసుభటా
ళీలతఁ దల కడచి పొదివె భీష్మ్ని [2]నంతన్.

-: దుర్యోధనుఁడు శకునిదుశ్శాసనుల భీష్మునకు సహాయంబుగాఁ బంపుట :-

సం. 6_101_1

237. క. కని కౌరవపతి దుశ్శా
సనుతో ని ట్లనియెఁ గంచుఁ శాంతనవునిపై

---

234. 1. మై - ప. వ. 2. జేరి సమ్మెటలను - ఉ. శ. శర. ష. హ; చెడి సమ్మెటల చేరు - కొన్ని ప్రతులు. 3. నూది - అ. ఏ. ఔ. చ; నూరి, నూని, వ్రేసి, నెత్తి, నొత్తి - అనిపాఠములు. 4. బారువారు - ఆ. ఏ. ఓ. గ. జ. న. మ. ర. 5. నైరి - అ. ఏ. 6. మైడాచి - ఇ. ఈ. ఉ. వ; మై వ్రాల్చి-ఝు. ట. డ; దానిన దా బట్టి - ఓ. న. వ. శ. 7. నాతఁ డంత నాభీష్మ్ - వి. శ. ష.

236. 1. దశ - వ. 2. కడకన్ - ఇ. ఈ.

ఘనసేన [1]ద్రోఁచెఁ జని కై
[2]కొనుఁ డీవును సౌబలుఁడు నకుంఠితవృత్తిన్.

238. క. అనవుడు నయ్యిరువురు నే
పునఁ [1]గదియుడుఁ జూచి ధర్మపుత్త్రుఁడు మాద్రీ
తనయులు నడరిన దుర్యో
ధనుఁ డపుడు తురంగమాయుతముఁ బురికొలిపెన్.

239. వ. ఆపదివేవురు నెఱ[1]రావుతులు నొక్కపెట్ట శకునిదుశ్శాసనులకుం దలకడచి [2]యెక్కినం జాండ[3]వబలంబు మహా[4]మత్స్యసమూహవిహారంబునం గలంగు మడువునుంబోలె సంక్షోభించినం గోపించి కౌంతేయాగ్రజుండును గవలును వివిధవిశిఖపరంపరలు [5]వరగింప ముంవటి కాళ్లు దునిసిన [6]మొగ్గతిలంబడియును [6]మోరలు పటీయలై న నెటీదప్పం గూలియు గుండియ లవిసిన నెగసి కెడసియు వాగెలు [7]ద్రెవ్విన [8]వలియం జాటీయు నాళ్వికులు నేల కొఱి గినం [9]జెనఁటి దిరిగియు ననేకఘోటకంబులు రూపఱిన నేపటి యత్తురంగని కరంబు లేటమొగంబు[10]వడి చెదరి కనుకనిం బఱిచిన.

240. క. భేరీశంఖాదిరవ
స్ఫారత నప్పాండుపుత్రబల మేచుటయుం
గౌరవపతి శల్యునితో
గారవమున నిట్టు లనియెఁ గడు దీనుం డై.

241. క. వెలివిరిసి వచ్చుజలనిధి
పొలుపు[1]నఁ దోఁతెంచు ధర్మపుత్రునిబలుగో

---

237. 1. ద్రోచె – ఈ. ఏ. ఔ. న. బ. వ. ష. హ; దోఁచె – వా. కొన్ని ప్రతులు.
2. కొను మీవును – వెక్కు ప్రతులు.

238. 1. గవియుడు – కొన్ని ప్రతులు.

239. 1. రావుతులు, రాహుత్తులు – అని పాఠములు. 2. తాకినం – ఈ. ష. 3. వానీ కంబులు – చ. వ. శ. ష. 4. గజ – ఊ. 5. పరపిన – వ. 6. మొనలు – ఐ. బ. మ. వ. 7. వ్రస్సిన, తెగిన – అని పాఠములు. 8. గలయంబారియు – వీ. శ. ష. స. 9. జిమ్మతిరిగియు – ఈ. ద. 10. వడి బెదరి చెదరి, వడి బెదరి – అని పాఠములు.

241. 1. న నేతెంచు – చ. వీ. శ. ష. స.

ల్తుల నిలువరింప నీ వొక
చెలియలికట్ట [2]వయి మమ్మఁ జేకొను మిచటన్.

242. ఆ. అనుడు నతఁడు పాండవాగ్రజఁ గవలను
దాఁకి విపులబాహుదర్ప మొప్ప
నారసములఁ బొదివి మారిమసంగిన
ట్లయినఁ జూచి నరుఁడు ననిలసుతుఁడు.

243. క. ఒక్కటఁ గడంగి శల్యునిఁ
బెక్కమ్ముల నొంచుటయును భీష్మద్రోణుల్
గ్రక్కునఁ [1]దటిమిన నయ్యిరు
దిక్కులనై న్యములు నత్యుదీర్ణత బెరసెన్.

244. వ. ఇట్లు గలయఁ బెరసి యపరాహ్ణంబున నుభయచతురంగమథనం బగు [1]ప్రధనంబు [2]చెల్లె నట్టియెడ భీష్మగ్రీష్మాదిత్యుండు వేఁడి మిగిలి వాఁడి మెఱసిననారసంబు లను కిరణంబుల పరగించి.

245. సీ. పండ్రెంటఁ బండ్రెంటఁ బాండవాగ్రజుని భీమని మాద్రికొడుకుల
మూఁట మూఁట
నేడింట నేడింట నేచి సాత్యకిని ధృష్టద్యుమ్ను నొప్పించి సమదవృత్తి
నార్చిన మాత్స్యపాండ్యానీకములును సోమకవరూథినియును మగధబలముఁ
గాళనై న్యంబుఁ గరూళసేనయు నొక్కఁ బెట్ట రయంబున భీష్ముమీఁద

తే. నురవడించిన బాండవోత్కరముఁ గృష్ణు
తమ్ము బాంచాలనందను సమ్ముఖమున
కడరనీ కాఁగి యందఱి కన్నిరూపు
లై మహారణ మొనరించె నస్త్రగురుఁడు.

---

2. క్రియ - కొన్ని ప్రతులు.

243. 1. బెరసిన - క; దరిసిన - న. ప.

244. 1. ప్రస్థానంబు - ణ; భండనంబు-ప. 2. చెల్లె - ఉ. క. జ. ప. వ. ష; నేసి రట్టి-శ. కొన్ని ప్రతులు; నేసె నట్టి - వా.

246. ఉ. శాంతనవుం డనేకబలసంతతి నుద్భటశౌర్యసారదు
ర్గాంతపరాక్రమస్ఫురణ చాఁకి సముజ్జ్వలశాతసాయక
క్రాంతపరీతనిర్మథితకంపితపాతితమూర్తిఁ జేసి య
త్యంతరయంబునం దనరథంబుగతుల్ మెఱయం బ్రదీప్తుఁ డై.

247. మ. గజరాజోజ్జ్వలఘంటికావళిఁ దురంగప్రస్ఫురత్కింకిణీ
వ్రజముం గాహళదుందిభిప్రభృతితూర్యశ్రేణులన్ సుందర
ధ్వజఘంటాతతుల శరాసనగుణవ్రాతంబు దున్మాడి ధ
ర్మజసేనాతతి ముంపఁ జేసెఁ బటుదోర్గర్వం [1]బఖర్వంబుగన్.

248. వ. ఇట్లు బ్లిదుం డయి మల్లడిగొని మార్కొనుమగలు లేక మదంబునం
బొంగి గాంగేయుండు పాండవేయులు వెఱఁగుపడి యుండ మఱియునుం
గడంగి [1]దుర్వారంబు లగుదివ్యాస్త్రంబులు దీటుకొల్పి యేదిక్కు సూచినం
దాన యై రథికులను హస్తికులను శాశ్వికులనుం దునిమిన గంధసింధుర
క్రీడనంబున మ్రోడుపడిన యుద్యానంబు చందంబున నగుచున్న చోట్లును
గాలుబలంబులం గనుపుకొట్టిన గాలు చేయి తల డొక్క యని [2]యేఱుపాటు
లేక వండం దఱిగినయట్లున్న యెడలును బెక్కుదెఱంగుల చప్పుళ్లు నిగుడ
రథచయం[3]బు నవయవంబులుం గరిహయనికరంబుల[4]యెమ్మెలు విఱుగం
గార్చిచ్చు పొడివిన వెదురుటడవితెఱంగునం దోఁచు[5]పట్లును దఱచు గొడు
గులు విట[6]తాటనంబు సేసినం బెను[7]గాలిం జిక్కువడిన కుసు[8]మిత కాశవనం
బునుం [9]బోలు చక్కట్లును బహురత్నమయమకుటాది భూషణవ్రజంబు
వివిధవర్ణ చామర[10]జాతంబు నటికి పడవై చినం [11]బబలోద్ధతలులాయలులితం
బయి కమలకై రవోత్పలాకీర్ణం బగు[12]కొలని ననుకరించు ప్రదేశంబులును

---

247. 1. బవార్యంబుగన్ – హ.

248. 1. దుర్ధాంతంబు – బ. 2. వేఱుపాటు – స. శ. 3. బలుం జదియురవంబులును– అ. ఇ. ఏ; బలయవయవంబులు – ఔ. పీ. శ. ష. 4. పల్లములు – ట. 5. నెడలును – అ. 6. తాటంబులు – ఝు. వ. శ. ష. 7. గాలి నిక్కడక్కడ వడిన కుసు – ఘ; గాలిం జిక్కు పరచిన – గ. ద. 8. మితాశోకవనంబునుం బోలు – ల. 9. బొలుచు – కొన్ని ప్రతులు. 10. జాలంబు – కొన్ని ప్రతులు. 11. ప్రభ సెడిఘన లులితం బైన కమల–ల; ప్రభ సెడి ప్రబలోద్ధత–ఇ. ఈ. ద. 12. కొలంకుల–శ. ష.

నై పాండవసైన్యంబులు దైన్యంబు నొందియుఁ గలగుండు[13]గొనియు
బెండువడియుఁ గలంగం బాటీయుఁ దొలంగం దెరలియుం గోలాహలబహు
ళంబు లగుటం గనుం[14]గొని గోవిందుండు.

249. ఉ. అర్జున చూచితే మనబలావళి నెల్లఁ గలంచు చున్న వాఁ
డూర్జితశౌర్యసంపదయు నుగ్రభుజాబలవైభవంబు వి
స్ఫూర్జితవిక్రమోద్ధతియుఁ జూపె నదీసుతుఁ డిట్టిచోట నీ
దుర్జయ[1]దర్ప[2]విభ్రమము దోఁపఁగఁ జేయకయున్కి యొప్పునే.

250. వ. అనిన విష్వచ్చుండు విచారడోలాయ[1]త్తం బగుచిత్తంబుతోడ నిరుత్సా
హుం డై యున్నం జూచి వెన్నుం డతని కిట్లనియె.

251. క. మును మత్స్యనాథునగరం
బున సంజయుతోడ నీవు పొంగుచు [1]బెట్టా
డినమాట లెల్ల మఱచిన
నినునగఁ జే రథికవరు లనింద్యచరిత్రా.

252. వ. అనుటయు నర్జునుండు.

253. ఆ. సకలబంధుజనులఁ జంపి కౌరవ[1]హీన
మైనరాజ్య[2]మహిమ యేను బడసి
యనఘ యేమిసుకృత మాచరించినవాఁడ
నగుదు మనసు గొలుప[3]దయ్యె ననికి.

254. వ. అయిన నీతో నప్పటప్పటి కేటిమాటలు గలవు మిన్నేటికొడుకుం బడవై
చెదం దేరు [1]నడపు మనుటయు నారాయణుండు నదీనందనుస్యందనంబునకు

---

13. వడియును - వీ. శ ష. 14. గొని కుపితుం డై గోవిందుండు - ర.

249. 1 బాహు - ఎ. గ. ద. 2. వైభవము - శ. ష.

250. 1. త్తచిత్తుం డై - ఇ. ద.

251. 1. బిట్టాడిన - ఊ. ఎ.

253. 1. నిభ మైన - కొన్ని ప్రతులు; రాజ్యవిభవ మేను వడసి వినుము మీద-ఝు. డ. బ.
2. విభవ మేను - వీ. శ. ష. స. ళ. 3. దనికి నిపుడు - శ. శర. ష.

254. 1. గడపు మనుటయు - కొన్ని ప్రతులు.

సమ్ముఖంబుగా రథ్యమ్ములం ద్వరితగతి నడపినం [2]దెరలినసైన్యంబులు
గూడికొని గాంగేయుపయిం గవియ నతండు సెలంగి మహాస్త్రనికరంబులు
నిగిడించి యబ్బలంబు [3]నిలువరించి సింహనాదంబు సేసి.

255. మ. ఖరనారాచపరంపరోగ్రహతిఁ గాండీవియంగంబు లా
తురతం బొందఁగ నేసి ఖాణమయగాత్రుం జేసి గోవిందు ని
ష్ఠురలీలం దురగంబులం బటుశర[1]స్యూతాస్యముల్ గాఁగ స
త్వరుఁ డై [2]యేసి రథంబు గూడఁ బొదివెఁ వాలంపమొత్తంబునన్.

256. వ. అప్పుడు.

257. తే. బీఱు వోయి రథ్యంబులు మాఱుమొగము
వడినఁ దా నొచ్చి యుండియుఁ [1]దడవి శౌరి
నూలుకొనఁ జేసి తఱిమిన వ్రాలి తీవ్ర
భల్లమునఁ గ్రీడి బీష్మునివిల్లు దునిమె.

258. క. అతఁ డొండొకవి ల్లెత్తిన
నతి[1]రయమున నదియుఁ దునుమ నాతం డారా
శతమఖనందన యనుచును
ధృతి వేఱొకవింట శరతతిం బరగించెన్.

259. క. ఆబెట్టిదంపుటంపఱి
చే బీభత్సుండు నొచ్చి చేడ్పడి మఱియుం
దా బంటుతనమ[1] పటుఖా
హాబలముగఁ బోరుచుండె నంగము దూలన్.

---

2. నత్తెరపిన – ఇ. 3. ల మగుడించి – కొన్ని ప్రతులు.

255. 1. స్యూతాంగముల్ గాగ – అ. ఇ. ఏ. ర. 2 ద్రోచి – శ.

257. 1. నడచి శౌరి – తి; నడరి, దరమి, గడగి – అని పాఠములు.

258. 1. శీఘ్రత – పెక్కు ప్రతులు.

259. 1. ముమ్మై బాహాబలమునఁ – వీ.

260. క. విచ్చుచ్చు[1]నొవ్వు నెంతయుఁ
గ్రొవ్వున భీష్ముండు గడఁగుకోల్తలశియుం ద
క్కెవ్వరు నాతనిఁ జేరక
దవ్వుల నిల్చుటయుఁ జూచి తనోచిత్తమునన్.

261. క. దారుణరోషం బడరఁగ
నారాయణుఁ డపుడు సైరణం [1]దొఱఁగి వెసం
దేరి నొగలఁ బగ్గము లిడి
క్రూరత [2]మునికోల యెత్తికొని యిల కుఱికెన్.

-: శ్రీకృష్ణుఁడు రథంబు డిగి భీష్మునిపైకి బోవుట :-

సం. 6_102_52

262. వ. ఇట్లు లంఘించి.

263. మ. ధరణీచక్రము [1]గ్రక్కునం గదల దిగ్దంతావళశ్రేణికం
ధరముల్ [2]క్రమొగ్గఁబడఁ దిశావలయ ముత్కంపంబు గా నీబలం
బురులం బాఱఁగ భీష్ముపైఁ గవిసె రౌద్రోద్రేకముం[3] జూచి ఖే
చరలోకంబును సంచలింప హరి చంచద్బాహుఘోరాకృతిన్.

264. తే. లలితపీతాంబరంబు విలాస మొప్ప
సింహనాదోద్ధటం బగుచెలువుతోడ

---

260. 1. నొచ్చు నెంతయు - అ. ఇ. 2. కుం దా రెవ్వరు - వీ. 3. మదిలోనన్ - కొన్ని ప్రతులు

261. 1. దొరఁగి - వీ. శ. ష.(సాధురేఫము తోడిరూపము) 2. ములుకోల, మునుకోల - అని పాఠములు.

263. 1. గ్రక్కతిల్లగను-ఇ. ఏ; తల్లడిల్లగను(డు) - ఉ. త. శ. హ; బిట్టు గ్రక్కదల - ష. 2. క్రమోడుపడన్ ఋ. ఢ; క్రమొగ్గిపడన్ - వీ. శ. ష. కొన్ని ప్రతులు. 3. జూచుఖే చర - ఆ. ఈ. ఔ. వ. శ. ష.

మెఱుఁగు[1]వెలుఁగును గర్జయు మెఱయ వచ్చు
కారు[2]మొగి లనఁ గృష్ణునాకార మొప్పె.

265. వ. అట్టియెడ.

266. క. బలు[1]జీవము వోయిన వెలు
వెలఁ బాఱుచు నీదుయోధవీరులు [2]పాలిసెం
బొలిసె నదె భీష్ముఁ డనుచును
గలఁగం బడి యట్లు లెత్తి కనుఁగొనుచుండన్.

267. చ. కనుఁగొని భీష్ముఁ డుల్లము వికాసము నొందఁగ నల్ల నవ్వి యి
ట్లనుఁ జనుదెమ్ము వేగమ మహోత్మ వికస్వరపుండరీకలో
చన యిది లెస్స నా కిచట శాశ్వత మైనయళంబు నచ్చట
న్వినుతికి నెక్కుసద్గతియు నీదయఁ జేకు[1]ఱఁ జేయు మిష్టమున్.

268. వ. అని పలుకు నంత జంభాంతకసూనుండు సరభసంబుగా రథంబు డిగ్గనుఱికి
వెన్నుని వెనుక నెయిది కరంబులఁ గ్రుచ్చి పట్టిన [1]నతండును దిగిచికొని
వెండియుం బోవం బోవఁ బదియడుగులకొలంది నాకొంతేయుండు పద
స్థైర్యంబును బాహువీర్యంబును మెఱయ మహీతలం [2]బూని మెట్టి నిలువం
బట్టి నిట్టూర్పు నిగిడించుచు నద్దనుజమర్దనుతో ని ట్లనియె.

269. ఉ. కయ్యము సేయ నే నని యకల్మష[1]బుద్ధిఁ బ్రతిజ్ఞ సేసి నీ
వియ్యెడఁ దప్పితేని జగ మే మను నించుకసేపు పోరులఁ
డయ్యుట దప్పె నాపయిఁ గడంగినభీష్మునిపాటు సూతు రా
వయ్య రథంబుమీఁది కిటు లాశ్రి[2]తమానము [3]పీటిఁ బుత్తురే.

---

264. 1. లడర గర్జిల్లుచు మెరసివచ్చు – ఈ. 2. మొగులన – పెక్కు ప్రతులు.

266. 1. చేయువ – శ. 2. పెలుచన్ – గ. ద.

267. 1. రు నాకు నిష్టముల్ – అ. ప.

268. 1. నతం డీడ్చుకొని – ఇ గ. ద. 2. బూది – స. కొన్ని ప్రతులు.

269. 1. వృత్తి – త. హ. 2. తుమానము – కొన్ని ప్రతులు. 3. తూలబుత్తురే – ఆ. ఐ. ఓ. ఔ. న. మ. శ.

270. వ. అని ప్రార్థించినం పార్థపలుకులకుం బ్రియం బంది ముకుందుం దూరక మరలె నయ్యిరువురు నెక్కి.నయరదంబు శిఖర[1]ద్వ్యయసుందరం బైనశైలం బునుంబోలెఁ బొలిచి నిలిచినం బ్రళయకాలభైరవరవం బగు[2]వారిదంబు కరణి గర్జిల్లుచుఁ బటునారాచపటలాసారంబు నిగిడించి వారల వెగడు వఱిచి యచ్చట నొండొరుల మెచ్చక యఱిమి తఱిమిన వైరుల రూపు మాపి భీష్ముండు భీషణాకారుం డై పరిశ్రాంతు లయినకృష్ణార్జునులును భీతు లగు భీమసేనప్రముఖులును [3]జేయునడి లేక చూచుచుండం బాంచాల బలంబుల పారిసమరునప్పుడు బలుమానిసి [4]చలిచీమలం గాలం జమురు చందంబు దోఁచె నయ్యవసరంబున.

271. క. తా నస్తశిఖరి మఱువడఁ
[1]బోనియపుడు పాండురాజపుత్త్రవిరాజ
త్సేన పొడ వడఁగు ననుఁ[2]కృప
[3]నో నలినాప్తుండు గ్రుంకె నుర్వీనాథా.

272. వ. అట్టియెడ ధర్మతనయుం డతిఘోరం బగుసంధ్యాసమయంబునం [1]బంక నిర్మగ్న మైన [2]గోవునుం బోలె నున్న నిజసేనం జూచి యొక్కింతసేపు చింతాక్రాంతుం డై యప్పటికిం దిగుటయ కర్జంబుగాఁ దలంచి తగు వారల నెల్లం దివియ నియమించి.

273. క. గాంగేయుచేత నెంతయు
భంగపడితి మనుచు [1]వగచుపారాదులు ద

---

270. 1. యుగ, యుగళ - పెక్కు ప్రతులు. 2. వారిధి కరణి - ల. 3. చేడ్వడి, చెయ్వేది - అని పాఠములు. 4. బలుచీమలం - కొన్ని ప్రతులు; చిరుచీమలం - కొన్ని ప్రతులు.

271. 1. బోనాడును - అ. వ. స. ళ. కొన్ని ప్రతులు; బోనప్పుడు - కొన్ని ప్రతులు. 2. క్రియనో - ఝు. డ. త. ప. బ. శ. ష. హ. 3. నూని దినాధిపుడు - ఇ. ఈ; నూది దినాధిపుడు - గ. ద; నానలినాప్తుండు గ్రుంకె నవనీనాథా - వ.

272. 1. బంకమగ్నం బైన - కొన్ని ప్రతులు. 2. గోగణంబు పాగున - వ.

73. 1. భీమపార్థాదులు - అ. ఎ. ఏ. వ; నపుడు పార్థాదులు - న ఐ. వ.

న్నుం గొలిచి [2]చనఁగ విడిదల
కుం గడువిన్న నయి పోయెఁ గురువంశనిధీ.

274. వ. ఇట్లు పాండవవ్యూహంబు లోహటించి పోయినం దారును దమబలంబులఁ [1]దివియ నియమించి.

275. చ. ఎలమి నమస్కరించుచు నహీనపరాక్రమభంగు లేర్పడం
బలికి [1]యుదాత్తవాక్యములఁ బ్రస్తుతి సేయుచు భీష్ము నందఱు
న్నలసి భవత్తనూజు[2]లు మనంబులు నిండి [3]ముదంబు మోములఁ
[4]వెలి విరియంగ నేఁగిరి [5]నవీనవిభూతి నివాసభూమికిన్.

276 వ. ఇట్లు ధర్మతనయుండు దొమ్మిదవనాఁటి [1]బవరంబున బెండువడి యానిశా
సమయంబునందు రహస్యప్రకారంబున.

277. క. మనమున విషాద మడరఁగ
ననుజులఁ గూర్చికొని దానవాంతకుసదనం
[2]బునకుం జని యి ట్లను నా
తనితో నాత్మీయకార్యదళ [2]దెలియుటకున్.

278. క. కార్చిచ్చు గవిసి మృగ[1]తతి
నేర్చుకరణి నేఁడు భీష్ముఁ డేచినకడిమిం

---

2. రాగ – అ. ఏ. వ.

274. 1. దివియించి – కొన్ని ప్రతులు.

275. 1. యథార్థవాక్య – ర. 2. లును పండి మనంబులు నిండి – ఇ. మ. 3. మదంబు మోదమున్ – వ; న వేడ్క మోములన్ – త. హ. 4. దెలియగ నేగి రందరు నదీసుతు డాది – ఓ. 5. యనింద్యవిభూతి – ఝు. డ. బ.

276. 1. సమరంబున – చ.

277. 1. బున కేగి యిట్టు లను; బున కేగి యి ట్లనియె నాతనితో–అని పాఠములు; బున కేఁగి–అని 'త' ప్రతిలో సార్ధబిందుకముగా నున్నది; బున కేగి యతని తోని, ట్లను దగ నాత్మీయ మగునడలు దెలుపుటకున్ – ఇ. ఈ. 2. దెలియంగాన్ – శ. ష. కొన్ని ప్రతులు.

278. 1. ముల, పతి – అని పాఠములు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
DPRI
Acc. No

బేర్చి మన[2]సేనఁ బొదివె శ
రార్చుల నవ్వీరుఁ గన్నులారం [3]గంచే.

279. మ. మనవా రెవ్వరు నోర్వ రాతనికి దుర్మానంబునం జేసి యే
మును గార్యస్థితిఁ గాన నై థి విను నిర్మూలంబుగాఁ బోరఁ [1]జ
చ్చిన సామ్రాజ్యము గొన్న యట్లగునె [2]నిశ్చింతంబునం గాననం
బునకుం బోయెదఁ దమ్ములం గొని తపఃపూజ్యుండ నై యుండెదన్.

280. క. [1]మున్నును నేఁ గారణముగ
నన్నియిడుమ లనుభవించి రనుజులు వీరిం
గన్నారఁ జూతుఁ గాని జ
గన్నుత భీష్మునకుఁ [2]గోలుగా నీఁ జాలన్.

281. వ. [1]నీకు మాదెస ననుగ్రహంబు గలదేని కయ్యంబు [2]దక్క ధర్మవిరోధంబు
గాకుండ నట్టియొక్క తెరువు సెప్పు మని సకరుణంబుగాఁ బలికిన విని శౌరి
[3]సాంత్వనవచనంబుల [4]ననునయించి యతని కి ట్లనియె.

282. క. సత్యప్రతిజ్ఞుఁడవు నీ
[1]పత్యద్భుతబాహువీర్య లనుజన్ములు దా
ర్గత్యము గల్గునె నీకు న
మాత్యుఁడ నై యేను రాజ్యమహిమ [2]నొనర్తున్.

---

2. భీము బొదివె - ఆ. ఓ. 3. గంటిన్ - ఆ. ఓ. డ. న. మ వ. శ. శర. ష.

279. 1. జొచ్చిన - శ. ష. కొన్ని ప్రతులు. 2. నిశ్చిత్తంబుగా - శ. కొన్ని ప్రతులు.

280. 1. ము న్నేను గారణంబుగ - అ. ఎ. ర. వ. కొన్ని ప్రతులు; మున్నును నాకారణ ముగ - వ. 2. కోరుగా - ఆ. ఎ; గొలుపుగా - స. శ. కొన్ని ప్రతులు; గోలుగా - ష; బొలుపుగా - శ. కొన్ని ప్రతులు; కొల్లగా - ఊ.

231. 1. నిక్కంబునకు మాదెస - ఓ. 2. దక్క ధర్మ - ఏ. ఐ. గ. ఘ. డ. త. బ. మ. ల. హ. 3. శాంతవచనంబుల - కొన్ని ప్రతులు. 4. ననూనయించి - కొన్ని ప్రతులు.

282. 1. వత్యుద్భటబాహు - అ. ఉ. ఊ. వ. శ. ష. కొన్ని ప్రతులు. 2. నొనర్పన్ - కొన్ని ప్రతులు.

283. క. వగవఁగ నేఁటికిఁ బార్థుఁడు
దెగువకుఁ జొరకున్న భీష్ముఁ దెగఁ జూచి వెసం
బగ యడఁగించెద నన్నన్
మగిడింపక చూచఁచుండు మనుజాధీశా.

284. తే. సఖుఁడు సంబంధి శిష్యుండు సవ్యసాచి
నాకు నతనికి [1]నై యేను నరవరేణ్య
కూర్మిమై నిత్తుఁ గండలు గోసి యైన
నరయ నాతండు [2]నాయెడ నట్టివాఁడ.

285. వ. ఉపప్లావ్యంబున నితండు సంజయుతో నాడినబలుమాటలకు నులూకుండు వచ్చినప్పు డతనిపలుకులం బుట్టిన[1]బెట్టిదంపుఁదనంబునకుం దగినయంత నాకుం జేయవలయు నేను నీరెండెడలం బెక్కులు వలికినవాఁడ మీకిరువురకు నొండొరువులపలుకులు పరిపాలించుట సమయం బయి యుండు ననిన వసు దేవనందనునకు ధర్మనందనుం డిట్లనియె.

286. క. కయ్యము సేయక తగుసా
హాయ్యము సేయఁ గలవాఁడ నని పలికితి ని
న్నియ్యెడ నేఁ బొంకింతునె
దయ్యము నా కేల యిట్టి దైన్యము దెచ్చెన్.

287. వ. నాకు దేవవ్రతునకు నొక్కసమయంబు గల దమ్మహాత్ముండు కౌరవు[1]లకు నయి కయ్యంబు సేయుటకును నాకు హితం బగుకార్యంబు బుద్ధిం దలకొను టకుం బూనినవాఁ డతండు నాకు రాజ్యం [2]బొసంగు నని పలికి [3]సఖేదం బుగా నిట్లనియె.

---

284. 1. నేనును-కొన్ని ప్రతులు; నయ్యె యో నరవ - వ; నయ్యెను - ఆ. ఐ. ఓ. ఔ. త. మ. 2. నాదెస - ఎ. ఏ. క. బ. ర.

285. 1. పరుసదనంబునకు - ఇ; భేదంబునకు - ద.

287. 1. లకై కయ్యంబు - పెక్కు ప్రతులు. 2. బు గలిగించి - శ. ష. 3. సంకేతంబుగా- ఘ. జ.

288. ఆ. అకట తండ్రి సచ్చి నంతనుండియు మమ్ము
నరసి [1]ప్రోచినట్టి యనుఁగుఁదాతఁ
జంప [2]మది దలంచుతెంపు సూచితె రాజ
ధర్మ మింతక్రూరకర్మ మగునె.

289. వ. అనవుడు.

290. తే. విని మురాంతకుఁ డితఁడు శాంతనవుకడకు
నరుగఁ జూచినవాఁ డని యాత్మ నెఱిఁగి
క్రమ్మఱింగ నేతెంచెదు గాక యనిన
యన్నదీసూనుతొంటి[1]వాక్యములు దలఁచి.

291. వ. అజాతశత్రున కిట్లనియె.

-: ధర్మరాజు రహస్యప్రకారంబున భీష్మునియొద్దకుఁ బోవుట :-

పం 6_103_50

292. ఆ. నీతలంపు లెస్స నీవు ము న్ననినట్లు
కాక భీష్ముఁ డలుక గదిరి పోరఁ
[1]జక్కఁ జూచెనేని శత్రువుల్ వొలియరె
యిప్పు డతనిపాలి [2]కేఁగు మధిప.

293. సీ. నీవు ద న్నడిగిన నిజవధోపాయం బవశ్యంబుఁ [1]జెప్పు దేవవ్రతుండు
మనము రహస్యవ_ర్తనమున నందఱమును జని యమ్మహాత్మునకు భ_క్తి

---

283. 1. ప్రోచి పెంచినట్టి తాత - అ. ఆ. కొన్ని ప్రతులు; ప్రోచి మనిచినట్టి తాత - బ.
2. దలతు మేము జగతిలోపల రాజ - ద.

290. 1. వాక్యంబు - కొన్ని ప్రతులు.

292. 1. హరున కైన నెదుర నలవియె తలపోయ నిప్పు డతనిపాలి కేగు మధిప-అ; నడరి గెల్వ శక్య మగునె వే వేగ నీ విప్పు డతని-ఏ; జక్క-జూచి చేరె సమయ రే శత్రువు లిప్పు-ర. వ; 2. కేగు - అర్ధానుస్వార రహితనుగా 'శర. ష' ప్రతులందును అర్ధానుస్వార సహితముగ వా. వీ. శ. సూ. శ. ప్రతులందును గలదు.

293. 1. దెలుపు దేవ - ఝు. డ.

నెరఁగి తెల్లంబుగ హితకార్యగతి వినయంబుమైఁ బ్రార్థించి యడిగి యతని సదయమంత్రోపదేశంబున నెగడుద మని యిట్లు హరి నిశ్చయంబు సేయ

ఆ. నయ్యజాతశత్రుఁ డనుజులు [2]నతఁడును
దాను సౌమ్యవేషధారణ మొప్ప
[3]నతినిగూఢవృత్తి నాపగాసుతుమంది
రమున కరిగి సముచితముగఁ జొచ్చి.

294. వ. అతనిం [1]గాంచి యధికభక్తిం [2]బ్రస్తవనపూర్వకంబుగాఁ దత్పాదంబులకుం బ్రణమిల్లిన నతం డత్యాదరంబు[3]నఁ బేరువేర వారలందఱసేమంబు లడిగి యిట్లనియె.

295. క. ఇచ్చటికి మీర [1]లందఱు
వచ్చినపని యేమి [2]యేది వలసిన నడుగుం
డిచ్చెద దుష్కర మైనను
జెచ్చెరఁ దలకొని ఘటింపఁ జేసెదఁ బ్రీతిన్.

296. వ. అని తెలి యొందిన మొగంబుతో నడిగిన దీనాననుం డగుచు ధర్మసూనుం డతని కిట్లనియె.

297. క. మా కెమ్మెయి సామ్రాజ్యము
నేకుఱు నెబ్భంగి బహుళనే[1]నోత్సాద
వ్యాకులత రాక తక్కుం
జేకొని యత్తెఱఁగు [2]కరుణఁ జెప్పఁగవలయున్.

---

2. కృష్ణుండు – ఔ; తానును – ప; కృష్ణుండు తాను సౌమ్యవేషధరణ మొప్ప–వ.
3. నడర గూఢ – ట. న;

294. 1. బ్రార్థించి – హ. 2. స్తుతివచనపూర్వకంబుగా – ఈ. 3. న వేరువేర – ఇ. ఏ. త. ద. ల. వీ. శ. ష; నం గూర్చుండ నియమించి వేరువేర – ఐ. మ. వ.

295. 1. లిందరు – ఎ. న. మ. వ. హ. 2. యెద్ది వలసిన – కొన్ని ప్రతులు; యింక వలసిన – వ.

297. 1. నోత్సాహవ్యాకులత – ఊ. ఏ. ఐ. గ. ద. మ. వ. వీ. ష; నోత్పాతవ్యాకులత – ఎ. ఓ. ఔ. వ. శ. 2. ప్రీతి జెప్పగ – కొన్ని ప్రతులు.

298. క. అనవుడు నేఁ బెనఁగఁగ మి
కనఘా సైన్యతయంబు నగు సామ్రాజ్యం
బును గానేరదు గావున
నను నిర్జింపంగ శోభనము లెల్ల నగున్.

299. వ. అని పలికిన శాంతనవునకుం గౌంతేయాగ్రజుం డి ట్లనియె.

300. ఉ. [1]చిచ్చఱికన్ను మూసి[2]కొని చేతిత్రిశూలము డాఁచి లీలమై
వచ్చినరుద్రచందమున [3]వ్రాలుదు వీ వనిలోనఁ [4]నోర్వఁగా
వచ్చునె నిన్ను నెట్టిమగవారికి నీకృప నాశ్రయింపఁగా
వచ్చితి మెవ్విధిఁ గెలువవచ్చు మహోత్మ యెఱుంగఁ [5]జెప్పవే.

301. క. అనుటయు ని ట్లను గంగా
తనయుఁడు నీచెప్పినట్ల తథ్యం బది న
న్ననిమిషులు గెలుతురే చే
ధను వుండఁగ వినుము తద్విధము దేటపడన్.

302. తే. ఇట్టివానిఁగ నన్ను మీ రెఱిఁగి యిచట
కిందఱును వచ్చి యక్కటా యిట్టు లడుగ
మీకుఁ బ్రియ మైనకార్యంబు [1]మెయికొనంగఁ
గనుటకంచెను సుకృతంబు గలదె [2]నాకు.

303. వ. ఏ నాయుధవ్యాపారంబువలన ను దా సీ న త్వ ం బు నొందిన నన్ను జయింప స మ కూ రు ఱో డు వుచ్చినవానిని గైదువు [1]బెట్టినవానిని సిడంబు [2]డించినవానిని నంగనను నంగనాపూర్వుని నంగనాభిధానునిఁ దలచీర వీడినవానిని భ్రాతృహీనుని నపుత్రకునిం గని యేటుఁ బోటుఁ

---

300. 1. చిచ్చుర - అ. వ; చెచ్చెర - చ. వ. 2. వలచేతి త్రిశూలము - ఓ. ఔ. ఖ. చ. ఝు. డ. మ. ర. వ. శ. ష. 3. వ్రాలుదు నీ వనిలోన-కొన్ని ప్రతులు; 4. నోపగా-గ; నొంపగా - ద. 5 జెప్పుమా - బ.

302. 1. మేకొనంగ - కొన్ని ప్రతులు. 2. యెందు - ఐ. మ. వ.

303. 1. పట్టని వానిని - జ. ఝు. త. ద. ల; విడిచిన వానిని - వీ. శ. ష. 2. దునిసిన - ఖ. వ.

దక్కి [3]సమరంబు సేయ మానుము మఱియు నొక్కవ్రతంబు పూనినవాడం
బుట్టినప్పుడు లేక నడుము [4]దైవం బిచ్చినపురుషత్వంబు గలవానితోడఁ
గయ్యంబు సేయం గావున మీకు నొక్కయుపాయంబు సెప్పెద ద్రుపదు
నపత్యం బైన శిఖండి యట్టివాఁ డగుట మీ రెఱుంగుదుర కాదె విశేషించి
ముందటిపుట్టువున నంగన యగుట వాని కెదు రేయకుండుదు నర్జునుండు
వానిం బురస్కరించుకొని వచ్చి యే నేయుట మానినయెడ నొప్పించి
పడవైచునది పదంపడి బంధుమిత్రు లగుధార్తరాష్ట్రుల గెలుచుట సుకరం
బగు నిది నాపను పేను బనిచి నట్ల చేయుం డని సహృదయంబుగాఁ
జెప్పిన నట్లు దేవవ్రతుచేత ననుజ్ఞాతు లై వార లతనికి నమస్కరించి వీడ్కొని
విడిదలకుం బోవుచున్న సమయంబున [5]బీభత్సుండు.

304. ఆ. సురనదీసుతుండు పరలోకగతి నిరి
ఱించుటకును దాను గృతకవృత్తిఁ
జంపవలయుటకును సవిషాదమానసుం
డగుచు నిట్టు లనియె నచ్యుతునకు.

305. క. [1]గురునిఁ గృతపఙ్క్తిని ధ
ర్మరతు వయోవృద్ధు లోకమాన్యు దయాళున్
సురతటినీసుతు వంచనఁ
బురుషోత్తమ చంప బుద్ధి వుట్టదు నాకున్.

306. ఆ. [1]నన్నుఁ బాంసుకేళి నున్న నర్మిలి నెత్తి
మేనిదూళి దనదుమేను వొరయఁ
బ్రీతిఁ గౌఁగిలించి మాతండ్రిగుణము ల
గ్గించి [2]కన్ననీరు నించు నతఁడు.

---

3. కడుపుదు మఱియు – పెక్కు ప్రతులు. 4. దైవనిర్మితంబునం బురుష – క.
5. విచ్చుండు – ఇ. ఈ.

305. 1. గురుని కులపవిత్రుని ధర్మరతు – బ.

306. 1. నన్ను బాలకేళి నున్నచో నర్మిలి తోడ నెత్తి, మేని ధూళి వొరయు – శ. మ. స. శ. కొన్ని ప్రతులు. 2. కంటినీరు – వ.

307. ఉ. అక్కట తండ్రి లేనిమము [1]నమ్మొయిఁ బెంచిన తాత నిమ్మొయిం
ద్రెక్కొనఁగా దతండు సముదీర్ణభుజాబలశౌర్యశాలి యై
యిక్కడిసేనఁ జక్కడిచె నేనియుఁ జూతున [2]కాక [3]ధర్మముం
దక్కుట కోర్వఁ [4]జాలుదునె ధర్మజుతమ్ములు క్రూరకర్ములే.

308. వ. అనిన విని కృష్ణుం డాజిష్ణున కిట్లనియె.

309. ఉ. క్రూరత కోర్చి [1]యించుకయు రోయక [2]పైకొని యెల్లభంగుల
వై రులఁ జంపి భూప్రజకు వర్ధనముం గలిగించి పాడిమిఁ
గో రరి గొంచు [3]సద్వ్యయము గోరి యొనర్చుట రాజధర్మవి
స్తారముగా బలారికి [4]వచస్పతి సెప్పుట యప్రసిద్ధమే.

310. చ. అనిమొన నోర్తు భీష్ము నని యాడిననీదగుపూన్కి లోక మె
ల్లను విని యుండఁగా నిటు చలం బెడలం జన [1]దెట్టు లై నఁ జం
పన తగు రాజధర్మపరిపాలన గా కిది క్రూరకర్మమే
నిను విధి పంచె శాంతనవునిం దెగ[2]టార్వఁగ వేయు నేటికిన్.

311. చ. [1]అనుటయుఁ గ్రీడి యిట్టు లను నాద్రుపదాత్మజుజన్మ మాపగా
తనయవధార్థ మం ద్రడియుఁ దప్ప దతండును వాని నేయఁ డే
[2]ను నతని నేయుచందమున నూల్కొని యన్యుల నేయుచుండు వాఁ
డనితర[3]వధ్యకాయుఁ డగు నాయనఁ దాఁ బడ [4]నేయు నుగ్రతన్.

312. వ. అనవుడు నవ్వి కవ్వడికిం గమలనాభుం డిట్లనియె.

---

307. 1. నర్మిలి బెంచిన – ఝ. ణ. ర. వ. 2. కాని – కొన్ని ప్రతులు. 3. ధర్మువుం దక్కుట – ఐ. ఓ. ఝ. న. బ. వ. 4. జాలుదురె – న. వ. శర.

309. 1. యింతయును – ఔ. 2. రాజులు నెల్ల భంగులన్ – శ. 3. సద్వ్యయము – ల. శ. ష. స. పెక్కు ప్రతులు. వ్రయము అనురూపము నిఘంటువులలో కానరాలేదు. 4. బృహస్పతి – ఈ. వ.

310. 1. దిట్టు లుండ – ఆ; దెట్లు బోర జంపన – ఎ. ఔ. డ. 2. నేయుము – ఘ; టార్పు ము – న. ప. వ.

311. అన విని, అనవుడు – అని పాఠములు. 2. నును నని నేయు – ఓ. ప. ల. 3. వధ్యుడ య్యు నగు – ఏ. 4. వైచు – ఎ. క. వ.

313. ఉ. నీ వొకరుండు [1]దక్కఁగ ననింద్యపరాక్రమశాలి భీష్మునిం
జావఁగ నేయ నెవ్వఁడును జాలఁడు నీ[2]తలఁ వెన్ని భంగులఁ
దైవము [3]చూపువోలెఁ దుదిదాఁకునె [4]యవ్విధ మిట్టు లుండఁగాఁ
ద్రోవఁగ వచ్చునే యెటులు ద్రోచినఁ బోవదు [5]చూచియుండుమీ.

314. వ. అని పలికిన విని యతం డట్ల గాక [1]యప్పటికి నె ట్లయిన న ట్లయ్యెడు నని
యర్జునుం డియ్యకొనిన గోవిందుండును ధర్మనందనాదులుం బ్రమోదంబు
నొంది రివ్విధంబున శిబిరంబున కరిగి పాండవులు పుండరీకాక్షుని నిజనివా
సంబున కనిచి తమ తమనికేతనంబులకుం జని యారాత్రి సుఖనిద్ర సేసి రని
చెప్పిన సంజయునకు ధృతరాష్ట్రుం డి ట్లనియె.

315. క. పాండుసుతు లేమిభంగి శి
ఖం[1]డిం గూర్చికొని యాపగాసుతుపై ను
ద్దండగతి నడచి రెట్లు ప్ర
[2]చండతతో సమరకేలి సలిపిరి చెపుమా.

-: భీష్ముని దశమ దివసయుద్ధానుక్రమము :-

సం. 6_104_2

316. వ. అనుటయు నాసూతనందనుం డతని కి ట్లను సూర్యోదయసమయంబున
బాండుసూనులు సేనాస[1]మేతు లై వెడలి మోహరించునప్పుడు ముందట
శిఖండిని నిలిపి యతనికెలంకుల భీమార్జునులును వెనుక నభిమన్యుద్రౌపదే

---

313. 1. దప్పగ – ఇ. ఈ. 2. తల పేమి – ల. కొన్ని ప్రతులు. 3. వూఁపువోఁలె – వా. సూ (వూఁపు = పూనిక, ఉద్యమము, సంకల్పము – సూ.) చూపు – వీ. శ. ష. పెక్కు ప్రతులు. 4. యవ్విధి యట్టు – కొన్ని ప్రతులు. 5. చూచుచుండుమీ – ప. వీ. శ. ష.

314. 1. యెప్పటికి నె ట్లయిన – కొన్ని ప్రతులు.

315. 1. డి నొనర్చుకొని యాపగా – వ. కొన్ని ప్రతులు. 2. చండ సమర కేలి నేడు(నెట్లు) సలిపిరి – స. శ. కొన్ని ప్రతులు.

316. 1. మేతంబుగా – కొన్ని ప్రతులు.

యులును వారియిరువంకలం జేకితానశై నేయులును నట పిఱుంద ధృష్ట
ద్యుమ్నాది పాంచాలకుమారుల మున్నిడుకొని కవల నుభయపార్శ్వం
బులం బెట్టికొని యుధిష్ఠిరుండును వీరి సూరెలం బొదివికొని విరాటద్రుపద
[3]ముఖ్యు లగుపృథ్వీపతులు[3]ను గేకయపంచక ధృష్టకేతులును నిలిచి రిత్తె
అంగున గట్టిమోహరంబు దీర్చుకొని నడచి రంతకు మున్న మనవారును
వెడలి భీష్ముం డగ్రభాగంబున నుల్లసిల్ల నీకుమారు లమ్మహోత్ముం బరివేష్టింపఁ
గుంభసంభవతత్సంభవులుం దక్షిణవామ[4]భాగంబులను గృపకృతవర్మభగ
దత్తపురస్సరుం డై కురురాజు మధ్యభాగంబునను బృహద్బలకాంభోజ
ముఖ్యు లైన మహీపతు లమ్మనుజేంద్రుచుట్టును ద్రిగర్తు లపరభాగంబునను
బన్ని బలుమొన యమర్చికొని త్రోచి నడచి [5]రి ట్లిరువాఁగునుం [6]గవిసి
వివిధతూర్యస్వనంబులు నింగిముట్ట నొండొంటిం దాఁకిన.

317. క. సమరం బప్పుడు దనుజులు
నమరులునుం బెనగు[1]చంద మై [2]తోఁపఁగ భూ
రమణ విను మేమి సెప్పుదు
జముపురమున నగ్గలంపుసందడి యయ్యెన్.

318. వ. అట్టియెడ.

319. మ. కవ లుద్దామపరాక్రమస్ఫురణమైఁ గౌరవ్యసైన్యంబు సి
క్కువడం జేయఁగ భీమపార్థులును గో కొమ్మంచు నొక్కుమ్మడిం
గవియం భాండవసేన యుబ్బి యడరంగాఁ జూచి కల్పాంతభై
రవభీమాకృతి నేచి భీష్ముఁడు శరవ్రాతంబు [1]గుప్పించినన్.

320. ఆ. కాలుకాలు [1]పెనఁగి కాలుబలంబులు
నొడ్డగెడవుగా రథోత్కరంబు

---

2. ప్రముఖు లగు - కొన్ని ప్రతులు. 3. ను ముంగలి యై(బింగలియై)కేకయ - ల. కొన్ని ప్రతులు; ను పింగళకేకయ - శ. ష. 4. పార్శ్వంబులను - ద. 5. రిట్లు రెండు వాఁగునుం - శ. కొన్ని ప్రతులు. 6. గదిసి - కొన్ని ప్రతులు.

317. 1. చుండునటు లయ్యెను భూ - ఎ. 2. యమరగ భూ - వ.

319. 1. నం గప్పినన్ - ఐ. మ. ర. వ.

320. 1. పెనచి - కొన్ని ప్రతులు.

మ్రొగ్గతిలఁగ గుట్టములు నేల యద్రువ మా
తంగఘటలు గూలెఁ దత్క్షణంబ.

321. క. కనుఁగొని శిఖండి [1]వెస మా
ర్కొని భీష్ముని నేసె మూఁడుక్రూరాస్త్రములం
[2]గని యతఁడు మరల చూడ క
తని నుద్దేశించి పలికె దరహాసముతోన్.

322. ఉ. [1]ఎవ్వత నేని ధాత సృజియించెఁ దగ మగవానిఁ గాఁగ నా
కొవ్వమిఁ [2]జేసి యట్టినిను [3]నుగ్మలి నేయఁగ [4]నొల్ల నాపయిం
గ్రొ వ్వెసలార నీవు శరకోటి వెసం బరగించితేని నే
నవ్వుదుఁ గాని కోపము మనంబునఁ బుట్టదు సూ [5]శిఖండినీ.

323. వ. అనినం [1]గోపించి శిఖండియు నతని కిట్లనియె.

324. క. గెలిచితి రాజుల నెల్లను
బలియుం డగుపరశురాముప్రతివీరుఁడ వై
యలవుకలిమి [1]నెఱపిన నీ
చలము బలము నాకుఁ జూపఁ జాలవు కంజే.

325. క. ఏయు మొకనేర్పుమై [1]ని
ష్ఠేయక [2]క్రీడించి [3]యరుగు మెట్లయినను మ
త్సాయకముల నినుఁ గూల్చెదఁ
జూ [4]యెవ్వత నైతి నేమి [5]సూచెదు నన్నున్.

---

321. 1. వడి – హ. 2. గని యాతడు మరి చూడ కతని – ల. శ. కొన్ని ప్రతులు.

322. 1. ఎవ్వతె, ఎవ్వతి, ఎవ్వరి – అని పాఠములు; ఎవ్వత నేవిధాత – ర. 2. జేయ నట్టి – అ. ఉ. వీ. ష. స. 3. నుగ్రత–ఈ. 4. జాల – ఈ. ఖ. ట. వ. 5. శిఖం డిపై – ల. వ.

323. 1. గోపంబు ముడివడ శిఖండి – ఖ. ఝ. ట.

324. 1. నెరపితి నీచలము – కొన్ని ప్రతులు.

325. 1. నీ వేయక – ల. 2. కేడించి – పెక్కు ప్రతులు.(రేఫరహితరూపము) 3. జరుగు మెట్లయినను – ఇ. ఈ. ఔ. ఖ. గ. ఝ. ప. బ. మ. ర. హ. 4. యెవ్వతె, యెవ్వడ (నైన) – అని పాఠములు. 5. చూడుము నన్నున్ – కొన్ని ప్రతులు.

326. క. నేఁ డెమ్మొయి నై నను నీ
పోడిమి నెడఁ దోన [1]తవిలి పొదువుదు నిన్నున్
వాఁడిమగఁ డనుట యుడుపుదు
వేఁడిమి సొంపెసఁగ నస్త్రవిద్య [2]మెఱయుదున్.

327. వ. అనుచు మఱియు నయిదమ్మ లేసె నప్పలుకులు విని ఫల్గునుం డాత్మగతం బున నేఁడు శిఖండిచందంబు వింత యయి యున్న యది నదీనందనుండు సమయుటకు సమయం [1]బై న[2]దై వదత్తోత్సాహంబున నేచి పలికెం గావల యు ననియూహించి యుపోద్బలంబుగా నతని కిట్లనియె,

-: అర్జునుఁడు శిఖండికిఁ బ్రోత్సాహంబు గలిగించి భీష్మునిఁ గవియించుట :-

సం. 6_104_51

328. ఆ. ఇట్టు లాడి పిదప నేమియుఁ జేయంగ
జాల కున్న మనల జగము నవ్వు
నేను గలుగ నిన్ను నెవ్వరి కేమియుఁ
[1]జేయరాదు భీష్మ [2]నేయు మడరి.

329. వ. అనియె నప్పుడు గాంగేయుండు దొలంగి పాంచాల[1]బలంబుపైఁ దటిమినం దెఱపి గని పాండవబలంబులు గాండీవి మున్నుగాఁ గవిసినం గౌరవసేన దెరలి మరలినం జూచి కురురాజు సురనదీసూనుతోడ నీవు గలుగ మన సైన్యంబు దైన్యంబు నొంద నగునే యనవుడు రారాజుతో నతండు.

---

326. 1. తగిలి - కొన్ని ప్రతులు. 2. నెరపుదున్ - త.

327. 1. బై న తెరంగున దై వ - ఇ; బై నచందంబున దై వ - ఈ; బై న దివసంబు దై వ - మ. వ. 2. దేవదత్తోత్సాహంబున - ఖ. డ. త. ర. ల.

328. 1. దలపరాదు ద్రుపదతనయ వినుము - అ. 2. చిక్కుపరపు - ఉ. ఎ; నేయు మరలి - ల.

329. 1. వ్యూహంబు - ఇ. ట. డ. త. ద. మ. ర. ల.

330. క. మును పదివేవురఁ జంపుదు
నని యిచ్చినఁబాస [1]వచ్చె నవనీశ్వర నీ
మనిచినఋణంబు దీర్చితి
విను లా విట[2]మీఁదఁ దఱుఁగువిధ మై తోఁచెన్.

331. ఆ. నేఁటిభంగి సూడ నృపవరపాండవు
లొండె [1]నన్ను వారి నొండె నేను
సమయఁ జేత గలుగు సమసెదఁ దే యొక
మర్త్యచేత వా రమర్త్యబలులు.

332. వ. ఐనను నాచేతి[1]బలువు సూడుమీ యని పలికి వేర్చి పటుతరశరార్చులం బ్రచండనరనాథయూథంబులం బొదివికొని పాండవులకుం దేటి చూడ[2]రాక నిర్ధూమదహనస్వభావుం డైన పితామహుప్రాపున భవత్పుత్రులు శత్రు బలంబుల బడలువడం జేయం దొడంగిన [3]వారిం గనుంగొవి.

333. ఆ. పాండవేయమాత్స్యపాంచాలయాదవ
పాండ్యకేకయాదిబలము లొక్క
మొగిన [1]త్రోవ నీదుమొనలు మార్కొనుటయు
నపుడు పోరు ఘోర మయ్యె నధిప.

334. వ. అట్టియెడ నర్జునుండు శిఖండి నాలోకించి.

335. తే. నీవు భీష్మున [1]కలికినఁ బోవ దేను
గలుగ వెఱ వేల యతనిపైఁ గవియు మెయిది
కొని మదీయబాణంబులఁ గుప్పఁ[2]గూరఁ
బఱపి కూల్చెద నీతనిఁ బటురయమున.

---

330. 1. చెల్లె – ఇ. 2. మీద విరుగు విధము – ల.

331. 1. వారిచేత నొండె నేను – వ.

332. 1. బిగువు – కొన్ని ప్రతులు. 2. నలవి గాక – వ. 3. వారల గలయం గనుంగొని– ఐ. మ. వ.

333. 1. తరుమ – బ.

335. 1. కులిన – ఇ. వ. 2. గూళ్లు – ర.

336. వ. అనిన నాతనిపలుకులు విని యెలుంగెత్తి ధృష్టద్యుమ్నుండు.

337. క. మనయోధు లందఱును శాం
తనవునివైఁ [1]దఱుముఁ డింద్రతనయుఁడు గలుగఁ
[2]మన మతనికి శంకింపఁగఁ
బని లే దని పలికి యార్చి బలువిడి [3]నడచెన్.

338. వ. అప్పుడు ధర్మజభీమనకులసహాదేవులును సుభద్రాతనయద్రౌపదేయులును ద్రుపదవిరాటులును సాత్యకిచేకితానధృష్టకేతుకేకయమాగధులును మఱి యునుం జేయంగల[1]దొరలు నొక్కపెట్ట బెట్టడరిన నిక్కడ గురుపుత్రభూరి శ్రవసులును గృతవర్మకృపకాంభోజపతులును వికర్ణదుర్ముఖ[2]వివింశవిచిత్ర సేనులును లోనై నయోధులు దేవవ్రతునకుం దలకడచి వారిం దలపడి రిట్లు మందాకినీనందనుపయిం గవియుపాండవనై నికులను నతని కడ్డుపడు కౌరవ్య వీరులును జూచునెడ సురల కనిమిషత్వంబు సార్థకం బయ్యె నయ్యవస రంబున.

339. క. [1]మొనసి శిఖండిని ము న్నిడి
కొని యురవడిఁ దఱుము నరునకును వెస దుశ్శా
సనుఁ డడ్డపడియెఁ బొంగిన
వననిధికిని వేలవోలె వసుధాధీశా.

340. వ. ఇట్లు నిలువరించి.

341. క. ఇరువురఁ గృష్ణుల నాతం
డిరువదిబలునారసముల [1]నేసెం గ్రోధ

---

337. 1. గదియు డింభ్ర, గవియు డింభ్ర-అని పాఠములు. 2. మనమీతని కిట్లులుకంబని - ర. వ. 3. నడచెన్ - పెక్కు ప్రతులు.

338. 1. దొరలు - ఐ. న. మ. వ; రథికులు - వా. కొన్ని ప్రతులు. 2. వివింశతి చిత్ర సేన - కొన్ని ప్రతులు.

339. 1. మొనను శిఖం - న. వ.

341. 1. నేసిన కోపస్ఫురితు డయి - కొన్ని ప్రతులు.

స్ఫురితుఁ డయి నొంచెఁ గ్రీడియు
నరనాయక యతని నూఱునారాచములన్.

342. తే. అతఁడు నొచ్చియు నాఁటించె నైదుతూపు
లింద్రసుతుఫాలమునఁ నాతఁ డేచి విల్లు
దునిమి వెల్లేయఁ [1]దలఁకక దుస్సహేనుఁ
డన్యధనువున నిరువదేనమ్మ లేసె.

343. క. ఆతూపులు నటికి పరి
స్ఫీతం బగు నారసంబు పృథుతరవఱ
స్యూతంబు సేసి విజయుఁడు
నీతనయుని మూర్ఛ [1]వుచ్చె నిష్ఠురవృత్తిన్.

344. వ. ఇట్లు దుశ్శాస[1]నుండు సోలి వ్రాలుటయు.

345. క. సార[1]థి యరదము భీష్ముని
తేరివెనుక [2]కెగిచె నంతఁ దెలివొంది ధృతి
స్ఫారుఁ డగు [3]సీకుమారుఁ డు
దారగతిన్ మగిడి వచ్చి [4]తాఁకెం గ్రీడిన్.

346. వ. తదవసరంబున సాత్యకితో నలంబుసభగదత్తులును నభిమన్యుతో సుదక్షిణుం
డును విరాట్ద్రుపదులతో నశ్వత్థామయు సహదేవునితోఁ గృపాచార్యుం
డును నకులునితో వికర్ణుండును ఘటోత్కచునితో దుర్ముఖుండును భీమ
సేనుతో భూరిశ్రవసుండును జేకితానుతోఁ జిత్రసేనుండును ధర్మనందనుతో

---

342. 1. తెరలక, తరలక – అని పాఠములు.

343. 1. ముంచె – కొన్ని ప్రతులు.

344. 1. నుండు నొచ్చి సోలి – ల.

345. 1. ధియురథము – కొన్ని ప్రతులు. 2. నిలిపె, కనిపె(చె) – అని పాఠములు. 3. నీకుమారు – ఆ. మ. వ; నక్కుమారు – వా. కొన్ని ప్రతులు. 4. తాకె గిరీటిన్ – కొన్ని ప్రతులు.

నస్త్రగురుండును దలపడిన [1]జెట్టిదంబగుబవరం బయ్యె [2]నం దిరుదెఱంగుల యోధులు ననోన్యధ్వజభంజనంబును బరస్పరతురగహాననంబును నితరేతర సూతనిపాతనంబును మిథఃకోదండఖండనంబును జేయుచుండం బటుతర శరసంపాతసంపాదితశంపాజాల కాభీలంబును భీషణగుణరణనగర్జాస్ఫూర్జితం బును రక్తధారాసారఘోరంబును నగునపూర్వపర్జన్యసమయంబు దోఁచె నప్పుడు గయ్యంబుకలరూపంతయుం గనుంగొనుటకు మింటికేవ నున్న వెరవు గాదను[3]పరుసున [4]సవిత్రుండు [5]సగమింటి[6]కిం జనుదెంచె నట్టియెడ.

347. మ. పటుదుశ్శాసనబాణపంక్తి నతిదర్పస్ఫూర్తిమైఁ ద్రుంచి యు
త్కటకోపానలదీప్తవక్త్రుఁ డగుచుఁ గాండీవి పెల్లేయుడుం
ద్రుతటిజ్వాలతికాధనుర్ధ్వజుఁడు [1]నిర్లూనాఖిలాంగుండు నై
రటదశ్వం బగుతేరితో నతఁడు సంత్రాసంబునం [2]బాటినన్.

348. తే. ఫల్గునుఁడు భీష్ముముందటిబలము నెల్లఁ
జటులరథవల్గనుం డయి చంపుచున్నఁ
జూచి ద్రోణుండు [1]గుణరవస్ఫురణ[2]ఘూర్ణ
రోదసీభాగుఁ డగుచు మార్కొనఁ గడంగి.

## -: ద్రోణాచార్యులశ్వత్థామను భీష్మునకు సహాయంబుగాఁబంపుట :-

### పం. 6_108_1

349. వ. అక్కడ నడచినం గొంతేయాగ్రజుండు తోడన [1]తవిలి సేనాసమేతంబుగా నడ్డపడి పోనీక వెనంగుచుండ నక్కుంభసంభవుండు.

---

346. 1. బెట్టిదంపు బవరము - ర. 2. నట్లిరుదెరంగుల - కొన్ని ప్రతులు. 3. వరుసన - న. 4. సవితుడు - ప. ర. వ.(రూపము విచార్యము) 5.సగమింటికి - ఝ. డ; చక్క సగమింటికి - క. ఖ. ట. త; చక్కని మింటికి - వా. కొన్ని ప్రతులు. 6. నడిమికిం జనుదెంచె నను కరణి మధ్యాహ్నం బయ్యె నట్టియెడ-వీ; కిం జనుదెంచెనను కరణి మధ్యాహ్నం బయ్యె నట్టియెడ - శ. ష. స. ళ.

347. 1. నిర్ధూతాఖలాంగుండు - ఎ. మ. వ. 2. బాసినన్ - ఆ. ఉ. ఏ. .కొన్ని ప్రతులు.

348. 1. గురురవ - వా. కొన్ని ప్రతులు; గుణరవ - వీ. శ. ష. ళ. కొన్ని ప్రతులు. 2. పూర్ణ - కొన్ని ప్రతులు.

349. 1. తగిలి - కొన్ని ప్రతులు.

350. క. అప్పుడు క్రోధము[1]నం గను
నిప్పులు రాలంగఁ దనకు నెఱసంగడ మై
యొప్పినతనయున కిట్లని
చెప్పెం దత్కాలగతివిశేషము లెల్లన్.

351. చ. [1]తడఁబడె దివ్యబాణములతంత్రము మంత్రము దప్పెడుం గడు
న్వడఁకెడుఁ జాపదండము మనంబును నాకు వశంబు గాదు వీ
డ్వడిమెడుఁ జెయ్వు లంగము గడంక దొఱఁగెడు నేఁటిభంగిఁ గ
వ్వడి తనపూన్కి దీర్చుట ధ్రువం బని బుద్ధి జనించెఁ బుత్రకా.

352. వ. అతనిమును [1]మటు తల యెత్తి చూడుము.

353. క. కూలెడు గుఱ్ఱంబులు ధర
వ్రాలెడు నేనుఁగులుఁ గెడయు రథములు [1]నై యా
భీలయు[2]గాంతసముద్భట
కాలపురోభాగరేఖ గానఁగ నయ్యెన్.

354. వ. అదియునుం గాక.

355. తే. అడరి [1]కురుసేనపై గ్రద్ద లాడఁ జొచ్చెఁ
బడుచునున్నవి యుల్క లిక్కడ వినంగ
వచ్చె నతి[2]రూక్షభంగి శివారుతంబు
లాపగానందనునకుఁ గీ డావహిల్లు.

---

350. 1. కన్నుల నిప్పులు – పెక్కు ప్రతులు; కన్నుల నిప్పులు రాల్చం(ల్పం)గ – ఖ. య. శర. సూ.

351. 1. తడ బడి(డ) – కొన్ని ప్రతులు.

352. 1. మొన – ఈ.

353. 1. నయ్యాభీల – జ. ఝ. 2. గాంత్య – కొన్ని ప్రతులు.

355. 1. మన – ఉ. ఎ. య. 2. ఘోరభంగి – ఎ.

356. వ. యుధిష్ఠిరు[1]మొగంబునం బ్రగోధం బగ్గలం బై తోఁచుచున్నయది ద్రౌపదేయ నకులసహదేవసహితుం డయి తఱుము నతని మిగిలి నాకు రా రాదు నీవు దేవవ్రతుపాలికిం బోయి యతనికి [2]దాపట వలపటం బ్రాపై నిలువు మిది ప్రాణంబులు [3]డాఁచుసమయంబు గా దని పలికి పనిచిన నశ్వత్థామ యుద్ధా మగతిం జనియె నక్కడ భీమసేనుండు.

357. క. నరుఁ డేచి శిఖండిఁ [1]బుర
స్సరుఁగాఁ గొని యపుడు భీష్ముసమయింపఁగ స
త్వరుఁ డగుటకుఁ దగ రణత
త్పరుఁ డై కురుసేనమీఁదఁ దటిమెం బెలుచన్.

358. వ. ఇట్లు దటిమి గాంగేయుముందటిబలంబుల [1]బారిసమరం దొడంగిన భగ దత్తకృపకృతవర్మశల్యసైంధవ చిత్రసేనదుర్మర్షణవిందానువిందవికర్ణులు పదుంద్రు నొక్కఁ బెట్ట [2]భీమునిం బొదివి నానాస్త్రసంతానంబుల నొప్పిం చిన నొచ్చియుం జలింపక పోరునమ్మారుతిం గనుంగొని క్రీడి తోడై తటీయ నుటికి ధనువుల[4]తునియలను బాణంబులపటీయలను గేతుచ్ఛత్ర చామరం బుల[5]చెక్కలను భూషణంబులపొళ్లను బుడమిం గప్పినం జూచి సుయోధనుండు మశర్మాదిభూపాలకుల నాలోకించి యాభీమార్జునులం డాఁక నియోగించిన.

359. క. ముందటిపదుంద్రు నానృపు
లందఱునుం గూడి [1]పెనఁగి యయ్యిరువురచే
తం దూలపోవఁ జొచ్చినఁ
గ్రందుగ [2]బలు మొనల నెల్లఁ గవియం బనిచెన్.

---

356. 1. ముఖంబున - కొన్ని ప్రతులు. 2. డావలను వలవలనుం - ఆ. 3. డాచుకొను సమ - ఉ; డాప - క. హ; కాచు - ల.

357. 1. బురస్సరుఁగాఁ గొని-శ. పెక్కు ప్రతులు; బురస్కరించుకొని - వా; పురస్కరుఁ డుగ - ర. స. ళ. హ.

358. 1. సమయింపం దొడంగిన - బ. 2. భీమునిం బొదివి - ఇచ్చట మూలము "దశై తే తావకా యోధా భీమసేన మయోధయన్" - భీష్మ. పుట. 272. చిత్ర శాలా ప్రతి; యతనిం - వా. 3. సంథానంబుల - ఆ. హ. 4. తునియలును...పరియ లును...పొళ్లును - న. ప. బ. మ. వీ. శ. ష. 5. శకలంబులును - గ. ప. వ. శ. ష.

359. 1. కవిసి - హ; పెనగ నయ్యిరువుర - ర. వీ. శ. ష. 2. బతి మొదల - ర.

360. వ. ఇవ్విధంబునం బెక్కు-మొనలు పయింబడిన నయ్యిరువురకుఁ బోరు [1]భరం బగుట యెఱింగి సౌభద్రసాత్యకిప్రముఖులగురథికజనంబులు సైన్యోపేతం బుగాఁ ద్రోచి యేచిన.

361. క. పాండవబలము లయత్న్య
ద్దండపరాక్రమము సూచి [1]దర్పోద్ధతవే
దండముఁ గనినకేసరి
చండత భీష్ముండు వొదివె శర[2]నఖరములన్.

362. క. దొల్లెడుసూతులుఁ బెలుచం
ద్రెల్లెడుతురగములుఁ గా నతిక్రూరగతిం
బె ల్లేయుచు సత్వరముగ
నెల్లెడలం దాన యగుచు నే డ్తెఱఁ [1]బొదివెన్.

363. వ. ఇట్లు పెద్దయుంబ్రొద్దు విహరించి యపరాహ్ణం బగుటయు నతం డాత్మ గతంబున.

364. తే. ఉ త్తమక్షత్రియుల నెల్ల నుగ్రవృ త్తి
నేఁడుపది[1]నాళ్లగోలె నానిశితశరచ
యములఁ గూల్చితి వేసరినట్లు లయ్యె
మేనితోడి [2]పొ త్తిం కిట మాను టొప్పు.

365. వ. అని తలంచి తొలంగి బలంబులం దెరల్చికొనుచుం గయ్యంబు సేయుచందం బునం గొంతేయాగ్రజుం గదిసి [1]యల్లన యతనితో ని ట్లనియె.

---

360. 1. బరవసం బగుటయు, ఘోరం బగుటయు – అని పాఠములు.

361. 1. దర్పోద్ధతి వేదండ – ఎ. త. ప. మ. ర. వ. వీ. శ. ష. 2. నికరములన్ – ఏ. ఓ. ఘ. జ. త. న. బ. మ. య. ర. శ. హ; నిచయములన్ – ఈ. గ; పటిష్ఠుండై – ఝు.

362. 1. పెనగెన్, పోరెన్, బొలిచెన్ – అని పాఠములు.

364. 1. నాళ్ల యేని – ఊ. ఓ. ఘ. మ. ర. శ; నాళ్లగోలె – ఝు. డ; నాళు లేని – వా. కొన్ని ప్రతులు. 2. పొందింతట – ఉ.

365. 1. యల్లన – పెక్కు ప్రతులలో లేదు.

366. క. జనియించి నంతనుండియు
జనపతులం గ్రూరవృత్తిఁ జంపుచు నుండం
జనియెం గాలము విసిపితి
ననఘా యే నింకఁ జాల నాసురవిధికిన్.

367. ఆ. మీరు [1]నాహితంబు గోరుదురేని శి
ఖండి మున్ను గాఁగఁ గడఁగి యంత
వట్టువాము నొక్క[2]పెట్టకాఁ బైఁబడి
[3]యేయుఁ డింకఁ దడవు సేయ వలదు.

368. వ. అని పలికి సమరప్రకారంబునం దేరు [1]గ్రేళ్లు దోలి పాంచాలబలంబులపయి నడరె నప్పు డయ్యజాతశత్రుండు సమీపవర్తి యగుధృష్టద్యుమ్ను నాలోకించి.

369. క. దేవవ్రతుపలుకులు విం
చే వేగమ పనుపు మొక్కటిఁగఁ దఱుమఁగ యో
ధావళి నెల్లను భీముఁడు
నీవును నరుతోడఁ గూడి నిగుడుఁడు వెలుచన్.

370. వ. అనవుడు నతండు.

371. సీ. మాత్స్యకై కేయాది మనుజేంద్రులకుఁ జేయఁ గలయట్టియోధవీరులకుఁ జేయి
సూపి మరున్నదీసూనువైఁ గవియింప భవనజపార్థులప్రాపుకలిమి
వెఱ పేది యందఱుఁ దఱుమఁ గౌరవపతి తమ్ములు దొరలును దానుఁదాతఁ
గడచి తాఁకినఁ బోరు ఘన మయ్యె నప్పుడు సౌభద్రుఁ డమ్మహీశ్వరుని
నొంచె.

తే. ద్రోణతనయుండు శైనేయుభాణమయశ
రీరుఁ గావించెఁ [1]జేదీశ[2]పౌరవు లస

---

367. 1. నాకు హితము(వు) - కొన్ని ప్రతులు. 2. పెట్ట పైబడి పడవేయు డింక - కొన్ని ప్రతులు. 3. వేయు డింక - ఔ. వ.

368. 1. మరలం దోలించి - వీ; పెల్లు దోలించి - కొన్ని ప్రతులు.

371. 1. చేదిధాత్రీపతి యస - గ. ద(అఖండయతి) 2. కౌరవు లసమాన - ఈ. ఝు. డ.

మాన [3]విక్రము లై యొప్ప మారుతాత్మ
జుండు రారాజు [4]నేనికపిండుఁ జదివె.

372. వ. మఱియు నందు నిందును మందాకినినందనుపయిం ద్రోవను నతనిం గావ[1]ను గడంగినసై నికు లనేకులు నానాప్రకారంబుల వివిధాయుధంబులం బెనంగు చుండ.

373. క. మొనసి మృగేంద్రు మృగేంద్రుఁడు
చెనయంజను పగిది నరుఁడు శీఘ్రగతిఁ శాం
తనవుపయిఁ గవియ దుశ్శా
సనుఁ డడ్డము సొచ్చె దేవసంఘము వొగడన్.

374. ఆ. అతని కప్పు డెదుర [1]నమ్మొన నెవ్వరుఁ
జాల రైరి సవ్యసాచి యొకఁడ
నిశితవిశిఖపం క్తి నిగిడించి నొప్పించి
యొత్తి భీష్ముపెనుక కొదుఁగఁ జేసె.

375. వ. తదవసరంబున సరభసంబున.

376. క. భగదత్తుని నాకవ్వడి
వెగ డొందఁగఁ జేసి యతని[1]వెల్లేనుఁగుఁ గెం
పుగఁ [2]జేసిన నాతండును
నిగిడెం బాంచాలమేదినీపతిమీఁదన్.

377. వ. ఉఖండలనందనుండును శిఖండిం దఱిమి తెఱపి సూపి దేవవ్రతు నేయు మని పురికొలిపె నంత.

---

3. విక్రములై యొప్ప – వీ. శ. ష. స; విక్రాంతి నొప్పగ – త; ఘోర పరాక్రమం బొప్పె – వా. కొన్ని ప్రతులు. 4. నేనుఁగు పిండు – వీ. శ. ష.

372. 1. ను దలంచి కడంగిన – వా; ను గడంగిన – పెక్కు ప్రతులు.

374. 1. నని మొన – ర; నమ్మానవేశ్వరుల్ చాల రైరి – ఏ. బ.

376. 1. వెలిదేనుఁగుఁగెం – ఐ. మ. వీ. శ. శర. ష. 2. జేయ జడిసి యాతడు – న. ప. మ. ర. ల. శ. హ. కొన్ని పతులు.

378. క. మనఁ డోధ్రప్రకరము శాం
తనవుం దలకడచి యత్యుదగ్రత నయ్య
ర్జునుఁ బొదివె నతం డలిగినఁ
బెనుగాలిం దూలు[1] మొగిలుపిండునుబోలెన్.

379. వ. ([1]తూలె) నట్లు దూలిన.

380. ఆ. అట్టియెడ శిఖండి యాపగా[1]సుతుమీఁద
[1]వాలుటమ్ము లేయ వాని నేయ
నొల్ల కతఁడు గెలనియోధవీరావళి
నేయుచుండె శౌర్య మెసక మెసఁగ.

381. క. నరుఁడు శిఖండిం దటిమిన
శరము లతఁడు భీష్మునురుభుజామధ్యమునం
గురియఁగ నవ్వుచు నుండెం
[1]గరి యంత్రజలంబు దొరఁగఁగా నున్నక్రియన్.

382. వ. ఇట్లు దేవవ్రతుండు శిఖండి యేయుట సరకుసేయక యతం డగ్గ మైన నేయక సాయకంబులు సవ్యసాచిపయి నిగిడింప మగిడి దుశ్శాసనుండు [1]గడంగి కవ్వడి [2]వెగడుపడునంతకయ్యంబు సేసి [3]నొచ్చి [4]పాసినం గౌరవ పతి గనుంగొని యెలుంగు సూపి చేయి వీచి పురికొల్పినం గళింగమాళవ కాఫ్లికవిదేహసూరసేనప్రముఖబలంబులు బలమర్దనుతనయు[5]దెసకుం గవిసిన.

---

378. 1. మొగులుపిండుం బోలెన్ – కొన్ని ప్రతులు.

379. 1. (తూలె)నట్లు దూలిన – ఓ. ఘ. బ. ర. వ.

380. 1. సుతునిపై – వీ. శ. ష; సుతునిపై వ్రాలి యమ్ము లేయ – ఆ. న. 2. వాలు రమ్ము లేయ – ల. శ. ళ. కొన్ని ప్రతులు.

381. 1. గరయంత్రజలంబు – ఊ. క. ఖ. జ. ట. డ. త. ద. ప. బ.

382. 1. డగ్గరి – జ. 2. వెరగు(వెగడు)పడునట్టి – కొన్ని ప్రతులు. 3. యోడి, నోసి – అని పాఠములు; నో నేసి – ఎ. ఝు. డ. త. హ. ల. 4. పాటిన – వీ. శ. ష. 5. దెసం గవిసిన – కొన్ని ప్రతులు.

383. తే. అతఁడు దివ్యాస్త్ర[1]జాలంబు నతిశయంబు
సూపి చతురంగ[2]బలముల రూపు మాపి
యుఱక తఱిమి శిఖండికిఁ దెఱపి సూప
వాఁడితూపులు భీష్ముపై వాఁడు నినిచె.

384. వ. ఆసమయంబునం గృపశల్యవివింశతివికర్ణులం గూర్చికొని వేర్చి దుశ్శాసనుండు శాంతనవున కడ్డపడినం బార్థుం డయ్యేవురను విరథులం జేసిన.

385. క. కురుపతియు[1] ననుజవర్గముఁ
బరమక్రోధమునఁ దెంపుబలుపును మెఱయఁ
సురనాథనందనునిపై
నురవడిఁ [2]ద్రోచుటయు సేన లుగ్రత నడచెన్.

386. క. పాండవబలములు దలపడి
ఖండన మొనరింప నగ్రభాగంబున సు
ద్దండతఁ బోరెడు మనుమల
తండము గని మెచ్చి యప్పితామహుఁడు వెసన్.

387. తే. అరిబలంబుపై నొక్కదివ్యాస్త్ర మేయఁ
దలఁచి యరిఁ బోసి తిగిచి యుదగ్రవృత్తిఁ
[1]గవిసి ముందట నున్నశిఖండిచూడ్కి
దొడరుటయుఁ దాల్మి[2]మైఁ దెగ [3]యుడిచె నధిప.

388. వ. అంత.

389. క. [1]సోమక మాత్స్యప్రముఖో
ద్దామబలము లేచి వెలుచఁ దఱుముటయును సం

---

383. 1. జాల మత్స్యద్భుతముగ – ఇ. ఈ. 2. వితతులు – కొన్ని ప్రతులు.

385. 1. నిజానుజన్ములు – గ. ద. 2. నడచుటయు, నడరుటయు – అని పాఠములు.

387. 1. కడగి – కొన్ని ప్రతులు. 2. మై నేయు టుడిగె – వీ. శ. ష. 3. యుడిచె – ఊ. డ. స. ళ. హ.

389. 1. సోమక కరూశ మా త్స్యోద్దామ – ఆ. ఐ. ఔ. చ. న. వ. వీ. శ. ష.

గ్రామతలము సేనాంగ
స్తోమాంగమయంబు సేసె దుర్దాంతగతిన్.

390. క. సేనల నిమ్మొయి భీష్ముఁడు
దీనతఁ బొందింప నలిగి ధీరత్వము వీ
రానీకఁ డెదిర్చె నతని నాసురభంగిన్.

-: విరటుతమ్ముఁడగు శతానీకుండు భీష్మునిచేఁ జచ్చుట :-

సం. 6_113_24

391. వ. ఇట్లు చాఁకి విరటుతమ్ముండు వాఁమ్మల [1]నొప్పించినం [2]గోపించి.

392. శా. విల్లుం గేతువుఁ ద్రుంచి సూతు వెస నుర్విం గూల్చి రథ్యంబులఁ
దొల్లం దీవ్రత నేసి యాతఁడు భుజాటోపంబు శౌర్యంబు శో
భిల్లఁ వై చిన శక్తియుం దునిమి [1]యాభీలద్యుతిప్రస్ఫుర
ద్ఫల్లం [2]బొక్కటి భీష్ముఁ డేసి నఱకెం దన్మస్తకం బుగ్రతన్.

393. వ. ఇవ్విధంబున శతానీకుం జంపిన.

394. క. మొన లెల్ల [1]విఱుగ మధ్యం
[2]దినమున యినుమాడ్కి [3]బయలఁ దేజోనిధి శం
తనుసూనుఁ డొప్పె నప్పుడు
గనుఁగొని యిట్లనియె శౌరి [4]గాండివితోడన్.

395. క. మనమోహ[1]రములు సెడి కను
కనిఁ జాఱెడు నిప్పు డాపగాసుతునకు గ్ర

---

391. 1. నొంచిన - వ. 2. కనలి - ఇ. ఈ.

392. 1. యాభీలంబుగా - ఐ. మ. వ. 2. బొక్కట - కొన్ని ప్రతులు.

394. 1. విరిగె - కొన్ని ప్రతులు. 2. దినమణి యనుమాడ్కి - ర. 3. మెఱయుతేజో - అ. ఆ. వి. శ. ష. కొన్ని ప్రతులు: వెలయు - ఇ. ఈ. వ. 4. కవ్వడ తోడిన్ - ఇ. ఈ. ఝ. డ.

395. 1. రంబు చెడి - ఈ. ఊ. వ.

క్కున నీవు మార్కొనక త
క్కినఁ గార్యము దప్పి బొదివి గెలువుము కడఁకన్.

396. వ. అనిన విని యతండు రథరథ్యసారథిసహితంబుగా సుఁనదీ[1]నందనునమంద మార్గణ[2]పుంజంబునం బొదివె శిఖండియుం జేరి నారాచంబుల నొప్పించిన దేవవ్రతుండు వాని నేయ [3]నొల్లనిసుమన నాసవ్యసాచి యతనివిల్లు దునిమి వెల్లేయుచున్నం జూచి సైరింపక శలశల్యకృపకృతవర్మచిత్రసేనభూరిశ్రవఃప్రభృతివిరలోకం [4]బతిలోకంబుగ దివ్యాస్త్రజాలంబులు నెఱపుచు [5]నేయుచు భీష్మున కడ్డపడుండు దలకడవుం డనునెలుంగులు నింగి ముట్ట బల[6]సమేతంబుగా నడరినం గని సమీరనందనసాత్యకిసౌభద్రవిరాటద్రుపదఘటోత్కచప్రముఖయోధవర్గం బవర్గళభంగిం దఱుమం దత్సైన్యంబులు గూడుకొని కవిసిన దివిజదానవసంపాత[7]సమయసమరం బయ్యె నందుఁ బురందరనందనుండు మనసైనికుల కందఱ కన్నిరూపు లయి యైంద్రవారుణాగ్నేయాది మహోశరంబులం దెరల్చుచు [8]సుఖితుం డైనశిఖండిం బురికొల్పికొని మీతండి నేయించుచు నతం డెన్నివిం ల్లెత్తిన నన్నిటిం దోడ్తోన తునుమాడుచుండె నాక్రీడిపై నతం డుగ్రశక్తి ప్రయోగింప నదియుసుం ద్రుంచి [10]సూతునిం గేతనంబునుం గూల్చిన.

397. సీ. మనమున భీష్ముఁ డిట్లని వితర్కించుఁ బాండవుల నాయొక్కవింటన కడంగి గెలువనే వీరికిఁ గృష్ణుండు ప్రాపు [1] గాకున్న నిం కది యట్టు లుండనిమ్మ కృష్ణుఁ దోడుగఁ గొని [2]కీడ్పడి వీరలు వచ్చినఁ జెప్పితి వధవిధంబు సమర ముపేక్షించి శాంతిమై నుండెద నడచిపాఱుటికి ననఁగ నెఱిఁగి

---

396. 1. సూను నమంద – వీ. శ. ష. కొన్ని ప్రతులు. 2. సందోహంబునం – కొన్ని ప్రతులు. 3. నొల్లక నిల్చె నీ సందున – ర. 4. బెల్ల దివ్యాస్త్ర(జాల)ంబులు–ఇ. ఈ; బతిలోకం బగు, బతిభీకరం బగు – అని పాఠములు. 5. నేయుడు – కొన్ని ప్రతులు. 6. సమేతు డై – ఐ. మ. వ. 7. సమయ – ఇది పెక్కు ప్రతులలో లేదు. 8. సంర ఖితుం డైన – వ 9. చిన నాతం డదియును – కొన్ని ప్రతులు. 10. సూతకేతనం బులు – అ. ఈ. ద.

397. 1. గాకున్నేని నదియట్టు – ఆ. న. వీ. 2. కీడ్వడి – కొన్ని ప్రతులు.

తే. చదల సుర లిట్లు మే లిది సమ్మతంబు
మాకు నని ప్రీతిమెఁ జెప్పుమాట లాతఁ
డొక్కరుండును వినియె నే నొకఁడు వింటి
మునిమహానుభావంబున మనుజనాథ.

398. వ. తదవసరంబున సూక్ష్మజల[1]శీకరశిశిరం బగుమారుతంబు మరుత్తటినీతనయు
మీఁద [2]సుడిసె సురదుందుభులు ప్రమోసేఁ గుసుమవర్ష ంబులు గురిసె నవియు
ననన్యగోచరంబు లయ్యె నిట్లు నిశ్చయించియు నమ్మహాత్ముం డూర కున్న
గెలని కొకభంగి యై తోఁచు నని తలంచి.

399. తే. ఒక్కవి ల్లెక్కువెట్టంగ నుఱక వెస శి
ఖండి పటుమార్గణంబులఁ గడఁగి యేయ
నతఁడు మిసిమింతుఁడును గామి కల్ల నవ్వి
పఱపెఁ దనయమ్మ లతనిపై ఫల్గునుండు.

400. వ. శాంతనవుండును సముల్లాసంబున నేసిన.

401. క. నరుఁడు దనమీఁదఁ దొరఁగెడు
శరములు వారించి యతనిచాపం [1]బధిక
[2]త్వరితగతిఁ ద్రుంచి యతిని
ష్ఠురనారాచంబు దనువు సొర నేయుటయున్.

402. వ. తమకుం దమయోధవరులకును వారింపం జేరం జెనయం గొలఁది కాక
వెల్లివిరిసినశరనిధిభంగిం [1]బొంగినవివ్వచ్చు వెఱఁగుపడి చూచుచుం దన్ను
విడువక కెలంకుల నున్ననీకొడుకులం గలయం గనుంగొని మీతండ్రి
రారాజుతో ని ట్లనియె.

403. మ. అని దేవాసురకోటి కైనను నశక్యం బిమ్మహావీరు మా
ర్కొన వీఁ డల్గిన మర్త్యులే యెదు రుదారుం డైన యీక్రీడి ద

---

398. 1. సిక్త శిశిరంబు - వ. 2. వీచె - అ. ఏ.

401. 1. బతిసత్వరవృత్తి - ల. వీ. పెక్కు ప్రతులు; బధికోద్ధురవృత్తి - ఇ. క. శ. ష.
2. స్ఫురణమెయి - ఐ. మ. వ.

402. 1. బొదివిన - వ.

క్కిన నిప్పాండవసైన్య మింతయును ప్రమ్గింపంగ నేఁ జాలుదుఁ
విను సత్యం బిది వీనివింటి కెదురఁ వి ల్లెత్తలేఁ డెవ్వడున్.

404. క. అనునెడ శిఖండిచాపము
వెనుకం దనవిల్లు నిల్పి వెస నాతం డే
సినఖంగిగ నరుఁ డేసెను
జననాయక దొడ్డనారసంబులు భీష్మున్.

405. వ. అప్పుడు దేవవ్రతుండు దుశ్శాసను నాలోకించి.

406. సీ. అశనికల్పము లివి యర్జునబాణము ల్ గాని శిఖండివి గావు [1]సుమ్మ
కర్కటిగర్భంబు కరణి గాత్రము వ్రచ్చె నిట్టివీనికి నెందుఁ గలవు
బ్రహ్మదండంబులపాటి యై మర్మంబు లిట్టి[2]నోనాటునే యిటని చేత
జముదూత లట్లు ప్రాణము[3]ల వెలార్పంగ నీద్రుపదాత్మజుఁ డెన్నఁ డేసె

ఆ. దృఢ[4]ముక్తములను దీప్తాకృతులు లత్య
శుద్ధ[5]మంత్రములను సుశిక్షములు
నై నసారసంబు లసివి గాక యీ
తనివి యగునె యెవ్వనమునఁ జూడ.

407. క. అనుచుఁ బటుశక్తి నప్పా
ర్థుని వైచిన నది యతండు దునుమాడుడు శాం
తనవుఁడు వాలం బలుకయుఁ
గొని యరదము డిగ్గఁ జూచుకొలఁదిం బెలుచన్.

408. తే. ఏసి యారెంటిఁ దునియలు నేసి యెలుఁగు
సూపి యే నుండ వెఱ పేల నాపగాత
నూజఁ బొదువుఁడు మీ రని యోజఁ జెప్పె
శకతనయుండు ధనయోధజనుల కెల్ల.

---

406. 1. వినుము – అ. ఏ. 2. నోదాకునే – ల కొన్ని ప్రతులు; 3. లు పెల్లార్వ – బ 4. సముక్త – కొన్ని ప్రతులు; సముక్త – స. శ. కొన్ని ప్రతులు. 5. వంత – అ. ఈ. ఉ. ఓ. ఔ. ఘ. న. ప. బ. వ. శ; మంత్ర – ఖ. ఝ. మ. ల.

409. వ. అప్పలకు లాకర్ణించి.

410. క. [1]ఏయుఁడు పొడవుం డడువుఁడు
వ్రేయుఁ డనుచు వారు జాహ్నవీతనయుఁ గడుఁ
డాయుఁడు మనసై నికలం
గో యని తలపడ్డఁ బోరు ఘోరం బయ్యెన్.

411. వ. అప్పుడు.

412. తే. [1]ఏసి గాండీవి కురుసేన నెగువ నతని
వారు వెఱవక భీష్మునిఁ జేరి యొడల
వ్రేతిఁ డెడ లేనియట్లుగ వివిధ[2]భంగి
నిష్ఠురాస్త్రశస్త్రంబుల నినిచి రధప.

-: భీష్ముఁడు శరతల్పగతుఁ డగుట :-

స. 8-114-80

418. వ. అంత నంశుమం[1]తుండు శాంతుం డగుచు వచ్చె నట్టియెడం గదిసి కవ్వడి
గాంగేయువైఁ గ్రూరనారాచనికరంబులు నిగిడించి పడం ద్రోచిన.

414. క. తూర్పు తల గాఁగ నీషతు
[1]లేర్పడఁ గనుఁగొనుచు నుండ నిల గంపింపఁ
దర్పోజ్జ్వలుఁ డాభీష్ముఁ డ
హర్పతి యస్తాద్రి సేరునట్లుగఁ బడియెన్.

415. తే. తనువు ధరఁ బొందకుండగఁ దల్పభంగి
శరము లూఁత యై పొలుపారె నరవరేణ్య

---

410. 1. ఏయుం డడువుడు పొడువుడు - ర. వ. వీ. శ. ష.

412. 1. ఏచి - పెక్కు ప్రతులు. 2. గతుల - ట. ర. వ.

413. 1. తుం డస్తగతుం డగుచు - వ.

414. 1. డేర్పడ - ట.

యట్లు శరతల్పాతుఁడగునమ్మహాత్మును
భావు దేవవ్రతుని దేవభావ [1]మొందె.

416. చ. అనిమిషుఁడస్డ సూచి మృతుఁడయ్యెడు నక్కట దక్షిణాయనం
బున గృతపుణ్యుఁడంచు వగఁ బొందినభీష్ముఁ డెటింగి వాఁకి
ట్లను [1]సులార కాలగతి నాత్మ [2]దలంచియు కాదె [3]మేనిలో
నునిచినవాఁడఁ బ్రాణముల నుమ్మలికింపఁగఁ డించుకేనియున్.

417. వ. సత్యవతీవివాహం బొనరుటకు మాతండ్రి మెచ్చి నా కవధ్యత్వంబును [1]స్వచ్ఛందమరణంబును నిచ్చినవాఁడు గావునఁ దద్వర ప్రభావంబున నావ
ధంబున కే నొడంబడక [2]కానేర దయ్యఁ బ్రాణంబులు నావళంబ యనిన
విని వారలు సంతోషించి ర సమయంబున భాగీరథిపనుపునం గొందలు
ముసురు హంసరూపంబుల నమ్మహాత్ములకు దక్షిణాయనం బెటింగింపం
జనుదెంచి యతండు దెలిసియునికి నతనిచేఁ నెటింగి ప్రియం బంది [3]యేఁగి
రట్టియెడ దుర్యోధనుండు [4]వచ్చిన దుశ్శాసనుండు గుంభసంభవుపాలిం
బోయి భీష్మపాటు సెప్పిన నతఁడు మూర్ఛిల్లి [5]యొక్కింత దేటి దీనాననుం
డగుచు నమ్మహీనాథుకడకుం జనియె నయ్యవసరంబున.

418. సీ. పాండవేయులు మాత్స్యపాంచాల[1]యాదవసహితంబుగా
సంతసమునఁ బొదలి
రాదెస బొబ్బలు నార్పులు బహుతూర్య[2]కోటియుఁ జెలఁగె
నీకొడుకుగమియు
సిడిక్కు[3]దొరలను నెలుఁగెత్తి [4]యేడ్వంగ నంబరచరులహాహారవంబు
ల లియఁగ రోదసి గలయంతట్టను ఘనశబ్దమయ మయ్యె మనుజనాథ

---

415. 1. మొప్పె(ప్ప) – ఉ. ఖ. వ.

416. 1. విను డేను – ఐ. వ. 2. నెరింగియ కాదె – ఈ. ఐ. మ వ. 3. మేనితో – త. న. వ.

417. 1. స్వేచ్ఛా – అ. త. 2. కానేరదు ప్రాణం – గ. త. శ. ష. 3. యఁగిరి – కొన్ని ప్రతులు. 4. వంచిన – కొన్ని ప్రతులు. 5. యొక్కింత వడికిం దెలిసి (దేటి) – కొన్ని ప్రతులు.

418. 1. కేకయ – ఝ. డ. బ. 2. ఘోషంబు – ఐ. మ 3. వారను(లు) – కొన్ని ప్రతులు. 4. యేడువ – కొన్ని ప్రతులు.

తే. కాలుసేయార్చుటలు లేక కన్నుఁగవలఁ
నశ్రు లొలుకఁగఁ జిత్తంబు శిలఁడలఁ గాండు
సూనుతతిఁ జూచుచుండిరి గాని యించు
కయుము గడఁగరు మనవారు గయ్యమునకు

419. వ. [1]తదవసరంబున నంబరమణి యపరభాస్కరంబు [2]సొచ్చె ననిన విని ధృత
రాష్ట్రుండు సంజయున కిట్లనియె.

420. క. వాయుల్ల మరయ నినుమో
ఱాయో కా కిట్లు రూపఱుక [1]విన నోర్చెఁ
సాయకసమూదయఖరభవ
దీయవచనచయము ల వియు [2]దేరం దిర మై.

421. వ. ఇంక నేమేనియుం జెప్పఁ గొఱంతగలదే యునుటయు నాసూతనందనుం
డిట్లను నప్పుడు కౌఁవులుం దారును దమవారును మైమఱపు లూడ్చి
యాయుధంబులు వెట్టి గాంగేయుకడకుం బోయిరి కాంతేయులు నట్ల
బంధుమిత్రసహితు లయి యచటికిం జనిరి ధనంజయుం డొక్కరుండును
ధనుష్పాణి యై యరిగె నిట్లయ్యిరుదెఱంగుల వారలుం దత్కాలప్రశాంత
[1]స్వాంతు లై యన్యోన్యవిషయరోషంబులు దక్కి తన్నుం బరిష్టించినం
గులగురుం డగునమ్మహాంధాకినినందనుండు వారి నభినందించి కొలిపించుకొని
యుండె.

422. తే. తనకుఁ [1]గ్రీఁదల యని భవత్తనయులకు నె
ఱుంగఁ జెప్పిన వారు గడంగి మెత్తఁ
దనముగలతలగడలు దే బనచటయును
జూచి చిఱునవ్వుతో సవ్యసాచి వలిచె.

---

5. టకు లేక - వెక్కు ప్రతులు. 6. లవియ, లగల - కొన్ని ప్రతులు.

419. 1. తదనంతరంబున - వెక్కు ప్రతులు 2. చేరెనని - ర.

420. 1. వినఁనోర్చెన్ - వెక్కు ప్రతులు; విన నేర్చెన్ - వా. 2. తెరలి తిరంబై - గ. ద.

421. 1. చిత్తులై - ఆ.

422. 1. గ్రిందల యని - వ. ష. వెక్కు ప్రతులు; కుం గ్రేవల నున్న నీతనయు-శ; కుదల గడ - మ.

428. క. పిలుచుటయు నతఁడు భాష్పము
లొలుకఁగ గాండివము వెట్టి యొయ్యన[1] చనినం
దలగడ[2]తూపులు గెజ్జకు
నలవడఁ బెట్టు మని భీష్మఁ[3]డాతనిఁ బనిచెన్.

424. వ. ఇట్లు పనిచినం భార్థుం డట్ల చేయుదు నని గాండివంబు పుచ్చికొని మఱియు ననుజ్ఞ గొని మూఁడువాలమ్ము లభిమం[1]తించి పెడతలఁ [1]దాఁకి యెత్తి పట్టుకొని పుంఖంబులు భూమి [2]మోచి నిలుచునట్లుగా [3]నేసినం దాత బ్రీతుం డై తల్పంబునకుం దగినయుపధానంబు వెట్టి తని యతనిం గొని యాడి సకలపౌత్రులను ధాత్రీపతులును [4]నవలోకించి.

425. క. రవిఁ [1]గొల్పి యుత్తరాయణ
మవునంతకు నంపపాన్పునం దిట్లు మహో
త్సవలీల నిలుతు వా కీ
దివసంబులఁ జేయవలయుఁ దృఢ[2]తరరతుఁన్.

426. క. అలయ క[1]రయ నోపినవా
రలు గ్రక్కునఁ బరిఖతోడి ప్రాకారం బి
ట్టలముగఁ గావింపుఁడనుడఁ
దలకొని నీసుతులుఁ బాండుతనయులు భక్తిన్.

427. వ. అత్తెఱం గాచరింపనుం దాత్పర్యంబున రక్షింపనుం దమతమయందుఁ దగిన వారల నియోగించి రంతఁ జికిత్సకులు [1]వచ్చి శల్యచికిత్స సేసెద మని

---

423. 1. నఁజని – శ. ష. 2. యలుగుల – శ. ష. 3. డానతి యిచ్చెన్ – అ. ఇ. ఓ. ఘ. ద. ర. వ.

424. 1. గాడి – ఉ. ఐ. త. మ. వ. 2. మోపి – కొన్ని ప్రతులు. 3. నిలిపి – ఝు. ట. 4. నాలోకించి – కొన్ని ప్రతులు.

425. 1. తిరిగి – అ. 1. రక్ష దగన్ – వా. వెక్కు ప్రతులు; తరరక్షన్ – శ. ష.

426. 1. యిరు దెరగుల వారలు – ఇ.

427. 1. వచ్చి యతని తనువున గొమరారు క్రొత్తగంట్ల రక్తంబు లొత్తిశల్యచికిత్స – ఐ. మ. వ.

తొడంగిన గాంగేయుండు వారించి వారి కభిమతార్థంబు లొసంగి వీడు
కొల్పె గీతవాద్యన్నృత్తప్రవీణంబులగుపాత్రంబులమ్మహాత్మునకు వినోదంబు
సలుపుచుండె నట్టియెడ నాదేవవ్రతుండు నీళ్లు ద్రావ నడిగినం దనుపా
రుని రనేకులు గొనివచ్చిన నతండు.

428. తే. వినుడ శరతల్పగతుడ నై యునికిజేసి
యన్యసలిలంబు సేవించు టనుచితంబు
నాకు దేజోమయాస్త్రవిద్యావిశేష
మత్థితం బైన భూజాల [1]మొకడు దక్క.

429. వ. [1]అనుటయుఁ గౌరవులును దక్కటిరాజులును [2]వెఱఁగుపడి యున్నం గవ్వ
డిం గనంగొని గాంగేయుండు.

430. క. శరవేదన సర్వాంగము
నెరియుఁగ నా కిపుడు వెదవు [1]లెండెడుఁ దృష్ణా
భర[2]మడపఁ దగిన[3]నీరులు
వెరవునఁ దే నేర్తు వీవ వే తెమ్మనఘా.

431. వ. అనిన నట్లకాక యని యమందతపఃప్రభావంబు సేసి తేజోమయంబయిన
మార్గణంబు పర్జన్యమంత్రాభిమంత్రితంబుఁ గావించి మహీతలంబు గాఁడ
నేసిన ఖాపురచ్ఛాయం బగుతోయంబు ధారారూపంబున దివ్య[1]గంధరసో
పేతం బయి [2]యొగసిన.

---

2 చుఁడిరి - కొన్ని ప్రతులు. 3. న మనవారు, న దగువారు, న తమవారు, నీ నండను దెసవారు - అని పాఠములు

428. 1. మొకటి దక్క - కొన్ని ప్రతులు.

429. 1. ఈ వచనము నకు మారుగా 'ఓ. ర' ప్రతులలో నీ క్రింది కందపద్యము కలదు.
క. ఆనుటయు గౌరవులును ద, క్కిన రాజులు వెరగు పడగ గ్రీడి దెస గనుం
గొనిప్రీతి తోడ శంతను, తనయుం డిట్లని యె గాఢతాత్పర్యమునన్.
2. మిన్న కున్న గాంగేయుడు - ఇ; విచారంబు గదుర నూరక యున్నం - ఐ. మ. వ.

430. 1; లెండెడి - కొన్ని ప్రతులు. 2. ముడుగ దగిన - కొన్ని ప్రతులు. 3. జలములు - వీ. శ. ష. స. కొన్ని ప్రతులు.

431. 1. రసగంధోపేతం బై - వీ. శ. ష. 2. యుద్భవించిన - ఐ. మ.

432. ఆ. కౌరవులు ప్రకంపగాఢ[1]విస్మయు లైరి
పాండుసుతులు వారిబలము నుబ్బి
యార్చి సంకు లొత్తి రాజలంఘుల నమ్మ
హాత్ముఁ దృప్తుఁ జేసె నర్జునుండు.

433. వ. ఇట్లు తృప్తిఁ బొంది మందాకినీనందనుండు పురందరనందనున కిట్లనియె.

434. ఉ. నారదుచేత నిన్ను ముని[1]నాథునిఁ గాఁగ నెఱింగి యుండుమా
కౌరియు నీవుఁ గూడిన నసాధ్యము లెవ్వియు లేవు [2]దర్పదు
ర్వారుఁడ వైననీవలనివైరము గీడని చెప్పఁ జెప్ప నీ
కౌరవరాజు మానఁడు [3]దెగం జెడుఁ గా కిటమీఁద భీముచేన్.

435. వ. అని పలికి దీనమానసుం డగు చున్న [1]భవత్సూనుతో నిట్లనియె.

436. మ. నరుఁ డ[1]త్యద్భుతవిక్రముం డతని కానారాయణుం డాప్తుఁ డె
వ్వరికిన్ వీరి జయింపరాదు సమరావష్టంభ[2]ముం దక్కి ధ
ర్మ్మరతుం డైనయజాతశత్రునకు నింద్రప్రస్థ మి మ్మర్థరా
జ్యరమం బొందుము మీరు గొందఱయినం జాకున్న [3]నీ కొప్పదే.

437. వ. అని పలికి యూరకుండెం గౌరవపాండవులును మాఱుపలకక యతనికి నమస్కరించి నిజనివాసంబులకుం జని రట్లు సనునెడ [1]గోవిందుండు గాంతే యాగ్రజుం గనుంగొని.

---

432. 1. విస్మయ, చిత్తులై రి పాండు సుతుల వారలు బ్బి – బ. ర.

434. 1. నాథుడు గాగ – కొన్ని ప్రతులు. 2. మీకు – కొన్ని ప్రతులు. 3. దెగంగల వా డిట బంధుయుక్తు మై – వ.

435. 1. భవదగ్రనందనున కిట్లనియె – ఏ.

436. 1. త్యుద్భట – వ. కొన్ని ప్రతులు. 2. ము ల్మాని – ద. 3. యిట్లొప్పదే – ల.

437. 1. ఈ సందర్భమున శ్రీకృష్ణయుధిష్ఠిరుల నడుమ జరిగిన సంభాషణ ములకు భండారకరు, చిత్రశాలాప్రతులం దాకరము కన్పించలేదు.

438. క. సురలకు [1]నజయ్యుఁ డగునీ
సురరిదాత్మజుని గెలువఁ జొప్పడునే యె
వ్వరి కైన నదృ[2]ష్టావహా
పరిహరు [3]లగు మీకుఁ దక్కఁ బౌరవముఖ్యా.

439. క. [1]అటయు నతఁ డిట్లను నే
మనఁగా నొక[2]మూనిములమె యప్రతిహతపై
రుని నిన్నుఁ బడసి యింతటి
పనులకుఁ జాలితిమి గాక భక్తాధీనా.

-: కర్ణుఁడు భీష్మునియొద్దకుఁ బోయి వినతుం డగుట :-

సం. 6_117_1

440. వ. అని యిట్లయ్యిరువురు నొండొరుఁ బ్రశంసించుచు నభిజనపరిష్కృతు లై శిబిరంబుల కరిగిరి తదనంతరంబ కర్ణుండు గాంగేయుకడకుం బోయి భక్తి విధేయంబులు దోఁపం బాద ప్రణామం [1]బాచరించి

---

438. 1. నజేయు - పెక్కు ప్రతులు. తాహావపరికరు లగు - ఆ. ఇ. ఈ. ఎ. ఐ. ఓ. గ. ఝు. ఢ. వ. ళ. లకు - ప. వ.

439. 1. ఈ పద్యమునకు మాఱుగా 'ఊ. ఖ. ఝు. ఢ' ప్రతులలో నీ క్రింది వచనము కలదు.

వ. "అనిన నిని అని మరియు) యిది యంతయు నీకృపాతిశయంబున గదా సమకూరె నిందులకు నీవు గలిగియుండ మాకేమి విచార మనియె" ధర్మ రాజి ట్లనుటయే ప్రత్యుచితముగా నున్నది.

2 మానుసుల - ఆ. ఇ. ఓ. ఔ. ల. ష. కొన్ని ప్రతులు.. 3. వీర్యుని పెక్కు ప్రతులు.

440. 1. బు లాచరించి - ఈ. ఏ. గ. చ. జ. త. ద.

441. ఆ. [1]అలుక దక్కి నన్ను నధికవాత్సల్యశీ
తలము గాఁగఁ జూచి [2]తగినమాట
లాడవే మహాత్మ యనుటయు నాతండు
గారవమున నతనిఁ జేరఁ బిలిచి.

442. వ. ఒక్కకరం[1]బు మలంచి కౌఁగిలించుకొని యచ్చట నున్నరక్తకాదిజనంబుల నవులం బోవం బనిచి యతనితో ని ట్లనియె.

443. క. నీదెసఁ గోపింతునె కుల
భేదముగాఁ బలుకుటయును బిడ్డలఁ జెఱుపం
గా దని కినియుదు లే దన
[1]రా దదలుతు నిన్ను నిష్ఠురంపుఁ బలుకులన్.

444. వ. అది శిఖు గాని రోషంబు గా దట్లుంగాక.

445. క. నీయుదయము ద్వైవికగ
ర్భ్యత్తము నీకు మర్త్య ల[1]సదృశులు గౌం
తేయుఁడవు గాని విను రా
ధేయుఁడవు గావు నీవు ధీరవిచారా.

446. వ. ఇది కృష్ణద్వైపాయనుండు నాకు నేకాంతంబున నెఱింగించె నేనును భవదీయతేజోవిశేషంబువలననుం గనుంగొనియుండుదుఁ బాండుతనయుండ

---

441. 1. ఈ పద్యమునకు ముందు. ఇ. ఈ. ఔ. ఘ. చ. ఝ. డ. ప. వీ. (పాద సూచిక) శ. ష. ప్రతులలో నీ క్రింది పద్యమధికముగా కలదు. ఈ పద్యమే ద్రోణపర్వమున 1-40 వ పద్యముగా గాన్పించు చున్నది.
క. వచ్చితి రాధేయుఁడఁ గను, విచ్చి ననుం జూడు భరతవీరాగ్రణి నీ
సచ్చరితకు(ము) ఫల మేయి, ట్లిచ్చిట నీ పడుట ధాత నేమన నేర్తున్.
2. లలితభాష – త.

442. 1. బిక్కలి మలంచి – ట. ఘ. ఝ. బ. ర. స. ళ. హ; బంకిలి మలంచి – కొన్ని ప్రతులు; బక్కన నమరించి – ఈ. శ.

443. 1. రా ద, దలుతు నిన్ను – వీ. ష. ళ. హ. కొన్ని ప్రతులు; రా దలుతును – వా.

445. 1. సదృశులు – ఊ. గ. ఘ. ఝ. డ. ప.

వగుటం జేసి నీయెడవాత్సల్యంబు కొని మాత్సర్యంబు లే దింకనొక్కటి
నె వ్వెద విను మేను గురుపాండవులవై రం [1]బుడిపి పుచ్చితి నప్పాండవేయు
[2]లజయ్యు లప్రమేయుం డగు కృష్ణుండు వారికి విధేయుండు గావున వారల
తోడివిరోధం బొప్పదు నీవును నొండుదలంపు దక్కి యక్కొంతేయులం
గలిసి యుండు మనినఁ గర్ణుం డతని కిట్లనియె.

447. క. [1]కొంతేయుండు నగుదు నిది
యంతయుఁ దొల్లియును వింటి నార్యులచే ని
[2]ట్లింతయు నెఱిఁగినఁ గుంతీ
సంతానముతోడి[3]పొత్తు సనునే నాకున్.

448. ఉ. వారు మహాబలుల్ హరియు వారికిఁ ప్రాపు గలండు వారలం
బోర జయింప[1]రామియును బుద్ధి నెఱుంగుదు నైనఁ గౌరవ
త్కారమణుండు సేయుతగుమన్నన లెల్లఁ దలంచి[2] చూచినఁ
భూరివివేక యే విడిచిపోవుట ధర్మమె వీరకర్మమే.

449. వ. అదియునుం గాక.

450. ఉ. మాటలు వెక్కు లాడి యనుమానము లేక సభం గడంగి ప
ల్మాటుఁ బరాభవించితిఁ జలంబునఁ బాండవకోటి కెప్పుడుం
జేటు దలంచి [1]యే బలువు సేసితి వైరము నాకు నింక నీ
పిటికి వారిపిటికిని వెక్కస మయ్యెడు కయ్య మొప్పగున్.

451. శా. దైవాధీనము సర్వముఁ మన[1]మతిం దప్పింపఁగా వచ్చునే
నీ వింకన్ ననుఁ నొండు వల్కకక పరానీకంబుపైఁ బంపు మ

---

446. 1. బుడిపింపం జూచితి - కొన్ని ప్రతులు. 2. లజేయులు శ. ష. వెక్కు ప్రతులు.

447. 1. కౌంతేయుడ నగుదున - ఊ. జ. ఖ. మ. ర. శ; కౌంతేయుడ నగుదును నది యంతయు - కొన్ని ప్రతులు; కౌంతేయుడ నగుదు నదియంతయు - వీ. ష. 2. ట్లెంత యెఱింగిన - కొన్ని ప్రతులు. 3. పొందు - కొన్ని ప్రతులు.

448 1. రా దనియు, బోలమియు, రాకునికియు, బోల దనియు - అని పాఠములు 2. పవచ్చినన్ - కొన్ని ప్రతులు; పువచ్చినన్ - ఏ. గ. ట. ద. ప.

450. 1. యేవములు - డ.

451. 1. మదిన్ - కొన్ని ప్రతులు.

త్సేవాధర్మము నిర్వహించెద బలోత్సేకంబు లోకంబు సం
ఛావింప విహరించెదఁ మురరిపుం బార్థుం దలంకించెదన్.

452. చ. [1]అన విని భీష్ముఁ డిట్టు లను నంతకుఁ జాలు నెఱుంగనే[2] సుయో
ధనునకు నెప్డు నీదుభుజదర్పమ[3] కాదె సహాయ మెద్ది యా
తనికిఁ[4] బ్రియంబు దానిన యుదాత్తమతిం దగ నాచరింపు నీ
మనమున [5]సంతసిల్లు మనుమానము దక్కు మనుజ్ఞ యిచ్చితిన్.

453. వ. అని తెలి వొంది పలికిన దేవవ్రతుబంధుభావంబునకుం బరమానందంబు
నొంది రాధేయుండును నిజనివాసంబునకుం జనియె నని సంజయుండు ధృత
రాష్ట్రునకుం జెప్పె నని జనమేజయునకు వైశంపాయనుండు సెప్పుటయు.

454. ఉ. మర్దిత[1]తాపసంకలన[2]మంజులనామ దురంతదుర్దశా
కర్దమ[3]లేపనిర్హరణకారికృపామృత[4]పూరకర్మసం
మర్దనిరాసకర్మఠసమత్వపరిస్ఫుటరూపభావనా
నిర్దళితారివర్గమహనీయ మనోరమణీయవైభవా.

455. క. భసిత[1]పరభాగ[2]హేలా
లసితశ్రీవత్సలలితలాంఛనపించ
ప్రసృమరరుచిశబలోరగ
విసృమరదీధితికలాపవేష్టిత[3]మౌళీ.

---

452. 1. అనుటయు – వీ. శ. ష. కొన్ని ప్రతులు. 2. మే – కొన్ని ప్రతులు. 3. మెల
ర్పగ జేయు మాపృథాజనితులకున్ హితంబగుట సన్మతి గోరుము పొమ్ము నీవునీ –
బ. 4. కిహితంబు – వీ. శ. ష. 5. సంతసింపు – వీ. శ. ష. కొన్ని ప్రతులు.

454. 1. తామసాకుల సమంజుల – న. శ; తామ సాదిగుణ – బ. 2. మానితనామ –
ర. 3. లేపనా హరణకారి – న. శ. 4. పూర్వకర్మ . ఇ. ట. త. వీ. స. శ;
పూర్ణ – ఏ.

455. 1. పరిభాగ – వీ. ష. స. శ. కొన్ని ప్రతులు; పరాగవి భాసి తలసిత – అ. ఆ. ఏ.
2. లీలా – వీ. ష. స. శ. 3. మూర్తీ – ఏ. ఝ. ట. డ. హ.

456. మాలిని. [1]కరణరహితవృత్తి గ్రాహ్య[2]భక్త[3]ప్రవృత్తి
[4]కరణగమనలీలా గాఢకారుణ్యశీలా
స్మరణ[5]శుభదమూర్తి [6]మధ్యరశ్మి[7]ప్రవర్తి
చరణవినమదింద్రా సంతతానందసాంద్రా.

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున భీష్మపర్వంబునందు సర్వంబును తృతీయాశ్వాసము.

శ్రీమదాంధ్రమహాభారతమునందలి భీష్మపర్వము సమాప్తము

---

456. 1. కరుణ విహిత - చ. 2. భక్తి - కొన్ని ప్రతులు; నిత్య - ట. ప. 3. ప్రవర్తి - పెక్కు ప్రతులు. 4. గరుడగమన - క. శ. స. ళ; కరుణ - ఏ. ఘ. జ. న. మ. ష. 5. శుభద - ర. శ. ష. పెక్కు ప్రతులు; సుభగ - ఇ. ఈ. ఊ. క. డ. త. బ. వీ; భయద - వా. 6. చండరశ్మి - వీ. ష; సర్వలోక - ఆ. ఓ. ర; మధ్యలోక - ఆ. శ. 7. ప్రవృత్తి - జ. ఝ. ర. హ.

# శ్రీమదాంధ్ర మహాభారతము

## ద్రోణపర్వము

8 E0

# శ్రీమదాంధ్ర మహాభారతము

## ద్రోణపర్వము - ప్రథమాశ్వాసము

—o—o—o—

1. క. శ్రీ[1]సంశ్రయమంగళగౌ
రీసంగమవిభవపుణ్యరేఖాసంప
ద్భాసితవక్షోవామాం
గాసూత్రితచిత్రమహిమ హరిహరనాథా.

-: సంజయుఁడు యుద్ధభూమికిఁ బోయి మరలివచ్చి యందలి వృత్తాంతంబు ధృతరాష్ట్రునితోఁ జెప్పుట :-

సం. 7_1_5

2. వ. దేవా వైశంపాయనునకు జనమేజయుం డిట్లనియె.

3. క. మునిజనవల్లభ యివ్విధ
మున దేవవ్రతుఁడు శాంతిఁ బొందినక్రమ మె
ల్లను ధృతరాష్ట్రమహీశుఁడు
విని యెయ్యది యాచరించె [1]వినిపింపు తగన్.

4. వ. అని యడిగిన జనమేజయునకు వైశంపాయనుం డిట్లనియె.

---

1. 1. సంశ్రిత - జ. ట.

3. 1. వివరింపు - ల.

5. క. అనిమిషనదీతనూజుఁడు
[1]సనుటయు విని యవ్విభుండు సంజయుఁ బోవం
బనిచెను దనయునికడ[2]కు న
తని[3]విజయము కాంక్ష దనహృదయమున మొలవన్.

6. క. పనిచి కృతపడినగాంగే
యుని[1]దెస యుమ్మలిక నాతఁ [2]డుల్లము నానా
ఘనతరచింతాభర మొం
దినఁ గుందుచు నుండఁ గొన్నిదివసంబులకున్.

7. క. వ్యాసప్రసాదమహిమం
జేసి యుభయసైన్య[1]గతవిశేషజ్ఞుం డై
యాసంజయుఁ డొకనాఁటిని
శాసమ[2]యమునందుఁ గడువెసం జనుదెంచెన్.

8. వ. ఇట్లు శిబిరంబుననుండి సూతనందనుండు గరినగరంబునకు వచ్చి యంతఃపురంబున నున్న [1]ధృతరాష్ట్రు నుచితప్రకారంబునం గనిన నమ్మనుజవల్లభుండతనిం దనచేరువ నునిచికొని యాదరించి.

9. చ. అమరనదీతనూజు సమరావనిఁ గోల్పడి నాడుయోధవ
ర్గము మఱి యెవ్వరిం గొని పరాక్రమదుర్దమపాండుపుత్రసై
న్యమునకు మార్కొనం [1]దలఁచె [2]నక్కట కౌరవు లేమి నేసి రా
సమయమునఁ బలప్రచయ[4]సంఘటనం బెటు లయ్యె సంజయా.

---

5. 1. సనుట వినిన యవ్విభుండు – క, గ. వీ; చనిన పిదప నవ్విభుండు – ఊ. ఎ.
2. కాతనిరణజయకాంక్ష – ఎ. 3. విజయపుకాంక్ష – ఖ. ట. న. బ. వ.

6. 1. దెస నుమ్మలికము – వీ. ష. కొన్ని ప్రతులు. 2. డుల్లంబున దా – ఉ. ఊ. ఎ. ఏ. ఒ. గ. చ. ఠ. త. వ.

7. 1. గతి – వ. వీ; రణ – ఊ. ఎ. 2. యంబున గడున్ వెసం – కొన్ని ప్రతులు.

8. 1. ధృతరాష్ట్రుని సముచితప్రకారంబున – వీ; యాంబికేయు నుచిత – చ. వ. శ. ష.

9. 1. గడగె – ఆనం. ఔ. క. గ. ణ. న. ర. 2. నంతట – అ. 3. సంచరణం బెటు– ఝు. ళ.

10. క. అనిన విని సూతసుతుఁ డి
ట్లను నక్కురునాథుతోడ నవహితమతి వై
విను మంతయుఁ జెప్పెదఁ గ్రమ
మున [1]నీయడిగినతెఱంగు భూవర తెలియన్.

11. వ. దేవవ్రతుండు దేవభావంబునం బొందినయప్పుడు కురుపాండవు లతని[1]కడకు వచ్చుటయు నాసమయంబునఁ బుట్టినవిశేషంబులు నాఁడు నీ కెఱింగించితి శరతల్పగతుం డై నశాంతనవుండు [2]సెప్పినహితవచనంబు లాదరింపక రోష సంరక్తనయను లగుచు నతని వీడ్కొని యట్లు సనినకారవులు నాఁటివేకువ నికడనుండి యేను బోయి శిబిరంబు సొచ్చునవసరంబున.

12. మ. సమ[1]రోద్యోగము వీటికిం దెలుపునిస్సాణాదితూర్యంబు లొ
క్కమొగిన్ భ్రమోయఁగ వారణాదిచతురంగస్ఫారసన్నాహసం
గమనాటోపము మిక్కుటంబుగఁ గడంకఁ వీరనై పథ్వి
భ్రమలోలాకృతు లై రి మోముల వివర్ణత్వంబు సంధిల్లఁగన్.

13. వ. [1]ఇట్లు సన్నద్ధు లై వెడలి [2]యస మెడలినబలంబులం గూర్చుకొనుచుండి.

14. ఉ. అప్పుడు భీష్మలేమి హృదయంబుల నుమ్మలికంబు [1]గూరఁగా
నెప్పటిచందముల్ విడిచి యే ర్తెఱఁ దక్కినచూడ్కి లొండొరు
ల్నెప్పలమాటునం [2]బొలయ నీసుతు[3]పాలికి వచ్చురాజులం
దిప్పు డతండు రా వలవదే యని కర్ణుఁ దలంచి [4]రందఱున్.

15. వ. అట్టియెడ.

---

10. 1. నాయెఱిగిన తెరంగు – అ. వ. శ. ష.

11. 1. పాలికి – ఇ. ఖ. ఠ. వ. 2. చేసిన – వ. 3. రింపక నీ కొడుకులు రోష – డ.

12. 1. రోత్సాహము – ద. ప.

13. 1. ఇట్లు యుద్ధసన్నద్ధు లై – ప. వీ. 2. నయ మెడలిన – శ.

14. 1. దూరగా – జ. ట. బ. 2. బొరయ, బెరయ – అని పాఠములు. 3. వెంటను – హ. 4. రయ్యెడన్ – గ.

16. చ. పతిరహితాత్మ యైనసతి[1]భంగియు గోపకహీన [2]మైనగో
ప్రతతివిధంబు సస్యవిధురస్థితి యైనధరిత్రిచాడ్పు ను
ద్ధతహరిణూన్య మైనవసుధాధరకందర[3]భూమి [4]చందముఁ
మతి మనసేనఁ దోఁచె బుధమాన్యుఁడు భీష్ముఁడు [5]లేకయుండుటన్.

17. ఉ. అంగద నాథు మ్రింగినవృకావలి దఁ వెస [1]ముట్టికొన్నస
ర్వాంగములుం జలింప [2]వెగ డందుచు దిక్కులు సూచు చున్న సా
రంగియపోలె నుండెఁ గురురాజ భవత్సుతసేన భీష్మునా
జిం గబళించి పాండవులు జృంభితవిక్రమ[3]లీలఁ [4]బొల్చుటన్.

18. ఆ. కర్ణ కర్ణ [1]వచ్చి కావు మనాథుల
మైతి మనునెలుంగు [2]లగ్గలముగ
బలములోన నెల్లఁ గలయంగ వీతెంచె
నార్తి దెల్లముగ జనాధినాథ.

19. వ. [1]తదవసరంబున.

20. క. పిలువుఁడు దడయక కర్ణుని
బలవిక్రమశాలి యతఁడు పది[1]దివసములుం
గలనికి రాఁడు నదీసుతు
పలుకులకుం గనలి [2]సచివబంధుయుతముగన్.

---

16. 1. భావము-ఊ. ఎ. ఏ. ఓ. చ. జ. ట. బ. వ. 2. యైన-ల. శ. కొన్ని ప్రతులు. 3. కాననంబు నై - డ. 4. బోలుచున్ - వ. 5. లేని పిమ్మటన్ - ఓ. స; లేక యుండినన్ - ఐ. స; లేక యుండగన్ - గ. వ.

17. 1. జుట్టుకొన్న - గ. జ. ట. న; వెను చుట్టుకొన్న - వ; ముట్టుకొన్న - వీ. 2. బెగ డొందుచు - ఝు. ద. వ; వెసగుందుచు - ర వ. 3. కేలి దేలినన్ - ఊ. ఏ. 4. గెల్చినన్ - ల.

18. 1. కావు కావు మనాథుల - వ. 2. లార్తరవము - ఈ.

19. 1. తదవసరంబున - వెక్కు ప్రతులు; తదనంతరంబున - వా.

20. 1. దివసంబుల్ - కొన్ని ప్రతులు. 2. సబల, పుత్ర - అని పాఠములు.

21. వ. అని కౌరవులును దక్కటిజనపతులును దగుజనంబులును నతని నాసపడి పలుకుచుండి రాతనితెఱంగు దొల్లియు నీ వాకర్ణించి తది యెయ్యది యనిన.

22. చ. [1]అనఘ సరిత్సుతుండు దను నర్థరతుం డని పల్కినఁ మనం
బునఁ గడు నొచ్చి నీ వనికిఁ బోయిన [2]నద్దెస రాను నీజయం
బున వనవాసి నయ్యెద రిపుల్ నిను నోర్చిన వారి నోర్చెదఁ
ఘనభుజశక్తి నే ననియెఁ గాదె నృపుల్ విన [3]నమ్మహాత్ముతోన్.

23. వ. కావున నతం డంతకు మున్ను కయ్యంబునకుం దొలంగి యుండె నాఁ డట్లు మామనంబు లెల్ల నాసూతనందనుదెసకుం బాఱె ననిన విని యాంబికే యుండు సంజయున కిట్లనియె.

24. క. తను నిమ్మెయిఁ [1]దలఁచిన య
మ్మనుజేంద్రులఁ గౌరవులను మనమూఁకల న
య్యనిఁ గర్ణుఁడు గాచెనె తన
మనోరథము లెల్ల ఫలస[2]మ్రగతఁ బొందన్.

25. వ. అనవుడు నమ్మనుజపతికి నతం డిట్లనియె.

26. క. వననిధి [1]నడునీటఁ గలము
మునిఁగిన బెగ డందుచిత్తములు గలిగినత
జ్జనులక్రియ నున్న సేన[2]లు
గనుఁ గొన దీవిగతిఁ దోఁచెఁ గర్ణుం డంతన్.

---

22. 1. అనిమిషవాహినీతనయు డర్థ – ఉ. ఓ. శ; అనఘ నదీ సుతుండు – ఎ. ణ. ద. ప. ల. 2. నీదెస – ఇ. 3. నా హవోద్ధతన్ – ద. వ.

24. 1. గోరిన యమ్మను – అ చ వ; రావించిన మనుజేంద్రుల, రాదలచిన మనుజేంద్రుల డాసిన యమ్మను, పిలిచిన యమ్మను – అని పాఠములు. 2. మహిమం బొందన్ – గ.

26. 1. నడుమను మిక్కిలి మునిగిన – హ; నడుదెస గల మటు మునిగిన – వ. 2. లగను గొని దీవి – వ. శ. ష. ళ.

27. వ. ఇట్లు [1]పురంబు వెడలి యతండు కురుపతికడ కేతెంచి ప్రీతుం డగునతనిచేత నభినందితుం డై రాజలోకంబు నాలోకించి.

28. చ. దమమును సత్యముం దపము దానము శీలము నస్త్ర[1]వీర్య శౌ
ర్యములును భీష్మునంద కల వట్టిమహాత్ముఁడు పోర నిల్లై నిం
క మనకు నేటిబాహుబలగర్వము లెక్కఁడి సేన లక్కటా
సమసెనె కౌరవేశ్వరునిసంపద [2]యంచు విషణ్ణ[3]మూర్తి యై.

29. క. కన్నీ రొలుకఁగ వగచిన
నన్నర[1]పతు లెల్ల నేడ్చి [2]రా ర్తరవంబుల్
మిన్నంద నశ్రు[3]జలములు
విన్ననివద[4]నంబులందు వెల్లి గొనంగన్.

30. వ. అప్పుడు దన్నుం దాన యుపళమించుకొని యందఱెందముల యుమ్మలి కంబులు వాయ రాధేయుం డిట్లనియె.

31. క. మీ రెలఁ జూచుచుండఁగ
గౌరవ[1]నికురుంబమునకుఁ గన్నా కై యొ
ప్పారెడు భీష్ముఁడు వడియెను
మేరు వొఱగినట్టు [2]లసము మిగుల నరునకున్.

32. వ. నాతెఱంగు వినుండు.

33. క. కలఁగినసేనలఁ గాచెద
నిలిచెద నర్జునునికడఁక నెఱచెద బాహా

---

27. 1. శిబిరంబు - ఒ. ఓ. డ. త. ప. మ. వ. వీ. హ.

28. 1. శస్త్ర వీర్యములు - ఓ. ద. ప. వీ. స; శస్త్ర శౌర్యములు - ల. 2. లంచు విషణ్ణ - కొన్ని ప్రతులు; నంచు నుదగ్రమూర్తి యై - ఔ. 3. చిత్తు డై - ఈ. గ.

29. 1. వీరులెల్ల - డ. ద. ప. 2. రార్తిరవంబుల్ - బ. వ. 3. కణంబుల్ - వ. 4. నములయందు వెల్లి - అ. ఎ. ఏ. చ. శ. శర. ష.

31. 1. నికరంబునకును - కొన్ని ప్రతులు. 2. లుబ్ధ మిగుల నరుచేతన్ - ద. వ; లసము మీర నరునకున్ - ఈ.

బల మాభీష్మం డె ట్ల
గ్గలిక [1]మెఱసె నట్ల మీకుఁ గన్నులు దనియన్.

34. ఉ. ధర్మజభీమపార్థులను దమ్ములు నుద్భటసంగరక్రియా
[1]కర్మఠ లచ్యుతానుజునిగర్వము దుర్విషహంబు వారి మ
త్కార్ముకము క్తచండశరఖండితదేహులఁ జేసి యిత్తు నేఁ
బేర్మిగఁ గౌరవేంద్రున కభీష్టత రాజ్యరమావిలాసమున్.

35. క. కాదేని గాండివజ్యా
నాదము సురదుందుభిప్రణాదంబును నిఁ
ఖేదుఁడ నై [2]వించు నధిక
మోదంబున నిత్యసౌఖ్యముం గైకొందున్.

36. క. కౌరవులం గాచుచు రణ
శూరులఁ ఖాండవుల [1]నోర్చుచుం గీర్తికర
స్ఫారవిహారత భీష్మునిఁ
జేరం జనుకంచె [2]నొప్పు నెప్పం గలదే.

37. వ. అని పలికి తనసారథిం గనుంగొని.

38. సీ. మణిగణోజ్జ్వల మైన మనయరదంబున జవనాశ్వములఁ [1]బూన్పు చాపబాణ
ఖడ్గాదిసాధనోత్కర [2]మొడఁగూర్పము రత్నధ్వజం బెత్తు రశ్మి లడర
శంఖమృదంగనిస్వానాదితూర్యముల్ సంఘటింపుము రభసమున ననుడు
వాఁ డట్ల చేయ దుర్వారగరోద్ధతి నగ్నిప్రభం బగునారథంబు

తే. పటురయంబున నెక్కి భూపతికి మ్రొక్కి
యాతఁ డెల్లకౌరవులును నఖిలనృపులుఁ

---

33. 1. నెఱపె – కొన్ని ప్రతులు.

34. 1. కర్ములు నచ్యు – హ.

35. 1. నిష్ఖేదుఁడనై – ప. శ. 2. వించుంగడు – వ. వీ. శ. ష.

36. 1. నొంచుచుం – ఒ. న. బ. వ. 2. నొండు నెప్పంగలదే – ఓ. ఔ. ణ; నొప్ప నెప్పం గలదే – సం.

33. 1. బూన్చి – శ. ష. కొన్ని ప్రతులు. 2. మొనగూర్పము – కొన్ని ప్రతులు.

దన్నుఁ గొనియాడఁ గర్ణుఁ డుత్సాహలీల
నిజబలాభీలసుందరధ్వజము లొప్ప.

39. వ. నడచి నదీనందనుఁ డున్న యెడకుఁ జేరం బోయి [1]శోషించిన సముద్రంబు చందంబున విమానంబు విఱిగిపడినదివ్యుని తెఱంగున భూతలపతితుం డయిన పతంగు[2]భంగిని భగ్నపక్షం బైనమైనాకంబు మాడ్కిం బొలుచు నతనికడకుం బాదచారి యై యరిగి ఫల్గునునారాచనిచయంబునం బొదువంబడి యమునా [3]నదీహ్రదస్థితంబును మదనిమీలితాక్షంబును నై శోభిల్లు శుండాలంబు ననుకరించుచు వీర[4]శయనమహనీయుం డైన యమ్మహానుభావుని యడుగులపైఁ గన్నీరు [5]దొరఁగం బ్రణమిల్లి కేలు మొగిడ్చి వినయవినమిత [6]శరీరుం డై.

40. క. వచ్చితి రాధేయుఁడఁ గను
విచ్చి ననుం జూడు భరతవీరాగ్రణి నీ
సచ్చరి[1]తముఫలమే యి
ట్లిచ్చట నీ[2]యునికి ధాత నే మన [3]నేర్తున్.

41. ఆ. పావనంబు లయినపలుకులు నాచెవు
లార [1]నెమ్మి నన్ను నాదరింపు
మయ్య ధర్మనిత్య యంచితసత్య శం
తనుకుమార గాఢధైర్యసార.

42. ఉ. వేర్చినమూఁకఁ గూడ నడపింపఁగఁ గోల్తల సేయఁ దీవ్రబా
ణార్చుల మార్బలంబుల రయంబున నీఱుగఁ [1]గాల్వ నాజి నీ
నేర్చినభంగి నొండొకఁడు నేర్చునె పాండవబాహుసంపదల్
[2]వేర్చు నెలర్చు నింకఁ గురుబృందము లెల్లను దల్లడిల్లఁగన్.

---

39. 1. రోదించిన, రోషించిన – వ. 2. పగిదిని – వీ. శ. ష. కొన్ని ప్రతులు. 3. నదీ – కొన్ని ప్రతులలో లేదు. 4. శయ్యా – కొన్ని ప్రతులు. 5. దొరుగన్ – కొన్ని ప్రతులు. 6. శిరస్కుండై – గ. న. మ.

40. 1. తకుఫలమే – ద. వీ. శ. ష. 2. పడుట – పెక్కు ప్రతులు. 3. వచ్చున్ – చ.

41. 1. వినగ – వీ. శ. ష. కొన్ని ప్రతులు.

42. 1. జేయ–ఇ. ఖ. ర. ల. శ. 2. వేర్చి తలిర్చు – వ. వీ శ. ష; వేర్చి యెలర్చు – ల.

43. క. ఖరజిహ్వో[1]భీకరుఁ డగు
నరుఁ డనుశిఖి నిగడఁ జేసి నారాయణదు
ర్భరపవనుఁ డింక బంధుర
కురుసేనాకాననంబుక్రొ వ్వడఁగించున్.

44. మ. భరితాశాంతరపాంచజన్యరవ[1]దృప్యద్దేవద త్తధ్వని
స్ఫురణ వీనులు వ్రయ్యఁ గేతనకపి[1]స్ఫూర్జత్ర్పభం జూడ్కు లా
తురతం బొందఁగఁ జండగాండివసముద్భూతాస్త్రజాలంబు లె
వ్వరు సైరింతురు నీవు దక్క భుజగర్వస్ఫూర్తినిర్వాహకా.

45. ఆ. మెయి మెయిం బెనంగి [1]మెచ్చించి ముక్కంటి
చే వరంబు గొని విశిష్టదివ్య
[2]కర్మదీప్తుఁ డైనగాండీవి [3]నొరుఁ డాజిఁ
జెనయఁజాల కునికి సెప్పనేల.

46. క. అని పెక్కుమాట లాడిన
విని యాదరభరితనేత్రవిస్తారుం డై
యనిమిషనదీతనూజుఁడు
గనుఁగొనుటయు మఱియు మ్రొక్కి కర్ణుఁడు [1]వలికెన్.

47. ఉ. ఆనరు నే నొకండన విషానలదుస్సహదృష్టిభీషణం
బై నమహాభుజంగమము నద్భుతమంత్రనిర స్తదర్పముం
గా నొనరించు[1]నట్లు భుజగర్వ మడంచెద నస్త్రశస్త్రవి
ద్యానిపుణత్వసంపద నుదా త్త[2]గుణో త్తర నీవు పంపఁగన్.

---

43. 1. భీషణు డగు – వ. హ.

44. 1. శుంభద్దేవద త్త – ర. 2. స్ఫూర్తిప్రభన్ – వ. స. శ.

45. 1. మెప్పించి – ఈ. ఏ. ద. వీ. హ 2. కాండ – అ. 3. నెవ్వరు జెనయ – అ. చ. వ. శ. ష.

46. 1. పలుకున్ – కొన్ని ప్రతులు.

47. 1. భంగి – అ. చ. వ. 2. గుణో త్తము – చ. ల. గుణోన్నత – ఐ.

48. వ. అనిన గాంగేయుండు రాధేయున కి ట్లనియె.

49. మ. తగఁ బర్జన్యునిసొంపునఁ బ్రతుకు భూతవ్రాతముల్ వార్ధి సొ
చ్చి గరిష్ఠస్థితి నుండునేఱులును సంక్షీణంబు లై యుర్వి ని
ల్చి గుణాధిక్యముఁ బొందుబీజములుఁ బోలెం గౌరవుల్ విశ్రుతం
బగునీప్రోపును ప్రాపుఁ గాపుఁ గని సౌఖ్యం బొందు టొప్పుం గడున్.

50. చ. అరయఁగ బంధుకోటులకు నక్కఱునాథునియట్ల కావె నీ
వరిబలభేది జన్మమున నయ్యెడు చుట్టఱికంబుకంటె సు
స్థిరతర మైన [1]సంగడముచే నగుభాంధవ మెక్కు డంద్రు నా
నరపతి రాజ్యభారము మనంబు నీయదిగాఁ దలంపుమీ

51. వ. అంబష్ఠవిదేహపౌండ్రాదిదేశాధీశుల గెల్చి దుర్యోధనాధీనవర్తులం[1]గా నిర్వ
ర్తించిన నీకు [2]నిట్లు సెప్పవలయునే యండజంబులు పండినవృక్షంబు నుప
జీవించు చందంబున నిన్నుం జెంది బంధువులు సుహృజ్జనులు సుఖు లై
యుండువారు గాక నాకు నీవును సుయోధను నట్ల కావున మే
లాడెదఁ గౌరవుల నడిపికొని యమ్మహీవిభునకు విజయంబు గావింపుము
పొ మ్మని సమ్మదంబునం బలికిన సూతనందనుండు ప్రీతుం డై యద్దేవవ్రతు
చరణంబులు శిరంబు సోఁక వినతుం డై వీడ్కొని యరదం బెక్కి యరుగు
దెంచి భవదీయసైన్యంబు దైన్యంబు వాపి [3]యే పగ్గలించి కలయం
గనుంగొని.

52. క. నరపతి యలరఁగ రథకరి
తురగసుభటసముదయముల దోర్గర్వధురం
ధరలీల మెఱసి యతిబం
ధురములు గా సంఘటించె దురమునకుఁ దగన్.

53. వ. అట్టియెడ.

---

50. 1. సంగరము - అ. స. ళ. కొన్ని ప్రతులు; సంగమము - ల. కొన్ని ప్రతులు.

51. 1. గావించిన - కొన్ని ప్రతులు. 2. నింత - ఈ. 3. యేపు గలిగించి - ల. కొన్ని ప్రతులు.

54. క. అరుణాశ్వములు రుచిరరు
క్మరథంబుఁ బ్రదీప్తవేదికాధ్వజమును ను
ద్ధురగాతకలితసితఛా
సురబంధురకంటకంబు శోభిల్లంగన్.

55. క. మొగమునఁ గయ్యపు[1] వేడుక
చిగురొత్తనుదాత్తమూర్తిఁ జెలువొందు గురుం
దగురాజులుఁ గౌరవులును
బొగడి [2]రులివు మిగులఁ బ్రమదపూర్ణహృదయు లై.

56. తే. అపుడు నీయగ్రనందనుఁ [1]డల్లఁ దనదు
తేరు రాధేయునకదంబు సేరఁ బోవ
నిచ్చి మనమున సంతస మెసక మెసఁగ
నాదరంబున నిట్లను నతనితోడ.

57. క. నీవలన సనాథం బై
యీ వీ డెంతయును మెఱసె నిం కిట మనకుం
గావింప వలయు కార్యము
నీ వెఱిఁగింపంగవలయు నెయ్య మెలర్పన్.

58. క. అనిన నతం డిట్లను బహు
జనరక్షకు లై ననృపులు [1]సద్బుద్ధులు గా
వున నీవు [2]నెప్పఁగా నే
వినియెద నెయ్యది దలంపు వివరింపు తగన్.

59. ఉ. నావుఁడు గర్ణుతోడ నరనాయకుఁ డిట్లను సర్వయోధసం
భావితుఁ డైనశాంతనవుబాహులమాటున నస్మదీయసే
నావిభవంబు నెల్లఁ బరినాళ్లును నీమది కెక్క నాడుయో
ధావళిలోన నింకఁ బృతనాధిపుఁగాఁ గొన నెవ్వఁ [1]డర్హుఁడో.

---

55. 1. వేడ్కలు – వ. 2. రెలమి మిగుల – ఒ.

56. 1. డట్లు తనదు – జ. ఝ. ట. ద. బ. ల.

58. 1. సద్బంధులు – ర. హ. 2. నెప్పినను, నెప్పినది – అని పాఠములు.

59. 1. డొప్పునో – ఊ. ఏ.

-: ద్రోణాచార్యులకు సర్వసేనాధిపత్యంబు నిర్ణయించుట :-

సం. 7-5-8

60. క. సేనాపతిత్వమునకుం
బూని యొకఁడు నడపకున్నఁ బొడ వడఁగదె యా
సేన యనిఁ గర్ణధారవి
హీనం బగుకలము జలధి నెడలినభంగిన్.

61. వ. కావున [1]నొక్కరు [2]నిరూపింపు మనవుడు గాంధారేయునకు రాధేయుం డి ట్లనియె.

62. సీ. అధిప నీయోధులయందు సేనాపతిత్వమునకుఁ జాలని[1]వారుఁ గలరె యందఱు నయవిక్రమాదిగుణంబుల మాననీయు[2]ల యట్టు లైన నెల్ల వారి ముఖ్యులఁ జేయవచ్చునే [3]యొక్కరు గై కొన్న మత్సరగ్రస్తబుద్ధి నన్యులు విపరీతు లై కలంగక [4]యుండువాఁడు గావలయు నెవ్వరును ద్రోణుఁ

తే. [5]డనినఁ గా దన రాతండ యర్హుఁ డాధి
పత్యమునకు నాచార్యుండు బ్రాహ్మణుండు
వివిధరణకోవిదుఁడు వయోవృద్ధుఁ డధిక
బలుఁడు శూరుండు గట్టుము పట్ట [6]మతని.

63. వ. అనుటయుం గురురాజు దగురాజులం గూర్చుకొని గురుం డున్నయెడకుం జని సవినయంబుగా నతని కి ట్లనియె.

64. ఉ. ప్రాయముకల్మి నొక్కటన భవ్యధృతిన్ మహనీయశీలతన్
సాయకసంపదం బటుభుజావిభవంబునఁ గార్యతంత్రశి

---

61. 1. నొక్కరుని, నొక్కని - అని పాఠములు. 2. నిరూపింప వలయు ననవుడు - త. ల. వ.

62. 1. వాడు గలడె, వారు లేరు - అని పాఠములు. 2. లరయనై న - ఉ. ర. స. 3. యొక్కడు - ప. వి. 4. యుండవలయును గాన నెవ్వరును - చ. వ. 5. డన్న గాదన రాతండ - వి. శ. ప. వెక్కు ప్రతులు; డనిన గారన రాతండు - వా. 6. మధిప - ఱు.

[1]ఱాయుతబుద్ధి వృద్ధుఁడవు [2]గావె ధరాసురవర్య మున్ను గాం
గేయుఁడు మాకు [3]నెల్ల నెఱిఁగింపఁడె నీదుమహానుభావమున్.

65. వ. అని వెండియు.

66. క. కనువెలుఁగు నీవు గా నీ
వెనుక భవన్మతమ [1]యూఁది [2]వీరలు నేనుం
జనుదెంచెద మూఁటి [3]నెల
కొన వృషభముపజ్ఞ నడచుగోవుల [4]పగిదిన్.

67. ఆ. అనుచు నచట నున్న యవనీ[1]పతులఁ జూపి
మఱియు నిట్టు లనియె మనుజవిభుఁడు
దేవసేన నడపి దితిజుల గెలిచిన
షణ్ముఖుండు నీవు సరియ కారె.

68. వ. కావున.

69. తే. సర్వసేనాధిపత్యంబు నిర్వహింప
వలయు ననవుడు [1]నమ్మహీశ్వరులు నట్ల
చెప్పి గెలువుము నీ వని చెలఁగి యతనిఁ
బ్రస్తుతించి ప్రార్థించిరి భరతముఖ్య.

70. వ. మఱియు నమ్మహీశ్వరుండు.

---

64. 1. ఱాయతబుద్ధి – ఏ. ఐ. ఔ. ఘ. ట. ఠ. డ. ణ. త. ద. న. ర. శ. ష. హ. ఇచ్చట నఖండ యతిగా గ్రహింపవలెను. 2. గాక మహీసుర – పెక్కు ప్రతులు. 3. దొల్లి – ఖ. వ.

66. 1. యూని – ఊ. ఏ. 2. వీరులు నేనుం – ఖ. ద. ల. 3. నెలకొని – ఈ. చ. వ. 4. కరణిన్, భంగిన్ – అని పాఠములు.

67. 1. పతులు విన – వీ. ష; పతులు దాను – శ; ళులును దాను – జ. ద. ప. వ; పతుల జూచి – పెక్కు ప్రతులు.

69. 1. నమ్మహీవరులు నట్లు – కొన్ని ప్రతులు.

71. క. సేనాసముదయ[1]వర్తకుఁ
గా నిను నేఁ బడసినపుడ కౌంతేయులు నా
చే [2]నడఁగ రెట్లు భీష్మవి
హీనుల మగుమమ్మఁ గావు మెల్లవిధములన్.

72. వ. అని వేఁడి[1]కొనిన నయ్యందఱం గలయం గనుంగొని యాచార్యుఁ డి ట్లనియె.

73. ఉ. వేదములుం దదంగములు వింతలుగా నొక[1]కొన్ని నేర్తు ధై
ర్యాదిగుణంబు లెందుఁ గల వైనను నింతటివానిఁ గాఁగ న
శ్యాదరవృత్తి మీరు విజయాశ ననుం గొనియాటఁ జేసి [1]యాఁ
గా దన కియ్యకొంటిఁ దగఁ గౌరవనాథునికోర్కి దీర్పఁగన్.

74. శా. భవ్యం బైనబలాధిపత్యమునకుం బట్టంబు గట్టుండు న
న్నవ్యాకీర్ణగజాది యై మెఱయు సైన్యశ్రేణిఁ బాలించి కా
రవ్యోత్సాహముఁ [1]బెంచి మార్కొనినవీరవ్రాతముం ద్రుంచి నా
దివ్యాస్త్రం[2]బుల ముంచి పాండ[3]వులదీ[4]ప్తిఁ మాయఁ జేయించెదన్.

75. వ. అని పలికినం బ్రీతచేతస్కుం డయి నీతనూభవుండు గనకకలశంబులం బావన జలంబులు దెప్పించి [1]మంగళోపకరణశోభితంబు గావించి పుణ్యాహ[2]నాదం బులుం బరమాశీర్వాదంబులుఁ మాగధగీతంబులుఁ వందిజనస్తుతివ్రాతం బులుం జెలంగఁ బ్రభూతభూపతులుం దానును ద్రోణాచార్యునకు సేనాధి

---

71. 1. రథుకుగా – ఒ. ఔ. ల. వీ. శ. ష. ళ; భర్తనుగా – ఊ. ఎ. ఘ. ట. ణ. న. బ. వ. ళ. 2. నడ(ణ)గిరెట్లు – కొన్ని ప్రతులు; నడగుదు రిటు – ఏ. క. ఘ. ర. శ. ష.

72. 1. కొనుటయు – ఉ. ఠ.

73. 1. కొన్ని – వీ. శ. ష; కొంత – వా. కొన్ని ప్రతులు. 2. యే గాదన – కొన్ని ప్రతులు.

74. 1. బేర్చి – కొన్ని ప్రతులు. 2. లముంచి – వ. వీ. ప; లఁబంచి – వా. కొన్ని ప్రతులు; లనించి – ఎ. ఏ. ఔ. 3. వబలోద్రేకంబు మాయించెదన్ – వీ. శ. ష. స. ళ. 4. కీర్తిన్ – ఒ. చ. ల.

75. 1. మంగళవిహితోపకరణములు – కొన్ని ప్రతులు; 2. వాచనంబులు – ఊ. ఠ. ల.

పత్యాభిషేకపట్టబంధం [3]బొనర్చి వేర్చినం గని రథికవరు లార్చి నిజశంఖం బులు పూరించిన నఖిలసైన్యంబులందును భేరీమృదంగపణవాదితూర్య[4]నినా దంబులు [5]నిగిడి నింగి ముట్టె నిట్లు సకలచమూపతిత్వపదభాసితుం డై భారద్వాజుండు.

76. సీ. కౌరవసేనా[1]ముఖంబునఁ దిలక మై [2]యొప్పి రాధేయాదియోధవరులఁ
[3]గొని పాండురాజ[4]నందనులసైన్యములతోఁ దొడరి ధైర్యంబు
నద్భుతమహాస్త్ర
వీర్యంబు ననివార్యశౌర్యంబు దోర్బలౌదార్యంబు [5]మెఱయ నీతన
యువలని
[6]కూరిమి వెలయ నఖోహిణిపైఁ గొంతబల[7]మును దొర ల[8]నేకులను గూల్చి

తే. చామరచ్ఛత్ర కేతుభూషణతురంగ
దంతిరథపాతినర్మ యోధ[9]వ్రజంబు
తుని [10]యలిల [11]నించి కతిపయదినము లరులు
సురలు వినుతింప విహరించె ధరణినాథ.

77. క. అడవుల దవశిఖి దరికొను
వడువున ని ట్లరిబలం బవారణఁ బొడిగా
నడరి యతఁ డాఁపె ద్రుపదుని
కొడు [1]కార్వ నుభయజనములకుఁ వగ మిగులన్.

---

3. బాచరించి, గావించి – అని పాఠములు. 4. రవంబులు, రణనంబులు – అని పాఠములు 5. నిగుడి – కొన్ని ప్రతులు.

76. 1. ముఖమునకు, మొగమునకు – అని పాఠములు. 2. యొప్పె – కొన్ని ప్రతులు. 3. రంజిల్ల గని పాండురాజ సైన్యముతోడ దొడరి – ఈ. 4. నందన సైన్యముల తోడ – కొన్ని ప్రతులు. 5. వెలయ, నెరయ – అని పాఠములు. 6. గారము – వీ; కూడిమి నెరయ–ల. 7. ములనేకుల నిలను గూల్చి – ఊ. 8. లను గలన గూర్చి– ద. ప; లభూపతుల గూల్చి – న. 9. వ్రజముల – పెక్కు ప్రతులు. 10. యలుగ నొంచి (ద్రుంచి, సించి) – అని పాఠములు. 11. నిండగా నై దుదినము – శ. ష.

77. 1. కార్వగ నుభయ సేనకున్ వగ – ఓ. గ. ఘ. చ. ణ. వీ. శ. ష; కార్వగ నుభయ బలము గుందుచు బొగులన్–వ; కార్వగ నుభయ బలముకున్ వగ – కొన్ని ప్రతులు.

78. క. దుష్టమనస్కుం డగునా
ధృష్టద్యుమ్నుండు దక్క దేవా సుజనో
త్కృష్టుఁ డగు[1]గురునితెగుటకు
నిష్టాపముఁ బొందె భూతనికరము లెల్లన్.

79. వ. అనిన విని యాంబికేయుండు హృదయంబు [1]జల్లనఁ జెదర వదనంబు వెల్ల నయి మొగుడ నివ్వెఱఁ గంది కొండొక[2]ప్రొద్దు నిశ్చేష్టితుం డై యుండి గద్గద[3]వికలకంఠుం డగుచు సంజయుతో ని ట్లనియె.

-: ద్రోణాచార్యునిమరణంబు విని ధృతరాష్ట్రుండు పరితపించుట :-

సం. 7-8-1

80. సీ. అస్త్రశస్త్రంబుల నధికుండు పెరవరి భుజబలవిక్రమంబుల ఘనుండు
గురుఁ డట్టివానిఁ దేఁకువ [1]లేక [2]కదిసిరే [3]పాంచాలు రతనిచాపంబు దునిసె
నో తేరు విఱిగెనో సూతుండు వడియెనో [4]యేమఱి యలసత నెదిరి సరకు
[5]సేయని మఱి పాత్మఁ జెందెనో హీనాత్మఁ డై నధృష్టద్యుమ్నుఁ
డతనిఁ జంపె

తే. నట్లె యచ్చెరు విది దైవ మగ్గలంబు
పౌరుషముకంటె ద్రోణునిపాటు వినియు
[6]వేయిపటీయ లై పోవదు ఱాయి గాఁగ
నోపు నాగుండె యే మని యుమ్మలింతు.

81. వ. అని యడ లూని పొగిలి వెండియు.

---

78. 1. గురుండు తెగుట - అ. ఘ. డ. వ; గురుడు దెగుటకు - ఝ; గురుని బడుటకు - ఊ. ఏ; గురుని పాటుకు - ఐ.

79. 1. ఝల్లని - పెక్కు ప్రతులు. 2. ప్రొద్దు - పెక్కు ప్రతులు; నేపు - వా. వీ. శ. ష. 3. వికలుం డగుచు - ఎ. ఏ.

80. 1. నెడి - ఈ. 2. చంపిరే - ఉ. ఠ; కవిసిరే - కొన్ని ప్రతులు. 3. పాంచాలు డతని - కొన్ని ప్రతులు. 4. యేమర డలసత - ఖ. ణ. న. వ; యగ్గురు డలసత యడరి - హ. 5. సేయని మర పాత్మ - ఊ. ఏ. క. జ. ఝ. త. ద; సేయమి పరమాత్ము జెందెనో - ద. వ; 6. సేయమి - వా. వేయు - పెక్కు ప్రతులు.

82. తే. మేరు వొఅగుట యినుఁ డిలమీఁద బడుట
యబ్ధి యింకుట గాదె ధైర్యమునఁ బేర్చి
ప్రభ వెలింగి [1]గభీరత రాశి కెక్కి
యెందుఁ బొగ డొందునాచార్యుఁ [2]డిట్టు లగుట.

83. క. అతిలోకపరాక్రమనిధి
మతిసురగురు [1]మిగులుఁ గురుకుమారుఁడు దు
ర్మతు లగుమత్సుతులకుఁ గా
మృతుఁ డయ్యెఁ బరోపకారమృతి [2]యెప్పుఁ గదా.

84. తే. విల్లు వట్టెడు[1]వా రెల్ల వెరవు గఱచి
పోవ నెల వైనద్రోణుని[2]భుజము నిలువ
రించి పాంచాలనందనుఁ బంచి పార్థుఁ
డిట్లు [3]నేయించెఁ గా కొరుఁ డేల చాలు.

85. క. పాముఁ బొదివి పడఁ [1]దిగిచిన
చీమలగములట్లు ద్రోణుఁ జిక్కువటిచెఁ గా
కేమి బహుదేశసైన్యము
లే మనఁ గల దింక నూత యెవ్వరు మనకున్.

86. వ. [1]అని పలుమాట లాడి యొల్లంబోయి యాలోనన కొంత దెప్పిటి యంగం బులు వడంకుచుండ మఱియు నమ్మానవేశ్వరుండు సూతనందనున కిట్లనియె.

---

82. 1. యభీరుత వాసి కెక్కి – హ; గంభీరత – కొన్ని ప్రతులు. 2. డిట్లు దెగుట; డిట్లు బడుట – అని పాఠములు.

83. 1. మీరు గురుడు మహితాత్ముడు దుర్మ–ఱి. ఎ. ఏ ద. ప. 2. బొందె గదా–ణ.

84. 1. వారికి నెల్ల యొజ్జ ప్రోవ – ణ. 2. లావు – ఒ. క. ఖ. ఘ. డ. ర. వ. 3. సమయించె – ప. వీ. ళ.

85. 1. దించిన, దివిచిన, వైచిన – అని పాఠములు.

86. 1. అని పలికి వెల్లబోయి – ణ; అని పలుమారు మాటలాడి – ర.

87. తే. ప్రథమగిరిమీఁదఁ [1]దోఁతెంచుభానుఁ బోలి
ధర్మ్మపుత్రుండు దోఁచినఁ [2]దమము విరియు
నట్లు విరియక గురునకు నడ్డపడఁగ
వచ్చునే తమ్ము మెఱసి యెవ్వరికి నైన.

88. క. [1]సింధురము [2]మహోద్రేకమ
దాంధం బై వచ్చు[3]లీల నాచార్యునిపై
గంధవహసుతుఁడు [4]గవియ న
మంధరగతి నెవ్వఁ డాగు మనయోధులలోన్.

89. చ. ఉఱుముచు నెల్లెడం బిడుగు [1]లుగ్రగతిం బడ ఘోరమూర్తి యై
యటిమఱిఁ గప్పుదెంచువిలయాభ్రము చాడ్పున మౌర్వినాద మే
ర్తెఱఁ జెలఁగఁ వడిం [2]దొరఁగుదివ్యశరం[3]బులు ద్రోణు తేరిపై
బఱపుకిరీటి [4]మీధరణిపాలక యోధులచేత నిల్చునే.

90. క. ఎవ్వఁడు దెరలెనొ [1]తిరుగక
యెవ్వఁడు నిల్చెనొ కడంగి యెవ్వఁడు బిరు దై
[2]క్రొవ్వునఁ జచ్చెనొ కుంభజు
నెవ్వఁడు గావంగి[3]లేఁడ యెయ్యది [4]దుదియో.

91. ఆ. గురుఁడు వడినయపుడ కురుసైన్యములఁ గల
వారణాశ్వసుభటవర్గములను
బడియెఁ గాక యేల పడకుండు నాధర్మ
పుత్రభాగ్య మలఁతిఁ బోవు నెట్లు.

---

87. 1. నేతెంచు – వ. 2. దళము మెరసి – అ. ట. బ; దళము మీద – వ.

88. 1. బంధురగజము మహోగ్రమదాంధ – ణ. య. 2. మదోద్రేక – కొన్ని ప్రతులు.
3. నోజ – గ. ణ. ఛ. 4. గవియం బంధురగతి – వీ. స.

89. 1. లొక్క మొగిన్ – ఈ. 2 దొరుగు – కొన్ని ప్రతులు. 3. బుల తెప్ప ద్రోణుపై –
క. ర. 4. తా ధరణిపాలక యోధుల – హ.

90. 1. తరలక, విరుగక – అని పాఠములు. 2. క్రొవ్వడి – ఊ. ఏ. 3 లేద, లేడె –
అని పాఠములు. 4. తెరువో – ఝు.

92. చ. [1]నడిఁకెడువాఁడు గాఁడు గురునందనుఁ డక్కట తండ్రిచావు న
ప్పుడు మొగ తప్పి యొండు[2]గడఁ బోరుచు నుండెనొ యడ్డపాటు క
వ్వడికతనఁ ఫలింపమి నవారణ నాద్రుపదాత్మజుండు బె
ట్టడరి వధింపఁగా వికలుఁ డై [3]దురపిల్లుచుఁ జూచుచుండెనో.

93. ఆ. అని [1]సనవి [2]వనట [3]నలఁదురి
నిను [4]నెద్దియు నడుగ నాకు నీ వేమియుఁ జె
ప్పను వలవదు సంజయ మఱి
వినియెద మది గలఁగె ననుచు [5]వివశాత్మకుఁ డై.

94. వ. తనకొడు[1]కులగెలుపునెడ నాస[2]మాలుటం జేసి.

95. అ. [1]సొమ్మ వోయి పడిన సుదతు లాక్రందన
రవముతోడ సత్వరముగ నెత్తి
యాన్నపాలు సెజ్జయం దిడి మెలపున
శిశిరవిధులు సేయ సేద తేఱి.

96. వ. ఆసీనుం డై [1]యాతండు సూతసుతున కిట్లనియె నరనారాయణులు [2]రథి
సారథు లై నయారథం [3]బెందు సిద్ధమనోరథం బగుఁ గవలు గడిందిమగలు
సాత్యకి సత్యపరాక్రముండు పాంచాలోత్తముం డగు నుత్తమౌజుం డుదాత్త
బలుండు శిఖుపాలతనయుం డగు [4]ధృష్టకేతుండు ధీరుండు భీష్మపాతనహేతు
వయినశిఖండి [5]యఖండపరాక్రముండు సౌభద్రుండు రెండవరుద్రుండు

---

92. 1. నడకెడు – కొన్ని ప్రతులు. 2. దెస – ఊ. ఎ. 3. దురటిల్లుచు – కొన్ని ప్రతులు.

93. 1. పలికి, విసివి – అని పాఠములు. 2. పనవి – ఆ. గ. జ. వ. కొన్ని ప్రతులు. 3. వందురి – ఉ. ఘ. ఝ. ట. ఠ. వ. కొన్ని ప్రతులు. 4. నేమియు – కొన్ని ప్రతులు. 5. వికలాత్మకు డై – ఊ. ఎ. ఏ.

94. 1. కుల దెస గెలుపు నాస మాలుట – ద. స. హ. ళ. 2. మానుటం జేసి – పీ. శ. ష.

95. 1. సొమ్మసిల్లి – అ.

96. 1. వై చిత్రవీర్యుడు, విచిత్రవీర్య నందనుడు – అని పాఠములు. 2. రథిక సారథు లై న – పెక్కు ప్రతులు. 3. బెందున ప్రతిహతమనో – ఆ. గ. 4. దృష్ట కేతుండు – శ. ష. పెక్కు ప్రతులు. 5. యఖండవిక్రముండు – పెక్కు ప్రతులు.

యాదవశ్రేష్ఠుండగుచేకితానుండు మానధనుండు ద్రౌపదేయు లజేయులు గేకయు లేవురు వేవురపెట్టు యుయుత్సుండు బహుళమత్సరుండు ద్రోణ వధంబ పనిగాఁ బుట్టినధృష్టద్యుమ్నుండు భుజసారద్యుమ్నుండు ఘటో త్కచుండు ఘనఘోరమూర్తి కృష్ణాశ్రితం బైనవృష్ణికుమారలోకం బశోక మాన్యం బన మిగిలిన బిరుదుతనంబునం బేర్చినయది భీమగదాభీషణుం డైన భీమసేనుం డెవ్వరికి నలవిగాక యుండుఁ బాండవసేనం గావను గౌరవసైన్యంబు సమయింపను దాన చాలు నట్టిపరికరంబును గల దను కొలంది గాదు కార్యవివేకశౌర్యోద్రేకధుర్యుండు ధర్మదేవతకొడుకు ధార్మికత్వసత్యాది మహాగుణగరిష్ఠుండు యుధిష్ఠిరుం డతని గెలువ దేవ తలకు నళక్యంబు మఱియు నొక్కవిశేషంబు నెవ్వెద నాకర్ణింపుము.

97. మ. యదువంశంబున లోకరక్షణపరుం డై పుట్టి వ్రేపల్లె ను
న్మదబాల్యంబు నటించి కంసముఖనానాదైత్యులం ద్రుంచి బ
ల్లిదుఁ డాయింద్రుని పారిజాత మిలకుఁ లీలాగతిం దెచ్చి శి
ష్టదయాళుత్వము వూని యున్న హరి నిష్ఠం జెంది రప్పాండవుల్.

98. వ. కావున వారల గెలుచు టరిది యట్లుం గాక.

99. క. హరియాత్మ యర్జునున కా
హరి కర్జునుఁ డాత్మ హరియు నర్జునుఁడును నా
నిరువు రగుట క్రీడార్థం
బరయఁగ నది యొక్కవెలుఁగ యతులం బెందున్.

---

6. ఘనుండు - ఈ. వ 7. డష్టమూర్తి సమానుండు - గ. 8. కృష్ణా హూతం బైన - ఆ. ఐ. ఓ. మ. య. శ. కొన్ని ప్రతులు. లోకసామాన్యం బన - జ. ట. వీ. 9. మగల వేర్చిన - ఝు. వ. 10. సత్యాది - ఈ. క. గ. ర. వ.

97. 1. రేపల్లె - ఈ. ఉ. ఝు. ణ. ర. ల. వీ. 2. ఱచ్చట మూలము
"వైనతేయం సమారుహ్య ప్రాసయి ష్వామరావతీం
మహేంద్రభవనా ద్వీరః పారిజాత ముపానయత్"
ద్రోణ - 11 - 22 శ్లోకము. చిత్రశాలాప్రతి.
3. మెలమిన్ - ఒ.

99. 1. యాత్మ నర్జునుం డాహరి కర్జును డాత్మ - జ. ట. ప. 2. రనుట - వ. 3. బన ఘా - పెక్కు ప్రతులు.

100. క. ఆవెలుఁగు గనువెలుంగు గ
[1]దా వెలసినపుణ్యమూర్తి ధర్మసుతుం డే
లా వెఱచు రణమునకు నా
చే వచ్చెం గౌరవులకు జే కేమందున్.

101. వ. అని వెచ్చనూర్చి [1]యూర కుండి వెండియు.

102. చ. గురుఁడును భీష్ముఁడుం గలనఁ గూలుదు [1]రట్టె కిరీటి [2]కింక నె
వ్వ రెదురు కౌరవీయ మవశ్యము నయ్యెడు వార్త లేమిగా
బురపురఁ బొక్కుచుఁ వినఁగ బుద్ధిఁ దలంచెద నైన ద్రోణుసం
గరపరిపాటి యెల్ల వినఁగా వలతుఁ వివ[3]రించి చెప్పుమా.

103. తే. అనిన సంజయుఁ డి ట్లను నాంబికేయు
తోడ నేను దెల్లంబుగ ద్రోణుసమర
మెఱిఁగి వచ్చితిఁ జెప్పెద నెల్లఁ దెలియ
వినుము [1]దిర మయి మాటలు వేయు నేల.

-: ద్రోణుఁడు దుర్యోధనునకు ధర్మరాజుం బట్టి యిచ్చునట్లు వరం బిచ్చుట :-

సం. 7–11–1

104. వ. అట్లు సేనాధిపత్యంబు పూని కుంభసంభవుం[1]డు ముదిత[2]మనస్కుం డై
గారవంబునం గౌరవేంద్రునకు నరేంద్రులు విన ని ట్లనియె.

---

100. 1. శావల మై – ఈ.

101. 1. రిచ్చపడి వెండియు – ఎ; పొగిలి వెండియు – ఝు.

102. 1. రట్టి కిరీటి కింక – ఈ. ఉ ఊ. వీ. కొన్ని ప్రతులు. 2. కిన్క కెవ్వ రెదురు–ల. 3. రింపు సంజయా – ఇ.

103. 1. దీనపుమాటలు – వీ స; దీఱ వో మాటలు – స. ళ; ధీరత మాటలు – జ. ఝు. ట.ద. ప. వ; తిరముగ – కొన్ని ప్రతులు.

104. 1. డకుంఠింతమనస్కు డై – వ. 2. చేతస్కుం డై – ఊ. ఏ: మానసుం డై, హృదయుం డై – అని పాఠములు.

105. క. నను భీష్మునిపిదప బలం
బున కెల్లను ముఖ్యఁ జేసి పూజించితి వీ
వినుతాచరణఫలంబును
గనువాఁడవు వరము గోరు కౌరవనాథా.

106. వ. అనిన విని యతండు కర్ణదుశ్శాసనాదిసుహృజ్జనంబులతో నాలోచనంబు
నేసి సవినయంబుగా గురున కిట్లనియె.

107. క. వర మిచ్చెదేనిఁ గోరెదఁ
బరమహితము ధర్మపుత్రుఁ బ్రాణముతోడన్
దురమునఁ బట్టి భుజాభీ
కర కొని రావలయు మత్సకాశంబునకున్.

108. వ. అని కోరుటయు భారద్వాజుండు నీకొడుకువదనం బవలోకించి.

109. చ. అకట యజాతశత్రుఁ డనునప్పలు కిప్పుడు నిక్క మయ్యె వా
నికిఁ గురునాథ యిట్టు లతనిం దెగఁ జూచుట గోర కాజిఁ బ
ట్టికొనుట గోరి తివ్విధము డెప్పర మెంతయు నిత్తెఱంగుగో
రిక్కకిఁ గత మేమి పాండవుల గెల్చి ధరన్ సగ మీఁ దలంచితే.

110. వ. నీదునిశ్చయం బెట్టిది యతనిం బట్టి తెచ్చిన నేమి నేయం గలవాఁడ వని
యడిగిన నమ్మనుజవరుం డుప్పొంగి తనమనంబున నున్నకార్యం బాచార్యు
నకుం దక్కటిదొరలకుం దేటపడ నిట్లనియె.

---

105. 1. వెనుక - ఆ. 2. ధీవినుతాచరణంబు - స. ళ; నీవినుతా - అ. ఈ. ఊ. కొన్ని ప్రతులు. 3. మనమున గల కోరికె వేడ్క నొనర్చెద - ఓ. ఔ. 4. ముఫల మిడె, ములఫల మిల - అని పాఠములు. 5. వేడు - ఎ. ఝ.

106. 1. దుశ్శాసనులతో నాలోచించి - ఊ. ఎ. క.

107. 1. నీదు కాళల మొప్పన్ - ఎ.

109. 1. డన నందర కిప్పుడు - త. 2. తెల్లమయ్యె - ఊ. ఏ. డ. ర; 3. ట్టికొనగా - ఐ. ఖ. వ. 4. తవ్వరము - ఎ. వ. 5. మియ్యజూచితో - ఖ; మీదలంచితో - కొన్ని ప్రతులు.

110. 1. దక్కిన - ఖ. ఘ. ట. 2. దొరలకుం - పెక్కు ప్రతులు; వారికిం - వా.

111. సీ. ఆధర్మసూనుఁ గయ్యంబునఁ జంపినఁ గోపించి గాండీవి కురు[1]బలంబు
సమయించు మన మోపి సర్వపాండవులను జంపితిమేనిఁ బ్రచండచక్ర
ధారఁ గౌరవకోటితల లేటి రాజ్యంబు గోవిందుఁ డీకున్నె గొంతి కయినఁ
గాన యుధిష్ఠిరుఁ గాయంబు నొంపక తెచ్చి జూదం బాడు తెఱఁ గొనర్చి

తే. మగుడ నడవికి [2]ననిచినఁ దగిలి యతని
[3]తోడఁ దమ్ములుఁ బో నంతతోన యెల్ల
దొసఁగు [4]మాలు నప్రతిహతదోర్విభూతిఁ
బెద్దకాల మే [5]నేలుదుఁ బృథివి యెల్ల.

112. వ. అనిన విని కుటిలం బగునతని[1]యభిప్రాయంబునకు రోసి యస్త్రగురుం డవ్వ
రంబునకు నేమేనియు నెడవెట్టి యిచ్చువాఁడుగా నూహించి యొక్క
తెఱంగుఁ [2]గాంచి యన్నరనాథున కిట్లనియె.

113. చ. నరుఁ డెడ సొచ్చెనేని విను నా కది [1]దుష్కర మే నొకండనే
సురగణ మైన ద్రవేలఁ గొని [2]చూపఁగఁ [3]జాలరు వాఁడు లేనిచోఁ
దిర మయి పోర నిల్చిన యుధిష్ఠిరు ద్రౌపదిపుట్టినింటివే
వరు వెఱఁగంది చూడ నలవుం జలముం జెడఁ బట్టి తెచ్చెదన్.

114. తే. అనుడు బాలిశు లై నసీతనయు లెల్ల
ధర్మజుఁడు పట్టు[1]వడునకాఁ దలఁచి రపుడు
పాండుసుతులకు మొగమోడకుండ గురుని
ప్రతిన [2]యెల్లెడఁ జాటించె రాజరాజు.

---

111. 1. కులంబు – అ. ఔ. డ. ల. 2. ననిచిన – అ. ఊ. డ. ర. స. ళ. కొన్ని ప్రతులు; నె(గి)గచిన – ఇ. ఉ. ఒ. ఖ. గ. ల. ళ; నడిచిన – వా. 3. తోన దమ్ములు – పెక్కు ప్రతులు. 4. దీరు – ఆ. ద. ప. వ; మాలి యప్రతిహత – ఇ. ఏ. ఖ. వ. శ. ష. కొన్ని ప్రతులు; మాలి నప్రతిహత – కొన్ని ప్రతులు. 5. నేలెద – అ. ఉ. ఐ. చ. శ. ష.

112. 1. మనంబునకు – ఖ. గ. 2. విచారించి – జ.

113. 1. దుస్తర మే నొకండ – ఇ. 2 చూపను జాలరు – ఆ. ఒ. 3. జాలదు – ఊ. ఒ. ఓ. గ. ఘ. ఠ.

114. 1. వడియెకా దలచి – ఇ; వడుటకా దలచి – కొన్ని ప్రతులు. 2. జాటించె నిశ్శంక రాజరాజు – ఔ. ణ; జాటించె శంకించి(చె) రాజరాజు–ఆ. ఇ. ఈ. ఉ. ఊ. ఎ. ఏ – ఐ. ఖ. గ. చ. ఠ. బ.

115. వ. ఇట్లు శిబిరంబునను సేనాస్థానంబునను [1]గలయ నాఘోషణంబు సేయుం చినం జెలంగి సకలసై నికులును సింహానాదంబులు సేయ శంఖభేరీరవంబు లు[2]ల్లసిల్లం గౌరవసై న్యంబు [3]వొంగె నది యంతయుం గొంతేయాగ్ర జుండు దనచారుల[4]చేత విని యనుజులం గూర్చి వినిపించి విచ్చు నాలోకించి.

116. ఆ. గురునిప్రతిన [1]వించె వెరవున లావునఁ
జేసి దీని బొంకు సేయవలయు
నెఱుఁగు [2]నతఁడు నిన్ను నెడ వెట్టి పలికిన
వాఁడు గానఁ జెప్పవలసె నీకు.

117. క. నాయున్న [1]చోట నెప్పుడుఁ
జాయక కనుగలిగి నిలిచి భండనము దగం
జేయంగవలయు నక్కఱు
నాయకు [3]కోరికి ఫలంబునకు విముఖముగన్.

-: అర్జునుండు ధర్మరాజుతో ద్రోణునిప్రతిజ్ఞ కు వెఱవకుండునట్లు సెప్పుట :-
సం. 7_12_7

118. వ. అనుటయు నర్జునుం డతని కిట్లనియె.

119. క. గురుని [1]వధించుటయు భూ
వర నీ వని నొవ్వ నొండువలను సనుటయుం
బరికింప నొక్క[2]రూ పవి
దురితంబులు [3]వీనిఁ జేయుదునె [4]యే నెందున్.

---

115. 1. గలయ గోసనంబు - ఆ. ఈ. ఎ. డ. ర. వ. కొన్ని ప్రతులు. 2. సెలంగ - ఔ. 3. పొంగారె - కొన్ని ప్రతులు. 4. వలన - కొన్ని ప్రతులు.

116. 1. వింటి - ఇ. చ. 2. మతడు నిన్ను - పెక్కు ప్రతులు.

117. 1. చోనయప్పుడు - ఆ. ఈ. ఔ. ఖ. ప. 2. కోరిన ఫలంబునకు విఫలతగాన్ - వీ. శ. ష; కోరిన వరంబునకు విఫలముగాన్ - కొన్ని ప్రతులు; కోరిన ఫలంబునకు విఫలతగాన్ - స.

119. 1. వధియించుటయును - కొన్ని ప్రతులు. 2. రూ పివి - కొన్ని ప్రతులు. 3. వినియు జేయుదునె - ఉ. ఐ. ఔ. గ. జ. ట. ఠ. ద. 4. యే నెట్లున్ - పెక్కు ప్రతులు.

120. క. ఓణీనల్లభ వినుమే
ప్రాణముతో నుండ [1]నిన్నుఁ బట్టి[2]కొనఁగ నా
ద్రోణునక కాదు సగణ
స్థాణున కైనను వళంబె తలఁ కేమిటికిన్.

121. చ. అలవి యెఱుంగ కిమ్మెయి దురాశఁ దలంచిరి గాక ధార్తరా
ష్ట్రులు ద్రిజగంబులుం గొని పటుస్ఫురణం జనుదెంచి రేనియుఁ
బలవదరాతిపుంజమదభంజన నీ వని [1]భంగపడ్డ [2]నీ
యిల శకలంబు లై [3]చెడదె యింకదె వారిధి నింగి గూలదే.

122. ఆ. వారితలఁపు వొసఁగ [1]నేరదు పోరఁ బ
రాభవంబు మనకు రా దెఱుంగు
[2]కలన నద్దురాత్మకులచేత నాతలం
పిట్టు లున్నయది నరేంద్రముఖ్య.

123. వ. అని పలికిన విని యుధిష్ఠిరుండు సంతుష్టాంతరంగుం డై శంఖభేరీమృదంగాది
సంగరమంగళతూర్యస్వనంబులు నెలంగ సకలసైన్యసమేతంబుగా వెడలి
నడచి మొగంబున నెలమి నెలకొనం గ్రౌంచవ్యూహం [1]బమర్చె నం దగ్ర
భాగంబున.

124. మ. ధవళాశ్వంబులుఁ [1]బూని కేతనకపీంద్రస్ఫూర్తిమార్తాండమూ
ర్తి విడంబింపఁగఁ జక్రగాండివధరుల్ దేజోమయాకారవై

---

120. 1. మిమ్ము – ఇ. త. 2. కొన దరమా – ఒ.

121. 1. చిక్కుపడ్డ – ఓ. ద. వ. పట్టుబడ్డ – ఖ. గ. ఘ. జ. ఝ. ట. ణ. న. బ. 2. నియ్యల – కొన్ని ప్రతులు. 3. పడదె – ఊ. ఎ. క. ద.

122. 1. నేరమి బోర – ఒ. 2. కలన నద్దురాత్మకుల – శ. ష; కలుగ దద్దురాత్మకుల – వా. కొన్ని ప్రతులు; కలుగ దద్దురాత్మకులచేత నాపద వెరవ వలదు మనకు నృపవరేణ్య – మ (యతి చింత్యము.)

123. 1. బు సంఘటించునెడ నందగ్ర–ఇ. ఔ; బొనర్చి యందగ్ర – ఈ. బొనరెచ్చె నందగ్ర – ఉ. ఒ. ఠ. ణ. శ. ష.

124. 1. బూన కేతన – కొన్ని ప్రతులు.

భవ మారం దనపై వెలుంగ నతిదీప్తం బైనతే రొప్పె శా
త్రవ[2]సంఘంబు మనంబునఁ భయము [3]గూరం గాలచక్రాకృతిన్.

125. క. ఆరథముకెలన నుజ్జ్వల
ధీరోద్ధతరేఖ మెఱసె ధృష్టద్యుమ్నా
దారస్యందన ముద్ధత
సారథికముఁ జారు[1]రంగచటులాశ్వము నై.

126. వ. మఱియు వృకోదరాదిసోద[1]రులను నభిమన్యుప్రభృతికుమారులను బాంచాల పతిప్రముఖబాంధవులను ధృష్టకేతుముఖ్యదండనాయకులను దక్కునుం గల పరివారంబును దగ నయ్యెయెడల బలుపును బొలుపును గలుగ నిలిపి యుధిష్ఠిరుం డమ్మోహరంబునడుమ నుదాత్తసన్నాహంబునను గంభీరో త్సాహంబునను బొలిచి నిలిచె నంతకు మున్న యక్కడ.

127. క. మనవారును రణకౌతుక
జని[1]తోద్యమతీవ్రు లగుచు శకటవ్యూహం
బొనరించి[2]రి [3]యెప్పును బెం
పును దర్పము నుల్లసిల్ల భూవరముఖ్యా.

128. వ. అందు వలపట సింధురాజకళింగపతి[1]సంగతుం డయిన [2]వికర్ణుండును నతనికి బాసట యై చటులహాయబహుళం బగుబలంబులతో నక్కెలన సౌబలుండును [3]డాపటఁ గృతవర్మవివింశతిచిత్రసేనసమేతుం డై దుశ్శాసనుండును నతనికిఁ

---

2. సైన్యంబు మనంబు - జ. ద. ప. వ. 3. నం గ్రాలంగ చక్రాకృతిన్ - బ. వ; దూరన్ గాల - చ. వ.

125. 1. తురగసంళోభియు నై - ష. ళ; తురగసంళోభిత మై - ఔ; తురగ చటులత్వము నన్ - ల.

126. 1. రులు నభిమన్యు - పెక్కు ప్రతులు.

127. 1. తోద్ధతి తీవ్రు లగుచు - అ. గ. వ; తోద్యమదీప్తు లగుచు-హ; తోద్ధతి దీప్తు లగుచు - వ. 2. క్రొవ్వునుం బెంపును - ర. 3. యేపును - జ. ట. బ.

128. 1. సహితుం డయి, సమేతుం డై-అని పాఠములు. 2. కృపాచార్యుండును - ఔ. 3. డాపట - పెక్కు ప్రతులు.

బ్రాపై తత్పార్శ్వంబునఁ గాంభోజశకయవనమహీశ్వరులును నడుమం
ద్రిగర్తమద్రశిబిశూరసేనదేశాధీశపరివృతుండును గుంభసంభవపురస్సరుం
డును నై కరుభుండును నాముందట నంగజనపదచతురంగప్రధానసేనా
సముదీర్ణుం డై కర్ణుండును నిలిచిరి వెండియుం గల[4]వార లెడ నెడం బన్ని
రట్టియెడ.

129. తే. దర్పదుస్సహతేజు రాధాతనూజుఁ
దిలక మై సైన్యముఖమునఁ బొలుచువాని
సైనికులు సూచి కడుసంతసమున నేచి
యెలుఁగు లడరంగఁ దమలోన నిట్టు లనిరి.

130. మ. అని రాధేయుఁడు పాండునందనులఁబాహోళ క్తి మాయించు నీ
తని దేవావలి యైన మార్కొనునె దుర్దాంతుండు భీష్ముండు పో
రినయన్నాళ్లును బఱుపాతమున వారిం బట్టి [1]పాలార్చెఁ గా
క నిజం బల్గ నితండు ధీరు [3]లగు టింకం జెల్లునే వారికిన్.

131. వ. అని [1]యుబ్బుచుండి రివ్విధంబున సన్నాహంబు [2]సువిహితం బై నయనం
తరంబ.

132. చ. తగ మనసైన్య[1]మఁ గురుఁ డుదగ్రగతిఁ నడపింపఁ జొచ్చుడుఁ
గగనతలంబు నెత్తురు[2]లుఁ గండలు నెమ్మలు నొక్కయుమ్మడిఁ
[3]మొగిళులు లేకయుం గురిసె మొత్తము లై పెనుగ్రద్ద లాడె బె
ట్టుగ [4]పనిచెన్ శివారుతము డుల్లెఁ గడుఁ వడి నుల్క లెల్లెడన్.

133. తే. అమ్మహోత్పాతములకు భయంబు గొనక
కౌరవులు శంఖములు బ్రమోయ భేరు లులియ

---

4. వారలు గలయ నెడ నెడ – కొన్ని ప్రతులు.

130. 1. పల్లార్చె – ఊ. 2. లగు డింకన్ – అ. ఆ. ఎ. ఏ. ఒ. ఔ. ఖ. ర.

131. 1. యగ్గించుచుండిరి – ఈ. 2. సన్నిహితం బై న – అ. ఆ. గ. చ. ట. బ.

132. 1. మగ్గురుడు – ఐ. ఔ. 2. ను – పెక్కు ప్రతులు. 3. మొగుళులు – శ. ష. సూ. కొన్ని ప్రతులు; మొగులులు – శ. 4. గడుపీచె వాయుతతి – ఆ; గవిసెన్ – ఐ. ఓ. ఔ. జ. ర; నినిచెన్ – వ; విసరెన్ సమీరములు – ఝ. ద. బ.

నగ్గలిక సేన నడపించి రంత సమద
గమనమున వారి[1]సేనయుఁ గదియ నడచె.

134. వ. అప్పుడు.

135. క. నరుఁడును రాధేయుఁడు నొం
డొరువులతోఁ బెనఁగువేడ్క లుల్లంబులలో
గరువులు వాఱఁగ [1]నిలిచిరి
యిరుదెఱఁగుల [2]సై నికులకు నే[3]డ్తెఱ మిగులన్.

136. తే. ఱట్టు లొండొంటిఁ గదియంగ నెలమి నడచి
బలము లొక్కింతసేపు నిశ్చలతఁ [1]బొలిచె
[2]మవ్వ మెసఁగువనంబుల [3]మావు లెంత
[4]యైనఁ జెలు[5]వార [6]సొగసి యున్నట్ల పోలె.

137. క. తదనంతరంబ ద్రోణుం
డుదితార్కునిఁ గ్రేణిసేయు నుజ్జ్వలరథ మె
ల్ల[1]దిశలు వెలిఁగింపఁగ బె
ట్టిదముగ మును గవిసె మొన గడిమితోఁ గదియన్.

138. క. మనబలము [1]గదియుబలువిడిఁ
గనుఁగొని యర్జునుఁడు [2]దొలుతఁ గవియఁగఁ బేరు

---

133. 1. మొనయును - ఆ. ఇ. ఈ. ఉ. ఊ. ఎ. ఏ. ఐ. ఒ. ఔ. క. ఝు. డ. త. ద. ప. ర. ల. స. హ.

135. 1. బొలిచిరి - అ. ఆ. ఇ. ఈ. ఉ. ఊ. ఏ. ఓ. ఔ. క. ఖ. గ. ఘ. చ. త. బ. మ. య. ర. శ. ష. 2. వారు జూడ నేడ్తెర - హ. 3. నిగుడన్ - ఘ. శ. ష.

136. 1. బొందె - అ. బ. 2. మవ్వమగునుపవనముల - ఎ. 3. మాపులింత - ఒ. ఔ; మావులింత - పెక్కు ప్రతులు. 4. నలవుదళు కొత్త సొగసి యున్నట్లు - ఐ. 5. వేది సొగసి - అ. చ. శ. 6. నాగి యున్నట్లు - ఊ. ఎ.

137. 1. దెసలు - పెక్కు ప్రతులు.

138. 1. గవియ - పెక్కు ప్రతులు. 2. దొలుత గదలగ బేరు క్కున - ఇ. ఈ. ఎ. ఒ. వ. హా

బునఁ దాఁకె వారిసైన్యము
వినువీథి నమర్త్యగణము వేడుకఁ [3]జూడన్.

139. సీ. రథకరితురగోత్థ పృథివీపరాగంబు దెసల నాకసమున దీటుకొనఁగ
బాణాదిహేతిసంపాత[1]జాతము [లగుమంట లర్కాంశుల [2]మరలఁ ద్రోవ
[3]హస్తికపాలరథావయవములు భగ్నము లగురవము లుగ్రముగఁ జెలఁగ
వివిధ సేనాంగాంగవిదళనంబునఁ గ్రమ్మర క్తపూరములు ఘోరంబు గాఁగఁ

తే. గలయ బెరసినపాండవకౌరవప్ర
చండసైన్యద్వయంబు నుద్దండసమర
గతులు వెక్కస మొనరించె ఖచరసాధ్య
సిద్ధులకు నను[4]బోంట్లకుఁ జెప్ప నేల.

140. వ. ఇవ్విధంబునం దొడంగి చెల్లు సంకులసమరంబునం దనకనకరథం బరుణతురం
గంబుల చటులచిత్ర[1]సంచారంబులం గొఱవి ద్రిప్పిన తెఱంగున [2]నేదిక్కు
సూచినం దానయ్యె వెక్కురథంబు లనుబుద్ధి పాండవ పాంచాలయోధులకుఁ
బట్టునట్లుగా విహరించి వివిధ విశిఖ[1]నిచయంబులు నిగిడించుచుఁ గుంభసంభ
వుండు.

141. క. కూల్చుచు గజముల నెత్తుటఁ
దేల్చుచుఁ దురగముల వీఁకఁ [1]దేరులు మరలన్
వెల్చుచుఁ గాల్బలములఁ బొరి
మాల్చుచు [2]రౌద్రి[3]ముగ మారిమసఁగినభంగిన్.

---

3. బొగడన్ – ఇ. ఒ.

139. 1. జాలము లగు . కొన్ని ప్రతులు. 2. మగుడద్రోవ – ఇ. ఐ. 3. నస్థికపాల – కొన్ని ప్రతులు. 4. బోటికి – ఆ. ఇ. ఈ. ఉ. ఊ. ఎ. ఏ. ఐ. ఒ. ఔ. క. ఘ. చ. ఝ. ఠ. డ. త. ప.

140. 1. ప్రచారంబుల – ఒ. ఓ. 2. నెక్కడ – వెక్కు ప్రతులు. 3. నికాయంబులు – కొన్ని ప్రతులు.

141. 1. దెరలుచు – ఇ. ఊ. ఎ. ఏ. ఒ. వ. శ. ష. స. ళ; దేర్చుచు – శ. ర. 2. కుంభ జుడు మారి మసగిన – ద. ప. 3. మున – కొన్ని ప్రతులు.

142. వ. సంగరక్రీడ సలుపు నయ్యవసరంబున.

143. క. సాయవడు రథచయంబులు
సాయకవాతిఁ జెదరుఁ బ్రళయ జలధర పటుగ
ర్జాయతతర్జనలీలఁ బ
లాయిత మగు పాండ[1]సుతబలంబు నరేంద్రా.

144. క. పొదువుచు విచ్చుచు బలువిడి
నెదురుచుఁ బాఱుచును మఱి మహీభాగము గ్ర
క్కదలం గార్ముకవిద్యా
విదుఁ డగుగురుతోడఁ బోరె వివిధబలంబుల్.

-: ద్రోణుఁడు పాండవసైన్యంబుపై రేఁగి దివ్యాస్త్రంబులశక్తి నూవుట :-

పం. 7_13_1

145. వ. అట్టి యెడ నాచార్యుండసమానశౌర్యంబును [1]మాననీయదోస్సారంబును దివ్యాస్త్రప్రభావంబును జూపినం గొంతేయసైన్యంబునందు.

146. సీ. తఱుచుగాఁ దెగిపడ్డధవళచామరములు డిండీరములయొప్పుఁ బుండరీక
ములు మరాళంబులపొలుపును గరవాలములు మీనభంగియుఁ దలలు శిలల
చాడ్పును దేహముల్ శైవాలరేఖయు మాంసంబు పంకసమానతయును
దాల్ప భటాశ్వసూతంగాంగభగ్నరథముల తిట్టలు [1]పులినములు గాఁగఁ

తే. [2]ధీరవరకోటి ద్రెళ్ళిన వీరతతికి
సంభ్రమము పుట్ట సంశ్రితోత్సాహలీల
నబ్ధి భూతబేతాళంబు లోలలాడ
నిట్టలం బగు నెత్తురుటేరు వఱసె.

---

143. 1. సుతుల బలము - కొన్ని ప్రతులు.

145. 1. మహనీయ - అ. త.

146. 1. పులినములు - వెక్కు ప్రతులు; సైకతములు - వా. 2. ద్రెళ్ళె నపుడు ధర మీద దేవతతికి సంభ్రమము - అ. ణ. చ; వీరకోటీరరత్నముల్ వెలయ నిసుము చందము వహింప సంభృ - ఓ; వీరభటకోటి తద్గాహావితతి గాగ - గ. ట.

147. వ. అప్పుడు.

148. తే. గగనమధ్యంబునకు వచ్చి ఖరకరుండు
దేజి [1]చూడంగ [2]రాక యుద్దీప్తిఁ డగుచు
నెట్లు వెలుఁగొందు ద్రోణుండు నట్ల వెలుఁగు
చున్నఁ [3]గనుఁగొని ధర్మజుం డురవడించి.

149. వ. ధనంజయ ధృష్టద్యుమ్నుల నాలోకించి యమ్మహావీరు వారించుటకు నియోగించిన.

150. శా. చంచత్తుంగతురంగ[1]సత్వరగతి [2]స్ఫారిభవత్కేతనో
దంచద్దీప్తులు [3]ప్రజ్వరిల్ల నతిసాంద్రం బై [4]ఖరక్రేణికా
సంచారంబు నితాంతఘోరముగ నాచార్యుఁ వడిం దాఁకె న
ప్పాంచాలక్షితిపాలనందనుఁడు శుంభద్వీర్యసంరంభుఁ డై.

151. వ. తదనంతరంబ.

152. క. నరుఁ డగ్గలికం దఱుముచుఁ
బురికొలిపిన గండు మిగిలి భూరిబలంబుల్
గురునిఁ బొదివె [1]నప్పార్షతు
నరదమునకు మించి రభస మత్యుగ్రముగన్.

153. క. పొదువటయుం గనుఁగవఁ గెం
పొదవఁగ [1]మెయి వొంగి ద్రోణుఁ [2]డున్మదలీలం

---

148. 1. చూడను – ఇ. ఈ. కొన్ని ప్రతులు. 3. రాకయు దీప్తి డగుచు – ర; రాకయు దీర్ణ డగుచు – ఊ. ఎ. ఏ. ఝ; రాకప్రదీప్తి డగుచు – శ. 3 గని ధర్మజుడు వడి నురవణిం(డిం)చి – వ.

150. 1. సంగర – వ. 2. స్ఫాయల్లసత్కేత – వ. 3. నుల్లసిల్ల – ఉ. శ. 4. నర, రథ-అని పాఠములు. 5. నాథ – కొన్ని ప్రతులు.

152. 1. నప్పార్షదు నరదము – ఐ. ఒ. ఓ. గ. శ. ష.

153. 1. మై వొంగ – ఇ. ఉ. ఊ. ఎ. ఓ. ఖ. గ. ఘ. ట. శ. ణ. ద. ప. బ. 2. డున్మద లీలన్ – ర; డున్మత్తగతిన్ – పెక్కు ప్రతులు; డున్మత్తుగతిన్ – వా. వీ.

దదనీకములఁ [3]గలంచుచు
ముదకం డయ్యును గుమార[4]మూర్తిం బొలిచెన్.

154. క. వినుమప్పుడు[1]నిజభక్తుల
కనురూపము గాఁగ నిలిచి యద్దెస[2]పిరుల్
[3]వెనఁగిరి రథ్యంబులు నా
తనిసూతుని మేను శోణితం[4]బునఁ దోఁగన్.

155. క. [1]గురుఁ డలిగి వెలుచ నడరినఁ
గరిఘోటకభటనికాయకాయముల సమి
ద్ధరణి వొలిచె నరుణపయో
ధర[2]సంవృత మైనగగనతలము [3]చెలువునన్.

156. క. అప్పుడు ధృష్టద్యుమ్నుఁడు
నిప్పు లురులు[1]చూపు లడర నిశితాస్త్రములం
గప్పె గురునిఁ దత్సైన్యం
బొప్పరి తన బెట్టిదంపు[2]టురవడిఁ [3]దెరలన్.

157. క. ద్రోణుని శరములు నిలుపుచు
బాణవితతి సేనమీఁదఁ బరగించుచు గీ

---

3. గలంచెన్...మూర్తియ(యు)పోలెన్ - కొన్ని ప్రతులు; నలంచుచు - వ.
4. మూర్తి వెలింగెన్ - అ.

154. 1. నిజభక్తుల - ఐ; గురుభక్తుల - ఒ. ఓ. య. ర; కలభక్తుల - ఖ. గ. ఝ. ట. ణ. ఒ. వ. హ; కులభక్తుల - వా. 2. బిరుదుల్ - క. ర. 3. నినిచిరి నారాచము లాతని - ఈ. 4. బులు దొరగన్ - కొన్ని ప్రతులు.

155. 1. గురు డగ్గలిక న్నడరిన - గ. చ; గురు డగ్గలిక న్నెదిరిన - ట. 2. సంభృత మైన - ఆ. ఈ. ఉ. గ. ఝ. ణ. త. ప. బ. ర. శ. ష. 3. విధమునన్ - పెక్కు ప్రతులు; ను బోలెన్ - ఊ. ఏ. ఓ. త.

156. 1. చూడ్కు లడర - ఈ. ఊ. ఎ. ఏ. 2. టురువడి - పెక్కు ప్రతులు. 3. దర లన్ - ఆ.

ర్వాణనుతు లెసఁగ నతఁడ
ఖీణోద్ధతి [1]నట్లు సమరకేళి సలుపఁగన్.

158. క. ఏచినరథికవరులు ధను
రాచార్యునియురుగెలంకులందుఁ దటిమినం
జూచి వడి సవ్యసాచి శ
రాచితదేహులుగఁ జేసె నందఱఁ [1]గడిమిన్.

159. వ. ద్రోణుండు పదిబాణములు ద్రుపద[1]సూనుమేనం గీలించినం దూలక యతం
డతనిపై నిశితవిశిఖవర్షంబు గురిసె నయ్యురువురశరనికరంబు లంబరంబు
[2]గప్పె నట్టియెడఁ బాండవాగ్రజపురోగములగుదొరలు గడంగి కుంభసంభవు
దెసకుం దటిమిన మనవలనిఘనయోధవరులు వారిం దలపడి రందు శకుని
సహాదేవుం దాఁకి.

160. మ. తురగవ్రాతము నొంచి కేతువు వెసం ద్రుంపంగ నాతండు క్రో
ధ[1]రయం బుగ్రము గాక యుండియును గాంధారేశు వీతధ్వజుఁ
విరథుఁ విస్ఫురితాస్త్రఘట్టితునిఁ గావింపఁ గదాభీలమూ
ర్తి రథం బుద్ధతి [2]డిగ్గ పాటీ యతఁ డుర్విం గూల్చెఁ దశ్వారథిన్.

161. క. సహాదేవుండును గద గొని
మహి [1]కెరఁగినయప్పు డొప్పె మనుజేశ్వర య
మ్మహితసుభటయుగము శిఖర
సహితమహాశై ల[2]యుగ్మసదృశాకృతి యైె.

162. క. వింశతిశరముల నేసె వి
వింశతి ననిఁజుఁ డతండు వీఁక నగుచుఁ ద

---

157. 1. నిట్లు – వెక్కు ప్రతులు.

158. 1. బెలుచన్ – ఈ.

159. 1. సుతు – ఘ. డ. ణ. ద. న. ప. వీ. 2. నంబర్వె – ట. ఠ.

160. 1. రయంబు – వెక్కు ప్రతులు; రసంబు – జ. వా. వీ. ష. 2. డిగ్గి చేరి(వచ్చి, సాగి) – అని పాఠములు.

161. 1.కినురికి – ఖ. గ. ఝు. 2. యుగళ సదృశ – వెక్కు ప్రతులు.

క్రౌంచధనుర్దండము రెం
డంశములుగ నేసె వెడఁదయమ్మునఁ బెలుచన్.

163. సీ. మనబల మార్చినఁ గినిసి భీముఁడు గద నతనియశ్వంబుల నవనిఁ గూల్చె
భూరిశ్రవుఁడు పొలుపారి ధృష్టద్యుమ్నుఁ గప్పె నస్త్రముల శిఖండి యేచి
యాతని నిలునిలు మని తాఁకి శరవృష్టిఁ బొదివె పిశాచముల్ వూనుతేరు
లెక్కి కప్పారెడు [1]నెలువుచర్మపుఁ గత్తళములతో ఖరనిస్వనములు సెలఁగ

తే. నసురవల్లభు లగు[2]నలంబుసఘటోత్క
చులు సమృద్ధతిఁ దొడరి మాయలు వొనర్చి
వేర్చి యొండొరు నొంచుచు బెనఁగి పెనఁగి
తెల్లముగఁ [3]జూడఁ జూడ నదృశ్య లైరి.

164. వ. అయ్యవసరంబున.

165. సీ. ఉత్త్రదేవుండు లక్ష్మణుతోడ సమరంబు సేసె నుగ్రంబుగఁ జేకితానుఁ
[1]డనువిందుఁ దలపడి యద్భుతగతిఁ బోరె శల్యుండు నవ్వుచు శరచయమున
నకులు నొంచినఁ గేతనము నాతపత్రంబు వెసఁ ద్రుంచి [2]యాతని
విరథుఁ జేసి
శంఖంబు పూరించె శారద్వతునిమీఁద ధృష్టకేతుఁడు సప్తతీవ్రదీప్త

తే. విశిఖములు నింప నతఁ డస్త్రవృష్టి [3]పెల్లు
గురిసె సాత్యకికృతవర్మ యురము నార
సముల నొప్పించి డెబ్బదిసాయకంబు
లేయ డెబ్బది[4]యేడమ్మ లేసె నతఁడు.

166. క. సేనాపతి యగుద్రుపద
క్ష్మానాథతనూభవుఁడు సుశర్మనిమర్మ

---

163. 1. నెలుగు చర్మపు - వీ. శ. ష. పెక్కు ప్రతులు. 2. నలంబస - పెక్కు ప్రతులు. 3. నెల్లజూడ - ర.

165. 1. డాచార్య్య సుతుతోడ - గ. చ. జ. ట. 2. యత డుబ్బి - ఆ. ఇ. ఉ. ఊ. ఎ. ఏ. ఏ. క. ఝు. ఠ. డ. న. ప. ర. వ. 3. పెలుచ గురిసె-ఝు. స. 4. యేనమ్మ్ము - కొన్ని ప్రతులు.

స్థానంబు నొంచె నాతఁ డ
దీనుం డై యతని జత్రుదేశం బేసెన్.

167. చ. బలమును దాను మత్స్యనరపాలుఁడు గర్ణునిఁ దాఁకి రెండుసే
నలు వినుతింప [1]నుద్భటరణం బొనరించినఁ [2]గంటికేవఁ గెం
పొలయఁగ నీతనూభవుల కుబ్బుగఁ ద్రద్రథ[3]దంతిఘోటకం
బుల నుఱుమాడె నారథికపుంగవుఁ డంబరచారు లార్వఁగన్.

168. క. వేడుకమై దలపడి పో
రాడిరి ద్రుపదభగదత్తు లస్త్రబలము శా
ర్యాడంబరమును నెలుఁగులుఁ
జూడను [1]వినఁ జిత్రములుగ శుంభద్భంగిన్.

169. సీ. పౌరవుం డభిమన్యు [1]బలువిడిఁ దాఁకి బాణాసారమున [2]ముంప నతఁడు గినిసి
యతని ధనుఃకేతనాతపత్రంబులు ద్రుంచి [3]యేనింటఁ దత్తురగములను
సారథి నొప్పించి శరము లేడిట స్రుక్కఁ జేసి దర్పంబున శిరము ద్రుంచు
టకు [4]భల్ల మరిఁ బోయుటయుఁ గృతవర్మ రెండమ్ముల విల్లు
నయ్యమ్ము దునిమెఁ

తే. బలుకయును వాలుఁ గొని నరుపట్టి గవిసి
పౌరవునిరథ్యముల నేలపాలు సేసి
[5]యుటికి [6]సూతునిఁ బడఁ దన్ని యురగవిభునిఁ
బట్టు[7]గరుడునిక్రియఁ దలపట్టి కొనియె.

---

167. 1. నద్భుత – అ. ఆ. ఇ. ఐ. ఓ. ఖ. గ. చ. జ. ణ. త. వ. వీ. శ. ష. 2. చూచి కంటికెం – ఓ. 3. సూత ఘోటక – అ. ఆ. ఔ. చ. డ. వీ. శ. ష. స. శ; పంక్తి ఘోటక – వ.

168. 1. విన విచిత్రమైన శుంభద్భంగిన్ – హ.

169. 1. పైకి లంఘించి బాణా – న. 2. గప్ప – ఇ. న. 3. యేడింట – అ. ఇ. ఝ. ద. వ. 4. భల్ల – పెక్కు ప్రతులు; శర – వా. వీ. శ. ష. 5. యురక సూతుని – ఇ. ఈ. ఖ. ద. న. వ. 6. సారథి – చ. వ. శ. ష. 7. గరుడని – కొన్ని ప్రతులు.

170. వ. ఆలోనసై ంధవుండు[1] సంభ్రమంబున శాతకృపాణ[2]చర్మంబులు గొని రథంబు డిగ్గ న టొకి రయంబున [3]నెయిది యదల్చినం గని జనకద్వేషి యగునతని [4]వలనిరోషం బగ్గలింప నా పురందరపౌత్రుండు పౌరవుని విడిచి యద్దెసకు లంఘించి కవిసె నప్పుడు.

171. తే. వికట[1]విస్ఫురదసిచర్మనివిధచిత్ర
గతులు చూపఱయెడఁద కద్భుత [2]మొనర్ప
నార్జునియు సింధురాజుఁ బఱాభిరామ
సింహశార్దూలగతి విలసిల్లి రధిప.

172. వ. అట్టియెడ.

173. క. అటిముటి ద్రవేసినఁ బలకం
గఱచినసై ంధవునియలుఁగు గని నరపతుఁ డే
ద్రెఱ మఱిసిన నది రూపటి
[1]పఱుగుటయును వెస నతఁడు వెనుకకు విఱిగెన్.

174. క. విఱిగినచో నిలువక [1]వెఱ
నుటికెం దనరథము మీఁది కోడితి పోపో
పిటికి యని పలికి నుఱుముగ
నటికెం దత్సేన కార్థనందనుఁడు వడిన్.

175. క. తెరలిన సై ంధవుఁ గని నృప
వరు[1]లుపలువు రొక్కఁ జెట్ట వాసనిసుతు సై

---

170. 1. డు ससంభ్రమంబున - కొన్ని ప్రతులు; డుసన్నద్ధనిశాత - హా. 2. వర్మంబులు - అ. ఊ. ఏ. వ. హా. 3. నెగిరి - హా; గదిసి - ఊ. ఏ.; నెదిరి - ఆ. జ. ట. ణ; నంటి - ద. వ. 4. వలన - పెక్కు ప్రతులు.

171. 1. నిష్ఠురతర చర్మ - ఎ. ఐ. 2. యొనర్ప - పెక్కు ప్రతులు; ముసేయ - వా.

173. 1. విరిగె నతడు నిలువలేక వెనుకకు నరిగెన్ (బరచెన్, జరిగెన్) - అని పాఠములు.

174. 1. వెస నురికెన్ - కొన్ని ప్రతులు.

175. 1. లందరు నొక్క (మొగిని) పెట్ట - అని పాఠములు.

మరవడిఁ దటిమిరి మ్రగ్గే
శ్వరుఁడు గదిసి [2]దీప్తశక్తి వైచెం బెలుచన్.

176. క. ఉరగాంగన [1]నలిఁ బట్టెడు
గరుడునిక్రియ శక్తి [2]నిట్టి క్రమ్మఱి వైచెన్
నరసుతుఁడు శల్యసూతునిఁ
బొరిపోవఁగ నార్చెఁ బాండుపుత్రబలంబుల్.

177. వ. అయ్యవసరంబున విరాటుండును ద్రుపదుండును ధృష్టకేతుండును యుధిష్ఠిరుండ ను సాత్యకియును గేకయులును భీమసేనుండును ధృష్టద్యుమ్నుండును శిఖండియుం గవలును ద్రౌపదేయులును సౌభద్రుం బొగడునెలుంగులు సింహానాదంబులు నింగిమిట్ట నతనికి నుల్లాసంబును నీకొడుకులకు రోసంబును జనియింప నతనిం బరివేష్టించిన తద్విజయంబు సైరింపక కూడుకొని నీకొడుకు లతనిపైఁ బటుశరంబులు గురియ నక్కుమారసంతతికి సంతసంబుగా శల్యుండ గద గొని యభిమన్యున కభిముఖుం డై [1]కవిసె ననిన నీ ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె.

178. తే. ఎక్కచెక్కటి పెనఁగిన నింతవట్టు
పెనఁచి వలు [1]నిట్టు లేచునే పృథివి నింక
జనము లీకురుపాండవసంగరంబు
సెప్పికొండ్రు [2]మనంబు లచ్చెరువు నొంద.

179. క. [1]అని సొంపు వినియు నాకుం
దనివి సనదు శల్యపార్థతనయులసమరం
బునతెఱఁగు సెప్పు మేర్పడ
ననవుడు సూతసుతుఁ డిట్టు లనుఁ బతితోడన్.

---

2. తీవ్రశక్తి – వ; సప్తశక్తి – వ.

176. 1. వడి – వ. 2. చమరి – శ.

177. 1. నడచె నని – ఙా. వీ. శ. ష.

178. 1. వీనులకు నింపు సెనిచె నింక; వీనులిట్లించు ననఘ యింక – అని పాఠములు.
2. మనంబులు చెవులు నిండ – వ.

179. 1. అని చెప్ప వినియు – ణ. త. ప. వ; అనిశంబు వినియు – ట.

## –: భీమసేనశల్యుల గదాయుద్ధము :–

పం. 7–14–4

180. ఉ. అమ్మెయి సూతుఁ డిల్గుటయు నగ్గలికఁ గద వుచ్చికొంచు రౌ
ద్రమ్మున వచ్చుశల్యుఁ గని తానును జండ[1]గదావిలాసనో
గ్రమ్మగ లీల మార్కొనియె రమ్మిట రమ్మనుచుఁ సమస్తసై
న్యమ్ములుఁ బిచ్చలింపఁగ సురాధిపపౌత్రుఁడు దీప్తగాత్రుఁ డై.

181. ఉ. అంతకు భీమసేనుఁడు రయం బెసఁగం [1]గద నెద్దిసట్టి య
త్యంత[2]బలంబు మైఁ బిఱిఁది కాతనిఁ ద్రోచి కనద్గదాపరి
[3]భ్రాంతి వెలుంగ నిల్చినఁ దిరం బయి శల్యుఁ డుదాత్తరేఖఁ గా
లాంతకదీప్తమూర్తి యగునాతనిఁ దాఁకె [4]బలంబు లార్వఁగన్.

182. వ. అట్టియెడ.

183. క. ఇతనికి నితండ యితనికి
నిత[1]డ యెదురుఁ గాక యెరుల కీయిరువురయు[2]
ద్ధతి కెదుర వశమే యను వా
క్కతియును దూర్యస్వనములు గడుఁ [3]బెల్లెసఁగెన్.

184. వ. ఇట్లు దలపడి శల్యసమీరనందనులు మండలప్రచారంబులను విచిత్రగదా
[1]ప్రసారణంబులను మెఱయుచు.

---

180. 1. గదానుశాసనోగ్రమ్మగ – హ.

181. 1. దగ చేయిపట్టి – అ. ఆ. చ. ల; సుతు నెద్దిపట్టి – ఈ. హ; దగ (వెస) నేగు దెంచి– ఉ. ఠ. వ. 2. బలంబు – కొన్ని ప్రతులు; రయంబు – వా. కొన్ని ప్రతులు. 3. భ్రాంతి – ఎ. ఔ. చ. త. ద. ల. వ; క్రాంతి – హ. 4. సురల్ నుతింపగన్ – ప.

183. 1. డేసరి కాని యన్యు లీయిరువుర – ఖ. వ. 2. నుద్ధతి నెదుర – శ. ష. పెక్కు ప్రతులు. 3. బెల్లెగసెన్ – ఊ. ఏ. ఐ. వ. హ.

184. 1. ప్రహరణంబులను – ఒ. గ. వ. వీ. శ. ష. స.

185. మ. గద లన్యోన్యసమాగతిఁ [1]మిడుఁగుఱుల్ [2]గ్రక్కంగ [3]సారించుచుం
గదియం [4]బాయఁగ వ్రేటు దప్పనుపులంగా [5]నేర్పు లంగంబులం
దొదవఁ ఘోర[6]పరస్పరప్రహతు లత్యుగ్రంబుగా [7]నెత్తురుల్
నెదరింపం బదశబ్దహుంకృతులు దిక్సీమంబులఁ [8]దాఁటఁగన్.

186. క. పోరెడునప్పుడు లావును
వీరోద్రేకంబుఁ జలము వెరవును సరి యై
మారుతియు మద్రపతియు ను
దారగతుల మెఱసి రమరతతి వినుతింపన్.

187. వ. ఇట్లు పెద్దయుం బ్రొద్దు పెనంగి.

188. క. అటిమిటి నొండొరు వ్రేసిన
నెఱకులు [1]దాఁకుటయు నొచ్చి నేల కొఱగె బి
ట్టటి యాసుభట[2]ద్వితయము
వెఱచఱచి బలద్వయంబు వెగ[3]డందంగన్.

189. వ. అయ్యవసరంబున.

190. క. కృత[1]వర్ముఁడు మద్రమహీ
పతి గ్రక్కున గ్రుచ్చియె త్తి పాయంగొని యు
ద్ధతి[2]వాయఁ జనియె మారుత
సుతుఁ [3]డాలోఁ దెలిసి లేచి శోభిల్లెఁ గడున్.

---

185. 1. మిణుగురుల్ – కొన్ని ప్రతులు. 2. గ్రమ్మంగ – ఊ. ఏ. క. 3. వారించుచున్, దా మెచ్చుచున్ – అని పాఠములు. 4. బాయుచు – ఆ. ఏ. క. ద. స. ళ; బారుచు – ఇ. ఎ. ఝు. డ. ర; బోయిన – స. ళ. 5. నుబ్బుగాత్రంబులన్ – హ. 6. పరం పరాప్రహతు – త. 7. రక్తములో – వీ. ళ. ష. కొన్ని ప్రతులు. 8. పర్వగన్, గప్పగన్ – అని పాఠములు.

188. 1. నాటుటయు – వ. 2. ద్వయమును – న. 3. డొందంగన్ – కొన్ని ప్రతులు.

190. 1. వర్మయు – కొన్ని ప్రతులు. 2. మాయ జనియె – కొన్ని ప్రతులు; తోడ జనియె – ఆ. జ. ట త. వ; తొలగ జనియె – ఓ. ఖ. 3. డంత దేరి – ఊ. ఎ.

191 క. గద సారించుచు [1]జయమునఁ
బొదలు నతనిఁ జూచి నీదుపుత్రులు గోపం
బొదవ [2]నడరి రుద్భట[3]గతి
మదవత్కరిచటులరథసమాజంబులతోన్.

192. వ. [1]ఇట్లడరి వివిధాస్త్రశస్త్రంబు [2]లేయుచుం బొదివిన.

193. మ. కవలుం దానును నేచి [1]యద్ధురగతిం గౌంతేయముఖ్యుండు వి
రవరానీకము [2]వీఁకఁ గూడికొని సంరంభంబు [3]శోభిల్లఁ గౌ
రవసంఘంబుఁ గలంచినఁ [3]బొగిగె దర్పం బేది నీసేన [4]య
ద్భవితానంబు మహాసమీరణనిరస్తం బైన చందంబునన్.

194. వ. అంత నపరాహ్ణం బయ్యె నప్పుడు శంఖభేరీమృదంగాదితూర్యస్వనంబులు
సెలంగ సింహనాదంబులం బేర్చిన పాండవసేనంజూచి వృషసేనుండు రోషా
వేశభీషణుం డై మార్కొని మార్గణనికరంబులు నిగిడించిన.

195. మ. కరిగాత్రంబుల ఘోట[1]కాంగకములం గప్పెఁ గవిద్భూమి య
చ్చెరు వై యుండఁగ రథ్యసూతరథికశ్రేణీవపుఃఖండముల్
దొరఁగెం దుత్తుము రయ్యెఁ గాల్బలము లస్తోకప్రవాహంబు లై
పరగెఁ రక్తనదుల్ [2]పిశాచకుల మంథఃకేలిలోలంబుగన్.

196. తే. కర్ణనందనుఁ డిట్లత్యుదీర్ణభంగిఁ
గౌండురాజుతనూజులబలము నెల్లఁ

---

191. 1. రయమున - కొన్ని ప్రతులు. 2. నడచి - ఊ. ఎ. ఏ. ఘ. 3. హరి మద - పెక్కు ప్రతులు; హయ - వ.

192. 1. ఇట్లు దరిమి - య. 2. లు గురియుచు - పెక్కు ప్రతులు.

193. 1. యుద్ధతగతిన్ - కొన్ని ప్రతులు. 2. నొక్కపెట్టరణ(కడు)సంరంభ - అ. చ. ట. ణ; తోడ గూడికొని - ఓ. ఖ. గ. వ. 3. విరిసె - ద. న. వ. శ. ష. 4. యభ్ర వితానంబు - శ. ష. పెక్కు ప్రతులు (యతి తప్పినది).

195. 1. కాంగములనున్ - శ. ష. కొన్ని ప్రతులు. 2. పిశాచిచయ - య, పిశాచచయ - కొన్ని ప్రతులు.

గనుపుగొట్టంగఁ [1]జొచ్చినఁ గినిసి నకులు
నాత్మజుండు శతానీకుఁ డతనిఁ దాఁకి.

197. క. వాలమ్ములు [1]పది మేనం
గీలించిన నాతఁ డతనికేతనము ధరం
గూలిచి చాపముఁ ద్రుంచిన
నాలోనన ద్రౌపదేయు లందఱుఁ బెలుచన్.

198. వ. తోడంబుట్టువునకుం దలకడచి విధళిఖంబుల వృషసేనుం గప్పిన నశ్వత్థామ ప్రముఖం బై [1]కదిసి కౌరవానీకంబు శతానీకునిం దత్సోదరుల ననేక క్రూరాస్త్రనిచ[2]యావృతులం జేసినం గని కౌంతేయాగ్రజుండు గడంగి కేకయమాత్స్యపాంచాలప్రభృతిబలంబులతో నురవడించిన సురాసురసంగ్రామ సదృశసమరం బయ్యె నందు భీమకర్ణకృపద్రోణద్రౌణిధృష్టద్యుమ్న విరాటులు ప్రతాపదీపితు లై మార్తాండుండు సప్తమూర్తులు చాల్చి ధరణి విహరించినట్లు [3]వెలింగిరి కొండొక సేపునకుఁ బాండవసేనాసాగరసంరంభంబు [4]సహింపఁజాలక మనమొన దెరలి మరలినం జూచి యాచార్యుండు గోపాటోపంబును బటునిక్రమంబును నావేశింప నీసైనికుల నిలునిలు మని యదల్చి తూణీరంబు బిగియించి గుణంబు సారించి సారథితో ని ట్లనియె.

199. సీ. చలమేది కౌరవసైన్యముల్ వాఱెడు ధర్మనందననియుద్దండపృత్తిఁ
గంచె యీతనిఁ దాఁకి గర్వంబు మాన్పక నిలిచిన నిమ్మోఁక నిలుచునెట్లు
ధర్మజభీమసాత్యకిమాత్స్యపాంచాల తత్తనూజులు నాకుఁ దరమె క్రీడి
చాపంబు వెఱవు నాచూపిన యదిగాదె విను మట్లు గాకయుఁ దనువు దాఁచు

తే. సమయమే యిది సంభృతోత్సాహలీల
జయముఁ గీర్తియుఁ గోరి యస్ఖలితభంగిఁ

---

198. 1. దొడగిన – ఇ. ట. ద.

197. 1. వడి – కొన్ని ప్రతులు.

198. 1. కవిసి – పెక్కు ప్రతులు. 2. యని పీడితులం జేసిన – కొన్ని ప్రతులు. 3. వెలు గొందిరి – మ. 4. సైరింప జాలక – పెక్కు ప్రతులు.

దేరు [1]నడుపుము చేఁతులతీఁట వోవ
నడరి రథికజనంబు [2]వేఁటాడవలయు.

-: ద్రోణాచార్యులు ధర్మరాజుతో యుద్ధంబు సేయుట :-
సం. 7-15-19

200. చ. అన విని మేను వెంచి రయ మారఁగ సూతుఁడు దేరు వోవ ని
చ్చినఁ గని వారిసైన్యములు చెచ్చెర ధర్మజు మించి త్రోవఁ బే
ర్చినభుజసంపదం [1]గడఁగి సింధురలీలఁ దెరల్చి తాఁకె న
మ్మనుజవిభుఁ గురుండు పటుమార్గణ[2]సంపిహితాంబరంబుగన్.

201. క. తాఁకినఁ బొగడం దగియెడు
వీఁకం బతి ద్రోణు ఘాణవృతుఁ జేయ నతం
డాఁకగొనక యతనిధనువు
ద్రేఁకనిభల్లమునఁ ద్రుంచి వెస డగ్గటియెన్.

202. వ. [1]ఇట్లుద్ధతుం డై యగ్గురుండు పొంగినజలనిధియుం బోలెం గవిసిన ధర్మనం
దను చక్రరక్షకుం డగుసుకుమారుండు చెలియలికట్ట [2]తెఱంగున నిలువ
రించి నిశితశరం బతని యురంబున నాఁటించిన నప్పాంచాలవరుం బ్రళం
సించు నెలుంగులు సెలంగఁ ఘాండవబలంబులు పేర్చి యార్చిన.

203. క. పెనుగాలిఁ బెఱుగు కార్చి
చ్చునుబోలెం [1]బొదలి గురుఁడు సుకుమారునిఁగాం
చనపుంఖశరజ్వాలా
వని[2]పాతితుఁ జేసి తటిమి విభు[3]నిం గదిసెన్.

---

199. 1. గడుపుము - ఔ. య. 2. చెండాడ వలయు - జ.

200. 1. సమదసింధుర - ఖ. య. ల; ప్రమద సింధుర - వీ. శ. ష. పెక్కు ప్రతులు.
2. సంభరితాంబరంబుగన్ - అ. ఆ. గ. జ. వ.

202. 1. ఇట్లుద్ధురుం డై - ఈ. త. హ; ఇట్లుద్ధండుం డై - ఊ. ఏ. 2. చందంబున - పెక్కు ప్రతులు; బోలి నిలువరించిన - ర.

203. 1. పెరిగి - ఉ. ఖ; బొదివి - ఇ. ఐ. ఒ. శ. 2. హతుని - ఎ. హ. 3. నొప్పిం
చెన్ - ఆ. ఈ; డగ్గరియెన్ - ప.

204. వ. అప్పుడు పాండవయోధు లొండొరుల [1]మీటి యుధిష్ఠిరుముందటికి వచ్చి యాచార్యుం బొదివిన నతండు నలిరేఁగి.

205. సీ. నకులుని నైదుసాయకముల[1]స్రుక్కించి సహదేవు నేడింట సాధుఁ జేసి
నవవిశిఖముల మాత్స్యవరేణ్యు నడఁగించి యేనింట సాత్యకియేపు మాపి
ద్రౌపదేయుల [2]శరత్రయము[3]లఁ గలఁచి వింశతిను త్తమౌజుని చలము [4]మాన్పి
పంద్రెండుపంద్రెండు పటు[5]మార్గణంబులఁ బాండవాగ్రజుని శిఖండి నొంచి

తే. మటియు మార్కొన్నరథికుల మదము [6]సెఱచి
మెఱుఁగుఁదూపు లా ధర్మజు [7]మీఁద నిగుడ
నడర [8]నటిమి యుగంధరుఁ డడ్డపడిన
నవ్వి యవ్విభుఁ దెగటార్చె నారసమున.

206. వ. అట్టియెడఁ గేకయపతులును బాంచాలనాథుండును దదీయజ్ఞాతు లగుసింహసేనవ్యాఘ్రదత్తులు లోనైన యోధు లనేకు లాచార్యుం బొదివి శౌర్యసాహసవీర్యంబులు నెఱపి రందు సింహసేనుండును [1]వ్యాఘ్రదత్తుండును నానా స్త్రంబుల నొప్పించిన నాధనుర్ధర[2]గురుండు.

207. తే. కన్నుఁగవఁ గెంపు గదురంగఁ గౌరవులకు
[1]దిత్త మలరంగ [2]నావ్యాఘ్రదత్త సింహ
సేన మస్తకములు రెండు శితశరములఁ
గుండలంబులతో నేలఁ గూల నేసి.

---

204. 1. మిగిలి – ద.

205. 1. నొప్పించి – ఇ. ఈ. ఎ. ఔ. క. – కొన్ని ప్రతులు. 2. నిషు త్రయమున – వ. శి. న – కొన్ని ప్రతులు; గీలించి వింశతి – ఉ. జ. ట. ర. హ. 4. మాన్పి – ఎ. ఏ. ఓ. ర. హ. 5. నారసంబుల – ణ. 6. లణచి – హ. 7. మీఁద – వీ. శ. ష. స – పెక్కు ప్రతులు; మేన – వా. 8. తరిమి – అ. ఆ. ఇ. ఈ. – కొన్ని ప్రతులు; నడుమ – ఊ. ఎ. ఏ. ర. శ.

206. 1. వ్యాఘ్రదంతుండును – ఒ. ఓ. ఔ. ఖ. ఝ. 2. వరుండు – కొన్ని ప్రతులు.

207. 1. సంతసంబుగ – అ. ఆ. ఇ. ఉ. ర. పెక్కు ప్రతులు. 2. ఇచ్చట కొన్ని ప్రతులు 'వ్యాఘ్రదంత' అను పాఠమును గ్రహించుటచే యతి సమన్వయమైనది. చుటి కొన్ని ప్రతులలో పూర్వపు లేఖనసంప్రదాయమునుబట్టి పూర్వానుస్వారము తరువాత వచ్చు నకారమును ద్విత్వముగా గైకొని "సంత్తసమున" అన్నట్లు పాఠము గ్రహించి 'దత్త' శబ్దముతో ప్రాస యతిని పాటించినట్లు తోచును.

V.R. NARLA MEMORIAL LIBRARY V.R.NARLA D.P.R.I Acc. No

208. క. తక్కటి రథికుల [1]నెల్లను
జిక్కువడం జేసి పురుషసింహుండు మదం
బెక్కి యుధిష్ఠిరుఁ బొదివెడు
నెక్కుడు [2]తమకమునఁ గదిసె నేడ్తెఱ మెఱయన్.

209. వ. అయ్యవసరంబున నాసైన్యంబుల జనంబులు.

210. క. అదె పట్టు వడియె ధర్మజుఁ
డదయుం డగుద్రోణుచేత నక్కట నేఁ డు
న్మదుఁ డై సుయోధనుఁడు [1]దం
డ్రి దలిర్పఁగ నేఁగు గరపురికిఁ [2]గొని యెలమిన్.

211. వ. అనుచు సంభ్ర[1]మాకులచిత్తు లగుచు నున్నంత.

212. మ. ధరణీభాగము గ్రక్కునం గదల రథ్యా[1]వాతచంచ[1]ద్గతి
స్ఫురణం బొప్పఁగ బాణజాలము నభంబుం గప్ప నత్యంతని
ష్ఠురసంతర్జనఘోషభీషణమహాటోపంబు [2]దిగ్దంతు లా
తురతం బొందఁగఁ [3]జేరవచ్చి వడిఁ బార్థుం డగ్గురుం దాఁకినన్.

213. వ. కౌరవయోధవరు లొక్కపెట్ట భార్యాద్వాజునకు బాసట యై ససైన్యంబుగా సవ్యసాచిం బొదివిన నవ్వీరుండు ఘోరాకారుం డయి గాండీవచండనిస్వనంబు లొండొండ నిగుడ నిశితసాయకపరంపరలు [1]గురిసి కపా[2]లోపలంబును మేదోమాంసపంకంబును నస్థిచూర్ణ[3]సికతంబును నగు శోణితనదీ[4]ప్రవాహంబు

---

208. 1. నేకుల - గ. చ. ణ. బ. 2. మదమునను - క. ఝ. డ. ర.

210. 1. కోర్కి దలిర్పగ - హ. 2. మోదముతోన్ - ణ.

211. 1. మాకులిత - ఆ- ఇ. ఈ. ఝ; మాయత్త - ద. వ.

212. 1. ద్రధస్ఫురణంబు - క. జ. 2. దిగ్భృత్తు లా - పెక్కు ప్రతులు. 3. జేరవచ్చి - చ. జ. ఠ. ణ; జేయవచ్చి - వా. కొన్ని ప్రతులు.

213. 1. గురియించి - ఈ; నిగుడించి - ఇ. 2. లకమఠంబును - ఆ. 3. సైకతంబును - ర. వ. వీ. శ. ష. హ. కొన్ని ప్రతులు. 4. ప్రవాహంబు - కొన్ని ప్రతులు.

రంబును బఱపె నంత గభస్తిమంతుం [5]డస్తశైలాంతరితుం డయినఁ బార్థుబాణాంధకారంబునకుఁ దోడు సంధ్యా[6]సంతమసంబు గవిసినం గురునైనికులకుఁ దమవారలు నెదిరివార లని నిరూపింప నశక్యం బగుటయు ద్రోణదుర్యోధనులు [7]సమరంబు సాలించి వాహనులఁ దివియించినం దిరం బై ధనంజయుండును జయతూర్యస్వనంబులును బాంచాలకేకయాది బంధుమిత్ర ప్రశంసావచనంబులును వీనులం బొలయఁ దనబలంబుల మరల్చి ధర్మనందనుం గొలిచి చనియె [8]నిత్తెఱంగున రెండుసేనలు దమతమ విడిదలల కరిగి యథోచిత వ్యాపారంబుల నుండి నాఁటిరాత్రి సనిన మఱునాఁడు.

214. క. రేపకడ [1]యుభయబలము
లేపును నెలమియును నెసకమెఁసగ వెడలి యా
టోపంబున రణసన్నా
హోపక్రమలీల మెఱయ నుజ్జ్వలభంగిన్.

215. వ. ఉన్నసమయంబున లజ్జావిషాదంబులు మొగంబునం దోఁప ద్రోణుండు దుర్యోధనున కిట్లనియె.

216. చ. నరవర మన్న చెప్పితి రణంబున నర్జు[1]నుఁ డొద్దనున్న నె
వ్వరికిని ధర్మసూనుఁ బొదువంగ నశక్య మొకండు పార్థును
ద్ధురుఁ డయి నేల వాపికొని దోర్బల మొప్పఁగఁ బోవఁ జాలినఁ
వెరవునఁ బట్టెదం బరులు వేవురు మార్కొనినం గలంచెవన్.

---

5. గిరిమస్తకాంతరితుం డైన – ఆ. ఖ. ప. వ. 6. సంతమసంబు – అ. ఆ. శ. వెక్కు ప్రతులు; సమయంబు – వా. 7. దురంబు సాలించి – ఆ. ఇ. ఈ. ఎ. ల. కొన్ని ప్రతులు; దివిపించిన – క. ఘ. ఝు. డ. ర; దివియం బంచిన – ఉ. శ. ల; హ; దివియ నియమించిన – ఇ. ఈ. ఐ. 8. నిట్లు సేనలు రెండును – వెక్కు ప్రతులు.

214. 1. నుభయ – వీ. శ. ష.

216. 1. ను తోడనున్న – ఊ; ను డుండె నేని – గ.

## -: ద్రోణాచార్యుల రెండవనాటి యుద్ధము :-

సం. 7_16_3

217. ఆ. నరుఁడు లేనిచోట ననుఁ గని వెన్నిచ్చి
పాఱకున్నఁ బట్టు[1]వడియెఁ గాఁగఁ
దలఁపు ధర్మపుత్రు ధరణీశ పాఱుట
గలిగెనేని [2]నంతకంచె మేలు.

218. వ. అనిన విని సుశర్మ్మ దుర్యోధనున కిట్లనియె.

219. క. అనరుఁ డెప్పుడు మము నవ
మా[1]నించుచు [2]ననికిఁ జేసి మనుజేశ్వర కో
పానలము సంతతము మా
మానసములఁ [3]బొదువ నతని మార్కొను కడఁకన్.

220. వ. [1]తమకించుచుందుము నీకు బాస యిచ్చి పెద్దకాలం బయ్యె నేఁడు రణభూమి యందు నర్జునుం డొండెఁ ద్రిగర్తు లొండెం గావలయు నే మతనిఁ బెద్ద కయ్యంబులోనం బాపికొని పోవుట నీచిత్తంబునకు వచ్చున కాదె యనవుడు నతనితమ్ములు [2]సత్యవ్రతుండును సత్యకర్మ్ముండు[3]ను సత్యనర్మ్ముండును నిబ్భం గిన పలికిరి వారల[4]పక్షం బైనరథిక[5]వర్గంబు నిత్తెఱంగున నియ్యకొని యుల్లసిల్లె నిమ్మెయిం ద్రిగర్తులు పదివేవురు దొరలు గడంగినం గని [6]తుండి కేరళమాళవ[7]శిలింధ్రమగధమచ్ఛిల్లికాది దేశాధీశులును బంధుమిత్ర సహి తంబుగా నివ్విధంబునవారితోడివా రై పంతంబులు వలికి యుబ్బునం బొంగి రిట్లప్పరుసున నగణ్యరథికో త్తము లుత్సహించి కృతస్నాను లై యగ్నులం బూజించి తత్సన్నిధి సర్వయోధులు నాకర్ణింప నందఱు నిట్లనిరి.

---

217. 1. వడియు, వడుట, వడును గాక - అని పాఠములు. 2. యంతకంచె - పెక్కు తాళపత్ర ప్రతులు.

219. 1. నింపు చునికి - అ. ఎ. ఐ. శ. ష. కొన్ని ప్రతులు. 2. మనికి జేసి - ల. 3. బొదువు - ఆ. ఇ. ఈ. ఉ. శ. కొన్ని ప్రతులు.

220. 1. తమకింపుచుండుదుము - అ. ఆ. ఇ. ఈ. కొన్ని ప్రతులు; తలకించు - ర. 2. సత్యరథుండును - శ. ష. పెక్కు ప్రతులు. 3. ను సత్యసేనుండును - కొన్ని ప్రతులు. 4. వర్గం బైన - పెక్కు ప్రతులు. 5. ముఖ్యులు - పెక్కు ప్రతులు. 6. తుండీర-ఇ; తుండి - వీ. శ. ష. కొన్ని ప్రతులు. 7. పుళింద, కళింగ - అని పాఠములు.

221. సీ. అర్జునుఁ [1]జంపుదు మతని కోడితిమేని గోవధంబును [2]వనితావధంబు
బ్రహ్మవధంబును [3]బరదారగమనంబు బ్రహ్మస్వాపహరణంబుఁ బరధనాప
హరణంబు గురుజనత్యాగంబు శరణాగతారక్షణము [4]నన్యతాభిరతియు
మద్యపానము [5]నర్థిమానవవై ముఖ్యమును గృహ[6]దాహంబు జనుల [7]నెట్టి
ఆ. గతులఁ బుచ్చు నట్టిగతులు వాటిలు నక్క
రీటికోలుతలకు నోట లేక
[8]దురము సేసి తగినతుది గన్నపుణ్యాత్మ
కలితగతుల మేలు గలుగుమాకు.

222. వ. అని [1]సంశాపంబులు పలికి సంశప్తకు లనేకరథికముఖ్యులు బహుళచతురంగ
బల పరివృతు లై కురురాజు సంతసిల్ల నుల్లాసంబునం జనిరి గురుండును
గరుడవ్యూహంబు సమకట్టి దానికిఁ జంచు వై తాను నిలిచె దుర్యోధనుం
డును దమ్ములుం దలయును గృపకృతవర్మలు గన్నులును [2]సింహాభీర
శూరసేనకేకయప్రముఖులు మెడయును బాహ్లికభూరిశ్రవస్సోమదత్తశల
శల్యులు వలపలిపక్కయు నశ్వత్థామ సుదక్షిణ విందానువిందులు డాపలి
పక్కయు శకునిసౌంద్రకశింగాంబష్ఠమాగధులు వెన్నును నానాజనపద
సేనాసమన్వితుం డై సూతపుత్తుండు పుచ్ఛంబును సైంధవాదివివిధదేశా
ధీశులు నెడనెడం గలయఁ బెరసి యొడలిపొలుపును బలుపును నై నిలువ
నియోగించిన నమ్మోహరంబు మహోపవనసమృద్ధాతసాగరాకారం బై
యుత్సాహనృత్యంబుసేయు చందంబునం జూడ నొప్పె నందు మధ్యమ
ప్రదేశంబున భగదత్తుండు గజారూఢుం డై యుదయాచలంబుపైఁ బొలుచు
భానుండునుంబోలెఁ దేజరిల్లుచు నుండె నంత నక్కడం ద్రిగర్తాదులు పాండవ

---

221. 1. జంపెద మతని – అ. ఒ. క. కొన్ని ప్రతులు. 2. శిశుస్త్రీ వధంబు – హ. 3. బతిధనాప – ఐ. ఓ. ఖ. ఘ. కొన్ని ప్రతులు. 4. నకృతాభిరతియు – ఆ. డ. 5. నార్తి మానవ – ఈ; దీన మానవ – ఉ. ఊ. ఎ. ఏ. 6. దహనంబు – ఆ. ఉ. ఐ. ఒ. ల. కొన్ని ప్రతులు. 7. నింద – ఉ. ఎ. 8. దురము సేసి తగిన తుది – ట. ద. ప. వ. వీ. శ. ష; దుష్కరంబు సేసి తుది – వా. కొన్ని ప్రతులు.

222. 1. శపథంబులు – ఇ. ఐ. ఓ. జ. ట. ల. వ. 2. సింహళ కాశ్మీర, సింహ సౌవీర – అని పాఠములు.

నేనడఁతిణదిక్కునకుం జని సమరంబునకు సవ్యసాచిం దొలంగం బిలుచుటయు
నన్నరశార్దూలుం డన్నతో ని ట్లనియె.

223. చ. తఱిమి సుశర్మ దమ్ములును దానును నాజికి నన్నఁ బిల్వ నే
నెఱుఁగనియట్టు [1]లండు టిది యే పురుషార్థము వారి నెల్ల నే
ట్లైఱ నుఱుమాడఁ బంపుము కడింది గఁ జూడకు నీకు నేమియుం
గఱిగొఱ గాదు పోమి గడుఁగష్టము నాకు నుదాత్తమానసా.

224. వ. అనుటయు నయ్యుధిష్ఠిరుండు.

225. తే. గురునిబలశౌర్యములు నెఱుంగు[1]దుము మనకు
నతనిపూనికి బొంకు సేయంగ వలయు
దీని కెయ్యది కార్యంబు దాని నీవు
బుద్ధి నుచితంబుగాఁ దల[2]పోయు మనుడు.

226. వ. ధనంజయుం డతని కి ట్లనియె.

227. చ. పిలిచినఁ బోవకుండు టిది [1]బీతనం బగుఁ గాన నేర్పుగాఁ
దలఁపదు లోక మే నరివధం బొనరింపఁగ నెట్లుఁ బోయెదం
జలము బలంబు ధైర్యమును[2]శౌర్యమునుం గలవాఁడు వీఁడు నేఁ
డలఘుఁడు గుంభసంభవుని నాఁగు భవత్పరిరక్ష[3]ణార్థి యై.

228. వ. అని పాంచాలవరుం డగు సత్యజిత్తుం జూపి.

229. క. ఇతఁ డున్నయంత సేపును
మతి నేమియు వెఱవ వలదు మార్తురచేతఁ
హతుఁ డయ్యెనేని నిలుచుట
చతురత గా దనికిఁ దొలఁగి చనవలయు నృపా.

---

223. 1. లుండు డిది – ఖ. జ. ఠ. డ; లుండ నిది – ర. వీ. శ. ష.

225. 1. దువు – ఏ. క. జ. డ. ణ. 2. పోయవలయు – ఒ. ద.

227. 1. పెంటితనం, పెట్టతనం, బెండుతనం, పేదతనం – అని పాఠములు; బెంటితనం – స. శ. 2. సాహసముంగల – న. ప; సత్యమునుం – ఊ. ఏ. క. వ. 3. ణార్థ మై– శ. ష. కొన్ని ప్రతులు.

-: అర్జునుఁడు ధర్మజుచే ననుజ్ఞాతుం డై సంశప్తకులపైఁ బోవుట :-

సం. 7–16–44

230. తే. ఆనిన నొడఁబడి యట్ల కా కనుడు నన్న
రేంద్రునకు భక్తి మ్రొక్కి సురేంద్రపుత్రుఁ
డతనిచేత దీవన గొని యవ్వీరోధు
లున్న [1]దెస కేఁగె సంతోష ముత్కటముగ.

231. వ. ఇట్లు ధర్మజుని[1]యొద్ద వాసి విజయుండు చనుటకు నుబ్బినమనసై న్యంబులం గనుఁగొని యమ్మహీపతి ధృష్టద్యుమ్నుతో గౌరవులు గరుడవ్యూహంబుగా మోహరించినవారు దీనికి నీవుం దగ మండలార్ధవ్యూహంబు [2]సమకట్టు మని పనిచిన నతం డట్ల చేసె నివ్విధంబున నుభయవ్యూహంబులును గాఢసన్నాహంబు లై శంఖభేరీప్రముఖతూర్యస్వనంబులు సెలంగ నదువానకాలంబునం బొంగిన గంగాయమునలుం బోలె నొఁడొంటిం [3]దార్కొనుసమయంబున నయ్యజాతశత్రుండు ద్రుపదపుత్రు నాలోకించి గురుం జూపి.

232. క. నేఁ డీబ్రాహ్మణుచేతం
బోఁడిమి సెడి యేను జిక్కి పోవక యుండన్
వేఁడిమి [1]మెఱయుశరంబుల
వాఁడిమి[2]సాం పెల్లఁ జూపవలయుం జుమ్మీ.

233. క. అనుడు నతఁడు నవ్వుచు ని
ట్లను నే నాఁగంగ ద్రోణుఁ డని నినుఁ గదియం
[1]జనువాఁడె యింత యేటికి
నను నీతఁడు గెలువ లేఁడు నమ్మీ [2]మధీశా.

---

230. 1. యెడ కేగె – కొన్ని ప్రతులు.

231. 1. నొద్ద వాసి – కొన్ని ప్రతులు. 2. సంఘటనం బొనర్పు మని, సంఘటింపు మని – అని పాఠములు. 3. దాకు సమయంబున – ఇ. ఎ. జ.

232. 1. గల్గు – ఊ. ఎ. ఏ. ఐ. 2. పెంపెల్ల – కొన్ని ప్రతులు.

233. 1. గను వాడె – అ. ఈ. ఉ. ఊ. కొన్ని ప్రతులు 2. మహీశా – కొన్ని ప్రతులు.

234. వ. అని పలికి పారా[1]వతవర్ణాశ్వవర్ణనీయరథుం డగునయ్యతిరథుండు గుంభసంభవునకు సమ్ముఖంబుగా నడచుటయు నాధృష్టద్యుమ్నదర్శనంబు దనకు నరిష్టం బగుటయు నగ్గురుం డొక్కింత విన్న నై యతనిదిక్కు దేఱిచూడం జాలక క్రీడించి పాంచాలబలంబుపై నిశితవిశిఖంబులు [2]పరగించుచుం బాయవడ నడరె నంత నక్కడ.

235. సీ. క్రీడి [1]యాఁకొని యున్న కేసరి హరిణచయముమీఁదఁ జనునట్లు లాత్రిగర్తవరులపై నరుగంగ వా రటము న్నర్ధచంద్రాకృతిగ నొడ్డి సంఘటించి
కొని యుండి యాతనిఁ [2]గని ప్రీతి నార్పులు బొబ్బలుఁ జెలఁగంగఁ
బొంకుటయును
జూచుచు నాసవ్యసాచి మందస్మితుఁ డై కృష్ణుతోడ ని ట్లనియెఁ జూడు

ఆ. [3]మెక్కు డై నరవము నెసకంపుటుబ్బునఁ
బొదలుచున్న వారు [4]మదము కతన
నెదిరిఁ దమ్మి నించుకేనియు నెఱుఁగరు
వీరు క్రొవ్వి చావ వేఁడి రకట.

236. వ. అని మఱియును.

237. క. తగు సంతసింపఁ గుజనుల
కగపడనివిశిష్టగతికి నస్మద్దివ్యా
ళుగము ల[1]చేఁ బోఁ గనుటను
విగతభయత్వంబు సమరవిధి కొప్పుఁ గదా.

238. వ. అనుచుం జేర నడచి దేవదత్తంబు పూరించిన.

---

234. 1. వత సవర్ణాశ్వంబులు – ఎ. ఒ. క. 2. నిగుడించుచు – ఔ. య.

235. 1. యాకలి గొన్న – ఝు. డ. ద. న. 2 కోల్తల – బ. 3. మిప్పు డేమి కతము నెసకంపు – వ. వీ. శ. ష. స. ళ; యేపు బరవసము నెసకంపు – ఓ. ఔ. ణ. 4. మదముకతన – వెక్కు ప్రతులు; ముదము – వా. వీ. శ. ష.

237. 1. బొరి గొనుటను(కు) ఇ. వ; జచ్చుటకును – ఊ. ఎ. ఏ. ణ; బొగ రణచుట – య.

239. ఉ. ఆనినదంబు సాంద్రముగ నాకస మంతయు నిండఁ [1]బర్వుడున్
మానసముల్ గలంగి యభిమానము ధైర్యముఁ దూలి విద్విష
త్సేన నితాంతనిశ్చలతఁ జిత్ర[2]సమర్పితమూర్తి యో యనం
గా నులి వేది యుండియును గ్రమ్మలఁ [3]దేఱె రవంబు [4]మీఱఁగన్.

240. వ. ఇట్లు దెలివొంది యొండొరులం బురికొలిపికొని సంశప్తకు లొక్కపెట్ట
ఫల్గునుపయిం బటుశరపరంపరలు గురిసి రతండు [1]దవ్వుదవ్వులఁ బదియేను
వేలరథంబులవారిం గూల్చినం బెలుచ నబ్బలంబు లడరి.

241. క. శరము లొకఁ డొకఁడు పదిపది
పరగింపఁగ మూఁట మూఁటఁ బార్థుఁడు నొంచెన్
సరి నై దై దేయఁగ న
న్నరుఁ డందఱు రెంటరెంట నలి నొప్పించెన్.

242. వ. అట్టియెడ సుభాహుండు [1]గ్రీడికిరీటంబు దళవిశిఖంబుల నేయ నతం డతని
పై ననేకశరంబులు పరగించిన సుశర్మ్యుండును సురథుంతును సుధన్వుం
డును భాసట యై యప్పార్థుం [2]దాఁకిన.

243. ఆ. వారికేతనములు వడిఁ ద్రుంచి యవ్వీరుఁ
డాసుధన్వహయశరాసనముల
తునియ లవనిమీఁదఁ దొరగించి తన్మస్త
కంబుఁ దునిమె తేరుగముల కుటికి.

244. క. ఱువే యుద్భటరథములఁ
బొరిగొనుటయుఁ [1]బెఱబలంబు పురికొనక [2]వెఱం

---

239. 1. బర్వినన్ – ల; బర్వ దుర్మానసముల్ – ఊ. ఏ. క. ద. ర. 2. సమన్విత, సము
జ్జ్వల – అని పాఠములు. 3. మూర్ఛలు దేరియుండగాన్ – న. 4. మీఱఁగాన్ –
వి. శ. ష. స; మానఁగాన్ – వా. కొన్ని ప్రతులు.

240. 1. దొడవ్వుల – కొన్ని ప్రతులు.

242. 1. కిరీటి కిరీటంబు – అ. ట. బ. వి. శ. ష. 2. బొదివిన – ఈ.

244. 1. పర – కొన్ని ప్రతులు. 2. వెసన్ – ఇ. ఈ. ఉ. ఊ. కొన్ని ప్రతులు.

దెరలుచు గుంపులు [3]గట్టుచుఁ
గురుపతిసైన్యంబుపొంతకుం జను[4]చుండెన్.

245. వ. ఇట్లు భయభ్రాంతు లైనసైనికులం గనుంగొని సుశర్మ యెలుంగెత్తి.

246. క. వెఱవకుఁ [1]డిట మరలుఁడు ము
న్నెఱుఁగరె యర్జునునిఁ గురుమహీపతి[2]కడ నే
డ్తెఱఁ బలికినపంతంబులు
మఱతురె [3]నో రెద్ది రిత్త [4]మరలిన మనకున్.

247. వ. అని బరవసంబు సేసిన నాసైనికులు గోత్తల సేసి రప్పుడు నారాయణ గోపాలు [1]రెక్కడెక్కడ యని వారిం గూడి కడంగిన నిస్సాణాదితూర్య రావంబులు సెలంగుటయు వాసవి వాసుదేవు నాలోకించి.

248. చ. ఒడ[1]లను ప్రాణముల్ గలుగ నూరక యుండుదురే త్రిగర్తు లి
ప్పుడ నుఱుమాడి పోద మటు వోవఁగ నిమ్మొ రథమ్మొ నావుడుం
గడువెస నాధనంజయునికాంక్షిత మెక్కడ నక్క డెల్ల నె
క్కుడు ముద మొప్పఁ దేరు [2]రథికోటులపై బఱవెన్ ముకుందుడున్.

249. క. విమలాంబుదములు పూనిన
విమానమో నాఁగ మెఱసె వెలిమావులవే
గమఃసొంపున నయ్యురదం
బమరేంద్రునిలీలఁ బొలిచె నతనిసుతుండున్.

250. వ. ఇట్లు మండ[1]లప్రచారగతప్రత్యాగతాది వివిధగతులం దేరు సంచరింపం జేయుచు నిలింపకోటికిం గన్నులపండువు సేయం బుండరీకాక్షుం గనుం

---

3. గూడుచు – ట. బ. 4. దెంచెన్ – ఉ. ఎ. ఠ.

246. 1. డు మరలు డిక – ల; డు వెరవకుడు ము న్నెరుగరె–ఎ. ఒ. హా. 2. సభ –బ. వ. 3. మేలెద్ది రిత్త – హా; యపయశము మగుడ మరలిన మనకున్–ఐ. 4. మగు (గి) డినమనకున్ – ఆ. ఇ. ఉ. క. ఘ. ఠ.

247. 1. రొక్క పెట్టన కూడుకొని – ఉ. ఠ.

248. 1. ళుల – ఇ. ఔ. ఖ. డ. ర. ల. వ. 2. రథకోటులపై–శ. ష. పెక్కు ప్రతులు.

250. 1. లాకారగత – ఆ. ఈ. ఊ. ఏ. కొన్ని ప్రతులు.

గొని నారాయణగోపాలురు గుపితాత్ములై యర్జునదుర్యోధనులు ద్వారకానగరంబునకుం బోయినఁనాడు కృష్ణుతోడి సరిగా దుర్యోధనుఁడు దమ్ముఁ గోరికొనినవాఁ డగుటంజేసి యీసునం బేర్చి యన్నరనారాయణుల మేనుల నానాస్త్రంబులు నినిచిన నరుండు దేవదత్తంబు పూరించి యవష్టంభంబునం ద్వష్ట యిచ్చినమహాస్త్రంబు ప్రయోగించినం దత్ప్రభావంబున.

251. క. గాండీవిచంద [1]మయి వా
రొండొరులకుఁ దోఁచి యొకళు లొకళుల నానా
చండాస్త్రశస్త్రసముదయ
ఖండితులుగఁ జేసి పడిరి కలనం గలయన్.

252. వ. [1]ఇమ్మెయిఁ గృతార్థం బయినదివ్యాస్త్రంబు పదంపడి శాంతం బగుటయు హతశేషులు వోక పొదివి రథ[2]రథ్యకేతుసహితంబుగా సవ్యసాచి నాభీల శరజాలసంవృతుం జేసిన.

253. క. ఆపార్థుఁడు కోపానల
దీపితుఁ డై విళిఖళిఖలతీవ్రనిహతి న
త్తూపులగమి నేర్చి జముని
[1]ప్రాపు గుడువఁ బుచ్చె వారిఁ బురువంశనిధీ.

254. వ. ఇవ్విధంబున విజృంభించి యట్టహాసంబు సేయుటయుం దుండి[1]మగధకేరళ మచ్చిల్లికాదు లడరి సాయకనికాయంబులం గప్పిన.

255. క. నానాస్త్రంబుల నాతఁడు
పీనుఁగు పెంటలుగఁ జేయఁ బిఱుసనక మహా

---

251. 1. మన వారొండొరులకు – ఔ. ణ. వీ. శ. ష. స.

252. 1. 'హ' ప్రతిలో యీ వచనము లేదు. 2. రథ్యకేతు సహితంబుగా – ఒ. ఓ. ఔ. వ. వీ శ ష. స; రథ్యకేతన సహితంబుగా – అ. ఆ. ఇ. ఐ. ఖ. గ; రథ్యకపికేతు గరుడకేతు సహితంబుగా – వా. కొన్ని ప్రతులు.

253. 1. కోపు...కురువంశనిధీ – తి. హ; ప్రాపు...బంచె...పార్థివముఖ్యా – ఏ. వ.

254. 1. మఁద – పెక్కు ప్రతులలో లేదు.

సేనలు దోత్తో డగ్గటి
యానరుపై ¹బెల్లు గురిసె నమ్మిలవానల్.

256. క. కరితురగరథపదాతులు
బెరసి ¹కదిసి చుట్టుముట్టి భీషణహేతి
స్ఫురణ మెఱయఁ జేరిన న
చ్చెరువుగ విజయుండు సించి చెండాడె వడిన్.

257. వ. సంశప్తకులు మఱియును.

258. క. ¹పెరయూఁగలగతిఁ గవియుచుఁ
బొరిఁబొరిఁ గడుఁదురులపగిదిఁ బొదువుచు ²నెరకై
వెరవునఁ గాకులుఁ ³గ్రోఁతులుఁ
బరువడిఁ జీకాకుపఱుచుభంగి ⁴నలఁచుచున్.

259. వ. వెనంగి రందుఁ గొందఱు వీరావేశంబున.

-: సంశప్తక లందఱు నొక్కపెట్టి యర్జునరథంబుపైఁ బడుట :-

సం. 7_18_20

260. క. అరదంబులు మొదలగు ను
ద్ధురవాహనకోటి డిగ్గి దుర్దాంతగతిం
దురగంబుల పై హరిపై
నరుపై ¹నూడుకొనఁ బడిరి నలి నార్పులతోన్.

---

255. 1. పెట్టు - వ. హ.

256. 1. కవిసి - కొన్ని ప్రతులు.

258. 1. తెరయూగల - అ. ద. న. బ. శ. ష. సూ. 2. నెర పై - శ. ష. స. ళ; నెఱ పై - సూ; నరుపై - వీ; పెకై, కడిమిన్ - అని పాఠములు. 3. పికములు - ద. ప. శ. సూ; గ్రద్దలు - ల. 4. నలంచెన్ - ఈ. హ; దలంపన్ - శ. ష. సూ, కలంచెన్ - చ. ట. ద. ప. మ.

260. 1. నూఁది - వీ. స; నూఁదు - ద. ప. వ. శ. ష. హ.

261. వ. ఇత్తెఱంగునం జేయిగా లార్పనుం జూడ్కి వఱి[1]పను రాకుండునట్లుగా [2]గుంపులు గొనం బైపయిఁ దొరంగినం గృష్ణు లగపడిరి తెగిరి మడిసిరి [3]ద్రుగ్గి రనుమాటలతోఁ దత్తైన్యంబుల సింహానాదంబులుఁ దూర్యనినదంబులుఁ జెలంగె నప్పుడు [4]సెమర్చి చేడ్పడి వసుదేవనందనుండు.

262. ఆ. ఎచట నున్నవాఁడ వే మైతి ప్రాణానఁ
గలవె యేను నిన్నుఁ గాన కునికిఁ
దలఁకుచున్న వాఁడ ధైర్యధారేయ నీ
యెలుఁగు సూపవే సురేంద్రతనయ.

263. వ. అనిన విని యతండు ముకుందునిమానుషభావం బూహించుచు నుత్సాహంబు వాటించి.

264. క. అనిలాస్త్రంబు ప్రయోగిం
చిన సంశప్తకులు దెసలఁ జెదరి [1]చొరువు చా
డ్పునఁ దూలఁగ బహువిధశర
వినిహతి బడలువడఁ జేసె వెన్నుఁడు మెచ్చన్.

265. క. శిరము లురంబులు గరములు
చరణంబులు రూపు మాయ శకలము లై సం
గరధరఁ దొరఁగిరి యోధులు
గరితురగ రథాస్త్రశస్త్రఖండంబులతోన్.

266. వ. అట్లు గసిమసంగి కిరీటి కల్పాంతపురాంతకుండునుం బోలె ఖారిసమరు చుండ వెండియు వెఱచఱవక తటిమి వెనంగునబ్బలంబు లతని ఖాణపరం పరల బలితంపుఁ [1]బరపునం జేసి.

---

261. 1. పను వెరవు గాకుండు – వ. హ; పను నెళవు గాకుండు–త. 2. కుప్పలు –కొన్ని ప్రతులు. 3. ద్రుంది ర – హ; ద్రుంగి ర – ఐ. 4. చేయూర్పు చేడ్పడి – ఖ.

264. 1. చొరుగు – అ.

266. 1. రయంబునం జేసి – ఓ. త. వ. హ.

267. ఆ. కూలురూపుఁ దన్నికొనియెడురూపును
నొఅలురూపు [1]నేల కొఅగురూపుఁ
బొరలురూపు నయ్యె నరవాజిగజములు
ప్రథనభూమి ఘోరభంగి గాఁగ.

268. వ. ఇవ్విధంబున నసమసమరతత్పరు లై తనవలన నేనుటి యామఅందియు
ఖావయు నట్లుండఁ [1]నిక్కడ ధర్మజుండు పురికొల్ప నుదగ్రసైన్యంబులు
మనమొనలు దలంకం దటిమె నాచార్యుండును ధర్మసూనుసైన్యంబులు
దలం[2]కఁ దటిమె నప్పుడు నీ కొ డు కు దుర్ముఖుం డతనికిఁ
బ్రియంబుగా ధృష్టద్యుమ్నుం దలపడినం గురుపాంచాలకుమారవర్గంబు లగ్గ
లికం గవిసి పోరె నట్టియెడ.

269. చ. గురుఁ డనుతీవ్రమారుతము కొ ల్తల కోర్వక ధర్మపుత్రబం
ధురబలవారిదోత్కరము దూలుడు నాతఁ డదల్చి వీరసుం
దరముగఁ జేయి విచిన నుదగ్రగతిం బురికొన్నఁ గౌరవ
స్ఫురణము నుద్భటం బగుడు సూర్యుని [1]మ్రింగె ధరాపరాగముల్.

270. వ. ఇబ్భంగి నుభయసైనికులును గలయఁ బెరసిన మణిభూషణకిరణజాలంబుల
కతంబున ధూళికృతంబు లగుతిమిరంబుల గెలిచి [1]పోరుచుండ [2]ధారాళ
రక్తసిక్తం బై యారజఃపటలం బడంగుటయు.

271. క. ఇరువాఁగును దార్కొని వి
స్ఫురణ [1]మెరయ నాయుధముల పొగ లేనిఖల్
దరతరమ యొగయఁ బోరఁగ
ధరఁ జతురంగములు నద్భుతంబుగఁ [2]గెడసెన్.

---

267. 1. నల్ల నొఅగు - కొన్ని ప్రతులు.

268. 1. నిక్కడ ధర్మజుండు.....దటిమె - ఈ భాగము వెక్కు తాళపత్రప్రతులలో లేదు. 2. క నెదిర్చె - ర. వీ. శ. ష.

269. 1. గప్పె - ఊ. ఏ. ఐ. ఔ.

270. 1. పొదలుచుండ - ర. 2 ధరాతలంబు రక్తసిక్తం బగుడు - ఊ. ఎ. ఏ. ఒ.

271. 1. మెరయు నాయుధముల - ఆ. 2. నణగెన్ - కొన్ని ప్రతులు.

272. క. కరిఘటలు దురగములదళ
మరదంబులమొత్త మనక యడరి వడిం గా
ల్వురు ప్రమగ్గఁ జేయుచును ప్ర
గ్గిరి విస్మయ మొలయఁ జూచు ఖేచర తతికిన్.

273. ఉ. తేరులయొప్ప మ్రోడుపడఁ దేఁకువ [1]లేనిపదాతికోటి ను
[2]గ్గై రుధిరంబులో మునుఁ[3]గ నానినయేనికపిండు [4]పఱుముల్
ఘోరము గాఁగ [5]ద్రెవ్వి [6]వెసఁ గూలుకులాద్రులఁ బోలు నాశ్వికుల్
వీరవినోదముల్ సలుపువేడుక సొంపునఁ [7]గూడి యెక్కినన్.

274. చ. నిలిచినరూపు డొల్లి ధరణిం బడి యున్న శరీర మింత లిం
తలు శకలంబు లై నెఱయ దందడిమూఁక [1]గలంగ నొంటి గుం
పులు [2]పఱివోవ రక్తజలపూరము రొంపులు ధూళిగా రథం
బులు రభసంబునం బఱపి పోరిరి యోధులు గ్రోధదీప్తు లై.

275. క. కొమ్మలఁ [1]గ్రుమ్మియుఁ బాదత
లమ్మలఁ [2]జమరియును గరములం బఱపటి యై
యి మ్మెడలఁగఁ దిగిచియు నర
దమ్మిల నేనుఁగులు వీటతాటము సేసెన్.

276. క. తురగమున నరుని [1]వ్రేయుచుఁ
[2]గరిదంతము వెఱికి యన్యకరి వై చుచును

---

273. 1. లేమి – ద. వ. 2. గ్గై రుధిరంబు గ్రమ్మిన యేనుగు పిండు వఱుముల్ – ఆనం. య; అఖండయతిగా సమర్థించెను. 3. గు నచ్చిన యేనుగు – ఒ. క. ర. శ.(యతిభంగము); గ గ్రచ్చర, గ గప్పిన – కొన్ని ప్రతులు. అఖండయతిగా చూడవలెను. 4. వఱుముల్ – ఐ. ద. య. వి. హ. 5. వ్రస్సి – య; ద్రెళ్ళి – ఔ. ణ. 6. ధరఁగూలు – వి. శ. ష. 7. రూఢి కెక్కినన్ – ద. వ.

274. 1. గలంక నొంది – ట. వ. 2. వడిపోవ – ద. ప. బ. వీ; పొలివోవ – ల. హ.

275. 1. గ్రుచ్చియు – ద. య. వ. 2. జదిపియు – ఇ. ఈ. ఉ. ఊ. మ. య. వ. శ. ష. కొన్ని ప్రతులు.

276. 1. వై చుచు–కొన్ని ప్రతులు. 2. నరునిం దురగంబుమీద నలి వై చుచు – ఆ. జ. ట

ద్దురరథము [3]చదలఁ ద్రిప్పుచుఁ
గరులు వినోదంబు సేసెఁ గనుఁగొను ప్రజకున్.

277. వ. ఒక్కొక్కచోట.

278. చ. మెఱుఁగులు గర్జితంబులును మిక్కిలిసోనయుఁ గల్గుమేఘము
ల్గిటిగొన నొప్పు నాకసములీల రణక్షితి సూడఁ బొల్పగుం
దఱి చగుభూషణద్యుతివితానము పర్వ గజవ్రజంబు వె
ల్లొఱలుచు నెత్తురుల్ దొరఁగుచుండ [1]నొగిం బడి యున్కి నత్తటిన్.

279. ఆ. అశ్వసుభటతతుల యంగఖండంబులు
రుధిరకర్దమమున బ్రుంగి యున్న
వెల్లు చూడ రౌద్రబీభత్సకరు[1]ణభ
యానకైక హేతు వయ్యె నధిప.

280. వ. అట్టిసమయంబున నారోహకులు వడినం దెరలం బాఱువారణహయంబు
లును వాహనంబులు[1] నిహతంబు లయిన వెడవెడ మెలంగు వివిధయోధు
లును రుధిరమాంసమ స్తిష్కమయమహాపంకంబునం గలయ మునింగియుం
గాళ్ళు వెఱుక రాకుండియు గొరిజ దిగంబడియును రథకరిఘోటకంబులు
సంచరింప నేర కునికి వెడంగు వడుచుం బెనంగు కడిందిమగలును రక్తాం
బుతురగావర్తకరిగిరికలితం బైనసమరాంగణసాగరంబు నానావిధ[2]వాహన
యానపాత్రగతులం దటీయం జొచ్చి తమయట్టివారు గొందఱు మునింగి
నను వెండియు విజయధనవాంఛం జేసి [3]వెఱవక వర్తించు వీరవ్యవహారులు
నయి [4]యెయ్యది సూచిన నెత్తుటం గెం వెక్కు సైనికు లుక్కునం బొంపిరి
వోవుచున్న సంకులసంగ్రామంబునం జెక్కు సెమర్పక దర్పంబునం జెలం
గుచు ద్రోణుం డెలుంగు సూపి కడంగి.

---

3. సడల ద్రిప్పుచు – త. బ.

278. 1. మొగింబడి – ఆ. ఇ. ర. కొన్ని ప్రతులు.

279. 1. ణాభయాన – ద. ప. బ. వీ. శర. హ.

280. 1. లు వినిహితంబు లయిన – ఈ. ఊ. ఓ. కొన్ని ప్రతులు. 2. రథ – అ. జ. ప. బ. 3. వెరవక – ట. వీ. శ. ష. ళ; వెఱవేది – వా. కొన్ని ప్రతులు. 4. యెయ్యెడ జూచిన – ణ. య. ర. హ.

281. క. కరియూథనాథుఁ బొదువం
ద్వరితోద్ధతి యానదుర్ని[1]వారం బై కే
సరి సనియెడుపగిది యుధి
ష్ఠిరుదెసకుం జనియె నతనిసేన దలంకన్.

282. క. అతికోలాహలవికల
స్థితి యగుతనబలము మిగిలి ధీరత్వమహో
న్నతుఁ డగునతండు విశిఖ
ప్రతతి [1]వఱపె గురునిపై నరాతులు వొగడన్.

-: ద్రోణాచార్యునిచేత సత్యజిత్తు సచ్చుట :-
సం. 7_20_1

283. చ. కని ద్రుపదాన్వయోత్తముఁ డకంపితశౌర్యుఁడు సత్యవిక్రముం
డనుపమధైర్యధుర్యుఁడు మహాబలదీప్తుఁడు సత్యజిత్తు ద్రో
ణుని వెసఁ దాఁకి తత్తనువు నొవ్వ దళోగ్రశరంబు లేసి సూ
తునిమెయిఁ గ్రుచ్చెఁ బేర్చి పదితూపులు ధర్మజుఁ డుల్లసిల్లఁగన్.

284. ఆ. గురుఁడు సత్యజిత్తు కోదండదండంబు
దునుముటయును వేఱుధనువు వుచ్చి
కొని యుదాత్తరేఖఁ గ్రూరభల్లంబులు
ముప్పదింట [1]నతనిఁ గప్పె నతఁడు.

285. వ. తదవసరంబున సత్యజిత్తుం గూడికొని.

286. క. వృకుఁ డనుపాంచాలకుమా
రకుఁ డఱువదితూపులం గరం బరుదుగ న
స్త్రకళాచార్యుం బొదివిన
వికాసముం బొందెఁ బాండవేయబలంబుల్.

---

281. 1. వారణమై – ఆ. 2 కు నడచె – ఆ. ఇ. ఈ. కొన్ని ప్రతులు.

282. 1. గురిసె – ఎ. ఏ.

284. 1. గురుని – అ. ఆ. గ.

287. చ. ఘనతరకోపవేగమునఁ గన్నుల నిప్పులు రాల సత్యజి
త్తనువు వృకాంగముఁ బిశితధారల ముంచె గురుండు వార లా
తనివడి కోర్చి మై గలయఁ దాఁకఁగ సారథియు బ్రుడంగ వా
హనములు బీఱువోవ సిడ మల్లల నాడఁగ నేసి రుద్ధతిన్.

288. ఆ. సత్యజిత్తు మేన సాయకదళకంబు
నాఁటి కుంభజుండు నగుచు విల్లు
దునుమ నొండువింట ద్రోణుని నొప్పించె
నతఁడు వృకుఁడుఁ బెలుచ నడరి యేసె.

289. క. కినిసి వెస సత్యజితుని
ధనువు నటికి గురుఁడు వృకునితల దునియఁగ నా
తనిసాయములు సారథియును
మును డొల్లఁగ నాఁటుబాణముల్ బి ట్టేసెన్.

290. ఆ. అన్యచాపహస్తుఁ డై సత్యజిత్తుసం
రంభజృంభణమునఁ గుంభజన్మఁ
[1]దలర నేయుటయు నతండు గెంపా రెదు
వాననంబుతోడ నవుడు గఱచి.

291. ఉ. ఖండము లై పడం ధనువు గ్రక్కున నేయుడు సత్యజిత్తు వి
ల్లొండు గొనం గొనం దునియ నుద్ధతి నేయుచుఁ బెక్కు[1]విండు లు
ద్దండత నుగ్గుసేసి భుజదర్పధురంధరుఁ [2]డీతఁ డింత ద
క్కుం డని యర్ధచంద్రవిశిఖప్రహతిం దల డొల్ల నేసినన్.

292. క. సాహంకారుం డగుగురు
బాహుబలంబునకు నులికి పాఱఁ [1]దొలంగెన్
వాహములఁ దోలుకొని యు
త్సాహంబుఁ జలంబు నెడల ధర్మజుఁ డధిపా.

---

290. 1. దరల నేయుటయు – ఇ. ఉ. ద. శ. కొన్ని ప్రతులు.

291. 1. విండ్లనుద్దండ – కొన్ని ప్రతులు. 2. డింత తోడ – స. శ; డీత డింక – వి.

292. 1. దొణంగెన్ – ద. హ.

-: ద్రోణాచార్యునిచేత సూర్యదత్తుఁడు సచ్చుట :-

సం. 7_20_20

293. సీ. ఆతని వెనుకొన నాచార్యునకు నడ్డపడి వారిమొన లెల్లఁ గడక నొక్క
వెట్ట త్రోచిన దూదితిట్టలవైఁ బ్రాఁకు నగ్నిచందంబున మ్రగ్గఁ జేయు
నగ్గురుఁ దాఁకి [1]మాత్స్యానుజుఁ డాఱుదూపుల నొంచియార్చిన నలిగి యతని
తనకుండలములతో నిలఁబడ నతఁ డేసె ధరణినాయక [2]సూర్యదత్తుఁ డిట్లు

---

293. 1. మత్స్యానుజుఁడు - ద. బ. వీ. హ. 2. ఇచ్చట మూలమునందు ద్రోణు నెదిర్చి యతనిచే సంహరింప బడినవాఁడు శతానీకు డని యున్నది.

"నిర్దహంత మనీకాని తాని తాని పునఃపునః ।
ద్రోణం మత్స్యాదవరజః శతానీకోఽభ్యవర్తత".

భం. [7]-20-20 చిత్రశాలాప్రతి 7-21-25. కుంభకోణప్రతి 7-21-25. భండార్కరుప్రతి పాదసూచికయందు "మత్స్యాదవరజః అనుటకు "మాత్స్యాదవరజః" అను పాఠము ప్రవర్శింప బడినది $T_1$, $G_2$, 5. ప్రతులు.

శతానీకుఁ డనువాఁడు (విరటుని తమ్ముఁడు) భీష్మునిచే నిహతు డైనట్లు భీష్మ పర్వము తృతీయాశ్వాసమున గలదు. భీష్మ-3-391 తిక్కన భారతము. 6-113-24 భండార్కరు ప్రతి.

భీష్మపర్వములోనే సంహరింపబడిన శతానీకుడు ద్రోణపర్వము నందు తిరిగి కన్పించుట అసంగతముగా తోచును. దీనిని గుర్తించియే కాబోలు కొన్ని సంస్కృత ప్రతులలో ($T_1$, $G_2$-5) "మాత్స్యాదవరజః" అను పాఠము గ్రహింపబడినది. మాత్స్య డనగా మత్స్యరాజుకుమారు డగు ఉత్తరు డని గ్రహించినచో శతానీకుడు వాని తమ్ము డగును. ఇట్లు విరటుని తమ్ము డొకడును, కుమారు డొకడును శతానీక నామము గలవారు ఇద్ద ఱుండి రని గ్రహించినచో వైరుధ్యము తొలగును.

తిక్కనసోమయాజి దీనిని గుర్తించియే కాబోలు ఈసందర్భమున శతానీకుని పేరువిడిచి "సూర్యదత్తుడు" అను పేరు గ్రహించెను. ఈతడు విరటుని తమ్ము డనియే తిక్కనభావము. "మాత్స్యానుజుఁ డాఱుతూపుల" ద్రోణ-1-293. సూర్యదత్తుని పేరు ఈఘట్టమున మూలసంస్కృతప్రతులందు కాన్పించుట లేదు.

సూర్యదత్తు డనువాడు విరటుని యనుచరు డనియు ద్రోణునిచే వధింపబడె ననియు సోరన్సన్ 'మహాభారత నామానుక్రమణిక' యందు కలదు పుట. 664. మత్స్య అనగా విరాటు డనియు మాత్స్య అనగా ఉత్తరు డనియు సోరన్సన్ వివరించెను.

ఆ. వడినఁ జూచి మత్స్యబలకోటి విచ్చినఁ
జేదిమగధ కేకయాదిసేన
లెల్లఁ జెదరఁ దల్లరఁ దల్లడపడఁ గల
గుండుకొనఁగఁ జేసెఁ గుంభజుండు.

294. క. [1]మెఱుమ ధనుర్దండము గుణ
ముఱుమఁగ విశిఖతతి [2]దొరుఁగ నొక్కటఁ దఱి చై
[3]పఱవ రుధిరంపుఁగాలువ
లఱిముఱి ఘనభుజుఁడు ద్రోణుఁ డడరె నరేంద్రా.

295. క. వీరాస్థిశర్కరాఘన
భేరిమండూకకవచపృథులోర్మిరథ
స్ఫారావర్తగజమకర
ఘోరమహిమ రక్తనదులకుం దగియె నృపా.

296. వ. ఇవ్విధంబునం ఖాండవాగ్రజుం జట్టికొన నప్పళించి తఱుము నమ్మహావీరు మార్కొని యుధామన్యుండును [1]నుత్తమౌజుండును [2]వసుదానుండును శిఖండియును నై దె దుశ్శరంబు లేసిరి సాత్యకిఱు త్ర[3]ధర్మ్మలు వరుసన నూట యిరువదింటఁ బదింటం గప్పి రయ్యుధిష్ఠిరుండును మరలి ఖాణశతత్రయ ప్రయోగతీవ్రు లగుధృష్టద్యుమ్నచేకితానుల మున్నిడికొని [4]పొంగి తానును బంధ్రెంట నొప్పించె నప్పు డాభారద్వాజుని మఱియునుం బలువురు పాండవపక్ష యోధవీరులు వొదివినం గని [5]నీమన్నించురాజులు రాజకుమారులు నతనికి ఖాసట యై కవిసి రతండు [6]వసుదాను వసుధం గూల్చి జేము జముకడ కనిచి యుధామన్యుని నుత్తమౌజుని శిఖండిని సాత్యకిని బెక్కమ్మ్ల లెమ్మ్లం [7]గీలించి తన్నుం గదిసినం గని యయ్యజాతశత్రుండు వెండియుఁ గై తవంబున రణంబు [8]దక్కి తొలంగం ఖాటిన.

---

294. 1. మెరుపు – ద. న. ప. బ. వీ. 2. గురియ – పీ. శ. శర. 3. పరపె – ద. బ. వీ.

296. 1. నుత్తమౌజుండు – కొన్ని ప్రతులలో లేదు. 2. వసుదానువసుధులును – కొన్ని ప్రతులు. 3. ధర్మ్మశత్రవర్మ్మలు – ఖ. ప. బ. య. వ. 4. కడంగి – ఒ. ఔ. ఖ. ఘ. మ. య. వ. కొన్ని ప్రతులు. 5. నీకొడుకు మన్నించు – ఐ. ఒ. ణ. ల. 6. వసుదానువసుధుల వసుధంగూల్చి – ణ. శ. ష. కొన్ని ప్రతులు. 7. గీరనేసి – ఆ. ఈ. ఐ. గ. ల. కొన్ని ప్రతులు; నాటనేసి–కొన్ని ప్రతులు. 8. దక్కి తొలగం – పెక్కు ప్రతులు; నకుం దొలగం – వా.

297. క. గురుధృష్ణసేనుఁడు డాఁకిన
హరిసారథి [1]కేతురథశరాసనశకలో
త్కరములతోడ నతండును
దొరఁగించెఁ దదీయతనువు [2]దునియలు ధరణిన్.

298. వ. ఇ ట్లెఱుంగునం దునిమి తఱుమునతనిదోర్విలాసంబు దుస్సహం బగుటయుం
ఖాండవబలంబులు దెరలినం గురుసైనికులు నలుగడలకు నెగచి రట్లు విజృం
భించినకుంభసంభవు నెదుర్కొని [1]వార్ద్ధక్షేమియుఁ జిత్రసేనుండును సేనా
బిందుండును [2]సువర్చసుండును ధృష్టద్యుమ్నుండును జేకితానుండును శిఖం
డియు సాత్యకియును సుమిత్రుండును సాయకజాలంబులు నిగిడించిన.

299. తే. అందఱకు నన్నిరూపు లై యతఁడు వోరి
యాసుమిత్రునిఁ గూల్చిన [1]నతనిఁ గేక
యులును మాత్స్యపాంచాలురు నొక్కపెట్ట
కవిసి [2]విరిసిరి తచ్ఛరాఘాతభీతి.

300. వ. ధృష్టద్యుమ్న సాత్యకిసేనాబిందుప్రముఖరథికవరులును [1]వసమటి యుండి
రనిన విని ధృతరాష్ట్రుం డచ్చెరు[2]వడి యిట్లు వేర్చినయాచార్య శౌర్యభుజ
వీర్యంబులు సైరింప నక్కడ నెవ్వరు లే రై రి గదే యనుటయు సంజయుం
డది నెవ్వెఱ నాకర్ణింపు మని యి ట్లను నట్లు గలంగినకాంతేయసేనం
గనుంగొని కలకల నవ్వుచుఁ గురువిభుండు గర్ణునితో ని ట్లనియె.

301. క. వెనుగాలిని వెసఁ గూలిన
వనమున్క్రియం బడినపాండవబలముఁ గంచే
విను మింక నెన్నఁడును [1]మొగ
కొన రియోడిచనువారు గురుకో ల్తలకున్.

---

297. 1. కదలికా శరాసన – ఈ. ఉ. క. ర. ల. 2. దునుకలు ధరణిన్ – త. వ. వి. శ. ష.

298. 1. పార్థక్షేమియు – ఇ. ఈ. ఉ. ల. ష. కొన్ని ప్రతులు; ధార్తక్షేమియు – గ. ణ. ర. శ. 2. సుధర్ముండును, సువర్ముండును – అని పాఠములు.

299. 1. యలిగి – కొన్ని ప్రతులు. 2. విరిగిరి – కొన్ని ప్రతులు.

300. 1. నిశ్చేష్టితు లై – చ. వి. శ. ష. స. 2. వంది – కొన్ని ప్రతులు.

301. 1. మొనకొన – చ. ఝు. ణ. త. య. ర. వ.

302. చ. పవనతనూజుఁ గంచె నిజపార్శ్వములం దననారు లేక కా
రవులు మహోగ్రభంగి నడరం గడుదైన్యముఁ బొంది యున్నవాఁ
డవిరళదివ్యమార్గణదురాసదు ద్రోణునిఁ జూచి వీఁడు రా
జ్యవిభవకాంక్ష యెల్లఁ దెగటాఱఁగఁ బాఱెడు నట్లు సూడుమీ.

303. వ. అనిన విని కర్ణుం డతని కిట్లనియె.

304. ఉ. భీముఁడు నట్టివాఁడె యరిభీషణవిక్రముఁ డస్మదీయసం
గ్రామజయంబు ప్రాణములు గల్గఁగ సైఁచునె పాండవేయు లు
ద్దామబలాఢ్యు లాహవము దక్కుదురే యది గాక వారు నీ
చే మును పడ్డపాట్లు దమచిత్తములఁ మఱవంగ నేర్తురే.

305. చ. వినుము తదీయయోధులును వీర[1]గుణాఢ్యులు భీము మున్నుగాఁ
గొని గురుఁ డాఁక కుండుదురె కూడుద మీతఁడు నొవ్వకుండఁగా
మనము ను [2]నీతనిఁ బలసమగ్రుల మై యటు గాక యోడి రం
చునికి ప్రమాద [3]మేను మొగమోడక చెప్పితిఁ గారవేళ్వరా.

306. వ. అని పలుకునంతకుం గూడుకొని.

307. సీ. హంస[1]గౌరము లగుహయములు నమృతాంశుకేతువు మెఱయ
నజాతరిపుఁడు
[2]రుచిరనిభాశ్వంబులు హరికేతనంబును బ్రస్ఫురితములుగఁ బవనసుతుఁడు
శుకవర్ణహారులు ప్రస్తుతశరభధ్వజంబును నొప్ప సహదేవపూర్వజుండు
నంబుదచ్ఛాయరథ్యములు శుండాలపతాకయు శోభిల్లఁ దదనుజుండు

తే. గడఁగి తమతమసిడములు గ్రాల ద్రుపద
మాత్స్యసాత్యకి[3]ముఖయోధమండలములు
దారుణాటోపవిక్రమోత్సాహలీలఁ
[4]దోడు నడవంగ నడరిరి ద్రోణుమీఁద.

---

305. 1. గణాఢ్యులు - వ. 2. నిత్తరిన్ - కొన్ని ప్రతులు. 3. మౌను - వ.

307. 1. వర్ణము లగు - ఉ. ఊ. ఎ. ఏ. ఐ. య. ల. వ. వీ. 2 వారిణనిభాశ్వముల్ హరికేతనంబును - ఒ. ణ. య. ల. 3. కేకయమాగధులును-ఆ. గ. జ. 4. తోడ నడవంగ - కొన్ని ప్రతులు.

308. వ. ఇట్లు పాండవబలంబులు జలధరంబులు శైలంబు గప్పుకరణిం గుంభసంభవుం
బొదివిన దృష్టిపథం బవరుద్ధం బగుటయు నతండు [1]దెగియె ననుదిగులు
మనవారికిం బుట్టె నట్టియెడ నీకొడుకు గడంగి సేనలకుం జేయి వీచి
[2]యందు ముంగలి యై నడచువడమఁడిం దాఁకినం దమకించి సాత్యకిని గృత
వర్మయు ఋత్ర[3]ధర్మునిని సైంధవుండును యుయుత్సుని సుశాహుండును
నకులుని దుశ్శాసనుండును సహదేవునిఁ జిత్రవర్ముండును ధర్మనందను
శల్యుండును ద్రుపదుని శాఖ్లికుండును విరాటుని విందానువిందులును శ్రుత
కీర్తిని వివింశతియు శ్రుతసేనుని సాల్వుండును శ్రుతసోమునిఁ జిత్రసేనుం
డును శతానీకుని [4]శ్రుతవర్మయుఁ బ్రతివింధ్యుని నశ్వత్థామయు సౌభద్రుని
లక్ష్మణుండును శిఖండిని వికర్ణుండును గుంతిభోజుని దుర్ముఖుండును గేకయ
పంచకంబును గర్ణుండును గాశీశ్వరుని జయుండును బాండ్యుని [5]జయత్సే
నుండును ధృష్టద్యుప్నపుత్రుల బృహద్ధనుర్జయమిత్రులును వార్ధక్షేమిని
గృపాచార్యుండును మణిమంతుని భూరిశ్రవుండును ఘటోత్కచుని నలంబు
సుండును దలపడి రెన్నం గొలఁది గాదు గాని మటియు ననేకుల
మార్కొని రిబ్భంగి భారద్వాజునిం బరిమార్పను గావను బూని యక్కడి
యిక్కడివీరు లుక్కు మిగిలి యొండొరులకేతనంబులు గూల్చియు ఘోటక
కంబులప్రాణంబులఁ బీల్చియు సారథుల రూపుమాపియు నరదంబులు పటి
యలు వాపియు నాతపత్రచామరంబుల బడలు వటిచియుఁ జాపంబులు
విటిచియుఁ గత్తళంబులతునియలు ధరఁ దొరగించియు నెత్తురు [6]లురలిం
చియు నిత్తెఱంగున ఘోరసంగ్రామంబు సేయుచుండ మధ్యాహ్నం బయ్యె
నప్పుడు దన్నుం గవిసినధృష్టద్యుమ్ను నమ్మల నవలీలం గుదియించి యగ్గు
రుండు వెండియుం గొందఱం జిక్కువటిచె ననిన విని ధృతరాష్ట్రుండు సంజ
యున కిట్లనియె.

309. క. వీ రిచట నివ్విధంబునఁ
బోరఁగ నర్జునునితోడఁ బోక వెనఁగున

---

308. 1. దెగియెనో యను దిగులు – ఇ. ఈ. ఎ. ఏ. ల. కొన్ని ప్రతులు. 2. తాను ముంగలి యై – ఇ. ఉ. ఏ. కొన్ని ప్రతులు. 3. వర్మని – శ. ష. కొన్ని ప్రతులు. 4. భూతవర్మయు – శ. కొన్ని ప్రతులు. 5. విజయుండును – శ. కొన్ని ప్రతులు. 6. గురియించియు – ఆ. ద. ప. శ.

వ్వీరులు సంశ ప్తకు లె
వ్వెరొకొ యాతనిపరాక్రమాతిశయమునన్.

310. చ. అనవుడు నాతఁ [1]డిట్టు లను నవ్విభుతో నది వెండి చెప్పెదఁ
వినుము నరేంద్ర యట్టియెడ వీరరసస్ఫురణంబునఁ భవ
త్తనయుఁడు గంధసింధురవితానముపై నడరించి భీమసే
నునిఁ [2]గినియించె నాతఁడు గనుంగవ నిప్పులు రాలుచుండఁగన్.

311. క. శరజాలమహావాత
స్ఫురణంబున నుగ్రదంతిఘూరిఘటాబం
ధురవారివాహపటలము
విరియించుచు బెట్టు గవిసి విభు నొప్పించెన్.

312. వ. అట్లు కురురాజు నొచ్చిన నడ్డంబు సొచ్చి.

313. శా. వంగాధీశ్వరుఁ డేనుఁగుం గొలిపి గర్వస్ఫూర్తి [1]దీవ్రాస్త్రవి
ద్ధాంగుం జేసె మరుత్తనూజు నతఁ డుద్యత్ఖ్రోధుఁ డై వానిమా
తంగంబుం బడ నేసి వాఁ డొఱగుచోఁ దన్మస్తకం బుర్వి డొ
ల్లం గేలీవిధ మొప్ప నేయ బల మెల్లం బెల్లగిల్లెఁ బడిన్.

314. వ. ఆసమయంబున.

-: భగదత్తుఁడు సుప్రతీకముఁ బంపి పాండవసైన్యంబులం గలంచుట :-

సం. 7_25_19

315. క. దానవజయ మింద్రున కె
ద్దానివలనఁ గలిగె మున్ను [1]దానోగ్రము న
మ్మానతనయు దెసకుఁ గొలిచె మద మెలరారన్.

---

310. 1. డి ట్లనియె - అ. ఈ. ఎ. ఏ. ర. వ. హ. 2. గదియించె - ఊ. ఏ. వ. శ; గది యంగ - హ.

313. 1. దివ్యాస్త్ర - ఓ. ఔ. ప. బ. స. కొన్ని ప్రతులు.

315. 1. దామోగ్రము - హ.

316. వ. కట్లు మనసై న్యంబు దై న్యంబు వాయం గొలుపుటయు నగ్గజంబు.

317. సీ. కినుక మై [1]నిగిడిన కనుఁగవమెఱుఁగుల[2]గముల [3]ముందటఁ గెంపు
గడలు [4]కొనఁగఁ
జెవులు మ్రొగ్గించి [5]పూఁచినరౌద్రతరరేఖ వినువీథిఁ జూపఱవేడ్కఁ [6]బెనుప
గండునఁ జాఁగినతొండంబు లయసమవ రిదండమ్ములీలఁ బటుసఱుపఁ
గడుఁబెట్టిదపుటురవడిఁ బదన్యాస మిలాస్థలి గ్రక్కదలంగఁ జేయ

ఆ. ననిలపుత్రుదెసకు నడరినఁ గని ధర్మ
తనయుసేన జనులు దల్లడిల్లి
చంపెఁ జంపె భీముసామజం బనియెడు
నులివు గలయఁ జెలఁగఁ గలఁగి రధిప.

318. వ. తదవసరంబున యుధిష్ఠిరుండు.

319. క. అలుకొందుమనముతోఁ దన
బలముం బురికొలిపి పొదివి భగదత్తుని న
మ్మ్మలఁ గప్పె నతఁడు వానిఁ
బిలసిల్లుమహోంకుళమున విరియ జడియుచున్.

320. క. గజముఁ గొలిపి యాదిక్కున
గజఘోటకభటనికాయకాయములు రథ
వ్రజములుఁ బొడిపొడిగా న
క్కజముగ విహరించె [1]బాహుగర్వస్ఫూర్తిన్.

321. వ. అప్పు డాలోకించి.

322. చ. అలిగి దశార్ణభూరమణుఁ డాతనిఁ దాఁకినఁ జూడ నొప్పె ఱె
క్కలుగలపర్వతద్వయముకైవడి వారల దంతియుగ్మ మి

---

317. 1. నిగుడిన – పెక్కు ప్రతులు. 2 గజము ముందట – స. 3. మంటలు – ర. 4. కొనగఁ – వీ శ. ష. స. హా. కొన్ని ప్రతులు; కొలుపఁ – వా. 5. యూచిన – వీ. ష. 6. బెంప – వీ. శ. ష. కొన్ని ప్రతులు.

320. 1. బహుళగర్వ – ఉ. ఎ. ఏ. ఐ.

ట్టల మగువీఁకఁ దక్కరిఁ బడం బొడిచెఁ వడి సుప్రతీక ము
త్తలపడువానిఁ జంపె భగదత్తుఁడు తోమరస ప్తకంబునన్.

323. ఆ. చఁపి విక్రమంబు సొంపారఁ బాండవ
బలము [1]బడలు వడఁగ భద్రదంతిఁ
జటులగతులఁ బఱప సాత్యకి యడ్డంబు
నడచి యేసె దొడ్డనారసమున.

324. చ. కరిపతి జిట్టనం దిరిగి క్రమ్మఱ [1]నూల్కొని వృష్ణివీరు ను
ద్దురరథ ముద్ధతిం బెనఁచి తొండమునఁ వెస నెత్తి వీచి వై
చె రయముమై నతం డిలకుఁ జిత్రముగా [2]నెడ దాఁటి పోయెఁ బె
చ్చెర గజ మొండుమైఁ గవిసి చిందఱవందఱ సేసె మూఁకలన్.

325. క. సారథి తురంగముల మెలు
పారంగాఁ [1]దఱమి తెచ్చి యవికల మగునా
తే రల్లఁ దేర సాత్యకి
వీరము వొలి వోవకుండఁ బ్రియమున నెక్కెన్.

326. ఉ. భీముఁ డుదగ్రతం గవియఁ బెల్లగునాకరిచేతిశీకర
స్తోమమునం దురంగములు దోఁగి కడున్ వెగ డొంది యూడ్చె సం
గ్రామవినోదలీలకు విభూతము గాఁగ రథంబు నప్పు డు
ద్దామపరాక్రమస్ఫురణఁ దాకి సుపర్వుఁడు సచ్చె హస్తిచేన్.

327. వ. ఆతనిపడుట గనుంగొని సౌభద్రుండును ద్రౌపదేయపంచకంబును జేకితా
నుండును ధృష్టకేతుండును యుయుత్సుండును గడంగి సామజంబుపై శర
వర్షంబులు గురిసిన నది కోపించి యురవడించి.

328. క. పదముల రథవాహంబులఁ
జదుపుచుఁ బై కొని యుయుత్సుసారథిఁ జంపన్

---

323. 1. ఱిచ్చవడగ - హ.

324. 1. మార్కొని - హ. 2. వెసదాటి - ఉ. ఊ. ఘ. జ. య.

325. 1. దరమితెచ్చి, దడమితెచ్చి - అనిపాఠములు; బూన్చి తెచ్చి - వా.

బెదరక యభిమన్యునితే
రొదవిన నది యెక్కి యాతఁ డుద్ధతి నేసెన్.

329. క. నరతనయప్రముఖరథికవరులు
నిభమ మీఁద [1]నేయువాలమ్ములు ని
ష్ఠుర[2]గతి శరద భ్రమువై
బరగుతరణికిరణచయము పగిదిం బొలిచెన్.

330. క. రభసంబునఁ బ్రాగ్జ్యోతిష
విభుఁడు గరిం గొలుపుటయును వెస నది యరివీ
రభయంకరముగ వారల
ప్రభ సెడ నరదములు వై చేఁ బలుదెసలఁ బడన్.

331. ఆ. ఇట్లు భీమసేనునేపు నర్జునసుత
ప్రముఖు లై నయలఘురథికవరుల
జృంభణంబుఁ జెడినఁ జేడ్పడి చెడి పాఱఁ
జొచ్చేఁ బాండురాజసుతులసేన.

332. క. [1]నలి భగదత్తుఁడు గదుపుల
వెలుచుపసులవానియట్ల విలసద్గతి న
బ్బలము నెగువ [2]ధూళియు నా
కులసంరావంబు గగనకుహరము నిండెన్.

333. క. అని చెప్పి సంజయుఁడు గురు
జననాయక యపుడు సవ్యసాచిరణము ది
క్కునఁ జిత్తం బిడి యడిగితి
విను మయ్యోధవరుతెఱఁగు విస్పష్టముగాన్.

334. వ. అనవుడు నాంబికేయుం డాకర్ణనవాంఛ మిగుల నది నెప్పు మనుటయు
నాతనికి నాసూతనందనుం డిట్లనియె.

---

329. 1. గురియు – ఖ. ద. న. వ. 2. జలగళదభ్రముపై – హ.

332. 1. లలి, అలరి, యిల – అనిపాఠములు. 2. దోలెడు – జ. ట. ద. బ. శ.

-: అర్జునుఁడు భగదత్తునిదెస రథంబు దోలు మని కృష్ణునితోఁ జెప్పుట :-

సం. 7_26_1

335. క. అంతకు మును భగదత్తుని
దంతి యసమసమర[1]కేళిఁ [2]దాఁ గని హరితోఁ
గుంతీసుతుఁ డిటను మన
మెంతయు వెస బలములోని కేఁగఁగవలయున్.

336. వ. అది యెట్లంచేని.

337. చ. [1]బిరుదు జితశ్రమంబు బలభేదనశాలి మహోగ్రశస్త్రపా
తరయము సైఁప [2]నోపు భగదత్తునియేనుఁగు దానికోల్తలం
[3]దిరుగక పోర నెవ్వరికిఁ దీఱదు నీవును నేను లేనిచో
భర మగు నేఁడు రాజునకుఁ బావనికిం దలఁ కొందెడుఁ మదిన్.

338. ఆ. అనిన నట్లకాక యని శౌరి యరదంబు
ద్రిప్పి యాత్మసేనదిక్కు వోవ
నిచ్చుటయును వెనుక నెయిది సంశప్తకు
లార్చి [1]వేర్చి కురిసి రస్త్రసమితి.

339. వ. ఇట్లు చతుర్దశసహస్రరథికముఖ్యులు బెట్టు ముట్టిన.

340. క. బలములఁ గావఁగఁ జనుటయు
నలవు మెఱయ [1]మగిడి వీరి నడఁగించుటయుఁ
వలయుపనులయం దిప్పుడు
దలఁకొని [2]యెద్దానిఁ [3]జేయఁ దగవో నాకున్.

---

335. 1. లీలఁ - ట. ద. వీ. శ. ష. 2. దాకగ - వ.

337. 1. కరువలిపట్టి శత్రుజనభాదనశాలి - వ. 2. నేర్చు - జ. బ. 3. దిర మయి పోర- ఔ. ఖ దిరముగఁ బోర - శ.

338. 1. పెలుచ కురిసి - అ. ఆ. ఇ. ఈ. పెక్కు ప్రతులు.

340. 1. వేగ - హ. 2. మును జేయ నేది తగవో నాకున్ - హ. 3. సేత - ల.

341. వ. అని వితర్కించి వివ్వచ్చుండు సంశప్తకవధంబ యుచితంబుగా నిశ్చయించి మరలి గాండీవ[1]గుణక్వణన మేదురరోదసీకుహరుండును దేవదత్తధ్వానవిదళిత[2]దశదిశాసందోహుండును నై దివ్యబాణంబులు పరగించినం గేతనాత పత్రచామర[3]వ్యజనంబులును భేరీశంఖకాహళమృదంగంబులును యుగాక్షరథాంగకూబరంబులును దంతకుండాల[4]కుంభాకుళదండంబులును ఖుర స్కంధవాలంబులును ధనుశ్శరముసలముద్గరతూరికాకుంతంబులును దనుత్రాణకంకట మస్తకచ్ఛేదంబులును మకుటకేయూరహార కంకణాంగుళీయకంబులును శిరఃకరవక్షఃకుక్షికటిచరణంబులును దునియలుం బటీయలుం దుమ్ములుం బొళ్లు నై రాలిన న్నేల ఘోరంబును నభిరామంబు నై యుండె సర్వభూతంబులును భీభత్సుం బ్రశంసించెఁ గంసారి విస్మయప్రమదమగ్నమానసుఁ డయి కిరీటిం గరతలంబున నప్పళించి యగ్గించె నివ్విధంబున నవ్వీరరథికులం బిలుకుమార్చి పేర్చి రథాంగపాణిం జూచి రథం బింక రయంబున నక్కడకు నడపు మనుటయు.

342. అ. ఆతఁడట్ల చేయ నరవాయి గొనక సు
శర్మ దాను ననుజచయముఁ బెలుచ
[1]నెయిది పార్థపార్థ యిట్లు వోఁదగునె యీ
మనికిఁ బిలువఁ బిలువ ననిన నతఁడు.

343. క. పిలిచిన మరలమి దగ ద
బ్బలములఁ గాచుటయు వలయుపని యైనది నీ
[1]వలసినవిధంబు సేసెదఁ
దలఁకొను [2]మొకతెఱఁగు దైత్యదర్పధ్వంసీ.

344. చ. అనుచు మురారిఁ జూచుటయు నాతఁడు దేరు మరల్చ మోమునం
గినుక మునుంగ నవ్వొలయఁ గ్రీడి త్రిగర్తుని చాపదండకే

---

341. 1. గుణచండక్వణన – హ. 2. దశ – వెక్కు ప్రతులలోలేదు. 3. ధ్వజంబు – ఈ. త. 4. కుంభవంశ – వా; కుంభాంకుశ – కొన్ని ప్రతులు. 5. శ్మశానిముసల – కొన్ని ప్రతులు.

342. 1. నేగి – ఈ; నడరి – ప.

343. 1. వలచిన – ఇ. ఉ. ఊ. ఎ. ర. కొన్ని ప్రతులు. 2. మేపనికైన – ఊ. ఎ. ఏ.

తనములు ద్రుంచి వైపడినతమ్ముల నంతకుప్రోలి కన్ని యా
తని నవలీల నొంచిన నతండు [1]వెసం బడి మూర్ఛ వోపుడున్.

345. వ. మగిడి యట నిరూపించి నారాయణు నుద్దేశించి.

346. సీ. [1]పాఱెడుమనసేన పరగెడుఁ [2]బెందూళి నభము గోలాహలక్షుభిత మయ్యె
భగదత్తశుండాల మెగచుచు నున్నది పఱపుము వెసదాని[3]పై రథంబు
నావుఁడు నతఁడు మహావేగమున రథ్యములఁ దోలఁ[4]గఁ గిరీటి యలవుఁ జలము
మెఱయంగ నీమొన మెఱుఁగుపాలమ్ముల [4]నఱుము సేయుచు సింహ
నాదమునకుఁ

తే. భ్రాపు లై దేవదత్తంబు[5]రవము గుణము
రావమును దిక్తటంబుల వ్రయ్యఁ జేయ
వచ్చి వివ్వచ్చుఁ డడ్డంబు సొచ్చె వీఁకఁ
జండ[6]చేష్టితోద్దండవేదండమునకు.

347. క. అనిన విని ధృతరాష్ట్రుం డి
ట్లను సంజయుతోడ భీషణాటోపత న
ర్జునుఁ [1]డి చ్చెయిదిన భగద
త్తుని కతనికి నేనిభంగి దుర మయ్యెనొకో.

348. ఉ. నావుడు నాతఁ [1]డాధరణినాథున కి ట్లను నట్లు దాఁకినం
జేవ దలిర్ప విక్రమ[2]విజృంభులుఁ జై భగదత్తుఁ డుగ్రకా
ణావలిఁ కార్ముపైఁ బఱపె [3]నన్నియు నవ్వుచుఁ ద్రుంచి వైచి య
ద్దేవసముండు నొంచె దృఢదీప్తశరంబుల దంతి నాతనిన్.

---

344. 1. వసంబరి – అ. ఆ. ఈ. ఉ.

346. 1. పాఱెడి – అ. ద. న. శ. 2. గెంధూళి – పెక్కు ప్రతులు. 3. నలిగిట్టి – ఆ. ఉ. ఊ. ఏ. ర. కొన్ని ప్రతులు. 4. నఱుకుఁ దగ సంహా – శ. ష. 5. పాంచ జన్యారావమును – ఏ. ఐ. 6. దోర్దండవేదండతండ – జ. ట బ.

347. 1. డ చ్చెదిరిన – ర. వీ. శ. ష. కొన్ని ప్రతులు; డట్ల యడర – హ.

348. 1. డమ్మనుజ – ఊ. ఎ. ఏ. 2. విజృంభితు డై – ఊ. ఎ. ఏ. 3. నవ్విళుంబులు – వీ. శ. ష.

349. తే. అలుఁగుటమ్మ్రొ ఱ చాఁకిన నలిగి భద్ర
[1]కుంభి రౌద్రంబు సొంపారఁ గొలిపె నతఁడు
వారిసేనల గోపికావరుఁడు నరుడు
దెగిరి తెగి రనుపలుకుల దిగులు వుట్ట.

350. క. బలువిడిఁ గరి గవియుఁడు వెసఁ
దొలఁగించె రథంబు వెరవుతో హరి యది యి
ట్టుల మగురయమునఁ జని త
ద్బలము బడల్పడఁగఁ జేసెఁ బార్థివముఖ్యా.

351. క. హరి నేమియు నన నేరక
కరిదెసఁ గనుఁగొనుచు నవుడు గఅచుచుఁ బో ని
మ్మ్మరద మని పలికెఁ గవ్వడి
హరులను సమ్ముఖము సేసె నతఁ[1]డు గరటికిన్.

352. క. శౌరిమెయిని భగదత్తుఁడు
వారసములు [1]నినిచి యేసె నరుఁ డల్గి మహో
దారోద్ధతిఁ దచ్ఛాపని
ధారణ మొనరించి గ్రుచ్చెఁ దనువునఁ దూపుల్.

353. సీ. కోపంబు గదిరి ప్రాగ్జ్యోతిషపతి చతుర్దళతోమరము లింద్రతనయుమీఁద
నడరించుటయు [1]నని పొడి సేసి క్రీడియేనుంగు పక్కెర చిఱునుగ్గు సేయ
నది గప్పియున్న [2]మేఘావలి విచ్ఛిన [3]కొండచందంబున నుండె శక్తి
గొని భగదత్తుండు దను[4]జభంజను వైవ నడుము [5]ముత్తునియగా
నటికెఁ బార్థుఁ

---

349. 1. దంతి...దజిమె నతఁడు – వీ. శ. ష. స. ళ.

351. 1. డుం గరికిన్ – వ. కొన్ని ప్రతులు.

352. 1. నించి – ఆ. ఊ. ఎ. ఏ.; గ్రుచ్చి – ద. వ.

353. 1. నెడ పొడి సేసి – ఈ. ఉ. ఊ. ఎ. ర. స. హ. ళ. కొన్ని ప్రతులు. 2. మేఘాలి విచ్ఛిన పొల్చుకొండ – క. డ. వ. హ. 3. నొప్పారు గిరిభంగి – ఈ. 4. జాంత కుని వైవ, – పెక్కు ప్రతులు. 5. తు త్తునియగా – ఆ. ర.

తే. డాతపత్రంబు [6]దునిమిన [7]నతనిమకుట
మతఁడు [8]ఘనతోమరంబున నగలఁ జేయ
మెచ్చుఁ గినుకయుఁ బొడమ విచ్చుఁ డుగ్ర
విశిఖస ప్తతిఁ జొనిపె నవ్వీరు[9]మేన.

354. మ. రభసో[1]ద్రగతఁ [2]బూన్చి దీప్త లడరం బ్రాగ్జ్యోతిషాధీశ్వరుం
డభిమంత్రించి నిజాంకుశంబు ధవిజేంద్రాపత్యవక్షుంబు సూ
చి భుజోల్లాసవిభాసి యై పెలుచ వై చెం దద్బలం బెల్ల భూ
రిభయోద్రేకతరంగితం బగుచు ఘూర్ణిల్లంగ రౌద్రాకృతిన్.

355. ఉ. అప్పుడు శౌరి పార్థునకు నడ్డమ గాఁ దన[1]మే నమర్చి ను
న్నఁ బ్పెసలారు [2]పేరురము [3]నఁ ధరియించిన నమ్మహాస్త్ర[4]మం
దొప్పె నవారుణాంబుజ[5]కృతోజ్జ్వలమాలిక యై [6]చిరస్థితిం
జొప్పడి నూతనాభ్రతలశోభిత మైన మెఱుంగుచాడ్పునన్.

356. చ. కనుఁగొని ఫల్గునుండు మురమర్దన యిట్లనునయ్య [1]సొంపు నొం
దినకరుణావిశేషమునఁ దేరికి సారథి వై తి గాక యే
పను[2]లును బూని [3]చేయు టిది పాడియె తేజము నీవు దప్పఁ జూ
చిన [4]జెడదే ననుం జులుకఁ బేసితి మాటలు వేయు నేటికిన్.

---

6. ద్రుంచిన – ట. ద. నరికిన – ఔ. న. 7. నలిగి – వ. 8. శిఖర తోమరమున– హ. 9. నొడల – ఆ. ఇ. ఈ. ల. కొన్ని ప్రతులు.

354. 1. ద్రేకముతోడ – ప. బ; ద్రేకత బూన్చి – ఒ. 2. జూచి – ఖ. జ. ఝ. ట. ఠ. వ; బూని – హ.

355. 1. మేను సేర్చినన్, మేన జేర్చుడున్–అని పాఠములు. 2. వక్షమున గ్రక్కున నిల్చిన నమ్మహా – అ. 3. గ్రాల ధరించిన యమ్మహాస్త్ర – వీ. 4. మట్లొప్పి – ఊ. ఎ. ఏ; ఔ. 5. సముజ్జ్వల – గ. జ. ట. బ. 6. రణస్థలిన్ – గ. జ. బ; రణస్థితిన్ – అ. ప. వ.

356. 1. పెంపు నొందిన–ష. 2. లకు బూని–ఇ. ఊ. ఏ; లకు బూని నీకిదియు పాడియె– ఊ. ఏ. 3. చేయు డిది పాడియె – అ. ఆ. ఉ. ఒ. ఖ. కొన్ని ప్రతులు; చేయనని పాడియు దేజము – ర. 4. నగరే – ద. వ.

357. వ. అని దూఱినం గృష్ణుండు దొల్లి భూమిదేవి గామించి యోగనిద్రాసమ
యావసానసుప్రబుద్ధుం డై యున్నవిష్ణుకడకుం జనుటయు నతండు తత్సం
గతిం బీతుం డై యున్నాతికి వరం బిచ్చుటయు నవ్వరంబున [1]నవ్వెలంది
యం దుదయించిన నరకునకు వైష్ణవాస్త్రంబు విధేయం బగుటయు నది
భగదత్తాయత్తం బై యునికియుం [2]దద్ఘోరసాధనంబు దనకుఁ దక్క నొరు
లకు నోర్వ రామియు నెఱింగించి యది యట్ల కాక దీన [3]నెగ్గేమి యని
మఱియుం దగుమాటలం గిరీటి [4]ననునయించి విరోధిం జూపి వీఁ డిప్పరమ
సాధనంబు వృథ [5]యగుటం జేసి వెఱంగు పడియున్న వాఁడు వినితండ్రిని
నేను దెగఁ జూచిన ట్లీకూరకర్మునిఁ బిలుకుమార్పు మనినఁ గొండొక
[6]దేఱి యాతండు గాండీవగుణంబు సారించి దృఢముష్టి నేయుటయు.

–: భగదత్తుండు సుప్రతీకంబుతోడ నర్జునుచేఁ జచ్చుట :–

సం. 7–28–40

358. ఉ. వాలిక దొడ్డనారసము వజ్రము శైలము దాఁకునాకృతిఁ
ఫాలముమీఁదఁ దాఁకిన నిభంబు [1]వెసం బడి కొమ్మ లూఁతగా
వ్రాలుడు నర్ధచంద్రరుచిరప్రదరంబునఁ ద్రుంచె బాణవి
ద్యాలసితుండు గ్రీడి భగదత్తునికంఠ మకుంఠితోద్ధతిన్.

359. వ. ఇట్లు దంతిని భగదత్తునిం [1]బరిమార్చి మాఱు లేక మలయు మధ్యమపాండ
వునిం గనుంగొని శకునితమ్ములు [2]వృషకుండును నచలుండును దాఁకిన
నతండు వృషకుని రథరథ్యసూతధ్వజచ్ఛత్ర చామరంబులు రూపఱి నఱకు
టయు నాతండు సోదరునిరథం బెక్కి నప్పుడు వారి కడ్డుపడిన గాంధార

---

357. 1. నన్నాతియందు – ఊ. ఎ. ఏ. 2. దద్ఘోరాపాతంబుదనకు – అ. ఆ. ఇ. ఈ. వెక్కు ప్రతులు. 3. నెగ్గేమి – వెక్కు ప్రతులు; నేమి – వా. 4. ననూనయించి– శ. ష. వెక్కు ప్రతులు. 5. యగుటకు – కొన్ని ప్రతులు. 6. దెలిసి – కొన్ని ప్రతులు.

358. 1. ధరంబడి; వసంబరి – అని పాఠములు.

359. 1. బిలుకుమార్చి – స; దునిమి – ట. ద. 2. వృకుండును – వెక్కు ప్రతులు.

వీరరథికపంచశతంబుఁ బంచత్వంబు నొందించిన సంక్రందననందను నురవడికిం
దెరలక యొకరథస్థు లగునయ్యిరువురుం బరాక్రమించిన.

360. తే. చేరి యుండుట నువైనవారి నొక్క
నారసంబునఁ బడ నేసె నరుఁడు దానిఁ
జూచి కన్నీరు [1]నించి నీసుతులు సాలఁ
గుంది కర్జును నపుడు మార్కొనియె శకుని.

361. వ. అతండు మాయావి యగుట ననేకమాయలు గల్పించిన మొగిళ్లు [1]వరపి
పాషాణవృక్షవివిధాయుధంబులు విచ్చుచ్చువైఁ గురిసెం బదంపడి తమం
బడరెఁ బిదప నీళ్లు వెల్లిగొనియె మఱియు మహోరగశార్దూలాది క్రూర
సత్వంబులు గవిసె వారి నెల్లను దోడ్తోన దివ్యాస్త్రవేది యగునాసవ్యసాచి
యడంగించి యల్లని నగవుతో ని ట్లనియె.

362. క. మాయలు జూదముతోడన
పోయెం గా కింక నిచటఁ బొసఁగునె యవి మ
ర్యాయకము లడ్డసాళ్లే
నీ[1]యాచవి లేదు పొమ్ము నిలువక మామా.

363. క. అని [1]పలికి [2]వాలుటమ్ములు
తనువున నినుచుటయుఁ గలఁగి ధైర్యము మానం
బును వీటిఁబోవఁ బాఱెను
జననాయక నీమఱంది సరివారు నగన్.

364. ఉ. ఆతఁడు వాఱినం [1]దెరలు నచ్చటిసేనలఁ [2]గాల్మొనంగ నీ
కాతతబాహువీర్యులు బకారియు సాత్యకియుం గడంగి తో

---

360. 1. దొరుగ నీ – న.

361. 1. బరగించి – ఈ.

362. 1. యాసది – అ. ఊ. ఎ. ఏ: యాసలు విడిచి – జ. శ.

363. 1. పలుకుచు వాలమ్ములు – ఊ. ఎ. జ. బ. హ; 2. వాలురమ్ములు – ఙ. ఈ. క. ఘ. చ. శ. కొన్ని ప్రతులు.

364. 1. దెరలె ... సేనలు – కొన్ని ప్రతులు. 2. నూల్మొనంగ – ట. ఠ. త. వ. శ. ష.

డై తనపార్శ్వభాగముల నార్చుచుఁ దోలఁగఁ దోలె ఖేచర
వ్రాతము మెచ్చుఁ గ్రీడి కురురాజును ద్రోణుఁడు నున్న నేలకున్.

365. ఆ. బలము విఱిగి రెండుపాయ లై యిట్టు ల
మ్మనుజవిభుని గురుని మఱువు సొచ్చె
ద్రోణుఁ బొదువుఁ డనుచు దుర్దమలీల నా
దిక్కు వారు గవిసి రుక్కు మిగిలి.

366. క. చనుఁ డడ్డం బాచార్యున
కనునెలుఁగులతోడ సి[1]సుతావలి వెస మా
ర్కొనఁటయు మనసేనలు పురి
కొని పాండవబలముఁ దాఁకెఁ గురువంశనిధీ.

367. క. గురుఁ డొడ్డుగఁ దమకంబునఁ
గురువీరులుఁ బాండుపుత్రకులయోధులు ని
ర్భరసమరద్యూతకళా
నిరతిం గ్రీడించి [1]రు గ్రనిపుణత మెఱయన్.

368. క. శరగురుఁ డెచటికిఁ దటిమిన
వెరవున నచ్చటికి [1]నెల్ల విక్రాంతిధురం
ధరుఁ డగుధృష్టద్యుమ్నుఁడు
బరసము దలిర్ప నడ్డపడి [2]పోరాడెన్.

369. చ. కురుపతి ధర్మనందను లకుంఠితవిక్రమకౌతుకంబునం
బురికొలుపంగ సైన్యములు వోక పెనంగెడు రౌద్రభంగి క
చ్చెరువడి [1]యున్క [2]నిట్టు లని చెప్పఁగ [3]నిప్పుడు నేర నయ్యెదం
గరిపురనాథ చూడ వినఁ గల్గునె యమ్మొయికయ్య మెయ్యెడన్.

---

366. 1. సుతానీకముమా – ట. ద. ప.

367. 1. రస్త్రనిపుణత వెలయన్ – ఊ. ఎ. ఏ.

368. 1. వీరవిక్రాంతి – హ; దరమి – ఊ. ఎ. ఏ. 2. పోరె నృపా – హ; పోరాడున్ – ర. వ.

369. 1. యున్న నిట్టు లని – హ; రెల్ల ని ట్లనియు – ణ. 2. నీసుతుని సేనకు పాండు కుమారు సేనకుం – గ. జ. బ. 3. నేనును నేర – ణ. వీ. శ. ష.

370. వ. అట్టియెడ.

371. క. నీలుఁ డనురాజు గరుసుతు
పై లీలం [1]దేలు వఱపఁ బటువిశిఖమునం
గీ లెడపినజంత్రముక్రియ
నేలం బడ నేసె నతఁడు నృపుఁ డగ్గింపన్.

372. క. చచ్చిననీలునిఁ గనుఁగొని
విచ్చినసై న్యంబు గురుఁడు వెనుకొనుటయు వే
వచ్చినధృష్టద్యుమ్ను ని
నచ్చినయబ్బలము మగిడినం బో రొప్పెన్.

373. వ. అప్పుడు సంశప్తకులు నారాయణగోపాలబలంబులం గూడికొని పఱతెంచి.

374. క. ఓడితిమె మేము రణమునఁ
గ్రీడికిఁ గ్రేడించి రాక గెలువే యతఁ [1]డేఁ
డీ డాఁగి పోయెనొకో మా
తోడిబవర మిట్లు చాను [2]దొలఁగినఁ దెగునే.

375. వ. అనునెలుంగులు నింగి ముట్ట దక్షిణభాగంబునం గవిసినం గవ్వడి యట
నడచి వారికిం గయ్యం బిచ్చిన నత్తెఱపి గని తఱుము కొరవయోధులకోలు
తలకుం గాక దమసేనలు దెరలిన భీమసేనుం డదల్చి మార్కొని.

376. క. తల మిగిలి వచ్చు చాప్లికు
నిలు మని విశిఖముల [1]నొంచె నృపతియు గురుక
ర్ణులు నశ్వత్థామయు న
మ్మలవానలు గురిసి రొక్కమొగి నతనిపయిన్.

---

371. 1. దేరు (సాధురేఫముతో) – వి. శ. ష.

374. 1. డెచ్చో డాగి – ఖ. శ. శర. ష. సూ; డున్, వేడి చెడి దాగెనొకో మా, తోడి – గ. చ; డేవేడీ డాగె నొకోమా – గు తి. ద. స. శ. 2. దొలగుం జనునే – గు. తి.

376. 1. నొంప – వెక్కు ప్రతులు.

377. ప. అతం డంతఱ కన్నిరూపు లై యార్చుచు నేట్లాడె నిట్లొక్కనిం బెక్కండ్రు
వొదివినం గనుంగొని కౌంతేయాగ్రజుండు పురికొలుప నకులసహదేవ
సాత్యకిసౌభద్రు లాసమీరపుత్రునకు బాసట యై దుర్యోధనాదులం దల
పడుటయు రెండుసేనలు గలయ్ బెరసె నిట్లపరాహ్ణంబునం గ్రందుకయ్యం
బయ్యె నం దరదంబులు దాఁకుపెల్లున డొల్లుకరు ను గరవాలధారలఁ
గాననగు కుంభికుంభమౌ క్తికంబులును దురగఖురపుటంబులం గరటి[1]రదం
బులను బెనంగొనుచు వ్రేలు వ్రేవులును దెగిపడియు నంకుశంబులు విడువక
మిట్టిమిట్టిపడు బాహువులును దొండంబులం బెనఁచి యెత్తినం [2]దారును
హయంబులు వ్రేలురావుతులును ముందటికాళ్లు దెగ వేసిన మ్రొగ్గి కూలు
శుండాలంబులును సామజంబు లడరి రథ్యసారథిరథికసహితంబుగా మల్లడి
గొనం ద్రొక్కిన నేలం గలసినరథంబులును నాశ్వికు లొక్కమొగిఁ జెక్కినం
దునిసి పడి యేమిటియంగంబులో యనుసందేహంబునకుం బట్టయి యున్న
పదాతిగాత్రఖండంబులును జూచుఖేచరులకు వెక్కసం బొనర్చె నట్టిసంకుల
సమరంబున ధృష్టద్యుమ్నుండు.

378. క. మన కిది సమయము సుండీ
యని ద్రోణునిఁ జూపి తఱుమ నమ్మొన రథికుల్
గని [1]పొదువుఁడు సంపుఁడు పొరి
గొనుఁడు దునుముఁ డనుచుఁ గూడుకొని యతనిపయిన్.

379. చ. కవిసిన నమ్మహాభుజుఁడు గన్నుల దట్టపుఁగెం వెలర్వ నై
రవముగ దివ్యబాణనికరం బడరించినఁ దేటి చూడ రా
క వెఱఁగు నొంది చిత్తములకె వడి [1]నాఘనయోధు లుండ నీ
రవుతులు జోదులుఁ రథికరాజియు వారిమొనల్ గలంపగాన్[2].

380. మ. తను నత్య్[1]ద్ధతిఁ బిల్చి దుర్దమభుజాదర్పంబు శోభిల్లఁ దాఁ
కినసంశప్తకకోటి [2]నొంచి సమరక్రీడాకళాకౌతుకం

---

377. 1. పదంబులను, రవణంబులను - వ. 2. దొరగు, తూగాడు - అని పాఠములు.

378. 1. పొడువుడు - క. డ. త. ళ.

379. 1. నాహవయోధు లుండ - ర. ఈపద్యము తరువాత 'ఇ' ప్రతిలో నీక్రింది వచన మధికముగాగలదు. వ. అంత నక్కడ నర్జునుండు.

380. 1. త్యుగ్రత - ద. ప. వ. 2. నోర్చి - ఈ. ఖ. వ.

బున నాభీలకపింద్రకేతనపరిస్ఫూర్జత్ప్రభాజాలముల్
వినువీథిం బరగంగ వచ్చె మగుడ వివ్వచ్చుఁ డచ్చోటికిన్.

381. క. చిచ్చునకుఁ దోడు గరువలి
వచ్చినక్రియ భీముకడకు వాసవి యిమ్మై
వచ్చిన మనయోధావళి
యీచ్చవడియె వారిమొన దటిమికొని వచ్చెన్.

382. ఉ. బాసట యై వృకోదరుఁడు పార్శ్వమునం దఱుమంగ వైరిసం
త్రాసనమూర్తి వాసవి శరప్రతతిం దొరఁగించి ద్రోణును
ల్లాసము [1]మాన్పి కౌరవబలంబులు నెత్తురువెల్లిఁ దేలఁగాఁ
జేసినఁ గర్ణ కర్ణ మమఁ జేకొనవే యనుచుఁ భయంబునన్.

-: కర్ణార్జునులయుద్ధము :-
సం. 7-31-49, 50

383. క. తనవెనుక [1]దెసకు పాఱిన
ఘనయోధులఁ జూచి బాహుగర్వస్ఫూర్తిం
దనరుచు నోడకుఁ డోడకుఁ
డని పలుకుచుఁ చాఁకెఁ గర్ణుఁ డమరేంద్రసుతున్.

384. వ. ఱట్లు చాఁకి యతనిపై నాగ్నేయాస్త్రంబు ప్రయోగించిన నతండు వారుణ
బాణంబున [1]వారించి వాలమ్ములు గురియం గూడ కొని భీమసాత్యకిధృష్ట
ద్యుమ్నులు శరత్రయంబులు సూతసూనుమేన నాఁటించిన నతండు గాండీవ
నిర్గతచండమార్గణంబుల మగిడించుచు నమ్మువ్వురచాపంబులు నవ్వుచుం
ద్రుంచి వారలు శక్తులు వైవ వానిం దునిమి వేర్చి యార్చిన నర్జునుండు
నారాచ[2]సప్తకంబున నవ్వీరు నొప్పించి యతనిం దలకడచి తన్నుఁ దల
పడినయతనితమ్ములతలలు మూఁడను భూమిదేవికి బలి సేసె నంత భీముండు

---

382. 1. మాపి - పెక్కు ప్రతులు; మాయ - హ.

383. 1. దెసకు - పెక్కు ప్రతులు; కోడి - వా.

384. 1. మరలించి - ఊ. ఎ. ఏ. 2. నిచయంబున - ఊ. ఎ. ఏ.

రథంబు డిగ్గి వచ్చి గదాదండంబునఁ గర్ణబంధువులం బదివేవురం 3బడలు వఱిచి మరలి రథస్థుఁ డై వేఱొక్కవిల్లు గొని విశిఖంబులు వఱపి యంగ పతియంగంబులం దురంగశరీరంబులను నొప్పించె నాలోనన యప్పాంచాల వరసుతుండును వై నేయుండును నొండు4విండ్లు గొని యతనిసారథి యొఱ గను జాపంబు విఱుగను నేసి రాసమయంబున దుర్యోధనుండును ద్రోణ జయద్రథులుఁను 5నెయిది శాత్రవసముద్రంబున మునుంగకుండ నారాధేయు నుద్ధరించి రట్టియెడ.

385. క. ఉభయబలంబులుఁ బురికొని
1యిభరథతురగభటతతి మహిం గూలఁగ 2న
తుభితము లై పోరాడెం
బ్రభువులు వెసు దన్ని చూడఁ బార్థివముఖ్యా.3

386. సీ. కాలువ లై పాఱుకీలాలజలములఁ దేలి 1పోయెడుమృతదేహములును
బ్రేవులప్రోవుల పెల్లునఁ జిత్రితచ్ఛాయఁబు లగుమాంససంచయములుఁ
గరిహయంబులకళేబరములక్రిందఁ గొండొకతోఁచు భటగాత్రనికరములును
దలలపెందఱచులో మిలమిల మెదలెడు కరపదం2బుల నవఖండములును

తే. రౌద్రభీభత్సనర్తనరంగభంగి
నపుడు సమరాంగణము ఘోర మయ్యెఁ జూడ
ద్రోణఫల్గుననిష్ఠురోద్ధురనిపాత
జాత మగు నమ్మహోదృట3సంకులమున.

---

3. బడనేసి – కొన్ని ప్రతులు. 4. విళ్ళు – కొన్ని ప్రతులు. 5. నెదిరి – అ. ఊ. ఏ. ట.

385. 1. యిభాది చతురంగబలములు మహిం – అ. ఆ. ఈ. ఉ. శ. హ. పెక్కు ప్రతులు. 2. సంక్షుభితము లై – ఆ. ఉ. ఊ ర. వ హ. కొన్ని ప్రతులు. 3. ఈపద్యము తరువాత 'న' ప్రతిలో నీక్రింది వచనమధికముగా గలదు. వ. అట్టి యవసరంబున.

386. 1. పారెడు, యాడెడు – అని పాఠములు. 2. బులు నూరు ఖండములును – ఖ. గ. శ. ష. 3. సంగరమున – ఇ. ఔ. చ. జ. బ.

387. వ. అంతం బతంగుండు పశ్చిమా[1]చలంబునవులకుం జనిన సంధ్యారాగంబు సొంపునఁ గెం పినుమడించునెత్తురుమడువుల నోలలాడుభూతబేతాళంబులను శవకబళనలోలంబు లగుసృగాలంబులను [2]మాంసచర్వణకోలాహలబహుళంబు లగుకంకగృధ్రాదివక్షికులంబునుం జూచియుఁ బాండవబలంబు సమయసముచితం బగుసమర[3]విరామంబునకు నున్ముఖం బగుట యెఱింగియు మున్ను సవ్యసాచియురవడికిం గాక తమమొన దెరలుచునికిం జేసియు [4]నదియు మెయిగా నాచార్యుండు దొరలకుం జెప్పి సేనలం దివియ నియోగించెఁ బాండవసైన్యంబులును మరలె నివ్విధంబున నుభయసైన్యంబులు నిజస్కంధావారంబులకుం జనునవసరంబున మనజనంబులు ద్రోణప్రతిజ్ఞాభంగంబును ఫల్గునపరాక్రమస్ఫురణంబును నతనియెడ నచ్యుతునకుం గల [5]సౌహార్దవిశేషంబును నుగ్గడించుచు విన్న నై పోయిరి వేగుటయుఁ గయ్యంబునకు వెడలునప్పుడు విషాదవివర్ణవదనుం డగుచు నీతనయుఁ డెల్లయోధులు వినం గుంభసంభవున కిట్లనియె.

388. మ. వెనుపార వర మిచ్చి [1]తట్లు [2]గడిమిఁ భీమాగ్రజుం డాజిఁ గి
ట్టినఁ బట్టం గడునగ్గ మైనయెడఁ గ్రేడిం దెప్పు ని ట్లైనఁ జా
లనివాఁ డందురు నిన్ను నన్నుఁ గుటిలాలాపంబులఁ వెట్టిఁ జే
సిన నీ కైనది యేమి యాశ్రితగుణశ్రేష్ఠుండు వంచించునే.

389. వ. అనిన విని గురుం డప్రీతుం డయ్యును గటకటం బడక యతనితో ని ట్లనియె.

390. ఆ. నరునివిక్రమంబు నారాయణునిమహా
త్త్వంబు నెఱిఁగి యెఱిఁగి తగునె యిట్లు
వలుక ధర్మపుత్రుపైఁ జేయి [1]వదలక
వారు రారె పెక్కువారుస లధిప.

---

387. 1. చలశృంగంబునవుల - కొన్ని ప్రతులు. 2. మాంసాక్రమణ - శ. ష. పెక్కు ప్రతులు. 3. విహారంబునకు విముఖంబు గాకునికి యెఱింగి-వీ. శ. ష. కొన్ని ప్రతులు. 4. నదియ మేలుగా - ఖ. డ. త; నదియ మెల్పుగా - ఊ. 5. స్నేహార్ద్ర - హ.

388. 1. యట్లు, తెట్లు - అని పాఠములు. 2. కరుణన్ - ఎ.

390. 1. పుచ్చగ - కొన్ని ప్రతులు.

391. ఉ. ఎవ్వరి నెట్లు నేసెదనొ యేర్పడఁ జూడుము [1]నేఁడు పోరికిన్
గవ్వడి రాకయుండఁ దొలఁగం గొనిపోవఁగఁ జాలువారి నీ
వెవ్వరి నైన బంపు మిది యేటికి నొండొకబుద్ధి నేసెదే
నవ్వుచుఁ బల్కినఁ ధరణినాథ య[2]సత్యము గల్గ నేర్చునే.

392. వ. అనవుడు.

393. మ. విని సంశప్తకు లేము దక్క నొరు లావివ్వచ్చు భంగించి బె
ట్టనికిం జాపి [1]యలంప నేర్పు గలరే యంచుఁ వెసం బోయి పి
ల్చిన నప్పార్థుఁడు నుద్ధతిం జనుడు నక్షీణోగ్రశస్త్రాస్త్రవ
ర్తనఘోరం బగుసంగరం బచట [2]రౌద్ర[3]స్పీత మైఁ జెల్లగన్.

394. వ. ఇక్కడ భారద్వాజుండు పద్మవ్యూహంబు [1]గావించినం గాంతేయాగ్రజు
నను[2]మతి నభిమన్యుం డయ్యెడ్డు భేదించి సొచ్చి బృహద్బలలక్ష్మణప్రభృతు
లగు భూపతులను భూపకుమారులను బెక్కండ్రం జారిసమరి యనేకయోధ
వీరవిక్రమసంకులంబునం జిక్కువడి యుక్కు [3]మురిసినట్లు సమసిన మనమొ
నలు సెలంగుచుం జాండవబలంబులు పొగులుంచుం దమతమ[4]యునికి
పట్లకుం జనియె నని సంజయుండు ధృతరాష్ట్రునకు సౌభద్రుండు వడుట
నెప్పె ననిన విని నాఁటికయ్యంబుకలరూపంతయు నేర్పడ నెఱిఁగింపు మను
టయు.

395. ఉ. సాత్యవతేయవాఙ్మయవిశాలగృహస్ఫురితప్ర[1]దీపికా
ప్రత్యయగోచరా విహృతిభగ్ననిశాచరశాంతబోధసం
పత్త్యవినాభవన్మహిమభాసురసంభృతభూ[2]సురాళిసాం
గత్త్యవివిక్తయుక్తజనకౌశలభావిత దేవసేవితా.

---

391. 1. నేటిపోరికిం – ఓ. ర. 2. సత్యత – ల. శ. ష. కొన్ని ప్రతులు.

393. 1. యలర్ప – న. బ. హ. 2. నుగ్రస్ఫీత మై – ల. హ. 3. స్ఫీత – పెక్కుప్రతులు; స్ఫూర్తి – వా.

394. 1. సంఘటించిన – ఱు. క. డ. ర. వ; పన్నిన – ఒ. 2. మతంబున – ఈ. ఱు. ఔ. గ. 3. మడిసె – అ. ఎ. 4. విడిదలలకుం – ఱు. ఎ.

395. 1 దీపికా – అ ఱు. ఎ. ఘ. ఝు. ర. స. శ. హ. 2. సురాది – కొన్ని ప్రతులు.

396. క. వేదశిరోమణిచరణా
నాదాంత[1]స్మారకరణ నైషిక[2]తరణా
భేదరహితప్రకారా
వాదవిదూరా విరించి[3]వర్యవిహారా.

397. మాలిని. అనుపమహితవిద్యా వ్యక్తయోగానురక్తా
దనుజమథనలీలా స్తవ్యశాంతానుభావ్యా
జననమరణదుఃఖో[1]త్సారి [2]సర్వోపకారీ
సనకముఖయతీంద్రాసన్న నిత్యప్రసన్నా.

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధానవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయిన
శ్రీమహాభారతంబున ద్రోణపర్వంబునందుఁ
బ్రథమాశ్వాసము

---

396. 1. స్ఫార, స్ఫురణ - అని పాఠములు. 2. శరణా, కరుణా - ఆని పాఠములు.
3. వర్ణ - శ. పెక్కు ప్రతులు; వర్ణ్య - క. ష. స. ళ; వర్ణ ప్రవరా - హ.

397. 1. త్సాది - ఊ. ఏ. ఘ. ఝ. 2. సంహారకారీ - జ. బ.

# శ్రీమదాంధ్ర మహాభారతము

## ద్రోణపర్వము - ద్వితీయాశ్వాసము

—o—o—o—

1. క. శ్రీకర భక్తాంభోధిసు
ధాకర చక్రత్రిశూల[1]ధారణ రక్షో
భీకర నిర్భరతరకరు
ణాకరదృగ్దీప్తినికర హరిహరనాథా.

-: ద్రోణుని మూఁడవనాఁటి యుద్ధము :-

సం. 7-32-25

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లు దనమనుమండు మృతిం బొందుట విని ధృతరాష్ట్రుండు.

3. ఉ. చిత్తము వొక్కెడుం బురుషసింహునిఁ బౌత్రకులాగ్రగణ్యు న
త్యుత్తమతేజు భూరిగుణు నొప్పెడు మెత్తనిమేనివాని నె
ట్లుత్తలవెట్టిరో పలువు రుగ్రమనస్కులు గూడి యక్కటా
యత్తెఱఁ గెల్లఁ దేటపడు[1]నట్లులుగా వివరించి చెప్పుమా.

4. వ. [1]అనుటయు నమ్మానవపతికి సూతసూనుం డిట్లను నట్లు భారద్వాజుండు పద్మవ్యూహంబు [2]సంఘటించునెడ వివిధదేశంబులరాజులు దళంబులును

---

1. 1. చారుణ - ఱు.

3. 1. నట్లుగ నాకెరిగించి - వ; నట్లుగ నా కెరిగింపు సంజయా - ఆ. ఓ. చ. జ. బ; నట్లు దగన్ వివరించి, నట్లు కడున్ వివరించి - అని పాఠములు.

4. 1. అని యడిగిన - పెక్కు ప్రతులు. 2. సమకట్టునెడ - త.

రాజకుమారులు గేసరంబులును గర్ణదుశ్శాసనబహుళసేనాపరివృతుం డయి కురువిభుండు గర్ణికయునుం గా నభేద్యభంగి నొనర్చిన నది వలయాకారం బగుటం జేసి చక్రవ్యూహంబు ననం జను నమ్మొగ్గరంబు[3] మొగంబునం దాను దర్పంబు మెఱయ నెఱయం బొలిచి నిలిచె మఱియు వలయునెడలకు లావై జయద్రథగురుపుత్రకృపశకునికృతవర్మభూరిశ్రవశ్శలశల్యులును నీకొడుకులును మనుమలును రక్తమాల్యానులేపనాంబరాభరణంబులు శోభిల్ల నిలిచిరంత భీమసేనప్రముఖం బైనపాండవబలంబులు గదియ నడచె నందు సాత్యకిధృష్టద్యుమ్నకుంతిభోజులును జేకితాన[4]ఋత్రధర్మఋత్రవర్మలును ధృష్టకేతునకులసహదేవులును నుత్తమౌజశ్శిఖండియుధామన్యులును ఘటోత్కచవిరాటద్రుపదులును ద్రౌపదేయకేకయస్సృంజయసముదయంబును [5]నుక్కునం దటిమి యక్కుంభసంబభంవుం దలపడిన నవ్వి యవ్వీరుండు వాఁడి మిగులు బలుతూపులం దనవేఁడిమి సూపిన నమ్మేటివిలుకాని మొగంబున నిలువనోర్వక యాసై నికప్రకరంబు దిరుగుడు వడిన వెక్కసంబును వెఱఁగుపాటును వెల్లఁదనంబునుం గదుఁర గౌంతీయాగ్రజుం డూరకుండి కర్ణికారకేతుస్స్ఫీతుండును నుత్సాహశౌర్యసంపద్దుర్నిరీక్ష్యుండును నగు సౌభద్రుం గనుంగొని వీఁడు దక్క నొరు లీధృఢవ్యూహంబు భేదింపం జాల రని మనంబున నిశ్చయించి యక్కుమారు నుద్దేశించి.

5. సీ. ఈయొడ్డు భేదింప నే మెవ్వరము [1]నేర మర్జునుండును నీవు నచ్యుతుండుఁ
బ్రద్యుమ్నుఁడును [2]దక్కఁ బార్థుఁడు మనల నుల్లస మాడకుండ
నీలావు మెఱపి
భేదించి మాకెల్ల బ్రియ మొనర్పు కుమార యనవుడు నతఁ డానవాబ్జ మలర
దీనిముఖంబు భేదించుతెఱంగు నా కెఱిఁగించె మాతండ్రి యేను దెఱపి

ఆ. నేయ నేర్తుఁ జొచ్చి చించి చెండాడెద
మూఁక [3]లెల్లఁ జుట్టుముట్టినపుడు

---

3. ముఖంబున - కొన్ని ప్రతులు. 4. ఋత్రధర్మ - ఈపేరు కొన్ని ప్రతులలో లేదు.
5. నుక్కు మిగిలి - కొన్ని ప్రతులు.

5. 1. జాల - ఊ. ఎ. ఏ. ఘు. 2. గాని - కొన్ని ప్రతులు. 3. పోర జుట్టుముట్టి - అ. ఆ. ఉ. ఊ. ర. కొన్ని ప్రతులు.

వెడలు నట్టి [4]వెరవు విన దాని కేమి నా
చొచ్చు నేర్పు [5]బలువుఁ జూడు మధిప.

6. వ. అనిన విని ధర్మనందనుండు ధనంజయనందనున కి ట్లనియె.

7. క. తెఱపి గొని నీవు సొచ్చినఁ
బిఱుఁదన చొచ్చెదము రిపులు వెల్లగిలఁగ నం
దఱమును మా కిది యెంతయు
నుఱునట్టి[1]వరంబు దీని నొసఁగుము పుత్రా.

8. చ. అనవుడు భీముఁ డిట్టు లను నర్జుననందన నీవు ముంద టి
మ్మొన [1]యొకయింత సించిన నమోఘరయంబునఁ భార్ష తుండు నే
నును ద్రుపదుండు సత్యకతనూభవుఁడుఁ విరటుండు నంతనం
త నడరి [2]చింతు మెల్లెడలు దారుణవిక్రమ [3]జృంభణంబునన్.

9. వ. అనిన విని యభిమన్యుం డాతనియాననం భాలోకించి.

10. చ. నను విను కీచకాంతక [1]మనంబున ద్రోణుఁడు మెచ్చఁ జొచ్చి య
మ్మొనఁ గలఁగింప కిట్లు [2]కురుముఖ్యుఁడు ధర్మసుతుండు గారవిం
చినజతనంబు నిష్ఫలము సేయుదునే నరుఁడుఁ సుభద్రయుం
దనయునిఁ గాంచి సంతసము దాల్చుట యంతయు రిత్తఁ బుత్తునే.

11. చ. ఇదె యొకపిన్న వాఁ డడరి యొక్కఁడు మూఁకల క్రందు దోలెడుం
గదుపు [1]లవెల్చు గోపకుని కై వడి నంచు జనుల్ నుతింపఁ జే
సెద విని మామ ప్రీతి విలసిల్లఁగఁ దండ్రియు సంతసిల్లఁ బె
ట్టిదుఁ డగుకారవేంద్రునకు డెప్పర మయ్యెడుభంగిఁ బేర్చెదన్.

---

4. తెరగు (వు) – ఊ. ఎ. ఏ. య. ల. హ. 5. బలుపు, చెలువు – అని పాఠములు.

7. 1. పదంబు, హితంబు – అని పాఠములు.

8. 1. యిక యింత సొచ్చిన – చ. ద. ల. 2. సొత్తు – ఏ. 3. జృంభణంబునన్ – ఊ. ఏ. గ. వ; ణక్రమంబునన్ – వా. కొన్ని ప్రతులు.

10. 1. రణంబున – ద. ప. వ. 2. కులముఖ్యుడు – ఒ. క. ట. డ. వ. హ.

11. 1. మరల్చు – ద; దెరల్చు – ప; లమల్చు – హ.

12. క. అనిన విని ధర్మసూనుఁడు
దను భ్రీతిం జూచి నీదుధైర్యము శౌర్యం
బును బలమును గీర్తియు వ
ర్ధన మొందెడు మనుడుఁ భార్థతనయుం డెలమిన్.

13. వ. తనసారథి గనుంగొని మనయరదంబు ద్రోణానీకంబుపైఁ బఱపు మనుటయు నాసుమిత్రుం డర్జునపుత్రున కి ట్లనియె.

14. తే. బాలుఁడవు నీవు కుంభజ[1]ప్రముఖసైన్య
పతులు ప్రౌఢులు [2]పెక్కులు బవరములకుఁ
జొచ్చి యెఱుఁగనినీచేతఁ జచ్చువారు
గారు బహువిధసమరకర్కశులు వారు.

15. చ. అనవుడు నల్ల నవ్వి యతఁ డాతని కి ట్లను దేవయుక్తుఁ డై
యనికి బలారి వచ్చినఁ బురారిగణంబులుఁ దానుఁ [1]బన్నినం
గినిసి కడంగి క్రీడియును గృష్ణుఁడు దాఁకిన నే జయింతు మా
ర్కొని యనుచుండుదుఁ సరకు గొందునె ద్రోణునిఁ దోడియోధులన్.

16. వ. అని పలికి వానియాలాపంబు నాలంబు సేసి యభిమన్యుండు పెలుచం దటిమిన వాఁ డనుమానించుచు మనసైన్యంబునకు సమ్ముఖంబుగాఁ దేరు నడపుటయు వారి[1]సేనయుం దోడన కడంగుటయుం గనుంగొని భారద్వాజ ప్రముఖయోధు లొండొరులకుం దలమిగిలి యేచి [2]యెదుర్కొని పెలుచ నిలిచిన సంకులసమరం బయ్యె నట్టియెడ.

-: అభిమన్యుఁడు పద్మవ్యూహంబు భేదించుకొని చొచ్చుట :-

సం. 7_36_12

17. ఆ. మెఱుగు మెఱచినట్లు మెఱయంగ నరదంబు
కర్ణికారకేతుకాంతి నెలుఁగ

---

14. 1. ప్రభృతి - ఖ. వ. వీ. శ. ప్ర. 2. పెక్కండ్రు బరవసమున - ద. వ.

15. 1. వచ్చినన్ - ద. వ.

16. 1. మొనయును - ప. 2. యెదుర్కొనిన సంకులసమరం - పెక్కు ప్రతులు.

నంపగముల గురుని నలయించి కడచి యిం
ద్రజునికొడుకు మొగ్గరంబు సొచ్చె.

18. ప. ఇట్లనన్యభేద్యం బగునాపద్మవ్యూహంబు భేదించి సొచ్చి సౌభద్రుండు
రౌద్రరసోల్లసితమూర్తి యై యందు మహోర్ణవంబునం దిరుగు మందర
నగంబు చందంబునం గాననంబునం జరియించు తీవ్రానలంబు తెఱంగునం
గాలపక్వజనసమాజసంహరణక్రీడనంబు సలుపు భూతి పోలికం గేలీగతుల
మెలంగి యమ్మెయి నమ్మోహరంబు [1]ద్రిప్పు కొలిపియుం బొడి సేసియు
రూపుమాపియు రణవిహారం బొనరింప నవ్వీరవరు నారాచాదినానావిధ
విశిఖవ్రాతంబులు హేతిసంఘట్టనంబున మండుచుఁ గరుల నుచ్చి పోవుచుఁ
దేరుల విఱుచుచు హయంబుల ధట్టంబుల నుఱుము సేయుచుఁ గాల్బలం
బులఁ జదుపుచుఁ గేతువులం ద్రుంచుచు నాతపత్రంబుల నుఱుమాడుచు
రథ్యంబులం గూల్చుచు సూతుల గీటడంగించుచు ధనువులఁ దునుముచు
మైమఱువుల వ్రచ్చుచు భూషణంబుల డుల్చుచుఁ గరవాలంబులఁ ద్రోయుచు
మేనులు సించుచుఁ దూపులు దూలించుచుఁ జేతుల నఱకుచు సబళంబులు
జడియుచుఁ దలలు చిదుముచు నంకుశంబులు రాల్చుచు నెత్తురు లురలిం
చుచు గండలు సెక్కుచు నెమ్మెలు నలఁచుచుం బరగిన నమ్మొన చిక్కు
వడియును సుడివడియును గలంగియుఁ దొలంగియు వెఱచఱచియు విచ్చి
పఱచియు దీనదశకు వచ్చినం గనుంగొని.

19. క. వీఁకమెయిఁ గ్రీడికొడుకుం
దాఁకఁగ నీకొడుకు తలఁచి తఱమి కవిసెఁ బే
[1]రాకలితో నున్నహరిం
దేఁకువ సెడి చేరుకరిగతిం గురుముఖ్యా.

20. వ. ఇట్లు సౌభద్రుఁ డెనయం జూచుసుయోధనుం జూచి శరాసనగురుండు
సైనికవరులకుం జేయి వీచి యెలుం గెత్తి.

---

18. 1. త్రుప్పు డులిపియు – వ.

19. 1. రాకటితో – ఓ. త. శర.

21. క. నరసుతున కగ్గమయ్యెం
గురుధరణీవల్లభుం డకుంఠితగతి మీ
రరుగుం డేయుం డడ్డము
చొరుఁడు వెరవు లావు [1]నెఱయ శూరత మెఱయన్.

22. వ. అనుచుఁ దనయురదం బద్దెస మొగంబు సేసి పురికొల్పిన.

23. ఆ. కృపుఁడు గురుసుతుండు గృతవర్మ గర్ణుండు
సౌమదత్తి శలుఁడు సౌబలుండు
పౌరవుండు మద్రపతి వృషసేనుండు
గౌరవేశ్వరుండుఁ గడఁగి రపుడు.

24. వ. అట్లు గడంగి.

25. చ. ప్రకటబలాఢ్యు లొక్కటఁ దిరం బయి పల్వురు వీఁక భూమిపా
లకునకు నడ్డ మైనఁ దవులం బడి హు మ్మని నోరికండ నాఁ
చికొనిన ప్రోఁగు బెబ్బులివిశేషము దోఁపఁగఁ బార్థుపట్టి సా
యకముల నొంచినం దెరలి రందఱు [1]లేఁబులపిండు [2]నాకృతిన్.

26. వ. ఇవ్విధంబున నయ్యోధవరులు విచ్చిన విల్వచ్చుకొడుకు వేర్చి యార్చుటయు
నాచార్యుండు వీడు వీరిచేత నిలువం డని తా నరిగి యన్నరనందను నెదు
ర్కొనిన వారును గూడుకొని పొదివిన.

27. క. అతఁ డందఱమార్గణములు
నతిరయమునఁ ద్రుంచుచుం దదంగముల శర
ప్రతతులు నించుచుఁ బోరఁగఁ
బతి సేనకుఁ జేయి వీచె బరవస మలరన్.

---

21. 1. మెరయ - కొన్ని ప్రతులు.

25. 1. లేడులపిండు - వ శ. ష. హ. కొన్ని ప్రతులు. 2. చాడ్పునన్, కైవడిన్ - అని పాఠములు.

28. క. మన సేన వెలుచఁ [1]గడఁగిన
వననిధి వొంగెడు విధంబు వాసవిసుతుఁ డే
చినఁ జెలియలికట్ట తెఱం
గును గావఁగ నయ్యె నపుడు కురువంశనిధీ.

29. వ. ఆసమయంబున.

30. సీ. రారాజుఁ గృపుఁడును భూరిశ్రవుండు మూఁడేసి యమ్ములు
పదియేడు గురుఁడు
వినుము వివింశతి వింశతివిశిఖంబు లాచార్యసుతుఁడు బృహద్బలుండు
నై దు నెన్మిదియును నాఱు శల్యుఁడు స ప్తశరములు గృతవర్మ సౌబలుండు
రెండు బాణములు పండ్రెండుఁ దొమ్మిదియును దుశ్శాసనుండును
దుస్సహుండు

తే. నేసి రర్జున సుతుమీఁద నెల్లవారి
తనువులందును సాయకత్రయము లతఁడు
గ్రుచ్చె నశ్మకుఁ డడరినఁ గూల నేసెఁ
దురగసూత కేతనముల తోడఁ గూడ.

–: దుర్యోధనప్రభృతిమహారథిక లందఱు నొక్కమ్మడి నభిమన్యునిపైఁ గవియుట :–
సం. 7–36–22

31. వ. ఇవ్విధంబున నశ్మకుండు వడినఁ దెరలుబలంబుల మరలనీక పురికొల్పుకొని
యప్పటియాచార్య ప్రభృతియోధులును నీకొడుకులలోనఁ గొందఱును
గ్రందుగం దటిమి యనేకాస్త్రశస్త్రపరంపరలం బొదివిన నొదవినకినుకం
గిరిటినందనుం డందఱమేనులు నానానిశితవిశిఖవేగంబున నెత్తుట జొ తిల ం
జేసి కర్ణుపయిం గవిసి.

32. తే. కంకటము దూటి యంగంబు గాఁడి [1]పోవఁ
గ్రూరనారాచ మేసిన గ్రుక్కె నతఁడు

---

28. 1. నడరిన – కొన్ని ప్రతులు.

32. 1. పార – కొన్ని ప్రతులు.

లీల నట్టిన పఱపి భూపాల నీదు
సుతుల వెనుకకుఁ బఱవె నుద్ధతి దలిర్ప.

33. చ. అడరి నరేంద్రకోటి [1]నుఱుమాడఁగ నత్తఱి శల్యుఁ డెంతయున్
వడిఁ దనుఁ దాఁకినఁ మెఱుఁగు వాలికతూపుల మూర్ఛ వుచ్చి క
ప్పిడికొడు కేచి యుద్భటరవంబున నార్చినఁ బెల్లగిల్లి న
ల్గడలకుఁ జాఁపె నిశ్వక బలంబులు ద్రోణుఁ డెలుంగు సూపఁగాన్.

34. వ. అప్పుడు.

35. క. సురలును సిద్ధులు విద్యా
ధరులుఁ బొగడునలివుఁ జూచుధరణీశులబం
ధురనుతినాదంబులు నం
బరధరణీమధ్యభాగభరితము లయ్యెన్.

36. చ. అన విని యాంబికేయుఁడు మహోద్భుతవిక్రమశాలిఁ [1]పార్థునం
దను మఱి యెవ్వ రట్టియెడఁ దాఁకిరొ నావుడు సూతపుత్రుఁ డి
ట్లను నటు లైన శల్యుఁ గని యాతనితమ్ముఁడు మేను వెంచి మా
ర్కొని పదితీవ్రబాణములు గ్రుచ్చెఁ దదంగములం జెలంగుచున్.

37. వ. అట్లు చె ట్టేసిన [1]వాసవికొడుకు కోపించి.

38. చ. హయములఁ జంపి సూతుఁ దెగటార్చి పతాక ధరిత్రిఁ గూల్చి చా
పయుతము గాఁగ వానిఘనబాహులు రెండును ద్రుంచి యెంతయున్
రయమునఁ దేరు చక్కడిచి రాజులు రాజతనూజులుం గడున్
భయమునఁ దూలిపోవఁ బటు[1]భల్లహతిం దల డొల్ల నేసినన్.

39. వ. ద్రోణకృపద్రౌణికృతవర్మబృహద్బలకర్ణప్రముఖయోధవరు లొండొరులఁ
బేరువేరం బిలిచి బలంబులం బురికొలిపిన రథనేమిగజఘంటాతురంగకింకిణీ

---

33. 1. దునుమాడగ - వ.

36. 1. పార్థనందను - పెక్కు ప్రతులు.

37. 1. వాసవపౌత్రుండు - చ. జ. వ. శ. ష.

38. 1. భల్లమునన్ (లన్) - పెక్కు ప్రతులు.

స్వనసింహనాదమేదురరోదోంత[1]రరౌద్రంబుగా సౌభద్రుం జుట్టుముట్టిన
నతం డట్టహాసంబు నేసి లాఘవలక్ష్యశుద్ధిచిత్రత్వదృఢత్వంబులు [2]మెఱయఁ
గృష్ణార్జునులు గావించునేర్పు మెఱయం బోరునవసరంబున మండలీకృత
కోదండుండును [3]బటుసంధానస్ఫురితశరనికరుండును నై పరివేష
వలయంబులోనం గిరణస్ఫురణదుర్నిరీక్ష్యం డగుతపను ననుకరించుచు
గుణఘోషభీషణంబుగా బెడిదంపునారసంబులు వరగించి యార్చి యూర్జిత
గర్జితం బగుచుఁ బలుపిడుగులు దొరఁగించు ప్రలయకాలవలాహకంబు విడం
బించుచు విజృంభించి భల్లాంజలికర్ణురప్రకూర్మనఖరప్రభృతిబాణవేణికావితా
నంబుల వెగడుపఱిచిన విచ్చినవాహినుల నిలువరింప నేరక నివ్వెఱపడి
యాచార్యుండు సూచుచుండె ననవుడు ధృతరాష్ట్రుండు సంజయున కి
ట్లనియె.

40. క. మనమున ఖేదము మోదముఁ
బెనఁగొనియెడు మద్బలంబుఁ బీడించెడు నా
మనుమఁ డని వినికి నాతని
[1]యనిపని యటమీఁద నెట్లు లయ్యెం జెపుమా.

41. క. అనుటయు సంజయుఁ డి ట్లను
వినుము జనాధీశ యిట్లు విఱిగినసేనం
గనుఁగొని పోవఁగ నీ క
ర్ణునతనయుఁడు దనరథంబు [1]చుట్లం బఱపున్.

42. వ. కొఱవి ద్రిప్పినతెఱంగు దోఁప బొదివి పోసిక పీనుంగువెంటలు సేసిన
నప్పు డక్కుమారు నాలోకించి వికాసభాసితవదనుం డగుచు గురుండు కురు

---

39. 1. రాళంబు నిండరౌద్రంబు – ప. హ. 2. నెఱయ – ఎ. బొ. వ. శ. ష. 3. బటు శరసంధానస్ఫురిత కరుండును, పటుశరసంధానస్ఫురితదశశతకరుండును – బ. స. శ.

40. 1. పనియటమీద నదెట్లువాటిలె చెపుమా – వ.

41. 1. చుట్టుం బరపెన్ – కొన్ని ప్రతులు.

పతి[1]నెఱను దాఁకఁ బలుకవలయు ననుతలంపున నతండు వినుచుండం
గృపాచార్యుతో ని ట్లనియె.

43. ఉ. తమ్ముఁ ననులుం జెలులుఁ దండ్రులు మామలు భృత్యులుం బ్రమో
దమ్మునఁ దేల నిట్లు వడిఁ దాఁకెడునే విజయాత్మజుండు ఘో
టమ్ములుఁ గుంజరమ్ములు బడల్పడఁ దేరులు నుగ్గు గాఁగ నా
నమ్మిన యోధవీరులు వినాశము భంగము నొంద [1]నొక్కఁడున్.

44. ఆ. అనిన వెలుకఁ బాటి యతిదీన మగు నాన
నమున నవ్వుగానినవ్వు [1]నెఱయ
సౌమదత్తికర్ణశల్యాదు లగు యోధ
జనులతోడ నిట్టు లనియె విభుఁడు.

45. చ. పలుకులు వింటిరే ధనువు వట్టెడివారికి నెల్ల నొజ్జ దో
ర్బలవిదితుండు గుంభజుఁడు బాలుని నొక్కరుఁ జంచలాత్మవెం
గలిఁ గడుఁ బెద్దఁ జేయుచుఁ బొగ డ్తకుఁ జొచ్చె నితండు నొంపఁగాఁ
దలఁపడు వీనిఁ బార్థునకుఁ దాఁ గడుఁ గూర్చుట [1]నెంత త్రుళ్ళినన్.

46. చ. గురుని యుపేక్షఁ జేసి తనకుఁ గ సమరోద్ధతి నెల్ల [1]దాని నీ
వెరవిఁడి గాన లేఁడు దనవీరమ కాఁ గొని విఱ్ఱవీఁగెడుం
బొరిగొనుఁ డందఱుం గడఁగి పోవఁగనీక దృఢాస్త్రశస్త్రని
ష్ఠురపరిపాతనోగ్రముగఁ జుట్టును ముట్టి చలం బెలర్పఁగన్.

47. వ. అనిన విని వార లందఱు నవ్వాసవపౌత్రుం బొదువం బోవ నవ్వీరుల వారించి
దుశ్శాసనుం డి ట్లనియె.

---

42. 1. నెనరుదాక - ర. ల. వీ. శ. ష. హ. కొన్ని ప్రతులు.

43. 1. నొక్కెడన్ - కొన్ని ప్రతులు.

44. 1. నవ్వి - వ; వొలయ - ఒ. త. వ. హ.

45. 1. నెందు వింతయే, నేడు వింతయే - అని పాఠములు.

46. 1. గాని యీవెరవిడి - ఇ. వీ.

48. చ. ఇనుఁ గబళించు రాహుక్రియ నే నొకరుండన పోయి పార్థపు
త్రునిఁ బరిమార్తు నీతఁడు మృతుం డగు చేర్పడ విన్నఁ గేశవా
ర్జునులును బిట్టు సత్తు రతిశోకభరంబునఁ జేసి యంతతో
మనపగ దీఱుఁ దీవ్ర మగుమద్భుజదర్పముసొంపు సూడుఁడీ.

-: దుశ్శాసనుఁ డభిమన్యుతోడం బోరి పాఱిపోవుట :-

సం. 7–38–26

49. వ. అని పలికి యార్చి యమ్ములు నిగిడించుచు ధనంజయుతనయుం దాఁకిన
నతండు షడ్వింశతిసాయకంబులు దనువునం జొనిపినం గనలి దుశ్శాసనుండు
శరాసారఘోరంబుగాఁ గవిసినం గిరీటికొడుకునుం బేర్చి పెనంగ నయ్యిరు
వురకరలాఘవశరలాఘవప్రకారంబులు రథచిత్రప్రచారంబులుఁ జూప
అగ్గించి రప్పు డగ్గలికసొంపున సుభద్రాసూనుండు నీసుతువిల్లు ద్రుంచి
భల్లంబుల మేను సెక్కఁ బ్రుక్కించి యతనితో ని ట్లనియె.

50. చ. అనఘుని ధర్మనందనుని నాసభ నమ్మెయి నీవు నొవ్వఁ బ
ల్కినఫల మందఁ జేసెదఁ జలింపక యించుక సేపు నిల్వుమీ
నిను లఘుచిత్తుఁ గ్రూరు నవనీతు మదాంధునిఁ ద్రుంచి నన్నుఁ బెం
చినగరువంపుఁదండ్రులకుఁ జిత్త మెలర్ప ఋణంబు దీర్చెదన్.

51. క. అని యతనిజత్రుదేశం
బున నొకవాలమ్ము వఱుమునఁ బెక్కును గ్రు
చ్చినఁ ద్రెళ్ళి యెన్నడో చ
చ్చినయట్లు రథంబుమీఁదఁ జేడ్పడియుండెన్.

52. వ. ఇట్లు మూర్ఛిల్లిన దుశ్శాసునతేరు సారథి దొలంగఁ దోలుకొని పోయె
నంతకు మున్న కౌంతేయులు సౌభద్రుండు సొచ్చినపథంబున నాపద్మవ్యూ
హంబు సేనాసందోహసహితు లై చొచ్చి యెడనెడ నడ్డపడుసై న్యంబులతో
సంగరంబు సేయుచు నక్కుమారుం దల లె త్తి చూచుచు నతం డరిబలం
బులం గలంచుటకు సంప్రీతు లగుచుఁ దోఁతెంచువారు ముందట దుశ్శాస

నుండు భంగపడుట గనుంగొని పొంగి యార్పులు నింగి ముట్ట నయ్యఖి
మన్య ననేకభంగులం [1]బ్రళయించుచుం దటీమి రట్టియెడ.

53. సీ. రాధేయుఁ జూచి రారాజు దుశ్శాసనుఁ డభిమన్యుచే నొచ్చె నకట కంచె
యనవుడు నతఁడు సేనాన్వితంబుగ నక్కమారువై నడర నవ్వీరుఁ డేచి
మందటిమూఁకల ప్రమందించి కదిసి డెబ్బదిమూఁడుదూపులఁ బటురయమున
నొంచిన రక్తాననుం డయి దివ్యాస్త్రజాలంబు వఱపునాజామదగ్న్య

తే. శిష్యభుజవీర్యశౌర్యవిశేషభంగి
సరకుగొనక యబ్బాలుండు [1]సమదలీలఁ
బెనఁగ నయ్యంగరాజు డస్సిన నెఱింగి
యతనితమ్ముఁ డయ్యర్జునసుతుని దాఁకి.

54. చ. హయములమీఁద సూతుపయి నాతని యంగములందు నస్త్రసం
చయ మడరించినం గమలచారుముఖంబున నెట్టనవ్వు చె
న్నయి విలసిల్ల భల్లమున నన్నరసూనుఁడు ద్రుంచె విద్విష
ద్భయదవిలాస[1]బాహుసముదగ్రత వానిశిరంబు గ్రక్కునన్.

55. ఉ. ఇమ్మెయిఁ దమ్మునిం దునుమునేపు గనుంగొని మోహటించి శీ
ఘ్రమ్మునఁ బెంపఱం దొలఁగెఁ గర్ణుఁడు వెక్కుబలంబు లప్పు డొ
క్కుమ్మడిఁ ద్రోచి యుద్ధతమహోదధిఁ బోలఁగ మందరమ్ముచం
దమ్మున నొప్పె నుద్భటవిధస్ఫురణుం డగు[1]పార్థపుత్రుఁడున్.

56. వ. ఇట్లు మూఁకలం గలంచి.

57. క. వెస రాధేయునితోలఁగిన
దెసకుం జనుటయు నతండు ధృతి సెడి విఱిగెం

---

52. 1. స్తుతింపుచు - కొన్ని ప్రతులు.

53. 1. సమరలీల - ప.

54. 1. రేఖ - వ. స.

55. 1. పాండు పౌత్రుడున్ - చ. జ.

[1]బస పొడ వడఁగఁగ బెఱయో
ధసమూహాము వాఱె ధరణితల మద్రువంగన్.

58. వ. ఇట్లు ద్వంబున సైన్యంబులు దారును బఱచుదొరలం జూచి యాచార్యుండు.

59. చ. నిలు నిలు కర్ణ యోధపుఁడ నీ విటు లేల [1]కడంక దక్క సౌ
బల ధృతి [2]దూల నేమిటికి బాహ్లిక యిత్తటిఁ గౌరవేంద్ర నీ
బ్రమఁ జలంబుఁ జూపి నిలుపం దగు సేనల నంచుఁ బెక్కుభం
గులఁ బురికొల్ప నెవ్వరును గోత్తల సేయర యేమి సెప్పుదున్.

60. వ. ఇట్లు ప్రళయసమయధారాధరస్ఫీతనిర్ఘాతచ్ఛటాభీలం బగునశ్వాలునిబెడి
దంపుటంపఱి సైరంపంజాలక నీబలంబులు వాటీన నక్కుమారకంఠీరవుండు
సింహానాదంబు సేసి శంఖంబు పూరించి గుణంబు సారించి యనికిం దనివి
సనక వెనుకం దనిలి వట్టియడవి ముట్టి యేర్చుకార్చిచ్చు చందంబునం జతు
రంగబలంబులం శారిసమరినం దేరులు [1]నలియం ద్రెళ్ళినశుండాలంబులును
గాల బలంబుల పీనుంగువెంటలమీఁద [2]నూఁదుకొనం గూలినఘోటకంబు
లును గుఱ్ఱపు[3]టట్టలరాసులు మూసికొని యఱవఱి సై యొరగినయురదం
బులును గరటిక శేబరంబులు వొదవినం గాలుగాలం బెనఁచుకొని పడియున్న
మృటసమూహంబులును గంకణాంగదకాంతంబు లైన కరకాండంబుల
గములును ముసుంగువడ డొల్లినసకుండలమస్తకంబులును వీరకటకంబులు
మెఱయఁ జిక్కువడి యున్న చరణంబులును గ్రిందుపడం దొరఁగినగాత్ర
ఖండంబులును దునియ లైనధనురాదిహేతివ్రాతంబులపై [4]బొడవు నెడక
బాహువులతోడం [5]బొలుచు కృపాణప్రముఖ ప్రహరణంబులును గొడుగుల
కుప్పలును జామరంబులప్రోవులును సిడంబులతిట్టలును నయిసంగరాంగణంబు
ఘోరభంగి యయ్యె నప్పుడు గగనమధ్యభాగంబున భానమానుం డయిన
మార్తాండు రెండవమూర్తియుంబోలె నయ్యేకవీరుండు వెలింగె ననవుడు
నాంబికేయుండు సంజయున కిట్లనియె.

---

57. 1. వసుధపొడ వడగగ – వ; వసమరి వడకగ నెఱయోధ–స; వసమరి వడకగ – శ; వసమరి చెడంగ వెరయోధ – ఱ.

59. 1. తలంకె దిందు – ఆ. ఝు. డ. స; తలంకి పార–ఎ. 2. మూల – శ. న. భాకూ. ల, ష; మూన – బ. వ.

60. 1. నులియు – న. ప. ద. శ. 2. నూడుకొనం గూలిన – వ. స. శ. కి. తిట్టల – ప. ఒ. ట. వ. హ. 4. బొలుపు నెడక – బ. వ. వి. శ. ష. హ; బలువు నెడక – ఱ. ప. 5. బొంపిరి వోవు – శ. ష.

61. ఆ. కాలుఁ డొంటి యట్లుపలువురతోడఁ బోఁ
రంగఁ జూచి పాండురాజతనయు
లందుఁ దోడుపడటకై యొ' రుఁడును
గడఁగ కునికి కేమి కారణంబు.

-: పద్మవ్యూహంబు సొచ్చుపాండవులకు సైంధవుం డడ్డపడుట :-

సం. 7-41-3

62. వ. అనవుడు సంజయుం డిట్లనియె.

63. చ. వినుము నరేంద్ర పాండవులు విక్రమదుర్దమఁ డైనపార్థనం
దనునకుఁ దోడ్పడం గడఁగి దంతితురంగ[1]రథోత్కరంబులం
దునుముచు సత్వరస్ఫురణఁ [2]ద్రోచిన నిపెనుమూఁక పాయఁవి
[4]చ్చి నిలిచి చూచుచుండె నవిచేష్టితు లై రి బలాధినాథులున్.

64. వ. పాంచాలయాదవపాండ్యకేకయమాత్స్యప్రముఖమహనీయసైన్యంబులతో
నట్లురవడించిన నయ్యుధిష్ఠిరుం డనుమహావాయువునకు జయద్రథుం డద్రియ
పోలె నడ్డపడియె నని చెప్పుటయు విస్మితుం డగుచు వైచిత్రవీర్యుం డతని
కిట్లనియె.

65. చ. తనయునిమీఁదికూరిమి నుదగ్రత సేనలతోడఁ బాండునం
దనులు రయంబుమై నడరఁ దా నొకరుఁడ భుజాబలంబు నే
పునఁ గుదియించెనే యతఁడపో కురుసేనకు మేటి సింధురా
జున కది యేమహాతపమునొంపున నత్తటి సంభవించెనో,

66. వ. అనిన విని సూతసూనుఁ డమ్మానవపతి కిట్లనుఁ బాండవు లరణ్యంబున
నున్ననాఁ డతండు ద్రౌపదికతంబున భీమసేనుచేత భంగపడి సంతప్తచిత్తుం
డై చిత్తజారాతి నారాధించిన నతనిగరిష్ఠనిష్ఠాతిశయంబునకు భక్తవత్సలుం
డగునప్పరమేశ్వరుండు ప్రీతుం డై పొడసూపిన జయద్రథుండును గొంతే
యుల నివారించునట్లుగా వరం బొసంగవలయు నని విన్నవించిన నద్దేవుండు

---

63. 1. భటోత్కరంబులం - వ. 2. దోచిన - డ. న. ల. సూ. 3. యిచ్చి - ఊ. ఎ. ఏ. ఐ. ల. కొన్ని ప్రతులు. 4. చ్చిన నవి జొచ్చిరప్పు డవిచేష్టితు - స. ళ.

(1నర్జునుండు దక్క దక్కినలువురు) పాండవులు నీచేత నివారితు లగుట యొక్కదివసంబునం గలుగుఁ గాక యని పలికి యంతర్హితుం డయ్యె నది కారణంబుగా నట్టిగౌరవం బారథికవరునకు దొరకొనియెఁ దత్పరాక్ర మంబు తెలుం గెలుంగించెద నాకర్ణింపుము.

67. సీ. సింధుదేశోద్భవస్థిరవాహనంబులఁ బూనినయరదంబు పొలుపు మిగుల
రత్నమయోగ్రవరాహధ్వజంబు నభస్థలిఁ జంచలప్రభ1ల మెఱయ
సాంద్రచంద్రాతపసదృశ మై యుజ్జ్వలచ్ఛత్రచామరములచాయ నిగుడ
వజ్రమక్తాఫలవ్రజకిరణావళి కలితభూషణములు వెలుఁగుచుండఁ

తే. జిత్తమున వరగర్వంబు చిగురు లొత్తఁ
బాండుపుత్రులదుర్దాంతబాహుబలము
మొనలపెల్లును సరకుగాఁ గొనక యేచి
యార్చి వారికి నియల్లుఁ డడ్డపడియె.

68. వ. ఇవ్విధంబున నడ్డపడి సాత్యకిని సాయకత్రయంబునను భీమసేనుని బాణాష్ట కంబునను ధృష్టద్యుమ్నుని నిరువదియమ్మలను విరాటుని శిఖండిని బదిపది తూపులను బాంచాలపతి నేడింటను ద్రౌపదేయులం బదియేనింటను గేక యుల నిరువదేనింటను ధర్మసూను సప్తతిశరంబులను నేసి యాసేన నానా స్త్రంబులం గప్పె నప్పు డప్పాండవాగ్రజుం డతనికోదండంబు దుండంబులు సేసిన నాసైంధవుం డొండువింట మంటలుం బోనిమార్గణమ్ము లమ్మనుజ పతిమీఁదను దదనుచరులయంగంబులందును బరగించినం బవనతనయుండు దలకడచి రభసంబున.

69. క. భల్లముల మూఁట గొడ గును
విల్లును బడగయును ద్రుంప వేఱొకవిలు నీ

---

66. 1. నర్జునుండు దక్క దక్కిన నలువురు – ఈ భాగము శ. ష. మొదలైన పెక్కు ప్రతులలోలేదు. కాని మూలమునందు అర్జునుడు దక్కతక్కిన నలువురనియే యున్నది. "దదామి తే వరమ్ సౌమ్య వినా పార్థం ధనంజయమ్ వారయిష్యసి సంగ్రామేచతురః పాండునందనాన్." చిత్రశాలాప్రతి. ద్రోణ. 42 అధ్యాయము

67. 1. లునిగుడ – ఎ. ఙ. చ. జ. ట.

యల్లుఁడు గొని భీముగొడుగు
విల్లును బడగయును ద్రుంచి విరథుం జేసెన్.

70. **వ.** ఇట్లు వికలసాధనుం డై.

71. **సీ.** అనిలసుతుండు సాత్యకితేరిమీఁదికి నరిగిన నిసేన యార్భటయును
సైంధవుపై వారిసైనికోత్తము లనేకాస్త్రముల్ వఱపిన నతఁడు వాని
మరలింప ము న్నభిమన్యుచేఁ గూలినరథదంతిహయభటరాజి[1]కతన
నతివిషమం బైనయానేల నవిహతగతి నరదంబులు [2]గ్రందు పఱపి

**ఆ.** వారు నేసి రాహవము దాని కోర్చి యం
దఱును దమక తమక తనిసి వెనుక
కొడుగు నట్లుగాఁగ నుజ్జ్వలశరనికా
యములు గురిసె నాజయద్రథుండు.

72. **వ.** ఇత్తెఱంగున సింధురాజు పాండవులవేఁడిమి యుడిపిన నుభయపార్శ్వంబు
లకు మున్ను దొలంగి యున్ననీబలంబులు గోత్తల సేసి యక్కొంతేయ
సైన్యసంతానంబుతోఁ దలపడినం బోరు ఘోరం బయ్యె నక్కడఁ గుంభ
సంభవప్రయత్నవిశేషంబునం జేసి కురువాహిని మగుడ నడరి యభిమన్యుం
బొదివిన నక్కుమారుఁడు నుక్కునం గడంగి.

73. **క.** అభిముఖసంవృత్తము లగు
నిభతురగస్యందనంబు లిలఁ గూల్పఁగ న
క్షుభితుం డగువృషసేనుఁడు
రథసంబున నతనిఁ బటుశరంబుల నొంచెన్.

-: వృషసేనుం డభిమన్యుం దాఁకి మూర్ఛితుం డగుట :-

సం. 7-49-5

74. **ఉ.** నొంచినఁ గెంపుసొంపునఁ గనుంగవ యొప్పఁగ సూతుఁ ద్రుంచి విల్
ద్రుంచి తురంగవక్త్రములఁ దూపులు నించి యలంచి మేను నొ

---

71. 1. వలన - కొన్ని ప్రతులు. 2. గ్రందపఱపి - వీ. కొన్ని ప్రతులు.

ప్పించినఁ దేరితోడ [1]నఱపినుఁగు నీడిచికొంచుఁ బాఱె నే
నాంచలభూమికిం [2]బెలుచ నత్తురగంబులు విహ్వలంబు లై

75. వ. ఇట్లు వృషసేనునరదంబు పఱపినతెఱపిన యభిమన్యుండు నిజస్యందనంబు పఱపించినం బటుసంరంభంబున నెదుర్కొని.

76. ఆ. శౌర్యధుర్యుఁ డగువసాతిభూపతి షష్టి
శితశరంబు లేయ నతఁడు దొడ్డ
నారసమున వాని [1]నలిఁ దూల నేసినఁ
గూలి వెలుచఁ దన్నికొనుచుఁ జచ్చె.

77. క. చచ్చినవసాతిఁ గనుఁగొని
యచ్చటిభూపతులు వెలుచ నడరుటయును వి
వ్వచ్చుకొడుకు కోపించినఁ
జిచ్చు మిడుతపిఁడు [1]నేర్చుచెలువము దోఁచెన్.

78. వ. ఆసమయంబునం జేడ్పడి నిసేనలు దీనదళకు వచ్చిన నానాదేశాధీశులు పర
స్ప[1]రాహ్వాననాదంబులు సింహానాదంబులు శింజినీస్వనంబులుం జెలంగ
ధనంజయతనయుపై నొక్కుమ్మడి నురవడించిన నయ్యతిరథవర్యుండు
[2]లేళ్ళగమిం గనిన బెబ్బులియుబ్బు దోఁప నలిరేఁగి యందఱ నుఱుమాడిన
నంగకంబులవివిధఖండంబులకెంపునను గరితురగనరశవంబులవికృతాకారం
బుల నాయుధంబులమెఱుంగుల నాభరణంబులతఱచునం దత్ప్రదేశంబు
చారుణప్రియదర్శనం బయ్యె నప్పుడు దెరలినమూఁకలు దన్నుఁ దేఱి
చూడనుం జాలక యంతంత టీచ్చవడిన నాగుంపులకుం గవిసి నిలింపపతి

---

74. 1. నడపినుగు – ఇ. ఈ. హ. 2. దొలగ – ఈ. ఎ. వ. శ. ష. హ

76. 1. నవ్వుచు నేసిన, నాటగ నేసిన – అని పాఠములు; నందరంట నేసిన – గ. చ. వ. స. ళ. (అఖండయతిగా భావించవలెను); నడు ముచ్చి పో నేయ – వ; నట్టర్రు (ఱ్ఱు) ర్రేసిన – ఈ. ఓ. ఘ. డ. త. స. ళ1. (నడికంఠమున అని అర్థము).

77. 1. సొచ్చు – ఉ. ఠ.

78. 1. రాహ్వానంబులు – పెక్కు ప్రతులు. 2. గమి లేళ్లం గనిన – ఇ. ఔ. క. ఖ. ఘ. ర. ల. వ.

మనుమండు సత్యశ్రవఃప్రభృతిభూపాలలోకంబు జములోకంబున కనిచినం
జుట్లనుండి చూచుమానధను లగుమానవపతులు [3]నేన నేన యని కడంగి
యక్కుమారునిమీఁద [4]నుఱికి పెనుఁ జోఁ మొగంబునం బడిన చిఱుచేఁప
తండంబుల చందంబున దావానలంబు దఱియు ఖాణినమృగకులంబు
చాడ్పున సముద్రంబు సొచ్చిన యేఱులచందంబున నతనియంప డిందిన.

79. ఉ. [1]అచ్చట సైన్యమంతయు భయాకులతఁ నలుదిక్కులఁ వెసఁ
విచ్చిన శల్యనందనుఁడు వీనికి నోడఁగ నేల మీకు నే
వచ్చితిఁ బట్టి తెచ్చెద నవారణ [2]బెట్టు పెనంగెనేనియుం
జచ్చు మదీయభూరిభుజశక్తి గనుంగొనుఁ డంచు నుద్ధతిన్.

80. వ. రుక్మరథుం డనువాఁడు పాండుపౌత్రుం దలపడి తొమ్మిదియమ్ము [1]లుర
మ్మున భుజమ్ముల రెండును నాటించి వెండియు నేయం గడంగునెడ నా
సుభద్రాసూనుండు.

81. ఆ. శరముతోడ నొక్కశరము చాపముతోడ
నొకటి బొమలు గదిసియున్నయుగ్ర
రేఖతోడఁ దల ధరిత్రివైఁ బడ నేసె
రయము మెఱయఁ బటుశరత్రయమున.

82. వ. ఇట్లర్జునపుత్రుండు చిత్రకౌశలంబు సూపిన.

83. ఆ. రుక్మరథుఁడు [1]వడిన రోషోత్తచిత్తు లై
యతనిచెలులు పలువు రవనిపతులు
గవిసి రపుడు తేరుగములతో వడి భవ
త్పౌత్రుమీఁద నిదు[2]పుత్రు లలర.

---

3. లేమేమ – కొన్ని ప్రతులు. 4. గవిసిన – ఎ. చ. జ. వీ. శ. ష. 5. యందఱ (డ)ంగిన – అ. ఆ. ఈ. కొన్ని ప్రతులు.

79. 1. అచ్చటి – పెక్కు ప్రతులు. 2. బిట్టు – వ. వీ. శ. ష.

80. 1. లురమ్మున గీలించి భుజ – వ.

83. 1. వడుడు – కొన్ని ప్రతులు. 2. పుత్రు డలర – శ. ష. కొన్ని ప్రతులు.

84. క. అమ్మనుజవిభులబాహుల
రమ్మలచే సూతకేతురథరథ్యసమే
తమ్మగఁ బొదువంబడు తన
తమ్మునిసుతుఁ జూచి పతి ముదమ్మునఁ దేలెన్.

85. వ. ఇట్లభిమన్యుఁడు మడిసెనకాఁ దలంచి దుర్యోధనుండు సంతోషింప నాసౌ భద్రుండు భ దగజఁబు [1]బరిగోలలపోట్లం గనలుకై వడిం గినిసి గాంధర్వి యైనమాయ గావించె నది దొల్లి ధనంజయుతపంబునకుం బ్రియం బంది తుంబురు ప్రభృతు లొసంగినట్టిది దానం జేసి యమ్మానవనాథులయాలోక నంబులకుం బెక్కురథమ్ములవారు దమ్మఁ బొదివికొని యనేకాస్త్రశస్త్రం బులు [2]ప్రయోగించినచందంబు దోఁచిన వారు వెగడుపడి చూచుచుండ నతండు మండలప్రచారంబులం దేరు మెఱయ మెఱుంగువాలమ్ములం గూల నేసియు వెడందతూపులం ద్రుంచిపడ వైచియు బడలు వఱచిన నన్నరపతులు నఱుకుడు వడిన యెలమావిజొంపంబులచందం బగుటయు నుబ్బు దక్కి వెక్కసంబును వెల్లఁబాటునుం గదిరి యక్కురువిభుండు దనకొడుకుకడిమి సైరింపంజాలక యతనిపై నడరి కొండొకసేపు గన్నులపండువుగా భండ నంబు సేసి సంరంభవిజృంభితుం డగునవ్వీరవరు విశిఖవేగంబునకుం గాక విముఖుం డయ్యె ననిన విని యాంబికేయుండు సంజయున కిట్లనియె.

86. ఉ. ఇమ్మెయి బాలుఁ డొక్కరుఁడ యిందఱఁ [1]దోలి వధించె నన్న నే
నమ్మఁగ నేర నయ్యెద వినం గడునక్కజ [2]మట్టు లేల చి
త్తమ్మున సంశయింప విను ధర్మ మధర్మము నోర్వ కున్నె క
య్యమ్మెఱఁగు సెప్పు మెటు లయ్యెఁ బదంపడి సూతనందనా.

87. వ. అనిన నమ్మనుజవల్లభునకు సంజయుఁ డిట్లను నట్లు వెక్కుఱుద్రరాజులు సచ్చటయును సుయోధనుండు దెరలుటయును గని భవత్కుమారవర్గంబును దోడియోధవరులును మేనులు నెమర్పు మొగంబులు [1]వెలువెలంబాఱి నోళ్లెండం గాళ్లు వడంక నలుదిక్కులుం జూచుచు ధృతి దఱిగి పోయిన

---

85. 1. పరికోలల – ద. న. శ. ష. 2. పరగించిన – అ. ఆ. ఇ. ఈ. కొన్ని ప్రతులు.

86. 1. బోరి – ఝు. డ. ద. వ. 2. మంతవట్టు – స.

87. 1. వెల్లంబార, వెలుకంబార – అని పాఠములు.

వెఱచఱచి విఱిగి రప్పుడు మగుడం గోల్తల సేసి కురువిభుండు గురుపుత్ర కృపకర్ణకృతవర్మబృహద్బ సౌబలసమేతంబుగా సౌభద్రు నెదుర్కొనిన నతండు గెలుపునుబ్బునం గొండొక పెద్ద యనక పిడుగుచందంబున గర్జిలి యుఱికిన నయ్యురదంబులతండంబులు లేటమొగంబు వడియె నట్టియెడ.

-: దుర్యోధనపుత్రుం డగులక్ష్మణకుమారుం డభిమన్యునిచేఁ జచ్చుట :-

పం. 7-46-8

88. చ. అదలిచి లక్ష్మణుండు విజయాత్మజుఁ డాఁకినఁ జూచి యుమ్మలం
బొదవఁగఁ బుత్రుఁ బెట్టి చన నోపక క్రమ్మఱురాజుఁ గాంచి యం
బుదములు గొండవై నడరుపోలిక నన్నరుపట్టి నందఱుం
బొదువ నతండు ఘోరశరభూరిసమీరమునం [1]దెరల్చుచున్.

89. క. కదిసి లక్ష్మణునిం బులి
కొదమను సింగంపుఁగొదమ గొదగొని లీలం
బొదువుగతిఁ గిట్టి మోదము
మదము నెలర్పంగ నింద్రు[1]మనుమఁడు గడిమిన్.

90. చ. ఉఱుక యురంబు శాహువులు నొక్కొకయమ్మున నొవ్వ నేసి నీ
వెఱిఁగి యెటింగినఁ దొడరి తెక్కుడఁ [1]బోవఁగవచ్చు నంచు నే
త్తెఱఁ దలఁ గుండలస్ఫురితదీప్తులతో నిల డొల్ల నేసె నం
దఱుఁ బతియుం గనుంగొనఁగ ధైర్యరవంబు నెలంగ సేనలన్.

91. తే. మిడుక మిడుక నిత్తెఱంగునఁ గొడుకుఁ దునిమి
యక్కుమారుండు మెఱయుట నడలుఁ గనలుఁ
గడలుకొనుమదితోడ నీకొడుకు వీని
నొంపుఁ డందఱుఁ బైపడి చంపుఁ డనుడు.

---

88. 1. దెరల్చినన్ - పెక్కు ప్రతులు.

89. 1. మనుమం డెమిలన్ - ఝు. డ.

90. 1. బోయెద వింక నంచు - ఊ. ఏ.

92. క. కృతవర్మయుఁ గృపుఁడు గురుఁడు
నతనిసుతుఁడుఁ గర్ణుఁడును బృహద్బలుఁడును భా
సితశరములు గురియుచు న
చ్యుతునల్లునిఁ బొదివి రొక్కయుమ్మడిఁ బెలుచన్.

93. క. అతఁ డందఱి విశిఖంబులు
వితథమ్ములు సేసి వారి వెగడుపఱిచి యు
ద్ధతి సైంధవుపోరెడు [1]నెడ
కతిరయమునఁ దేరు [2]నడపు నాసమయమునన్.

94. వ. నిషాదులు గళింగులు గజబృందంబులతో నడ్డపడిన నయ్యతిరథసింహుండు [1]దరువాయి గొని తునుమాడ నెప్పటియోధవీరు [2]లెయిది పెక్కాఁబోతు లొక్కపులిం జుట్టుముట్టినచందంబునం బొదివి పెనంగ నాజయద్రథుండును శాండవబలంబులం ద్రోచి రానీక రథసాతిశయఘోరంబుగాఁ బోరు చుండె నక్కమారుండు గురుం బంచాశద్బాణంబులను గృతవర్మ నశీతిసాయకంబు లను గురుతనయు దశవిశిఖంబులను గర్ణు నొక్కబలనారసంబునను స్రుక్కించి కృపుని విరథుం జేసి బృహద్బలుమేన ముప్పదినారసంబులు నాటించి వారలకు బాసట యయి కదిసినసైనికులం బెక్కుతెఱంగుల తూపులఁ బిక్కు వటిచి యుక్కునం [3]గ్రోధపుత్ర[4]బృందారకు లనురాజులను రూపడంచె నప్పుడు శారద్వతుండు దే రాయితంబు సేసికొని కడంగి తోడి యేవురం గూడుకొని యాక్రీడికొడుకుమీఁద మార్గణపరంపరలు వరగింపం బెరిఁగినవర్షంబునం గసిమసంగి యతండు నొప్పించిన బెఱవారు బీఱువోవ బృహద్బలుండు బిట్టు గవిసి నిశితశరంబులు [5]నిగిడించిన నన్నరనందనుండు.

95. ఉ. చాపముఁ గేతువుం దునిమి సారథి నశ్వములఁ వధించుడుం
గోప మెలర్ప ఖేటకముఁ గ్రూరకృపాణముఁ గొంచుఁ దేరు సా

---

93. 1. దెస – వ. 2. వరపు – కొన్ని ప్రతులు.

94. 1. దరవాయి – ష. కొన్ని ప్రతులు; నరవాయి – శ. 2. లెదిరి – కొన్ని ప్రతులు. 3. గ్రోధపుత్ర – భాకూ. మ. ర. ల. శ. పెక్కు ప్రతులు; గ్రోధలిప్త – వా. పీ. ష. శ. 4. వృందారకుఁ డనువాఁడు ధృతరాష్ట్రుని కుమారు డని సోరెన్సన్ మహాభారత నామానుక్రమణికయందు చెప్పబడినది. 5. నిగుడించిన – పెక్కు ప్రతులు.

టోవత డిగ్గి వే కవియుడుం బటుభల్లహతిం గృతాంతసే
వాఁ రుఁ జేసె [1]హృత్పటము ద్రెచ్చి బృహద్బలు భూరిదోర్బలున్.

96. వ. ఇ ట్లింద్రపౌత్రుండు గోసలేంద్రునిం [1]దెగఁ జూచినఁ జూచి యేచి తదీయ బంధభూతు లొక్కమొగి నురవడించిన నతండు వారలయేపు మాపి కర్ణుండు డాసినం గర్ణోపాంతంబు [2]గర్ణికానారాచంబుల నొప్పించె నయ్యిరువురు నొండొరులమేనలు నెత్తురుల జొత్తిల్లం జేసిన సంధ్యాసమయ సూర్యబింబప్రతిబింబంబులుం బోలెఁ బొలిచి రాసమయంబున సూతనందనుని నాయకు లార్వురు గర్వంబులఁ దన్నుం గడసినం గవ్వడికొడుకు చిత్రవధ విహారంబు సలుపునప్పుడు కుంభసంభవప్రభృతిరథికవరులశరంబులు మగిడించుచు వారివైఁ దూపులు సిగిడించు చునికి యద్భుతం బయ్యె నట్టియెడ.

97. తే. మగధపతిసూనుఁ డైన [1]యశ్మంతకుండు
కాలుఁ డయ్యును బ్రౌఢదోర్బలము మెఱయఁ
దాఁకటయు సూతుతేయు రథ్యములతలలు
నతనితలతోన యభిమన్యుఁ డవనిఁ గూల్చె.

98. వ. ఇట్లు పూర్వవైరంబు దలంచి తలపడినమాగధకుమారు నవలీల నేలం గలిపి సింహనాదంబు సేసినం దత్సంరంభంబు సైరింపం జాలక దుశ్శాసన సూనుండు [1]సరభసంబుగాఁ గసిసి ఘోటకంబుల నంబకచతుష్టయంబునను సారథి నొక్కనారసంబుననుం దదీయతనువు పదిబాణంబులను బెలుచ నొప్పించినం జంచదరుణకమలచారువిలోచనుం డగుచు సౌభద్రుం డతనిఁ బ్రదీప్తప్రతాపనారాచనిపాతపీడితుం జేసి డగ్గఱి.

---

95. 1. హృత్పటము, హృత్తటము - అని పాఠములు.

96. 1. దెగటార్చిన - ఖ. గ. వ. వీ. శ. ష. 2. క్రూరనారాచంబుల - ఙ. ఝ. ఞ. గా విల్దిగిచి నిశితనారా - ఊ. ఏ. 3. నుండు మొదలగు - ఔ. వీ. ష.

97. అశ్వకేతువు - అనిమూలము. ద్రోణ. 47-7. భం.

98. 1. సంరంభంబుగా - కొన్ని ప్రతులు.

99. ఉ. ఇంతకు మున్న నీజనకుఁ డెంతయు నోటఱి పాఱె నీవె నా
పొంతకు వచ్చి తింక నెట వో నగు నం చొకదొడ్డనారసం
బెంతయు బెట్టిదంపువడి నేయుడు ద్రోణసుతుండు దాని నిం
తింతలు సెక్క లై యిలపయిం దొరఁగఁ వెస నేసె నేసినన్.

100. తే. అతనిదిక్కును జూడక [1]యతఁడు రయము
మెఱయ నీపాత్రుచాపంబు నటికి సూతుఁ
గూల్చి యాఱమ్మ లురమున గ్రుచ్చుటయును
నొండుదేరిపై కబ్బాలుఁ డుటికె నధిప.

101. వ. అంత నపరాహ్ణం బయ్యె నాసమయంబున శత్రుంజయుండును జంద్ర
కేతుండును [1]సువర్చసుండును సూర్యభానుండును మేఘవేగుండును మొత్తం
బైతాఁకిన ధనంజయతనయుండు మేటిమగ లగునమ్మహీశులమేనులు
నానాస్త్రంబుల ననేకఖండంబులు గావించి గాంధారపతి సేరినం గ్రూర
నారాచజాలంబుల జర్జరితశరీరుం జేసి దుర్యోధనుదెనకు నడరుటయు నంగ
పతి యాచార్యున కిట్లనియె.

102. క. చండగతివీరరథికులఁ
జెండుచు నేతెంచి రాజుఁ జేరెడు సోభ
ద్రుం డిట్టులు నీ కూరక
యుండ నగునె ప్రతివిధాన మొనరింపు తగన్.

103. క. అని పలికి పతికి నడ్డము
సనుటయు గురుఁ డచటియోధ[1]చయముం గలయం
గనుఁగొని యభిమన్యుఁడు
నర్జునుఁడును నని నొక్కరూప చుండీ తలఁపన్.

104. వ. చూడం చిన్నవాఁడు గాని యలంతులం బోయెడి [1]వాఁడు గాఁడు మన
మందఱుం గూడికొని యొక్కపెట్ట యక్కుమారుపై నురవడింప వలయు

---

100. 1. యతిరయమున – ద. వ.

101. 1. సుపర్వుడు – కొన్ని ప్రతులు

103. 1. జనముల – కొన్ని ప్రతులు.

104. 1. పొడవు – ఉ. ఒ. క. ఘ. ఝ. ఠ. డ. వ.

నని పురికొలిపి బరవసంబు సేసె నప్పు డప్పాండుపౌత్రుబాణంబులం బీడితుం డై సూతపుత్రుండు గుంభసంభవు నాలోకించి నాదెస సూడుము వీఁడు నొప్పించె నిలువం దగునెల వగుట నసము డింపక [2]యీల గఱచు కొని యున్న వాఁడ గాండీవిఁ గలనం [3]గలసి యెఱుంగుదుమ కాదె యతని చే యింతబెట్టిదంబు గా దని చెప్పిన విని యల్లన నగి యతం డతని కిటనియె.

105. సీ. కవచధారణ మనుఘునవిద్య గవ్వడి కే నెఱిఁగించితి నితఁడు దాని
నేర్చుట నీతని [1]నెట్టన నొప్పింప శక్యంబు గాదు వంచనగుణంబు
నఱకంగఁ జాపంబు విఱుగ నేయఁగ ఘోటకములఁ జంపఁగ సూతు
సమయఁ జేయ
నగుఁ జాలు దేని నీ వట్లు సేయుము జేత ధనువుండ నవ్వీరుఁ జెనయ వశమె

ఆ. దేవతలకు నైనఁ గావున నొక్కమై
విల్లు ద్రుంచి తటిమి విరథుం జేసి
చూచికొంద [2]మలవు[3]చొప్పునఁ దెగునె యీ
రథికవరుని పటుపరాక్రమంబు.

-: కర్ణుఁడు మొదలగు యోధులు వంచనచే నభిమన్యుని విరథుఁ జేయుట :-

సం. 7-47-31

106. చ. అన విని సూతసూనుఁడు భయం బెదఁ గూరినవాఁడపోలె నై
వెనుక కొదింగి యారథికవీరుపిఱుందికిఁ జుట్టి వచ్చి వం
చనకు సహాయు లై యచటిసై నికు లన్నరపుత్రు బిట్టు మా
ర్కొని వెనఁగంగఁ [1]జేరి యలఘుప్రదరంబున విల్లు ద్రుంచినన్.

---

2. యోడుగఱచుకొని - ఊ. ఏ. క. వీ. ష. ళ; యీలుగఱచుకొని - వ. స. $ళ_1$.
3. గదిసి - కొన్ని ప్రతులు.

105. 1. వేయింత - జ; నేరికి - ట; చేయింత - లు. 2. మలపుచొప్పున - త. బ.
3. సొంపున - ఐ. ఒ. ఔ. గ. ఝు. డ. వ.

106. 1. బెడగూరిన - కొన్ని ప్రతులు. 2. జేసి - ప. వీ. ష.

107. వ. ఆలోన.

108. క. గురుఁ డశ్వంబులఁ గూల్చెను
సరభసముగఁ గృపుఁడు సంచె సారథి నిమ్మె
నరసుతుఁ డనాయుధుండును
విరథుండును నగుట సూచి వెఱపేదిమనిన్.

109. శకుని కృతవర్మశలభా
ప్లికగురుసుతు లాదిగా ననేకులు లడరి య
స్త్రకలాపంబుల శస్త్ర
ప్రకరంబుల నొంచి చిక్కువఱచి యలఁచినన్.

110. క. వాలును బలకయుఁ గొని య
శ్వాలుఁడు రయమార గగనభాగంబున కు
న్మీలితధృతిసాఱుం డై
లీల నెగసి పోయె మండలీభూతగతిన్.

111. క. తనవిద్యకలిమి వినతా
తనయునిభంగిం జరింపఁ దమతమపైఁ దెం
పున ముఱుకు ననుతలంపున
మనయోధులు భయము గొనిరి మనుజాధీశా.

112. చ. ఎడగని వాలుభల్లమున నేసె వెసం దునియంగఁ ద్రోణుఁ డ
ప్పుడు శకలంబు లై పలక భూమిపయిం దొరఁగంగఁ జేసె నె
క్కుడువడిఁ గర్ణుఁ డాశిఖ వకుంఠగతిం దనతేరిమీఁద నొ
ప్పెడుఘనచక్రముం గొని యుపేంద్రుని లీల [1]నటించు చాడ్పునన్.

113. వ. సంరంభవిజృంభితుం డై.

114. సీ. నెత్తుట జొత్తిల్లి నెఱసినయలుక నుగ్రం బైనవదనంబు కాంతి [1]పరఁగఁ
గౌరవసై నికోత్కరమున కతిభయదం బగుసింహానాదంబు నెలఁగ

---

112. 1. చరించు – వ.

114. 1. దనర, వెలుగ, దరుగ – అని పాఠములు.

నింగికి నిగుడురథాంగరోచులు మణికంకణద్యుతులతోఁ గలసి వెలుఁగ
సిల్లు సూపినగంధసింధురం బనురేఖ దలఁపించుపటుగతి చెలువు మెఱయఁ

తే. గుంభసంభవుఁ డున్నదిక్కునకుఁ గవిసి
యడ్డపడుసేనఁ జించి చెండాడు నక్కు
మారవరుమేని యొప్పును మగతనంబుఁ
జలము బలముఁ [3]గీర్తించె నిర్జరగణంబు.

115. వ. అట్టియెడ.

116. తే. శకునికృతవర్మకృపకర్ణ [1]శల్యముఖ్య
లైనయోధులు వెక్కుండ్రు రథిలదిశల
బొదివి యతనికరంబునఁ బొలుచుచక్ర
మలతితునియలుగా నేసి రాగ్రహమున.

117. వ. ఏసిన నతండు రయంబున.

118. క. గద గొని యశ్వత్థామం
గదియుడు దంభోళికొదవ కైవడి మెఱుఁగుల్
వొదలించుదానిఁ గని కడు
బెదరి యతఁడు రథము డిగ్గి పిఱిఁదికిఁ [1]జనియెన్.

119. వ. సుభద్రాతనయుం డతని రథ్యంబులను సారథినిం జదియమోఁది మన జోదులయమ్మల నేదు వెటిఁగినచందంబున సొబలునిదెసకు నడచి యాత నికి నడ్డపడినగాంధారుల సప్తవింశతిరథికులం బొరిగొనుటయుం బురికొని తన్ను మార్కొనిన వసాతీయులం బదుండ్ర నేనుంగులతోడన పీనుంగులఁ గావించి [1]యందంద తటిమిన కేకయసప్తకంబు రథసహితంబుగా నగ్గలిక నుగ్గ సేసి డస్సి తూఁగాడుచుఁ బోరు దొలంగినయోధుల నుల్లసం బాడుచు నటిమినవారి నుఱుమాడుచు వీరవ్రతంబు ధీరత్వనిష్ఠం జలుపుచుండె.

---

2. గతితన - ట. వ. 3. నగ్గించె, నుతించె - అని పాఠములు.

116. 1. శల్యు లాది యైన - గ. ణ. వ.

118. 1. నరిగెన్, బారెన్, జరిగెన్ - అని పాఠములు.

119. 1. నంగ్రందం దరిమిన - కొన్ని ప్రతులు.

120. ఉ. ఆసమయంబునం గడఁగి యాయిత మైనరథంబుతోడ దా
శ్వాసని రా నతం డడరి సారథిఁ జంపి హయంబులం బడ్డ.
వ్రేసిన నాఁత డల్గి గద వేకొని యుద్ధతిఁ దేరు డిగ్గ ను
ద్భాసితమూర్తులం బొలిచె భ్రాతృకుమారయుగం బుదాత్త మై.

-: అభిమన్యుదుశ్శాసనసుతు లిరువురుఁ జచ్చుట :-

సం. 7–48–8

121. తే. ఇవ్విధంబునఁ గదిసి నరేంద్రముఖ్య
నీదు[1]మనుమలు సూపరనెమ్మనముల
కద్భుతంబును శోకంబు నావహిల్ల
లావు వెరవును మెఱయఁ జలంబు నెఱయ.

122. ఉ. ఒండొరు [1]మీఱుకోపమున నుగ్రతఁ బోరి రుదగ్రు లై గదల్
మండఁగ నెత్తురుల్ సెదర మాంసము పిండిగ [2]నెంప నుగ్గు లొం
డొండ ధరిత్రిపైఁ దొరఁగ నొప్పెడు మేనులు వాల వానిలో
నుండక ప్రాణముల్ వెడలె నుబ్బునఁ గ్రాలఁగ దేవకామినుల్.

123. వ. ఇత్తెఱంగున.

124. చ. వనగజ మంబుజాకర మవారణఁ జొచ్చి కలంచి యాడఁగా
మనమునఁ గొంకు లేక కృప మాలినబోయలు [1]ముట్టి చంపు[2]చా
డ్పున భవదీయసేన పొరివుచ్చఁగఁ జుట్టును ముట్టి పార్థనం
దను నలయించి నిర్దయవిధంబునఁ జంపి రనేకసైనికుల్.

125. వ. అట్టియెడ.

---

121. 1. మనమలు – కొన్ని తాళపత్రప్రతులు.

122. 1. మీఱు (రు) – ఎ. ఖ. ఛాకూ. వ. శ. ష. స. ళ$_1$; మీఁది – వా. కొన్ని ప్రతులు.
2. నిమ్మునుగ్గు – ఔ. క. జ. ప. బ. ర. ల. శ. ష.

124. 1. చుట్టుముట్టు చాడ్పున – ఊ. 2. చొప్పున – మ.

126. సీ జగము లన్నియును దేజంబున వెలిఁగించి యపరాద్రి సేరినతపను మాడ్కిఁ
దఱు చైనకానలు దరికొని [1]నీఱుగాఁ జేసి యాటీనదవళిఖ విధమున
గగనంబుతో రాయు [2]కరడులు గల జలం [3]బివురఁ బాటీనమహోర్ణవము కరణి
నున్నతగతి నెడి యుర్వీవైఁ గడువిన్న నై పడియున్న సుధాంశుభంగి

తే. బీరమునఁ దమవారికిఁ బెం పొనర్చి
యరుల సమయించి వస మటి యనువు దప్పి
తెగియుఁ జూడ్కికిఁ జాలవే గగుచుఁ బొలిచె
మహితమూర్తిళోభితుఁ డభిమన్యుఁ డధిప.

127. ఉ. నెత్తుటఁ దోఁగి నేల యెఱనింగితెఱంగున నుండె నక్కమా
రోత్తముఁ డందుఁ జంద్రుక్రియ నొప్పె సితాయుధఖండభూషణో
దాత్తమణిప్రతానములు తారల చందము నొంది యంద మై
యత్తటి నుల్లసిల్లె వసు[1]ధాధిప చూపఱపిండు చూడ్కికిన్.

128. సీ. కరికళేబరములు ధరణీధరములు దురంగగాత్రమ్ములు గ్రాహసమితి
నరశరీరములు మీనములు గౌఁజేయకతురికాదిశస్త్రంబు లురగకులము
రుధిరార్ద్రశరములు రుచిరప్రవాళముల్ ప్రేవులప్రోవులు ఫేన[1]తతులు
నెత్తురువెల్లువ నీళులు భూషణస్తోమాస్థిచయము తుమురు లిసుక

ఆ. గాఁగ నంబురాశికరణి సంగ్రామభూ
భాగ మొప్పు మిగుల భవ్యయోగ
నిద్ర నున్న విష్ణునికిఁ బాటి యగుచు శో
భిల్లె నమ్మురారియల్లుఁ [2]డందు.

129. వ. అవ్వాలుండు.

---

126. 1. నీఱు - వీ. శ. ష. పెక్కు ప్రతులు; నివుఱు - వా. 2. కడళులు, కరళులు - అని పాఠములు. 3. బివిరిపాడరిన యర్ణవము కరణి - ఒ. ఓ. ఔ. భాకూ. వ. శ. శర. ష. స. హ. $శ_1$.

127. 1. ధావర - కొన్ని ప్రతులు.

128. 1. సమితి - ఎ. ఖ. చ. న. వ. శ. 2. డధిప - కొన్ని ప్రతులు.

130. తే. మహితలావణ్యమును సుకుమార మైన
యంగమును బూర్ణచంద్రనిభాననంబుఁ
గ్రొత్త[1]పెంపుగ నెంతయుఁ గొమరు మిగిలి
చెన్నుఁ దలకట్టు నై పడియున్నఁ జూచి.

131. క. నీసైనికు లెంతయుఁ సం
తోసిల్లుచు నార్చి రపుడు దుఃఖితు లై కుం
[1]తీసుతులవారు దీనద
శాసంగతు లై రి బాష్పజలములు [2]దొరఁగన్.

132. క. నెఱి దప్పంబడి పెల్లుగ
నొఱలెడి నరవాజికరులయుల వభిమన్యుం
డటిముట్టఁ బడుటకు వగ మదిఁ
బటిగొన నిల పెలుచ నఱచుభంగిఁ జెలంగెన్.

133. వ. ఆసమయంబున.

134. క. పెక్కండ్రు గూడి యిమ్మొయి
నొక్కనిఁ జంపుట యధర్మ మోహో యని న
[1]ల్దిక్కులను బెద్దయెలుఁగున
నక్కజముగ భూతసంచయంబులు వలికెన్.

135. వ. ఇట్లు శౌర్యసారసంపాదితరౌద్రుం డైన సౌభద్రుండు వడుటయు
వారిబలంబులు జీచ్చవడి భండనంబు దక్కి [1]తలరిన ధర్మపుత్రుండు ప్రబల
యోధవీరలోకంబు నాలోకించి యి ట్లనియె.

136. సీ. మార్బలంబులు సొచ్చి మాతంగములఁ గూల్చి రథరాజిఁ గలఁచి
తురంగములఁ
ద్రుంచి పదాతులం దునుమాడి పెక్కండ్రుసై నికప్రవరుల సమయఁ జూచి

---

130. 1. పెనుపుగ, పెంపున – స. ళ$_1$. కొన్ని ప్రతులు.

131. 1. తీసూనువారు – ఇ. ఐ. 2. దొరుగన్ – పెక్కు ప్రతులు.

134. 1. ల్దిక్కుల పెద్దయెలుంగున – కొన్ని ప్రతులు.

135. 1. తల్లడిల్లిన – ఇ.

మూఁకల విరియించి వీఁక నాచార్యాదియోధుల నెల్లను నొక్కఁదెసకు
వెలిచి వియచ్చరుల్ వినుతింప నాకంబు చూఱ గొన్నట్టి యర్జునతనూజుఁ

ఆ. జూచి మనకు నేల శోకింప వైరు[1]ల
గం డడంచి గెలుపు గంద ముచిత
భంగిఁ బ్రొద్దుకొలఁది పరికించి మనసైన్య
ముల మర ల్త మెలమి దలకొనంగ.

187. వ. అని పలికి బరవసంబు సేసి సేనలం బురికొల్పికొని యవష్టంభవిజృంభితుం డయి నిలిచెఁ బదంపడి యరుణకిరణుం డపరమహీధరంబుమౌళికి సరసీరుహా శేఖరం బై చెలువారం దదనంతరంబ రి త్తచోట్లును నెత్తుట జొ త్తిల్లుచున్న ట్లుండెఁ బిండుగట్టి పిశాచనిశాచరులు నలిరేఁగి ర క్తపానంబును మాంస[1]ఖా దనంబునుం జేయుచు మోదంబునం బొందుచు నాడుచుం బాడుచుండు కలకలంబునను గుణపభఋణవ్యగ్రవిహంగసముదయతుములంబునను బలలఖా దనసంరంభశివానివహాకోలాహలంబునను బరమాభీలం బై నసంధ్యాకాలంబు నిరూపించి నిజశిబిరంబులకు నుభయబలంబులుం బోయె నప్పుడు నీకొడుకు లుబ్బునం గొమర మిగిలి యరిగిరి కౌంతేయులు చిన్నఁబోయినయాననం బులతో శోకసంత ప్తచిత్తు లయి చని రివ్విధంబున ధర్మతనయుండు దననికే తనంబున కరిగి యచట నిఖిలపరిజనంబులుం దానును సన్నా హంబు లెడలించి శూన్యాకారు లై యున్నసమయంబునందమ్మని[2]దెసకూరిమి నారం గూరిన వగపెంపున ధై ర్యంబు సొంపటి వివర్ణవదనుం డగుచు ని ట్లనియె.

-: అభిమన్యునిమరణమునకు ధర్మరాజు దుఃఖించుట :-

సం_7_49_1

188. మ. గురుశారద్వతముఖ్యయోధవరసంగు ప్తంబు నిశ్శేధ్య ము
ద్ధుర మాసై న్యము దానిఁ జొచ్చి ననుఁ బ్రీతుం జేయఁగాఁ బూని యొ
క్కఁడుఁ గోవులలోనఁ జొచ్చుబలుసింగం బొక్కొ నా నట్లు సొ
చ్చి రయం బార ననేకవీరశిరముల్ చెండాడె నుద్దండుఁ డై.

---

136. 1. లఁ గూల్చి కలఁచి గెలుపు గొంద - ఖ. చ. భాకూ. వ. వీ. శ. ష.

137. 1. కబళన - కొన్ని ప్రతులు. 2. వలని - ఊ. ఏ.

139. క. ఈసును రోసముఁ గలదు
శ్వాసను నొప్పించి పఱపి చతురంగములఁ
గాసిలఁ జేయుచు నట్లు
ల్లాసముతో [1]మెలఁగ గాఁ [2]దలంచె నొరులకున్.

140. తే. కొడుకుఁ బొడగాన కర్జునుఁ డడిగెనేని
వానితో నింక నే మనువాఁడ హరికి
నతని[1]గారాబుచెలియలి కధికదుఃఖ
మే[2]న చేసితి [3]వగవంగ నేమి గలదు.

141. క. శాలుఁడు సుకుమారుఁడు పె
క్కాలములం జొచ్చి యెఱుఁగఁ డనక మొన సొరం
జాలుదు చొరు మని పనిచితి
నేలా [1]న న్నాస దోస మెఱుఁగఁగ నిచ్చున్.

142. క. కుడువను గట్ట బూయను
దొడువను బోఁ బనిచి కాక తొలుత మొన సొరం
గొడుకుం బనుచుట కెవ్వఁడుఁ
గడఁగునె నాయట్టిపాపకర్ముఁడు దక్కన్.

143. తే. వానితోడిద లోక మై యేను బోవ
నైతిఁ బోఁ గన్నఁ బుత్రశోకాతురత్వ
మున నితాంతవివర్ణతఁ బొందుచుండఁ
జూడ [1]కుండెడివాఁడ నర్జునుమొగంబు.

---

139. 1. బెనగగా – కొన్ని ప్రతులు. 2. దరంబె – ఎ. ఐ. ఔ. ఖ. ల. కొన్ని ప్రతులు. ఇచ్చట 'ల' 'ర' వర్ణములకు మైత్రి కన్పించుచున్నది.

140. 1. గారావు – ర. వ. శ. ష. హ. కొన్ని ప్రతులు. 2. నొనర్చితి వగవంగ – వ. 3. వనరంగ – ఆ. ఈ. ఉ. ఔ. ఠ. డ. స. ళ$_1$.

141. 1. నాయాస దోస – వీ. శ. ష.

143. 1. కుండెడు వాడ – కొన్ని ప్రతులు.

144. ఉ. వాసవునంతవానికిని వచ్చినయాపద దీర్చుఁ గాలకే
యాపురు లట్టిబల్పగఱ నై నను వ్రేల్మిడిఁ ద్రుంచు నాజి న
వ్వాసవియాత్మజుండు పగవారలచే హతుఁ డై నదుర్దశం
జేసి యలంతఁ జేడ్పడఁగఁ జేసె విధాతృని నేమి సెప్పుదున్.

145. చ. కొడుకు వధించి రన్నఁ గురుకోటికి నెట్టన యల్లి రూపు మా
పెడును కడంగి పార్థుఁ [1]డెదఁ బేర్చినశోకము [2]నార్పఁ జాలునే
పుడమి ధనంబు నాకమువిభూతియుఁ జేరెనయేని నల్ల న
వ్వెడునభిమన్యునెమ్మొగము వే యగుపాలును బోల నేర్చునే.

146. వ. [1]అని మటియు ననేకప్రకారంబులం బలవించుచున్న సమయమునం
గృష్ణద్వైపాయనమునీంద్రుం డయ్యెడకు విజయంచేయుటయు నవ్విభుండు

---

145. 1. డది - పెక్కు ప్రతులు. 2. దీర్పజాలునే - జ. ప. బ. వ.

146. 1. వేదవ్యాసాగమనము, నారదుఁ డకంపనునకు మృత్యుదేవతాప్రభావం బెటిం గించుట, సువర్ణష్ఠివిచరిత్రము, షోడశరాజ చరిత్రము, అనువృత్తాంతములతో కూడిన కథాభాగము (ద్రోణ - 2-146-224) భండార్కరుప్రతి ప్రథాన పాఠమునందు విడువఁబడినది. అనుబంధమునందు 920 పంక్తులు గల ఈ గ్రంథభాగము చేర్చఁబడినది. (అను 1-8 పుట 264) ఈభాగము చిత్రశాలాప్రతి, పి. పి. యస్. శాస్త్రి ప్రతి, కుంభకోణ ప్రతి - వీనియందు ప్రథాన పాఠముగా చేర్చఁబడియున్నది.

భండార్కరు ప్రతిసంపాదకవర్గమువా రీలోపము నీక్రింది విధముగా సమర్థించి యున్నారు "ఈ కథలన్నియు శాంతిపర్వమున కన్పించుచున్నవి. శారదా ప్రతి యందు ద్రోణపర్వమున నీభాగము విడువబడినది శాంతిపర్వమునం దీకథలు సంద ర్భోచితముగా కాన్పించుచున్నవి. ద్రోణపర్వమునం దివి యంతగా తగియుండలేదు. ద్రోణ పర్వమునందలి షోడశరాజ వృత్తాంతమున ఒక అసందర్భమును కలదు. పరశు రాముని పదునార్గురు మహారాజులలో చేర్చుట యుక్తము కాదు. సంస్కృత శాంతి పర్వమునందు పరశురాముని స్థానమున సగరుడు చేరొక్కనఁబడి యున్నాడు. ఇది యుచితముగా కాన్పించును. మృత్యుదేవతాప్రభావము తరువాత ద్రోణపర్వమున ఫలశ్రుతికూడ చేర్పబడి యున్నది. ఈ అంశములనుబట్టి చూడగాఁ బై వృత్తాంతము లన్నియు, శాంతిపర్వమున మొదట వ్రాయబడె ననియు, తరువాత ద్రోణపర్వము నందు ప్రక్షిప్తములుగా చేర్చఁబడినట్లును విశద మగుచున్నది."

తెలుఁగుభారతమునందు, ద్రోణపర్వమున వేదవ్యాసాగమనము, నారదుఁ డ కంపనునకు మృత్యుదేవతాప్రభావం బెటిఁగించుట, సువర్ణష్ఠివిచరిత్రము, షోడశరాజ

ప్రత్యుత్థానంబు సేసి దండప్రణామం బాచరించి యాసనవిన్యాసనప్రముఖ
పూజావిశేషంబుల [2]నారాధించి యమ్మహాత్మునితో ని ట్లనియె.

147. సీ. పరసేన భేదింపఁ బనిచితి నేను సౌభద్రుని వాఁడు నబ్బలము సొచ్చె
[1]వెనుక నేమును జొచ్చి చనఁగ సైంధవుఁడు మమ్మ్రాఁగినఁ [2]దోడ్పడ
ననువు దప్పె
[3]సప్పుడు పెక్కండ్రు రప్పాడి నవ్వీరుఁ బొదివిన నాఱుఁడి బోయె నట్లు
సుకుమారమూర్తిఁ బుత్రుకు నొంటిమైఁ బిన్న పాపని నలుఁగుల పాలుపడఁగఁ

ఆ. బనిచి తాను బ్రతుకుపాపాత్ముఁ డెందును
గలఁడె విపులశోకజలధి మునిఁగి
పేర్చుతల్లడమున [4]బిమ్మిట కొనియెడుఁ
జిత్త మింక నేమి సేయువాఁడ.

148. వ. అనిన విని మునీశ్వరుం డమ్మనుజేశ్వరున కి ట్లనియె.

149. చ. పలువురురాజులం దునిమె [1]బల్లిదుఁ డాతఁడు పిన్నపాపఁడే
యలుఁగులపాలు సేయ కఖియాతులు పువ్వులకోల సాఁతురే
కలఁగుదురే విపద్దశల కాటియ నార్యులు సావు లింతవిం
తలె గరుడోరగద్యుచరదానవకోటులచావుఁ జూడమే.

---

చరిత్రము అను ఘట్టములు కలవు. శాంతిపర్వమున నీకథాంశములు కొన్ని మార్పు లతో తిరిగి కాన్పించును. ఇచట అకంపనుని వృత్తాంతము లేదు. పర్వతనారదవృత్తాంత మధికముగా నున్నది. (శాంతి 229–290) తెలుఁగుభారతమున ద్రోణపర్వమున గాని, శాంతిపర్వమున గాని షోడశరాజ చరిత్రమునందు సగరుని ప్రశంస చేర్చబడలేదు. పరశురాముని వృత్తాంతమే యున్నది. షోడశరాజ వృత్తాంతమునకు సంబంధించిన పద్యములు తెనుఁగున రెండు పర్వములందును ఒకేరీతిగా నున్నవి.

2. నాదరించి – ద. ప. బ.

147. 1. నాతనిపిరుదన యరుగ సైంధవుడు – జ. బ. 2. దోడ్పడుననువు – కొన్ని ప్రతులు. 3. బలువురు యోధులు పైబడి యబ్బాలు బొదివిన – ఆ. ఖ. చ. వ. వీ. శ. ష 4. బిమ్మిటి – భాకూ. వా; బిమ్మట – కొన్ని ప్రతులు.

149. 1. బల్విడి నాతడు – అ. ఆ. ఇ. ల. కొన్ని ప్రతులు.

150. క. ఎప్పాట నెవ్వరికి విధి
దప్పింప వశంబె ధైర్యధనఘనుఁడవు నీ
విప్పరుసున నడలుట గడు
నొప్పదు శమియింపవలయు నుర్వీనాథా.

151. వ. అనిన సాత్యవతేయునకుం గౌంతేయాగ్రజుం డిట్లనియె.

152. చ. వెరవును లావునుం గలిగి విక్రమసంపద [1]నొప్పి [2]ధీరు లై
పరగిర కాని తమ్ము [3]మృతభావవికారము వొందకుండ సు
స్థిరముగఁ బ్రాణరక్షణము సేయఁగ రాజులు సాల [4]రై రె యె
వ్వరుఁ దలపోయ మృత్యు వనివార్యమె తాపసోముఖ్య యిమ్మెయిన్.

153. వ. అనుటయుఁ బారాశర్యుండు పాండవాగ్రజున కిట్లనుఁ దొల్లి యిట్లు
పుత్రమరణశోకాతురుం డైనయకంపనుం డనురాజు నారదమునిచేత
మృత్యు[1]ప్రకారంబు దెల్లంబుగా విని యుపశమితశోకుం డయ్యె ననివిందు
మయ్యితిహాసంబు తెఱం గెఱింగించెద నది నీయంతఃకరణంబు సంతాపంబు
మాన్చి శాంతి యొనర్చు నవ[2]హితుండ వై యాకర్ణింపుము.

154. సీ. పగతు రకంపనుపై నెత్తి వచ్చి కయ్యము సేసి యాతని నడఁగఁ బట్టి
కొనుటయుఁ జూచి తత్తనయుండు [1]హరి యనువాఁడు [2]దోర్దర్ప
దుర్వారమూర్తి
యవ్విరోధులమీఁద నడరి బల్విడిఁ దండ్రి విడిపించి విక్రమవిహరణమునఁ
దనివోక మటియు [3]నుద్ధతిఁ గరిరథహోటభటనికాయంబుల బడలుబఱుప

ఆ. నుగ్రు లగుననేక యోధులు చలమునఁ
గూడుకొని మహాస్త్రఘోరశస్త్ర

---

152. 1. నొంది - ఊ. ఏ. ఐ. ద. న. బ. వ. 2. వీరులై - ల. కొన్ని ప్రతులు. 3. మృతిభావ - ఇ. ఈ. ల. 4. రైరి యెవ్వరు - కొన్ని ప్రతులు. 5. వర్య - వ. వీ. శ. ష. కొన్ని ప్రతులు.

153. 1. ప్రభావంబు - ఊ. ఏ. క. ర. 2. హితమతి వై - ఈ. ఉ. ఓ. ఘ. ఝ. ట.

154. 1. ధృతి - శ. ష. పెక్కు ప్రతులు. మూలమునందు 'హరి' అనియే యున్నది. 'తస్య పుత్రో హరి ర్నామ నారాయణసమో బలే' ద్రోణ - 52-27. చిత్రశాలాప్రతి. 2. భుజబలదుర్వారమూర్తి - భాకూ. 3. నుద్ధతకరిరథ - ఇ. ఊ. ఏ. వ.

తతుల నక్కుమారు మృతుఁ జేసి రప్పుడు
గనలి రథసమున నకంపనుండు.

155. క. విపినంబు నడఁచుదవళిఖ
కుప[1]మాస్థాన మయి పగఱయొప్పు సెఱచి యా
త్మపురమ్ము సొత్తెంచెం దూ
ర్యపటుధ్వను లెసఁగ ననిమిషాధిపుభంగిన్.

156. వ. ఇట్లు గెలిచి వచ్చియు.

157. ఆ. పుత్రుఁ దలఁచి తలఁచి [1]పొగులుచు నున్నయ
న్నరవరేణ్యుకడకు నారదుండు
నెమ్మి వచ్చుటయును నిభృతుఁ డై యాసనా
ర్ఘ్యాదిపూజనంబు లాచరించి.

158. వ. అతనికడనుండి యమ్మహీపతి యత్తాపసముఖ్యునకు నిజవృత్తాంతం బెఱిం
గించి కొడుకుగుణంబు లగ్గించి వానిం గోలుపోవుటం జేసి విజయంబు
ప్రియంబు సేయ [1]కున్న దనితనవగపును దెలిపి మఱియును.

159. క. మునినాయక మృత్యువు ప్రభు
వని విందుము లోకమునకు నది యెట్లొకొ త
జ్జననంబుఁ దత్ప్రభావము
వినఁ దలఁచెద నుచిత మేని వినిపింపు తగన్.

–: నారదుఁ డకంపనునకు మృత్యుదేవతాప్రభావం బెఱిఁగించుట :–

సం. ఆను–1–8–67 పంక్తి

160. వ. అనిన విని యమ్మహాత్ముండు గరుణాయత్తచిత్తుం డై యతని కిట్లను బంధు
మరణశోకం బుడుపం జాలెడుమృత్యుప్రకారకథ వినుట మేలు నీవవధాన

---

155. 1. మానం బగుచు పగఱ – స. ళ$_1$. కొన్ని ప్రతులు.

157. 1. పొక్కుచు నున్న – వ.

158. 1. కున్నయది యని – కొన్ని ప్రతులు.

పరుండ వై వినుము నెవ్వేదం బ్రజాపతి ప్రజల సృజియించి పదంపడి [1]సంహారంబు లేమిం జేసి భూమికిఁ దదీయభారంబు దుర్భరం బగుటయు ననుసంధించి చింతాక్రాంతుం డై [2]తత్సంహారంబునకు నుపకరణంబు గానక కటకటంబడిన నతనియింద్రియంబులవలన మహోజ్వలనంబు జనియించి యెల్ల దిక్కులం బరఁగి చరాచరాత్మకం బైన భూతవ్రాతంబు దహింపఁ గడం గుటయు భువనహితార్థంబుగా భవుండు సని కమలభవుశరణు సొచ్చినం బ్రజ్వరిల్లు చున్న యమ్మహానుభావుం డద్దేవు నాలోకించి యాదరభరితాం తఃకరణుం డై.

161. క. నీకోరికి యప్రతిహత
మేకార్యము గోరి వచ్చి తెటిఁగింపు మమే
యాకార కామహార యది
నేకొని యీఋణము వోను జేసెద ననుడున్.

162. ఆ. అభవుఁ డిట్టు లనియె నఖిలసృష్టిక్రియా
కర్త వగుట నీవ కలుగఁ జేయఁ
గలిగి భూతకోటి యెలమిఁ బొందఁగఁ గోప
మెత్తి రూపుమాప నేల యిపుడు.

163. వ. నాకుం గా లోకంబులం గరుణాలోకంబున నావరింపు మనిన విని యంబు జాసనుండు నాయందుఁ గోపంబును గామంబును లేవు వినుము ప్రజాభార పీడిత యైన భూమిదేవి దన[1]డప్పి యెటింగించినం దదీయహితంబు సేయం బూని సంహారంబు గావించువాఁడ నై దానికి నుపాయంబు విచారించి యెద్దియుం గాన నై తి నది గారణంబుగా ననున్నఁ గ్రోధంబు వొందె నన వుడు భూతనాథుండు.

164. చ. అనఘవిచార నీ వరయు మన్నఁ దగం గడునిష్ఠ లోకపా
లన మొనరింతుఁ గాన యనలం బయి నీదగునల్క లోక[1]ము

---

160. 1. తత్సంహారంబు - వీ. శ. ష 2 తత్సంహరణంబునకు - ట. ఠ. ణ. త.

163. 1. దప్పి - కొన్ని ప్రతులు.

164. 1. మున్ (ల్) మునుకొని - ఖ గ. చ. జ. భాకూ. వ. శ. ష.

న్మును మిడి కాల్పఁ జొచ్చినఁ గనుంగొని యేఁ గృప వుట్టి చెప్పెదం
జనునె మహోగ్రకోపవివశత్వము నీకుఁ ద్రిలోకనాయకా.

165. వ. చరాచరంబు లన్నియు నొక్కఁ బెట్ట భస్మీభూతంబులు సేయ నేల ధరణీ
భారంబు [1]వాయుటకై యుచితసంహారంబు గలుగునట్లుగ నొండుదెఱంగు
దలంపుము కోపం బుపసంహరింపు మివ్వరంబు నాకొసంగు మనవుడు నిహత
పాపకళంకుం డై నయాళంకరుపలుకులకు నతం డయ్యలుక నడంచిన నయ్య
నలం బాఱుటయును భువనంబులు ప్రమోదంబు నొంది యాళంకరళతా
నందుల నభినందించె నట్లుక్రోధోపళమనం బాచరించుసమయంబున.

166. సీ. కమలాసనునియింద్రియముల రక్తాస్యయు [1]నసితాంగియును
నరుణాంబరయును
నగునింతి జనియించి యల్లన నగుచుఁ గెంజాయ రంజిల్లులోచనము లలర
నాజగన్నాథు[2]ల నలవోకవోలెఁ గన్గొని దక్షిణమునకుఁ జననజుండు
మొలుపుతో మృత్యువ మృత్యువ యెట వోయె దని
పలుమాఱు సాంత్వనము దోఁపఁ

తే. బిలిచి సంహారబుద్ధి నాకొలయఁ బొడము
కనలునం దుద్భవించితి గాన నీవు
దొడగి [3]వాసి లే కెల్ల జంతువుల సంహా
రింపు నాపంపుమై నీకుఁ బెంపు [4]గలదు.

167. వ. అనిన విని మృత్యుదేవత దుఃఖిత యయినం గన్నీరు దొరంగె నయ్యశ్రుబిం
దువులు పద్మజుండు [1]పాణీపుటంబునం బట్టి లోకహితార్థంబుగా ననేకభం
గుల [2]ననునయించిన నక్కాంత గాడ్పున నల్లాడుతీఁగ తెఱంగునం జలించి
యంజలి ఘటించి యవ్విరించి కి ట్లనియె.

---

165. 1. వాయుటకు నై – కొన్ని ప్రతులు.

166. 1. నసితాంగయు – వ. శ. కొన్ని ప్రతులు. 2. ని – ఊ. ఏ. 3. గాసిలకెల్ల – ఎ ట. ప. 4. కలుగు – పెక్కు ప్రతులు.

167. 1. పాణితలంబు – ఉ. ఠ; పాణిపుటంబు – ల. శ. ష. 2. ననూనయించిన – పెక్కు తాళపత్రప్రతులు.

168. తే. నీవు సృజియించి [1]తచె నన్ను దేవదేవ
యేను క్రూరకర్మమునకు నెట్టు లోర్తు
బంధుమరణశోకార్తు లై పనవుజనుల
వివిధశిభంగులయెలుఁగులు వినఁగఁ జాల.

169. వ. ఈయధర్మంబునకు [1]వెఱతు నీవు నాఁమీద గృప సేయు మిట్లు నన్నుం బను పక తపశ్చరణంబునకుం బనుప వలయు నివ్వరం బిమ్మ భవదనుజ్ఞ వడసి ధేనుకాశ్రమంబునకుం జనియెద నని పలికినం బరమేష్ఠి యస్నిరజాఱి [2]నిరీక్షించి.

170. సీ. నినుఁ బ్రజాసంహారమునకు [1]నై కల్పించినాఁడఁ గావున నీమనంబునందుఁ
బొడమువిచారంబు నుడిగింపు మిట్లు గాఁ గలయది యైనయిక్కార్యమునకు
నన్యథాత్వం బేల యగుఁ బ్రజాసం[2]హరణము ననిందితసమయము[3]గఁ జేయు
మీ వవశ్యంబును నావుడుఁ గడుభయంబున నప్పటికి నియ్యకొని మృగాక్షి

తే. నలువవదనంబు సూచుచు నిలిచె నతఁడు
ప్రీతుఁ డై లోకములఁ గృప వెంపుతోడి
దృష్టిఁ గనుఁగొని నవి పరితుష్టిఁ బొందెఁ
జంద్రమౌళియుఁ దనయిచ్చఁ జనియెఁ బ్రీతి.

171. వ. మృత్యుదేవియుం బరమేష్ఠికిం బ్రణమిల్లి.

172. తే. అచటు వాసి రయంబున నరిగి ధేను
కాశ్రమంబున నియమంబు లాచరించి
నంద [1]కాళికి యనియెడునదులఁ బెక్కు
వ్రతము లొనరించి మఱియుఁ దీర్థముల నెల్ల.

---

168. 1. తిట - కొన్ని ప్రతులు. 2. వాక్యభంగులు మది - గ. ణ. వ.

169. 1. వెరతుం గాన - ల. 2. నాలోకించి - ఇ.

170. 1. సంకల్పించి - అ. ఆ. ఈ. కొన్ని ప్రతులు. 2. హారమును సమయోచితముగను జేయు - ఆ. జ. ట. 3. ల. న - అని పాఠములు.

172. 1. కాళిక - కొన్ని ప్రతులు.

178. వ. అద్దేవు నుద్దేశించి పెద్దకాలం బనేకవిధంబుల దుష్కరంబు లగుతపంబులు సేయుచుం బోయి హిమశైలశిఖరంబున [1]సంయతాత్మ యై యున్నఁ జతురాననుం డమ్మానినికిం బొడసూపి మృత్యువ నీ వత్యంతనిష్ఠురనిష్ఠానియమంబు లేల యనుశించెద వనిన నయ్యంగన సమాధానంబున నున్న ప్రజలమెడలు [2]నులిచి చంపంజాల నన్ను నీపనికిం బంపకు మధర్మభయంబున నిన్నాశ్రయించెద నార్త నైనవాకు శరణంబ వగు మని ప్రణమిల్లిన నతండట్లనియె.

174. ఆ. ఇంతి నీ కధర్మ మేల యయ్యెడు నాదు
[1]పనుపు సేయ నిన్ను బరమధర్మ
మొందు విమలకీర్తియును జెందు నట్లుగా
వరము లిత్తు మేను [2]హరుఁడు నీకు.

175. వ. ఏ మనుసంధించినపనికి నీకు భయం బేల చతుర్విధభూతకోట్లనువసంహరింపు మనిన నత్తన్వి దేవా దేవరయాజ్ఞ దలమోచి చేయు దానం గాక యొక్కవిన్నపం బవధరింపుము లోభంబును క్రోధంబును నిర్వ్యయు నసూయయు కలిగించి జంతువుల శరీరంబుల వికృతిం బొందింప వలయు ననవుడు నతండట్ల యయ్యెడు నదియునుం గాక నీయభ్రుబిందువు లెన్ని యన్నియు రోగంబు లై [1]జనంబులం [2]జావం జేయం గలయవి దానంజేసి యధర్మంబు నిన్నుం బొరయ నేరదు ప్రాణిమారణంబు నీకుం బరమధర్మం బగు బవదీయశుభం బేను గోరెద నీవు ధర్మస్వరూపంబ వివిశ్వంబునకు నీశ్వరి వట్లు గావునఁ [3]ప్రాణసంయమనంబు భవదధీనంబు సర్వజీవుల[4]యెడం గామరోషంబు లుడిగి జీవంబుల నాకర్షింపుము తత్ప్రకారంబు ధర్మ[5]తత్వంబు నీకు [6]భయం బేమి మిథ్యావర్తనుల నధర్మంబ సమయించుఁ బొమ్మనిన నమ్మా

---

173. 1. నియతాత్మ యై - ల. వీ. శ. ష. కొన్ని ప్రతులు. 2. నులిమి, దునిమి, విరిచి - అని పాఠములు.

174. 1. పంపు - వ. వీ. శ. ష. 2. సురలు నీకు - భాకూ.

175. 1. జంతువులం, జీవులం - అని పాఠములు. 2. బాధచేయ గలయవి - ఐ. ఓ. 3. ప్రాణిసంయమనంబు - ఉ. భాకూ. ల; ప్రాణిసముదయంబు - ఏ. ఠ. 4. యెడల- కొన్ని ప్రతులు. 5. తంత్రంబు - జ. ద. బ. వ. 6. భరం బేమి, భారం బేమి - అని పాఠములు.

నిని శాపభీతిని దన్ను నధర్మంబు వొంద దను [7]మాటను దన్ని యోగం బంగీ
కరించె నవ్విరించివచనంబుల తెఱంగున నాధివ్యాధులు గాత్రహానిం జేయ
నామృత్యుదేవత ప్రాణాపహారిణి యగుటం [8]ప్రాణంబులు దేహంబులం
బాసి దేవాదిభావంబుల బొందుచు మగుడ [9]మనుష్యత్వంబు నొందుచుండు.

176. తే. భీమ[1]నాదుండు భీముఁ డుద్దాముఁ డప్ర
తర్క్యతేజోమయుఁడు జగత్ప్రాణుఁ డొడలు
మనుపఁ జెఱుపంగ నొడయండు సనుట మగుడ
నరుగుదెంచుట వింత గా దతని కెందు.

177. క. నరు లమరు లగుదు రమరులు
నరు లగుదురు గాన నీదునందనునకు భూ
వర వగవ నేల యతనికిఁ
జిరవీరస్వర్గసుఖము [1]సేకుఱి యుండున్.

178. క. అగణితదుఃఖాత్మక మి
జ్జగ మాతఁడు దీని దొఱఁగి సౌఖ్యాత్మక మై
వగ చెంతలఁ జేరనియ
జ్జగమునఁ బుణ్యాత్మపురుషసంగతి [1]వడసెన్.

179. వ. నీకు వగవఁ బని లేదు బ్రహ్మకల్పితం బైన యీ[1]నిశ్చయంబు నిరూపించి
ధీరులు దెగినవారలకు వగవ రని చెప్పిన నారదునకు నయ్యకంపనుం డి
ట్లనియె.

---

7. పలుకులను - ఖ. చ. వ. వీ. శ. ష. 8. ప్రాణిజాలంబులు-ఈ. ఐ. ఔ. ఘ. ల. కొన్ని ప్రతులు. 9. మనుష్యభావంబు - వ.

176. 1. నాథుండు - శ. ష. పెక్కు ప్రతులు. మూలమునందు భీమనాదుడనియే యున్నది. "వాయుర్భీమోభీమనాదోమహౌజా / భేత్తాదేహాన్ ప్రాణినామ్ సర్వగోఽసౌ." చిత్రశాలాప్రతి. 7-54-47

177. 1. సేకొనియుండున్ - కొన్ని ప్రతులు.

178. 1. వెలసెన్ - కొన్ని ప్రతులు.

179. 1. విశ్వంబు - ల. శ. కొన్ని ప్రతులు.

180. క. మునినాథ నీవు నెప్పఁగ
ననఘుం బగునిసమంచితాఖ్యానం బే
విని గతశోకుఁడ నైతిని
మనము ప్రియం బందె నతిసమాధానమునన్.

181. వ. అనుచు వినతుం డగుటయు నమ్మునిం దనదైన [1]యశోకవనంబునకుం జనియె
నని పలికి పారాశర్యుండు.

182. క. ఈయితిహాసం శ్రాయువు
శ్రీయును నారోగ్యమును విశిష్టగుణంబుం
జేయు జనములకు జగతీ
నాయక శ్రావసినఁ బఠించినం దగ వినినన్.

188. వ. అభిమన్యుండును భండనంబునఁ బిఱుసనక [1]శరశరాసనాదివివిధాయు
ధంబులఁ బరబలంబులఁ బడలు వఱచి వీరస్వర్గసౌఖ్యంబును బ్రఖ్యాతియుం
బడసె నీకు నడలం బని లే దని చెప్పిన విని ధర్మతనయుండు దనమనంబున
నుత్తమక్షత్రధర్మంబుతెఱం గిట్టిద యగుట దలపోసియు శూరులు పుణ్య
లోకంబున సుఖం [2]బుండుటయుం దెలిసియు నెవ్వగ విడిచి వెండియు వేద
వ్యాసమునీశ్వరుతో ని ట్లనియె.

184. ఆ. మును ప్రసిద్ధిఁ బొంది చనినభూపాలక
శ్రేష్ఠు లెవ్విధమునఁ జేసిరొక్కొ
క్రతువు [1]లవ్విశిష్టకర్మ[2]జాతముఁ దెలి
యంగఁ జెప్పి నన్ను నాదరింపు.

185. వ. అనిన విని యమ్మనుజపతితలంపు గనుంగొని కృష్ణద్వైపాయనుండు నీ వి
ట్లడుగుట నీకొడుకు దొంటిమహారాజులయట్టివాఁడు గావున నక్కుమా
రునకు వారలకుం బుణ్యగతిదారతమ్యం బెట్టిదియో యని యెఱ

---

181. 1. తపోవనంబునకుం – ల.

188. 1. శర – పెక్కు ప్రతులలో లేదు. 2. బుల బొందుటయు – కొన్ని ప్రతులు; బుండుట వినియు, దెలిసియు – ల.

184. 1. లవ్యిశేష – ఔ. వ. 2. జాతంబుల నానతిచ్చి – ఐ.

[1]యుట గా నోపు నని యూహించె దననవుడు నతండు [2]మీదివ్యచి త్తంబున నవధరించినదానిం గా దన నెట్లు వచ్చు నవ్వానిని విన వలతు నానతి యిండు.

186. చ. [1]అనుటయు నమ్మునిప్రవరుఁ డాతని కి ట్లను నధ్వరప్రవ
ర్తనులు దపఃప్రదీప్తులును దానసమగ్రు లుదాత్తశీలురుం
జనియెడు నట్టిచోటు లోకసంపదయే రణశూరకోటి క
ర్జునసుతుఁ డత్యుదాత్త మగుచోట సుఖస్థితి నుండు భూవరా.

187. వ. అది యట్లుండె మహితాత్మ లయినమహీపతుల వరిష్ఠకర్మానుష్ఠానంబుల తెఱం గెఱుంగుట మేల కాదె యంత లంతలు మానుసులు మడిసిరి గాని పుడమి నిత్య లై నిలువంబడ రది వినుటయు నీమనళ్శోకోపశమనంబు సేయుం జెప్పెద నాకర్ణింపుము.

-: వేదవ్యాసమునీంద్రుఁడు ధర్మజునకు సువర్ణష్ఠీవిచరిత్రంబు సెప్పుట :-

సం. అను 1-8-300 పంక్తి

188. క. జనపాలక సృంజయుఁ డను
మనుజేంద్రుఁడు పుణ్యమూర్తి మహిమాస్పదుఁ డి
వ్వననిధివలయములోని య
వని నొక్కఁడ యేలు దుర్ని వారస్ఫురణన్.[1]

---

185. 1. యుటకుం గానోపు - ల. స. ళ1. కొన్ని ప్రతులు. 2. మీరు దివ్య - వెక్కు ప్రతులు.

186. 1. అనవుడు - ఖ. చ. వ. ళ. ష. 2. ప్రసిద్ధులు - ల. ళ. కొన్ని ప్రతులు. 3. శాంతిశీలురుం, దాంతిశీలురుం-అని పాఠములు. 4. చోట్లకట - ఖ. చ. జ. ఞ. వ. ళ. 5. సంప్రతి - చ. ఛాకూ. ల. వ. ళ. స. ళ1; సమ్మతి - ఈ. వ.

187. మహాత్ములయిన - వెక్కు ప్రతులు. 2. విశిష్ట, గరిష్ఠ, పటిష్ఠ - అని పాఠములు. 3. మనళ్శోకోపశమనంబు - వీ. ళ. ష. కొన్ని ప్రతులు; మనోరోగశమనంబు - వా. కొన్ని ప్రతులు.

188. 1. "52 అధ్యాయములో సృంజయ వృత్తాంతమందు పర్వతనారదులు అన్యోన్యము స్వర్గమునకు వెళ్లకుండా శపించుకొన్న కథ తెనిగించలేదు." వ ప్రతిలో బ్రౌన్ వ్రాసిన నోటు.

189. వ. సంతానార్థి యయి సంతతంబును భూసురపూజనంబులు సేయుచుండు వానరపతికి నారదుండు సఖుం డగుట నతనిపాలికిఁ బలుమాఱు నరుగు దెంచుచుండు నొక్కనాఁడు విప్రవరు లతిప్రయత్నంబునం గూడికొని యమ్మునివరునితో నిమ్మహీపతికోర్కి దీర్ప వలదే యని చెప్పిన.

190. క. అతఁ డతనితోడ భవదీ
ప్సిత మెయ్యది నాకు నేల చెప్ప వనుఁడు నం
చితగుణుఁడు రూపసియు నగు
సుతుఁ గోరును నెపుడు నేను సురగణవంద్యా.

191. వ. అక్కుమారుండును మూత్రపురీషలాలాశ్రుస్వేదంబులు సువర్ణంబు లగునట్టి వాఁడు గావలయు ననిన నమ్మహీపతికి నమ్మహాత్ముం డవ్వరం బిచ్చె నాసృంజయుండు నత్తెఱంగు తనయుం బడసి సువర్ణష్ఠీవి యనుపే రిడి ప్రియంబునం బెనుచుచు వానివలనం గనకం బనుదినంబు నుత్తరోత్తరాభి వృద్ధి యగుచుండ సమృద్ధి నొంది శయనాసన[1]సదనప్రాకారప్రభృతిసమస్త వస్తువులును గాంచనమయంబులు గావించికొని యసమానమహి[2]మానందంబునం [3]బ్రకాశుం డై.

192. క. విలసిల్లుచు నుండఁగ ప్రము
చ్చిలి పట్టి కుమారునోరఁ జీరదుటీమి వెం
గలు లగుక్రూరులు గొందఱు
వెలువడఁ గొనిపోయి యొక్కవిపినములోనన్.

193. ఆ. కడుపు వచ్చి యొడలు గలయంగ [1]జల్లించి
పాపి పాపి చూచి పసిఁడి గాన
కచట శవము వైచి యరుగుచునుండి త
త్కర్మఫలముఁ దమ్ముఁ గలచుటయును.

---

189. 1. దెంచుటంజేసి – కొన్ని ప్రతులు. 2. ప్రియంబున – కొన్ని ప్రతులు.

191. 1. గృహోపకరణ – ఇ. ఎ. 2. మోన్నతి – ఇ. ఉ. ఖ. ఝ. వ. కొన్ని ప్రతులు. 3. బ్రకాశితుం డై – ఆ. ఇ. ఔ. త.

192. 1. వెడలం గొనిపోయె – ఆ. ఈ. ఒ. య. ర. కొన్ని ప్రతులు.

193. 1. పరికించి – ఇ; జీరించి – ఉ. ర.

194. వ. అపాపాత్ములు దమలోనం గలహించి యొండొరుల వధించి యందఱు నధోగతిం [1]జొందిరి సృంజయుండును గొడుకుం గానక వెదకి తత్కళేబరంబు గని పరలోకక్రియలు నిర్వర్తించి శోకంబునం బలవించుచున్న నన్న రేంద్రు కడకు వారదుం డరుగుదెంచి యతనిచేత నర్చితుం డై.

195. క. జననాథ యిట్లు శోకం
బునఁ గుందినఁ దనువు విడిచి పోదె యుసుఱు స
చ్చినవారలు వత్తురె యే
డ్చినఁ జెలిమిం జేసి హితము నెవ్వెద నీకున్.

-: షోడశరాజచరిత్రము :-

పం. అను 1_8_360 పంక్తి

196. వ. అవధానాయత్తం బగుచిత్తంబుతో వినుమని యిట్లనియె.

197. సీ. సంవర్తుఁ డనుమహాసంయమి దేవశాగరుతోడి యీసున నరుగుదెంచి
పూని యువద్రష్ట యై నడపంగ హిమాచల[1]పాదంబునందు శక్ర
వరుణప్రభృతు లైనసురలు మహాముసీంద్రులును సహాయు
లై మెలఁగుచుండ
శాలాప్రముఖ భవ్యసాధనంబులు గనకమయంబులుగ వస్త్రకాంచవాజ్య

ఆ. దధిపయఃఫలాదితర్పణద్రవ్యస
మృద్ధి సకలజనులు మెచ్చఁ బెక్కు
లధ్వరములు సేసె నట్టిమరుత్తుండు
నిత్యపదవి [2]నుండ నేర్చెనయ్యఁ.

198. సీ. సన్మార్గమున రాజ్యసంపద నొంది భూసురపూజ లొనరించి సుప్రతముల
బృందారకులఁ బ్రీతిఁ బొందించెఁ దన కర్థిఁ బర్జన్యుఁ డేఁచేఁటఁ బసిఁడివాన

---

194. 1. బొందిరి - పెక్కు ప్రతులు.

195. 1. మే నలంత బొందదె - ఆ. జ. ట. బ.

197. 1. ప్రాంతంబునందు - ఐ- క; శృంగంబునందు - ట. 2. నొంద నేర్చె - కొన్ని ప్రతులు.

కనకమయము లైనకర్కటఘుషనక్రకూర్మచయముతోడఁ గురియు చుండ
నయ్యర్థ మెల్ల ధనార్థుల కిచ్చుచుఁ గురుజాంగలంబునఁ బరమనిష్ఠ

ఆ. నశ్వమేధముఖము లైనరాజాగ్ర్యాయ
జ్ఞము**లు** వెక్కు సేసె సకలజనులుఁ
బొగడునట్టిపాడి నెగడె సుహోత్రుఁడ
ద్వీభుఁడు దెగిదెమె [1]ననఁగ వినమె యధిప.

199. సీ. కాంచనాలంకారకాంతంబు లై రూఢి కెక్కినగజములు వెక్కువేలు
జవసత్వరూపాదిసకలగుణములఁ బెం పెసఁగినహయము లనేకలక్ష
[1]లమలసువర్ణమయము లగుకొమ్మ్మలం గొమరారుపళువులు గోటు లూర్జి
తాంగకవిలస[2]దజావికంబులు గణనాతీతములు కన్య లప్రమేయ

ఆ. లక్షలరత్నవిరచితాభరణంబు ల
ల్పములు మహీసురావళులకు
నిచ్చి చేసెఁ గ్రతువు లెన్ని యేనియు నంగుఁ
డతఁడు నన్యలోకగతుఁడు గాఁడె.

200. సీ. ఏడుదీవులయందుఁ గ్రీడాగతులఁ దనరథము చరింప నరాతు లనఁగ
వినియు నెఱుంగక విభవ మార్జించుచోఁ బ్రజల నొప్పింపనిపరమపుణ్య
కర్మంబునకు మెచ్చి గారవంబునఁ దన [1]కతియధనము ఫాలాక్షుఁ డొసఁగ
నశ్వమేధములు జాహ్నవిపొంత శిష్టజనాకీర్ణములుగఁ బె క్కాచరించెఁ

ఆ. దారకములు వృష్టిధారలు లెక్కింప
వచ్చుఁ గాని యశనియిచ్చుగోవు
లెన్నఁ గొలఁది గాదు సన్నుతిపాత్ర మా
శివికి నుర్వి నునికి [2]నెల్లె నయ్య.

---

198. 1. ననుట – వెక్కు ప్రతులు.

199. 1. లమరిన స్వర్ణమయ – కొన్ని ప్రతులు. 2. దజానీకములు – కొన్ని ప్రతులు.

200. 1. కథిలాషధనము – వ. 2. నెల్లెనెట్లు – వా. కొన్ని ప్రతులు; నెల్లెనయ్య – ఉ. ఎ. ఏ. ఐ. ర. వ.

201. సీ. యౌవనంబునఁ దప మాచరింపఁగఁ దండ్రి పంపున నరిగిన చెంపుకలిమి
నేతువు జలధిఁ బ్రఖ్యాతంబుగా నొనర్చినమర్త్యలోకపావనవిభూతి
త్రైలోక్యకంటకు దశముఖు బంధుయుక్తంబుగాఁ జంపిన కలితనమ్ము
బాలరమరణంబు వాటిల్ల కుండంగఁ జేసినయత్యంతచిత్రమహిమ

ఆ. గలిగి యశ్వమేధములు మున్నుగా ననే
కాధ్వరము లొనర్చి యఖిలజనులఁ
[1]దల్లి వోలె నరసి దశరథరాముండు
గాలవశత నొందెఁ గాదె యధిప.

202. సీ. పూర్వపంశ్యులఁ గావఁ బూని వియద్గంగ నవని భాగీరథి యవఁగఁ బఱపి
శక్రుండు మెచ్చఁ బరాక్రమంబునఁ బేర్చి యప్రతిహతముగ నశ్వమేధ
యాగంబు లొనరించు నప్పుడు వేయువే లరదంబులందుఁ గన్యల నలంక్ర
తలఁ జేసి యునిచి రథంబు రథంబున కిథములు నూఱు [1]నూఱేసి యేమఁ

తే. గేనుఁగు నకు గుట్టములు వేయేసిపాటి
హాయమువాయమున కట్ల గోచయ మమర్చి
భూరిభూరియుతంబుగ భూసురులకు
నొసఁగినట్టి భగీరథుఁ డున్న వాఁడె.

203. సీ. అర్థి విశ్వావసుం డాదిగాఁ గలుగుగంధర్వులు హృద్య[1]వాదన మొనర్ప
నప్సరోనికురుంబ మాటలుఁ బాటలు నై వినోదింపంగ నమరగణము
బహువిధాలంకారభంగులు విన్నాణములు సూప దివ్యమునులు నుతింప
మనుజలోకం బెల్లఁ గనకాన్నవస్త్రభూషణదానములఁ దృప్తి ననఁగ నశ్వ

ఆ. మేధసమితిఁ జేసి మెప్పించె నింద్రుని
శతమాధ్వరమున నతఁడు హాయము
నాస పడిన నిచ్చె నాదిలీపునిఁ జూపు
మా ధరిత్రి నిపుడు మనుజనాథ.

---

201. 1. దండ్రివోలె - ఊ. ఏ. వ.

202. 1. నూఱేర్చి - ర. వ. స. $ళ_1$. పెక్కు ప్రతులు.

203. 1. వాద్యము లొనర్ప - ఐ. వీ.

204. సీ. జనన మాదిగఁ శాకశాసనుకరమునఁ బ్రభవించు నేయును శాలుఁ ద్రావి
ద్వాదశదినము లాతఁడు గారవింపంగ వర్ధిల్లి పండ్రెండువత్సరముల
ప్రాయ మై రాజ్యసంప్రాప్తికి నేతెంచి యర్కునియుదయంబు నస్తమయము
నగుపట్లు పొలిమేర లై నమహాక్షేత్ర మంతయు నొక్కండ యనుభవించి

ఆ. యన్న పర్వతముల నాఁబ్యనదుల విప్ర
భోజనము లొనర్చి రాజసూయ
ములును నశ్వమేధములుఁ జేసె మాంధాతృఁ
డింద నిలిచెనే నరేంద్ర[1]ముఖ్య.

205. సీ. అనిమిషాసురయుద్ధమున నసురావళి సమయించి వర్ణాశ్రమముల నేర్ప
రించి భూమి యలంకరించి యగ్నిష్టోమ హయమేధ వాజపేయాతిరాత్ర
పౌండరీకము లనఁబరంగిన యధ్వరంబు లనేకములు సేసి భూసురులకు
నఖిలభూములఁ గలయర్థంబు లెల్లను దన కని యేమియు ననుప కిచ్చె

ఆ. శుక్రునల్లుఁ డనఁగ శోభిల్లుతనయందు
ధర్మతత్త్వ మూర్జితముగ నియమ
నిష్ఠుఁ డై యయాతి నెగడె శాశ్వతుఁ డయ్యె
నే నృపాల యమ్మహీశ్వరుండు.

206. సీ. ఓర్వక [1]పెక్కండ్రు ఋర్వీశు లొక్కటఁ బై నెత్తి వచ్చిన ఖండనమున
వారిహేతిచ్ఛత్రవాహనధ్వజములు నటీకిన నడు[2]నడు నడిఁకి వార
లభయంబు వేఁడిన నందఱఁ గృపఁ గాచి [3]యేలె నీవెన్నేల యెల్లఁ దాన
కొని యధ్వరములు [4]పెక్కు లొనర్చి వేడుకఁ బాయసమ్ములు
నపూపములు మోద

ఆ. కములు లోనుగాఁగఁ గలవంటకముల ను
ర్వీసురావళులకుఁ బ్రీతిఁ జేసి
దక్షిణలుగ మణివితానంబు లిచ్చిన
యంబరీషుఁ డేమి యయ్యెఁ జెపుమ.

---

204. 1. చంద్ర – ఊ. ఏ. మ.

206. 1. పెక్కండ్రయు (ను) ర్వీశు – కొన్ని ప్రతులు. 2. నడనడికి – కొన్ని ప్రతులు.
3. యెలమి నీవెన్నేల – ఎ. ఖ. చ. జ శ. 4. పె క్కొనరించి–ఉ. ఓ. ఔ. క. ఖ. ష.

207. సీ. లతులభార్యల నుపలాలించి యొక్కొక్క వెలఁదికి వేవురు వేవు రాత్మ
జులు గాఁగఁ బది[1]కోటు లలఘుమూర్తులఁ గాంచె వారును
దోర్బలోజ్జ్వలులు నార్య
చరితులు నై పేర్చి తురగమేధంబు లందఱు బహుదక్షిణోదాత్తభంగిఁ
జేయుచుఁ దనపంపు సేసి వర్తింపంగఁ దానును విశ్రుతాధ్వరము లొప్పఁ

తే. బెంపు[2]సొంపును సువ్రతసంపదయును
నిర్మలశ్రద్ధయును కర్మనిపుణతయును
నెఱయ శశిబిందుఁ డొనరించి నెగడె నతఁడు
వడయఁ జాలెనె యెన్నఁడు ఁజెడనియొడలు.

208. సీ. అధికతపంబున నగ్ని నారాధించి ప్రత్యక్ష మగుటయు బ్రహ్మచర్య
వృత్తంబు దమమును [1]వేదవిత్త్వము నహింసయు శాత్రదానంబు
శమము వరము
గాఁ గోరికొని వేదికాస్థలి మణికనకాత్మిక యై ముప్పదాఱుయోజ
నముల దైర్ఘ్యము నంత కమరువిస్తారంబుఁ గలుగంగ నొనరించి క్రతువు సేసి

తే. విప్రతతులకు దాని నతిప్రియముగ
నిచ్చి తనపేర గయ నుతి కెక్కఁ వటము
పొగడు వడయంగఁ బుణ్యుఁ డై నెగడె గయుఁడు
భూవరోత్తమ యతఁ డెందుఁ బోయెఁ జెపుమ.

209. సీ. ఇరువదివేవురు పరిణత[1]పాచకు లభ్యాగతులకును [2]నతిథులకును
శాటించి క్రొత్తగాఁ బవలును రేలును వలయునన్నము లిడ వెలసెఁ బశువు
ల్థ నుత్తమగతికై [3]తామ చనుదేర విలసించు నమరులు వేడ్కతోడఁ
బొడసూపి కడుపారఁ గుడువ హవిర్భాగములు వెట్టు నివ్విధమున మహోద్భు

---

207. 1. కోట్లయలఘుమూర్తుల - ఇ. ఈ. ఎ. 2. మెయిఁజేసి - శ. ష.

208. 1. వేదవృత్తము - హ.

209. 1. యాజకుల - ఖ. చ. జ. ఝాకూ. వ. శ. 2. నర్థులకును - వ. 3. తార చనుదేర - పెక్కు ప్రతులు.

తే. తముగ నొనరించె సత్ర్కియాగము దదుత్స
వంబు గొనియాడవచ్చిన వార లెల్ల
[4]బ్రచురపుణ్యాత్ము డన నొప్పె రంతిదేవు
డవ్విభునకును వలసె లోకాంతరంబు.

210 సీ. శరభ[1]సింహా వ్యాఘ్రస త్త్వచయంబుల నేడిక [2]లె ట్లట్ల యెక్కి యాడి
కట్టుచు విడుచుచు గణ్వాశ్రమంబున దమియింపఁగా సర్వదమననామ
మిడియె నమ్మని పదంపడి మహారాజ్యపదస్థుఁ డై కాళిందితటమునందు
భాగీరథీతీరభాగంబునను సరస్వతిసమీపంబున [3]వాజిమేధ

తే. రాజసూయాదివివిధాధ్వరము
లొనర్చి కనకనిర్మితకరితురంగమరథంబు
లసదృశప్రీతి విప్రుల కొసఁగె భరతుఁ
డన్న చేంద్రచంద్రుండును జన్న వాఁడ.

211. సీ. మిట్టుఁ బల్లంబు నై మెలఁగంగఁ దనరథప్రముఖవాహనములఁ
బటుప ననువు
గా కున్న మేదినిఁ గడుసమస్థలి గాఁగ వెరవున నొనరించి విశ్రుతముగఁ
దనపేరఁ బృథివి నాఁ జనఁ జేసి గోరూప యైనయవ్వసుమతి
నమర[1]గణముఁ
బనిచి యౌషధులును బహురత్నములుఁ బిదికించి [2]జగంబుఁ బోషించెఁ
బృథుఁడు

తే. నేసె నానాధ్వరము లవి సెప్ప నేల
సకలధాత్రియు బ్రాహ్మణసమితి కిచ్చె
నమ్మహానుభావునకును నతులయశము
కాక సుస్థిర మయ్యె నే కాయ మనఘ.

---

4. బ్రచురపుణ్య డన - పెక్కు ప్రతులు; బ్రకటపుణ్యాత్ము డన - వా.

210. 1. సింహాత్ర్యగ్ర - కొన్ని ప్రతులు. 2 లట్లట్ల - వీ. కొన్ని ప్రతులు. 3. వాజ
పేయ - అ. ఇ. ఊ. ఎ. ఏ.

211. 1. నగము - ఒ. ర. ల. హ. 2. జనంబు - కొన్ని ప్రతులు.

212. సీ. బ్రహ్మావిద్వేషంబు పరికించి కోపించి [1]యవిధేయుఁ డైన సహస్రబాహుఁ
బరిమార్చి నృపతులఁ దర మిడి తునుమాడె నిరువదియొక్కమా ఱెల్లచోట
నందఱ యేలెడునన్నిభూములుఁ దాన యేల ధర్మోజ్జ్వలపాలనమున
రాజయోగ్యములు ధరాసురార్హంబులు నగునధ్వరములు వెక్కాచరించెఁ

ఆ. గశ్యపునకు నిచ్చి కాశ్యపి యనుపేరఁ
జనఁగఁ జేసె నుర్వి జామదగ్న్య
[2]వినమె యమ్మహాత్ముఁడను బరితోషవి
భ్రాంతి గలిగె నేని బ్రదుక లేఁడు.

213. చ. నలుమడి నీకు నమ్మనుజనాయకు [1]లేమిటఁ జూడ వచ్చినం
దలఁప భవ[2]త్సుతుండు ననుదాత్తుఁడు వారలకంటె నెందునుం
గలయది దీని కేలయధికం బగునెవ్వగ నింత నొవ్వని
త్తెలివి మనంబునం [3]జొనుపు ధీరతసారత గూర్చు నేర్పునన్.

214. వ. అని నారదుండు.

215. తే. ఆయువును బుణ్యమును జిరశ్రయుఁ జేయఁ
జాలుషోడశరాజన్యచరిత మిట్లు
సెప్ప నేర్పడఁగా విని సృంజయుండు
పాండవాగ్రజ యేమియుఁ బలుకకుండె.

216. చ. పలుకక యున్న యద్ధరణిపాలుఁ గనుంగొని యమ్మునీంద్రుఁ డే
దెలియఁగఁ జెప్పినంతయు నతిస్థిర మై భవదీయబుద్ధియం
దొలసెనొ బూదిలోనఁ గ్రమ మొందఁగ వేల్చిన[1]నేయి వోలె ని
ష్ఫల మయి పోయెనో యనుడుఁ బ్రాంజలి యై తగ నాతఁ డిట్లనున్.

---

212. 1. యవిజేయు డైన - భాకూ. ర. ల. వీ శ. ప. కొన్ని ప్రతులు. 2. డనగ యమ్మహాత్ము డతులసంతోష విభ్రాంతి - ల.

213. 1. లెమ్మెయి - ఔ. ణ. 2. త్సుతుండుననుదాత్తుడు - భాకూ. ఇచ్చటమూలము "అయజ్వాన మదాక్షిణ్యం మాపుత్ర మనుతప్యథాః/ ఏతే చతుర్భద్ర తరా స్త్వయా భద్రశతాధికాః". చిత్రశాలాప్రతి. 7-70-15; త్సుతుండు ననుదాత్తుఁడు - వా. వెక్క ప్రతులు. 3. నినుపు - ల; నినుపు - వ.

216. 1. నెయ్యివోలె - ఆ. ఇ. ఈ శ. కొన్ని ప్రతులు.

217. తే. పుత్రశోకాపహంబును బుణ్య[1]తమము
నైనయాఖ్యానమున నాదుమానసంబు
కలఁకయంతయుఁ బాసె నిష్కల్మషుండ
నైతి నీదయఁ జేసి సంయమివరేణ్య.

218. వ. అనిన విని యత్తపోధనుండు ప్రీతుం డై నీ కెద్ది [1]వలయు నడుగు మిచ్చెద
ననుటయు సృంజయుండును దేవా నీవు ప్రసన్నుండ వగునంతకంఁటె
మిక్కిలి వలయు నది యెయ్యది భవత్ప్రసాదభాజనంబు లయినవారికి దుర్ల
భంబు లగువస్తువులుం గలవే యనుటయు నమ్మునివరుండు.

219. క. ప్రుచ్చులమూఢత్వమునం
జచ్చి నరకవాసమునకుఁ జనినతనయు నేఁ
దెచ్చెద [1]మగుడఁగ వే నీ
కిచ్చెద వగ పుడఁగు మింక నేనియు నధిపా.

220. వ. అని చెప్పిన.

221. క. దేవమునిఁ యిమ్మొయిం దగు
దీవన యిచ్చుటయు నరుగుదెంచె సువర్ణ
ష్ఠీవి గడు నద్భుతంబుగ
నావిభుఁడు ప్రమోదసంభృతాత్మం డయ్యెన్.

222. వ. ఇవ్విధంబున నత్తపస్వి యిచ్చిన యక్కుమారునకు సృంజయుం డప్రస్తుతు
గావించి వివాహం బొన[1]రించి యతండు యాగంబులఁ ద్యాగంబుల భోగం
బులం దనమనంబునకుఁ బ్రియంబు సేయుచు సంతానవంతుం డై నెగడిన
నతం డత్యంతసంతోషంబునం బొదలె నిట్లాసువర్ణష్ఠీవి యశికితాస్త్రుండును
నకృతవివాహుండును నయాగకర్తయు నత్యాగవిదితుండును నభోగ
భాగియు న[2]సంతానవంతుండును నగుసమయంబున సమయుట కారణం

---

217. 1. తరము – కొన్ని ప్రతులు.

218. 1. ప్రియంబు – ఖ. చ. బ. భాకూ. వ. వీ.

219. 1. సంతోషముతో నిచ్చెద – హ.

222. 1. రించె నతండు – కొన్ని ప్రతులు. 2. సంతానమహితుండును – ఇ. ఈ. ఉ. ల. కొన్ని ప్రతులు.

బుగా నన్నారదుండు గారుణ్యంబునం గ్రమ్మఱ వానిం [3]గలిగించె నది య
ట్లుండె నవ్వివేషంబు లన్నియు సంపన్నంబు లయి శౌర్యంబున శత్రు
[4]ధైర్యంబు దూలించి మేలిమి వడసి నాక[5]లోకసౌఖ్యంబునం బొందిన
వాసవపౌత్రునకు వగచుట వివేకంబుతెరువు గాదు విను మీలోకంబు
[6]దుఃఖబహుళం బగుటయుఁ దపోదానాద్యనుష్ఠానంబుల మానవులు సురలో
కంబు సాధింపం [7]జూచుట సుప్రసిద్ధంబు గాదె ని వయ్యర్జునునందనుం డెట్టి
పుణ్యపరులకుం బడయ నరిది యగుపదంబున నునికి దెలియుటకును భావ
నంబు లైన పలువురు భూపతుల వృత్తాంతంబులు వినుటకును ఫలం బయిన
పరిజ్ఞానంబున సమాధానసుస్థిరుండ వై యుండుము పోయివచ్చెద నని పలికి
పారాశర్యుం డంతర్ధానంబు సేయుటయు ధర్మసూనుం డుపళమితశోకుం
డయ్యును విన్వచ్చుండు వచ్చిన వానితో నే మనువాఁడ ననుతలంపు వుట్ట
నూరకుండె నని సంజయుండు సెప్పుటయు.

223. తే. అతనితో ధృతరాష్ట్రుఁ డిట్లనియెఁ గ్రీడి
సంగరమున సంశప్తకసమితి నేమి
సేసె సుతువార్త యెవ్వరు సెప్పి రాతఁ
[1]డట్లు దెగుట యెఱింగె యె ట్లయ్యెఁ జెపుమ.

224. క. అనిన విని సూతసుతుఁ డి
ట్లనుఁ బేరడవులు దహించుననలము చందం
బున సంశప్తక సేనల
ననిమిషపతిసుతుఁడు [1]దీవ్రుఁ డై [2]పోరి వుచ్చెన్.

-: అర్జునుఁడు శిబిరంబునకు వచ్చునెడ దుర్నిమిత్తంబులం గని కృష్ణునితోఁ జెప్పుట :-

సం. 7-50-1

225. వ. అట్లు మర్దించి మగుడ నప్పుడు మాధవు నాలోకించి.

---

3. గరుణించె - ఈ. ఉ 4. సైన్యంబు - ఏ. ణ. 5. లోకానందంబు - పెక్కు ప్రతులు. 6. దుఃఖరూప మగుటయు - భాకూ. 7. బూనుటయు - కొన్ని ప్రతులు.

223. 1. డట్లు దగుట యెఱింగి - ల. కొన్ని ప్రతులు.

224. 1. దీపు డై - ఈ. ఊ ఏ. ఒ. 2. పోలియించెన్ - ల.

226. చ. కలయఁగ దుర్నిమిత్తములు గానఁగ నయ్యె మదీయచిత్తముం
గలఁగెడు మేను భ్రమానుపడఁగాఁ దొడఁగెన్ గురుఁ డారయంగఁ గే
వలుఁడె నృపాలుఁ [1]డేదెసకు వచ్చెనొ యన్న నతండు రాజుఁ ద
మ్ములు సుఖు లొండుమై నశుభముం గల దిప్పు డెఱుంగ నయ్యెడున్.

227. వ. అని పలికెఁ దదనంతరంబ యద్దామోదరధనంజయులు సంధ్యాసముచిత
కరణీయంబు [1]లాచరించి యరుగుదెంచి నిజశిబిరంబు [2]సొ త్తెంచి రది చిట్లిన
చిత్రరూపంబులు గలకుడ్యంబునుం బోలె వివర్ణాకారు లై నజనులవలనం
బాడటి యున్నం దత్ప్రకారం బనుసంధించి యన్నరుండు నారాయణున
కి ట్లనియె.

228. క. సైనికులు నన్నుఁ గనుగొని
యాననములు [1]వాంచి తొలఁగి యరిగెద రది యే
మో నేఁడు వేణువీణా
గాన[2]స్వనములును వీటఁ గలుగవు కృష్ణా.

229 క. ఈమేలు ప్రజ కొనర్చిన
యామహిమకు నెలవు గొంతి యగ్రతనయుఁ డొ
భీముఁ డొకొ [1]తమ్ముఁగుట్టలో
కో మఱి యెవ్వరొకొ తలఁపు గొలఁదికి మీఱెన్.

230. ఆ. అలరుమొగముతోడ నభిమన్యుఁ డేలకో
యెదురు రాఁడు నాకు నెట్టి[1]వార్త
చెవులు సోఁకు నొక్కొ చే వెట్టికలఁచిన
భంగిఁ ద్రిప్పుకొనఁ దొడంగె మనము.

---

226. 1. డద్దెసకు వచ్చెనొ – ఇ. ఈ. ఉ. ర. ల. హ.

227. 1. లు దీర్చి – ఏ. చ. భాకూ. వ. శ. ష. 2. ప్రవేశించి రది – వెక్కు ప్రతులు.

228. 1. వంచి – కొన్ని ప్రతులు. 2. స్వరములును వీట – ట. ల; క్వణనములు వీట–ఎ.

229. 1. తమ్ముకుట్టలో – శ. శర. ష.

230. 1. మాట – వెక్కు ప్రతులు.

231. క. పలు[1]మాటల కిటు మఱుమా
టలు వలుకని కృష్ణుతో నడలు మది మొలవం
బలుకుచు ధర్మసుతుని విడి
దల కరిగెను మోము వెల్లఁదనము[2]నఁ గదురన్.

232. వ. ఇవ్విధంబున నరిగి యన్నరపతిబంధుమిత్రులును మాన్యరాజన్యులుం దానును నొక్కయెడ నున్నం దత్ప్రదేశంబునకుం గేళవుండును దోడన చనం జని వా రుమ్మలించి యునికియు వారలలోన సుభద్రాసూనుండు లేమియుం జూచి సవ్యసాచి యడుగులు దొట్రు[1]పడ నక్కొలువులోనికిం బోయి కలయం గనుంగొని యెలుంగు రాల్పడ ని ట్లనియె.

233. క. ఆననములు వెలువెల్లం
గా నడ లొదవినది మీకుఁ గానఁ [1]దడవ మీ
లో నభిమన్యు[2]ఁడు లేఁ డే
మో నాకుం జెప్పుఁ డేల యూరక యుండన్.

234. క. ధనురాచార్యుఁడు దగఁ బ
న్నిన్నపద్మవ్యూహ మొరులు నేరరు [1]చొరు మం
చనుమానింప కతనిఁ జొరు
మనరు గాదా మీ[2]యుపాయ మూఁఅడిఁ బోవన్.

235. ఉ. అమ్మొన సొచ్చుచొప్పు దెలియఁ వినె నంతియ కాని యిమ్ములం
గ్రమ్మఱుభంగి వాఁడు విన గానఁడు దీని నెఱుంగకున్కిఁ జా
పమ్మునఁ బోయి మీరు సొరఁబంచిన నుక్కునఁ జొచ్చి యోధబృం
దమ్ములచేత భ్రమ్గఁడు గదా కురువీరులు సుట్టు [1]ముట్టినన్.

---

231. 1. మారునిట్లు - అ. ఉ. ఊ. శ. కొన్ని ప్రతులు. 2. ననూనన్ - అ. ఆ. ఏ. ట.

232. 1. కొన - కొన్ని ప్రతులు.

233. 1. దడవి - కొన్ని ప్రతులు. 2. నినిదియేమో నాకుం - అ. ఆ. ఈ. కొన్ని ప్రతులు

234. 1. చొరనంచును - డ. ణ. న. ప. శ. ష. 2. వివేక, విచార - అని పాఠములు.

235. 1. నుంబడన్ - కొన్ని ప్రతులు.

బృహద్బలలక్ష్మణప్రభుతు లగురాజుల రాజకుమారులఁ బలువురం జంపియు సొంపారెం బదంపడి పదాతియు గదాపాణియు నై రథాంగపాణియల్లుండు దూగాడుచుం బోరాఁడు నెడ దుశ్శాసనతనయుండు దాఁకి వానిచే విరథుం డై తానును గద గొని వెలుచందలఁపడియె నత్తెఱంగున నై నగదారణంబున వారిరువురుం బరస్పరనిహతు లై పడి రివ్విధంబున నక్కుమారుండు దనతండ్రులకును మామలకును రూఢియగు రణక్రీడం గీర్తిపరిస్ఫూర్తియు తనకు నాకలోకసుఖంబునుం జేకొనియె నని చెప్పుటయు.

274. క. తెల్లముగ సుతుపడుట విని
[1]జల్లని డెందంబు సెదర సంధులు ప్రిదులం
దల్లడ మగ్గల మై మూ
ర్ఛిల్లెఁ నరుఁడు బంధు లెల్లఁ జేష్టలు దక్కన్.

275. వ. ఇట్లు పరవశుం డైనఁ గృష్ణయుధిష్ఠిరులు గరతలంబుల నెత్త నొక్కింతసేపునకు సేదదేఱి సైంధవుం దలంచి యతండు.

276. ఆ. అవుడు గఱచి యెట్టనగునాననంబుతో
బొమలు ముడిచి చెమట పొడమ మేను
కంప మొందఁ గనలు గదిరినకటికి న
వ్వైసక మెసఁగ నన్న కిట్టు లనియె.

277. మ. వినుఁడీ నాదుప్రతిజ్ఞ నీవు నిఖలోర్వీనాథులుఁ సింధురా
జు నవశ్యంబును నెల్లి [1]సంపుదు భయస్థుం డై నినుం జొచ్చినఁ
వనజాతుఁ శరణంబు వేఁడినను గర్వం బేది నన్నుం దగం
గనినం బోరు [2]దొఱంగి పోయిన నెఱుంగం గాని సత్యవ్రతా.

278. క. బాలధ్వంసకు నాదు
శ్శీలం గాచుటకు ననున్నఁ జెనకిన నస్త్ర

---

3. దుచున్నెడ - ఖ. చ. వ. 4 నిపాతితు లై - ఞ.

274. 1. ఝల్లని - పెక్కు ప్రతులు.

277. 1. సంపెద - కొన్ని ప్రతులు 2. దొలంగి - ఆ. ఉ. ఔ. ఝ. ట. ణ. త. ల. శ. ష.

జ్వాలలఁ గౌరవయోధులఁ
దూలించుచు వానిఁ [1]గవియుదుం జటులగతిన్.

279. ఆ. ఇట్లు సేయ నైతినేని గురుద్రోహి
గతికి బ్రహ్మఘాతిగతికి మద్య
పానరతునిగతికి మానార్హ్యజనవరి
వాదిగతికిఁ బోవువాఁడ నధిప.

280. వ. మఱియు నొక్కప్రతిన యవధరింపుము.

281. చ. అనిమిషదైత్యకింపురుషు లాదిగ నెవ్వరు వచ్చికాచినం
దనుముదు నెల్లి సైంధవునిఁ దోయజమిత్రుఁడు గ్రుంక కుండుము
[1]న్న నరవరేణ్య యిత్తెఱఁగు నా కొనరింపఁగ రాక [2]యున్న నే
ననలము సొచ్చువాఁడ నృపులందఱుఁ జూడఁగ గాండివంబుతోన్.

282. వ. [1]అని పెలుచం బలికి యప్పరమ[2]కోదండంబు దెప్పించి సజ్యంబు గావించి గుణధ్వని నిగుడం జేయుటయుఁ బద్మనాభుండు పాంచజన్యంబు పూరించె దేవేంద్రపుత్రుండు దేవదత్తం బొత్తె నన్నాదంబులును దత్తైనికసింహానాదంబులును దూర్యనినదంబులును నింగి [3]వొంగం జెలంగె నగ్గాండీవంబును [4]నృత్తంబు సేసిన[5]చందంబు నొందె నస్త్రంబు గవదొనలు వెలువడి వెలిఁగె నయ్యవసరంబునం [6]గొండొక దెలివొంది పవననందనుం డప్పురందరనంద నువదనంబు వీక్షించి.

---

278. 1. చెరుపుదు – ర; గదియుదు – పెక్కు ప్రతులు.

281. 1. న్ననఘవ రేణ్య – న. ప. బ. య. వ. హ; న్ననఘ చరిత్ర – వ. 2. తక్కినేన నలము – ఔ. క.

282. 1. 281 వ. పద్యము తరువాత 'త'ప్రతిలో అథర్వణాచార్యుల దని యీ క్రింది పద్య మధికముగా కలదు

ఉ. వారిజనాభ యెల్లి.....నువాసవు డడ్డము వచ్చి కాచినన్
వారిజబాంధవుం డపరవారిధి గృంకకమున్నె సైంధవుం
జేరి శిరంబు దృంతు అటు శాయని నాదిది గాండివంబె నా
పేరు కిరీటియేనినదభీషణ శంఖము దేవదత్తమే.

2. సాధనంబు – ఆ. 3. ముట్టంజెలంగె – ఇ. న. 4. నృత్యంబు – ల. పెక్కు ప్రతులు. 5. చందంబున నుండె – ద. ప. బ. శ. ష. 6. గొండొకసేపునకు దెలి వొంది – ర. హ.

283. క. అతితీవ్రమైననీడగు
ప్రతిన [1]కుపోద్బలము గాఁగఁ బరగినధీరో
ద్ధతి పాంచజన్యరవమున
ధృతి [2]తూలకయున్నె కురుపతికి నింద్రసుతా.

284. వ. అని యగ్గించె నాసమయంబునం గోపంబు పెంపునను బూనికిపై భరంబునను భీమసేనుని సల్లాపసౌహార్దంబునను దనడెందఁబు శోకంబు డిందువడ నందుఁ గలయం గనుంగొను విజయుని వందిమాగధసందోహంబులు సంస్తుతించె నట్టియెడ నిక్కడ.

285. క. జననాథ పాంచజన్య
ధ్వనిఁ గూడి చెలంగుదేవదత్తరవంబుఁ
విని భీతిసంభ్రమంబుల
మనసైన్యము లెల్ల ఘూర్ణమానము లయ్యెన్.

286. క. అప్పుడు [1]వేగులవారలు
సెప్పిన నంతయు నెటిఁగి సింధువిభుఁడు దఁ
[2]గప్పెడు నెవ్వగ[3]పెల్లున
నిప్పులఁ బడినట్లు గాలు నిలువఁగ లేమిన్.

-: అర్జునునిప్రతిజ్ఞ విని సైంధవుఁడు భయంపడి దుర్యోధనునితోఁ జెప్పుకొనుట :-

సం. 7_52_1

287. క. చని యాప్తు లైన బలవ
న్మనుజేంద్రులు గొలువ నున్న మానవనాథుం
[1]గని యిట్లను [2]సిగ్గు [3]గడచి
తనయుల్లముఁ గలఁచి వెఱపు దల్లడవెట్టన్.

---

283. 1. కుభ్రోద్బలము కాగ – అ ఐ. ఓ. గ. చ. 2. మాలక – ణ. వ.

286. 1. వేగుల వారలు – ఊ. ద. వ. వీ; వేగపు చారులు – న. బ. శ. ష; వేగపుఁ జారులు – వా. కొన్ని ప్రతులు 2. గప్పిన – కొన్ని ప్రతులు. 3. పెంపున – ఊ. ఏ.

287. 1. గనుగొని యిట్లను సిగ్గరి తన–ఓ. 2. యెరుక గడచి – ఈ. స. ళ$_1$. 3. విడిచి, వదలి – అని పాఠములు.

288. ఉ. ఏ నొకరుండనే తనకు నెగ్గొనరిం[1]చితి నేల నాపయిం
బూనినవాఁడు ఫల్గునుఁడు పోర వధింపఁగ నెట్టిపాడి మీ
కీనెఱిసంతసంబు వగ పేటికి నా కెట యేని పోయెదఁ
వానిప్రతిజ్ఞ కడ్డపడువారె సురాసురసిద్ధసాధ్యులున్.

289. వ. అనుచుం గొలువు గలయం గనుంగొని.

290. ఆ. ద్రోణకర్ణశల్యదుర్యోధనులుఁ గృప
శాహ్లికులును జముఁడు వట్టికొన్న
వానినై నఁ గావ వలతురు [1]వలచిన
నొల్లకున్న నెట్టులొకొ యెఱుంగ.

291. వ. అని వెండియు.

292. క. పెదవులు దడుపుచుఁ గాల్ఫ్లఁ
గుదివడ వడఁకుచు మనంబు గొందలపడఁగా
నిది యేటిమాట లాడెదఁ
మదిఁ జార్తుఁడు [1]గానకుండఁ [2]దొలఁగన వలయున్.

293. వ. మీయందఱచేత ననుజ్ఞాతుండన కదా పోయి వచ్చెద ననవుడు
నిజకార్య[1]ధురంధరుం డగునక్రూరధరణీవరుం డతని కిట్లనియె.

294. మ. మును నీ వెన్నితి విక్రమాధ్యు లని మమ్మిం గొందఱఁ ద్రౌణివెం
పును హార్దిక్యబలంబు సౌబలునియేపుం జేవయున్ సోమద
త్తుని[1]ధైర్యంబును [2]శౌర్యమున్ శలుమహోదోర్దర్పముం గూడ నె
న్నిన నీ కెట్లగుఁ జూడు మిట్టిమగ[3]లు న్వేయేల ని న్నిత్తురే.

---

288. 1. చినవాడ - ఉ. జ. శ. వ.

290. 1. వలసిన - కొన్ని ప్రతులు.

292. 1. చంపకుండ - గ. ఙ. బ. వ. 2. దొలగగ వలయున్ - కొన్ని ప్రతులు.

293. 1. భారపరుం డగు - మ. య. ల. వీ. శ. ష.

294. 1. శౌర్యంబును శల్య కర్ణుల మహా - ల. 2. దుస్సనేనుని మహా - ద. ప. వీ. 3. లున్నే
నుండ - ఐ. ఓ. ల. స; లున్వేయేల నిన్నిత్తునే - ష; లన్వేవేల నే నిత్తునే - శ.

295. క. నమ్ముము వెఱవకు మేనును
దమ్ములునుం గోట నీకుఁ దాత్పర్యముమై
నిమ్మేటిమగలు సూరెల
నెమ్మి నిలువ నింద్రుఁ డైన నీ కెదు రగున్.

296. వ. అని చుట్లు నున్నరాజులం జూపిన నూఅడిల్లి యంత నిలువక నీకొడుకుం దోడ్కొని ద్రోణునికడకుం జని జయద్రథుండు దనకు నర్జునునకు ధనుర్విద్యా విభవంబునందలివాసి యెట్టి దని యడిగిన నతఁడు నీకు నతనికి [1]నాచార్యకంబు సమప్రకారంబ యవ్వీరుండు వివిధ[2]ప్రమంబులయలజడి కోర్చి యలఘుప్రయోగంబులు వెక్కుఁలు సాధించుటం జేసి నీకంచె నధికుండై యుండు నది యట్లుండె నేను గలుగ నీ నాసవ్యసాచికి వెఱవ వలదు మద్బాణంబులమఱువున నున్న నిన్ను దేవతల కైనను దేఱి చూడ వచ్చునే వివ్వచ్చునకుం బ్రవేశింపరాని బంధురవ్యూహంబు వన్నించెదఁ గులధర్మంబు శిథిలంబు గాకుండ సమరంబు సేయు మని చెప్పి వెండియు.

297. క. శ్రుతు లభ్యసించి [1]తతుల
క్రతువులు సేసితి కులంబు రక్షించితి నీ
వితరులక్రియ మృత్యుభయా
న్వితుఁడవు గాఁ దగునె మేదినీవర యింకన్

298. క. యాదవకౌరవపాండవు
లాదిగఁ గల యఖిలనృపులు నవ్యయవృత్తిఁ
మేదిని నిలుతురె క్రమమునఁ
బోదురుగా కెల్లజనులుఁ బోవు[1]తెరువునన్.

299. క. తపములు దానంబులుఁ జే
సి పడయులోకంబు లెల్లఁ [1]జేయలఁతులు భూ

---

296. 1. నాచార్య కత్వంబు – కొన్ని ప్రతులు. 2. ప్రకారంబుల – ద. ప. వీ; క్రమంబుల – హ; విక్రమంబుల – ఊ. ణ. ల.

297. 1. తమల క్రతువులు – వ.

298. 1. తెరగునన్ – వ.

299. 1. జేవలతులు – ళాకూ. వ.

మిపులకు సంగరవిద్యా
నిపుణతఁ [2]దలఁ కుడిగి పోర [3]నేర్చినఁ జాలున్.

300. క. అని యూఱడిల్లఁ బలికిన
వివి యతఁడు గలంకు దేటి విభుఁడుం దానుం
జని సంగ్రామోత్సాహం
బుసఁ బొదలిరి తూర్య[1]ఘోషములు దివి ముట్టన్.

301. వ. సర్వసైన్యంబులును దైన్యంబు వాసి కయ్యంబుకడంక నుల్లసిల్ల సైని
కోత్తముల సింహనాదంబులు సెలంగె నిత్తెరంగున భవత్తనయు శిబిరంబు
సముద్యమసుముఖం బయ్యె నంత నక్కడఁ బాండవాగ్రజుండు పాంచాల
మాత్స్యపాండ్యయాదవకేకయాదిరాజలోకంబు శోకంబు దగుమాటల
[1]మలుఁగం జేసి విడిదలకుం జన నియమించి యనుజుల నచ్యుతునిం బెట్టికొని
యున్న యెడ నగ్గోవిందుండు గాండీవి కిట్లనియె.

302. క. నాతోఁ దలపోయక [1]రో
షాతురతం బ్రతిన వట్టి తవనీనాథ
వ్రాతంబు వినఁగ నిట్టులు
చేతాఁకున డెప్పరంబు నేసితి కంచే.

303. క. అస్తమయమునకు మును రిపు
మస్తకముం దునుమవలయు మన కిది సాలఁ
దుస్తర[1]ము నగు దురస్త
వ్యస్తం బగు [2]నేని నాకు వగపు గదిరెడున్,

---

2. తల కడచి - ఓ. జ. ట. బ. హ. 3. నిల్చిన జాలున్ - ఝ. డ. స. ళ1; నేర్చిన - పెక్కు ప్రతులు; నేనియు - వా.

300. 1. నినదములు - పెక్కు ప్రతులు.

301. 1. మరువంజేసి, మరలంజేసి - అని పాఠములు.

302. 1. శోకాతుర - ద. ప. వ.

303. 1. మునగు దురస్తవ్యస్త - అ. ఆ. ఉ. ఖ. వ. శ; మగు దురస్తవ్యస్తం బగునేని - ఇ. ఏ. భాకూ; మునునగునస్త - వా. 2. ననుచు, ననియు - అని పాఠములు.

304. వ. మనవేగులవారు వచ్చిరి వారు చెప్పినతెఱంగు వినుము నీవు ప్రతిజ్ఞ చేసి నప్పుడు ప్రమోసిన చిందంబుల [1]పెల్లునఁ బెదరి యవ్వీటివారు కొడుకు చావునకుం గవ్వడి కోపించి యిప్పుడ యె త్తివచ్చు నని రథకరితురంగంబుల నాయితంబు చేయుచుండ నై ంధవుఁడు దనచారులచేత నీయాడినమాటలు విని వెఱచఱచి కురురాజు కొలు వున్న చోటికిం జని సిగ్గఱి నగ్గించి నీప్రతిన యెఱింగించి యతం డలిగిన మీరు గావలే రని పలికి తా నెందేనియుం బోయెద ననిన నమ్మనుజపతి గరుకృతవర్మకృపకర్ణశల్యాశ్వత్థామప్రభృతు లగుమేటిమగలం బేర్కొని మీరు నేనును నాతమ్ములును గలుగ నరునకు నిన్ను జుట్టిన ప్రాణంబులు జూప వచ్చునే యని భయంబు వాపె భారద్వా జుండును మహోత్సాహుం డై దురవగాహవ్యూహవిధానంబున జయద్రథుం జేరకుండ నిన్ను నిలువరించువాఁ డయ్యె నది యట్టిద వా రొక్కొక్క రుండ గెలువరానియట్టి జెట్టిజోదు లందఱు నొక్కపనికిం దలకొని నిలిచిన గెలుచుట యళక్యంబు గాదె యిక్కార్యం బార్యు లగునా ప్తజనంబులం గూర్చికొని విచారింపవలయు ననవుడు విష్వచ్చుండు నవ్వుచు ని ట్లనియె.

-: అర్జునుఁడు కృష్ణునితోఁ దన ప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులు చెప్పుట :-

సం. 7–53–31

305. క. వారి నెఱుంగుదు నేనును
వారలు న న్నెఱుఁగుదురు భవత్సాహాయ్యస్ఫార[1]బలోద్ధతి గలుగఁగ
వారే తప్పింపఁ జాలువా రీపూన్కిన్.

306. వ. ఏను జయద్రథుం జంపుటకుం దమకించి తఱుము నప్పుడు నాకు నెవ్వ రడ్డంబు సొచ్చి రేనియు.

307. మ. పటునారాచపరంప[1]రాప్రసరదర్పం బేర్పడం బేర్చి త
ద్భటసంఘంబును ఘోటకవ్రజము కుంభత్స్యంద నౌఘంబు ను

---

304. 1. వలన బెదిరి – వ.

305. 1. బలోదధి – భాకూ. వ.

307. 1. రాస్త్ర శరదర్పం – ఏ; రా ప్రహతిదర్ప – ఖ. చ. వ. శ. ష; రా ప్రచుర, రాప్ర చయ, రావిసర, రాప్రకట – అని పాఠములు.

దృటకుంభిప్రకరంబునుం బొదివి [2]విధ్వంస్తంబు గావించి నె
త్తుట బొ త్తిల్లెడునట్లు సేయుదు సమిద్భూభాగ మత్యుగ్రతన్.

308. క. కౌరవసైన్యంబులఁ గల
వీరులయస్త్రములు నాదువివిధాస్త్రగతి
క్రూరప్రవాహముల కెదు
రే రాజీవాక్ష యాదరింపకు వారిన్.

309. క. [1]వెఱఁగుపడి [2]కుంభభవుఁడుం
బెఱరథికులుఁ జూచుచుండ బీరము లావుక
మెఱయఁ జలము నెఱయఁగఁ దల
దఱిఁగెద సైంధవుని నేల తలఁకెదు [3]కృష్ణా.

310. క. కురుపతి[1]బలముల యేలా
చరాచరము లైనభూతజాలము లెల్లం
దరతరమ యడ్డపడినం
దెరలిచి పడవైతు సింధుదేశాధీశున్.

311. ఆ. గురుని[1]యలవుఁ జలము వెరవును [2]గలఁచి నీ
యాన గాండివంబు నాన దివ్య
శరము లాన యెల్లి సైంధవుతల యెల్ల
భంగిఁ [3]దునిమి వైతుఁ బగఱు దలఁక.

312. చ. కనియెదు సైంధవుం గడచి క్రందుగ నాకు నెదుర్చురాజులం
దునుమఁగ భూషణోత్కరముతోఁ బదహస్త[1]శిరంబు లుర్వివైఁ

---

2. విద్వస్తంబు - ప. ల.

309. 1. వెఱుగంది కుంభ - ఈ. ఊ. మ. వ. హ. 2. ధార్తరాష్ట్రులు - అ. ఆ. గ. జ. ట. బ. వ: కుంభజుండును - ఔ. 3. చెపుమా - ద. వ.

310. 1. బలంబులేటికి - ఘ. జ. డ. వ.

311. 1. భరములావువెరవు - గ. వ. యలుక - ట. వ. 2. చెరచి - ఊ. 3. ద్రుంచి వైతు - కొన్ని ప్రతులు.

312. 1. తలంబు లుర్వివై - శర.

బెనఁగొని చారుభంగియఁను భీషణరేఖయుఁ దాల్చి నెత్తురుఁ
నెనడును గ్రొత్తి భూతములు నిక్కుచు నీల్గుచుఁ జొక్కుచుండఁగన్.

313. క. అవ్వలి[1]సై నికు లడలఁగ
నవ్వచు మనవార లార్వ నారాయణ న
న్నెవ్వరు మార్కొన లేమికి
నొవ్వం గురురాజు నేఁ దునుముదును [2]ద్రోహిన్.

314. తే. పాధనము గాండివం బచె సమరకర్త
యర్జునుం డచె సారథి యబ్జనాభుఁ
డచె మరల్పఁగ వచ్చునే యారథంబు
హారున కైనను నెఱుఁగక యంటిగాక.

315. క. పూనఁగ రాదే నా కె
ద్దానిం బూనినను నీవు దలకొని తీర్పం
గా నునికి గలుగ నే నీ
చే నుండఁగ నిట్టు లేల చెప్పెదు [1]చెపుమా.

316. క. ఈ ప్రథిన యెట్టితెఱఁగున
నప్రతిహతవృత్తి నెగడునట్టితెఱఁగు లో
కప్రభువ నీవ [1]చేయ న
తిప్రకటపరాక్రమదీప్తుఁడ నగుదున్.

317. క. [1]మమ్మ నరయుభరమున నీ
విమ్మెయిఁ దలపోసి తింక నిచ్చట నేలా
నెమ్మది నిద్రింపంగాఁ
బొమ్మ ప్రభాతమున రథముఁ బూన్పఁగ వలయున్.

---

313. 1. సేనలు దలకగ – వ. 2. ద్రోహున్ – ర. వ. శ. ష. కొన్ని ప్రతులు.

315. 1. కృష్ణా – ట. న. వ.

316. 1. చేయు మతిప్రకట – శ. శర. ష.

317. 1. మమ్మరయు భారమున నీ – కొన్ని ప్రతులు; మమ్మరయు భరము నీ దనియి మ్మెయి – వ.

318. వ. అని యివ్విధంబున సల్లాపంబులు సేయుచు నరనారాయణు లత్యంతకు పితాంతఃకరణు లగుచుఁ జానులు రోఁజుపోలిక నిట్టూర్పులు నిగిడించుచున్న నప్పుడు పురందరాదిబృందారకులు భయంబు గొని దీన నేమి [1]వుట్టునో యని చింతాక్రాంతు లై రి వారిధులు సంక్షోభించె సరిత్ప్రవాహంబులు ప్రతిగమనవ్యాకులంబు లయ్యెఁ గాననశై లసహితంబుగా మహి సంచలించె మటియు మాతంగతురంగనరనికరంబులనాళంబులు దెలుపునుత్పాతంబు లనేకంబులు దోఁచె విశేషించి కౌరవస్కంధావారంబున దారుణవాయు వులు విషమగతులం జరించుటయు [2]నుల్కానిర్ఘాతంబులు నలుగడలం బడు టయుఁ గరిహరినికరంబులు బహుళంబు లగు బాష్పజలంబులు విడుచు టయు మొదలుగాఁ బెక్కుదుర్నిమి త్తంబులు వుట్టినం బోటుమగ లగు భూపతులు లోనుగా నెల్లజనంబులుం బుల్లవడి యుండి రనవుడు సంజయు నకు ధృతరాష్ట్రుం డి ట్లనియె.

319. తే. అటు దమలోనఁ దగుమాట లాడి యాడి
కోపరసవేగమునఁ గుంది కుంది వగలఁ
బొంది పొంది పురందనందరనుండు
నచ్యుతుండు నారాత్రి యె ట్లొరి చెపుమ.

-: శ్రీకృష్ణుండు పుత్రశోకాతుర యైనసుభద్ర నూఱడించుట :-

సం. 7-64-11

320. వ. అని యడిగిన నాసూతసూనుం డంబికాసూనన కి ట్లను నమ్మారాచి త్తం బారాధించి యర్జునుం డట మున్న యొక్కనాఁడు శిబిరంబునకు సుభద్రయుం బాంచాలియు ను త్తరయును వచ్చి యచ్చటన యునికిం జేసి యచ్చెలువల శోకానలంబు [1]లుడుగునట్టిమాట లాడ నతనిం బ్రార్థించి పంచిన.

---

318. 1. పుట్టిడినో యని - కొన్ని ప్రతులు. 2. నుల్కానిర్ఘాతంబు - ఉ. ఋ. ట. ఠ. మ. య. ర. ల. శ. ష. హ; శుష్కనిర్ఘాతంబు - వా. కొన్ని ప్రతులు.

320. 1. మల(లు)గు - మ. య. ర. ల. వ. స. ళ$_1$. కొన్ని ప్రతులు.

321. తే. అమ్మకుందుండు గ్రొత్తయై యడలు దనదు
డెంద మలఁపంగఁ [1]జెలియలిమందిరమున
కరిగి పురపురఁ బొక్కెఁడునాసుభద్రఁ
గాంచి యిట్లను నెంతయు గారవమున

322. క. నీచూలికి నుచితం బగు
నాచారము గాదె రణమునం దరులఁ దెగం
జూచుచుఁ దిరుగని [1]నడపున
నేచి యమరలోకమునకు నేఁగుట తరుణీ.

323. క. నీకొడుకు తుచ్ఛ మగునీ
లోకంబు దొరంగి పుణ్యలోకమ్మునకుం
బోకకు ని ట్లధికం బగు
శోకముఁ బొందంగ నగునె సుదతీ నీకున్.

324. ఆ. బ్రహ్మచర్యమునఁ దపంబున నుత్తమ
దానములను బడయఁ దలఁచునట్టి
గతులకంటె సౌఖ్యకారిణి యగుగతిఁ
బొందె నీసుతుండు [1]కుంద నేల.

325. ఉ. క్షత్రియకాంత పుత్రకునిఁ గాంచుట వాఁ డతిలోకవీరుఁ డై
ధాత్రిఁ బ్రసిద్ధి కెక్కుట[1]కుఁ దా నది గాకయు వీరపత్ని నా
నిత్రయి నెందునుం బ్రణుతి కెక్కిననీవు తనూజుబీరమున్
శత్రుసమూహోత్సవంబు విని సంతస మందక కుందఁ జాడియే.

326. వ. అట్లుం గాక.

---

321. 1. నాతని మందిరమున – కొన్ని ప్రతులు.

322. 1. మగటిమి – ఐ. ఔ. గ. ణ. ల. స. ళ1.

324. 1. వంద నేల – కొన్ని ప్రతులు; పొగుల నేల – ఓ. మ. వ.

325. 1. కచా – వ. స. ళ1. హ. కొన్ని ప్రతులు.

827. క. కాలం [1]బై నం బోవక
యీలోకమునందు నిల వ నెవ్వరివళ మి
ల్లేల యవివేకజనముల
[2]పోలిక శోకానలమునఁ బొగులుచు నుండన్.

828. ఖ. తగుమాట లాడి కోడలి
వగ పుడుపు[1]ము నీవు ధై ర్యవతి వి ట్లడలం
[2]దగునె నినుఁ జూచికాదే
[3]మగుడుం జిత్తముల వగలు మా కందఱకున్.

829. ఉ. నీమగఁ డెల్లి సైంధవు [1]ననిం దెగటార్చి శిరంబు దెచ్చినం
గోమలి నీదుపాదములకుం దగుపీఠము సేయు మాతఁ డు
ద్దామ[2]భుజాబలాఢ్యుఁ డది దప్పదు వానిప్రతిజ్ఞ దప్పినఁ
భూమి వడంకదే తరణి పొల్పు [3]దలంకదె వార్థి యింకదే.

830. క. నాపలుకు నమ్మ్మి మర్దునుఁ
డాపాపాత్మకుని నెల్లి యనిఁ జంపి ముదం
బాపాదించుం గులమున
కీపెంపున కెలమి [1]వొందుఁ డీవును నతఁడున్.

831. వ. అని యనేకప్రకారంబులం బలికె నప్పు డగ్గోవిందుం గనుంగొనుట నుత్కటం
బయినశోకంబున సుభద్ర యాకులతం బొంది.

---

827. 1. బైనను - కొన్ని ప్రతులు; బగుటయు - ర. 2. పోలెను - అ. ఆ. ఇ. ఈ. కొన్ని ప్రతులు.

828. 1. విషేధైర్య - ట. ద. ప. వ. 2. దగుదె నిను - వీ. 3. మగిడెం జిత్తముల - ద. ప. వీ. శ. ష; మగుడెన్ - ల.

829. 1. నినెమ్మి వధించి - వ. 2. బలాఢ్యు డీ పలుకు - ల. 3. దలంకదె - వీ. శ. ష. పెక్కు ప్రతులు; దొలంకదె - వా.

830. 1. బొందు దీవును నతడున్ -ఆ. ఇ. ఐ. ఒ. కొన్ని ప్రతులు; బొందు మీవు నతండున్ - కొన్ని ప్రతులు.

332. ఉ. అక్కట పుత్ర నిన్నుఁ [1]గనినంతియపుణ్యము కాని నాకు నీ
వెక్కుడు భక్తి సేసి [2]నను నెప్పుడు నారయ నీకుమారకు
ల్మిక్కువ నాకడం [3]దిరుగ లాలన సేయుచు [4]నుండునట్టియా
మిక్కిలినోము లేద యిటమీఁదికి నెవ్వరు దిక్కు సెప్పుమా.

333. ఉ. బాలుఁడ [1]వై ననీ వరిదిబంటుతనంబునఁ [2]బ్రౌఢవీరభూ
పాలురఁ గుంభజప్రోభృతిబాహుబలాఢ్యులఁ గిట్టి నేలకుం
గోలకుఁ దెచ్చి యి ట్లగుటకుఁ వెఱఁగందుచు వంతఁ బొందుచుఁ
లోలతఁ జూడ కున్నె జనలోకము నీదగురూపు రేఖయున్.

334. తే. మేను మృదుళయ్య [1]సగము నామేనిమీఁద
సగముఁ గాఁ జేర్చుకొని ముద్దు మిగుల నిద్ర
సేయు[2]నట్టి నీ విప్పుడు చెనఁటినేలఁ
దనువు వొందుట కోర్చితె తండ్రి చెపుమ.

335. క. వందిజనంబులు మాగధ
బృందంబులు [1]సంస్తుతింపఁ బెంపొందుదు మ్రో
లం దిరిగెడు క్రవ్యాదుల
క్రందున నీవీను లిపుడు కటకటఁ బడవే.

336. చ. అనిలతనూజులావు గలఁ డందురు సాత్యకి శౌర్యశాలి నాఁ
జను ద్రుపదుండు సంగరవిశారదభావము పూని యుండు మా
త్స్యుని బటువిక్రమాఢ్యుఁ డని చూతురు పాండవు లింద ఱుండి యొ
క్కనికిఁ గడంగ [1]లేర నినుఁ గావఁగ నే మన నేర్తుఁ బుత్రకా.

---

332. 1. గనునంతియ – వీ. శ. ష. కొన్ని ప్రతులు. 2. నుతి కెక్కగ బాయక – గ. జ. బ. వ. 3. మెలుగ(మెలగ) – ఊ. ఏ. 4. సంతస్సిల్లగా – హ.

333. 1. వయ్యు – చ. ట ద. ప. వ. శ. ష. 2. బ్రౌఢు లైన – ఇ. 3. ప్రముఖ – డ. ద. ప. ల.

334. 1. సాము – ఓ. ఔ. క. వ. కొన్ని ప్రతులు. 2. దీ విప్పు డిట్టుల చెనటి – కొన్ని ప్రతులు; దీ విప్పు రణములో – ర.

335. 1. సందడింప – ప.

336. 1. లేద – కొన్ని ప్రతులు.

337. సీ. ఈలోక మెల్లఁ బాడిల్లును బోలె నై యున్నది [1]నీవు లేకునికిఁ జేసి
నీవు వేగమ [2]గండు నెఱసి బంధులఁ బ్రీతిఁ బొంద జేయుట గలవోలె నయ్యో
జిష్ణుని కొడుకవు కృష్ణునల్లుండ వీ వరులచేఁ బడఁట చోద్యంబు గాదె
చెలువంపుమేనను జెన్ను మొగంబు నై యెప్పుడు పొడిసూపె దింకఁ గుట్టి

తే. యకట యుత్తర [4]యెప్పెడునది మనంబు
దీని కెంతయు మెత్తన యేను నిన్ను
వేఁడికొనియెద వచ్చి యివ్వెలఁదివంత
[5]దీపి దళుకొత్తుపలుకులఁ దేర్చ వన్న.

338. ఉ. అలఘుతపంబులం బ్రకటయాగములన్ మునిచోదితవ్రతం
బుల మహనీయదానములఁ బుణ్యచరిత్రములన్ మహోత్మ్ల లెం
తలు రమణీయవిశ్రుతపదంబుల కేఁగుదు రంతకంచె ను
జ్జ్వల మగుసద్గతిం బడయు వాసవపౌత్ర పవిత్రవర్తనా.

339. వ. అని బహుప్రకారంబులం బలవించు చున్న సమయంబునం బాంచాలి యే
తెంచి యిరు[1]గేల నుత్తరాసుభద్రలం బొదివి తానును వారును నడలూని
పుడమిం బడి వివశతం బొంది వికలాక్రందనంబు సేయుచున్న నన్నారాయ
ణుండను శోకసంతాపితాంతఃకరణుం డగుచు నుచితవచనంబుల నయ్యు
విదల శోకంబు దొలఁగఁ నెట్టకేలకు నూరార్చి మగుడి పాండవులపాలికిం
జనుదెంచె నప్పుడు ధర్మనయుం డమ్మాధవధనంజయులను భీమసేనునిం
గవలను నితరపరిజనంబులను నిజనివాసంబులకుం బోవం బనిచి తాను నభ్యం
తరమందిరంబునకు నరిగె గృష్ణుండును జిష్ణుతోన తదీయసదనంబునకుం
జని విమలజలంబులం గృతాచమనుం డయి యొక్క వివిక్తప్రదేశంబున
దర్భశయ్య గావించి దాని నమృతగంధపుష్పంబుల నలంకరించి యాయు
ధంబు లర్పించి చుట్టు నిడి కవ్వడి నం దుండు మని [4]నియోగించి నీవు నిశా

---

337. 1. కొడుక మాకొకఁడవ గురుబంధులను - ద. ప. వ. శ. 2. గడు నెరసి - ష. హ.
3. చూపవింకగుట్టి - ఆ; చూపుదింక - కొన్ని ప్రతులు. 4. గుందెడునది - జ. ట. బ.
5. దీర్ప - భాకూ. కొన్ని ప్రతులు.

339. 1. గెలంకుల - ఇ. ఊ. ఏ. ట. వ. 2. మందిరంబునకు - వీ. శ. ష. కొన్ని ప్రతులు.
3. శయనంబు - ద. ప. 4. నియమించి - పెక్కు ప్రతులు.

సమయంబునం జేయుదేవపూజ యింతకు మున్న [5]చేయ వని తలంపించిన సతండును పాదప్రక్షాళనంబు సుపస్పర్శనంబును నాచరించి తాను నిత్యంబును నడపుత్ర్యంబకపూజనంబు తెఱంగున మాల్యానులేపనధూపదీపనైవేద్యంబు జనార్దనునకు సమర్పించిన నమ్మహాత్ముండు [6]సంతోషించి యాప్తులగుదౌవారికజనంబుల శస్త్రహస్తులై [7]కాచికొని యుండునట్లుగా సంఘటించి యాసవ్యసాచిం జూచి నీవు సుఖనిద్ర సేయు మేన నీకు శుభంబు గోరియుండెదఁ బోయి వచ్చెద నని పలికి దారుకుండు దోడనరుగ నాత్మగేహాంబునకుం బోయి.

340. ఆ సైజ్ఞయందు మేను సేర్చి యర్జునకార్య
చింతఁ బలుక కుండి కొంతవఱకిఁ
బవ్వళించెఁ గురున్నృపాలక జలశాయి
దారుకుండు గొలిచి యూర[1]కుండ.

341. వ. ఆసమయంబున నవ్వీటివా రెల్లను దమయుల్లంబుల నెవ్వగలు నివ్వటిల్లం గన్నుమూయక విన్న నయి యుండి.

342. సీ. అభిమన్యుఁ డిల్లిన నర్జునుఁ డధిక[1]రోకావేశ మొంది సాహసికవృత్తి నతిదుర్ఘటం బైనప్రతిన [2]యిట్టులు వట్టునే కారవులు దీని నెట్టు లైనఁ దప్పింపఁ జూతురు దర్పంబు వెఱవును గలవారు వారి కగ్గలము గలరు కడుదెప్పరం బైనకార్యంబు వాటిల్లె నెమ్మొయి నిది నిర్వహించువాఁడొ

ఆ యకట [3]దినములోన నాసైంధవునిఁ జంప
నబ్బ[4]కన్న నతని కగ్ని సొరఁగ
వలయు నాతఁ డన్యథావాదిగాఁ [5]డిక్కార్య
మెట్టు లగునొ మనకు నేది గతియొ.

---

5. చేయు మని–అ. ఇ. శ. హ; చేయవైతి వని, చేయవలయు నని – అని పాఠములు. 6. సంతోషించి – ఉ. ఖ. ఠ. వ. 7. కాచికొని – పెక్కు ప్రతులు; కొలిచి యుండు – హి.

340. 1. కుండె – కొన్ని ప్రతులు.

342. 1. రోషావేశ – ఐ. 2. బట్టినవాడు మానుగా గౌరవుల్ దీనినెల్ల – ఎ. 3. దివము లోన – శ. ష. పెక్కు ప్రతులు. 4. కుండెనేని యగ్ని – ఆ. 5. డీపని యెట్లు – పెక్కు ప్రతులు.

343. వ. అని వెండియు.

344. క. మనచేసినసుకృతంబుల
వినుతఫలము లెల్ల నెల్లి విచ్చుఁడు సిం
ధునకేఁ దుఁ జంపునట్లుగ
[1]నొనరి యొదవవలయు నని దృఢోక్తిఁ బలుకుచున్.

345. ఆ. అగ్రపుస్తకంబు లర్పించి చూచుచుఁ
బరమనియతిమై నుపశ్రుతులకు
బోవుచును శుభంబు లావహించుటఁ గాంచి
చెలఁగి యొండొరులకుఁ జెప్పికొనుచు.

346. క. గురునట్టివారు పదివే
వురు గాచిన నెల్లి సైంధవుని [1]బగలిటిలోఁ
బొరిగొనునట్లుగ నరునకు
వర [2]మిండి వేల్పులార వారనిశికరుణన్.

347. వ. అని ప్రార్థించుచు దైవంబుల [1]కేటికోళ్లు నిరూపించుచు మఱియు బహు ప్రకారంబులం బలుకుచుండిరి రాత్రి సాలం జనిన మేలుకని దామోదరుండు [2]దారకు నాలోకించి.

-: శ్రీకృష్ణుండు దారుకుతో నర్జునప్రతిజ్ఞావిషయంబు లైనవాక్యంబులం గొన్ని సెప్పుట :-

సం_7_66_27

348. చ. నరుఁ డిటు లాడునే నృపగణంబు వినంగ జయింపవచ్చునే
[1]గురుకురుసేనలం దరణి గ్రుంకకమున్న [2]తలంపఁ జాల దు

---

344. 1. నొనరింపగ వలయునని దృఢోక్తి - కొన్ని ప్రతులు.

346. 1. మాపటిలో - ఊ. ఏ. 2. మొసగుడు - ఇ. వ. వ. శ. ష; మీరే - ట.
3. కణకన్ - బ.

347. 1. కెదురుకోళ్ళు - అ. ఉ. ఊ. కొన్ని ప్రతులు; కేదుకోళ్ళు-ఋ. వ; వేఁడికోళ్ళు - ష; కెత్తికోళ్ళు - ఇ. ట. ఖాకూ. త. 2. దారకు - పెక్కు ప్రతులు.

348. 1. గురుతుగ సైంధవున్ దరణి - ద. వ. 2. జయింప - అ. ఉ; శిరంబుద్రుంప - హా.

స్తర మిది యాతఁ డీప్రతిన దప్పక యుండఁగఁ దీర్చునట్లుగాఁ
[3]బొరయక యున్న దుర్ధశలఁ బొందనె పాయనినిందఁ గుందనే.

348. క. కడుఁ గూర్తుఁ గవ్వడికి [1]న
యొ్యడలు గలుగ నేను బ్రబికి యుండుదుఁ గా కే
క్కడిబ్రదుకు నాకు నాతం
డెడలిన నప్పార్థుఁ గాతు నెల్లవిధములన్.

349. క. నాలో సగ మర్జునుఁ డే
వాలమునం దతని కగుట [1]యరుదే యెమ్మ్రొ
వ్రాలెదనో రిపు లెట్టులు
గూలెదరో చూడు నాకుఁ గురుబల మెదురే.

351. తే. ఎల్లి [1]సచరాచరము లగునెల్లభూత
ములను [2]నాదగునేర్పును బలముఁ గాండు
[3]తనయులకు నేను గూర్చుటయును నెఱుంగ
వలయు ధారుక [3]యేచెదఁ గలనిలోన.

352. క. ఇనుఁ డస్తమింప కుండఁగ
మను సైంధవుఁ [1]జంపువాఁడ మునుకొని పరు లే
చినఁ [2]జిత్రవధవిహారం
బున నప్పుడు రౌద్రరసము పొడ [3]వేర్పఱతున్.

---

3. బొరలక యున్న - పెక్కు ప్రతులు.

349. 1. నే యొడలు - గ. జ. బ.

350. 1. యరిదియె - ఆ. ఈ. ర. ల. కొన్ని ప్రతులు.

351. 1. సమరాంగణంబున - ఉ. శ. హ. 2. జూడంగ గురుసైన్యముల గలంచి, యంధ పతి సుతుల్ నివ్వెరగందుచుండ, చెలగి బొలువువరి యిచ్చెద గలనిలోన - ఊ. ఏ; జూడంగ గురు సైన్యముల గలంచి యంధపతి సుతుల్ నివ్వెరగందుచుండ, చెలగి బలు పారి యేర్చెద కలనిలోన - ఐ. 3. యేర్పడ గలనిలోన - ద. శ. ష; యెంచెద గలనిలోన - వ.

352. 1. దునుమువాడ - పెక్కు ప్రతులు. 2. తీవ్రవధ - ఇ. గ. జ. ది. 3. వేర్పడగన్ - కొన్ని ప్రతులు.

353. ఉ. సైంధవుఁ డొక్కఁ డేల యనిఁ జావక[1]పోవఁగ నేర్తు రెట్లు గ
ర్వాంధుఁడు గౌరవేశ్వరుఁడు నందఱు దమ్ములు నెల్ల[2]మిత్రులున్
బంధులుఁ దోడు వచ్చిన నృపాలురుఁ బాండవకీర్తి సర్వది
క్సింధురదంత కాండములఁ జెందఁగఁ జేయుట కేను [3]బూనఁగన్.

354. వ. అది క్రమంబునం జూచెద వెల్లి నీవు మనయరదంబు వన్ని [1]సై బ్యసుగ్రీవ
మేఘపుష్పబలాహకంబులను గనకమణిమాలికాలంకృతంబులం జేసి పూన్చి
గరుడ[2]ధ్వజంబు సంఘటించి చక్రగదాశార్ఙ్గప్రముఖాస్త్రశస్త్రంబులు దగు
తెఱంగున నునిచికొని మైమఱువు దొడిగి రమ్ము పాంచజన్య[3]రవం బాక
ర్ణించినప్పుడ వేగంబు దెయ్యిది[4]కొను మనిన విని చారుకుండు.

355. చ. అలఘువిచార యట్ల [1]తగు నప్పని సేసెద నంత సేయఁగా
వలయునె యెవ్వ రక్కడ నవార్యులు గ్రీడికి సారథిత్వముం
దలకొని నీ వనూనశుభదం బగువర్తన మాచరింప నీ
[2]నిలుపును బార్థుచాలుటయు నేఁడు గదా భువనం [3]బెలిం గెడున్.

356. వ. అని సవినయంబుగాఁ బలికి దనుజమర్దనుతమకంబు వారించె నంతఁ బాంచ
జన్యరవాభిజ్ఞానంబు సవిశేషంబుగా నతనిచేత [1]వినికొని తత్కాలంబున
నాలంబులోనికి నరదంబు గొని వచ్చెద ననియె వెండియు వాసుదేవుండు
సూతునితోడ సముచితసల్లాపంబులు సేయుచుండె నంత నట బీభత్సుండు
ప్రతిజ్ఞోత్సాహంబు నిర్వహించుతెఱంగు దలంచుచు దామోదరకృతస్థండిల
శయనంబున నుండి శోకనిద్రావివశుం డయ్యె నయ్యవసరంబునం గలలోనం
గృష్ణుం డతనిపాలికిం బోయిన నాతండు భక్తిం బ్రత్యుత్థానంబు సేసి తన
యున్న సెజ్జ యిచ్చి తొలంగి నిలుచుండ నమ్మురారి యాసీనుం డై యుండి
యతని కిట్లనియె.

---

353. 1. నిల్వగ - త. మ. 2. భృత్యులున్ - ఈ. వ. 3. బూనినన్ - కొన్ని ప్రతులు.

354. 1. సైన్య సుగ్రీవ - భాకూ. శ. ష. పెక్కు ప్రతులు. 2. ధ్వజంబెత్తి - కొన్ని ప్రతులు. 3. నినదం - పెక్కు ప్రతులు. 4. కొమ్మనిన - ఇ. ఊ. ఏ. ఐ.

355. 1. తగ - కొన్ని ప్రతులు; యగు - ల. 2. నిలువును - ఎ. ణ. వ. శ. 2. బెరుం గుటల్ - ఏ.

356. 1. నెరింగి - ఊ. ఏ.

357. క. వగపున కెడయోకుము నె
వ్వగఁ గుందినమానవుండు వైరులచేతం
దెగుఁ గాని [1]తనదుకార్యముఁ
దగ నొనరింపంగ లేఁడు తగునే వగవన్.

358. వ. అనిన విని యతం డతని కిట్లనియె.

359. క. వగ పింక నెన్నఁటికి [1]దెగు
మిగిలి [2]ప్రతిన పూరగింప మేకొని చనునా
[3]మగఁటిమి [4]లావు మాన్పుట
[5]తగవే గురునకు నతండు [6]దానికిఁ బూనన్.

360. క. [1]ఇనతనయసహిత మడ్డము
నను దెంచుజనంబు వెల్లునై ంధవుఁడు బలం
బున కెల్ల వెనుక మనికియు
మనమునఁ [2]దలపోయ [3]వగపు మానునె నాకున్.

-: కృష్ణార్జునులు స్వప్నమందుఁ గైలాసంబునకుఁ బోవుట :-

పం. 7_57_24

361. వ. అనిన నచ్యుతుం డది యట్టిద కాదె యని పలికి తదీయహితార్థి యై [1]యుపాయంబు విచారించి యుపస్పర్శనం బాచరించి తూర్పుమొగం బై యుండి యస్త్రవిజయు వీఱించి శూలపాణికిం బరమసాధనం బై నపాశుపతంబు నీకుం [2]బ్రస్ఫుటపరిజ్ఞానం బయిననీవు జయద్రథవధం బవశ్యంబును [3]జేయుదు

---

357. 1. కార్యకృత్యము – ఎ. ఒ. ఖ. చ. వ. శ.

359. 1. దనుమిగిలి – ల. శ. శర. ష. పెక్కు ప్రతులు; నగు మిగిలి – న. ప. వ. 2. మగతనము – ద. ప. వ. 3. నలవు – ఊ. ఏ. ఒ. ఖ. 4. తగదగ్గురునకు – ఊ. ఎ. ఏ. త. 5. తలకొనునేలా – దానికపూనన్ – స. శ$_1$.

360. 1. ఇనుతేరి రయము నడ్డము – ష. పెక్కు ప్రతులు. 2. బెట్టంగ, బుట్టంగ, బట్టంగ– అని పాఠములు. 3. వగలు – కొన్ని ప్రతులు.

361. 1. యుపాయంబు విచారించి – పెక్కు ప్రతులలో లేదు. 2. బరమమంత్ర పరిస్ఫుట పరిజ్ఞానం బైన – ఔ. 3. జేయంజాలుదు వమ్మహాస్త్ర – కొన్ని ప్రతులు.

వమ్మహాస్త్రంబు కలిమి సమంత్రకముష్టికస్థానకవిజ్ఞానంబుగాఁ గ్రొత్త నేని కొనుట మేలు తదర్థంబుగా నద్దేవుఁ జిత్తంబున నిలిపి సభక్తికధ్యానంబు సేయు మనవుడుఁ గిరీటియుం గృతాచమనుండును భూసమాసీనుండును నై వరమేశ్వరస్మరణతత్పరత్వంబున నుండి కృష్ణుండును దానును గగనంబున కెగయుటయు. నతండు దనబలచేయి వట్టికొని చనుదేరం [4]దా రిరువురు నుత్తరాభిముఖు లై పోవుటయుం గాంచె నవ్విధంబున వారలు చారణసిద్ధ గంధర్వసేవితం బై నపథంబున వివిధవిశేషంబు లాలోకించుచుం బోయి కైలాసంబు గని యందు సరిత్సరోవరసుందరంబును బుష్పలతాభూషితం బును రమ్యతరుసంతానకాంతంబును నయిన కుబేరవిహారస్థానంబు సూచు చుం జని చని దాని కనతిదూరంబున మహనీయసుణిమయం బయి తేజరిల్లు మహామందిరంబు సొచ్చి యచ్చటఁ బ్రమథగణపరివృతుండును భార్వతీసహా తుండును బ్రద్యోతనసహస్రప్రభావిభాసమానుండును దివ్యోత్తమసేవ్యమా నుండును మహాముని[5]ప్రస్తూయమానుండును నప్సరో[6]జనసంగీతమంగళ మహితపురోభాగుండును నై పేరోలగంబున నుండి శోభిల్లు శంకరు దర్శించి సప్రణవోచ్చారణంబుగా దండప్రణామంబు లాచరించి యున్న నన్నరనారా యణులదెసం బ్రసాదమందస్మితసుందరవిలోకనంబు లొలయ నయ్యిందు ధరుండు మధురస్వరంబున ని ట్లనియె.

**362.** క. స్వాగత మేమీ యిద్దఱ
యాగమనంబునకు హేతు వగుకోర్కి [1]యను
ద్వేగంబున నెఱిఁగింపుఁడు
వేగమ యొడఁగూర్తు నెల్లవిధముల దానిన్.

**363.** వ. అనినం బ్రీత[1]చేతస్కు లగుచు నుత్థితు లై లలాటంబుల నంజలిపుటంబులు ఘటించి నిలిచి వాసుదేవార్జునులు దమచిత్తంబులు భక్తిరసంబున జొత్తిల్లు చుండ.

---

4. దారిరువురు - ఇ. ఈ. గ. జ. ప. శ. ష. శ; వారిరువురు - వా. 5. తులై గగన గమనంబున - గ. జ. బ. 6. శోభితంబును - ఎ. 7. గణ. - కొన్ని ప్రతులు.

362. 1. యునుద్వేగంబున (?) - కొన్ని ప్రతులు; యునుద్యోగంబున - ఎ. ఏ. చ. ద. ర. హ.

363. 1. చేతస్కులు నానందితు లై - ఊ. ఎ. ఏ.

364. చ. రవిశశివహ్నిలోచన సుర[1]ప్రతివీరవిమర్దనక్రమా
భువనమయాత్మకా భుజగభూషణ పోషితభక్త సంయమి
స్తవనకథావధానపర దర్పకదర్పహరా నిరస్తసం
భవమరణాదివైకృత యపారగుణాగుణదోషవర్జితా.

365. క. జగములు గలిగిం[1]పఁగ నవి
దగు[2]పర్దన మొంద నిలుపఁ దలితో వానిం
దెగఁ జేయ నీవ నేర్పరి
వగుట శ్రుతులు నెప్పు నిర్మ[3]లాద్భుతమూర్తి.

366. క. ప్రకృతి యనఁ [1]బురుషుఁ డనఁగా
వికృతు లనం బరగుచున్న వీనికి నెల్లన్
సకలాత్మక నీవిభవము
[2]యకృతిమాధార[3]భూత మై యుండు శివా.

367. క. అవ్యక్త మప్రమేయము
సువ్యక్త మనాది [1]భక్తిసుగమ మగమ్యం
బవ్యయము త్రిలోచన నీ
దివ్యమహిమ యాగమోపదేశము రుద్రా.

368. వ. అని మఱియు ననేకప్రకారంబుల నవాఙ్మనసగోచరుం డగునప్పరమేశ్వరుం
బ్రస్తుతించి రప్పు డచ్యుతుండు పార్థునిం జూచుపతం బర్థింపు మని కఱపిన
నతం డవ్వరంబు వేఁడఁటకై విశ్వేశ్వరుం దప్పక చూచి తాను మున్ను
ముకుందునందు సమర్పించిన నిశాసమయపూజాద్రవ్యంబు లగుమాల్యాను

---

364. 1. విభ్రమా – అ. ఇ. ఓ. క. మ య. వ. హ; విక్రమా – కొన్ని ప్రతులు; నక్రియా– చ. ట ద. ర. 2. శివాత్మకా – వ. 3. విధాన – కొన్ని ప్రతులు.

365. 1. పను – కొన్ని ప్రతులు. 2 వర్ధన – ఇ. ఉ. ఐ. క. వ. కొన్ని ప్రతులు; వర్తన – వా. 3. లావ్యయ – ఊ. ఎ. ఏ.

366. 1. బుధులనంగా – గ. జ. బ. 2. యకృతి సమాధార(న) – అ. ఆ. ఇ. ఈ. ఉ. ఊ. ల. కొన్ని ప్రతులు.

367. 1. భక్త, బుద్ధి, వస్తు – అని పాఠములు.

లేపనంబు లద్దేవునిదివ్యదేహంబునం గాంచి యచ్చెరువంది యమ్మురహర పురహరులయేకత్వంబు మనంబునం గొనియాడి దేవా భవదీయ[1]దివ్యాస్త్రంబు దయసేయు మని విన్నవించుటయు భక్తవత్సలుం డగు[2]శక్తినాథుండు గృష్ణ లిరువురను దరహాసంబుతో నవలోకించి.

369. తే. అమృతమయ మగు[1]నుల్లపద్మాకరమున
నాదుకాణాసనంబు కాణములు నున్న
యవి [2]దృఢవ్రతులార మీ రచటి కరిగి
వానిఁ దెం డిచ్చటికి నని యాన తిచ్చె.

370. వ. [1]అ ట్లనుగ్రహించినఁ జిత్తానువర్తనతత్పరు లగుతత్పరిసరవర్తులు గొందఱు దోడ్కొనిపోవం బోయి పరమమును లగునన్నరనారాయణులు [2]త్రినయన నిష్టం బై నయద్దివ్యసరస్సునందు.

371. క. నాలుకలు [1]గ్రోయుచు విష
జ్వాలలు నిగుడంగ నుగ్రసర్పద్వయ మా
ఖీలాకృతి నుండఁగ వి
ట్టాలోకించి జనికాద్భుతాత్మకు లగుచున్.

372. వ. అవ్విధం బద్దివ్యాస్త్రవిలాసంబుగా నెఱింగి పాదప్రక్షాళనోపస్పర్శనంబు లాచరించి యమ్మహోరగంబుల [1]కుపస్థానంబు సేసి వేదవిదు లగునమ్మహాత్ములు నియతాత్మ లై శతరుద్రీయంబు జపియించుచు నప్రమేయప్రభావుం డగుభవునిం దమభావంబులలో నిలిపికొని యుండం దదీయానుభావంబునం జేసి యాదందశూకంబులు ముందటిచందంబు విడిచి పిల్లును నమ్మును నై యున్నం జూచి యానవ్యసాచియు హరియు సమ్మదంబునం బొదలి వానిం బుచ్చుకొని వచ్చి శంభుసన్నిధిం బెట్టుటయు.

---

368. 1. మహాస్త్రంబు – పెక్కు ప్రతులు. 2. భవానీనాథుండు – ఇ. ఎ. ఐ.

369. 1. నల్లపద్మాకరమున – ల. వీ. శ. ష. శ. పెక్కు ప్రతులు. 2. దృఢత్వ మహితు లార యచటి – ఉ. ఠ.

370. 1. అట్లానతిచ్చిన – ఇ. 2. త్రినయన – వీ. కొన్ని ప్రతులు.

371. 1. గోయుచు – శ. ష. కొన్ని ప్రతులు.

372. 1. నుపాసనంబు సేసి – గ. జ. బ.

373. తే. నీలలోహితవర్ణుండు బాలుఁ డొక్క
బ్రహ్మచారి [1]మహాబలభవ్యమూర్తి
హారునిపార్శ్వంబునం దుండి యలిగి యాశ
రాసనము వుచ్చికొని శర మరి నమర్చి.

374. వ. తెగ వాపుటయుం దదీయస్థానకంబును ముష్టిప్రకారంబును నేకాగ్రదృష్టిం గనుంగొనుగాండివికి మన్మథమథనుండు మంత్రస్వరూపం బనుగ్రహించినం బరిగ్రహించి.

375. క. పురహారుఁ డనుమతి సేయఁగ
శరము శరాసనము దివ్యసరసిన యిడి య
న్నరుఁడు సనుదెంచి యాశం
కరుముఖకమలంబు[1]తెలివి గాంచి ముదమునన్.

376. వ. తనకు నరణ్యంబున నయ్యాశానుం డిచ్చినవరంబును దశ్యాలసందర్శన ప్రకారంబునుం దలంపించిన నెఱింగి యిప్పుకుపతి యతనిపైఁ గరుణార్ద్రిం బగుకటాక్షవీక్షణం బొలయ నది యట్ల కాక దానికి నన్యథాత్వం[1]బు గలదే యనియె నప్పుడప్పాశుపతాస్త్రంబుఁ బ్రస్ఫుటంబుగాఁ బడసినవాఁ డై పార్థుండు పులకపటలపరికలితదేహుం డగుచుం దనయుత్సాహం బప్రతిహతం బయ్యె నని మనంబున నిశ్చయించెఁ దదనంతరంబ.

377. తే. భవునిచే సాదరానుజ్ఞ వడసి [1]శార్ఙి
ఫల్గునులు పలుమాఱుఁ దత్పదయుగంబు
[2]ఫాలములు సోఁకఁ బ్రణమిల్లి బహుళరోమ
హర్ష[3]సంభృతగాత్రు లై యరుగుదెంచి.

---

373. 1. మహాఖిలభవ్య – ల; మహాద్భుతభవ్య – జ. బ.

375. 1. తెరువు – మ.

376. 1. బేల యగు ననియె – న.

377. 1. శార్ఙి – పెక్కు ప్రతులు. 2. భావమున సోక – వ. 3. సంభ్రమ – ఎ. ఒ; సంపద – మ.

378. వ. నిజశిబిరంబు సొత్తెంచి రవ్విధంబున నర్జునుండు గల గాంచెఁ గృష్ణుండు దారుకుతోడం దగుమాట లాడుచుండఁ దెలతెల వేగెనది యాధనంజయ స్వప్నాంతసమయం బై సంఘటించె నని యిట్లు సంజయుండు సవ్యసాచి యంతర్వర్తనంబు తెఱంగు ధృతరాష్ట్రున కెఱింగించె ననుటయు.

379. క. మునినాథ దేవకీసుతుఁ
డును సంక్రందనతనూజుఁడుం బూనినయా
పని యెమ్మెయిఁ గడతేఱెనొ
వినవలతుం దేటపఱుపవే పరిపాటిన్.

380. వ. అని యడుగుటయును.

381. చ. లలితచతుర్[1]శాఢ్యకమల[2]ప్రసవప్రసరత్సరస్వతీ
విల[3]సన[4]సౌరభోద్గమ[5]సవిష్ట మహోమహిమాభిరామకే
వల[6]సుఖశానుభూతిమయవై భవ[7]సార జగజ్జనస్థితి
ప్రళయవిధాన కేళి[8]పరిపాటిపికస్వర నిత్యభాస్వరా.

382. క. హృదయసరసిరుహ[1]మధుపా
స్పదవిహృతివిశేష నిహతపాపోన్మేషా
వదన[2]సముత్థిత వేదా
మదవదసురహరణకరణమంత్రవినోదా.

383. మాలిని. మునిసమదయహృద్యా మూలవిద్యా[1]నవద్యా
వినమదమృతవృష్టి విశ్వలోకైకదృష్టి
[2]మననసుగమమూర్తి మంత్రరూప[3]ప్రకీర్తి
జనిమృతిభిషగాత్మా శశ్వ[4]దాహ్లాదవర్త్మా.

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర మిధారాధన విరాజి తిక్కనసోమయాజిప్రణీతం బయిన శ్రీమహాభారతంబున ద్రోణపర్వంబునందు ద్వితీయాశ్వాసము.

---

381. 1. శాఢ్య - ఇ. ఊ. క. ద. న. వ. 2. ప్రకర - పెద్ద ప్రతులు. 3. సితసౌర భోద్గమ - ఆ. గ. ప. బ. య. వ. 4. సౌరభోద్గతి - మ. 5. వివేక - ఐ. ఔ. ణ. 6. సుఖితానుభూతి - వ. హ. 7. ధామ - ర. వ. స. ళ. కొన్ని ప్రతులు. 8. పరిపక్వ - ల.

382. 1. మధురాస్పద - పెద్ద ప్రతులు. 2. సముద్గతి (మ) - కొన్ని ప్రతులు.

383. 1. ప్రపద్యా - ల. ళ. ష. కొన్ని ప్రతులు. 2. మనసిజనిభమూర్తి - ఎ. ణ. హ. 3. ప్రవర్తి - ఆ. ఇ. ఓ. మ. వ. 4. దానందమార్గా - ఈ; దానందవర్త్మా - న. బ.

# శ్రీమదాంధ్ర మహాభారతము

## ద్రోణపర్వము - తృతీయాశ్వాసము

—o—o—o—

1. క. [1]శ్రీరమ్యశైలాద్రివరపు
త్రీరమణీయత్వ సుభగదివ్యవిలాసో
దార వనమాలికోరగ
హారపరిష్కారసార హరివరనాథా.

-: అర్జునుఁడు నిజస్వప్నవృత్తాంతంబు ధర్మజాదులతోఁ జెప్పుట :-

సం. 7-68-1

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె.

3. ఆ. పార్థుఁ డిట్లు ప్రతిన [1]వట్టిన నది నిర్వ
హించుపనికిఁ గృష్ణుఁ డిధ్వితమునఁ
[2]బూని రాత్రి [3]యన్ని పోకలఁ బోవుట
విని విచిత్రవీర్యతనయుఁ డులికి.

4. క. ఇమ్మెయి వేగినఁ బాండవు
లెమ్మెయిఁ గార్యంబు నడపి రెఱిఁగింపుము చి

---

1. 1. శ్రీరమణీ నగవరపుత్రీరమ-ట. బ. వ. 2. రమణియ్యాంగ శుభగ - ఱు. ఎ. ఏ. 3. భరణ - ఉ. ర.

3. 1. బలికిన - న. 2. బొదలి - వ; బొరలి - ద. 3. యిన్ని - పెక్కు ప్రతులు.

త్తమ్మ గలంగెడు సంజయ
[1]నమ్మితి నగ్గురుఁడ గాచెనా [2]మిమ్మ ననిన్

5. వ. అని యడిగిన నమ్మహీశ్వరునకు [1]సూతసూనుం డిట్లను నట్లు ప్రభాతం బగుటయు.

6. క. వందిజనతుములముల యా
[1]నందితమాగధసుగీతనాదంబుల ప్ర
స్పందితపాఠక [2]రవముల
క్రందున ధర్మజుఁడు మేలుకనియె నరేంద్రా.

7. వ. [1]ఇట్లు మేలుకని తగుతెఱంగున మజ్జనశాలకుం జని మంత్రపూతంబు లగు జలంబులు సముచితపరి[2]చారికాజనంబులు గనక [3]కలధౌత కలశంబులం దేరఁ గృతస్నానుం డయి లఘుధౌతాం బరపరిధానంబును బరిమళబహుళాంగ రాగానులేపనంబును సురభికుసు[4]మమాలికా భరణధారణంబును నాచరించి దేవార్చనంబు దీర్చి యగ్ని కార్యంబు నిర్వర్తించి కక్ష్యాంతరంబు[5]నకు వెడలి విప్రనికరంబులకు ధేనుప్రకరంబులుఁ గాంచనసంచయంబులు వస్త్రవిసరం బులు మణిభూషణపుంజంబులుం జిత్తం[6]బు రంజిల్ల నొసంగి తదాశీర్వా దంబులు గైకొనుచు నేనుంగు మొగసాల గడచి యాస్థానమండపంబునకు వచ్చి.

8. తే. ఉదయధరణీధరంబుపై నొప్పుదివస
నాథు నెనయుచు సింహాసనంబుమీఁదఁ

---

4. 1. నమ్మిన యగ్గు - ఓ. త. ర; నమ్మితిర(మ)గ్గురు - కొన్ని ప్రతులు. 2. మిము నాజిన్ - ఆ. జ. ళ. ర; మిము బోరన్ - ణ.

5. 1. నాసూత - కొన్ని ప్రతులు; సూతనందనుం - కొన్ని ప్రతులు

6. 1. నందన - కొన్ని ప్రతులు. 2. జనముల - కొన్ని ప్రతులు.

7. 1. మేలుకని - పెక్కు ప్రతులు. 2. చారకా - కొన్ని ప్రతులు. 3. కలధౌత - కొన్ని ప్రతులలో లేదు. 4. మమాలికాచరణంబును - ష. స; మాభరణ ధార ణంబును - కొన్ని ప్రతులు; మాభరణంబులు బరమాభరణధారణంబును - కొన్ని ప్రతులు. 5. లు గడచి - ద. ప. వి శ. ష. స. 6. బులురంజి - కొన్ని ప్రతులు.

బొలిచె లీలావతీకర[1]కలితచామ
రములు వొలయంగ నుచితజనములు గొలువ.

9. వ. కొలు వున్నసమయంబున దౌవారికుండు వచ్చి [1]దామోదరుండు వచ్చె ననిన యెఱింగించిన నవ్విభుండు వేగంబ తత్ప్రవేశంబు నడపు మనిన వాఁడట్లు చేయ [2]నమ్మహాత్ముండు ప్రీతి నేతెంచుటయు నుచితాసనవిన్యాసంబున నత్యాదరముఖవికాసంబున నతనికి సత్కారంబు సేసి గారవించి తదాననం బాలోకించి యిట్లనియె.

10. క. [1]జ్ఞానమ్మలు దెలివొందం
గా నత్యతంబు సుఖముగా నింద్రియసం
తానంబు ప్రసన్నముగా
సి[2]నిళ[3]సుఖవృత్తిఁ గడపితే మధు[4]మథనా.

11. క. అనుటయు [1]హరి ధర్మతనూ
జున కిట్లనుఁ బ్రీతి నిన్నుఁ జూడఁగ నెపుడున్
జననుత శోభనములు నా
[2]కనూనములు కాదె దీని నడుగఁగ నేలా.

12. వ. అని పలికె నట్టియెట భీమనకులసహదేవులును సాత్యకిద్రౌపదేయఘటో త్కచులును కాంచాలమాత్స్యకేకయులును మఱియుం దగువారుం జనుదెంచి సముచితంబుగాఁ బ్రవేశించి యుధిష్ఠిరునకుం బొడసూపి యతండు నియోగింప నుచితాసనంబుల నుండిరి సాత్యకిం గృష్ణుండు నిజాసనంబున నునిచికొనియెం దదనంతరంబ [1]యెల్లవారలు వినుచుండ నన్నరపతి నారయణున కిట్లనియె.

---

8. 1. కమల – ఉ. ఠ.

9. 1. దేవా దామోదరుండు – ఓ. ఓ. ఔ. త. 2. నమ్మకుందుండు–కొన్ని ప్రతులు.

10. 1. జ్ఞానములు దెలివి నొందంగా–పెక్కు ప్రతులు. 2. నిళ–పెక్కు ప్రతులు. 3. సుఖ వృత్తి – ఉ. ఊ. ఏ. ట. ఠ. డ. సుఖనిద్ర – ఈ. ఔ. ద. 4. వైరి – ణ.

11. 1. ధర్మతనూజుని గనుగొనినను బ్రీతి జూడగల్గుట నెపుడున్–ట. బ. వ. 2. కమకూ లము గాక – మ. య. ర; కనూనములు గాక దీని – పెక్కు ప్రతులు.

12. 1. యెల్లవారలు – వ; వారలు – వా.

13. ఉ. పంకజనాభ మాపడినపాటులు రాజ్యము గోలుపోకయుం
గింకకు మూలమై కడఁగి గెల్పు కిరీటికిఁ నీఁదలంచి యీ
వంకకు [1]వ్రాలి భక్తజనవత్సలతఁ రథచోదకుండ వై
తింకిట మమ్మఁ [2]గావు మని యేటికిఁ [3]జెప్పఁగ మాటిమాటికిన్.

14. వ. అర్జునుప్రతిన చిత్తంబున [1]నిలుపుము దుఃఖామర్ష మహోర్ణవమగ్నుల మైన [2]మమ్మం [3]దీరంబు సేరుపం దేపవు నీవ కావె యనిన విని యచ్యుతుం డతని కిట్లనియె.

15. మ. విను నేఁ డర్జునుఁ [1]డన్యసైన్యముల నుర్విం గూల్చుచుం బ్రేతభూ
తనికాయంబులు మాంసభక్షణము రక్త[2]సై వ్వరపానంబుఁ జే
సి నలిం గ్రాలఁగఁ[3] గ్రీడ సల్పు నిను మెచ్చించుం దుడిఁ సైంధవుం
డను వానిం దెగటార్చి వేర్చు రిపుధైర్యక్షేపణాటోపతన్.

16. వ. క్రోధశోక[1]జ్వరవిముక్తుండ వై శాంతిం బొందు మనునవసరంబున ధనం జయుండు వచ్చి ధర్మనందనునకు [2]మ్రొక్కి నిలిచినం జూచి యతండు సంతసంబున సముత్థితుం డై కౌఁగిలించుకొని దీవించి [3]దరస్మితరుచి రాననుం డై.

17. క. గెలుపు [1]ధ్రువము నీకును మెయిఁ
దలతల [2]మనుచాయ దోఁచె దై శ్యాంతకుఁడుం

---

18. 1. వచ్చి – ఉ. ఊ. ఏ. ఐ. శ. 2. బ్రోవు మని – ఆ. జ. 3. జెప్పను – వ. ద. ర.

14. 1. నిలిపి దుఃఖా – ట. బ. వ. 2. మమ్మిం దర – ర. 3. భారంబు – ఖ. గ. ణ. వ; దరి జేర్చ – ల హ.

15. 1. డెల్ల – గ. జ. బ. ర. వ. 2. స్మిత – కొన్ని ప్రతులు; స్వేద – ర. వ. 3. గేలి – ఖ. వ. వీ. శ. ష; గ్రీడ సల్పి – వెక్కు ప్రతులు; గ్రీడ సల్పు – వా.

16. 1. జ్వర – కొన్ని ప్రతులలో లేదు. 2. మ్రొక్కినం జూచి – ఖ. గ. వీ. 3. మంద స్మిత – ఓ. జ; ఆదరస్మిత – ఘ; సాదరస్మిత – వ; దరస్మిత వదనుండై – ఖ. గ. చ. వ. శ.

17. 1. దృఢ మగుచు నీమెయి – గ. జ. బ. వ; ధ్రువము నీ(కి)కెమ్మెయి – మ. ల. వీ. కొన్ని ప్రతులు. 2. యను(ని) – కొన్ని ప్రతులు.

దెలివొంది యున్నవాఁడని
పలికిన నావిభునితోడఁ బార్థుఁడు నెమ్మిన్.

18. క. దేవరకు నధికభద్రము
యీవసుదేవసుతుకరుణ [1]నేనశ్యాళ్ళ
ర్యానవహాముఁ గంటి నది వినఁ
గావలయును బంధుమిత్రగణసహితముగన్.

19. వ. అని పలికి [1]స్వప్నంబున ఫాలలోచను[2]వలనం బరమోత్కర్షంబు వడసిన తెఱం గేర్పడం జెప్పిన నతండును గొలువువారును విస్మయప్రమోదంబులతో వృషభధ్వజు నుద్దేశించి నమస్కరించిరి తదనంతరంబ యన్నరపతిచేత ననుజ్ఞాతు లయి యాసకలయోధులుం బొంగి సంగరసన్నాహంబులు మెఱయ వెడలిరి కృష్ణార్జునసాత్యకులు నతనికి నభివాదనంబులు సేసి సహర్షంబుగా వెలువడి యర్జునావాసంబున కరిగి రందుఁ గృష్ణుండు [4]రథంబు వన్ని జైత్రంబు లగుమంత్రంబులు [5]ప్రయోగించి యుజ్జ్వలంబు సేసిన నది బాలభానుండునుంబోలెఁ దేజోమయం బై వెలుంగుచుండ సమరస న్నద్ధుం డై ధనుర్బాణపాణి [6]యై యర్జునుండు విప్రాశీ[7]ర్వాదంబులతో నమ్మహానీయస్యందనంబునకుం బ్రదక్షిణంబును ప్రణామంబునుం జేసి యారోహణం బాచరించి మేరుశిఖరంబునం బొలుచు భాస్కరుని భంగి శోభిల్లెఁ గృష్ణసాత్యకులు నొగలను నతనిపిఱుందను గూర్చున్న నాఫల్గునుండు బుధశుక్రసమేతుం డగు చంద్రచందంబున [8]నొప్పె నట్లొప్పి వారు పుణ్యపాఠకరవంబులును వందిమాగధధ్వనులును వినుచుం జని రప్పుడు దమకు విజయప్రదంబులుఁ గౌరవులకు విపరీతంబులు నై నగంధవాహాది [10]నానానిమిత్తంబు లనుసంధించి యాసవ్యసాచి [11]సాత్యకితో ని ట్లనియె.

---

18. 1. నిది యొక యాళ్ళ – ఇ. ఔ. ణ.

19. 1. స్వప్నంబున – పెక్కు ప్రతులలో లేదు 2. కరుణవలన – కొన్ని ప్రతులు. 3. బగువ (ళ)రంబు వడసిన – కొన్ని ప్రతులు. 4. స్యందనంబు – ణ. 5. పఠియించి యుజ్జ్వల – వ. 6. యగు నయ్యర్జు – పెక్కు ప్రతులు. 7. ర్వాదంబులతో – పెక్కు ప్రతులు; ర్వాదనాదంబులతో – వా. 8. తో వచ్చి యమ్మహా – పెక్కు ప్రతులు. 9. నయ్యె నిట్లొప్పి పుణ్యపాఠక – కొన్ని ప్రతులు; నొందె నట్లొప్పి – గ. బ. హ. 10. నానా శుభ – వ. హ. 11. కృష్ణానుజులతో – న.

-: అర్జునుఁడు సాత్యకిని ధర్మరాజురక్షణంబునకు నియోగించుట :-

సం 7_60_27

20. క. మనకు నిమిత్తము లెంతయు
ననుకూలము లయ్యె గెలుతు మాహవమున [1]కేఁ
జనియెదఁ బ్రతిజ్ఞ దీర్పఁగ
ననఘా [2]ధర్మసుతురక్ష కరుగుము నీవున్.

21. క. విను సింధురాజవధయును
మనుజాధిపరక్షణంబు మనకు సరియ కా
వున నే నొకపని నీ వొక
పని [1]మేకొని [2]చేయు టరయఁ బాడియ కాదే.

22. ఆ. [1]పను నిలిచినట్ల కా నూఁబడిల్లు నీ
వున్న నన్న రేశ్వరో త్తముండు
[2]నిర్భరుండ వగుము నీవు నాదెస నాకు
హారి గలండు గలఁడె యచట నితఁడు.

23. వ. ఎల్లభంగుల [1]రాజరక్షణార్థంబుగా నీకుం బో వలయును బరాక్రమధుర్యుండగు నాచార్యుప్రతిన యెఱుంగవే యనుటయు నట్లకాక యని యతండు ధర్మనందను పాలికిం జనియె నజ్జననాథుండు సమరోత్సాహసముజ్జ్వలుండయి వచ్చి నిజ సైన్యంబు [2]నలంకరించి చిహ్నంబులు [3]మెఱయ నెఱయం బొలిచి నిలిచె ననిన విని సంజయునకు ధృతరాష్ట్రుం డిట్లనియె.

---

20. 1. నే - పెక్కు ప్రతులు. 2. ధర్మజుని - ఈ.

21. 1.చేకొని - వ; మైకొని - కొన్ని ప్రతులు. 2. చేయు డరయ - కొన్ని ప్రతులు.

22. 1. భీముడును గవలునుం గూడి వేర్మితోడ హత్తు కొని నీవు నున్ననరో త్తముండు - న. 2. నిర్భయుండ - కొన్ని ప్రతులు.

23. 1. చతురంగబలసమేతంబుగా నీవు - న. 2. నలంకరింపుచు - న. ర. వ. వీ. 3. మెరయం బొలిచి - కొన్ని ప్రతులు.

24. సీ. పుత్రశోకానలంబును గ్రోధవహ్నియు మనమున ముప్పిరి గొనఁగ మృత్యు
భంగి [1]నేతెంచు భీభత్సునిఁ గౌరవుల్ సెనకఁ[2]జాలర యేమి చేటు మూఁడె
నో పురిలో నొక్కయుమ్మడి నింటింట నార్తనాదములు [3]పెక్కయ్యె నెల్ల
రవముల మిగిలి సైంధవు నింటి దిక్కున నాక్రందనధ్వను లతిశయిల్లె

తే. నేను [4]ద్రోణుండు భీష్ముండుఁ బూని చెప్ప
శౌరిమాటలు మీరాజు సరకుగొనఁడ
సంధి గానీక కర్ణుండు సౌబలుండు
దుస్ససేనుండు నందఱఁ ద్రుంచికొనిరి.

25. ఉ. ఎక్కటి [1]పోరె రుద్రునకు నేమిటఁ దక్కువ ఫల్గునుండు వాఁ
డొక్కఁడ [2]యయ్యెనే జగము లొక్కట [3]మ్రింగఁగఁ జాలు కేశవుం
డెక్కినవాఁడు వాని నొగ లేల చలం బని యెంత సెప్పినం
[4]దక్కఁడు రాజ్యలోభము మదంబున నాకొడు కేమి [5]సేయుదున్.

26. వ. అది యట్లుండె.

27. తే. క్రీడి యమ్మొయి వచ్చినఁ గూడఁ బాటి
[1]యొడలు గలఁగంగఁ గౌరవు లేమి సేసి
[2]రది యొఱుఁగంగఁ జెప్పవే యనఘ నీతి
యయ్యె నేమి దా [3]దుర్ణయ మయ్యె నేమి.

28. వ. అనుటయు నాసూతనందనుం డంబికానందనున కిట్లనియె.

29. సీ. [1]అధిప [2]చెప్పెద నీకు నంతయు నివ్వెలాపము గతజలసేతుబంధనంబు
మాయజూదము మున్ను మాన్పవ పదపడి సంధి గావింపవ సకలజనులు

---

24. 1. దోతెంచు – ఝ. ఢ. వ. 2. జాలిరె – కొన్ని ప్రతులు. 3. పెల్లయ్యె – గ. 4. విదురుండు – ఉ.

25. 1. వోలె – క. న. ప. శ. సూ. 2. యయ్యునీ – కొన్ని ప్రతులు. 3. గెల్వగ – ఊ. ఏ. న. బ. 4. దక్కెడు – సూ. 5. చెప్పుదున్ – న.

27. 1. యొడద – వ. స. 2. రట. – ణ. స; రదియ నెరుగంగ – హ. 3. దుర్నితి – యయ్యె – పెక్కు ప్రతులు.

29. 1. అనఘ – ఆ. త. 2. నే చెప్పెద నంతయు – ల; చెప్పెద వినుమంతయు – కొన్ని ప్రతులు.

[3]నిను లుబ్ధుఁడు నధ[4]ర్మనిరతుండు నని దూఱుదురు దూఱ కే
లుండుదురు నరేంద్ర
పాండఁడవ్విధమునఁ బాలించె రాజ్యంబు పాండవు లెక్కఁడు [5]ప్రజ్ఞ యుతము.

తే. లాభమును భరతాన్వయోల్లాస మెసఁగఁ
దగ [6]నొనర్చిరి వారలఁ దగునె వారి
తండ్రి[7]పాలై నసిరి [8]వాపఁ దనయుమీఁద
బెట్టె [9]దేల నిదుర్మతి [10]ముట్టవచ్చె.

80. ఉ. కౌరవు లేమి సేయుదురు గాండివఘోషముఁ బాంచజన్యతీ
వ్రారవమున్ సహింప దివిజావలి[1]కిన్ వశమే వియచ్చరుల్.
వేరుకొనంగ నాదృఢపిధ్వజ మైనరథంబుతోడనుం
బోరి [2]పోరుభంగి విను భూవర శోకము దక్కఁ ధీరతన్.

81. వ. అని పలికి యి ట్లనియె నారేపకడ గురుండు సంగరోత్సాహదీప్తం డయి
వెడలి శంఖంబు పూరించి సైన్యంబులోనం గలయ మెలంగు నప్పుడు మన
యోధు లాయుధంబు [1]లంకించుచు నొండొరులతోడ [2]బిరుదులు వలుకుచు
నిది యేమి యర్జునుండు [3]చడసె గోవిందుండు దలపెమికొన రాఁడు భీమసే
నుండు గడంగి పొడసూపం డనుచు సింహనాదశంఖరవజ్యాఘోషంబులు
సెలంగం బొంగుచున్న సమయంబున నా కంభసంభవుండు సైంధవుం
గనుంగొని నీవును భూరిశ్రవుండును గర్ణుండును శల్యుండును నశ్వత్థామయు
వృషసేనుండును గృపాచార్యుఁడునుం గూడుకొని [4]యుండుండు మన
బలంబులలో మేలేటి పదునాలుగువే లేనుంగులను నటువడ[5]వేలు రథంబు

---

3 నిన్ను లుబ్ధు డధర్మనిర - పెక్కు ప్రతులు. 4. ధర్మనీచవాదని - కొన్ని ప్రతులు; ధర్మనీచువాడు - ర; ధర్మనీచుడంచును ఓ; ధర్మనిరతాత్ము డని - ఆ. ఇ. గ. జ. బ. 5. ప్రజ్ఞ -హ. 6. నొనర్చిన - సూ. 7. పాలిక సిరి వాప - వ. 8. వాపి - కొన్ని ప్రతులు. 9. దిక్లేల దుర్మతి - ఔ. ణ; దిపుడేల-న; దేటికి- ఆ. ట. బ. వ. 10. ముట్టె వచ్చి - ఖ. గ. వ.

80. 1. కేని వశంబె దేవతల్ - ఊ. ఎ. ఏ. 2. వారిభంగి - ఠ. వ. హ.

81. 1. లమర్చుచు - ల. వ. 2. బీరంబులు - ఊ. ఏ. 3. నుం దడసి - హ. 4. యుండెడు బలంబులలో - హ; యుండుండు బలంబులలో - కొన్ని ప్రతులు. 5. వేల - కొన్ని ప్రతులు.

లను లతగుల్మంబులను బదిలతులు పదాతులను గై[6]కొనుండు నా తీర్పు మోహరంబు[7]నకు యోజనత్రయ మాత్ర ప్రదేశంబునం బిలిండి దెస బలసి నిలువుం [8]డట్లైన నిన్ను దేవతలకుం దేలిచూడ రాదు పాండవు లెంతటివా రనిన విని [9]యతండు పెద్దయు నూఱడిల్లి యారథికవరులు పరివేష్టింప నరిగె శారద్వాజుండును ద్వాదశగవ్యూతిదీర్ఘంబును [10]బంచగవ్యూతి[11]వి స్తృ తంబును గా శకటవ్యూహంబు [12]సమకట్టి దానికిఁ [13]బశ్చిమార్ధంబున గర్భ వ్యూహంబుగాఁ బద్మవ్యూహంబు వన్నించి తన్మధ్యంబు మొదలుకొని [14]యోలిన సేనాముఖంబు దెసకుం [15]జాలి సిగుడునట్లుగా సూచీవ్యూహంబు గావించి సూచీముఖంబునం గృతవర్మయు [16]నట పిఱుందం గాంభోజ రాజును మఱియుఁ [17]బిఱుసన నాప్తు లైన శతసహస్రయోధుల మున్నిడి కొని కురురాజును సూచీమూలస్థానంబునఁ బూర్వోక్త ప్రకారంబున నాజ యద్రథుండును నిలుచునట్లుగా నొనర్చిన నమ్మహావ్యూహంబు వేడుకం జూచి ఖేచరు[18]లు మెచ్చి రట్టియెడ.

### -: ద్రోణుని నాలవనాఁటి యుద్ధము :-

పం 7-63-28

82. క. మొనలోన నిలువ నొల్లక
తనచతురంగములతో నుదగ్రుం డై య
ర్జును నాఁగుదు నే[1]నొకఁడన
యని దుర్మర్షణుఁడు సనియె నార్పులు [2]నిగుడన్.

83. వ. చని యయ్యోడ్డనంబునకు [1]వేయు నేనూఱు విండ్లపెట్టుదవ్వున ముందటం బన్నె దుశ్శాసనవికర్ణులు సింధురాజ[2]రక్షణకార్యార్థు లై నిజబలంబులతో

---

6. కొని యుండుండు - ట. ఔ. ణ. 7. నందు - కొన్ని ప్రతులు. 8. డని నియ మించి యట్లైన - ఆ. జ. ట. వ. 9. సైంధవుండు - ద. ప. వ. 10. వెనుకం బంచ - కొన్ని ప్రతులు. 11. విస్తీర్ణంబు - ఊ. ఏ. హ. 12. సంఘటించి - గ. జ. 13. బశ్చార్ధంబున - వెక్కు ప్రతులు. 14. యోలిన - వెక్కు ప్రతులలో లేదు. 15. జాల - కొన్ని ప్రతులు. 16. నతని - కొన్ని ప్రతులు. 17. బఠం దెస - అ. ఆ. ఇ; బిరుందు - కొన్ని ప్రతులు. 18. లగ్గించి రట్టి - గ. వ.

82. 1. నొకరుడ నని - హ; నొక్కడ నని దుర్మ-ఆ. వ. 2. సెలగన్ - కొన్ని ప్రతులు.

83. 1. వెయ్యిన్నేనూరు - కొన్ని ప్రతులు. 2. రఱణ - వెక్కు ప్రతులలో లేదు.

నమ్మెయి నచ్చేరువకుం బోయి సన్నద్ధు లై రి ద్రోణాచార్యుం డభేద్యం బగు నాశకటవ్యూహంబుముఖంబున నిలిచి ధవళ[3]వస్త్రంబులు [4]సితోష్ణిషంబును శ్వేతవర్మంబును నరుణాశ్వంబులును వేదికాధ్వజంబును [5]వెలయ నుద్దండ కోదండుం డై దండధరు కైవడిం బొలిచె [6]నట్లు కుంభసంభవసంరక్షితం బయిన యా సైన్యంబు [7]సాగరగిరిగహనసహితంబుగా మహియెల్ల మ్రింగ నప్పళించున ట్లున్నం గనుంగొని కౌరవులును గురుపతియును భ్రమ దిత హృదయు లై రాసమయంబున.

34. క. చూపులు మిఱు[1]మిట్లు గొనఁగ
నేపారిన వానరేంద్రు నెసకంబున ను
ద్దీపిత మగుపడగ భయద
రూపంబునఁ గ్రాలఁగా [2]నరుఁడు దోఁచెన్.

35. సీ. అమ్మహావీరున కనతిదూరంబున బిరుదుమూఁకల నడ[1]పించి ద్రుపద
సూతియు నకులునిసుతుఁడు శతానీకుఁడును మొగ్గరం బమర్చిన మృదంగ
శంఖభేరీధ్వానసంగమమేదురసింహానాదంబులు సెలఁగ నొప్పె
[2]నప్పార్థుఁ డొడ్డరయం బెట్టుకొలఁది నబ్బలముముందటఁ దేరు నిలిపి యొత్తు

తే. దేవదత్తంబురవముతోఁ దీవ్రపాంచ
జన్యనినదంబు [3]భూతనిస్వనయుతముగ
నిగుడువానరరావంబు నింగిముట్టె
నపుడు మన సేన బెగ్గల మగ్గలించె.

---

3. వసనంబులు - పెక్కు ప్రతులు. 4. శ్వేతోష్ణి - వి. శ. ష. 5. మెరయ - పెక్కు ప్రతులు. 6. చినిలిచె నట్లు - కొన్ని ప్రతులు. 7. సాగరంబు మహియెల్ల నప్పళించు - హ.

34. 1. మిట్టులు గొన నేపారిన - అ. ఖ. వ. 2. నరుండును దోచెన్ - న. వ. హ.

35. 1. పించు - కొన్ని ప్రతులు; పించె - ఈ. ఘ. వ. 2. నప్పార్థుడును గృష్ణునను మతి తోడ నబ్బల - ట; నట్లు పార్థుండు దానంప వేటు కొలంది బలము - శ; న ప్పార్థ డొండొండ నంప వేటు కొలంది బల - వ; నప్పార్థ డొడ్డనయమ్ము పెట్టు కొలంది బల - హ. 3. భూత - కొన్ని ప్రతులు.

36. ఆ. మొరప వానవెల్లు గురిసె నుల్కాతతి
[1]డొల్లెఁ బడియెఁ బిడుగులెల్ల [2]కడల
నస్మదీయబలమునందుఁ బదంపడి
యధిప తూర్యనినద మతిశయిల్లె.

37. వ. అయ్యవసరంబున నీయోధు లొండొరులం [1]బిలిచికొని పురికొలిపికొనుచు
సింహానాదంబులతోడం జెలంగి రంత.

38. క. చెలియలికట్ట సముద్రము
నిలిపినక్రియ నేన పార్థు నిలిచెద ననుచుం
దల [1]మిగిలి వెడలె మొనకును
బలువిడి దుర్మర్షణుండు పార్థివముఖ్యా.

39. క. కని విజయుఁ డలరి హరి కి
ట్లను నేనికగముల తోడ నడరెడుఁ [1]గడఁకన్
మను దుర్మర్షణుఁ డిదె యిం
దు నడపు [2]మరదంబు వీఁడు దొలుముద్ద యగున్.

40. ఆ. అనిన నట్ల చేసె నతఁ డాధనంజయుఁ
డగ్గజేంద్రరాజి నస్త్రసమితిఁ
బొదివెఁ గారుమొగులు భూధరనికరంబు
బహులవృష్టిఁ గప్పుభంగిఁ దోఁప.

41. క. ఒక్కఁ డని కడఁగి రథికులు
వెక్కండ్రు నిశాతవిశిఖభీమాకృతిఁ బే
[1]రుక్కునఁ బొదివిరి నరు నతఁ
డెక్కుడుమద [2]మొలయఁ జేసి యే ర్తెఱ సూపెన్.

---

36. 1. డుల్లె – కొన్ని ప్రతులు. 2. యెడల – వెక్కు ప్రతులు.

37. 1. బిలిచి కొని – వెక్కు ప్రతులలో లేదు.

38. 1. మిగిలెం దన మొన – కొన్ని ప్రతులు.

39. 1. బెలుచన్ – కొన్ని ప్రతులు. 2. మన రథము – ఆ. హా.

41. 1. రుక్కున నాతని బొదివిరి యెక్కుడు – హ. 2. మలర – ఆ. ఈ.

42. వ. [1]అప్పుడు.

43. క. [1]పలుతలలు ముఖ[2]వికాసము
వొలియక పడి యున్న సమరభూభాగము వె
[3]ల్లలరిన తామరకొలనిం
దలఁపించెన్ గగనచరవితతి [4]పులకింపన్.

44. తే. తొడవు [1]లొప్పార నెత్తుటఁ దోఁగి వెక్కు
గజము [2]లొక్కఁయెడన పడి కరము వొలిచె
జంట మెఱుఁగులతో నెఱసంజకెంపు
గదురఁ జెలువొందు [3]మొగిళులగమియుఁ బోలె.

45. వ. ఇట్లు గనుపుకొట్టుకవ్వడికి నోహాటింపక నీసైనికులు [1]వెపయిం గ్రమ్మి వివిధాస్త్రశస్త్రంబు లతనివైఁ గురియ నతండు హస్తిహస్తంబుల నశ్వ [2]శరీరంబుల రథికసారథిరథావయవంబులఁ బదాతిగాత్రఖండంబులం బ్రథన భూమిం గప్పె నట్టియెడ మటియును[3].

46. క. [1]పార్థుఁడు వేఁడి [2]పొదువుడుఁ
పార్థుఁడ యెట వోయె దింకఁ పార్థుఁడ [3]రావే
[4]పార్థుఁడ యిక్కడ నెల్లయును
పార్థునిఁ [5]బట్టుఁ డను[6]నులివు [7]బహుళం బయ్యెన్.

---

42. 1. అప్పుడు - కొన్ని ప్రతులలో లేదు.

43. 1. పడు తలలు - ఈ. నా(లడ ప్రాసమైత్రి) 2. విలాసము - ఔ. చ. ఠ. శి. ల్లడ రిన - వ. 4 తిలకింపన్ - హ; పరికింపన్ - ఐ.

44. 1. లొప్పారి - కొన్ని ప్రతులు; లొప్పారె - కొన్ని ప్రతులు. 2. లొక్కెడ బడి యున్న కరము - కొన్ని ప్రతులు; లొక్కొక్క యెడ బడి కరము - ల. హ. 3. మేఘసంఘములు వోలె - హ.

45. 1. తెంపుమై గ్రమ్మి - ఓ. ర. వీ. శ. ష. 2. శిరంబుల - ఆ. ఐ. చ. వ. వ. శ. 3. గ. జ. బ. ప్రతులలో ఈ వచనము తరువాత 47 వ వచనము కలదు.

46. 1. పార్థుండు వెండి పొదు - కొన్ని ప్రతులు; పార్థుండు వీడె - శ; పార్థుండు వాడె - ఆ; పార్థుండితనిం - చ. 2. పొదువుడు - సం. 3. రారా - ఎ. ఏ. వ. 4. పార్థుని నొక్కట దునిమెద - ఉ. ఠ; పార్థుడ నిలువుము తునిమెద - ఖ. చ. వ. వీ. శ. ష. స; పార్థుడ యిక్కడ దునిమెద - ర. స. 5. బొదువు - కొన్ని ప్రతులు; వ్రే(వే)యుడను - కొన్ని ప్రతులు. 6. నెలుగు - కొన్ని ప్రతులు. 7. ప్రబలం - వ.

47. వ. ఇవ్విధంబున సంకు[1]లసమరంబుగాఁ బెక్కు లట్ట లాడ నమ్మోహారంబు [2]వోక పెనంగిన.

48. సీ. అలిగినగాండీ[1]యమ్ము లొక్కుమ్మడి ముందటిదెసను బిఱింది[2]వలన
వలపట దాపట నెలలు పెక్కవిసినతెఱఁగునఁ గవిసిన విఱుగు [3]విల్లుఁ
దునియు[4]ఖడ్గంబును దొరఁగు[5]నెత్తురు మ్రొగ్గు నేనుంగుఁ బడుకాలు
మానిసియును
డొల్లు గుట్టంబును ద్రెళ్లుతేరును గూలురథికుండు నొఱగుసారథియు నైన

తే. మరలె దుర్మర్షణుఁడు దోన తెరలె సేన
యపుడు సమ్మెటకోలల [6]నంకుశములఁ
[7]జేటుకోలల[8]వ్రేటుల నీఱుతాఱు
యదలుపుల వాహనంబులు నెదరి పఱచె.

49. క. అనుటయు ధృతరాష్ట్రుం డి
ట్లను సూతతనూజుతోడ నప్పుడు నరు మా
ర్కొన నెవ్వఁడేనిఁ గలిగెనొ
చనిరో యందఱును ద్రోణు[1]జంటకు భీతిన్.

50. ఉ. నావుడు నాతఁ [1]డమ్మనుజనాథున కిట్లను నట్టిచోట దం
తావళరాజి మున్ను గ నుదాత్తగుణస్వనమంటికామవా
రావము లుల్లసిల్ల సమరప్రియుఁ బాండవసింహుఁ డాఁకి య
స్త్రావళిఁ గప్పె దీప్తముఖుఁ డై యువరాజు మహోద్భుతంబుగన్.

---

47. 1. లంబుగా బెక్కు – కొన్ని ప్రతులు. 2. లొక్కమొగిన వోక. ఎ. ఏ. ఐ.

48. 1. యలుగులో – హ 2. దెసను – ఐ. 3. విండ్లు – ఉ. జ. హ. 4. కాండంబు – బ. హ. 5. సిడంబును – వ. 6. యంకు – ప్రౌ. శర. సం. 7. నద లలుపు వాహనంబులు చెదరి పరచె చేరుకోలల పదఘాతచేష్టితముల – జ. బ; చేరు కోలల – సం. 8. పదఘాతచేష్టితముల – ట. వ; జల్లుల – ర; దిట్టుల – కొన్ని ప్రతులు; వ్రేటుల యీఱు తాఱు – శర.

49. 1. చట్టకు – ఎ; చాటుకు – ఖ. చ. జ. వ. శ; చక్కికి – ద. ర. హ; సరసకు – ఏ. ఝు.

50. 1. డాధరణి – ఈ ఒ. ణ. న.

51. వ. ఇట్లు దుశ్శాసనుండు దలపడినం గ్రోధావేశంబునం బెలుచ నవ్వి కవ్వడి దేవదత్తం బొత్తి గాండీవజ్యానినాదంబు రోదసీకుహరంబున మేదురంబుగాఁ జిత్రంబు లగురథయాతాయాతంబులనుం బటుబాణ[1]పాతంబులను నగ్గజంబులు వెగడుపడి పంకనిమగ్నంబు[2]లుం బోలె నిశ్చేష్టితంబులుగాఁ దదారోహకులతలలు డొల్లుచప్పుళ్లు మహావాతపతితంబు లగుతాళఫలంబుల రవంబు ననుకరింప మఱియును గరవాలగదాధనుస్సాయకసహితంబు లగు బాహువులు బహువిధమహానాగంబులభంగి రణభూమి నభిరామ[3]ఘోరంబుగా ననేకప్రకారక్రూరశరంబులు దాఁకి తునియురూపును రుధిరంబు దొరఁగురూపును [4]నొఱలురూపును [5]ద్రుళ్లి కెడయురూపును దూఁగురూపును బడి పొరలురూపును నెత్తురు గ్రక్కురూపును [6]దిక్కురూపును [7]రూపుసెడురూపును నై కరితురగనరనికరంబులు వికలంబులుగా విజృంభించిన నతనిసంరంభంబు [8]సైరింపం జాలక సబలంబుగా నయ్యువరాజు వాటిన వెనుకొని యప్పాండవమధ్యముండు.

52. చ. నిలు నిలు మెందుఁ బోఁ [1]గలవు నీ విటు వాటినఁ జావు దప్పునే
యలవుఁ జలంబుఁ బోవిడిచి యాసభ నించుక శంక లేక నీ
పలికిన[2]యన్నియుఁ మఱచి భంగపుఁ [3]జచ్చుట దెచ్చికొంటి వె
ద్దలు వగఁ బొంద నన్నకును దమ్ములకుం దలపంపుగా నిసీ.

53. వ. అని [1]పలుకుచు నీకొడుకు పెడతలయు వెన్నును బదితూపుల నేపారి [2]యేసిన నతండు మరలియుం జూడక ద్రోణాచార్యుం జూచుచుం బాఱె భీభత్సుండును సైంధవు[3]నిదెసకు మనసు నిగుడ మనమొన[4]పయి నడచి

---

51. వ్రాతం - అ. గ. ట. బ. 2. లగు గోవులుంబోలె - న. ర. 3. భీమంబు - ఎ. 4. నొరగు - కొన్ని ప్రతులు. 5. ద్రెళ్లి - కొన్ని ప్రతులు. 6. జిక్కురూపును - పెక్కు ప్రతులలో లేదు. 7. సెడురూపు - కొన్ని ప్రతులు. 8. సహింప - కొన్ని ప్రతులు.

52. 1. గలదు - కొన్ని ప్రతులు; గిలవు నీ కిటు - కొన్ని ప్రతులు. 2. వన్నియున్ - కొన్ని ప్రతులు. 3. జావిటు - ఇ. ఔ. వ.

53. 1. పలికినీ - కొన్ని ప్రతులు. 2. యేయనతండు - కొన్ని ప్రతులు. 3. డున్న - హ; దెసకు - పెక్కు ప్రతులు. 4. కైనడచి - పెక్కు ప్రతులు.

యగ్రభాగంబున నున్నయగ్గురుం గనుంగొని యనతిదూరంబున నిలిచి నమస్కరించి కృష్ణుం డనుమతి సేయ జేతులు [5]మొగిచి యిట్లనియె.

-: అర్జునుఁడు ద్రోణునిచే ననుజ్ఞాతుఁ డై మొగ్గరంబు సొచ్చుట :-

సం. 7-66-1

54. ఉ. మేలు దలంపు శోభనము మేకొని [1]చేయుము నాకుఁ బాండుభూ
పాలుని ధర్మనందనుని వంకజనాభునియట్ల కావె మ
త్పాలనవృత్తి [2]కీవు నినుఁ బ్రార్థన నేసి భవత్ప్రసాదలీ
లాలసి[3]తుండ నై మొన దలం[4]కఁగఁ జొచ్చెద భూసురోత్తమా

55. క. నను నశ్వత్థామను నీ
వనఘా సంకూర్మ్మఁ బెనిచి తట్లగుటను ద్రో
[1]హిని నై ంధవుఁ జంపఁగఁ బూ
నిన నాయుచితప్రతిజ్ఞ నెఱపుము [2]కరుణన్.

56. తే. [1]అనుఁడు బిన్నన వ్వొలయఁగ నస్త్రగురుఁడు
నరుని వైఁ జూడ్కి [2]నాటించి నన్ను గెలువ
కెట్లు నై ంధవుఁ [3]జేరె దం చేసె రథ్య
ములును [4]హరియును నతఁడు నమ్మ్మల మునుంగ.

57. వ. ఇత్తెఱంగున సేయుటయు నని సేయుటకై [1] యమ్మ్మహాత్మ్మనకు విజ్ఞాప
నంబు సేసి.

---

5. మొగిడ్చి - కొన్ని ప్రతులు.

54. 1. పల్కుము - కొన్ని ప్రతులు. 2. నీవు - కొన్ని ప్రతులు. 3. తోక్తి నీమొన - ణ. 4. కకచొచ్చెద - వెక్కు ప్రతులు.

55. 1. హుని - వెక్కు ప్రతులు. 2. కణకన్ - వ.

56. 1. అనిన చిరునవ్వు వొలయ - ణ. వ. 2. నిగుడించి - ఐ. 3. జంపెదం - ణ. 4. రథియును - వ.

57. 1. కునై - కొన్ని ప్రతులు; కైనడచి యమ్మహా - ఓ.

58. క. అనుమతుఁ డై విజ[1]యుం డా
తనిమీఁద నిశాతవిశిఖతతి వఱపి రయం
బున నవనారాచము లే
సి[2]న నడుమన నఱకె [3]నతఁడు శీఘ్రత మెఱయన్.

59. తే. నటికి [1]నోడన హరిమేను నరుని యొడలు
[1]నేయ గురువిల్లు [2]వియుగంగ నేయఁ దలఁచె
నక్కిరీటి యాలోనన యతనిమౌర్వి
వికి[3]లముగఁ [4]జేసె నాధనుర్వేద[5]విదుఁడు.

60. క. రహితగుణచాపుఁ డగున
య్యహితాంతకుఁ బొదివెఁ గేశవాశ్వపతాకా
సహితంబుగ రుచిరస్మిత
మహి[1]తుఁ డగుచు నగ్గురుండు మార్గణవితతిన్.

61. వ. ఇవ్విధంబునం గుంభసంభవుండు విజృంభించిన విష్వచ్చుం డలిగి సజ్యశరా
సనుం డై యా[1]ధనురాచార్యుం బటు[2]కాణవిసర వేగంబున నతిక్రమించి
కెలంకుల బలంబుల నాక్రమించిన.

62. సీ. కులిశంబుతాఁకునఁ గూలినకులపర్వతంబుల[1]కరణి మత్తద్విపములు
బలుగాలిఁ దూలిన జలధరపంక్తులచాడ్పున నుద్భటస్యందనములుఁ
గీలుకా[2] డెడలింపఁ గెడసిన బొమ్మలకై వడిఁ [3]బటుతురంగవ్రజంబు
[4]బెడితంపు[5]వట్లోడిఁ బడిన వేరడవిచందంబున బహులపదాతిచయము

---

58. 1. యుడు నాతని - పెక్కు ప్రతులు. 2. ననరికె నతండు గినిసి శీ - బ; ననునడుమ నరకె - ల. 2. గురుడు - గ. వ.

59. 1. నేయు - కొన్ని ప్రతులు. 2. దునియంగ - పెక్కు ప్రతులు. 3. లగాజేసె - కొన్ని ప్రతులు. 4. నేసె - పెక్కు ప్రతులు. 5. గురుడు - ద.

60. 1. తుండగునగ్గు - కొన్ని ప్రతులు.

61. 1. శరాసనాచార్యం - పెక్కు ప్రతులు. 2. నారాచపరంపరావేగం - వ.

62. 1. మాడ్కి - ఎ. ఏ. ఐ. 2. కాలెడలిన కెడ - న. వ. 3. పడు - పెక్కు ప్రతులు. 4. బలితంపు - ఇ. 5. వట్లొడ్డి - వీ. ష. హ. ల; దవవహ్ని - న; దావాగ్ని - వ; గాలిచే - ఔ; వడితోడ - జ.

తే. వికటముగఁ ద్రెళ్లె నలుగడ విచ్చె నొక్క
పెట్ట వెస డొల్లె [7]నిలఁ జాఁపకట్టు పడియెఁ
జండగాండీవ[8]నిర్ముక్తశాత[9]విధ
కాండదారుణ[10]ప్రహతులఁ గౌరవేంద్ర.

69. ఆ. అడ్డపడి గురుండు దొడ్డనారసము వ
ఱుంబు దూఱ నేయ సవ్యసాచి
యొల్లఁ బోయి తెలి[1]సి పెల్లేసె నక్కుంభ
జన్ముమీఁద నిశిత[2]సాయకములు.

64. వ. [1]అతండును.

65. క. హరి [1]నై దువిశిఖముల న
న్నరు డెబ్బదిమూఁట [2]గేతనము మూఁటను స
త్వరుఁ డై [3]యేయుచు శితశర
పరంపరలు తద్రథంబుపైఁ [4]బరగించెన్.

66. క. కరములు నిగుడఁగ నొప్పెడు
తరణిఁ బొదువువర్షదంబుదముక్రియ నట్లా
స్ఫురితాస్త్రుఁ డార్తు నత్యు
ద్ధురబాణసమగ్రుఁ డై నద్రోణుఁడు వొదివెన్.

67. వ. పొదివిన[1]యగ్గురుప్రాపున భవదీయసైనికులు గొంద శాకృష్ణులం జేరి పరాక్రమించుట గుండ్లు దేలి బెఁడ్లు [2]మునింగిన ట్లయ్యె నిబ్భంగి నక్కిరీటి

---

6. లనుగ – ద. ప. వ. 7. వడిజూప – ఖ. చ. వ. హ. 8. ముక్తనిశాత – ఊ. ఎ. ఏ. 9. విశిఖ – ఊ. ఏ. ల. 10. ప్రతతు – ఈ. ఉ. ఔ. క. ణ. య. ల.

68. 1. సియుక్కున గురుమీద నిశితసాయకములు నినిచె నతడు – ఐ. 2. శరచయములు– ఇ. ఎ. ఐ.

64. 1. ఈవచనము కొన్ని ప్రతులలో లేదు.

65. 1. నేడు విశిఖ – ద. ప. వ. 2. హరుల నాల్గింటను – బ. య; హరుల నారింటను – గ. జ. బ. 3. యేసి నిబిడశర – కొన్ని ప్రతులు; యేసి నిశిత – య. ర. ల. 4. దొరగించెన్ – పెక్కు ప్రతులు; గుదియించెన్ – వ.

67. 1. నగ్గురు – పెక్కు ప్రతులు. 2. మునుంగునట్లయ్యె – కొన్ని ప్రతులు.

[3]కుమారుం డయ్యును వృద్ధుం డగు [4]కలళభవునిం [5]గడవం జాలక [6]చిక్కు
వడి యున్నం జూచి విచారించి యచ్యుతుం డతని కిట్లనియె.

68. క. రిత్త దడవు గా కుండఁగ
నిత్తటి నాచార్యుతోడి యీ సుడిగి వెసం
జొత్తము శకటవ్యూహము
చిత్తంబున నొండుదలఁపు సేర్పకు మింకన్.

-: అర్జునుఁడు ద్రోణాచార్యుల నతిక్రమించి కురుసైన్యాంబు సొచ్చుట :-

సం. 7-66-30

69. చ. అనవుడుఁ గ్రీడి నీదుహృదయంబున నెయ్యది దోఁచెఁ గృష్ణ దా
నిన తగఁ జేయువాఁడ నని నెమ్మిగఁ బల్కినఁ బ్రీతిఁ గుంభజ
న్మునకుఁ బ్రదక్షిణంబుగ సముద్ధతి నాతఁడు దేరు వోవని
చ్చిన శరజాల[1]ముల్ వరగఁ జేయుచుఁ బార్థుఁడు వోవుచుండఁగన్.

70. వ. కనుంగొని నవ్వుచు భారద్వాజుండు.

71. క. కలవే యెందును నిట్టివి
బలసూదనతనయ [1]పగలఁ బరిమార్పక వి
చ్చలవిడిఁ [2]బ్రతిష్ఠితుఁ డవుగఁ
దలఁచెదు పోలునొకో యనుచుఁ [3]దగిలెఁ బిఱుందన్.

72. వ. ధనంజయుండును.

73. క. గురుఁడవు గాక పగతుఁడవె
దురమునఁ గుపితుఁ డగుని న్నెదుర్కొన నా కొ

---

3. కుమారుం - పెక్కు ప్రతులు; గుమారుం - వా. 4. నగ్గురుం - కొన్ని ప్రతులు.
5. మిగులం - కొన్ని ప్రతులు. 6. రిచ్చపడి - ఓ.

69. 1. ముంబరగ - పెక్కు ప్రతులు; ముల్ పరప - చ.

71. 1. నన్నుబరి - వ. 2. నమ్మెయి బోవం - న. 3. దరమెం బెలుచన్ - ఇ. ఓ. త. ర; దగిలెం బెలుచన్ - మ. య.

క్కరునకు శక్యమె [1]యాపుర
హరున కగుం గాక యనుచు నరుగుచునుండెన్.

74. వ. ఇవ్విధంబున సైన్యంబు సొచ్చు[1]నానవ్యసాచిచక్రరక్షకు లగు పాంచాల కుమారులు యుధామన్యుండును నుత్తమౌజుండును దోడన [2]వచ్చి చొచ్చి రప్పుడు కృతవర్మయుం గాంభోజుండును శ్రుతాయువుఁ దమతమ [3]యున్న చోట్లన యుండి తల లెత్తి చూచి కపిధ్వజవేదికా కేతనంబులకతంబునఁ గవ్వడివెనుకం గలశభవురాకయుం గని యుశ్శ్వాహంబు మిగిలి తగులు వడ నడ్డపడుటకు నప్ప[4]ళించుచుండ నప్పు డప్పాండవవీరునిం గేకయ ప్రభద్రక[5]నారాయణగోపాలప్రభృతులు వొదివి రెవ్వ రెట్లు వొదివినం బ్రతిజ్ఞాతత్పరుం డగునన్నరుండు సామజంబు సరోవరంబు దటీయం జొచ్చు తెఱంగున నబ్బలప్రకరంబు బడలువడం జేయుచుం [7]బోవం బోవ.

75. క. కదిసి శరాసనగురుఁ డిరు
వదియేనుశరంబు [1]లేయఁ బార్థుఁడు వానిం
గుదియించి విశా[2]లాస్య
ప్రద[3]రము లడరింపఁ గుంభభవుఁ డెడఁ ద్రుంచెన్.

76. క. విజయుం డను[1]శై లము గల
శజధారాధరము గప్పె శరవృష్టి మహో
ద్విజు నతఁ డేయక కడున
క్కజముగ నయ్యంప[2]సోన గ్రక్కున మాన్పెన్.

---

73. 1. మార్కొన హరున – కొన్ని ప్రతులు; యాపురహరునకు గాకనుచు నెలమి నరుగుచు – కొన్ని ప్రతులు; యాపురహరునకు గాకనుచు నాత డరుగుచు – ఇ. ఎ. ఔ. ణ. ల

74. 1. నా – పెక్కు ప్రతులలో లేదు. 2. వచ్చి – పెక్కు ప్రతులలో లేదు. 3. యున్న – కొన్ని ప్రతులలో లేదు. 4. ళింప నప్పాండవ – పెక్కు ప్రతులలో లేదు. 5. కప్రభృతులు – ర హ 6. యుతెఱంగు – పెక్కు ప్రతులు. 7. బొదవం బోవ – వ.

75. 1. లేయ వానవి వానిన్ – కొన్ని ప్రతులు. 2. లోగ్ర – వ. 3. రంబులు వఱప – శ ష.

76. 1. కొండను – ద. వ. 2. వాన – పెక్కు ప్రతులు.

77. ఆ. మఱియు నిరువదేను మార్గణంబుల నరు
డెఱ్ఱదింటఁ గృష్ణు నుబ్బి యేసి
గురుఁడు నారసములఁ గురియంగ నవి యాఁగ
నలవి గామి నతఁడు [1]నతఁడు నొచ్చి.

78. వ. అమ్మేటివిలుకాని వంచించి కృతవర్మ్మనిసై న్యంబు సొచ్చుటయు నగ్గురుండు [1]సేయునది లేక సేనాముఖరక్షణంబునకుం జనియె నప్పార్థు మార్కొని కృతవర్మ్మ పదియమ్ము లేసిన నక్కిరీటి యొక్కవాల మ్మ్మరమ్మున నాటించి మఱియును నారాచత్రయంబున [2]నొప్పించె నాభోజపతి యన్నరనారాయణులం గనుంగొని నవ్వుచు నిరువదేనేసితూపు లేపునం [3]బరగించిన ధనంజయుం డతని[4]ధనువు దునిమి యేకవింశతివిశిఖంబుల నొప్పించిన నొండు కోదండంబు గొని హార్దిక్యుండు బాణపంచకయుగంబు వి:వచ్చువఱుంబునఁ గ్రుచ్చె నవ్వీరుండును దదీయ స్తనాంతరంబునఁ దొమ్మిదియంబకంబులు దూర్చె నప్పు డాసవ్యసాచిం జూచి యితండు [5]దవులు వడియె నిది గాదని తలంచి [6]దామోదరుండు.

79. క. తడ వయ్యె [1]నితఁడు మన కె
క్కడి బంధుం డేల కృప దెగం [2]బాఱుము నా
వుడుఁ గీ లెడ[3]పినజంత్రము
వడువునఁ బడ నేసె నతని వాసవి యధిపా.

80. వ. ఇట్లు భోజపతిం గ్రూరనారాచంబుల మూర్ఛితుం జేసి.

81. తే. [1]కడచి కాంభోజసై న్యంబు [2]గలఁగఁ బెలుచఁ
జొచ్చువివ్వచ్చు వెనుకన చొరక యుండ

---

77. 1. హరియు - వీ. శ. ష. కొన్ని ప్రతులు.

78. 1. నచటసేయు - వ. 2. నొంచె - కొన్ని ప్రతులు. 3. గేలించిన - జ. ట. వ. 4. మార్కొని ధనువు - ఊ. ఎ. ఏ. 5. దవులంబడియె - వెక్కు ప్రతులు. 6. నారాయణుండు - ఊ. ఏ.

79. 1. మనకు నిత డెక్కడి - కొన్ని ప్రతులు. 2. జూడుము - ఉ. ఓ. శ. ణ. ల. 3. లిన - ఒ. య. వ.

81. 1. కడగి - స. కొన్ని ప్రతులు. 2. గలచి పెలుచ - కొన్ని ప్రతులు.

మట్టి యాఁగె నాకృతవర్మ మూర్ఛ దేటి
వచ్చి రథచక్రరక్షకద్వయముఁ గడిమి.

82. వ. ఇవ్విధంబున నుత్తమౌజుని యుధామన్యుం బోసిక భోజపతి శరచతుష్టయం
బును సాయక[1]త్రయంబును ధనువులం గీలించిన నయ్యిరువురుం బదేసిబాణం
బుల నతని నేసి తత్కోదండంబు [2]దుండంబులు నేసిన నతండు.

83. ఉ. వేఱొకవిల్లు పుచ్చుకొని విండులు రెండును ద్రుంచి మేనులం
దూఱఁగ నేసె బెట్టివపుఁదూపుల వారును వాని[1]యమ్ములఁ
గీఱఁగ [2]నొండువిండ్లు గొని కిక్కఁ యెలర్పఁగ నేసి [3]రెమ్మెయిం
[4]దిఱుద [5]గండి గాంచి నరు తేరిపథంబునఁ [6]బోవ వారికిన్.

-: అర్జునుఁడు శ్రుతాయుధ ప్రముఖమహారథికులం జంపుట :-

పం. 7–67–36

84. వ. అట్లు [1]చొచ్చువివ్వచ్చుం జూచి శ్రుతాయు[2]ధుం డనురాజు రథసంబున
నెనిర్చి మార్గణత్రయంబున నేసి వాసుదేవునివై సప్తతిప్రదరంబులు [3]నిగి
డించి.

85. తే. వెడఁద[1]తూపునఁ గేతు[2]వు ద్రేయఁ గ్రీడి
నవతివిశిఖంబు లేయ నన్నరవరుండు
డెబ్బదే[3]నమ్ము లడరింప నుబ్బి విల్లు
ద్రుంచి యుర [4]మేడుశరముల నొంచె [5]నరుఁడు.

---

82. 1. త్రితయం – కొన్ని ప్రతులు. 2. ఖండంబులు – వ.

83. 1. యఁంగముల్ – ఈ. స; యెమ్ములన్ – ఆ. స. సూ. 2. రెండు – ట. ద. వ. ప.
3. రిమ్మె – పెక్కు ప్రతులు. 4. దీరమి – కొన్ని ప్రతులు; ధీరత – కొన్ని ప్రతులు.
5. సందు – ఆ. ఒ. 6. బోయి రేపునన్ – శర. కొన్ని ప్రతులు.

84. 1. సొచ్చిన – ఉ. ర. 2. వుండను – కొన్ని ప్రతులు. 3. పరగించి – ఈ. ఐ.

85. 1. యమ్మున – ఖ. శ. ష. 2. వేయుడును – కొన్ని ప్రతులు. 3. డమ్ముల –
ఆ. క. త. వ. 4. మేను – హ. 5. నతడు – కొన్ని ప్రతులు.

86. క. [1]కోపించి యాతఁ డొండొక
చాపము గొని [2]నవనిశాతసాయకములు ఖా
[3]హోపరితలముల నురమున
[4]నేపున నాఁటుటయుఁ [5]బార్థుఁ డెలన వ్వొలయన్.

87. ఉ. సారథిఁ గూల్చి యశ్వములఁ జంపి తదంగములందు స ప్తతి
క్రూరశిలీముఖంబు లతిఘోరముగాఁ [1]దొరఁగింపఁ బ్రస్ఫుర
ద్భూరిగదాభిరాముఁ డయి దుర్దమలీల రథంబు డిగ్గి యా
ధీరగుణో త్తరుం డతనితేరి[2]దెసం గవిసెఁ [3]రయంబునన్.

88. వ. ఆరాజు వరుణతనయుం డనియు నగ్గద వరుణువరంబున వచ్చిన దనియును వరుణుం డతనికి దాని నిచ్చునప్పుడు దీని ధరించినవాఁడు రిపుల కజయ్యుం డగుఁ [1]బోచెక్కించుకొననివానిమీదం బ్రయోగించిన వాని మరలి వధి యించు నని చెప్పె ననియును బెద్దలవలన విందుము.

89. ఉ. కాలము [1]ప్రాప్త మైన మదిఁ గానఁడ యన్నియమంబు మేదినీ
పాలకుఁ డప్పు డట్లగుటఁ బంకజనాభుని వై చె నాతఁ డా
ఖిల[2]గదం ద[3]దంసమునఁ బెట్టిన నూతనపుష్పమాలయుం
బోలి వెలింగెఁ గాని యది భూవర నొంపద యించుకేనియున్.

90. వ. ఇట్లు గోవిందునకుఁ గుసుమాభరణం బై పొలిచి [1]యాతుణంబ.

91. ఆ. అళనికరణి వచ్చి యాక్రుశాయు[1]ధునిపై
నమ్మహోజ్జ్వలాయుధమ్ము [2]వడినఁ

---

86. 1. కోపమున నాత - ఊ. ఏ. ణ. 2. వడినిశాత - ఐ; నవతిశాత - ఈ. ఊ. ఏ. వ. 3. హాపరిఘచయము నరుపై నేపున - పెక్కు ప్రతులు; హాపరిఘముల నురంబున - కొన్ని ప్రతులు 4. నేపర - కొన్ని ప్రతులు. 5. గ్రీడి - ర.

87. 1. బరగింప - హ. 2. పయిం - కొన్ని ప్రతులు. 3. సముద్ధతిన్ - కొన్ని ప్రతులు.

88. 1. జోడె - హ.

89. 1. పక్వ - అ. వ. శ. 2. గతిం - కొన్ని ప్రతులు. 3. దంగమున - కొన్ని ప్రతులు.

90. 1. తఱుణంబ - పెక్కు ప్రతులు.

91. 1. వునిపై - ఐ. క. ప. 2. వడియె - కొన్ని ప్రతులు.

పార్థుచేత మున్ను పాహులు దెగిపడ్డ
యతఁడు గొండ గూలినట్ల కూలె.

92. వ. ఇట్లు వరుణతనయుఁడు వడినం గనుంగొని.

93. క. అచ్చటిబల[1]ములుఁ బ్రభువులు
నచ్చెరువును భయము మనములం దడరంగా
విచ్చిన నట చనియెడు వి
వ్వచ్చునిఁ గాంభోజ[2]విభుఁడు వడి మార్కొనియెన్.

94. వ. [1]ఇట్లు మార్కొనుటయును.

95. సీ. అర్జునుం డతని నేడమ్ముల నేసినఁ బదియే[1]నుశరములఁ పార్థుఁ గృష్ణు
విశిఖత్రయమున నవ్విభుఁ డేయ నాతని విజయుఁ డస్త్రద్వయ
విహతుఁ [2]జేయ
[3]బాణముల్ మూఁటను బటుశక్తిఁ గ్రీడి నొప్పించి కాంభోజుండు
వేర్చి యార్చి
నరుఁ డల్గి వెసఁ బదునాలుగుదూపుల సూతాశ్వకోదండ కేతనములఁ

తే. [4]గూల్చి దొడ్డనారసమున గుండెకాయ
వగుల బెట్టేయుటయు నతిప్రబలపవన
భూరిరయమునఁ [5]గూలు మహీరుహంబు
తెఱఁగు దోఁప సుదక్షిణుఁ [6]డొఱలి కెడసె.

96. వ. ఇట్లు కాంభోజపతి వడుటయు శూరసేనశిబివసాతిప్రముఖానేకదేశంబుల
బలంబు లబ్బలమర్దనానందనుం జుట్టుముట్టిన నతండు దఱచు[1]వాలంపగముల

---

93. 1. ములు భ్రమయుచు – వ. 2. రాజు – ఇ. ఔ. ణ.

94. 1. ఈవచనము పెక్కు ప్రతులలో లేదు.

95. 1. డు – కొన్ని ప్రతులు. 2. జేసె – కొన్ని ప్రతులు. 3. బాణత్రయంబున – ఇ. 4. నలి గూల్చి యొక దొడ్డనారసనమున గుండె వగలుచుటయు నతి ప్రబల వదన – వ. 5. గూలెడు భూమిరుహము – ఓ. ర; గూలెడు భూధరంబు – త 6. డొరగి – హ; డొరిగె నేల – ఊ. ఏ.

96. 1. వాలమ్ముల – కొన్ని ప్రతులు.

నాఱువేలరథంబుల రూపుమాపినం గనుకనిం దెరలినం గని శ్రుతాయువు నయుతాయువును గాండీవి రెండుగెలంకుల సాయకసమూహంబులు నిగిడించుచుం [2]గవిసి రప్పుడు శ్రుతాయువు చేతితోమరంబున నొచ్చినవివ్వచ్చుం బిడుగు [3]వడినవానిం గొఱవిఁ జూఁడినతెఱంగున నయుతాయువు[4] నాలోనన శూలంబు వైచి సోలం జేసిన విషాదంబున గరుడధ్వజుండు [5]సొగయ నాకపిధ్వజుండు నిజధ్వజదండం బొక్కింత యూఁతగొనిన[6] నక్కురు సైన్యంబుల సింహ[7]నాదంబులుం దూర్యనినదంబులుం జెలంగె [8]నంత శౌరి ప్రభో[9]ధింపం దేఱి ధనంజయుం డైంద్రాస్త్రంబు ప్రయోగించుటయు నది వివిధాయు[10]ధాకారంబు[11]నం గవిసి యయ్యురువురహస్తమస్తకళకలంబులు ధరం దొరంగించి తదనుచరులం బంచ[12]శతరథికవీరయోధుల వధియించి చూపఱకు విస్మయం బాపాదింప నిలింపపతిసుతుండు దలిమికొని పోవుతఱి [13]నయ్యిద్దఱకొడుకులు నియుతాయువు దీర్ఘాయువును [14]శోక వేగంబున నరవాయి గొనక పయిం బడిన [15]నుద్దవిడిఁ గవ్వడి వారలం దండ్రులం గూడ [16]ననిచి మహార్ణవంబు గలంచుమందరంబుచందంబు[17]న నీబలంబులం దిరుగుడువడం జేయుచు నురవడించు [18]సమయంబున.

**97. ఆ.** కురునరేశ్వరుండు పురికొల్పఁ బ్రాచ్యక
శింగదాక్షిణాత్య లంగబలము
మ్లేచ్ఛ[1]తతియు [2]బెరయ మెయికొని తాఁకిరి
గజఘటాసమృద్ధిఁ గారు[3]కొనుచు.

---

2. గదిసి - కొన్ని ప్రతులు. 3. పడ్డవానిం - కొన్ని ప్రతులు. 4. వాలోనన - కొన్ని ప్రతులు. 5. సొగియ - వెక్కు ప్రతులు. 6. నంగురుసైన్యం - వెక్కు ప్రతులు. 7. నాదంబులు సెలంగె - వెక్కు ప్రతులు. 8. నంత - కొన్ని ప్రతులలో లేదు. నప్పుడు - ద. ప. హ. 9. ధించినం దేరి - వెక్కు ప్రతులు; ధించినం దెలిసి - ఱు. ఏ. 10. ధప్రకారంబుల - వ. హ. 11. లం - కొన్ని ప్రతులు. 12. శతయోధుల - వెక్కు ప్రతులు; వింశతి రథికుల - జ. బ. వ. 13. వారిద్దఱి - కొన్ని ప్రతులు. 14. పితృమరణశోకవ్యాకులవేగం - వీ. శ. ష. స. 15. విజయుండు వారల - వెక్కు ప్రతులు. 16. సూతరథరథ్యంబులతోడ ననిచి - వీ. శ. ష. స. 17. నుంబోలె - వెక్కు ప్రతులు. 18. నవసరంబున - కొన్ని ప్రతులు.

97. 1. బలము - ల. 2. మెఱచు - కొన్ని ప్రతులు; గడిమి - ణ. 2. కొనగ - స. కొన్ని ప్రతులు.

98. వ. అట్టియెడ గాండీవము క్తమార్గణ[1]వర్గంబు వేగంబున.

99. క. చేతులుఁ దొండములు శిరో
ద్రాత[1]ముఁ గుంభస్థలములు వడిఁ దొరఁగె ధరి
త్రీతలమున నంకుశబహు
హేతి[2]శకలసహితముగ మహీవరముఖ్యా.

100. తే. ఇవ్విధంబున నుఱుమాడ నీడఁ బోక
యవన[1]పారదశకబర్బరాదు లైన
మ్లేచ్ఛ[2]బలములు ధైర్యంబు మిక్కుటముగఁ
బొదివి [3]పోరెను గ్రీడి యద్భుతము [4]నొంద.

101. క. తుంగ[1]మడువుఁ జొచ్చినమా
తంగ[2]మునకు మిగిలి యడవి దరికొను కార్చి
చ్చుం గడచి [3]యబ్బలంబుల
భంగించె నతండు ఘోరబహువిధగతులన్.

102. వ. ఇట్లు నారాయణమారుతప్రేరితం బగునరజ్వలనంబు శరజ్వాలా[1]జాలంబున భవత్సేనాకాననంబు రూపుమాపె నప్పుడు.

103. తే. అర్జునుం డనుపర్జన్య [1]నస్త్రవృష్టిఁ
బల్లమును [2]మిట్టు నని యేఱుపఱుపరాక

---

98. 1. వర్గంబు – కొన్ని ప్రతులలో లేదు.

99. 1. ములును గుంభములును – వ. వీ. హ. 2 నికరశకలములు మహీ – గ. జ. వ.

100. 1. పారశికాంగవంగాదు లైన – ఉ. ఊ. ఎ. ఏ. ఠ; పారశ శక కిరాతాదు – వ; పారద శక కరూశాదులైన – ఐ. ఓ; పారద శక విషయాధి నాథులైన మ్లేచ్ఛులు ధైర్యంబు లక్కజముగ – వ. 2. గణములు – పెక్కు ప్రతులు. 3. పోరిరి క్రీడి – పెక్కు ప్రతులు. 4. బొంద – కొన్ని ప్రతులు.

101. 1. మడువు గలచెడు – కొన్ని ప్రతులు; మడుగులో జెలగు మతంగజమును – ర; మడువు గలచెడుమాతంగంబును మిగిలి – కొన్ని ప్రతులు; మడువున జెలగు – తి. 2. విభుని – కొన్ని ప్రతులు 3 శత్రుబలముల – ట; యచటి బలముల – తి.

102. 1. భీలజాలంబుల – ఐ. ర; జాలంబుల – పెక్కు ప్రతులు.

103. 1. డస్త్ర – పెక్కు ప్రతులు. 2. మిత్రయును – న.

యుండ నెత్తురు [3]వెల్లు లొండొండ [4]వెరఁగె
నుబ్బి భూతభేతాళంబు లోలలాడ.

104. వ. ఇమ్మెయి నద్భుతవిక్రమంబున [1]నతిక్రమించి కడంగుకవ్వడి నంబష్ఠపతి యగుశ్రుతాయువు మార్కొని నొగ నొగం దాఁక నరదంబు వఱపుటయు.

105. చ. అతనిశరాసనంబును హయంబులఁ ద్రుంచిన నాశ్రుతాయు వు
ద్యత[1]గద నొప్పఁ బట్టి దనుజాంతకు [2]వ్రేసె నరుండు దద్గదా
హతి యొనరించె నొండుగద నాతఁడు వెండియు విక్రమించినన్.
శతమఖసూతి యాతనిభుజంబులుఁ [3]గంఠముఁ ద్రుంచె వ్రేల్మిడిన్.

106. వ. ఇత్తెఱంగున ద్రోణాచార్యుం గడచి కృతవర్మని [1]బెట్టుపటిచి శ్రుతా యుధునిం గూల్చి కాంభోజపతిం బడవైచి శ్రుతాయుఃప్రభృతుల నులిపి తఱిమి [2]భవదీయసైన్యంబు సొచ్చి బహువిధయోధప్రాణంబుల [3]బాణ నాళంబులం బీల్చికొనుచుం చెలుచ నడరుఫల్గునుం గనుంగొని నీకొడుకు దేరు దోలుకొని [4]యొంటిమై నక్కుంభసంభవుకడకుం జని కటకటం బడుచు నతని కిట్లనియె.

## -: దుర్యోధనుఁడు ద్రోణుని దూఱినాఁటు :-

### సం. 7_69_1

107. చ. నిను నవలీల దాఁటి ప్రజ నేలకుఁ గోలకుఁ దెచ్చుచున్నయ
ర్జునుఁ దలయెత్తి యైన నటు సూడవు పాండవపక్షపాతి నీ

---

3. శేఱులొం - కొన్ని ప్రతులు; వెల్లువొండొం - కొన్ని ప్రతులు. 4. పరవె - కొన్ని ప్రతులు.

104. 1. విక్రమించు - ర. వ.

105. 1. గతిగిట్టి యొప్పి - ర; గద యొప్ప గిట్టి - వెక్కు ప్రతులు; గద నొప్ప ద్రెప్పి - ఊ. ఎ. ఏ. 2. వైచె - ఏ. 3. రెండును - ర.

106. 1. బెండు పటిచి - శ. ష; బెట్టు పఱపి - ణ. 2. భరతసైన్యం - వెక్కు ప్రతులు; పరసైన్యంబు - వ; కురుసైన్యంబు - ఈ; భవత్సైన్యంబు - ఐ. ఓ. ర. 3. బాణాన లంబునం - ద. హ. 4. యొండుమై - వ.

మన మటు [1]గాన నెప్పుడును మాదెసఁ గప్ప యెలుంగుఁ బామ వై
యునికి యెఱుంగ వచ్చె [2]నటు లూఱట గావర మిచ్చినాఁడవో.

108. క. నిను నమ్మి యొండువలనికిఁ
జనక జయద్రథుఁడు నిలిచి సైన్యములో నా
తనిఁ జంపెడు తేనియపూ
సినకత్తివి గాక మానిసివె యూహింపన్.

109. వ. అని పలికి కార్య[1]దాహంబునం జేసి తనరాజసం బడంచుకొని యతండు.

110. తే. సైంధవున కడ్డ మున్న రాజవ్రజంబు
పార్థురాకకు [1]వెలువెలఁ బాఱఁ జొచ్చె
నార్తిఁ బలుకు నా[2]మాటల కలుగ కకట
చావకుండంగ నాతనిఁ గావ వయ్యె.

111. వ. అనిన విని యాచార్యుం డతని కిట్లనియె.

112. క. నీమాటకు మాయళ్వ
త్థామవచన[1]ములకు నేఁ బదరుదునె విను మా
దామోద[2]రుమతి ముంగలి
గా మారుతవేగఘోటకస్ఫురణ[3]మెయిన్.

113. క. చనునప్పు [1]డతని[2]యమ్మలు
[3]వెనుకఁ బ్రజం దాఁకుచుండు విచ్చుచు నే

---

107. 1. గాక – కొన్ని ప్రతులు; గాననెప్పు – ఎ. శ. ష. సూ; గానయెప్పు – వా. కొన్ని ప్రతులు. 2. నిటు – కొన్ని ప్రతులు; నెటు – స. కొన్ని ప్రతులు; నటు లూరడగా – ఘు. ఝు. మ. వ. శ. హ.

109. 1. వాఁంబు – ప.

110. 1. వెలవెల – కొన్ని ప్రతులు. 2. మాటకు నలుగ – ణ. త. శ. ష.

112. 1. వచనకు – కొన్ని ప్రతులు. 2. రుండు ముంగలి – ర. 3. మునన్ – పెక్కు ప్రతులు.

113. 1. డేయు శరములు – హ. 2. శరములు – పెక్కు ప్రతులు 3. వెనుకప్రజన్ – పెక్కు ప్రతులు.

జన నీక యాఁగుచాఁడనె
కని కని యిటు లేల పలుకఁ గౌరవనాథా.

114. వ. అది యట్లుండె నొక్కహితంబు నెప్పెద నాకర్ణింపుము సేనాముఖంబు విడిచి యే నర్జునువెనుకం బోయినం బాండవబలంబు లరులం [1]దోఁతెంచు మనయొడ్డు గలంగిన నైంధవుం గాచు టరిది యట్లుంగాక రాజమధ్యంబున ధర్మరాజుం బట్టెద నని యాడిననాకు నప్పని యేమఱం దగునే యతనిన వేచి నిలిచెద వీవేపించి వృద్ధ నగుటంజేసి శీఘ్రయానం [2]బళక్యం బయి యుండు గాండీవియు నీవును దుల్య[3]వయోవర్తనులరు శంక లేక వానితో విరోధంబు గొన్నవాఁడవు తగుసహాయులం [4]గూర్చికొని యడ్డపడుము చయ్యనం జను మని పలికిన నతండు.

115. చ. నినుఁ గృతవర్మ [1]గెల్చి యవనీ[2]పవరప్రకరంబు [3]నోర్చి వే
ర్చిననరు నేన కాదు సురసేనయు నింద్రుఁడు నైనఁ దాఁక నే
ర్చునె [4]యది కార్యతంత్రముగఁ జూచిత యేని భవన్నియోగమున్
గొనకొని చేసెదఁ యళము గోల్పడ [5]కుండఁగఁ జూడు మెమ్మెయిన్.

116. వ. అనుటయు [1]నగ్గురుం [2]డక్కురుప[3]తిఁ గనుంగొని [4]నీవు నిక్కంబ పలికితి కిరిటి యట్టివాఁడ [5]నేఁ డొక్క యద్భుతంబు సూపెద నిక్కవచధారణంబు చేత రక్షితుండ వై యతనిం దలపడుము [6]కృష్ణుండును సమస్తజనంబులు వెఱఁగుపడం దదీయశరంబులు నీతను[7]వు దాఁక కుండం గలయవి యని చెప్పి యొక్కపసిండి కత్తళంబునం దాశక్తి యావహించి యిచ్చినం బుచ్చు

---

114. 1. ద్రోచి యేతేర - వీ. శ. ష. 2. బుళక్యంబై యుండదు - కొన్ని ప్రతులు. 3 వంశ - కొన్ని ప్రతులు; వంశవయస్కులరు - ఇ. ఊ. ఏ. 4. గూడికొని - చ. వ. ష.

115. 1. నేచిన యనేకనృపప్రక - ఆ. గ. జ. బ. వ. స. నోర్చి - కొన్ని ప్రతులు. దొట్టి- కొన్ని ప్రతులు. 2. రమణప్రక - కొన్ని ప్రతులు; వరముఖ్యుల నొంచి మించి - ఐ. 3. లీల నోర్చిన - కొన్ని ప్రతులు. 4. యిది - కొన్ని ప్రతులు. 5. కుండుట చూడు - కొన్ని ప్రతులు.

116. 1. గురుండు - పెక్కు ప్రతులు. 2. దుకురు - కొన్ని ప్రతులు 3. తితో నీవు - కొన్ని ప్రతులు. 4. నీవు - పెక్కు ప్రతులలో లేదు. 5. నేనొక్క - కొన్ని ప్రతులు. 6. గృష్ణుండు - అ. ఊ. ఒ. ణ. 7. వునందాక - ఊ. ఐ. ద.

కొని ప్రీతుం డగుచు నియతాత్ముం డై దానిం దొడుగునప్పు డాచార్యుం డిది దొల్లి దేవసంరక్షణార్థంబుగా నజుండు దేవేంద్రున 8కిచ్చె నది9 యతం డంగిరసునకు నంగిరసుండు బృహస్పతికి బృహస్పతి యగ్నివైశ్యునకు నగ్ని వైశ్యుండు నాకను దీని నొసంగి[10] రని [11]యెటింగించి సమంత్రకంబుగా[12]దొడిగి నానావిధవాక్యంబుల దీవన లిచ్చి పొ మ్మని యనుజ్ఞ [13]సేసిన నమ్మహీపతి యుబ్బి యరదంబు సత్వరంబు సేసి యనేకరథకరితురగ[14]నరని కరంబులు [15]దన్నుం బరివేష్టింప వివిధతూర్యనాదంబులు నింగి ముట్ట వివ్వచ్చు వెనుకొనియె [16]నట్టియెడ [17]నిక్కడ.

117. చ. సురభసవృత్తిఁ గాండుసుతసైన్యము లొక్కట నేచినం గడుం
దిర మయి [1]నీబలంబులు నుదీర్ణత సూపిన జాహ్నవీసము
ద్ధురయమునా[2]ఖ్యఘట్టనముతో [3]నెన వచ్చె నరేంద్ర యప్డు సం
గర మతిఘోర మయ్యె నొకకాలము నట్టివి సూడ మెయ్యెడన్.

118. వ. [1]అయ్యవసరంబున.

119. ఆ. నడుమ భానుఁ దాల్చి నభముఁ గనుంగొని
దాని మిగులు [1]బుద్ధి ధరణి భాను
యుగముఁ దాల్చె ననగఁ నొప్పిరి తీవ్రతే
జమున గురుఁడు ద్రుపదసంభవుండు.

---

8. కిచ్చిననది–ఈ. ఖ. డ. 9. నతండ – కొన్ని ప్రతులు. 10. గెనని–ఇ. ఏ. జ. బ. ర. వ. 11. యెరుంగించి – గ. త. ర. ల. 12. దొడివి – స. పెక్కు ప్రతులు; దొడిపి – ఈ. చ. స; దొడివిం(గిం)చి – అని పాఠములు. 13. చేసిన – పెక్కు ప్రతులు; యిచ్చిన – ఓ. త. ర. 14. నరనికర – పెక్కు ప్రతులలో లేదు; పదాతులు – ర. 15. తనుంబ – ఓ. వ. 16. నట్టియెడ – పెక్కు ప్రతులలో లేదు; నంత నిక్కడ – కొన్ని ప్రతులు. 17. నిక్కడ – కొన్ని ప్రతులలో లేదు.

117. 1. మార్బలంబులు – పెక్కు ప్రతులు. 2. వి. – ఇ. ప. వ. హ. 3. సరి – ద. ప. బ. వ; నెనవచ్చి – కొన్ని ప్రతులు.

118. 1. ఈవచనము కొన్ని ప్రతులలో లేదు.

119. 1. భంగి – ఒ న. ల.

120. వ. ఇట్లు ద్రోణధృష్టద్యుమ్నులు మెఱసి పోరి [1]రప్పు డప్పాంచాలవరుండు గురునిశరవర్షంబులు వారించుచు మిగిలి మనవాహినిపై నడరి నేల నెత్తుటం [2]దోఁచిన నతనికో ల్తలకుం గాక యొదిఁగి యచ్చటిప్రజ మూఁడు[3]గుంపులయ్యె [4]నప్పుడు ద్రోణుండు గినిసినం బాంచాలకేకయప్రముఖబలంబులు గలంగం బడిన [5]మగుడ [6]నస్మత్సైన్యంబు పురికొనుటయు ధర్మసూనుండు సోదరాదిసైన్యపరివృ[7]రసహితంబుగా నురవడించినం గని వికర్ణవివింశతిచిత్ర సేనులు భీమసేనుని బాహ్లికుండు ద్రౌపదేయులను దుశ్శాసనుండు సాత్యకిని శకుని నకులసహదేవులను సోమదత్తుండు శిఖండిని నలంబుసుండు ఘటోత్కచునిం దలపడిరి శల్యుండు సింధురాజుకడ నుండియు నగ్గలిక నమ్మొగ్గరంబు మొగంబునకుం జనుచు [8]మరలుచునికిం జేసి తత్కాలసన్ని[9]హితుండయిన యుధిష్ఠిరుం డాఁకె నివ్విధంబు[10]నం దార్కొనిన [11]యద్దొరలు నానాప్రకారదారుణవిచిత్రసంగరంబులు నేసి పల్లవితాశోకపుష్పితకింశు[12]కవనంబులం బోలి పొలిచి రాసమయంబున దుస్సనేనుండు సైనేయుని మూర్ఛితుం జేసిన నాలోనన తెలిసి యితండు ప్రచండభంగిం బెనంగెఁ గవల యమ్మ్రాల కోహటించి గాంధారరాజు ద్రోణు దెసకుం బాఱె నట్టియెడ.

121. క. మనమూఁక యొదిఁగి గుంపులు
గొని యెప్పటియట్ల యగుడు గురుఁ డతిరభసం
బున ధృష్టద్యుమ్నుని భీ
ముని ధర్మజుఁ బొదివి యుగ్రముగ నేసె నృపా.

122. వ. [1]అయ్యవసరంబున.

123. క. ఉభయబలంబులుఁ బురికొని
యిభతురఁగస్యందనంబు లిలఁ బ్రోవులుగా

---

120. 1. రప్పాంచా - పెక్కు ప్రతులు 2. బొత్తిల జేసిన - న. 3. మూకలయ్యె - గ. జ. బ. వ. 4. నప్పుడు - కొన్ని ప్రతులలో లేదు. 5 మగుడ - కొన్ని ప్రతులలో లేదు. 6. మనసైన్యంబు - కొన్ని ప్రతులు; యుష్మత్సైన్యంబులు - కొన్ని ప్రతులు. 7. వీరులతో నురవణించి - ల. 8. మగుడు - ఖ. చ. వ. 9. హితుండై యుధి - పెక్కు ప్రతులు. 10. నమార్కొ - ఏ. ద. 11. యొండొరులు - ఝ. ఢ. 12 కాకారంబులం బొలిచి - పెక్కు ప్రతులు

122. 1. ఈవచనము ట. ణ. ప్రతులలో లేదు

[1]సభయాశ్చర్యాత్మకు లై
నభశ్చరులు వొగడ నిసునం బోరాడెన్.

-: ధృష్టద్యుమ్న్ద్రోణాచార్యులయుద్ధము :-

సం. 7–72–22

124. వ. అట్టిసంకులసమరంబున సుస్థిరోత్సాహుం డై నిజవ్యూహం బభేద్యం బగున ట్లుగా ఋంభదవష్టంభంబునం బేర్చి కుంభసంభవుండు ధృష్టద్యుమ్ను [1]మిగిలి పాండవసై న్యంబు దై న్యంబు నొందించుచున్న [2]నప్పాంచాలకులప్రదీప కుండు గోపోద్దీపి[3]తుం డయి పారావతవర్ణంబు లగుతన[4]రథ్యంబుల నగ్గురు నరుణాశ్వంబులఁ బెరయ నరదంబు వఱపించి [5]పలకయు వాలునుం గొని సాహసికత్వంబున నతని తేరికడ [6]నొగఁ ద్రొక్కి [7]యెక్కి కాఁడిపయిం జిత్ర గతులు మెఱసి తఱ చై తొరఁగు తదీయశరంబులు నిజశరీరంబుఁ [8]జోఁక నీ కుండెడు[9]నాలోఁ జేయార్పు రాకుండియుఁ దమకంబునం గృపాణంబు విసరినం ద్రుపథతురంగంబులయంగంబులు వెడవెడ దాఁకుకొలఁది నయ్యా చార్యుండు రయంబున.

125. తే. అలుఁగు చెక్కలు[1]గాఁ జేసి హరుల సూతుఁ
దునిమి సిడమును [2]బలకయుఁ ద్రుంచి వైచి
మేను లఱిఁచి కులిశంబుఁ బోనిదొడ్డ
వారసం బేయ సాత్యకి నడుమ [3]నఱికె.

---

123. 1. రభసాశ్చ – ల.

124. 1. నింగడచి – ఈ. 2. సమయంబున పాంచాల – వ. 3. తముఖుండై – కొన్ని ప్రతులు. 4. గుఱ్ఱంబుల – హ. 5. పలుక – పెక్కు ప్రతులు. 6. నొగలు – కొన్ని ప్రతులు. 7. యెక్కి – కొన్ని ప్రతులలో లేదు. 8. జేర వేర – అని పాఠములు. 9. నట్లుగా జడియుచు నాలోగాలు చేయార్పు – ఓ. ద. ప. వ. వీ. శ. ష. హ.

125. 1. గావించి – హ; గానేసి – న. ప. ర. వ. 2. బలుక – కొన్ని ప్రతులు. 3. నటికె – కొన్ని ప్రతులు.

126. వ. ఉట్లు శినిపుంగవుండు సింగంబు [1]వోదివిన[2]కురంగంబుఁ గాఁచుచందంబున
ధృష్టద్యుమ్ను రక్షించి తొలంగం గొనిపోయె ననిన విని యాంబికేయుండు
సంజయున కిట్లనియె.

127. క. పులివాతికండఁ గొనుగతి
నలవునఁ బాంచాలతనయు [1]నయ్యెడరునకుం
దొలఁగించిన సాత్యకిపై
నలుక వొడమకుండు [2]నెట్లు లాచార్యునకున్.

128. వ. [1]అనుటయు నమ్మానవపతికి సూతసూనుం డిట్లను నట్లు సేసినం గినిసి గురుం[2]డు
ఱెక్కలు గల పెనుఁబాముకైవడి సాత్యకిపై [3]గవియుటయు నతండు
నిజసారథి నాలోకించి యివ్విప్రుండు ధర్మతనయభయంకరుం డితని
మార్కొనవలయు నని పలికి తేరు సమ్ముఖంబు సేయుం[4]చె నిత్తెఱంగున.

129. క. తలపడి చాపరుచులు మెఱుఁ
గులగములుగ గుణనిస్వాంతఘోషంబులు గ
ర్జలుగా నారథికోత్తమ
జలదయుగము [1]మెఱసి సాంద్రశరవర్షము[2]లన్.

130. వ. అంతకంతకుం [1]గదిసి భల్లంబుల నేట్లాడం దొడంగిన.

131. చ. గొడుగులు గేతనంబులును గూ[1]లెఁ దనూద్గతరక్తధార [2]లో
లెడుగజదానతోయముల లీల వహించె బలద్వయంబు న

---

126. 1. లలోని - త. 2. మాతంగంబు - ల. శ; కరీంద్రంబు - ఇ.

127. 1. నట్టియెడరునం - కొన్ని ప్రతులు. 2. ఱెట్లునా - కొన్ని ప్రతులు.

128. 1. అనవుడు సూత సూను(నందను, సుతు) డమ్మానవపతి కిట్లను - అని పాఠములు; అనిన విని - ర. 2. డెరకలు - ద. ప. వ. 3. నడరుటయు - కొన్ని ప్రతులు. 4. చిమహోస్త్రంబులు నిగుడించె - ఎ. ఒ.

129. 1. మెఱసె - పెక్కు ప్రతులు; పొదవె - ల. 2. నన్, గన్ - అని పాఠములు.

130. 1. గడ(ణ)గి - కొన్ని ప్రతులు; గవిసి - ల. వ.

131. 1. లగనుద్ధత (నుద్గత) - కొన్ని ప్రతులు. 2. లెల్లడ - వ.

ప్పుడు వెఱఁగంది [4]నచ్చెరువుఁ బొందె వియచ్చరకోటి యిట్లు పో
రెడునెడ ద్రోణువిల్లు వెస రెండుగ సాత్యకి ద్రుంచెఁ ద్రుంచినన్.

182. క. గురుఁ డొండొకవి ల్లెత్తిన
పరభస[1]ము[1]గ నదియుఁ [2]దునిమె సాత్యకి మఱియుం
ద్వరితముగ నెక్కు వెట్టఁగ
శరాసనము లెన్ని [3]యేనిఁ జక్కడిచె వడిన్.

183. వ. అట్టియెడ నాచార్యుం డాత్మగతంబున.

184. తే. రామునందును గార్తవీర్యక్షితీశు
నందు నరునందు భీష్మునియందు దక్కఁ
గలుగునే యెందు నియస్త్రబలము వీని
[1]యాళువిక్రమ మద్భుతం బయ్యెఁ జూడ.

185. వ. అని యగ్గించెఁ జారణసిద్ధసాధ్యులు సంకీర్తనంబులు సేసిరి [1]వెండియు
నొండుకోదండంబు గొని యగ్గురుండు [2]దొరంగించినశరంబులు [3]నై నే
యుండు [3]దత్తుమురు సేసిన.

186. క. ఏపిరు[1]న [2]నైనను నిది
[2]భావారూఢంబు గానిపనియే యనుచున్
[3]మీవా రెల్లను [4]బెలుచం
గై వారము సేసి రతనిఁ గౌరవనాథా.

---

3. దిచూచెను బ్రమోదము తోడను దేవకోటి పోరెడు – ర. 4. విస్మయము – కొన్ని ప్రతులు. 5. టులంత – వ.

182. 1. న – కొన్ని ప్రతులు; నమరియు – వ. 2. ద్రుంచె – కొన్ని ప్రతులు. 3. యెన్ని – ర. వ; యన్ని – క. ఘ. ఝ.

184. 1. యమిత – ట. వ; యందు – ర.

185. 1. మరియు – కొన్ని ప్రతులు; వెండియు నొండొక కోదం – హ. 2. దొరంగించు – ట. వ; దొడగిన – ఈ. 3. దుత్తునియలు – కొన్ని ప్రతులు; దుత్తుమురుగా జేసి – కొన్ని ప్రతులు.

186. 1. లనై – కొన్ని ప్రతులు. 2. భావాంతర్గతము – ట. 3. నీవా రెల్లను – పెక్కు ప్రతులు. 4. నాతని....రపుడు గౌరవ – ఇ. త. ల; నతనిం... రెలమి గౌరవ–వ.

187. వ. అప్పలుకులు [1]సహింపక.

188. శా. ఆగ్నేయాస్త్రము ద్రోణుఁ [1]డేసిన సముద్యజ్జ్వాలికామాలికో
ద్వగ్నం బయ్యె [2]నభంబు వారుణశరావిర్భావముం జేసెఁ [3]గ్రో
ధాగ్నిస్ఫూర్తి వెలుంగ నాశినివరుం డశ్మాణముల్ ద్రాసని
ర్మగ్నవ్యోమచరంబు [4]లై తొడరి పోరం జొచ్చె నొండొంటితోన్.

189. క. [1]ఘోరంబు గాఁగ హాహా
కారము లెసఁగంగ బలయుగంబును డయ్యం
[2]బోరి వెడఁబాసి శాంతము
లై రెండును నిలిచె నమ్మహాస్త్రము లధిపా.

140. వ. ఆసమయంబున ధర్మజభీమనకులసహదేవులు లై నేయునకు బాసట యై
[1]తఱిమిన ధృష్టద్యుమ్నప్రముఖరథికవరులుం దలకడచి భారద్వాజుం
దాఁకుటయు దుశ్శాసను మున్ని [2]డికొని మనదిక్కు రాజకుమారవర్గంబు
వారలతోఁ దలపడిన నుభయబలంబులుం బురికొని యోహరిసాహరిం
బెనంగుచుండె [3]నప్పు డక్కడ.

141. క. నరుఁడు దనతేరు వోయె[1]డు
తెరువున [2]కై నంతసేనఁ [3]దివ్యాస్త్రములఁ
ధరఁ [4]గూల్పఁగ నయ్యెడ న
య్యురదముఁ గృష్ణుండు [5]వఱపు టద్భుత మయ్యెన్.

---

187. విని సహిం - హ.

188. 1. డేసెను - ర. హ. 2. జనంబు - కొన్ని ప్రతులు; జగంబు - కొన్ని ప్రతులు. 3. గోపాగ్ని - పెక్కు ప్రతులు; రోషాగ్ని - ప. బ. వ. 4. పై దొడరి - వ; లై కణగి - ఊ. ఎ. ఏ.

189. 1. ఘోరములు గాగ - ద. వ; 2. బోరబెడ - ర.

140. 1. తరమిన - పెక్కు ప్రతులు. 2. దుకొని - కొన్ని ప్రతులు. 3. నంత నక్కడ - కొన్ని ప్రతులు.

141. 1. డి - కొన్ని ప్రతులు. 2. నున్నంత - స. కొన్ని ప్రతులు. 3. దివ్యాస్త్ర - కొన్ని ప్రతులు. 4. గూల్పగా నాతనియరదము - హ. 5. నడపు - ఖ. చ.

142. వ. ఇవ్విధంబున రౌద్రరసంబు దళుకొత్త దర్పంబున సైంధవుం డున్నదిక్కున కుం బోవంబోవ.

-: విందానువిందు లర్జునుచేత మృతి బొందుట :-

సం. 7–74–17

148. క. విందానువిందు లేక
స్యందనగతు లై కడంగి సైన్యంబులుఁ దా
రుం [1]దెప్పదెరల వాసం
క్రందననందనునిమీఁదఁ [2]గవిసిరి గడిమిన్.

144. వ. ఇ ట్లు[1]వంతీశ్వరు [2]లురవడించి.

145. చ. హరులపయిఁ [1]మురారిపయి నాతని[2]మేనను [3]బాణవర్షముల్
గురిసి రతండు వారి నతిఘో[3]రశరంబుల [4]నొంప ధీరతం
దెరలక వారుఁ దద్రథము దేల్చిరి తూపుల వెల్లి నల్గి య
య్యిరువుర [5]విండులుం దునిమి యేపున మూఁకలో[6]వె ల్లడంచుచున్.

146. క. తోడన కడువేగంబునఁ
గ్రీడి తురంగముల సూతుఁ గేతనమును దు
న్మాడుచు విందునితల యిల
వై డొల్లఁ[1]గ నేనెఁ [2]దీవ్రభల్లప్రహతిన్.

---

143. 1. దెంపుదెరల – ర; దెప్పదేల – కొన్ని ప్రతులు. 2. గడగిరి, గణగిరి – అని పాఠములు: గదిసిరి – డి. ఎ. ఏ.

144. 1. వంతి దేశాధీశ్వరు – ల. హ. 2. లురువణించి – పెక్కు ప్రతులు.

145. 1. మెయి – కొన్ని ప్రతులు. 2. మేనున – కొన్ని ప్రతులు; వైదగ – ట. వ. 3. జాలముల్ – వ. 4. నొంచి – కొన్ని ప్రతులు; ముంప నెంతయున్ – ద. వ. 5. విండ్లనుం దునిమి – పెక్కు ప్రతులు; విల్లనుం – ట. బ. 6. వేల్లడంచు – వ.

146. 2. గజేసె – కొన్ని ప్రతులు. 2. గ్రూరభల్ల – పెక్కు ప్రతులు; దీవ్రభల్ల – వ; ఘోరభల్ల – ఐ.

147. వ. ఇట్లు దల [1]దునుముటయు బలుగాలిం [2]గూ ుతరువుపోలి[3]కం బడినయగ్రజు నాలోకించి యనువిందుం డలుకయు నుమ్మలి[4]కంబు నుల్లంబునం బెనంగొన గద గొని [5]సంరంభంబున.

148. చ. అరదము డిగ్గి తీవ్రగమనాతిశయంబునఁ గిట్టి హావుని
స్ఫురణ దలిర్ప దానవనిషూదనుఫాలము వ్రేసి యార్వ ను
ద్ధురరభసం బెలర్ప గదఁ ద్రుంచి పదంబులు బహుశాఖలుఁ
శిరమును [1]ద్రెంచి వాని బలి సేసె ధనంజయుఁ [2]డాజిభూమికిన్.

149. ఆ. దొరలు వడిన సేన[1]దూలక యవ్వీరుఁ
జుట్టుముట్టుటయును బెట్టు [2]గవియు
కాఱుచిచ్చు దఱుచుఁ [3]గానల నీఱుగఁ
జేయుపగిదిఁ దోఁపఁ జేసె నతఁడు.

150. వ. [1]ఇవ్విధంబున.

151. సీ. అచ్చోటు [1]గదలి వివ్వచ్చుండు సనఁ జన నతని[2]మైవాడును హాయచయంబు
[3]డప్పియు నతనికి నప్పుడు సై ంధవుఁ డున్నెడ దూర మైయుండుటయును
గని సంత[4]సము [5]నొంది కౌరవయోధులు సింహానాదంబులు సేసి తఱుమ
నారథికో త్తముఁ డచ్యుతుఁ జూచి [6]రథ్యమ్మలు మేనుల నలుఁగు లుండ

---

147. 1. దున్మాడుటయు – గ. వ. 2. దూలు – స. కొన్ని ప్రతులు. 3. కిం గూలిన యగ్ర – క. ఘ. ఝు. డ. ర. వ. 4. కయుంగదుర గద గొని – ద. వ. 5. రభసంబున – ణ. త.

148. 1. ద్రుంచి – పెక్కు ప్రతులు. 2. డాహవంబునన్ – వ.

149. 1. దెరలక – కొన్ని ప్రతులు. 2. గిట్టి – కొన్ని ప్రతులు. 3. గాన నీఱుగ (నివురుగ)జేయుపగిది దోప జేసి నిగిడె నతడు – వ. స. పెక్కు ప్రతులు.

150. 1. ఈ వచనము ఒ. ఓ. ట. ప్రతులలో లేదు.

151. 1. గడచి – పెక్కు ప్రతులు; వాసి – ఇ. ఓ. ద. ప. 2. పై – ఎ. ల. 3. దప్పియు–శర – పెక్కు ప్రతులు; దద్దయు – ల. 4. సంబంది – ల. 5. బొంది – పెక్కు ప్రతులు. 6. రథ్యంబుల – పెక్కు ప్రతులు

తే. [7]నురవడింపవు వీరల సరకు గొనక
వీని [8]నిప్పుడ యట్లులు విడిచి [9]తడవు
[10]మనుడు నతఁ డిది వోలున యనుడుఁ దేరు
డిగ్గి సారించెఁ గ్రీడి గాండివగుణంబు.

152. చ. ఎడఁ గని యబ్బలంబు గడునే డ్తెఱఁ గిట్టి మహోస్త్ర[1]శస్త్రము
ల్లడువడిఁ గుప్పఁ [2]గూరగఁ జలంబునఁ బై దొరఁగింప నేచి క
వ్వడి విధోజ్జ్వలాస్త్రముల వాని వెసఁ మగిడించి తాఁకువె
ల్లడరఁగఁ జేసె మింటికలయంతయుఁ [3]జిట్టలు గట్టుమంటలన్.

153. వ. ఇత్తెఱంగున.

154. క. లావును [1]వెరవును మెఱయఁగ
నీవీరులు పాండుపు|తునిం బొదివినచో
నావీరునియక్కజ [2]మగు
లావు వెరవుఁ గరతలామలక మై తోఁచెన్.

155. వ. అట్టియెడఁ జతురం[1]గంబులు.

156. క. నొచ్చినఁ జచ్చినఁ దెరలిన
విచ్చిన నయ్యోడరు సూచి [1]విసువక పైపైఁ
జొచ్చి[2]నఁ గడుఁ గ్రిక్కఱిసిన
నచ్చట మనసేనలోన నార్పులు [3]వెడలెన్.

---

7. నురువఱింపకు – పెక్కు ప్రతులు. 8. నీవిప్పుడట్టులు – శర. కొన్ని ప్రతులు. 9. తడుము, తరుము – అని పాఠములు. 10. మనుడు నిది వోలు నని వారియని నదే – ద. వ.

152. 1. వర్ష ముల్ – ఈ. వ. 2. గూర తురగంబులపై – ఐ. ల; గూలగ బలంబులపై – ఒ. 3. జంటలు గట్ట, జిట్టలు గట్ట – స. కొన్ని ప్రతులు.

154. 1. బీరము మెర – ఓ. త. 2. ముజనావలికిం దోచె గర – ణ.

155. 1. గ బలంబులు – కొన్ని ప్రతులు.

156. 1. విడువక – ణ ర. 2. కడుంగ్రిక్కి – క. ణ. ర. హా. 3. నిగుడెన్ – ఆ. జ. ప. వ.

157. వ. [1]ఆఫల్గునుండు పాదచారి యై[2] యునికిం దేఁకువ నెడియును గెలుపున కాసపడియును నిట్లు గ్రమ్మిన కౌరవసైన్యంబు పొంగి[3]నసముద్రంబుపోలిక యగుటకుం దగి[4]నతరంగంబులచందంబున నిగుడు శరపరంపరలవలనను ఘోషంబు చాడ్పునం జెలంగు తూర్యనాదంబులవలనను వివిధసత్త్వంబుల విధంబున నుల్లసిల్లు మాతంగతురంగసుభటస్యందనసందోహంబులవలనను జలియింపక చెలియలికట్టయుం బోలె నవి నిలువరించి [5]యవ్యిక్రమకు తూహా[6]లి విజృంభిం[7]చిన.

158. సీ. పటుభల్లనికరంబు పర[1]గినఁ బఱియ లై యఱవఱి లయ్యెడు నరదములును
[2]నానార్ధచంద్రబాణవ్రాత మడరినఁ దునియ లై మేదినిఁ [3]దొరఁగుకరులు
శాతనారాచ[4]పుంజం[5]బులు నిగిడినఁ [6]గుదురు లై కూలెడు ఘోటకములు
వివిధాస్త్రతతులు పర్వినఁ [7]గండ లై వండఁ దఱిగిన ట్లుండుపదాతి[8]చయము

తే. నగుచు [9]బీభత్సరౌద్రమహోద్భుతములు
మూర్తిమంతంబులుగ మనమొనలు రక్త
మాంసమేదోస్థిమస్తిష్కమయ[10]తఁ జూడ
ఘోరరూపంబు లై పరిక్షోభ మొందె.

159. వ. ఇవ్విధంబునఁ గురుసేనం గనుపు[1]కొట్టి నవ్వుచున్నకవ్వడిం గనుంగొని కమలనాభుండు.

---

157. 1. అట్టియెడ నాఫ - కొన్ని ప్రతులు. 2. యని తేకువ - పెక్కు ప్రతులు. 3. న - కొన్ని ప్రతులలో లేదు. 4. న. - కొన్ని ప్రతులలో లేదు. 5. యధికవిక్రమ - ఉ. ఠ. 6. లియై - కొన్ని ప్రతులు. 7. చె - ఉ. ఠ.

158. 1. పిన - కొన్ని ప్రతులు. 2. నాగార్ధ - చ. వ; నానాశరార్ధ చంద్ర వ్రాత - ఇ. త. 3. దొరుగు - పెక్కు ప్రతులు. 4. వ్రజం - వ; 5. బులచే గుప్పగుదు పలై - వ. 6. గుదుపలై - ఘు. ఝు. డ. ర; గుదులునై, గుదిగొని - అని పాఠములు. 7. గండ్రలై - ర. 8. కులము - పెక్కు ప్రతులు; కులును - ఈ. 9. రౌద్రభీభత్సమహా - పెక్కు ప్రతులు; రౌద్రబీభత్సభయానకములు - ఱి. ఎ. ఏ. 10. తజాతఘోర - ల.

159. 1. కొట్టిన కవ్వడిం - శర. హ.

160. క. పెటికితి నలుఁగులు మేనులు
నెటిఁ బడ నెల్లెడలఁ గలయ [1]నివిరితి వారు లి
త్తటి [2]నీళులు ద్రావక తె
ప్పిఱ [3]వెట్లొకొ శత్రుసైన్య[4]భీకరమూర్తి.

161. క. వెన్ను [1]మునుఁగఁ దివియఁగ లే
కున్నను ద్రావఁ దగునీళు లొదవిన హాయముల్
నిన్ను గెలిపించు ననవుడుఁ
గన్నుల నగి యర్జునుండు [2]గల వివె యనుచున్.

:- అర్జునుఁడు దివ్యాస్త్రముల ధరఁ బగిల్చి కొల నుత్పాదించుట :-

సం. 7–74–32

162. మ. [1]ధర దివ్యాస్త్రహతిం [2]బగిల్చి కొల నుత్పాదించి వే దానికి
న్నరజాలంబుల [3]నిల్లు గట్ట మనసైన్యంబుల్ వెఱం [4]బొందె న
చ్చెరు వందెఁ సురసంఘముల్ హరి నుతించెం బొంగి యప్పార్థు భూ
వర ము న్నిట్టిని సూడరుఁ వినరు నెవ్వారుం ద్రిలోకంబులన్.[5]

163. తే. హర్ష మందస్మితముతోడ నమ్మురారి
యపుడ హాయముల మెయి [1]వెట్టునట్లు సేసి
[2]తటిమి నీళులు ద్రావించి తడవి మగుడఁ
దెచ్చె మనయోధు లెల్లను విచ్చలింప.

---

160. 1. నిమిరితి – కొన్ని ప్రతులు. 2. నీరులు – అ; నీళ్లు ద్రావకయ(యు) – కొన్ని ప్రతులు. 3. వెట్లకొ – కొన్ని ప్రతులు. 4. భీషణ – కసం. శర. పెక్కు ప్రతులు.

161. 1. లుమునుఁ(నుం) గ దివియలే – కొన్ని ప్రతులు; మునుంగ గడులే – ఉ. ఐ. 2. గలవే యను – పెక్కు ప్రతులు.

162. 1. వరదివ్యాస్త్ర – వ. 2. పెకల్చి – ఆ. హ. 3. గట్టుగట్టి, గట్టగట్టి – వ. 4. గందె – ద. వ. హ. 5. ఈ పద్యము తరువాత అట్టి యెడ, – అను వచనము కొన్ని ప్రతులలో గలదు.

163. 1. పట్టునట్లు – వ. కొన్ని ప్రతులు. 2. తడిమి...కడిమి, మగుడ – కొన్ని ప్రతులు; తరిమి నీళ్లు ద్రావించి యంతటను – గ. జ. బ. వ; తవిలి మును నీళ్లు ద్రావించి తరిమి మగుడ – ప.

164. వ. [1]ఇట్లు నేద దేర్చి.

165. క. మును దివ్యాస్త్రబలంబున
జనియించిన[1]నీరితోన సంభూతం బై
యొనరిన[2]భాణము మేపెం
[3]దనివుసనం దురగములకు [4]దర్భ మెలర్పన్.

166. వ. మేపి కట్టాయితం [1]బయి మనమూఁకలనడుమం బడంతులపిండులోనం గ్రాలెడు [2]విలాసియుం బోలె విలసిల్లుచు నమ్మహానీయరథ్యంబులం బూన్చినఁ ఖాండవమధ్యముం [3]డారథం బల్లన యెక్కి నాతడవున దుర్యోధనుం [4]డనతిదూరవర్తి యై వారలం గని వేగంబున వచ్చుచుండె వార లక్కడ [5]చూడ రయ్యసరంబున నచ్చటిభూవల్లభు [6]లెల్ల వెల్ల నై న మొగంబుతోడ వెఱఁగంది డెందంబులు గుందుచుండం దమలో ని ట్లనిరి.

167. మ. చతురంగంబులు[1] నొక్కపెట్టి వివిధాస్త్రజ్వాలలం [2]గప్పఁగా
నతివేగంబున [3]మ్రింగెఁ గ్రోలె ఘనమాయఁ రూ పడంగించె నా
నితఁ డన్నింటిని రిత్త వుచ్చుచు మదం బేపార ని మ్మై రణ
క్షితియుం బీనుఁగుపెంటఁ జేసెఁ [4]జెనయం [5]జిట్టాడఁగా శక్యమే.

168. సీ. కురుసేనవైఁ ఱడ్డ సరకు సేయక మంచు విరియించుఖానుని వెరవు మెఱసి
యిది నడ [1]గల నని యించుక గొంకక తనఘోటకంబులఁ [2]దడవఁ బనిచి

---

164. 1 ఈ వచనము కొన్ని ప్రతులలో లేదు.

165. 1. నీటి – ఆ; నీరువలన – ద. వ; నీరిలోన – ర. 2. ఘాసము – అ. గ. వ. హా; ఖవణము – వ. 3. దనిపుగనత్తురగ – స; దనిపుగ (దనివిగ, దనుపుగ), నత్తురగ – అని పాఠములు; దనువుల నత్తురగ – వ. 4. దర్పం బెసగన్ – పెక్కు ప్రతులు.

166. 1. బై నమన – కొన్ని ప్రతులు. 2. విలాసుడుం, విలాసినియుం – అని పాఠములు. 3. డు – కొన్ని ప్రతులు. 4. డతిదూర – ఒ. క. ర; డనతి దూరంబున వర్తిల్లు వారలం – వ. 5. చూడక సైంధవుని వలనిక యడరి రయ్యవ – కొన్ని ప్రతులు. 6. లువెల్ల – కొన్ని ప్రతులు; లువెలువెలనై – వ.

167. 1. ల – కొన్ని ప్రతులు. 2. దెల్పితా – హ; గప్పితా – ఆ. 3. మ్రింగ గోరి – స; మ్రింగబోలె – ఘ. డ. 4. నితనిం జిట్టాడ – వీ. శ. ష. 5. జెండాడగా – చ.

168. 1. వలనని – వ. 2. దడుమ, దడుప – అని పాఠములు.

కొల నక్కజంబుగ [3]నలుఁగులమొన ఘటియించి [4]యమ్ములఁ దాని కిల్లు గట్టి
సారథి లీల నశ్వముల[5]కార్యము దీర్చునంతకు [6]నవ్వుచు [7]నవుల నిలిచి

ఆ. [8]గారవమునఁ దాను గానివాఁడును బోలె
నరద మెక్కి [9]నింక నడ్డపడఁగ
[10]నలవియే పురారి కైనను వీనిచేఁ
జచ్చి[11]వాఁడు గాక సైంధవుండు.

169. వ. అనుచు [1]నీయోధవీరు లందఱును బెండువడి యుండిరి గాని [2]యందు నొకఁడేనిఁ[3]యు నక్కున మార్కొనువాఁడు లేఁ డయ్యె నట్లు [4]గోపాలదే వుండ ను [5]గీడియు [6]బాలక్రీడవిధంబుగా విహరించి యనాయాసగమనవిలా సంబు మెఱయం జని చని [7]పొద్దు వాలుట గనుంగొని పాంచజన్యదేవద త్తంబు లోఁ తి రయంబు గైకొని యరిగి రాచక్కటిం గొందఱు నరపతు లొండొరులం బురికొల్పికొని యడ్డపడి [7]తవులు వెట్టి బెట్టు పెనంగి సము ద్రంబు సొచ్చినయేఱులుం బోలె నడంగి రట్లు సైన్యంబు గడచి బలితంపు వల వ్రచ్చికొని వెలువడినమహామత్స్యంబు[8]లును రాహుముఖంబు [9]వెడలిన [10]చంద్రార్కులుం బోలెఁ బొలిచి యట వోవుచుండ నయ్యెడ సైనికులు సింధురాజుపని సాలించి తొలఁగి రితెఱంగున దుస్తరంబులగు[11]బహుళబలం బుల నిస్తరించి యయ్వారువురుం దల లెత్తి చూచి తమలో నిట్లనిరి.

---

3. నలుగుల ఘటియించి యమ్ముల దాని కిల్లమరగట్టి – కొన్ని ప్రతులు; నలుగుల నెడ(నిగు)డించి యమ్ముల...గట్టి – ర. హ. 4. యిమ్ముల...గట్టి – వ; యిషు వుల...గట్టి – ఐ. ఓ. 5. దాహాము – ఉ. శ. 6. నరదంబు – అ. గ. జ. బ. 7. నవల – కొన్ని ప్రతులు. 8. గౌరవమున – కొన్ని ప్రతులు. 9. నితనికడ్డ – ళి. ఐ. 10. నరిదియే – చ. హ. 11. గాక నేడు సైంధ – ఊ. ఏ.

169. 1. నయోధులు బెండు – కొన్ని ప్రతులు; నయోధవరులు బెండు – కొన్ని ప్రతులు; నయోధముఖ్యులు బెండు – ఓ. హ; నీయోధులందఱు బెండు – ఐ. ఒ. ద. శ. ష. 2. యందొక్కఁడేని – కొన్ని ప్రతులు; యందొక్కరుఁడేని – కొన్ని ప్రతులు. 3. యుమార్కొను – కొన్ని ప్రతులు. 4. గోపాలుండును – కొన్ని ప్రతులు. 5. గిరీటియు – ప. వ. 6. నతి మనోహరంబుగా – ద. వ; బాలక్రీడావినోదంబుగా – న. 7. తవులు వడి పెనగి – స కొన్ని ప్రతులు; తడవు పెనగి – ఎ. స; తవులు వెట్టి పెనంగి – పెక్కు ప్రతులు. 8. లుంబోలె – కొన్ని ప్రతులు; విధంబున – ఊ. ఏ. 9. వెలువడిన – కొన్ని ప్రతులు. 10. చంద్రాదిత్య – ఘ. ఝ. డ. వ; చంద్రసూర్య – ఊ. ఏ. 11. బహుబలంబుల – పెక్కు ప్రతులు; బహువ్యూహంబుల – ళి. ణ.

170. అ. వీఁడె సై ంధవుండు వీని[1]చుట్టును గృప
శల్యగురుతనూజసౌమదత్తి
కర్ణకర్ణసుతులు గావలియున్నారు
పోటుమగలు గాన పూఁచి పట్టి.

171. వ. అని పలికి వార[1]లలో నాజయద్రథుం దప్పక చూచి వెండియు.

172. క. వీ రేమి గాచెదరు తా
నేరూపున బ్రదుకు వీర [1]లేల సురలు జం
భారియుఁ గాచినఁ దన్నును
భారి[2]సమరి కాక నింగిఁ బడనిచ్చెదమే.

173. క. అనుపలుకులు నియోధులుఁ
దనయులు వినుచుండ ఘోరతరదుర్గము లె
ల్లను గడచి [1]లాభదేశము
37. వ. దానికిం జలింపక జలసంధుండు.

---

33. 1 ద్రికర్తావళిన్ - కొన్ని ప్రతులు.

34. 1. డై న పురికొని - కొన్ని ప్రతులు. 2. బును డీకొలిపి - వి. శ. ష.

36. 1. యురువడి - కొన్ని ప్రతులు.

38. చ. పటుగతి నాళినిప్రవరుఖాహువు దోమర[1]కీలితంబు నే
యుట[2]యును గాక త్రుంచె ధను వుగ్రకృపాణము వై చి యాతఁ డు
త్కట మగునల్క నొండువిలు గైకొని [3]వాని నికృత్తహస్తునిం
ద్రుటితశిరస్కునిం బ్రదరధూతమదావళుఁ జేసి యార్చినన్.

39. క. వెలుకుటి యచ్చటిమూఁకలు
గలఁగినఁ [1]గని తనముఖంబు కయ్యంబునకున్
బలియురఁ గృతవర్మాదుల
నిలిపి గురుఁడు వచ్చి యాశినిప్రభుఁ దాఁకెన్.

40. వ. ఇవ్విధంబునం గడంగిన కుంభసంభవుం జూచి యతనిప్రాపున దుర్మర్షణ దుస్సహావికర్ణదుర్ముఖ దుశ్శాసనచిత్రసేనప్రముఖు లగు కురుకుమారు లొక్కపెట్ట కవిసి మిక్కుటం బగుతూర్యరవంబులతోఁ బెక్కమ్ముల సాత్యకిం బొదువ నత్తములంబునకు దుర్యోధనుం డేతెంచి తమ్ములం గలసినం గనుంగొని గురుండు వార లతని కోపుదు రనుబుద్ధిఁ ఖాండవ[1]సేనాముఖంబునకుం జనుదెంచిన నయ్యచ్యుతానుజుం డారథికు లందఱ కన్నిరూపు లయి వారలశరాసారంబులు నివారించుచు వారి నొకనినొకని ననేకఖాణ జాలంబుల నొప్పించుచుండ నక్కొరవేళ్వరుం డుద్దామగతిని గవిసి వాలమ్ము లాతనితనువునం జొనిపిన నతండు.

41. క. నగచు విలు దునిమి తీవ్రా
ళుగముల నొంచుటయు నీదుసుతు లెల్లను నా
మృగపతివిక్రమువైఁ దఱి
చుగ నిగిడించిరి ప్రదీప్తసునిశితశరముల్.

42. క. చిక్కు వడక సాత్యకి యొ
క్కొక్కరు నయిదయిదు దృఢమహోగ్రాస్త్రములన్

---

38. 1. పీడితంబు – సం. 2. మునుగాగ – ఆ. ఏ. వ. కొన్ని ప్రతులు. 3. యవ్విభు కృత్తహస్తునిన్ – ర. ల హ. కొన్ని ప్రతులు; యవ్విభు వీతహస్తునిన్ – ఇ. ఔ. ణ; మాగధు వీతహస్తునిన్ – ఔ.

39. 1. సేనాముఖంబు – వ.

40. 1. సేనమొగంబునకు – వ. కొన్ని ప్రతులు.

స్రుక్కించి యెనిమిదిటఁ బే
రుక్కున నక్కుఱు నృపాలు నొడలం గ్రుచ్చెన్.

43. ఉ. అంతటఁ బోక రత్నమయ మైనభుజంగపతాక గూల్చి య
త్యంతరయంబుమై ధనువు నశ్వచయంబును సూతుమేను నిం
తింతలు వ్రయ్య లై పడఁగ నేసిన బెగ్గిలి తేరు డిగ్గి భూ
కాంతుఁడు వాఁ బె సేన కలఁగంబడి భ్రమోయ నతండు నవ్వఁగన్.

44. వ. ఇట్లు వాఁటి చిత్రసేనునరదం బెక్కి నక్కోలాహలం బాలించి కృతవర్మ దన
రథంబు రయంబున నద్దెసకుం బఱపం బనిచి యురవడి నరుగుదెంచినం గని
శినిపుంగవుండును నిజస్యందనంబు సమ్ముఖంబు సేయించె నయ్యిరువురుం
గొఱవి గొఱవిం దాఁకిన తెఱంగునం దలపడి యొండొరులపైఁ బ్రచండ
బాణంబులు వరగించుచుం బోరునెడ జనార్దనానుజుండు హార్దిక్య నతిక్ర
మించి.

45. తే. హయములను సూతు నొంచి శరాసనంబుఁ
ద్రుంచి మెఱుఁగులు [1]వెరిఁగిన దొడ్డనార
సంబు మే నుచ్చిపో నేయఁ జచ్చినట్ల
మూర్ఛ వోయి మోఁకాళులు [2]మోవఁ బడియె.

46. వ. ఇత్తెఱంగునం దేరిపయిఁ గూలినకృతవర్మం [1]దెగియెనకాఁ దలంచి ధనం
జయుం గలయం దమకించి సాత్యకి యక్కడఁ బోవ నాభోజపతి దెప్పిటి
సన్నద్ధుం డై మరలి చని యెప్పటినెలవున నిలిచి యనిలతనయప్రముఖుల
కడ్డపడినం జూచి యాచార్యుం డచ్చోటి కతనిం జాలించి శౌర్యధుర్యుం
డగు నాశినివరుం డట సనుట నై రింపం జాలక రయంబున.

47. క. [1]మగుడఁ జని యాఁగి నిశితము
లగునారాచములు మూఁటి నతనినుదుట బె

---

45. 1. గిటికొను దొడ్డ – ఐ. వీ. ష. స. శ1; బెరసిన – ల. కొన్ని ప్రతులు. 2. ప్రొగ్గ బడియె, మోపి పడియె – అని పాఠములు.

46. 1. దెగిన వానిగా దలంచి – ల. వ. శ. ష. స.

47. 1. ఎగువఁజని – అ. ఆ. ఇ. ఈ. ల. స. హ.

ట్టుగ నాఁటినఁ ద్రిశిఖరయుత
నగముక్రియం బొలిచె నతఁడు నరవరముఖ్యా.

48. వ. ఆరథికవరుండును గురునిపైఁ గ్రూరనారాచంబులు నిగిడించె నిట్లు దొడంగి యయ్యిరువురు నొండొరుశరజాలంబులు వారించుచుఁ దురంగంబులయంగం బుల రుధిరంబులు పూరించుచు సారథుల నొప్పించుచు మేనుల వాలమ్ములు గుప్పించుచు నసద్భశంబు లగు[1]కరలాఘవంబులు సద్భశంబులుగాఁ బోరు నప్పుడు.

49. మ. ధనురాచార్యుఁడు కేశవానుజుధనుర్ధండంబు ద్రుంచెన్ గదం గొని వైచెన్ వడి నాతఁ డగ్గురుఁ డెడం గ్రూరంపుభల్లంబునం దునుమం గ్రక్కున [1]నొండువిల్లు గొని యాదోర్దర్పదుర్దాంతు మై ఘనబాణంబుల నొంచె నించె నతఁ డాకాశంబు గర్జాధ్వనిన్.

50. ఆ. అలిగి గురుఁడు శక్తి నడరింప నది విధి
ప్రేరణమునఁ జేసి తేరు దాఁకెఁ
గాని యతనిఁ దాఁకఁ [1]గానద యతఁడు త
ద్బాహుశాఖ నొంచెఁ బటు[2]శరమున.

51. వ. [1]నొంచినం గోపించి.

52. క. చాపాచార్యుఁడు సాత్యకి
చాపము దునుమాడి సూతుసమ్మార్ఛితుఁగా
నేపారి యమేయ రథ్య
వ్యాపారము [1]దాన నడపి యతఁ డని సేసెన్.

---

48. 1. శరలాఘవంబులు – కొన్ని ప్రతులు.

49. 1. దొడ్డవిల్లు – కొన్ని ప్రతులు.

50. 1. గానేర దతఁడు – వి; గానదు తద్బాహు, శాఖ నొంచె తీవ్రశరచయమున – గ. జ. ప. బ. శ. 2. రయమున – కొన్ని ప్రతులు.

51. 1. నొప్పించిన – ఎ. ద. బ.

52. 1. దాన గడివె – న.

53. వ. ఆలోన నతనిరథచోదకుండు దెలిసిన నెలమిం బొంది.

54. క. బలువిడి బహుభంగుల ను
జ్జ్వలశరములఁ బోరి పోరి శై నేయుఁడు బె
ట్టిలఁ బడ సారథి నేసినఁ
దొలఁగంగాఁ [1]బఱచె ద్రోణుతురగములు వెసన్.

55. ఆ. అచటిరాజలోక మగ్గురునరదంబు
సనినదిక్కు సనుచు సంభ్రమమున
నాఁగికొనుఁడు పట్టుఁ డదలుపుఁ డేయుఁ డ
శ్వముల ననఁగఁ దెరలె శై న్యసమితి.

56. వ. ఇవ్విధంబున నిజరథంబు [1]విఫలమనోరథం బై పోయిన నదియ పోకగాఁ
బోయి సన్నద్ధుం డై [2]సముద్ధతం బై నపాంచాలబలంబుచేతం గలంగుతన
మూఁకలం బురి కొలిపికొని కుంభసంభవుం డవష్టంభవిజృంభణంబున సేనా
ముఖంబునం బొలిచి నిలిచె ని త్తెఱంగున ద్రోణకృతవర్మదుర్యోధనాదు లగు
జెట్టిజోదుల [3]బెట్టువఱచి చిఱున వ్వొలయ సాత్యకి సారథితో ని ట్లనియె.

57. క. ఇక్కడఁ గృష్ణులతేజము
నక్కడఁ బవమాననందనాదిజనులపే
రుక్కును గెలిపించె మనలఁ
జిక్కక వెడలితిమి శత్రుసేనలచేతన్.

58. వ. అని పలికి యర్జునుం డున్నదిక్కునకు రథంబు [1]రయంబునం [2]బఱపం బంచిన
వాఁడును నట్ల చేయ విమలాశ్వవేగంబునం జారుభీషణం బగున త్తేరు నివా
రికి దుర్నిరీక్ష్యం బై నభంబున భాను[3]రథంబు సనుచందంబున.

---

54. 1. నీడ్చె - ఒ. ణ. త.

56. 1. వికలంబై పోయిన - ఊ. ఏ. వి మనోరథంబై పోయిన - వెక్కు ప్రతులు.
2. సముద్దండతరం బై న - కొన్ని ప్రతులు. 3. బెండువరచి - ట.

58. 1. బోవంబనిచిన - ఈ. 2. బరపు మనిన - కొన్ని ప్రతులు. 3. మండలంబు సను
చందంబున - ఊ. ఎ. ఏ. ఝ.

-: సుదర్శనుఁడనురాజు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7–94–6

59. క. అరుగఁగ సుదర్శనుండను
ధరణీపతి యడ్డపడి[1]యె దర్ప మలర న
య్యిరువురుఁ బెనంగుటయు న
చ్చెరువుం గావించె నచటి సేనలకెల్లన్.

60. వ. అట్టియెడ నన్మహీనాథుండు.

61. క. పలుతునియలు సేయుచుఁ దూ
పులు దనదెసఁ [1]జేరనీక పోర శినివరుం
డలిగి తురగముల సారథి
నిలఁ గూల్చి తదుత్తమాంగ మే డ్తెఱ నఱకెన్.

62. వ. నఱకి నిజసారథిం జూచి.

63. క. గురుఁ డనుజలనిధిఁ గడచితి
నొరు[1]లు దలంపంగ నాకు [2]నులిగాలువ లీ
నరపతుల సరకుగొన నీ
వరదము సననిమ్మ నేఁటి యని కలయకుమీ.

64. వ. అనవుడు వాఁడు నగుచు నీవిక్రమంబునకు నావెరవు [1]సంగడంబు గాదె సంగరంబున నేమి సేయుదు నెవ్వనివైఁ దేరు నడపుదు ననిన విని శినివరుండు వివ్వచ్చుచేతం జచ్చినకరితురగనరనికాయంబులతిట్టలు సూపి యజ్జాడం దేరు [2]వఱపు మదె గాండీవగుణచండనాదంబు వీతెంచుచున్న యది నేఁడు పాండవమధ్యముం డిచ్చిన ధనుర్విద్యావిలాసంబు మెఱయను బాండు

---

59. 1. యదల్చెఁ బెలుచన – ఖ. చ. వీ. శ. ష. స.

61. 1. బెరయ నీక – ఐ. వ. స.

63. 1. లికదలపంగ నాకు – వ. 2. నురి కాలు వలీ – ఆ. ఐ. ఘ. ఝు. వ; నురుగాలు వలీ – కొన్ని ప్రతులు.

64. 1. సంగతంబు – కొన్ని ప్రతులు. 2. నడపుమదె – కొన్ని ప్రతులు.

సూనుల కేను జేయుభక్తిస్నేహంబులు నెఱపను వలయు నాకడంక గని కురువిభుం డిరువురుఫల్గును లనుబుద్ధి గలంగునట్లు సేసెద నని పలుకునవస రంబున నద్దెసం గాంభోజయవనసైన్యంబు లతనికడ్డపడం గడంగిన నవ్వీ రుండు గుణంబు సారించి యబ్బలంబువలనికిఁ దేరు వఱపించి.

65. క. నానాస్త్రంబులు [1]ముందఱ
వే నిగుడఁ బడలు వడిన వీరభటులపై
నేనుంగుల గుట్టంబుల
పీనుంగులమీఁదఁ దేరు పెలుచం బఱపెన్.

66. వ. ఇవ్విధంబున వెండియుం గిరాతశకబర్బరపారదయవనప్రముఖమ్లేచ్ఛసేనల రూపడంచి నిమూఁకలు గలఁగం [1]దఱిసి చిత్రవర్మంబు మైచాయగా నారా చంబులు నఖంబులు[2]ను విల్లు బలుమొగంబును నై బెబ్బులివోలెం బోవం బోవ దుర్యోధనదుశ్శాసన చిత్రసేనవివింశతి శకునిదుస్సహదుర్ధర్షణ[3]క్రథ ప్రభృతిరథికనికరంబు రభసంబునం బోకుపోకు మనునెలుంగులతోఁ బిలిచి ది దెసం దఱిమినం దత్కలకలంబు విని యతండు సూతు నాలోకించి.

67. క. మందగతిఁ జనుము నావెను
కందగిలెడునై న్యజలధి గ్రక్కునఁ జొప్పిం
పం [1]దీవ్రశరార్భుల నం
దంద వడిం బఱపి నగుచు నరుగుద మనినన్.

68. క. అతఁ డట్లుచేయ నబ్బల
మతిరయమున నెయిది పొదువ [1]నరిగి కరిచతు
శ్శతియు హయత్రితయము వసు
మతిఁ గూల్చెను శినివరుండు మద మెలరారన్.

---

65. 1. ముందట - కొన్ని ప్రతులు.

66. 1. దెరల్చి - ఠ. 2 పరాక్రమంబు బలు - కొన్ని ప్రతులు. 3. క్రోధన - కొన్ని ప్రతులు; క్రథన - కొన్ని ప్రతులు.

67. 1. దీవ్ర ఖర శరార్భుల/నందరవడి - ల. స. హ.

68. 1. నలిగి - కొన్ని ప్రతులు.

69. వ. అంత నిలువక చలంబున నాసేన శ్రేణి[1]యువై బెట్టు గిట్టు నట్టియెడ.

70. క. నరతురగద్విరదరథో
త్కరములలో నతనికరము దాఁకనిరూపుం
బరికించియుఁ గానం ద
త్త్వరితత్వంబునకు [1]వేఱు వర్ణన యేలా.

71. క. నరు[1]బాహాస్ఫురణమునకు
సరి యగు నెక్కు డగుఁ గాని సాత్యకిభుజవి
స్ఫురణం బల్పము గా దని
సుర[2]నికురుంబంబు పొగడుచుం జూచె నృపా.

72. మ. కురుముఖ్యుండును దోడిసై నికులు పెక్కుల్ దూపు లొక్కుమ్మడిం
గురియం [1]బిన్న టినవ్వుతో నతఁడు తత్కోదండసూత్రాశ్వకే
తురథంబుల్ వికలత్వముం బొరయఁగా దోర్దర్ప[2]దుర్దాంతుఁ డై
వెరవుం జేవయు లావునుం దెలివె నుర్వీనాథ యాసేనకున్.

73. వ. అప్పుడు

74. క. కదిసి నరేంద్రుఁడు సూతుని
మదమును దురగములయుబ్బు [1]మానిచి నిశిత
ప్రదరముల నతనియంగము
పొదివె శకని దోడుపడఁగ భుజబల మలరన్.

75. వ. పొదివిన నొదవిన[1]కోపంబు నాటోపంబున.

---

69. 1. యుం జుట్టు ముట్టిన – కొన్ని ప్రతులు.

70. 1. చెప్ప – వ.

71. 1. బాహుస్ఫురణంబు – ఔ. గ. ఠ. ణ; బాణస్ఫురణంబు – ట. ల. 2. నికరం బుబ్బి – గ. బ. వ. శ. ష.

72. 1. విన్నని నవ్వు – హ; చెన్నగు నవ్వు – ఒ; జిన్నెల నవ్వు – ఆ. ట. బ. వ. 2. దుర్వారుడై – పెక్కు ప్రతులు.

74. 1. మాన్చి నిశాత ప్రదర – ల. హ. పెక్కు ప్రతులు.

75. 1. కో పాటంబున – వ. వీ. శ. ష. కొన్ని ప్రతులు

76. మ. ధరణీనాథ మురాంతకానుజుఁడు గాంధా[1]రేఖుచాపంబునుం
గురువంశాగ్రణిసూతుకంఠము నతిక్రూ[2]రాస్త్రపాతంబునం
గర మాశ్చర్యము గాఁగఁ ద్రుంచినఁ దురంగస్తోమ మామేదినీ
శ్వరుతే రచ్చటు వాయ నిడ్చికొని వెల్పం బాఱె దుర్వార మై.

77. వ. ఇత్తెఱంగునం బాటిన

78. క. తమ్ములు దొరలును [1]నేపటి
యమ్మనుజాధిపుని[2]పజ్ఞ కరుగుటయును నై
న్యమ్మ వెఱచఱచి విచ్చిన
నెమ్మదిఁ దనయరుగుదెస శినిప్రభుఁడరిగెన్.

79. వ. ఆనిన పిని యాంబికేయుండు సంజయున కిట్లనియె.

80. క. పులికిఁ బసులు వాఱినక్రియ
నలవుఁ జలము సిగ్గు విడిచి య ట్లొక్కనికో
ల్తల కోర్వక విఱిగినపు
త్రుల నే మని విందు [1]నేను రోయక యింకన్.

81. క. అనుఁడు నతఁ డవ్విభుని కి
ట్లను నీవును నగ్రసుతుఁడు నవినయములు నే
సినఁ బాటిల్లినయాపద
వినకుండఁగ వశమె మీఁదు విను[1]తెలియఁగన్.

82. వ. అట్లు గాసి యై [1]కోపించి సికొడుకు పురికొల్ప నంబష్ఠశేంకణపారదప్రముఖ
దేశంబులబలంబులు దుశ్శాసనపురస్సరంబుగా రయంబునం జని సాత్యకిం

---

76. 1. రేయు చాపంబు - ఈ. ఎ. ద. మ. వ. హ. 2. రంపుభల్లంబునన్ - కొన్ని ప్రతులు.

78. 1. నొప్పిరి - ల. 2. వలని కరుగుటయు - ఆ. ఇ. ఉ. ల. కొన్ని ప్రతులు.

80. 1. నకట రోయక - ఊ. ఏ. క. హ.

81. 1. మేర్వడగాన్ - య. ర. హ. పెక్కు ప్రతులు.

82. 1. రోపించి - ఇ.

బట్టుముట్టిన నాజెట్టి[3]మగండు నిజభుజవిక్రమాటోపంబునకుం బాటవంబు [3]దలంకొల్పిన.

83. మ. విటిగెం బెక్కురథంబు లొక్క మొగి నుర్విం గూలె శుండాలముల్
దఱు చై రాలెఁ దురంగ[1]మావయవసంతానంబు లింతింత లై
కుఱుకుల్ గట్టై భటాంగకంబులు రణక్షోణిం బ్రవాహంబు లై
పఱచెన్ నెత్తురు భూతకోటి విహరింపం బ్రస్తుతింపఁ సురల్.

-: దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి పాఱిపోవుట :-

సం. 7–87–29

84. క. రోషమున దుస్ససేనుఁడు
పాషాణ[1]ప్రథననిపుణపార్వతికతతిఁ
భీషణముగఁ గవియింప జి
గీషం బొదువుటయుఁ జూడ్కిఁ గెం పారంగన్.

85. క. శినివరుఁ డాజి లెల్లను
దునియలుగా నేయ మగిడి తొరఁగుచు నవి వై
చినవారిన నొప్పింపఁగ
[1]గనుకని నమ్మ్యాక విచ్చెఁ గౌరవనాథా.

86. తే. విచ్చుటయు నంటఁ [1]దాఁకి యవ్వీరుఁ డంప
వెల్లిఁ దేల్చిన వెగడంది వెల్లగిల్లి
యధిప దుశ్శాసనుఁడు మొదలై నయోధ
గణము లెల్లను ద్రోణునికడకుఁ [2]బఱచె.

---

2. బిరుదు – ద. వ. 3. సమ కొల్పిన – ఊ. ఏ.

83. 1. బృందఘనసంతానంబు – వ.

84. 1. ప్రథన – ఆ. ఔ. క. చ. ఠ. డ. ణ. వ; ప్రదర – వా. కొన్ని ప్రతులు.

85. 1. గనుగొని యమ్మ్యాక విచ్చె – ద. ప. బ.

86. 1. దరమి – ఎ. ఔ. ఝు. 2. జాఱె, జనియె – అని పాఠములు.

87. వ. ఇవ్విధంబునఁ దనచేరువకుం జనినయాదుశ్శాసనునిం గనుంగొని మున్ను
సైనేయు చన్నదెసం బుట్టిన[1]యకోకిలాలాపం బాకర్ణించుచున్న యగ్గురుం
డిట్లనియె.

88. క. ఏమి యువరాజవిభునకు
సేమమె సైంధవుని నేమి సేసె నరుఁడు నీ
వేమిటి కిట్లిరథిక
స్తోమముతో విఱిగి తెందుఁ బొంచ్చెద వింకన్.

89. క. అడుకులు దిన్నట్లగునే
కడుపునఁ గుట్టైత్తినపుడు గడుఁ బఱచితి నాఁ
దొడ లెఱుఁగక పాండుసుతుల
నుడిగి [1]మడుఁగ వలనె నిప్పు డొకసాత్యకిచేన్.

90. వ. భీమార్జునులఁబారిం బడి యేమి గాఁ గలవాఁడ వని పలికి యలుక మొడిమిన
నంత నిలువక.

91. చ. మఱచితె యాసభఁ భువనమాన్యగుణోత్తర యాజ్ఞసేని నీ
పఱచినపాటుఁ బాండవులఁ బల్కినపల్కులు వాఁటి క్రొవ్వి నే
డ్తెఱయును నెందుఁ బోయె రణధీరుల వారల నల్గఁజేసి సి
గ్గఱి తుది [1]నిట్టు లైతి తగు నక్కట తియ్యన గావె ప్రాణముల్.

92. ఆ. బ్రదుకఁ దలఁచి తేనిఁ బాండునందనులకు
నింక నైనఁ బుడమి యిచ్చి నట్లు
గాఁగ నన్నతోడఁ గార్యంబుఁ జెప్పు మ
వ్వెడఁగు భీష్మబుద్ధి వినక చెడియె.

93. వ. ఇట్లు సేయఁ జాల వైతేని.

---

87. 1. యాకులారావంబు - య. ర. ల. హ. కొన్ని ప్రతులు.

89. 1. మడగ - గు. వ. వీ. శ. ష. కొన్ని ప్రతులు.

91. 1. నేడు పాఱు టది కర్జమె తియ్యన - ఈ. త. ల. వ. శ. ష.

94. క. ఎట వోవవచ్చు నిను ముం
దట నిడుకొని పోర నున్నతగు[1]రాజుల నె
క్కట దోలెడి సాత్యకి నీ
వట దఱుముదు గాక [2]యొదుఁగ నగునే నీకున్.

95. క. అనుటయు నతండు వినయును
విననిచెవులు సేసి మగుడ విక్రమమునకున్
గొనకొని యేమియుఁ బలుకక
చనియె శినిప్రవరు[1]పజ్ఞ సమరంబునకున్.

96. వ. తదనంతరంబ యాచార్యుం డవార్యదోర్వీర్యంబు మెరయం దలీమి మెఱుంగు వాలమ్ముల వేఁడిమి సూపిన.

97. శా. పాండుక్ష్మావరసూనుసైన్యములు దర్పం [1]బేదుడుఁ వీరకే
తుం డుగ్రంబునఁ దాఁకి యగ్గురుని సూతుఁ నొంచి యేనమ్ము లు
ద్దండుం డై తను [2]వాడ నేయుటయు నాతం డల్గి దీప్తోజ్జ్వల
చ్చండాస్త్రంబునఁ గూల్చె నాద్రుపదసంజాతున్ మహోదగ్రతన్.

98. వ. ఇట్లు వీరకేతుఁడు వడినం గినిసి యతని యన్నలుం [1]దమ్ములు నగు చిత్ర కేతుండును సుధన్వుండును జిత్రవర్మయుఁ జిత్రరథుండును ద్రోణురథంబు బాణమయంబు సేసిన నతండు.

99. క. వారలరథ్యంబులఁ ద
ద్వారథులం బొడవడంచి ధరఁ దొరఁగించెఁ
వారిశిరంబులు పువ్వు ల
వారణమెయి డుల్చుగంధవహుఁడుం బోలెన్.

---

94. 1. సేనల అ. ఆ. ఇ. ఈ. కొన్ని ప్రతులు; సేనల నీ, వెట పోయెదు – జ. బి. వ.
2. యిట్టు లగునే వగవన్ – వ.

95. 1. దెసక సైన్యయుతుండై – ఔ. స. ళ$_1$; దెసకు సొబలయుతుడై – ఇ. ఈ. ఉ. య. ర. ల. వ; దెసకు స్వబలయుతముగాన్ – కొన్ని ప్రతులు.

97. 1. బేర్వడన్ – కొన్ని ప్రతులు. 2. గాడ, నాట – అని పాఠములు.

98. 1. దమ్ములుం దల మిగిలి – ఎ. ఖ. చ. ఝు. మ. వ. వీ. శ. ష. స. ళ$_1$.

100. వ. అప్పు డాలోకించి ధృష్టద్యుమ్నుండు గెంజాయ రంజిల్లుకన్నులం గన్ని [1]రొలుకం గవిసి కుంభసంభవు నురంబునం గ్రూరనారాచంబులు సొనిపిన మనమూఁకలు హాహాకారంబు లెసఁగ నతండు మూర్ఛిల్లిన నప్పాంచాల వరుండఁ.

101. తే. పలకయును వాలునుఁ గొని యలఘుజవము
మెఱయ నేలకు లఁఘించి మెఱుఁగు మెఱచి
నట్లు సని తల గోయుట కప్పళించి
[1]యొగిరె నగ్గురుతేరిపై కేపు మెఱయ.

102. వ. అంతటం దెఱసి యాచార్యుండు ధైర్యధురంధరుం డై యెదురు గదియం బడి నప్పటికి సాధనంబు లగు జేనకొలందితూపుల నతని నొప్పించినం గడుఁ దురులు గఱచిన వెగడుపడునట్లు మొగతిరిగి యాద్రుపదనందనుండు నిజ స్యందనంబునకు వచ్చి విల్లు గొని పెల్లేసిన.

103. క. గురుఁ డతనిసూతుఁ దునుమఁడుఁ
దురగములు రథంబు ననికి దొలఁగఁ దిగువ నా
ధరణీసురోత్తముఁడు బం
ధురపాండవసైన్యసమితిఁ ద్రోలెం బెలుచన్.

104. క. కలశజుని తెంపుఁ బెంపును
బలిమియునుం జూచి యపుడు పాండునృపతనూ
జులదెస[1] సైనికు లెవ్వరు
నలవు మెఱసి కడఁగఁ జాల రై రి నరేంద్రా.

105. వ. అట్టియెడ.

106. ఆ. అవ్విధమునఁ బల్కి యాచార్యుఁ డటపుచ్చ
నరిగి దుస్ససేనుఁ డాశినిప్ర

---

100. 1. రు దొరుగం - కొన్ని ప్రతులు.

101. 1. యేగె - కొన్ని ప్రతులు.

104. 1. సైనికులం దెవ్వరు - వ. ప్ర.

వీరుఁ దాఁకుటయును గౌరవపతి [1]ద్రిగ
ర్తునిబలంబుఁ బనిచేఁ దోడు వడఁగ.

107. వ. ఆసంశప్తకులలో దండిమగలు మూఁడువేలరథంబులవారు [1]బెట్టు గిట్టిన నావృష్ణివీరుండు పంచశతముఖ్యరథికులం బంచత్వంబు నొందించి పెఱచతురంగబలంబుల నెత్తుట జొత్తిల్లం జేసిన నాత్రిగర్తసైన్యంబు దైన్యంబు నొంది ద్రోణుదెసకుం బఱచెం బఱచినం బోవక యువరాజుసైనేయుతోడ నానానిశితశరంబుల దురంబు సేయ నతండు.

-: దుశ్శాసనుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడుట :-

సం. 7–99–28

108. క. ధనువు దునిమి [1]నవ్విన నీ
తనయుఁడు పటుశక్తి వైచెఁ దలఁకక యదిపు
ల్తునియలుగఁ జేసె సాత్యకి
విను మాతం డతని నొండు విలుగొని నొంచెన్.

109. ఆ అలిగి కృష్ణుతమ్ముఁ డతనిచాపంబును
సూతుఁ దురగములను గేతనంబు
దునిమి సొగయ సేసియును భీమసేనుప్ర
తిజ్ఞ దలఁచి [1]చంపఁ దెగక చనియె.

110. వ. అట ధర్మజభీమనకులసహదేవులు సాత్యకిసేనం దటీయం బొచ్చుట యెఱింగి సైన్యంబులం బురికొల్పికొని ధృష్టద్యుమ్నాదియోధుల మున్నిడికొని తటీమిన మనవారును మార్కొని పెనంగి రాసైనేయుండును నిసేన బడలు వడంజేయుచు మున్నిటం బెనుఁజోఱ దటిసి పోవు తెఱంగునం బోవు

---

108. 1. త్రికర్తుల బలంబు బనిచె దలపడంగ - కొన్ని ప్రతులు.

107. 1. బెట్టిదంబుగా గిట్టిన - కొన్ని ప్రతులు.

108. 1. నిలిపిన - ల. 2. ముత్తునియలు - క. ద. న. ప. వ. హ; తుత్తునియలు - య.

109. 1. చంపరాక - అ. ఆ. ఐ. వ. స. ళ$_1$.

చుండె నంత నక్కడఁ గవ్వడియును యు[1]గాంతకాలరుద్రునికైవడి రౌద్ర రసమయమూర్తి యై తనమునుము మొనల భారిసమరుచుండె మోహరంబు మొగంబున గురుండును గొంతేయబలంబులం బొరిగొనుచుండె నివ్విధంబున నమ్మువ్వురచేతను బ్రజాక్షయం బగుచుండం గురుపతి భారద్వాజు నాజి యరసి పోవవచ్చి యచ్చటం భాండవసైనికులసంరంభంబుఁ జూచి యేచి యొక్కరుండును దలకడచి యమ్మొన వనజవనంబు సొచ్చువారణంబును బోలెఁ దటీయం బొచ్చి భీమసేనుం బదిబాణంబులను నకులసహదేవద్రుపద విరాటద్రౌపదేయుల సాయకత్రయంబులను గేకయు లేవురను శరద్వయం బులను ధృష్టద్యుమ్ననిని నిరువదింటను శిఖండిని మూఁటను ధర్మనందనుని నైదుదూపులను నేసి మటీయు ననేకనరతురగద్విరదరథనికరంబులం బటు ప్రదరశతంబుల నొప్పించె నప్పుడు.

111. తే. అతనిచాపంబుఁ గుంతీసుతాగ్రజుండు
నఱకఁ బెఱవారు వొదివిన నుఱక వారి
నెల్లఁ గుంభజుఁ డమ్మలవెల్లిఁ దేల్చి
[1]యురవడించి యాసైన్యంబు ను బ్బడంచె.

112. వ. కౌరవపతియు మగిడి యాసైంధవుకడకుం జనియెఁ దదనంతరంబ కేకయ మహీనాథుండు మార్కొని.

113. క. గురుఁ డెన్నిశరము లేసిన
వెరవున నన్నింటి నన్ని విశిఖంబులఁ దా
మరలిచి బ్రహ్మాస్త్రపరి
స్ఫురణము సూపినఁ దదస్త్రమున[1]న యడంచెన్.

114. క. మటీయు నతనిమెయిబాణము
లఱువది [1]గిటీగొలుప నాబ్భహత్ఘ్న త్రుం డే

---

110. 1. గాంత్య - కొన్ని ప్రతులు.

111. 1. యురము నొంచి యా సైన్యంబు - వ.

113. 1. నతం డడచెన్ - కొన్ని ప్రతులు; నమరఁ జెన్ - వ.

114. 1. గీల్కొలుప - కొన్ని ప్రతులు.

ద్రెఱ సూతు నొంప నాతం
డటీముటి వారాచతతుల నవ్విభుఁ బొదివెన్.

115. తే. చిక్కువడఁ జేసి చనుమఱి యొక్కదొడ్డ
నారసమ్మున బిట్టేయ నరవరుండు
ద్రెళ్లె శిశుపాలతనయుండు ధృష్టకేతుఁ
డమ్మహావీరుపై వీఁక నడరి యపుడు.

116. క. వెనుమంట నుఱుకు శలభం
బునుబోలెం [1]గవిసి కోలుపులిఁ గోలన్ ద్రవే
సినమూడ్కి నేసె నటువది
మునిశితబాణముల నశ్వసూతయుతముగన్.

117. తే. బాణఘట్టనఁ గటకటఁ బడి గురుండు
విల్లు ద్రుంచిన నొండొకవింట నొంచె
నాతఁ డక్కుంభసంభవుఁ డతని విరథుఁ
జేసి యావిలు [1]దునిమినఁ జేవ నెడక.

118. క. గద [1]వై చిన నది ద్రోణుని
ప్రదరంబుల నడఁగఁ దోమరము శక్తియు బె
ట్టిదముగ నతఁ డడరించిన
మదమున నయ్యోధవరుఁడు మడియించె నెడన్.

119. వ. ఇట్లు [1]విగతసాధనుం జేసి.

---

2. గవ్వెన్ – ఉ. ఊ. ఎ. ఏ. ము; నొంచెన్ – త. ర.

116. 1. గదిసి – కొన్ని ప్రతులు.

117. 1. ద్రుంచిన – చ. ఝ. వ.

118. 1. వైచె నదియు – ల. కొన్ని ప్రతులు; సాచి మరియు ద్రోణుని – వ.

119. 1. విగత – శ. ష. కొన్ని ప్రతులు; వికల – వా.

120. క. ఆలోచన మెఱుఁగారెడు
వాలికనారసము చేదివరుహృదయమునం
గీలించినఁ [1]బొడ వెగయుచు
నేలం బడి తన్నికొని చనియె జము[2]కడకున్.

121. క. కని యాతని[1]కొడుకు కడలుం
గనలుం బిరికొనఁగఁ దన్నుఁ గవిసినఁ బొదివెన్
ధనురాచార్యుఁడు శీఘ్రం
బున బెబ్బులికొదమ [1]లేడిఁ బొదివిన[2]మాడ్కిన్.

122. తే. పొదివి యవలీల నాతనిఁ బొలియఁ జేయఁ
సమదగతి మాఱుకొని జరాసంధతనయుఁ
డస్త్రగురు నొంచుటయు నతఁ డల్గి యతని
గూల్చెఁ దత్సైనికులు గనుంగొనుచు నుండ.

123. వ. అట్టియెడ వడముడి ధృష్టద్యుమ్నుండు విన నవ్విప్రవరుం డప్రతిహత[1]తప
స్సిద్ధుండు గాకేమి చూపులన దహించునట్ల తూపులవేఁడిమిం బగఱరూప
డంచుచున్నవాఁ డనిన నాద్రుపదనందనుం డతని మార్కొనం గడంగునెడ
నాతనిం దలకడచి.

124. ఆ. ఉత్త్రవర్మ గురునిచాపంబు ద్రుంచిన
వేఱ యొక్కదొడ్డవిల్లు రయము
మెఱయఁ గొని యతండు మెఱుఁగులు గిటికొను
నారసమున వానినామ మడఁచె.

---

120. 1. బోడిమి సెడి - ట. వ. వీ. శ. ష. స. శ$_1$; పొడవుకె (నె)గసి - ల. కొన్ని ప్రతులు. 2. పురికిన్ - ఘ. ణ. వ.

121. 1. కొడుకు గనుల గనలుం బిరికొన - వ; కొడు కనలము గనుగవ బిరికొన - ఉ. ఠ; కొడుకు కలక గనలుం - ణ. 2. లేటి బొదివిన - కొన్ని ప్రతులు. 3. భంగిన్ - పెక్కు ప్రతులు.

123. 1. తపస్సిద్ధుండు - ర. ల. శ. ష. కొన్ని ప్రతులు; తపస్సింధుండు - ఙ. ఒ. త. వీ; తప స్త్రీవ్రుడు - వా.

125. ఉ. అప్పుడు చేకితానుఁడు [1]శశాళుగముల్ గురుమేనఁ గ్రుచ్చి తే
రొప్పఱ సూతు నొంచి తురగోద్ధతి మాన్ప నతండు గన్నులన్
నిప్పులు రాలఁ దద్భుజము నిష్ఠురబాణహతంబు సేసి వే
కప్పె శరాళి సూతుఁ[2]డు దెగన్ హరు లోటటి గ్రేళ్లు వాఱఁగన్.

126. వ. ఇట్లు విరథుం డై చేకితానుం డోటమి కోర్చి యమ్మొయిన తొలంగె
ని త్తెఱుంగున.

127. క. వెక్కుండ్రుదొరలు దనపే
రుక్కున రూ[1]పఱఁగ ద్రోణుఁ డుద్ధతిఁ దోడ్తో
వెక్కఁగ నితఁడు కుమారుం
డొక్కొ యనఁగ ముదుకఁ డయ్యు [2]నుగ్రత [3]మెఱసెన్.

128. వ. ఆసమయంబునం బాంచాలపతి యీ బ్రాహ్మణుండు వృషభంబు[1]లుంబోని
భూపాలుర నెల్లను సృగాలంబుల కాహారంబు సేయుచున్న వాఁడు వారింప
వలదే యని కడంగి మొనలం బురికొలిపికొనుచు నక్కజం బగుకయ్యంబు
సేయుచుండం బాండవాగ్రజుం డాత్మగతంబున.

–: ధర్మరాజు భీముని నర్జునునకుఁ దోడ్పడఁ బుచ్చుట :–

సం. 7–102–4

129. ఉ. అర్జునుఁ డొంటి వోయె నని [1]యక్కడఁ బుచ్చితి బాహుసారవి
స్ఫూర్జితు సాత్యకిం బెలుచఁ బోవుటయుం గనుఁగొంటి నిద్దఱున్
దుర్జయశత్రుసైన్యముల దొందడి సేమయిరొక్కొ విక్రమా
వర్జితవైరి భీముఁడును వారికిఁ [2]దోడుగ నేఁగు చెట్లొకో.

---

125. 1. దశాశుగముల్ – వెక్కు ప్రతులు. 2. డడగన్ దురగంబులు గ్రేళ్ళు – ఖ. గ. శ. ష.

127. 1. పణగ – ఎ. ఝ. ల. 2. నురువడి – వెక్కు ప్రతులు; నుద్ధతి – గ. వ. 3. గవిసెన్ – త. ర.

128. 1. లు వోని – కొన్ని ప్రతులు.

129. 1. యక్కట – వ. 2. దోడ్పడ – కొన్ని ప్రతులు.

180. క. తమ్ముఁనిఁ దలంచి కృష్ణుని
తమ్ముఁ బనిచె నాతనిం బదంపడి తనచి
త్తమ్మునఁ దలఁపఁడ ధర్మజుఁ
డెమ్మెయివాఁ డొక్కొ [1]నారె యీయున్నజనుల్.

181. కే. పెక్కుచోటుల నెటిఁగిన యుక్కులావుఁ
గలుగునీతనిఁ బనుచుట [1]కలుక నేల
యితఁడు గలయ వయ్యురువుర కెలమివచ్చుఁ
బనుతు [2]నేనటు శోకంబు వాయవలయు.

182. వ. అని బహువిధంబుల విచారించి నిశ్చయించి.

183. ఆ. భీముఁ జేర నరిగి బీభత్సు నీ[1]తమ్ముఁ
నని యెలుంగు గళమునందుఁ దగుల
నశ్రు లొలుక మాట యట నెప్పలేఁ డతఁ
డార్తి [2]సూచి యిట్టు లనియె నతఁడు.

184. క. ఏము గలంగినయప్పుడు
నీమహిమయ మమ్ముఁ దేర్చు నీకును గలఁగన్
భూమిళ తగునె యివ్విధ
మేమిటఁ బాటిల్లెఁ బనుపు మేపని కైనన్.

185. చ. అనవుడు నాతఁ [1] డి ట్లనియె నక్కడ నప్పుడు పాంచజన్యని
స్వనము వినంగ నైన నట సాత్యకిఁ బుచ్చితి నేమి పుట్టెనో
యను[2]వెత నిప్పు డద్దెస భయం[3]బు దిగంబడ నీవు వోయి పా
ర్థునిఁ గని సింహనాదమున రోదసి నింపుము మాకు నింపుగన్.

---

180. 1. యనరె – ల. పి. శ. ష. కొన్ని ప్రతులు.

181. 1. కులుక నేల – ఐ. జ. బ. వ. 2. నెట్లు నా శోకంబు – పెక్కు ప్రతులు.

183. 1. తమ్ముడని – కొన్ని ప్రతులు. 2. సూచి యన్న కాత డనియె – ట.

185. 1. డిట్టు లను – కొన్ని ప్రతులు. 2. వెర – పెక్కు ప్రతులు. 3. బుడిపింపగ – ల. స. $శ_1$; బుడుగం బడ – వ.

136. క. నీతమ్ముఁగుఱ్ఱి రూపసి
నీతివిదుఁడు సకలసుగుణనిధి మద్భక్తుం
డాతని కెడ రగునో యను
చేతోగతి పల్లటిల్లఁ జేయదె తాల్మిన్.

137. ఆ. అనిన భీముఁ డిట్టు లనియెఁ ద్రౌపది రథ
ధ్యముల సారథిని శరాసనంబు
నెఱుఁగు దతనికొలఁది యెఱిఁగిన[1]యదియ నీ
కేల వగవ నిపుడ యేను బోదు.

138. వ. దేవరయాజ్ఞఁ దల [1]నిడికొని చని యాకృష్ణులఁ గృష్ణానుజునిం గలసి యిక్కడ కెఱుక సేయుదు నని పలికి పాంచాలనందనుం గనుంగొని కుంభసంభవు బలిమియు నతనిప్రతిజ్ఞ తెఱంగును నెఱుంగుదు వేనఱి కుండుము నాకుం [2]బోక గర్జంబు గాదు గా కున్న నేలినవానియానతి నడపవలయు ననవుడు నతండు.

139. క. వినుము భవత్సేనాపతి
తనువునఁ బ్రాణములు గలుగ ధర్మజు[1]దెసకుం
జనుదెంచువాఁడె ద్రోణుం
డనుమానము దక్కి యరుగు మర్జునుకడకున్.

140. వ. అనిన ధృష్టద్యుమ్ను పలుకుల కూఱడిల్లి యనిలతనయుం డన్న చరణంబులకుం బ్రణతుం డై యాలింగనంబును నాశీర్వాదంబునుం బడసియున్న యప్పుడు శార[1]శంఖవిరావంబు వీతెంచిన నవ్విభుం డవ్వీరున కిట్లనియె.

141. క. విను పాంచజన్యపటుని
స్వన మదె [1]యిది మఱఁది యెడరుసై రింపక కృ

---

137. 1. యధిప – ల.

138. 1. మోచికొని – ద. వ. 2. బోవుట – కొన్ని ప్రతులు.

139. 1. గడకున్ – త. ద. ర.

140. 1. శంఖారావంబు – ద. ప. బ.

141. 1. యట, తన(మఱది) – అని పాఠములు.

ష్ణునిరణము సేయురభసం
బని తలఁచెద [2]నెయ్దు మెయ్దు మధికరయమునన్.

142. వ. అనవుడు సవిశేషకల్పితం బగురథంబు రవంబును దూర్యనినదంబును దవ
సింహానాదంబునుం జెలంగ విశోకునిసారథ్యసామర్థ్యంబున రథ్యంబులు
నెఱయ మెఱయం గదలి గొనయంబు సారించి కురుబలంబు నవలోకించుచు
నడరు నవ్వడముడిం దలపడి నీకొడుకులు దుశ్శలచిత్రసేనకుండభేదివివింశతి
దుర్ముఖ[1]దుస్సహులును వికర్ణశలవిందానువింద సుముఖదీర్ఘబాహుసుదర్శ
బృందారకులును సుహస్తసుషేణదీర్ఘలోచనాభయరౌద్రకర్మసుకర్మదుర్వి
మోచనులును వివిధవిశిఖంబులు వరగించుటయు లేల్లగమిం జూచి పొంగు
సింగంబుచందంబునం జెలంగి యాశరంబులు వారించుచు వారిం గదిసి
బృందారకుం దెగఁ జూచి యభయరౌద్రకర్మదుర్విమోచను లనుమువ్వుర
మూఁడువెడంద[2]దూపులం దునిమిన.

148. క. చలమునఁ బోవక [1]వెనఁగిన
నల వేర్పడ నతఁడు విందు ననువిందసుశ
ర్మ్మలఁ జంపి సుదర్శను బె
ట్టిలవైఁ బడి యపుడు సావ నేసె నరేంద్రా.

144. క. వెఱవారు వెఱచి నలుగడఁ
బఱచిన వాయుసుతుఁ డార్చి పఱవె రథం బా
తెఱపిన యరుగుట గని గురుఁ
డుఱక యతనిఁ దాఁకి కవ్వె నుగ్రాస్త్రములన్.

145. వ. ఇట్లు నిలువరించి నిటలంబున నారాచంబు నాఁటించి యక్కుంభసంభవుండు
దనమనంబున వీఁడు విచ్చనట్ల [1]న న్ననుసరింపఁ గలవాఁ డని తలంచి
యప్పవనతనయు నుద్దేశించి.

---

2. యేగు మేగు మధిక - ద.

142. 1. దుష్ప్రహులును - పెక్కు ప్రతులు. 2. వాతియమ్ములం - త.

143. 1. పొదివిన - ఐ. ఓ. ణ. ద. ర. వ.

145. 1. నన్ను (తన్ను) నోసరింప - గ. బ.

148. క. నను గెలిచి కాక నీ కి
మ్మొన సొరఁగా నెట్లువచ్చు మును నీతమ్ముం
డనుమతుఁ డై కాదే చొరఁ
గనియె ననుఁడు నతఁడు గన్నుఁగవఁ గెంపారన్.

147. క. నరుఁ డొకరథికుని యనుమతిఁ
జొరఁ దలఁచునె మనుజసేన సురబల మైనం
దెరలిచికొని విచ్చలవిడి
నరుగుం దన[1]వలయునెడకు నది యట్లుండెన్.

148. చ. ప్రియములు వల్క ని న్ననుసరింపఁగఁ జార్థుఁడు గాఁడు సుమ్ము ది
ర్జయభుజశక్తి నిర్మథితశత్రుఁడు భీముఁడు గాని నీవు దం
డ్రియు గురుఁడుం బ్రియుండు నని ప్రీతి [1]యొనర్చెదఁ బూని వైరికిన్
జయ మొనరింతు గాక యని సైఁతునె దర్పము సూప కుందునే.

149. వ. అని పలికి.

150. మ. గద సారించి చెలంగి వైచిన భుజాగర్వంబు సాలించి య
మ్మదకం డుర్వికి దాఁటి పోయె నది రశ్ముల్ మింటఁ బర్వంగ బె
ట్టిద మై ప్రోయుచు వచ్చి బల్పిడుగు మూడ్కిం దాఁకుడున్ గుట్టముల్
సదిసెఁ సారథి ప్రమ్మగిఁ దేరు వొలిసెఁ సైన్యంబు [1]భీతిల్లఁగన్.

151. వ. అప్పు డమ్మేటిమగండు.

152. క. మనమూఁక దటిసి యుద్ధతిఁ
జనఁ జన నీనందనులు వెసం దాఁకియు ను
ల్బినయతనివీఁక కోర్వక
కనుకని సిగ్గు నెడి పాఱఁగా గురుఁ [1]డంతన్.

---

147. 1. వలచి నెడకు - వా; వలసి నెడకు - ఆ. ఔ. ల; వలయు - వెక్కు ప్రతులు.

148. 1. యొనర్చినఁ బూని - ప. బ. వీ. శ. ష.

150. 1. భైన్యంబుగాన్ - ఔ. ఝు. య. హ.

152. 1. డలుకన్ - జ. ఐ.

153. క. ఒండొకతే రెక్కి సము
ద్దండతఁ జని భీమసేనుఁ దాఁకి శరము లొం
డొండ నిగిడించి నొంచిన
గం డడఁగక యతఁడు కనలు గదిరినమదితోన్.

154. చ. అరదము డిగ్గి యప్పటుశరావళి కోర్చి మొగంబు వాంచి స
త్వరుఁ డయి వాన వైఁ గురియ వంచినమస్తక మొప్పఁ బోవుసుం
దరవృషభంబు [1]లీలఁ జని దర్ప మెలర్పఁగ నొక్కచే నొగల్
వెరవునఁ బట్టి తేరు ప్రజ విస్మయ మందఁగ [2]వీచి వైచినన్.

-: భీముఁడు ద్రోణాదిరథికుల నతిక్రమించి యర్జునుఁ జేరబోవుట :-

సం. 7_102_88

155. ఆ. నుగ్గునూచ మైన నగ్గురుఁ డొండొక
యరద మెక్కి యల్ల నరిగె సేన
మొగమునకు రయంబు మిగుల విశోకుఁడు
దేర భీముఁ డెక్కెఁ దేరు ప్రీతి.

156. వ. ఇవ్విధంబున ధనురాచార్యు [1]బెట్టు వఱచి బిట్టు సనువాఁ డెట్టిబిరుదున [2]కెదు
ర్పం జాలక భోజబలంబును గాంభోజానీకంబును యవనాదిమ్లేచ్ఛసై న్యం
బులునుం బసులు పులికిం జాఱు తెఱంగునం గలంగి పఱచె న ట్లప్రతిహత
గతిం బోయి సాత్యకిసమరోల్లాసంబు గనుంగొనుచు నట కడచి యవ్వడ
ముడి దివ్యరథంబు మెఱయఁ గౌరవ్యయోధులతోడం [3]బెనంగుసవ్యసాచిం
[4]జూచి సింహనాదంబు సేసిన నతనిం గనుంగొని ప్రియంబున నయ్యర్జునుం
డును హరియును గర్జారవంబుల గగనంబు నినిచి రమ్మహారవంబు లాక
ర్ణించి యుధిష్ఠిరుండు భీమసంజ్ఞాపనంబునకు సంతుష్టాంతరంగుం డై తన
లోనన యతని నగ్గించి యన్నరనారాయణుల యెలుంగులు వినం గనుట

---

154. 1. చాడ్పునను - వ. 2. త్రిప్పివైచినన్ - ట. వ.

156. 1. బెండు వరచి - ద. 2. కెదురం జాలక - పెక్కు ప్రతులు. 3. బోరు - ఔ. వీ. ళ. ష. కొన్ని ప్రతులు. 4. జూచి వ్రేల్మిడి సింహ - వ.

కుం బొంగుచు నప్పార్థుండు దనోప్రతిజ్ఞ నెఱపి వచ్చి తన్నుం గాగిలించి కొనుటం గోరుచుం గౌరవపతి యిమ్మెయిం దమ్ములు బంధులుం దెగం బొలియుట దెలిసి యయినను వీరునకుం జొచ్చి యున్నవారి నైనం గాంచి కొనునొకో యని యూహించుచుఁ గయ్యంబు సేయుచుండె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె.

157. ఆ. ఇట్లు సింహనాద మిచ్చిన భీమని
మార్కొనంగ మగఁడు [1]మనబలమునఁ
గలిగెనేని మదాత్మజులఁ [2]గాల్పఁ బుట్టిన
చిచ్చు వాఁడు వానిఁ జెనయు టరిది.

158. చ. అనవుడు నాతఁ డిట్టు లను నమ్మనుజేంద్రున కద్దు కర్ణుఁ డ
య్యనిలతనూజు మార్కొని రయంబున వింశతిసాయకంబు లే
సిన నతఁ డేడుతొమ్మిదులు చెచ్చెర నేసి [1]సిడం బొకంట నే
పునఁ గుదియించె నారథికపుంగవు లట్లు దొడంగి యుద్ధతిన్.

159. వ. వెనంగునెడ భీమసేనుండు.

160. క. సూతసుతుపిల్లు ద్రుంచిన
నాతఁడు బలుపింట గొంచె నతని వెస మరు
త్సాతి యదియుఁ ద్రుంచుచుఁ ద
త్సాతునిఁ దురగములఁ ద్రుంచె దుర్దమలీలన్.

161. ఆ. విరథుఁ డై యతండు వృషసేనురథ [1]మెక్కఁ
బాఱుటయును గలఁగఁ బాఱె సేన

---

5. ప్రతిన – కొన్ని ప్రతులు. 6. చుండె – శ. కొన్ని ప్రతులు. 7. దీనతకుం బొచ్చి – ఔ; తెరంగునకు – ట. బ.

157. 1. మనల యందు – ఇ. 2. గూల్ప – వ.

158. 1. శరం బొకంట నేపున నిగుడించి – శ. ష. హ. కొన్ని ప్రతులు; ననంప వెల్లి యేపున – ఆ. గ.

161. 1. మెక్కి పారుటయును – ఉ. వ. శ. ష.

లట్టియెడ నృపాలుఁ డాచార్యుపాలికిఁ
జనియెఁ దేరు దోలికొని రయమున.

-: దుర్యోధనుఁడు ద్రోణుని దూఱినాడుట :-

సం. 7-116-1

162. వ. చని యడిచిపాటు గదుర నతనితో ని ట్లనియె.

163. క. నరుఁడును సాత్యకియు వృకో
దరుఁడును మనసేనఁ గలఁచెదరు సైంధవుఁ జే
రి నీకుఁ దగునె నరునిం
జొరనిచ్చితయేని వారిఁ జొర నీ ననఘా.

164. క. సమరంబున నీ వోడుట
సముద్ర మింకుట జయించె సాత్యకి గురుఁ గ
య్యమున ననియెఁగుజనవా
దము మేలుగఁ దలఁచితొక్కొ ధనురాచార్యా.

165. క. ఈభంగి నీ వడంగుట
మాభాగ్యము గాక యింక మాటలు వల దీ
క్షోభం బెట్టు లుడుగుఁ జెపు
మా భవదీయబలశౌర్యమతులకుఁ దగఁగన్.

166. చ. అనవుడు నాతఁ [1]డిట్టు లను నక్కడ నిక్కడ నొక్కరూపునఁ
మనమొన కైనయీయెడరు మాన్పఁగ నోపినయంత మాన్పెద
న్వినుఁ[2]ము విశిష్టకార్య మవనీవర సైంధవుఁ గాచికోలె య
ర్జునునకు నీకునుం గలిగె జూదము [3]నేఁ డధికంపుటొడ్డుగన్.

---

166. 1 డిట్లనియె - కొన్ని ప్రతులు. 2. మవశిష్టకార్య - ఆ. చ. భాకూ. 3. నేడధికంపు టొడ్డుగాన్ - మ. ర. వ. హ. కొన్ని ప్రతులు. వా డధికంపుటొడ్డుగాన్ - ఖ. చ. ఝు. య. వ. శ. ష; నాడధికంపు - వా. ష.

167. క. మును శకుని బుద్ధిమై గెలి
చినయది యస్థిరపు గెలుపు [1]నెడ కీజూదం
బున వెడలఁ జాటు సూవే
మనవెరవును లావుకలిమి మనుజాధీశా.

168. వ. కావున నీవు సుస్థిరోత్సాహుండ వై సాహాయ్యంబునకు నద్దెవ నున్న కర్ణాదులం గొని కవ్వడి మొదలగు నమ్మువ్వురకుం జాలి సింధు[1]రాజరక్షణంబు నిర్వహింపు మేను [2]సేనాముఖంబున నిలిచి తక్కినయందఱ నిలువరించుట మేలు నీతో వచ్చుట కర్జంబు గాదు పో మ్మనుటయు నతండు మరలి తమ్ముం డాన పురికొలిపికొనుచు నట నసియె నప్పుడు యుధామన్యుండు నుత్తమౌజుండును మున్ను కృతవర్మచేత నివారితు లై నరునితోడి వలుమం జనక కెలని కుటికి యటిముటి మనమొన దెరల్చికొని బయలికి వెడలి కపిధ్వజగాండీవగుణారావంబులకతంబున నతనియున్న యెడ యుపలఁించి తిరిగివచ్చి బలువున మనబలంబు వాయఁ జూపి కొని చొచ్చి వివ్వచ్చుం జేరవచ్చుచున్నం గని యక్కురువిభుండు వారల వారింపం గడంగిన.

169. క. ఆయిరువురతో నజ్జన
నాయకునకు నయ్యె దారుణం బగురణ మం
[1]దాయతనృపచాపము రో
పాయత్తత నుత్తమౌజుఁ డార్చుచుఁ [2]దునిమెన్.

170. తే. తునిమి తోడన యుర మూడ మునిశితాస్త్ర
చయము నిగిడింప రా జొండు చాప మెత్తి
యతనిహయముల సారథి నవనిఁ గూల్చె
నాతఁ డరిగె యుధామన్యునరదమునకు.

---

167. 1. నెడమికి జూదంబు – ర; సింధుజ జూదంబు – ఖ. చ. ఠ. ప. వ; (సమాసము చింత్యము) సింధుజు జూదం – శ.

168. 1. రాజు ప్రాణంబులు – ఖ. ఘ. మ. వ. వీ. శ. ష. స. $శ_1$. 2. సేన మొగంబున – ఈ. ఉ. ప. వీ. శ. ష. 3. తోడ నరుగం బడక – పెక్కు ప్రతులు.

169. 1. దాయెడ నృపుచాపము – అ. ఆ. ఉ. ఊ. కొన్ని ప్రతులు; దాయత నృపు చాపము – కొన్ని ప్రతులు. (పాఠమంత సరసముగా లేదు). 2. ద్రుంచెన్ – ఒ. ట. వ.

171. క. అరిగి తురగముల సూతుం
బొరిగొన విరథుఁ డయి నృపతి పొలి వోవక యు
ద్ధురగతి గద గొని చని త
త్తురగంబుల సారథిని జిదుర్పలు సేసెన్.

172. కే. రథము డిగ్గి తొలంగి రారథికు లమ్మ
హీశుఁ డేతెంచి యొక్కొ మద్రేశు[1] తేరు
వారు నీయోధు లిరువుర వారిసమరి
యారథము లెక్కి యర్జునుఁ జేరఁ జనిరి.

173. వ. అనుటయు నాంబికేయుండు సంజయున కి ట్లను మనవా రెల్లం గర్ణుండు
గొంతేయుల గెలుచు నని యాసపడుదు రాధర్మతనయుం డాతనియాటో
పంబు [1]దలంచి రేలెల్లను గన్ను [2]మూయండు.

174. ఆ. అట్టి జెట్టి యనిలుపట్టిచే విరథుఁ డై
పోయి పోయి[1]నట్లు పోయెఁ గాని
మరలి కయ్యమునకుఁ జొరఁ డెట్టు లాతని
తెఱఁగు సెప్పు నాకుఁ దేటపడఁగ.

175. చ. అనవుడు నాతఁ డిట్టు లను నన్నరనాథున కట్లు సూతనం
దనుఁ బొరివుచ్చి భీముఁడు [1]మదంబున నర్జునుదిక్కు వోవఁగా
గని యతఁ డాయితం బయి తగం దనపే రెలుఁగె త్తి పిల్చె నా
[2]ధ్వని విని యావృకోదరుఁ డుదగ్రగతిఁ మరలెఁ మహీశ్వరా.

176. వ. అట్లు [1]దార్కొని యర్కప్రతాపు లగునయ్యిరువురు నొండొరువుల శరం
బులు దూలించుచుఁ దురంగంబులయంగంబులం దూపులఁ గీలించుచు సార

---

172. 1. రథము - కొన్ని ప్రతులు.

173. 1. దలంచి పగలును రేలును - ఇ. ఉ. ఒ. ఘ. డ. వ. 2. మూయకుండు - కొన్ని ప్రతులు.

174. 1. నట్లపోయె - కొన్ని ప్రతులు.

175. 1. ముదంబున - అ. ఆ. ఇ. ఈ. ల. హా. కొన్ని ప్రతులు. 2. తనివిని - అ. ఆ. ఇ. ఉ. కొన్ని ప్రతులు.

176. 1. మార్కొని - ఒ. వ.

థుల బెట్టు వఱుచుచుఁ జాపంబులు విఱుచుచు మైమఱువు లఱువుల్లు
సేయుచు మేనులు నెత్తుట జొత్తిల్లఁ జేయుచు నొండొరులకు వేఁడిమి
సూపి యేపునం బెనంగునెడ నయ్యనిలతనయుండు.

177. క. విలు దుమురు సేసి గుఱ్ఱం
బుల సూతునిఁ బిలుకుమార్చి భుజగనిభశరం
బులఁ [1]జేడ్పటిచిన సిగ్గటి
కలఁగి పఱచి యొండురథముఁ గర్ణుం డెక్కెన్.

178. క. అన విని ధతరాష్ట్రుం డి
ట్లను నమ్మినబంటు పిఱికి యై యిటు పఱవం
గని మందబుద్ధి దుర్యో
ధనుఁ డేమని తలఁచె నొక్కొ తన[1]చిత్తమునన్.

179. వ. అది య ట్లుండె నాకర్ణునిబింకంబు [1]పిదప నెట్లయ్యె ననవుడు సంజయుం
డతని కి ట్లనియె.

180. తే. ఆననంబునఁ గ్రోధమహానలంబు
భీషణముగ రాధేయుండు భీముదెసకు
మరలి [1]యురవడిఁ గవియ నయ్యిరువురకు మ
మహోద్భుతం బగుసంగ్రామ మయ్యెనధిప.

181. క. బలుడేగలకై వడి బె
బ్బులుల[1]పగిది మత్తకరులపోలిక దర్పో
జ్జ్వలసింహంబులచాడ్పున
నలవుఁ జలము మెఱయఁ బెనఁగి రారథికవరుల్.

---

177. 1. గీడ్వరచిన – ఇ.

178. 1. యుల్లములోన్ – త.

179. 1. పదంపడి – ఐ.

180. 1. యురువడి – పెక్కు ప్రతులు.

181. 1. గతిన్, కరణి – అని పాఠములు.

182. క. వెనఁగునెడం గర్ణునిది
క్కునఁ జతురంగములు బెట్టుగోల్తల నాభీ
మునిమీఁదఁ గవిసి మంత్రిం
చినయట్టులు గూలె నతనిచేతి[1]బలువునన్.

183. వ. అనవుడు నాంబికేయుండు.

184. క. తొడరెడుకొలఁదియె వానికి
వడముడిపుజవిక్రమం[1]బు వారల మన మె
ప్పుడు వినమె కర్ణు వినమో
యడిబీరపుఁ దులువ గెలుచునట్టే పాండవులన్.

185. ఉ. సూతసుతుండు పాండునృపసూనులఁ బోర జయించు నంచు గ
ర్వాతిశయంబునన్ [1]మనమదాంధుఁడు కృష్ణుఁ దృణీకరించి సం
ప్రీతిగ సంధి సేయఁడ యవేతకళంకులు వారు వారి కే
లా తగ వేది ద్వైవము దలంచు రణంబునఁ జేటు సంజయా.

186. వ. తానును తమ్ములుం జెడుదు రింతియ కాక యొండు గలదే యది య
ట్లుండె భండనంబు తెఱంగు సెప్పు మనిన నమ్మనుజపతికి నాసూతసంభవుం
డి ట్లనియె.

187. చ. సమసినసేనఁ జూచి రథసంఘనఁ గర్ణుఁడు భీముఁ గిట్టి ద
ర్పము సిగురొత్త ముప్పదిశరంబుల నొంచినఁ గెంపుసొంపు వ
క్త్రమునకు [1]నొప్పు సేయఁగ నతండు వెసన్ విలు ద్రుంచి సూతుప్రా
ణముఁ గొనినం జలం [2]బెదఁ బెనంగొన వాహనచోదకుండు నై.

188. వ. [1]కర్ణుండు శక్తి [2]వై చిన.

---

182. 1. బలుపునన్ - వీ. కొన్ని ప్రతులు.

184. 1. బవార్యబలము నేర్పడ - ఎ. జ. ట. బ.

185. 1. ఘనమదాంధుడు - అ. గ. ద.

187. 1. జెన్ను సేయగ - ఇ. 2. బెడ - వ. కొన్ని ప్రతులు.

188. 1. కర్ణుండు - ఊ. ఏ. త; అతండు - వా. కొన్ని ప్రతులు. 2. యడరించిన - త.

189. క. ఎనిమిదితునియలుగా నది
దునిమి మరున్నందనుండు తొమ్మిదిశరముల్
తను వాడ నేయ బలువిలు
గొని యన్నియ కర్ణుఁ డేసెఁ గ్రూరాస్త్రంబుల్.

190. క. వాని నెడ నటికి యప్పవ
మానతనూభవుఁడు నిశితమార్గణములు వై
వై నిగిడింపఁగ రాధా
సూనుండును సాయకముల [1]సోనలు గురిసెన్.

191. క. [1]చెలఁగుపటుసింహనాదం
బులు ఱంకెలు గాఁగ వారు పొలిచిరి వృషభం
బులక్రియ నొండొరులకు మా
ర్మలయుచుఁ దాకుచు నుదాత్త[2]రథసోజ్జ్వలు లై.

192. ఉ. అత్తఱిఁ గర్ణునిల్లును హయంబులు నుగ్గుగఁ జేసి నెత్తుటన్
జొత్తిల మేన బాణములు సొన్ప మరుత్సుతుఁ డార్చె నార్చినం
జిత్తము దల్లడిల్లఁ గురుసింహుఁడు దుర్జయుఁ [1]బన్న నాతఁ డ
త్యుత్తమసాహసప్రకటితోద్ధతి నాజగజెట్టిఁ దాఁకినన్.

198. తే. బలము లచ్చెరు వంద నట్లలవు మెఱయ
నీసుతుఁ డనిలసుతుఁ డాఁకి నిశితసాయ
కముల నొప్పించి రథతురంగముల నొంచి
సూతు [1]నోనేయఁ గ్రోధవిస్ఫూర్తి నతఁడు.

194. క. తురగములతలలు సూతుని
శిరము నతనిమస్తకంబు శితశర[1]షట్క
---

190. 1. సోనగ గురిసెన్ – వ. స. శ$_1$.

191. 1. చెలగి – పెక్కు ప్రతులు. 2. మహిమోజ్వలు లై – వ.

192. 1. బన్నె, బుచ్చె – అని పాఠములు.

193. 1. నేయుడు – ఐ.

194. 1. వర్ష – ఒ. ణ.

స్ఫురణమున ధరణిమీఁదం
దొరఁగించెం గర్ణుఁ డేడ్పుతోఁ గనుఁగొనఁగన్.

195. వ. ఆలోనన సూతసూనుండు రథంబు సన్నద్ధంబు సేసికొనినవాఁ డగుట [1]నప్పాండుతనయుం దలపడియె నమ్మేటిమగలు కోపంబులు నాటోపంబులు బలంబులుఁ జలంబులు శౌర్యంబులు ధైర్యంబులు మెఱయు తెఱంగునం బెనంగి రట్టియెడ.

196. మ. ఖరనారాచము భీమువఱుమున నాకర్ణుండు కాహాబలా
ధరణుం డై నిగిడింప నుచ్చి చని భూభాగంబు నాఁటంగ నా
తురతం బొంద కతండు నిష్ఠురగదం ద్రుంచెం దురంగంబులన్.
ధరణిం గూల్చె ధనుర్విలాస మలరం దత్సూతునిం గేతువున్.

197. మ. విరథుం డయ్యును రాధనందనుఁడు [1]దోర్వీర్యం బవార్యంబుగా
శరజాలంబుల భీముఁ గప్పుట మహాశ్చర్యంబు గావించె భూ
వరుఁ డంతం దనతమ్ము నారథికుఁ గావం బంచె నాదుర్ముఖుం
డు రయం బారఁగఁ దాఁకె [2]భీమునకు నాటోపంబు దీపింపఁగన్.

198. క. అయ్యంగరాజుతోడం
గయ్యము సేయుచును దుర్ము[1]ఖప్రాణంబుల్
సయ్యనఁ దొమ్మిదియమ్ములఁ
[2]గ్రుయ్యక డయ్యక యతండు గొనియెఁ నరేంద్రా.

199. వ. ఇట్లు భవదాత్మజుండు వడుటయు.

200. ఉ. ఆతనిఁ జూచి కన్నఁగవ నశ్రులు గ్రమ్మఁగ సూతసూతి తో
కౌతురుఁ డై తదీయరథ మల్లన యెక్కఁగ భీమసేనుఁ డు

---

195. 1. న ప్పాండవ సింహుం - ఇ. బ. వ. వీ. శ. ష.

196. 1. మడరన్, మమరన్ - అని పాఠములు.

197. 1. దోర్వీరత్వ మేపార - ఎ. 2. భీముడును - ఉ. ఠ.

198. 1.ఖు - కొన్ని ప్రతులు. 2. గుయ్యక - ఔ. క. ద. వీ. శ. ష.

ద్యోతితహేమభూషితచతుర్దళమార్గణవిద్దుఁ జేయుఁడు
న్నాతళరంబు లన్ని వెస నాఁచె నతండును [1]దద్భుజంబులన్.

201. వ. చానం గనలి యనిలతనయుండు

202. ఆ. వాఁడినారసములు మూఁడు కర్ణునిఱొమ్మి
గాఁడ నేయ [1]నాన గడచి నొవ్వు
భయముఁ గదురఁ జేయ రయమున నరదంబు
దోలికొని యతండు దొలఁగఁ జాచె.

203. వ. అనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కి ట్లనియె.

204. క. విను పౌరుషము నిరర్థక
మనుమానము లేదు దైప [1]మధికంబు మరు
త్తనయునిచే నారాధా
తనయుం డి ట్లగుట నెవ్విధంబునఁ దలఁపన్.

205. క. అట్టన నేల మహాబలు
పట్టికి సురభిచరదనుజపన్నగులును మా
[1]శ్వెట్ట రనినఁ గర్ణాదుల
కెట్టు నిలువవచ్చు వాని యెదురం దిర మై.

206. క. పాండవుల[1]గెలుచునాజి ని
తం డని యగ్గించు సూతతనయుని మత్పు
త్రుం డతఁడు భీము[2]నేపున
గం డడఁగినఁ జూచి మనసు గందక యున్నే.

---

200. 1. నద్భుతంబుగన్ – ఇ.

202. 1. లజ్జ – ఆ. జ. ట. బ. వ. శ; దాన గలుగు నొవ్వు – ఊ. ఏ. ఐ.

204. 1. మగ్గలము – ఎ. ఔ. ఖ. చ. జ. ద. బ. వ.

205. 1. శ్వెట్ట రనిన – కొన్ని ప్రతులు.

206. 1. గెల్చు నని నీతం డని – ద. ప. 2. నెపమున – ఒ. ఝ. న.

207. క. [1]వినఁడె జరాసంధాదులఁ
దునుమఁట మనదుర్జయుండు దుర్ముఖుఁడును ఖీ
మునితోడఁ బెనఁగువా రే
మని కర్ణునిఁ గావఁ బనిచె నశ్వాలకులన్.

208. క. పవనజుఁ డొక్కఁడె పెఱపాం
డవులును సాత్యకియు హరియు డాఁతురె యుగ్రా
హవమునఁ [1]ప్రాణము లావున
నవిజయ్యులు వారిఁ [2]దొడర నగునే తనకున్.

209. చ. అని పలుమాట లాడుటయు నమ్మనుజేంద్రునితోడ నాతఁ డి
ట్లను విష మెత్తి క్రోలి యది యంగము నారటపెట్ట నన్యులం
గినిసినయట్ల మీఁదు పరికింపక యమ్మెయి నీవు పాండునం
దనులకుఁ జెట్ట వై హృదయతాపము వచ్చి[1]నఁ బల్కఁ దొండులన్.

210. వ. ఊరక బవరంబుతెఱంగు వినుము నీతనయులు దుర్మర్ష ణుండును [1]దుర్మ
దుండును దుస్సహుండును విజయుండును విచిత్రుండును గర్ణునోటమి
సయిరింపం జాలక వడముడిం దొడరి తూపు లడరించినం జూచి యాసూత
సూనుండు దానును నతనిపయిం గవిసి యేసినఁ దద్విశిఖంబుల వారించుచు
మారుతనందనుండు.

211. ఆ. ఏచి కురుకుమారు లేవురఁ దురగసా
రథులతోడఁ గూడ రయము మెఱయ
వసుధఁ గూల్చె మెఱుఁగు వాలారు తూపు[1]లా
ఱాఱు నిగుడఁ జేసి యద్భుతముగ.

---

207. 1. వినమె - అ.

208. 1. ప్రాణంబులు విను మవిజేయులు - ల. వీ. శ. ష. స. శ1. 2. తోడ నగునే - వీ. శ. ష.

209. 1. ననొడ్లన్(ర్లన్) బల్కుదే - వ. వీ. శ. ష. స. శ1; న బల్కె దొడ్డులన్ - కొన్ని ప్రతులు.

210. 1. దుష్ప్రహుండును - కొన్ని ప్రతులు.

211. 1. ల నారు దొరుగ జేసి - ఏ.

212. క. అనఁ బడినరాచకొడుకులఁ
గని కర్ణుం డేటిబ్రదుకుగా బ్రదికెద నే
నని యింక నెన్నఁటికి లా
వని భీముని నొంపవలదె యని [1]శం పెసఁగన్.

213. అ. కదిసి డెబ్బదేనుకాండంబు లాతని
మేనఁ బఱపి యుబ్బు మిగిలి నవ్వ
నతఁడు నూటయేను శితవిశిఖంబుల
నతని నేసి చాపయష్టిఁ ద్రుంచె.

214. మ. రయమారఁ బలువిల్లు [1]పుచ్చుకొని యారాధాసుతుం డేయ దు
ర్జయుఁ డమ్మారుతి వొంగి సూతుని వెసం జానేసి విల్ ద్రుంచుచుఁ.
హాయసందోహముఁ గూల్చి [2]హాస్యమునకుఁ హాసంబు సేయఁ గద
న్నయదాకారత వైచె నాతఁ డది భగ్నం బయ్యె నాభీముచేన్.

215. వ. ఇట్లు గద ద్రుంచి వైవై నేయు పావని [1]బరవసంబునకుం [2]దెరలక
యొండుకోదండంబు గొని కర్ణుం డతనితనుత్రాణంబు దునియలు సేసి వెల్లే
సిన నతండును దదీయకంకటంబును భుజంబును భేదించె నిప్పరుసునఁ బాద
చారి యై పెనంగు నయ్యోధవరుం జూచి భూవరుండు సత్వరుం డై పను
పం జిత్రవిచిత్రచిత్రాతచారుచిత్రులును [3]జిత్రధ్వజచిత్రాయుధచిత్రకర్మ్మ
[4]లును శరాసారంబులు బరగించుచు ధర్మ్మపుత్రానుజుం దాఁకిన నతండు
మహావాతపతిత భూరువాప్రతతిభంగి దోఁప నక్కుమారసప్తకంబును [5]రథ
సప్తిసారథిసహితంబుగాఁ [6]బొడ వడంగంజేసె నాసందునఁ గల్పితస్యందనుం
డై యాసూతనందనుం డప్పాండునందనునిపై నురవడించిన.

---

212. 1. తెం పొలయన్ – ద. ప.

214. 1. వుచ్చికొని – శ. ష. 2. యాస్యమునకున్ హాస్యంబు – వీ. ష. స. $శ_1$; హాసమునకున్ హాస్యంబు – శ. పెక్కు ప్రతులు.

215. 1. రభసంబునకు – ఆ. జ. బ. శ. ష; బవరంబునకు – ఇ. క. ద. ప. వ. 2. దలంకక – గ. 3. చిత్రశరాసన – కొన్ని ప్రతులు. 4. లును శరాసారంబులుబరగించుచు ధర్మ్మ – ఊ. ఏ. ణ; లును ధర్మ్మ – వా. 5. రథాశ్వ – వీ. శ. ష. కొన్ని ప్రతులు. 6. బడలు వడంజేసె – వ. కొన్ని ప్రతులు.

216. క. అటీముటీ నిరువురశరములు
తటుచుగ నొండొరుల బెట్టు డాఁకిన నయ్యె
ద్దటు నెత్తుటఁ దోఁగి కడుఁ
[1]వఱలిరి కల్పాంతనవదివాకరులక్రియన్.

217. క. అరదములు చిత్రగతులం
జరియింపఁగ ధైర్యములును శౌర్యంబులు ను
ద్ధురబాహావీర్యంబులు
సరి హైమె మెఱయంగ నధిక[1]సంరంభము[1]లన్.

218. ఉ. ఒండొరుమీఁద సాయకము లొక్క మొగిం బరగింతు రేపు మై
నొండొరుబాణముల్ నఱకి యుర్వి పయిఁ నెఱయింతు రుగ్రు లై
యొండొరుమేనులఁ శరము లుచ్చి చనఁ నిగిడింతు రిట్టు లు
ద్దండతఁ బోరి రాఱనిమదంబుల నొండొరు మీఱునాసలన్.

219. క. మరుదాత్మజుఁ డేచిన న
న్నరుఁడు హరియు సంతసంబునం బొదలుదు రు
ద్ధురతం గర్ణుఁడు మిగిలినఁ
గర ముబ్బు విభుండు దమ్ముగమియుం దానున్.

220. తే. సూతనందనునకు నెడ సొచ్చి చొచ్చి
సమదుఁ డగుభీమసేనుచేఁ జచ్చి చచ్చి
బలము లఱుగ నాకర్ణుండు దొలఁగిపోవఁ
[1]జూచుఁ దెగిపోఁడు పడిన నీసుతులఁ జూచి.

221. వ. శోకంబునం గోపంబునం [1]గర్ణువిక్రమాటోపంబు దీపించిన.

---

216. 1. మెరసిరి కల్పాంతకముల మిత్రుల మాడ్కిన్ - ఓ.

217. 1. సంభ్రమమునన్ - వ. 2.నన్ - కొన్ని ప్రతులు.

220. 1. జూచి తెగి పొనుగు వడిన - ల. శ. ష; జూచి తెగి మ్రోడు వడిన - పీ. స. శ$_1$.

221. 1. కర్ణుడు విక్రమా - ల. పీ.

222. క. గొడుగునను వింటికొమ్మల
సిడమున నరదంబునందు సెల లవిసి కడుఁ
వడి నిగిడెడు చాడ్పున న
వ్వడముడి దెస నమ్మ లడరె వసుధాధీశా.

223. క. చానికి మనమున నించుక
యైనను దలఁకక సమీరణాత్మజుఁ డవి యై
చానీక నిలిపి యతనిం
చా నిరువదినారసములఁ [1]దలరఁగఁ జేసెన్.

224. వ. అప్పుడు.

225. క. మనవారు వారివారలు
ననిలతనయు విక్రమంబు నగ్గింప సుయో
ధనుఁడు దనయొద్దియోధుల
ననుజులనుం గర్ణుఁ గావుఁ డని పనుచుటయున్.

-: భీమసేనుచేత శత్రుంజయాదికురుకుమారులు చచ్చుట :-

సం. 7–112–80

226. వ. అప్పుడు శత్రుంజయుండును శత్రుసహుండును సుదేహుండును [1]మదనుం డును ద్రుమసేనుండును జిత్రబాహుండును వికర్ణుండును గర్ణరక్షణపరు లై కడిమి[2]వెలయఁ దలకడచి యొక్కట భీమసేనుం దాఁకి ధరాధరంబు నంబు ధారలం గప్పు జలధరంబులచందంబున నతని నతినిబిడశరపరంపరల బొద వినం బెరిఁగిన దర్పంబునం బొదలి యతండు దృఢై కముష్టి నిర్ముక్తమార్గణ సప్తకంబున వారిం బిలుకుమార్చి యార్చిన నాసింహనాదంబు విని ధర్మ తనయుం డది విజయాగ్రజుండు నిజవిజయం బెఱింగించునట్లుగా నెఱింగి మనంబునం బొంగి ద్రోణుదెసకుఁ దఱిమి కయ్యంబు సేసె నట్లు పలువురు దమ్ములు వొలిసిన దుర్యోధనుండు దనమనంబున జూదంబునప్పుడు విదు

---

223. 1. దరలఁగఁ జేసెన్ – ఝు. ల. వీ. శ.

226. 1. నందకుండును – ఖ. గ. ఙ. 2. మెఱయ – వ. వీ. శ. ష. కొన్ని ప్రతులు.

రుండు సెప్పినట్ల యగుచున్న దని విషాదంబు నొంది యాసభ నమ్మెయిఁ
ఖాండవుశీలం బటీచిన పాపఫలం బనుభవించె ననవుడు వైచిత్రవీర్యుండు.

227. క. గతవృత్తములకు వగవం
గత మేమి యతండు వెట్టికార్యము నాదు
ర్మతిఁ దప్పె నోర్చి కొడుకుల
కత వినియెదఁ జెప్పు చెప్పఁ గలయది యెల్లన్.

228. వ. అనిన నతనికి సంజయుం డిట్లను నట్లనిలజుం డార్చినం బేర్చి కర్ణుం డతని పయిం గవిసి ఘోరసంగ్రామంబు సేయుచుండ నీసేన భీమసేనుఁ జుట్టు ముట్టిన నతండు బెట్టిదంబు లగు భల్లప్రముఖబాణంబులఁ గేతుచ్ఛత్రచామ రంబులు సూతరథధ్వరథికావయవంబులుఁ దురంగమాతంగసుభటాంగం బులుఁ దునియ లై తొరఁగి పెరుగు నెత్తురుఱేఁటుల వెంబడిం బాఱుం జేయుటయుఁ [1]బతితశేషం బగునబ్బలం బిరుగెలంకులం దొలంగి యంప [2]పెట్టునేల కవుల సని చూచుచుండె వెండియు రాధేయుండు రయంబున నతనిం దాఁకి పోరె నట్టియెడ నమ్మారుతనందనుండు.

229. క. ఆఖిలతఁ గర్ణునిక
ర్ణాభరణము చుక్కవడినయట్లు వడఁగ సం
శోభితశరమున నేసి మ
హాభల్ల మురస్థలమ్మ నాఁడగ నేసెన్.

230. క. ఆలోచన యారథికుని
ఫాల[1]స్థలి నోలి నెనయఁ బదినారసముల్
గీలించిన నవి యచ్చట
నీలోత్పలమాల వోలె నెఱయం బొలిచెన్.

---

3. లయెడం జేసిన పాప - పెక్కు ప్రతులు.

228. 1. హత శేషం - పెక్కు ప్రతులు. 2. పెట్టు కొలది కవుల - జ. ఝ. వ. స. ళ, కొన్ని ప్రతులు.

230. 1 స్థలి నొవ్వనేయ - ద. ప; స్థల మోలినేయ - వ; స్థలి నొప్పి నొలయ - ల.

281. తే. అలిగి [1]బాణశతంబున నాతఁ డతని
నొంచె నవ్వీరుచాపంబు ద్రుంచె నతఁడు
పఱపె బలువింటఁ గర్ణుండు పటుశరములఁ
బట్ట పవలింటిసూర్యుని [2]ప్రభలు వొలయ.

282. వ. ఇట్లేయు నాసూతనందనువిల్లు [1]విదుర్పు దోఁపక గుడుసువడుటఁ జక్రా
కృతిం బొలుచు ననలశిఖలచెలువు దాల్చె నట్టిరయంబునకు భయంబు గొనక
భీముండు నిగిడించు హేమలి ప్త[2]నారాచధారలు గగనలక్ష్మికనకాభరణం
బులచెన్ను చేకొనియె నప్పుడు కోపంబు రూపంబు గైకొన్నకైవడి
నుదీర్ణుం డై యక్కర్ణుండు.

283. చ. పవనజుచాపముఁ బారులపగ్గములం దునుమాడి కాఁడితో
నవి [1]వెనఁగాడఁగా వెడఁదయమ్మునఁ గేతువు గూల్చి సూతుమే
నవియఁగ నేసినం బఱచె నాతఁడు ఫల్గునచక్ర[2]రథుతే
రివెనుక కుగ్రశక్తి యడరించెఁ జలింపక భీముఁ [3]డత్తటిన్.

284. క. అది సూతనందనుఁడు దొ
మ్మిదిశరములఁ దనుముటయు సమీరసుతుఁడు వె
ట్టిదముగ వాలుఁ బలుకయు
న్మదమునఁ గొన నతఁడు పలక [1]నఱకె నఱకినన్.

285. మ. కరవాలంబున వైచి యారథికువిల్ ఖండింప నొండొక్కని
ష్ఠురచాపం బతఁ డెత్తునంతకు జవాటోపంబుఁ గోపంబు మ
చ్చరముం దేటపడఁ వియచ్చరులు మెచ్చఁ భీముఁ డాసూతసూ
తిరథం బల్లల నాడ దానిపయికిం దెం పొప్ప లంఘించినన్.

---

231. 1. బాణాష్టకంబున – ద. ప. 2. పగిది నిగుడ – వ; ప్రభలు బొదల – ఆ. ఔ; ప్రభల బోల – కొన్ని ప్రతులు.

232. 1. నిడుపు – ఉ. ఎ. స. ళ$_1$; నిలువు – స. ళ$_1$; విడుపు – వ. 2. నారాచంబులు – కొన్ని ప్రతులు.

233. 1. వెసగూల – బ. 2. రథు – ఓ. ద. న. ప. బ. మ. ర. ల. వీ. శ. ష. ళ. హా; దథు – వా. కొన్ని ప్రతులు. 3. డుద్ధతిన్ – ఝ. న.

234. 1. మడియించె వెసన్ – ఆ. జ. న. బ. వ.

286. వ. అతండు కేతనంబునకుం గుదురుగాఁ బెను పొనరం గావించినపీఠంబు [1]నడుగున [2]నొదింగినం దేరిపయి నతనిం గానక భీమసేనుండు నలుదిక్కులుం బరికించి యతని పాఱుటయు లేకున్న నయ్యురదంబు క్రిందఁ [3]దూఱె ననుఁ తలంపున నతని బట్టికొనువాఁ డై డిగ్గ నుఱుకుటయుం దోడన తోఁచి రాధేయుండు రథచిత్రగతులు మెఱయ రయంబారఁ బెక్కునారాచంబు లొక్కమొగిం దనువునఁ జొనుపుచు నేచిన నయ్యనిలతనయుండు సాధన వైకల్యంబున [4]వెడంగుపడియును వెన్నిక మున్ను వివ్వచ్చుచేతం జచ్చిన సామజంబులహాయంబులఁ బుచ్చికొని డాచేత నొడ్డుకొమచు వలచేత వైచుచుఁ బెనంగె నవియును వివిధవిశిఖంబులఁ దునియలు సేయుచు నెఱఁకులు నోనేయుచుఁ గర్ణుండు గదిసి తఱుమఁ దదీయస్యందనంబునకు దుర్గమం బగు నని యతం డర్జునాస్త్రోపతితంబు లైన చతురంగంబులతిట్టల యోలంబు సొచ్చిన.

287. తే. మొనలతోడను దనతోడ మున్ను వెనఁగి
శ్రమము [1]వొందియు న ట్లురదమున [2]శిరిగి
వెండియును బోరి కడు డస్సి బెండు వడిన
యన్నిరాయుధుఁ జూచి సూతాత్మజుండు.

288. క. మనమునఁ గుంతీవాక్యం
బును నొలసిన నేయు టుడిగిపోయి కదిసి న
వ్వున మో మొప్ప నతని కి
ట్లను వింటం గడుపు లీల నల్లఁ బొడుచుచున్.

---

286. 1. నొదుకు(గు)న - కొన్ని ప్రతులు; మరుగు(వు)న - ఐ. ఝు. య. 2. నడికిన - న. 3. సొచ్చె - ఆ. జ. ట. ప. బ. వ. 4. వెగడు - ఝు. న.

287. 1. బొందిపడాతి యై రథము కెరగి - ఊ; వొందియు విరథుడై రథము కెరగి - ఝు య. 2. కెరగి - ర. ల. వ. హ. కొన్ని ప్రతులు; కెగరి - చ. వ. శ. ష; కేగి - ఎ. ద. బ.

-: కర్ణుఁడు భీమసేను నవమానించి నీచోక్తులు వలుకుట ;-

సం. 7_114_69

239. ఆ. తిండిపోత నీకు భండనం బేటికిఁ
గడవఁ జేరి మనసు కాంక్ష దీఱ
నోపు కొలఁది క్రమ్మిగి యూరక నీ వింటి
[1]కడన యుండు మింక నడచిపడక.

240. వ. అని మఱియును.

241. క. వనమున ఫలమూలంబులు
దిని ముని వై [1]యుండు గాక ధీరోద్ధతి మై
నని సేయ నీకు వచ్చునె
చను మచటికి [2]నుడిఁగి మడఁగి శాంతుఁడపోలెన్.

242. వ. అట్లు నీయొడ లుండదేని.

248. క. చేయలఁ[1]తిం గని సమరము
సేయుము ననుఁ బోఁటితోడఁ జెనయకు నరవా
రాయణులు వారె యచటికిఁ
బోయొదవేఁబోయి బ్రదుకు పొంక ముడుగుమీ.

244. క. అని పలికె నట్టియొడఁ గృ
ష్ణునిపనుపున నర్జునుండు సునిశితవారా
చనిశాంతపాతముల నా
తనిబిఱుసనఁ జేసి భీముదైన్యము వాపెన్.

245. క. మండెడుబలునారసముల
వెండియు నారజ్జు లాని విల్వచ్చుం డు

---

239. 1. కడవ - సూ

241. 1. యుండ - వా; యుందు - ద. ప. 2. నడగి మడగి - న. వ. పీ.

248. 1. తి నూచి కయ్యము - ఝు. య; తిరైన సమరము - ఙ. ఱ.

ద్దండత నేసినయెడ నని
ఖండించెను గురుసుతుండు గర్వం బలరన్.

248. వ. ఆవ్వు డశ్వత్థామ యఱువదినాల్గునారసంబుల నొప్పించిన నన్నరుండు నిలు నిలు మని యదలించినం దెరలి యతండు కరులగమిఁ జొచ్చె నాలోనన యమ్మారుతిసారథి యగు విశోకుండు తే రాయితంబు నేసి తెచ్చిన నెక్కి యాతండు విన్ననిమొగంబుతోడఁ గవ్వడికడకుఁ జనియె నప్పుడు సాత్యకియు నద్దిక్కునకు సగర్వగమనంబునం బోయె ననిన విని వైచిత్రవీర్యుండు సంజయునితో ని ట్లనియె.

247. క. బలియురతోఁ బగ గొనినం
గలుగునె మే లెల్లఖంగిఁ గాంతేయులకుం
గల పాలిఁ దగుఁ దోడ్తోఁ
గలిమియుఁ గీర్తియును బొలియఁగా విన వశమే.

248. క. విను మడుగులపైఁ బడి యై
నను నెంగిలి గుడిచి యైన నరులకుఁ బగ లోఁ
గొని యరుల [1]కిను వడఁచి బ్రదు
కనవలయు నిహమ్ముఁ బరముఁ గలుగునె చెడినన్.

249. క. తా నెఱుఁగఁ డొరులు నెప్పిన
నై నను విన నేరఁ డట్టియవివేకిసు నిం
కే నే మందుఁ గొడుకు దు
ర్మా నిగనునె బ్రదుకుపోకరాకలు దెలియన్.

250. వ. అది య ట్లుండె.

251. ఆ. గరునిఁ గడచి నరుఁడు కురుసేన సొచ్చిన
యపుడ [1]తెగియెఁ గార్య మదియుఁ గాక

---

248. 1. పెను పడచి - వ. పీ. శ. ష. స. హ; కిను మడచి - థాకూ. వ; నే పడచి - ఉ. ల.

251. 1. తెలియ - ట. బ. వ.

కలసి రట్టిబల్లిదులు భీమసాత్యకు
లకట సైంధవుండు హతుఁడ కాఁడె.

252. వ. సమరవిశేషంబు తెఱం గెఱింగింపు మనిన నమ్మహీపతి కతం డిట్లను నట్లు సైనేయుండు గొంతేయులఁ గూడంబోవ నలంబుపుం డనురాజు బలంబు మెఱయ నతని మార్కొనిన నయ్యిరువురకుఁ బరస్పరబాణభంజనంబును [1]వర్మవిదారణంబును మర్మభేదనంబును ధనుర్ధళనంబును భూచరఖేచరవిస్మ యకరంబును నగు సంగరం బయ్యె నొక్కింతసేపునకు నాళినిపుంగవుండు.

253. క. [1]తురగములఁ జంపి సారథి
శిరము దునిమి కుండలములఁ జెలు వారెడున
న్నరపతితల యిలఁ బడ ను
ద్ధురభంగి వెడంద వాతితూపుల నేసెన్.

254. క. ఏసి యెలమి నరుగఁగ దు
శ్శాసనుఁడు మొగంబుగా వెసన్ నిలొడుకుల్.
డాసిన నవ్వీరుఁ డనా
యాసంబున దుస్సనేనుహాయములఁ జంపెన్.

255. వ. చంపి యతనిరథంబునకు గవియుడుఁ ద్రిగర్తు లనేకు లడ్డంబు సొచ్చిన [1]నతండు నేయం గలవారిం బంచళతరథికులం బంచత్వంబు నొందించి బలం బుల బడలు వడంజేయఁ జెలువారు విఱిగిన వాసత్యకసుతుండును మెఱసి చన శూరసేనసైనికులు దొడరుటయు దోర్విలాసంబు నెఱపి పఱపి కళిం గులు గవిసినన్ గం డడంచి కడచి గాండీవిం గనుంగొని జలాశయంబు వెలువడి సింధురంబు సుస్థలంబు నేరిన ట్లాశ్వాసించుచున్న నచ్యుతుం డయ్యోధవరు నాలోకించి నరు నుద్దేశించి.

---

252. 1. మర్మవిదారణంబును - ఖ. ర. వ. హ.

253. 1. హరుల బడ నేసి - జ. ట. బ. వ. స. శ$_1$.

255. 1. నందు సేయంగల వారి - ఝ. ట. త. బ. 2. నట్లు విశ్రాంతంబగు నంతరంగంబు నం బొదలు - ఝ. స. 3 శ్వాసితుండుగా - వీ. స. శ$_1$.

258. మ. కృతవర్మాదులఁ దెప్ప నేల గురునఁటీణ[1]ప్రభావంబు మున్నితఁ డెబ్బంగి నడంచె నొక్కొ యొకరుం డి ట్లేపుమై రాకకుం
గత మాధర్మజుపంపు నీదెస సమగ్రస్నేహముం జూవేఁ జూచితె నీశిష్యుని సాత్యకిం బటుభుజశ్రీగర్వనిర్వాహకున్.

257. వ. మన కింత ప్రియం బగునే యనిన నతనికి నయ్యింద్రనందనుం డి ట్లను నితని రాక నా కప్రియం బై తోఁచె నెట్లంఁటేని ధర్మరాజరఁటణంబున కితనిం జూలించి వచ్చితి మిరథికుం డచ్చట లేమి నతం డే మగునో యెఱుంగ మాభూపతియును భారద్వాజుఁడారి నున్న వాఁడు సైంధవుండును నేలకు ప్రాలండు ప్రొద్దునుం బెద్దయు ప్రాలె నది య ట్లుండె బలసారోదారు లైన [1]గురుకృతవర్మాదు లగుననేక యోధవీరులతోడం బోరి రథ్యసారథి సహితంబుగా నిప్పురు[2]షార్థపరుఁడు డప్పిం బడి [3]తెప్పిలం గాననియాలో వన కయ్యంబున డయ్యనివాఁడును సహాయసంపన్నుండును నగుభూరి[4]శ్ర వుం డదె తలపడఁ గడంగెడు నక్కురుసింహుండు శక్తి[5]చాతుర్యశౌర్య ధైర్యాస్త్రవీర్యసమగ్రుండునుం గావున నిది సాత్యకికిఁ జాల [6]దెప్పరం బైన తెఱంగు వాటిల్లెఁ బాండవాగ్రజుం డీయన నిక్కడ కేల పుత్తెంచె గురుం డామిషంబునకు వేచుడేగచందంబునఁ దనకు వేచుట దలంప వలవదే యనుచున్నసమయంబున నాసోమదత్తసూనుండు శైనేయున కడ్డంబు వచ్చి నిలు నిలు మని యదల్చి వెండియు.

-: భూరిశ్రవుండు సాత్యకితో యుద్ధంబు చేసి మడియుట :-

సం. 7-117-1

258. సీ. తేఁకువ లేక పుత్తెంచిస[1]యప్పాండవజ్యేష్ఠునకుఁ దలవంపు గాఁగ
వచ్చుచో మార్కొని చచ్చినవారల బంధులోకమునకుఁ బ్రమద మెసఁగ

---

256. 1. ప్రతాపంబు - ద. బ.

257. 1. గురుకృతవర్మాదులగు - పెక్కు ప్రతులలో లేదు. 2. షార్థపరుండు - వీ. ష. కొన్ని ప్రతులు; షార్థవరుండు - వా. కొన్ని ప్రతులు. 3. తెప్పిటిలం గానని - వీ. 4. శ్రవసుండు - కొన్ని ప్రతులు. 5. చాతుర్య - పెక్కు ప్రతులలో లేదు. 6. దెప్పరంబైన - కొన్ని ప్రతులు.

258. 1. పాండవాగ్రజునకు గడు తలమ్రాన్పు(పు)గాగ - ఇ. క. ఘ. త.

నంతంతఁ జనుదేర [2]నాదటఁ గనుఁగొనుఁ శౌరికిఁ [3]శ్రాణంబు [4]జల్లనంగఁ
బెనఁగించి గెలిపింతు నని యాస సేయుకిరీటికి నాలావు దేట పడఁగ

తే. నాయుధంబులఁ దునిమి రథ్యములఁ గూల్చి
సూతుఁ దెగటార్చి తనువున శోణితంబు
వఱపి పఱుపుదు నిలిచిన నుఱికపట్టి
వ్రచ్చి పడవైతు నెందుఁ బోవచ్చు నీకు.

259. క. అనిన విని నవ్వి నాతో
నని నేఁతకుఁ దెంపు సేసి యడరెడురథికుం
గనుట యది నాకుఁ బండువు
వినవే మీకెల్ల వేరువి త్తని నన్నున్.

260. వ. అని పలికి సాత్యకి మఱియును.

261. ఆ. ఎదుర నుండ వెఱచి మద మఱి దవ్వుగా
వచ్చి యొడిఁగి తేల వెచ్చు వెఱిగి
వ్రేలె దిపుడ పట్టి నాలుక గోసెద
మాను మాను రిత్తమాట లేల.

262. వ. అనిపెఁ నట్లయ్యిరువురు నొండొరులఁ [1]బరుసంబులు వలుకుచుఁ దలపడి వలు దెఱంగుల మెఱుంగుటమ్మి లొండొరుల[2]పై నిగిడించుచు నొకళ్లొకళ్ల మార్గణంబులు మగిడించుచు వర్మంబులు వ్రయ్య నేయుచుఁ దనువులు నెత్తుట జొత్తిల్లం జేయుచుఁ దమ్మి [3]సేన లేనిక పోరు సూచునట్లు సూడం బోరిపోరి పరస్పరతురంగవిచారణంబును [4]మిథస్ఘాతమారణంబును ననోన్యధ్వజపాతనంబును నితరేతర[5]ధనుశ్ఛేదనంబునుం జేసి యాసనం గరవాలంబులుఁ బలకలుం గొని పాదచారు లై చేరి వివిధచిత్రగతులం

---

2. నారట – వ. 3. ధైర్యంబు – వ. 4. ఝల్లనంగ – వెక్కు ప్రతులు.

262. 1. బరుషంబులు, పౌరుషంబులు – అని పాఠములు. 2. నొంచుచు – ఓ. ణ. త; మేనుల గీలించుచు – గ. 3. సైనికులేనిక – మ. 4. రథ సూత మారణంబును – ఇ. ఘ. డ. వ; మిథస్ఘాతహారణంబును – ఊ. ఏ. ర. వ. హ; మిథస్ఘాతహాననంబును – ఔ. 5. ధనుశ్ఛేదనంబును – ఇ. ఈ. ఉ. ఐ. ఘ. ల. వి. శ. ష. హ; ధనుశ్ఛాత నమును – వా. ధనుర్దళనంబు, ధనుఃఖండనంబు – అని పాఠములు.

బెనంగి పాసి యించుక నేపు డప్పి [6]దీర్చికొని క్రమ్మఱం గదిసి పలకలు పటీ
యలు గావించి యలుఁగుల నొడ్డనంబుల నంగవంచనం[7]బులను వ్రేటు
పోటుల[8] సవదరింప కుండం గాచికొనునోజ మెఱయుచుండి విన్నాణంబు
తగులున మేనులు బెరసిన మల్లయుద్ధప్రకారం బగు పెనంకువకుఁ జొచ్చి
రప్పు డాభూరిశ్రవుండు మేలుచే[10] యయి పోరుట గనుంగొని కృష్ణుండు
జిష్ణున కిట్లనియె.

263. చ. పెనుమొనతోడ ముఖ పెనఁగి పెద్దయు డయ్యుటఁ జేసి సోమద
త్తునిసుతుచేతఁ [1]జిక్కి కడుదుర్దశఁ బొందె శినిప్రవీరుఁ డీ
తనిఁ దగుఁ గావ నీకయి కదా యిట రాక మృగేంద్రుకారిఁ జొ
చ్చినకరివోలె నయ్యె వెసఁ జేకొని [2]కావుము పాండవోత్తమా.

264. క. అనునెడ భూరిశ్రవసుం
డనూనబల మొప్ప దానవాంతకు ననుజ
న్మునిఁ బట్టి పుడమి[1]పై వై
చినఁ గ్రిం దై యొపినంత సేయుచు నుండెన్.

265. వ. అమ్మురహరుండు [1]మఱియుం దటిమి ధనంజయుతో నీకుం దోడ్పడ వచ్చి
నీశిష్యుం డొరులచేత దురవస్థం బొంద నూరకునికి యుచితం బగునే యనిన
నతం డతని కిట్లనియె.

266. తే. ఒండుదెసఁ [1]జక్కఁ జూడరాకుండునట్లు
గాఁగ రథములు పయిపయిఁ గ్రమ్మె వార

---

6. దీర్చుకొని-పెక్కు తాళపత్ర ప్రతులు. 7. బున - పెక్కు ప్రతులు. 8. నడరింప కుండంగాచికొను - అ. ఉ. ఊ. ఏ. ఠ; సడలింప కుండం దమ్ము గాచికొను - య; కోసరించి తాక కుండం గాచికొని యోజ - వీ. 9. బగు గతుల - ఝ. 10 చేయి గైకొని కదియం బోరుట - ఆ. ఝ. య. వ. శ. స. శ1.

263. 1.జిక్కుపడి - ఈ. 2. నిల్పుము - ద.

264. 1. బడవై చి - ల. వ. కొన్ని ప్రతులు.

265. 1. వెండియుం - కొన్ని ప్రతులు

266. 1. దేరిచూడ - ట. బ వ. హ.

లెక్కఁ జెక్కటి పోరెద [2]రిపుడు నాకు
నేయఁగా [3]దగ దీరెండు నిట్టు లుండ.

287. వ. నెచ్చెలి [1]చావునుం జూడం జాల నీరథికులను వారించెద నయోధవరునిం గాచెద ననియె నప్పుడు సాత్యకి చాల డస్సిన సౌమదత్తి యతిక్రమించి యెగసి పడవైచి వానివలచేయు నురంబును నిరుగాలం ద్రొక్కి యెక్కుడు మదంబున మణికంకణకిరణస్ఫురణసుందరం బగుకరంబు మెఱయం గృపాణం బెత్తి [2]గళంబు దునియ వేయువాఁ డై పూఁచిన నాభుజం బింద్రధ్వజం బునుంబోలెఁ [3]బొలిచి నీనైనికుల చూడ్కులకు వేడ్కలు సేయ వాసు దేవుండు [4]వేగిరపడి యేయు మేయు మని పలికినఁ బార్థుం డక్కార వో త్తముం జిత్తంబున నగ్గించుచు వెడంద[5]వాతియమ్ము గ్రక్కునం దొడగి గాఢాకర్షణంబును దీవ్రతేజంబును రయంబునుం [6]బరగం జేసి యేసినం దునిసిపడి యబ్బాహువు మహోభుజంగంబుచందంబున ఘోభిల్లె నిచ్చటిసేన లెల్ల [7]దురపిల్లె నాభూరిశ్రవుండు దన్ను [8]నఫలితప్రయత్నుం జేసిన వాఁడు గాండీవి యగు చెటింగి యాఅనికోపంబున గర్వించు మనంబుతో నతని దిక్కు సూచి తగునెలుంగున నిట్లనియె.

288. ఉ. నీదెసఁ జూడ నొండొకరినిం దగ మార్కొని పోరుచుండఁ బెం
[1]పేది వినీచకర్మమున కియ్యకొనం దగునే భవాదృశుం
డీదురుపాయ మగ్గురుఁడొ యింద్రుఁడొ రుద్రుఁడొ నీకుఁ [2]జెప్పె దా
మోదరుఁ డింతపాపమున [3]కోర్వఁగఁ జేయునె నిన్ను నర్జునా.

289. వ. అనిన విని యతం డబ్జాప్తికపౌత్రు నాలోకించి.

---

287. 1. చావం(వుం)జూడజాల – ఇ. ఈ. ఉ. ఊ. కొన్ని ప్రతులు. 2. కంఠంబు – ఔ. ఖ. వ. వీ. శ. ష. 3. బొలిచె – కొన్ని ప్రతులు. 4. వెరగుపడి – పెక్కు ప్రతులు. 5. వాడియమ్ము – ల. 6. మెరయం – కొన్ని ప్రతులు. 7. దురటిల్లె – శ. ష. – కొన్ని ప్రతులు. 8. విఫలప్రయత్నం – వీ; విఫలీకృత, విఫలిత – అని పాఠములు.

288. 1. వేదితినీచ – ఆ. ఇ. ఖ. చ. జ. ల; వేదినినీచ – వీ. ష; వేదిటునీచ – ట. గ. ఘ. జ. ట. ర హ. 2. జెప్ప – ల. 3. కొప్పగ – ఉ. ఊ. ఏ. ఠ.

270. చ. నృపతులు సొచ్చి పోరునెడ నెయ్యురు బంధులు దోడుపాటు నీ
చపుఁబనియే నినుం బగలు సంపఁగఁ గావఁగ లేని మీబలా
ధిపతులు దూలు సాత్యకి యతిశ్రమ మొందినచోటఁ దాఁకి క
ష్టపడిచి చంపె దీ వతఁడు సచ్చునె [1]యాఁబడి యేను గల్గఁగన్.

271. వ. మీరందలు నట్ల [1]కాదే యధర్మపరు లయి యభిమన్యు ననుచితంపుఁ జంపు చంపితి రని నిరుత్తరుం జేసి యప్పుడు దన్ను నీకొడుకులుం గొందలు రాజులును నిందించిన నత్తెఱంగునన పలికి వారలపలుకుల నుడిపి యాసొ మదత్తి నుపలఱించి శోకించి యతనికుందు మాన్పం దలంచి.

272. తే. ఉత్తధర్మంబు[1]కీడునఁ గటుకటా మ
హాత్మ నీయట్టివాని కిట్లధికపీడ
సేయ వలసె నాప్రతిన చర్పింపు మెల్ల
పమలకును మూల మాసుయోధనుఁడ [2]సూవె.

278. వ. అన్నరపతి నరకం[1]బునం బడంగలవాఁడు నీవు సద్గతిం బొందు మనవుడు నతండు [2]నై నేయు విడిచి [3]యపసవ్యకరంబున శరంబులు వఱుచుకొని ప్రాయోపవేశనమతినుండి ప్రాణాయామ[3]పరాయణుం డై యోగయు క్తుం డయ్యె నంత నొడలి కుశ్వాసాంబు పచ్చి లేచి సాత్యకి గరవాలం బమర్చికొని మాధవధనంజయభీమాశ్వత్థామకృపకర్ణులు వలదు వల దని యెలుంగెత్తి వారింపఁ గ్రోధోన్మాదంబున శిరశ్ఛేదనంబు సేసిన భూరిశ్ర వుండు సిద్ధచారణ గ[4]ణాభినందితుం డగుచుఁ బుణ్యలోకంబున కరిగె నాళిని వరుండు దన్ను వారించిన వారల నుద్దేశించి యభిమన్యువధప్రకారం బుపన్య శించె నప్పుడు మనసై నికు లిట్టు దగునే యనువారును గోపం బేమిసే

---

270. 1. యూరక - వ.

271. 1. కాదే ధర్మపరు లయి యభిమన్యు మని తంపు చంపు చంపిరే యని - పెక్కు తాళపత్ర ప్రతులు.

272. 1. కతమున - ట. ల. శ. 2. సువ్వె, సుమ్మె - అనిపాఠములు.

273. 1. బున నుండగలవాడు-వ. శ. ష; బున కరుగం గలవాడు-ఓ. త. ర. 2. యప - పెక్కు తాళపత్రప్రతులందు లేదు. 3. పరుండై - న. న. వ. 4. ణవందితు డగుచు-ల.

యింప దనువారును నతనిచేతఁ బడినవాఁ డుడుగునే యనువారును నిది విధివశంబు పొమ్మనువారును నై రనిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె.

274. క. గురుకృతవర్మాదిరథిక
వరులకు న[1]విజయ్యుఁ డైనవాఁడు శినివరుం
డరయఁగ మహోద్భుతం బ
క్కురు[2]వరుచే నాతఁ డిట్లగుట సూతసుతా.

-: సంజయుఁడు ధృతరాష్ట్రునకు సాత్యకిపరాభవకారణంబు చెప్పుట :-

సం. 7–119–1

275. వ. అనవుడు నతఁ డమ్మహీపతి కిట్లను దీనికిం గారణంబు గల దాకర్ణింపుము సోమవంశ[1]వరుం డగుయయాతినందనుం డయినయదునికులంబున జనియించిన దేవమీఢునకుఁ బుట్టినశూరునికొడుకు వసుదేవుండు రూపగుణంబులం బ్రసిద్ధుం డై పెరుఁగుచుండ దేవకుం డనుభూవల్లభుండు దనపుత్రికి దేవకీదేవికి స్వయంవరమహోత్స[2]వం బాచరించిన నవ్వసుదేవున కై యయ్యాదవాన్వయజాతుం డగుశిని యవ్వనితఁ బరాక్రమంబునఁ దేరఁగూడిన రాజలోకంబుఁ [3]దొడరి పోరంజాలక [4]నిలిచిన సోమదత్తుం డొక్కరుండును బోక పెనంగె నయ్యిరువురు నొండొరులచేత విరథు లై కృపాణంబులు గొని ధరణికి లంఘించి పోరునెడ నయ్యదువీరుం డాక్రమించి బాహ్లిక తనయుం గొప్పు వట్టి యొఱగం దిగిచి యనుకంపపెంపునం జంప నొల్లక తన్ని విడిచినం బోయి సిగ్గుపెంపునఁ దల యెత్తి తిరుగ నేరక వనంబున కరిగి హరు నుద్దేశించి పెద్దకాలంబు దపంబు సేసిన నప్పరమేశ్వరుండు ప్రత్యక్షం బై వరంబు వేఁడు మనినఁ దత్కాలంబునకు శినియును దదీయసుతుండును గడచనుటం జేసి శినిమనుమని ననిం బడ వైచి తన్నం జాలు

---

274. 1. విజేయు డైన – ల. వ. శ. ష. పెక్కు ప్రతులు. 2. వీరుని చేత నిట్లగుట – ఇ. ఉ. ఊ. ఏ. ఐ. ర. హా.

275. 1. కరుం డయిన – కొన్ని ప్రతులు. 2. వంబు గావించిన – కొన్ని ప్రతులు. 3. దెగలి చాలక నిలిచిన – ర; దొడరం జాలక – కొన్ని ప్రతులు. 4. విచ్చిన–వ.

తనయు ర్నివలయు నని యడిగిన నద్దేవుం డట్ల యగుం గాక యని యూన తిచ్చి యంతర్హితుం డయ్యెఁ దద్వరప్రభావంబున భూరిశ్రవుండు సాత్యకి నిట్లు సేసె నని చెప్పిన నాంబికేయుండు గయ్యం బటమీఁద నెట్లు నెల్లె ననుటయు సంజయుం డతని కిట్లనియె.

276. ఆ. సౌమదత్తి యిట్లు సచ్చిన దదనంత
రంబు రథము సింధురాజు[1] దెసకు
నరుఁడు [2]నడపఁ బంచె నారాయణు నపుడు
గురుసుతాదిరథికవరులు [3]నృపుఁడు.

277. వ. [1]బరవసంబు సేసి యడ్డపడి రట్టియెడఁ గర్ణసాత్యకులకుఁ గయ్యం బయ్యె నత్తెఱఁగు వివరించెద వినుము కృష్ణుండు త్రికాలవేది యగుటఁ దనతమ్ముని కి భూరి[2]శ్రవునివలనం బుట్టునెడరుతెఱం గెఱింగి తొలునాఁటిరాత్రి నిజ సారథి యగుదారుకునితోడఁ [3]పార్థునిప్రతిన నెరపం బూని పలుకునెపంబున మనయరదం బాయితంబు [4]సేసికొని యెల్లి గయ్యంబునకుం గొని రమ్మని చెప్పె నప్పు డెట్టియడియాలంబులతోఁ పాంచజన్యంబు పూరింపం గలవాఁ డై పలికె నాచందంబున నంతకుమున్న యాసూతునకు నేతేరవలయు తడవు గనుంగొని శంఖంబు పూరించిన వాఁడును [5]శైబ్యసుగ్రీవమేఘ పుష్పవలాహకంబు లనువాహంబులవేగంబు నెఱయ మెఱయుం బొలుచు గరుడకేతనంబు గ్రాలఁ దేరు తత్కాలంబున కొదవ నాలంబులోనికిం దెచ్చిన నయ్యచ్యుతుండు మెచ్చుచు నాశైనేయున కిచ్చినం జూచి కొంతే యుం డచ్చెరు వందిన నతనికి నవ్విధంబు గొంత సూచించె నిట్లు సాత్యకి సన్నద్ధుం డై.

278. తే. ఏచి నరునకు సాహాయ్య మాచరించు
కౌతుకంబున నేతేరఁ గరుఁ డతని
ణ

---

5. గృప సేయవలయు నని - కొన్ని ప్రతులు.

276. 1. కడకు - ఆ. ఐ. 2. బనుప బంచె - అ. ట. ఐ. వ. 3. కూడి - ఊ. ఏ.

277. 1. బవరంబు - అ. ఇ. 2. శ్రవసుని - కొన్ని ప్రతులు. 3. పార్థుని (డు) పట్టిన ప్రతిన - కొన్ని ప్రతులు. 4. సేసుకొని - పెక్కు తాళపత్రప్రతులు. 5. శైన్య సుగ్రీవ - శ. ష. కొన్ని ప్రతులు.

నధికసంరంభమునఁ జాఁకె నక్కిరీటి
కని జనార్దనుతోడ ని ట్లనియె నగుచు.

279. క. భూరిశ్రవుండు సచ్చుట
సైరింపక సూతసుతుఁడు సాత్యకితోడం
బోరం దొడంగె మనము వి
చారింపక [1]యెడ్డవలయు సరిగొనకుండన్.

280. ఆ. అనుఁడు [1]నతడు సాలు నతనికి వాచక్ర
రక్షకులు గడంగి రయము మెఱయఁ
గదిసి తోడుపడిరి కావున నక్కడి
చింత [2]వలవ దని మురాంతకుండు.

281. వ. తేరు సైంధవుని [1]దెసకుం దటిమె నప్పుడు సైనేయరాధేయులపో రెల్ల
వారును [2]వెఱఁగుపడి చూచుచుండి [3]రత్తెఱంగు సంగరంబు మురాసుర
గంధర్వులయందునుం గలుగదు వినుమట్లు పోరిపోరి యన్నా రాయణాను
జుండు.

–: కర్ణుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి యోడిపోవుట :–

పం. 7–120.

282. చ. నిరుపమశక్తిఁ గర్ణుమెయి నెత్తురు వఱ్ఱుగఁ జేసి సూతునిం
దురగములన్ సిడంబు వెసఁ ద్రుంచి రథంబును నాతపత్రముం
దర మిడి నగ్గు సేసె వసుధావర తమ్ములు రాఁ జూడ న
ప్పురుషత సూచి చేయఁ గలపార్థివు లాతనిఁ జుట్టుముట్టినన్.

---

279. 1. యేయ వలయు, యెగువ వలయు – ఆని పాఠములు.

280. 1. నతడ సాలు – కొన్ని ప్రతులు. 2. మాను మనె మురాంతకుండు – జ. బ.

281. 1. దిక్కునకు – పెక్కు ప్రతులు. 2. వెగడుపడి – చ. 3. రత్తెరంగున సంగ
రంబు – ఏ. ఘ. ద. న. వ.

283. క. శరవేగము రథ[1]గమన
స్ఫురణవిచిత్రతయు మెఱయఁ బోరి యతం డ
య్యరదములగములు సుడివడఁ
దెరల మరలఁ బఱవఁ జేసి దీపెంచె నృపా.

284. క. అనుటయు ధృతరాష్ట్రుఁడు గృ
ష్ణునిరథమును రథ్యములును సూతుఁడు నగుట్ట
శినివరునకు నుత్సాహం
బనూన మయి చూవె యంత యధి[1]కుం డయ్యెన్.

285. వ. అనిన విని సంజయుం డతని కిట్లను నట్టియెడ మున్ను చారకుండు దేరు దెచ్చుసంరంభంబు సూచి యది కృష్ణునిపను పని యెఱుంగనివాఁ డగుటఁ గయ్యంబు గజిబిజిగాఁ దలంచుచు వానిపిన్నతమ్ముండు మేలిమిరథంబునం దగు తురంగంబులం బూన్చికొని వివిధాయుధంబు లమర్చికొని కేతనోద్యోతంబు నేసి యారథంబు వచ్చినజాడ నేతెంచి సన్నిహితుం డగుటయు సాత్యకి సముచితం[1]బుగా నయ్యరదం బెక్కి విక్రమాటోపంబు సూపు [2]చుండ రథాంగ[3]ధరుని సారథిరథసహితంబుగా నతనికడకుం జనియె నీకొడు కులు కర్ణుం గల్పితరథోదీర్ణుం గావించి రనవుడు నాంబికేయుం డట్లు కిరీటిం గలసి భీముం డేమి సేసె నని యడిగిన.

286 తే. ఆతనికి సంజయుం డిట్టు లనియెఁ గర్ణు
చేత నవమానితుం డయి చిన్నఁ బోయి
పార్థుపాలికి నరిగియుఁ బలుక కుండెఁ
గినుక [1]నెరియుమనంబుతో మనుజనాథ.

---

283. 1. వేగ - ఊ. ఏ. ఐ.

284. 1. కంబయ్యెన్ - కొన్ని ప్రతులు.

285. 1. బగునయ్యరదం - కొన్ని ప్రతులు. 2. చుండె - కొన్ని ప్రతులు. 3. పాణి - కొన్ని ప్రతులు.

286. 1. గదిసినమనముతో - ఔ. చ. వ. వి. శ. ష.

287. వ. పదంపడి తన్నాసూతపుత్రుండు పలికినపలుకు లాఫల్గునుతో నుగ్గడించి వానిం దొడరి యే నెల్లభంగులం బరిమార్తు ననిన నాతం డవి నాచెవి [1]సోఁక నాడఁట నన్నుఁ బలుకుట గాక నీకుం బని యేమి నీ వటుండు మని పలికి రాధేయురథంబున కభిముఖుం డై.

288. ఉ. ఏమిర కర్ణ భీము నటు లేటికిఁ దిట్టి తతండు దోల సి
గ్గేమియు లేక పాఱునెడ నెవ్వరు దిట్టిరి నిన్ను [1]గెల్వ సం
గ్రామములోనఁ [2]దప్పిదము గల్గిన యంతన యింతగర్వ మే
లా మును ని న్నెఱుంగమె చలంబున సాత్యకి యిట్లు గెల్వఁడే.

289. క. గెలుపును నోటమి[1]యును ననిఁ
గలుగవె [2]యొడపెట్టి యెట్టిఘనులకు నిమ్మెఁ
బలుకుదురే తగువారిం
దులువా నీ[3]కులము గుణముఁ దోఁచెం బ్రజకున్.

290. వ. ఇంతవట్టును వెలారింతు నీమాటలు మఱవకుండు మిదియునుం గాక నాయసన్నిధి నధర్మంబున నభిమన్యువిల్లు దునిమితివి దానికి నీవు గనుంగొనుచుండ ధర్మ[1]ప్రకారంబున వృషసేనుతల దునుముదు మటీయు నీతోడం గూడ నప్పు డపాపం బాచరించినవారిని నిన్నును నెట్లు సేసెదనో యటు చూడు మని పలికి తటిమిన మనసైన్యంబు లటిముటి నతనిపైఁ గవిసినఁ దత్సమరవిహారంబు దారుణప్రకారం బయ్యె మిహిరుండును మందరశ్మి యగుచు వచ్చె నాసమయంబున సుయోధనుండు రాధేయున కిట్లనియె.

291. సీ. సాత్యకేయుఁడును భీమసేనుండు నిరుదెస రా నర్జునుఁడు సింధురాజుదెసకు నేడ్తె ఱఁ దటిమెడు నింక నొక్కింతుక ప్రొద్దాఁగి పెనఁగినఁ బ్రొద్దు దాను

---

287. 1. సోకంబల్కుట – ఉ. ఏ.

288. 1. గెల్వ – ల. వ. 2. పెట్టిదము – ఓ; దప్పిదరి – సం.

289. 1. యిమ్మెయి – జ. బ. వ; యనిలో–ఆ. గ. ఝ. 2. సూరులకు నిట్టి కటు(ణ)కవచనముల్ – ఆ. ఊ. గ. వ. 3. కొలదిగుణము – ఓ. ద. ప. వ.

290. 1. క్రమంబున – ద. ప. వ.

నస్తమించెడును నీయట్టిజోదునకు శల్యుండను గురునందనుండు గృపుఁడు
దుశ్శాసనుఁడు నేనుఁ దోడ్పడ నతనికిఁ జేయార్పవచ్చునె చేటుశాల

ఆ. మైనఁ బ్రతిన వట్టె [1]నంతియ తనతోడి
వారసోదరులును వీరు సనిన
నేల యెల్ల మనమ యేలుద మిత్తఱి
నలువుఁ [2]జేముఁ జూపవలయు నీవు.

292. వ. అనిన సూతనందనుం డమ్మానవపతి నాలోకించి.

293. చ. అనిలతనూజుబాణముల నంగము లెల్లను జాల నొచ్చె నై
నను నను మీఱి వచ్చునె రణంబునఁ గ్రీడికి మేదినీశుమ
న్నన గల[1]మేటిబంటు ప్రథనంబున [2]నింతలు సేయ కున్న నొ
ప్పునె యనిఁ బేర్చువాఁడ నట భూవర [3]దైవము నేర్చు నావుడున్.

294. వ. ఆతండు ప్రీతుం డయ్యె నయ్యవసరంబున భీమసాత్యకిసహాయుం
డగునాసవ్యసాచి గాడ్పు [1]తోడు గల యగ్నిదేవుండునుం బోలె దేజరిల్లి
భల్లాదిబాణంబులు నీబలంబులపై నిగిడింపఁ జతురంగంబులయవయవంబులుఁ
జామరచ్ఛత్రకేతుశకలంబులుఁ గోదండగదాదండాదిహేతిఖండంబులుం
గీడ్పరసి పాఱునెత్తురుఁబాఱులఁ దెట్టువలు గట్టె నట్టియెడ దుర్యోధన
కర్ణవృషసేనశల్యకృపాశ్వత్థామలు గడంగి తమతోడన తఱుముజయద్రథుం
బిఱిందికిఁ ద్రోచికొని ప్రొద్దు లావునం జేవ యెక్కి యక్కిరీటిం బాఁకి
తీవ్రశరంబులు వరగించిన నవి యతం డొక్కొక్కటిం బెక్కుతునియలు
సేయం దఱిమి యందఱు నొక్కుమ్మడి నొక్కొక్కరుండు పెక్కుమ్మ
లమ్మధుసూదనధనంజయులతనువులం బఱపిన నన్నరుం డఱుక యొక్కొ
క్కరినిం బెక్కునారాచంబుల [2]ప్రుక్కించి.

---

291. 1. నంత నతనితోడి - శ. ష. కొన్ని ప్రతులు. 2. బలము - కొన్ని ప్రతులు.

293. 1. బంట నన్ను - వ. 2. వింతలు - ఒ. ష. స. $శ_1$. 3. చూచెద గాక - ఐ. ఒ.

294. 1. తోడ్పడం గల - కొన్ని ప్రతులు. 2. నొప్పించి - ల. పెక్కు ప్రతులు.

## -: కర్ణార్జునుల ద్వంద్వయుద్ధము :-

సం. 7–120

295. క. సింధుపతిదెసకు మదవ
త్సింధురగతిఁ గవియఁ జూచి ధీరోద్ధతిఁ గో
పాంధ[1]మతి నడ్డపడియె వ
సుంధర గ్రక్కదల సూతసూనుం డధిపా.

296. వ. అప్పుడు.

297. ఆ. పదియు నేనునిశితబాణంబు లర్జునుఁ
డనిలనందనుండు శినివరుండు
మూఁడుమూఁడు మెఱుఁగువాఁడితూపులు మేను
గాఁడ నేయ నొచ్చి కర్ణుఁడలిగి.

298. క. అఱువదియఱువదియమ్ములఁ
నెఱిఁకులు నోనాడ నేసి నిలిపి తనరయం
బెఱిఁగించె మువ్వురకు న
త్తెఱఁ గద్భుతరసము వెల్లిఁ దేల్ప జనములన్.

299. ఆ. నరుఁడు నూఱు[1]తీవ్రశరముల నయోధ
వరునితనువు రక్తవారిఁ దోఁప
నాతఁ డట్టినూఱు లై దడరించె న
వ్వేగమునకు రోషవివశుఁ డగుచు.

300. క. ఆవిజయుఁడు గర్ణునివిలు
వావిరిఁ దునుమాడి విపులవశ్రమున నవ
ణా[1]విద్ధము సేసి యతని
జీవము గొనునట్టిఘనవిశిఖ మేసె వడిన్.

---

295. 1. గతి – ఒ. ట. ణ. ర.

299. 1. దివ్య – ఇ.

300. 1. విద్ధు జేసి యాతని – కొన్ని ప్రతులు.

301. వ. అది యర్ధచంద్రసాయకంబున నశ్వత్థామ త్రుంచె నంతం గాంచనభాసితం బగుశరాసనంబు గొని రాధేయుండు రయంబునఁ దీవ్రశరంబులు [1]వరగింప నర్జునుండు నిలునిలు కర్ణ యర్జును నెఱుంగవే యనుచు ననేకచండకాండం బులం గప్పినఁ గర్ణుండు నిలునిలు మర్జున కర్ణ నెఱుంగవే యనుచు నతని [2]బహుపటుప్రదరంబులం బొదివె నట్లయ్యిరువురు నొండొరుల కదృశ్య మూర్తు లై సుర లగ్గింపం బోరుచుండఁ గౌరవపతి తనవారి నెలుంగెత్తి కర్ణునకు దోడ్పడుం డని వనిచె నక్కొలందికిం గిరిటి గోపాటోపంబున.

302. మ. తురగవ్రాతముఁ [1]గూల్చి సూతు[2]తనువుం దున్మాడి విద్వేషి భీ
కరవారాచపరంపరానిహతి [3]నంగం బార్తి నొందింప నా
తురుఁ డై కర్ణుఁడు దర్పహీనుఁ డగుడున్ ద్రోణాత్మజుం డెద్ది యా
త్మరథస్థుండుగఁ జేసి యేసె విజయుఁ మద్రేశుఁడుం దోడ్పడన్.

303. తే. కృపుఁడు వృషసేనుఁడును వారిగెడన కూడి
పార్థతనువునఁ దూపులు వఱపి రట్లు
పొదువునలువురపిఱుఁదను [1]బొంచి సింధు
వరుఁడు నిగిడించె నమ్మ్రోలు నరునిమీఁద.

304. క. గురుతనయప్రముఖరథిక
వరులభుజావిక్రమంబు వారించుచు ని
ర్భరరోషమునం బార్థుఁడు
శరంబు లటిముటి నిగిడ్చె సైంధవుమీఁదన్.

305. వ. ఆసమయంబున సుయోధనుండు సేనలకుం జేయి వీచిన నొక్కమ్మడిం గవ్వడిఁ గదిసి వివిధహేతిప్రాతంబులు మేన నించి నొంచినఁ గలంక లేక కడంగి.

---

301. 1. దొరపంగ - పెక్కు ప్రతులు. 2. బహువిధ ప్రదరంబుల - పెక్కు ప్రతులు.

302. 1. ద్రుంచి - ఉ. ఠ. 2. తలయుం - ల. 3. నుగ్రవ్యాప్తి నొందింప - అ. గ. వ; నాకంబు నొందింప - ల.

303. 1. బొదివి, పొంగి - అని పాఠములు.

806. శా. గాండీవంబు గుణంబు ఘోరరవ మాకాశంబునం బర్వ వే
దండస్యందన ఘోటకంబులు మహోగ్రక్రూరపాతంబుల
ఖండీభూతములుఁ విదారితములు నృగ్నంబులుం గా సము
ద్దండుం డై యడరం గలంగి పఱచెం దత్సైన్యసంతానముల్.

807. వ. ఇట్లు ప్రచండమూర్తి యై మధ్యందినమార్తాండుండునుం బోలె వెలింగి
విశ్వచ్ఛుండు వియచ్చరుల [1]కచ్చెరు వందించె వెండియు దొరలందఱు
నొక్కటఁ దఱుమ నతం డదల్చి యమ్మ్లేలవెల్లిం దేల్చి తెరల్చి దీప్తశాణ
పాతపూర్వకంబుగా జయద్రథునకుం గవిసిన నమ్మహారథుండు.

808. క. పోవక హయకేతనగాం
డీవములం ఖార్థమైఁ గడిందివడిన్ సై
న్యావళియు దేవతలు నా
నావిధములఁ బొగడ నాఁడె నారాచంబుల్.

809. క. విజయుం డతనివరాహ
ధ్వజమును సారథిశిరంబు ధర నొక్కట న
క్కజముగఁ బడ నేసిన నీ
ప్రజ ఖామరపాకునీటిభంగిం దలఁకెన్.

810. క. ప్రాణములు గలుగునంతకుఁ
ద్రాణపరాయణత నీదురథికోత్తము ల
ఘీణ[1]జవమునఁ బ్రసారిత
ఖాణు లగుచు నతని కడ్డపడిరి వరేంద్రా.

811. వ. ఇవ్విధంబునఁ [1]గృపాశ్వత్థామశల్యవృషసేనులు దెంపు సేసి సైంధవున కడ్డం
బై నం జూచి యాసవ్యసాచి యతనిఁ దెగఁజూడ నెడ గానక యవుడు
గఱచుచుఁ బ్రొద్దుదిక్కు గనుంగొనినఁ గేళవుం డిట్లనియె.

---

307. 1. నచ్చెరు వందించె – ఈ. డ. ణ. ద. ప. ల. వ.

310. 1. జవంబున ప్రచలిత – ట. వ.

311. 1. గర్ణాశ్వత్థామ – ఉ. ఠ. 2. జూడ గానక – ఉ. ఔ. ఘ. ఠ. డ. వ.

312. ఆ. [1]చక్కఁ [2]జలము వెనఁగఁ జన దింక నినుఁడు ప
శ్చిమధరాధరంబు సేర బోయె
దీని కొకయుపాయ [3]మేను గల్పించెద
దానఁ జేసి కాని [4]దాయ వడఁడు.

313. వ. అది యెయ్యది యంచేని.

314. క. ఘనమండలంబు మఱువడ
నొనరించెదఁ దమము పాండవో త్తమ యది గ్రుం
కినచంద మైన సైంధవుఁ
డును గౌరవయోధులుం గ[1]డుం బ్రమదమునన్.

315. వ. ప్రతిజ్ఞాభంగం బయ్యె నని కయ్యంబు కడంక దక్కి విచ్చలవిడి [1]నొండొరుల మెచ్చుచుఁ బొంగి చెలంగుదు రప్పుడు నీపూన్కి దీర్చికొ మ్మని పలికినం బరాక్రమంబు సవ్యాజం బయ్యె నని మనోవ్యథం జెందు సవ్యసాచిం గనుం గొనుచు నమ్మాధవుండు మాయాతిమిరంబునఁ దిమిర వైరిం గప్పిన.

316. క. అది రవి [1]గ్రుంకుటగాఁ గొని
మద మెసకం బెసఁగ నార్చి మనసైన్యంబుల్
వొదలెఁ దల యెత్తి హర్షా
స్పదమతి సింధుపతి యపుడు పడమర సూచెన్.

317. వ. [1]తదవసరంబున.

---

312. 1. చలము పట్టి వెనగ – ఒ. వ. 2. జాగి–ఔ. స. ళ$_1$; చెలగి – ట. బ. వ. జాల–వ. 3. మే నొనరించెద – అ. ట. ఠ. ద; మేను గావించెద – డ. వ. 4. డాయప(బ)డడు – ట. ప. న. వ.

314. 1. డున్ ముద మొదవన్ – ఊ. ఏ; డున్ బ్రియమలరన్ – గ. ద. న.

315. 1. నొండొరువుల – కొన్ని ప్రతులు.

316. 1. గ్రుంకిన చందమై – ఔ.

317. 1. తదనంతరంబున – కొన్ని ప్రతులు.

318. ఆ. [1]ఎలమిఁ దేరిమీఁద నిలుచుండి పడమర
ఱ్ఱెత్తి చూచుచున్న యిద్దురాత్మ్ము
మస్తకంబు దునుము మసలక యని యర్జు
నునకుఁ జూపె సైంధవుని మురారి.

-: అర్జునుఁడు సైంధవుని తల దునుము :-

సం. 7–121–31

319. క. అతఁడు గని గంధమాల్యా
ర్చిత మై దొన మెఱయుచున్నశితశర ముగ్రో
ద్ధతి నేయ డేగ పులుఁగును
గతిఁ గొనుక్రియ నది హరించె గ్రక్కున శిరమున్.

320. వ అప్పుడు సత్వరుం డై.

321. ఆ. శౌరి పార్థపార్థసైంధవుతల యిలఁ
బడిన నొప్ప దది నభంబునంద
నిలువఁ జేయు మేను నీ కెఱింగించెద
నత్తెఱంగు దెలియ [1]ననిన నతఁడు.

322. క. పటుశరముల మీఁదికి డా
పటికిన్ వలపటికి నపరభాగమునకు ముం
దటికిఁ జదల నడచె [1]సము
త్కటరయమున శిరముఁ గందుకక్రీడగతిన్.

323. వ. అట్టియెడ.

324. క. మాయపుఁజీఁకటి విరియుడుఁ
దోయజమిత్రుండు మగుడఁ దోఁచెఁ బ్రజకుఁ గో

---

318. 1. ఎలమి దేరు మీద – కొన్ని ప్రతులు; బలిమి తేరి మీద – వ.

321. 1. ననుడు నతడు – కొన్ని ప్రతులు.

322. 1. ననుత్కటరయమున – ఈ. ఒ. ఓ. ఔ. క. ఘ. న య. ల. స. ళ$_1$.

పాయత్తు లై [1]బలంబులఁ
జేయంగలవారు గడఁగి [2]శితబాణములన్.

825. క. నరుఁ బొదివి రతఁడు వారల
యురవడి వివిధాస్త్రతతుల నుడుపుచు నింగిం
[1]దిరుగ మును నడుపుచుండెడు
శిరమును నేమరక యుండెఁ జిత్రస్ఫురణన్.

826. వ. ఇట్లశ్వర్యకరణ పరిణతశాహవీర్యుం డై విక్రమవిహారంబు సలుపు చుండి.

827. ఆ. దనుజవై రి యెంతదడ [1]వింక నిలుపంగ
వలయు సింధురాజుతల నభమున
నెచట వై చువాఁడ నేమిటి కివ్విధ
మాచరింపవలనె ననిన నతఁడు.

828. వ. వినుము వృద్ధక్షత్త్రుం డనుసింధుదేశాధీశుఁడు సంతాన[1]కరతపోవిశేషంబున నీజయద్రథుం బడసె నితండు కుమారుండై వర్తిల్లుసమయంబున నొక్కనాఁ డశరీరవాణి వీఁడు సంగ్రామంబున నేమఱి తల దునుమం బడు నని [2]యాదే శించిన నతం డెల్లవారును విన వీనిమస్తకంబు మహింబడ నెవ్వఁ డేసె వానిశిరంబు [3]శకలశతం బయ్యెడు మని తనతపంబు బలిమిం బలికి యతనిఁ బట్టంబు గట్టి వనంబునకు నియతుం డై యరిగె నట్లు గావున.

829. క. ఈతల పుడిమిం బడనీ
కాతనితొడ మీఁద వై చునది యాపని వి

---

324. 1. చలంబున - వ. వీ. ష. స. శ,. 2. చే వాడి వెసన్ - ఝ; చేపారి వెసన్ - కొన్ని ప్రతులు; శితవిశిఖములన్ - అ. ఆ. వ.

325. 1. దిరముగను నిలుచు నట్లుగ - ఊ. ఏ.

327. 1. వొక్కొ - ఇ. డ.

328. 1. కరతపో - వెక్కు ప్రతులు; కరణతపో - వా. వీ. శ. ష. 2. యానతిచ్చిన - ట. 3. నూరువ్రయ్య లయ్యెడు మని - ఝ. న.

ఖ్యాతం బగుపాశుపతము
చేతన యగుఁ గాక యొంటఁ జెల్లునె మనకున్.

330. వ. ఆవృద్ధక్షత్త్రుండు శమంతపంచకసమీపంబున నుండునిఁ[1]బమ్మహానీ
యాస్త్రంబు నాశ్రయింపు మనవుడు నర్జునుం డట్ల కాక యని భక్తియుక్తం
బుగా నియతమతిం దత్ప్రయోగం శాచరించిన నద్దివ్యసాధనంబు సాయక
పరంపరాకారం బయి యాశిరం బట గొని చని తదాశ్రమద్వారంబు
[2]సొచ్చునప్పు డజ్జనపతి జపయుక్తుం డై యుండ నమ్మహాస్త్రంబు [3]మాహా
త్మ్యంబున నమ్మస్తకం బతనితొడమీఁదఁ బడిననతండు తదీయస్పర్శంబున
నెఱింగి దిగ్గన లేచుచుం ద్రోచిన నది భూతలపతితం బగుటయు.

331. తే. పగిలి యాతనితల నూఁటు [1]పఱియ లయ్యె
శౌరి విజయుని నగ్గించె సకలభూత
ములు మహోద్భుతరసమున ము[2]నిఁగె నపుడు
సంహరించె నయ్యస్త్ర మాసవ్యసాచి.

332. క. ఇవ్విధమున నైంధవుతలఁ
గవ్వడి యట నడపుశక్తి గనుఁగొని సేనల్
నివ్వెఱఁ గందె మనంబుల
క్రొవ్వడఁగెను దొరల కెల్లఁ గురువంశనిధీ.

333. సీ. సైంధవుఘోరకబంధంబుదల యిలఁ బడునంతకును దేరిచూచిన నిలచి
మఱి కూలుటయును విస్మయము గావించెఁ జూపఱు కట్లు పార్థుండు వ్రతిన
నెఱవె
నీతనూభవులు గన్నిళ్లులు దొరఁగ నత్యంతశోకముఁ బొంది రచ్యుతుండు
నన్నరుండును బరమానందకందళితాత్ము లై రత్తఱి ననిలసుతుఁడు

---

330. 1. వమ్మహీయాస్త్రంబు – వ. 2. సొనుపు నప్పుడు – కొన్ని ప్రతులు. 3. మహా
త్వంబున – ఆ. ద.

331. 1. వ్రయ్య లయ్యె – ఏ. ఔ. శ. త. బ. వ. స. ళ; బ్రద్ద లయ్యె – కొన్ని ప్రతులు.
2. నుగగ నుపసంహరించె – ఆ. ఇ.

ఆ. నలిఁ జెలంగి సింహనాదంబు సేసిన
విని యుధిష్ఠిరుండు విజయుపూన్కి
[1]నెఱయు నెఱిఁగి హర్ష నిర్భరాకృతి యయ్యె
నుల్లసిల్లి రతని యోధు లెల్ల.

334 వ. అచ్చట నార్పులుఁ దూర్యనినదంబులుఁ జెలంగెఁ దద్బలంబులుఁ బరమ
ప్రమోదంబునం బొందె నని సంజయుండు సైంధవవధప్రకారంబు ధృత
రాష్ట్రున కెఱిఁగించె నని చెప్పినఁ జిత్తంబు గొతుకాయత్తం బగుచుండ
నటమీఁదివృత్తాం[1]తం బెఱిఁగింపు మనుటయు.

335. ఉ. బిందు [1]చిదాత్మనాదమయపీఠచతు[2]ష్కలసద్విహారని
స్యందిసుధాకృతీ పరమసౌఖ్యవిధా[3]యకచిత్స్వరూప ని
ష్పందనిరంజనాస్ఖలితశాశ్వతనిర్మలవైభవా మహా
నందరసై క[4]తాత్మలయనక్రమనిష్కల బోధపుష్కలా.

336. క. ఆస్తికచేతస్సహితా
కాస్తుభరత్నాస్థిమాలికా[1]ళబలితవ
క్షస్తల సుమహితనిగమ
ప్రస్తవనీయప్రకార [2]పరమోదారా.

337. మాలిని. శ్రుతిఫలరసభావస్తుత్యమూర్తీ నతార్తి
ప్రతిహాననినితాంతప్రౌఢహేలావినోదా

---

333. 1. నెరుపు నెఱిగి – ఉ. ఊ. ఐ. ఓ. ఘ. వ. హ.

334. 1. తంబు వివరింపు మని – కొన్ని ప్రతులు.

335. 1. విదాత్మనాద – భాకూ. శ. కొన్ని ప్రతులు. 2. ర్దళ సద్విహార – ఉ. ఏ. ఒ. ఘ. ట. ఠ. డ ణ. 3. యితపస్స్వరూప – ఈ. ర. స. ళ$_1$. 4. తాంతలయన – ఖ. క. ఘ. ఠ. డ. త. మ. ర. ల. స. హ. ళ$_1$; కాంతి – ఝు. న.

336. 1. సలిత – ఐ. ణ; శుభతర – త. 2. పరమోంకారా – చ. భాకూ. శ; పరమామోదా – ట.

యితభువన విశానాహీన [1]నిర్వాహమోహ
వ్యతికరతిమిరప్రధ్వంస[2]నాదీపరూపా.

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్యపుత్ర
బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం బయినశ్రీ
మహాభారతంబున ద్రోణపర్వంబునందుఁ జతుర్థాశ్వాసము.

---

337. 1. నిర్వారమోహ - స. 2. నోద్ది పరూపా - ర.

కక2

# శ్రీమదాంధ్ర మహాభారతము

## ద్రోణపర్వము - పంచమాశ్వాసము

—o—o—o—

1. క. శ్రీధామలసదపాంగ
వ్యాధూతప్రణతదురితవర్గ[1]నిరోహా
ద్ధోధాత్మక[2]దేహా జగ
దాధారవిహారనిపుణ హరిహరనాథా.

-: కృష్ణార్జునులు సల్లాపంబు లొనరించుచు ధర్మజుకడ కరుగుచుండుట :-

సం. 7-122-1

2. వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనియె నట్లుద్ధు[1]తోదారం
బగు నర[2]నారాయణుల విక్రమవిహారంబు [3]విని వెఱఁగంది యూంబికే
యుండు సంజయుదిక్కు మొగం బై.

3. క. ఇవ్విధమున నైంధవుఁ డా
కవ్వడి[1]చేఁ బడిన పిదపఁ గౌరవు [2]లె ట్లై
[3]రవ్వార్త నెప్పు మనవుడు
నవ్విభునకు నాతఁ డిట్టు లనియె నరేంద్రా.

---

1. 1. నిరీహా - స; నిరీహా - వ; నిరోధా - అ. ద. స; నిరాణో - ఈ. క. ణ. స.
2. దేవా - వ.

2. 1. తోత్సాహులగు - ణ. 2. నారాయణుల విహారంబు - పెక్కు ప్రతులు.
3. విని యూంబికేయుండు - మ.

3. 1. చేజన్న - వ. 2. లేమై - ఇ. 3. ర వ్వార్తలు నెప్పు మనుడు - కొన్ని ప్రతులు.

4. వ. అట్లు పాండవబలంబులు పొంగి కడంగి కుంభసంభవుమీఁదం గవిసి కయ్యంబు [1]సేసె నాసమయంబున నిక్కడ.

5. చ. కృపుఁడును ద్రౌణియుం [1]గడఁగి క్రీడిపయిఁ శరవర్షముల్ మహో
గ్రపురభసంబునం గురియఁగా నవి మాన్చి యతండు వారలం
గుపితుఁడు గాక[2]యుఁ విశిఖకోటుల నల్లన [3]కప్పు[4]వెల్లునం
గృపునిశరీర మెయ్య నొఱగెఁ రుధిర[5]చ్యుతి మూర్ఛ వచ్చినన్.

6. వ. ఇట్లు కృపాచార్యుండు రథంబుమీఁదం బడినఁ దత్సారథి [1]దేరు దొలంగం
దోలుకొని పోయె నశ్వత్థామయు నోహటించి [2]తొలంగెఁ [3]దక్కటిరథికులు
[4]పైఁబెట్టం జాలక యంతంత నిలిచి [5]రట్లు శారద్వతుండు దనయమ్మల
మూర్ఛిల్లుట సూచి సవ్యసాచి వగచె నప్పు డన్నరునిఁ గౌఁగిలించుకొని
నారాయణుం డిట్లనియె.

7. క. కురుబలముఁ [1]దొడరి [2]గెలువఁగ
సుర[3]గణముల కైన [4]నరిది శూరోత్తమ నీ
[5]పురవడి గెలిచి[6]తి భాగ్య
స్ఫురణంబును బాహుబలముఁ [7]బొగడం దగదే.

8. క. ఆవృద్ధక్షత్ర్త[1]తపము
వావిరి నోర్వంగ నీకు వచ్చినటుల [2]దు

---

4. 1. నేసిరా – జ. వ; నేయుచుండ – ఊ. ఠ.

5. 1. దరమి, దరిమి – కొన్ని ప్రతులు. 2. యవ్విశిఖ – గ. 3. దొప్పు – వ; రొప్పు – చ. 4. పెంపునం – గ. ఠ. 5. స్రుతి – త. య. వ; చ్ఛవి – ఊ.

6. 1. యత్తేరు – కొన్ని ప్రతులు. 2. తలంగె – ఊ. ఠ. 3. దక్కిన – కొన్ని ప్రతులు. 4. పైపెట్టక – ద. న. ప. ల. 5. రంత – వా; రట్లు – పెక్కు ప్రతులు.

7. 1. తోడ – ఠ; దొడవి – వ. 2. యొడువగ – ఖ. బ. వ. 3. బలమున కైన – కొన్ని ప్రతులు. 4. నలవె – ఠ. 5. వురువడి – ర. ల. వ. హ. కొన్ని ప్రతులు. 6. తుదార – వ. 7. బొగడగ వలదే – ఆ. జ. వ; బొగడగ దరమే – ఐ. గ. ల; బొగడొందెగదే – చ. ణ; బొగడగ వశమే – న.

8. 1. తపంబావిరి – వ. 2. దుర్భావుడగు – ఝు. న; "ఏవమేవ హతే కర్ణే సానుబంధే దురాత్మని" పి. పి ఎస్. 7-127-37. వీరావహునిఁ గర్ణు – వా. పెక్కు ప్రతులు.

ర్ాళవుఁ డగు కర్ణు నోర్వ్వం
గా వచ్చినఁ గాదె నాకుఁ గడుఁ బ్రీతి యగున్.

9. చ. అనవుడు నాతఁ డి ట్లను మహోత్మ భవత్కరుణం బ్రతిజ్ఞ యే
[1]ను నెఱపఁ గంటిఁ [2]ఖాండవమనోరథసిద్ధి భవద్దయాసమ్మ
ద్ధి నగుట వింతయే భవదధీనులకున్ విజయంబు ప్రాఁతె నీ
పను పొనరించువార మట ఖారము నీయది [3]గాదె [4]యెప్పుడున్.

10. తే. అనుడు నుద్గతమం దస్మ్రితాస్యుఁ డగుచు
దనుజమర్దనుఁ డతనితో [1]ధర్మతనయుఁ
గానఁ బోవంగ వలయు ఖాస్కరుఁడు గ్రుంకు
చున్న వాఁ డని పలికిన నన్నరుండు.

11. వ. అట్లు కాక యనుటయుఁ [1]గదిలి భీమసేనుండును సాత్యకియును యుధా
మన్యుండును [2]ను త్తమౌజుండును సముచిత సల్లాపంబులు [2]సేయుచుఁ దో
నేతేర సాంద్రశోణితపూర[3]సేకంబున ఘోరం బై నసంగ్రామతలంబునం జని
చని ఖారి సవ్యసాచి నాలోకించి.

12. చ. కరులు రథంబు లశ్వములు గాలుబలంబు చమూపతుల్ మహీ
శ్వరు లఖలాస్త్ర[1]శస్త్రములు చామరముల్ గొడుగుల్ సిడంబు లా
భరణము [2]లి త్తెఱంగునను ఖార్థ కడుం జెలువొందెఁ [3]జూడ సం
గర[4]మహిచిత్రవస్త్రమునఁ గప్పినచందముఁ దోఁపఁ జేయుచున్.

---

9. 1. నొనరుప - ప; నొనరగ - ఏ. ల. 2. ఖాంధవ - ర. 3. యొందునె - కొన్ని ప్రతులు. 4. యెయ్యెడన్ - స.

10. 1. మనము ధర్మ, తనయుఁ గానఁ బోవల వదే యినుఁడు గ్రుంకు - ర. ల. స. కొన్ని ప్రతులు..

11. 1. గదిసి - వ. 2. సేయ సాంద్రశోణిత - వ. స. కొన్ని ప్రతులు. 3. ప్రకరంబున - ణ; సిక్తంబున - ద.

12. 1. విత్తములు - ఐ. 2. లున్న యిత్తెరగు - పెక్కు ప్రతులు. 3. జూడు - ఘ. బ. ర. వ. హ. 4. మహి చిత్ర - ద. న. ప. ల; మహిఁ జిత్ర - వా.

13. వ. భవదీయ[1]బాహావిహారంబు నుదారత్వం [2]బిట్లుండునే యని యగ్గించుచు నరిగి సమయోచితం బగుట[3]యును బ్రతియోధులు మీచ్చవడి యునికిం జేసియు సమరంబు సాలించి తమరాక [4]కెదురుచూచుచుం గూడికొని యున్నయుధిష్ఠిరాదుల సమీపం బగుటయుం [5]బాంచజన్యంబు పూరించినం బాండవాగ్రజుండు.

-: సైంధవుని సంహరించి కృష్ణార్జునులు వచ్చి ధర్మజునకు నమస్కరించుట :-

సం 7_124_1

14. తే. రథము డిగ్గి హర్షాశ్రులు గ్రమ్మదేర
నెదురు[1]కొనుటయు సంభ్రమ మెసక మెసఁగఁ
బార్థుఁడును గేశవుండును బాదచారు
లై రయంబునఁ జని మ్రొక్కి రవ్విభునకు.

15. వ. ఇట్లు [1]ప్రణమిల్లిన.

16. క. నరపతి యానందాశ్రులు
[1]గరసరసిరుహముల నొ త్తి కను దనియఁగ న
య్యిరువురఁ జూచుచు మేనులు
గరు పాఱఁగ గ్రుచ్చి [2]యొక్క కౌఁగిటఁ జేర్చెన్.

---

13. 1. బాహావీర్యవిహారంబును – ర; బాహువీర్యవిలాసంబును – ఇ; బాహు వీర్యం బును – ఏ. ఐ. త; బాహువీర్యోదార్యంబు – న; బాహాసంరంభంబును – బ; బాహారంభంబును – వ. బాహావిభవంబునుదార – ద. వ; బాహు విహారంబును – ల. 2. బును నిట్లుండునే – ఓ. ద; బు నిట్లుండునే – ప. వ. 3. నుం బ్రతి – అ. ల. 4. కెదుళ్లు – కొన్ని ప్రతులు. 5. బాంచజన్యదేవదత్తంబులు పూరించిన నప్పాండవాగ్రజుండు – కొన్ని ప్రతులు.

14. 1. కొనినను – గ.

15. 1. ప్రణతిసే (చే)సిన – కొన్ని ప్రతులు.

16. 1. గరసరసీజముల నొ త్తి – వ; గరసరసిజములను నొ త్తి – ఔ. త. 2. యొ త్తి– ఈ. ఐ. ఓ. గ. ఘ. డ.ద. న; యొకట గౌగిట – ల.

17. వ. ఇవ్విధంబున నాలింగనంబు సేసి యర్జునుతో [1]నిట్లనియె.

18. క. చేనెత్తురు గాకుండం
గా నాసై ంధవునిఁ జంపి క్రమ్మఱ మిరల్
రా నోచితి నాభాగ్యం
బేన పొగడునట్టి దయ్యె [1]నీతని[2]కరుణన్.

19. క. అని వాసుదేవుఁ [1]జూపిన
విని యాతఁడు నీదు[2]కోపవేగంబున దు
ర్జనుఁ [3]డాజయద్రథుఁడు [4]వొలి
సిన నెవ్వరి కెట్లు నేయఁ జెల్లదె యనినన్.

20. వ. అమ్మహీపతి [1]యమ్మహాత్ము నుద్దేశించి.

21. క. దేవాసుర[1]సంఘంబులు
నీ వలిగిన రూ పడంగు నీకూరిమి సౌ
ఖ్యావహ [2]మఖల[3]జగములకు
దేవ భవద్భక్తు లరులఁ దీర్చుట యరుదే.

22. వ. అని [1]మఱియు [2]ననేకప్రకారంబులం బ్రస్తుతించి భీష్మాదు లతని[3]కతన
మడియుట యుగ్గడించి నీవు [4]కోపించినట్లు [5]వర్తించుటఁ గౌరవులు [6]నెడిర

---

17. 1. నతం డిట్లనియె - వా; అతండు - పెక్కు ప్రతులలో లేదు.

18. 1. నితని కతమునన్ - కొన్ని ప్రతులు. 2. కతనన్ - కొన్ని ప్రతులు

19. 1. జూచిన - ర. వ. 2. రోషవేగంబున - ణ. 3. డగు జయద్రథుడు - వ.
4. వొలిసెను - కొన్ని ప్రతులు. 5. కిట్లు - కొన్ని ప్రతులు; నెట్లు - ఏ.

20. 1. వెండియు నమ్మహాత్ము - ఊ ఎ. ర.

21. 1. సంఘములును - పెక్కు ప్రతులు 2. ము నఖలజనులకు - వ. 3. జనులకును - ణ. జనములకు - శ.

22. 1. యనేక ప్రకారంబులం - వ. 2. నానాప్రకారంబులం - ఊ. 3. కతంబున - పెక్కు ప్రతులు. 4. కోపించునట్లు - పెక్కు ప్రతులు. 5. వర్తిలుటం జేసి, వర్తించుటం జేసి - కొన్ని ప్రతులు. 6. నెడుట కా దలంచెద - ఒ. ర. వ; చెడిన వారలు కా దలంచెద - ఊ. ఓ; మడిసెదరు కా దలంచెద - ద.

కాఁ [7]దలంచెద ననుటయు నచ్యుతుం డాభూపాలు నాలోకించి ధర్మో
త్కృష్టుండ వగునీకు [8]నరిష్టం [9]బాచరించినవారికిఁ జెడకుండ వచ్చునే
యనునెడ ననిలసుతుండును సాత్యకియును దనువు[10]లఁ [11]గ్రొత్తగంట్లు
[12]గొమరార నద్ధరణీపతిచరణంబులకుఁ [13]బ్రణతు లైన నతం డెత్తి [14]కాఁగ
లిం[15]చుకొని వారలు కుంభసంభవకృతవర్మాదులసంరంభంబు [16]మర్దించుట
పేర్కొని యభినందిం[17]చె యుధామన్యుండును నుత్తమౌజుండును దగిన
తెఱంగునం గాంచిన[18]వారి నుచితవచనంబుల సంభావించెఁ దదీయసైన్యం
బెల్లను బ్రమోద[19]భరితం బై కయ్యంబునకుం గాలుద్రవ్వుచుండె నాసమ
యంబున [20]శోకవిస్మయవివశుం డగుచు దుర్యోధనుం డంతర్గతంబున.

23. ఉ. ద్రోణుఁడు గర్ణుఁడుం గృపుఁడు ద్రోణ[1]సుతుండును నేల వాని గీ
ర్వాణులకైనను జెనయవచ్చునె యెవ్వరు నాజిఁ గౌరవ
త్రాణపరాయణత్వ[2]మున దర్పము సూపఁగ లేమి దెల్ల మ
క్షీణపరాక్రముం డయిన క్రీడికి నిక్కపుటల్క వచ్చినన్.

24. వ. అనుచు నుత్సాహరహితం బైనచిత్తం బుత్తలపడఁ గుంభసంభవుపాలికిం
బోయి పరులజయంబును దమ[1]వారు [2]సమయుటయు నుగ్గడించి
మటీయును.

25. సీ. బల్లిదుఁ డగుభీష్ముఁ బడ వైచి సోదరవర్గంబుఁ దాను ననర్గళముగఁ
గ్రాలెడు నేచి శిఖండి యింతకు మున్న పొలిసె నే [1]డఁజాహిణులు గిరిటి

---

7. దలంచుచున్నవాడ – ల. 8. ననిష్టం బాచరించిన – కొన్ని ప్రతులు. 9. బొన
రించిన – క. 10. న(ం)గ్రొత్త – కొన్ని ప్రతులు. 11 గ్రొగ్గంట్లు – కొన్ని ప్రతులు.
12. దనరార – కొన్ని ప్రతులు. 13. బ్రణమిల్లిన – వ. 14. కవుంగిలించికొని – వ.
15. చివీరలు – పెక్కు ప్రతులు. 16. వారించుట – ద. వ. 17. చి–పెక్కు ప్రతులు.
18. వారలను – అ. ల. 19. భరితులై – న. వ. 20. శోకవివశుం డగుచు – వ.

23. 1. తనూజుడు నేల – వ. 2. ఘనదర్పము – ల.

24. 1. వారి పాటును నుగ్గడించి – వ. 2. మడియుటయు – ఈ. బొలియుటయు –
ణ; పెక్కండ్రు సమయుట యుగ్గడించి – హ.

25. 1. డఁజోహిణులు – ద. న. ప.

చేత సైంధవు[2]పాటు నెప్ప [3]జిట్టలు నాకుఁ బూని యే తెంచి కాంభోజవిభుఁడు
జలసంధుఁడును సుదర్శనుఁడును లోనుగాఁ గలుగు భూపతులు
వెక్కండ్రు నేఁడు

తే. గలనఁ గూలిరి [4]వీరిలోకంబ [5]యైన
నొండెఁ [6]బాంచాల[7]బలమును బాండవులను
[8]దండినై తెగఁ జూచిన నొండెఁ గాక
[9]యెట్లు [10]వాయు [11]నాకిందఱబుణము నెపుమ.

28. క. నరుఁ [1]డనఁగు[2]బంటు గావునఁ
[3]బొరిగొనఁ జొర వీవు సూతపుత్రుఁ డొకఁడ మా
ర్తుర మార్కొనియెడు నతనికి
[4]వెరవును [5]గఱతలును లేవు వీరుండగుటన్.

27. వ. అతఁడునుం బోరి పోరి చేడ్పడి సైంధవుం గోలుపోయె ననవుడుఁ గటగటం
బడి యాచార్యుం డతని కిట్లనియె.

28. చ. నను మది [1]దూఁటు వోవువచనంబుల నేటికి [2]నిట్లు నొంప న
ర్జునునిజయింపరామి పలుచోటులఁ జెప్పనె దేవకోటికై

---

2. చావు - ల. 3. జెట్టలు - త. ద. ష. స; జుట్టలు - న. వ. 4. యధిక
శోకంబ యైన నొండె - వ. 5. యయ్యెనొండె - హ. 6. బాంచాలురను బాండ
వులనుగూడ - బ. వ. 7. కులమును - కొన్ని ప్రతులు. 8. దండివై - ణ. ద.
బ. వ. శ. 9. వినుము పాయునె యంఁబఱ బుణము నాకు - వ; తగులునే నాకు
నేడు నిందటి బుణంబు - వ. 10. దీరు - గ. 11. నా కిందరి యీబుణంబు-
అ. జ. ఝ. వ; నె నాకెందు నీ బుణంబు - ఐ.

26. 1. డు గడుజెట్టి గావున - వ. 2. జుట్ట - ద. ప. హ; దిట్ట - బ. "భవా ను
పేక్షా న్మురుతే శిష్యత్వా దర్జునస్య వై" పి. పి. ఎస్. ద్రోణ - 128-28. దీనిని బట్టి
'అనుఁగుజుట్టు' అను పాఠము సరియైనట్లు తోచును. 3. బొరిమార్పవు నీవు సూత-
హ; బొరిమాల్పవు నీవు సూత - క; బొరి గొనుటకు జొరవు సూత - వ. 4. వెర
పును గరుదులును - క. ప. ర. వ. 5. మరపులును - ద. శ; గరదలును(?) -
న. ల. వ.

28. 1. దూలపోవు - ఉ. ప. ర. 2. నీవు - ల.

నను [3]నవిజయ్యు భీష్ముఁ బ్రథనంబున నాతఁడు [4]సంపఁ గౌరవుల్
మన రని తోఁచె [5]నాకు నభిమానముఁ గాచుటకై వెనంగెదన్.

29. ఆ. శకునిచేతి యడ్డసాళ్లు[1]లు నేఁడు గాం
డీవముక్తబహుపటిష్ఠబాణ
మూర్తిఁ [2]గవిసి నీకు నార్తి యొనర్పంగ
నాఁక గొనఁగ నెట్టు లగుఁ గుమార.

30. క. భూరమణ విదురుఁ డమ్మొయి
వారింపఁగ నతులపుణ్యవతిఁ గృష్ణను మీ
వారెల్లఁ జూడఁ [1]బఱచిన
[2]క్రూరపుఁ [3]బాపంబు [4]ఫలంబు గుడుపక యున్నే.

31. క. ఆసభ నీవును [1]మీదు
శ్వాసనుండును గర్ణుఁడును [2]బ్రశస్తచరిత్రో
ద్భాసితు లగు పాండవులకుఁ
జేసిన [3]కీడెల్ల[4]భంగిఁ జెఱుపదె మిమ్మున్.

32. ఉ. అన్నివిధంబులం బటిచి యైనను నక్కటికంబు లేక వా
ఠి న్నెటి [1]మాలి కానలఁ జరింపఁగఁ బంచినఁ బోయి వచ్చి య

---

3. నవిజేయు – పెక్కు ప్రతులు. 4. గూల్వ గౌరవుల్ – కొన్ని ప్రతులు. 5. నాదు – ల.

29. 1. నుగావు – కొన్ని ప్రతులు. 2. గదిసి మీకు – ఉ. ఐ. న. శి. మాన్వ నెట్టు లగుఁ గుమార నాకు – వీ. స; నాకు గెలువ నెట్టులగు – ఐ; నాక గొలుప నెట్టు లగు – మ. ల. స.

30. 1. బనిచిన – బ. వ; బరచిన – ఉ. ద. వ. 2. క్రూర పుపాటిట్టి ఫలము – హ; క్రూర పురాకృత ఫలంబు – ఒ; క్రూరపుపాటీ ఫలంబు – వ. 3. బాటుల – ర; పాపంబు ఫలము – ఇ. ల; బాపపు ఫలంబు – వా. కొన్ని ప్రతులు. 4. ఫలము బొందక యున్నె – ఝ.

31. 1. నీ – వ. 2. బ్రసిద్ధచరిత్రో – వ. శి. పాఱెల్ల – బ. ప. 4. మిమ్ము జెర పక యున్నె – బ.

32. 1. మాల్చి – ర. హ.

య్యన్నయుఁ దమ్ములుం దమకు నయ్య సగం [2]బిల వేఁడి కాన [3]కి
ట్లున్నను వారి [4]మార్కొనుట కోర్చితి నే నొక బ్రాహ్మణుండనే.

33. క. నీవును నచ్చటఁ బన్నిన
నీవారును నైంధవుని ననిం బడకుండం
గావఁగ [1]జాలరె యేనును
నీవాఁడన కానె యేల నిందింపంగన్.

34. వ. అని [1]విడనాడి వెండియు.

35. క. పాంచాలురుఁ బాండవులు ను
దంచితగర్వమున [1]ననికిఁ దటిమి యొడలు [2]మం
డించుచు నుండఁగ ని ట్లుడి
కించెద వొకవలన నీవుఁ గీడుపలుకులన్.

-: ద్రోణుఁడు పాంచాలురఁ జంపక కవచంబు విడువ నని ప్రతిజ్ఞ సేయుట :-

సం. 7-126-32

36. వ. అని పగతురయుత్సాహం బుపన్యసించి.

37. క. పలుకులఁ బనిలే [1]దీ రే
తలపెట్టక పోరు[2]వా రుదగ్రత నేనుం
[3]జలము [4]మెఱయఁ బాంచాలురఁ
[5]బొలియింపక కత్తళంబు పుచ్చ నరేంద్రా.

---

2. బటు(ట) - బ. వ; బినువేడి - వ. 3. రిట్లున్నను - క. హ. 4. మార్కొనగ నోర్చితి - ల.

33. 1. జాలిరె - ద. వ హ.

34. 1. విడియ నాడి - ల.

35. 1. నంట దటిమి - ల. ష; నంట దాకి - ప. 2. దుండించు - వ.

37. 1. దింకన్ దల - ఖ. ర. హ. 2. నీవుదగ్రత - హ; మత్యుదగ్రత - వ. 3. జలి యించక పాంచాలుర - వ; జలము మెయిం బాంచాలుర - ప. 4. నెఱయ - క. డ. ద. బ. హ. 5. బొలిపుచ్చక - ఆ.

88. క. కావున మనసైన్యంబులు
[1]సేవ సెడక సంగరంబు సేయునటులుగా
నీ వుత్సహించి [2]నిజబా
హావిభవము సూపు శక్తి కనురూపముగన్.

89. వ. అని తెంపు సేసి.

90, క. భూసురభక్తియు వృద్ధో
పాసనముం గలిగి ధర్మపథవర్తనని
ర్వ్యాసక్తుఁడ వగు [1]మనఘా
నాసుతు బోధింపు వగపునకుఁ జొరకుండన్.

91. వ. [1]నాచేతఁ [2]దెగనిపాంచాలురు [3]గలిగి రేనియు వారిం బోసిక పొదివి తెగఁ
జూచునది యని చెప్పుము.

92. క. అని పలికి గాఢనిశ్చయ
మున వదనం బెలమిఁ బొంద మును [1]కలఁగినసి
మొన లెల్ల నొక్క[2]మొగముగ
నొనరిచి తలకొలిచె భూసురోత్తముఁ డనికిన్.

93. వ. అట్లాచార్యుండు [1]పురికొల్పినం గౌరవపతి సమరసముత్సాహ[2]రహితం బగు
మనంబుతో సూతనందనుఁ [3]జేర నరిగి యిట్లనియె.

---

88. 1. చేవ చెడక – పెక్కు ప్రతులు. 2. నీ బాహా – కొన్ని ప్రతులు; యని బాహా – ఒ. ల.

90. 1. మనుమీ నాసుతు – కొన్ని ప్రతులు; మనుచును నాసుతు – వ.

91. 1. అని మరియు నాచేత – వ; మరియు నాచేత – కొన్ని ప్రతులు. 2. దెగిన – బ. 3. మిగిలి రేని – బ; గలగి రేని – వ.

92. 1. కలఁగి కలంగని మొన లొక్క-మొగముగా – స; కలఁచి కలంగిన మొన లొక్క-మొగంబుగ – ప. బ. వ. 2. మొనగా నొనరించి – హ.

93. 1. దలకొల్పినం – అ. ప. బ. వ. 2. సహితంబగు – ఝ. ద. ప. ర. ల. వ. హ. 3. జూచి – ఈ.

44. క. అరుల [1]కభేద్యం బగు[2]న
ప్పరుసున బలుమోహరంబు వన్నించి [3]తుదిం
[4]జొర విడిచెఁ గాని గురుఁడ
న్నరు నాఁగఁడ యతఁడు గీడు నాకుం జూడన్.

45. క. ఒకఁ డట్లు సొచ్చి భూప
ప్రకరంబులఁ [1]గూల్చి సింధురాజుఁ దునిమె నె
ట్లొకొ యతనికడిమి కుంభజు
నికి వారింపంగ రామి [2]నిక్కం బరయన్.

46. క. తనమాట నమ్మి సైంధవు
మొనకుం దెచ్చితిమి [1]గాక ము న్నెఱిఁగిన నా
తని నింటఁ బెట్టి వత్తుము
మనసేనయు [2]నివ్విధమున మడియక [3]యుండున్.

47. క. మన మెంత [1]నెట్టలమొ ఫ
ల్గునుపై నాతనికి నంత గూర్మి[2]గలిగె నే
మనఁగల దింక నతనిఁగొని
యని సేయుద మనుట కార్యమగునే మనకున్.

48. చ. [1]అన విని కర్ణుఁ డిట్లనియె నగ్గురు దూఱఁగ నేల యాతఁ డో
[2]పినటుల పోరుఁ గాక నరుబీరము లావును నెక్కు డైన వా
ని [3]నుడుపవచ్చునే విధియ నేర్చు [4]విషం బిడి యిల్లు గాల్చి కా
[5]ననమున కేఁగఁ జేసి యొకనాళముఁ గంటిమె గొంతిసంతతిన్.

---

44. 1. కభేద్యంబుగ - వ. 2. నవ్వరుసన - వ 3. మదిం - వ. 4. జొరనిచ్చె - ప. వ.

45. 1. గూల్చె - వ. 2. నిక్కమె(మ) యరయన్ - ఊ. వ.

46. 1. గాని - వ 2. నింతవట్టు - మ 3. యుండన్ - వ.

47. 1. చెట్టలమొ - జ. ద. ల; చెనటులమొ - వ. 2. మిగిలె - వ. 3. సేయుట - వ; సేయగ నుచితకార్య - ఐ.

48. 1. అనవుడు - ల. 2. పినగతి - వ. వీ. శ; పినయటు - ట. ప. బ ల. 3. నడప - అ. 4. నెపం బిడి - హ. 5. ననముల నుండ జేసి - ఏ.

49 క. కావున మన[1]సైంధవునిఁ
దైవము తెగటార్చి [2]వంతఁ దలరి [3]మనమునం
జేవ నెడ నేల పోరం
[4]గా విధి [5]పంచినటు లయ్యెఁ [6]గడఁగన వలయున్.

50. క. అనునెడఁ పాండవసేనలు
మొనసి [1]కదియ నడచె నీదుమొనలుం దగ మా
ర్కొనియె నిటు లుభయబలములు
ననిమిషులకు వేడ్క [2]వుట్టునట్లుగఁ దాఁకెన్.

51. క. తురగము తురగముఁ గరి కరి
[1]నరుఁడు నరుఁడు దేరు తేరు నలిఁ దాఁకినయ
ప్పరుసఁదన మేమి సెప్పుదుఁ
బొరి మిడుఁగుఱు [2]లెగసి కైదువులపొడి రాలెన్.

52. వ. అట్టియెడ నీకొడుకు సైంధవుని[1]చావునకు దుఃఖితుం డగుటఁ బ్రాణంబుల దెస నిరపేక్షుం డయి కడంగినం గని ద్రోణకృపకర్ణులు [2]వారింపం ద్రోచి తలకడచి దర్పప్రచండగతిం [3]పాండవసైన్యంబు సొచ్చి నిశితవివిధవిశిఖపరం పరలు పరగించినఁ జతురంగంబులయఁగంబులు ధరం దొరఁగి చిక్కువడి మదకలమాతంగంబు గలంచినకమలాకరంబుచందం బయ్యె నప్పు డందుఁ జేయంగలబలుఁమగ లెల్ల నొక్కమొగిం గవిసి యమ్మహీపతిం బొదివిన నతండు భీమసేనుఁ బదిబాణంబులను నకులసహదేవద్రుపదవిరాట్ద్రౌపదే యుల మూఁడుమూఁడుమార్గణంబులను శిఖండిని నూటను ధృష్టద్యుమ్ను డెబ్బదింటను ధర్మపుత్రసాత్యకుల సైదైదమ్మ్లలను ఘటోత్కచు నఱువది

---

49. 1. సైంధవు నని – అ. 2. నింత – ఊ. ణ. ద. ప. వ. 3. మనములం – ఐ. వ. 4. గావిధి యెటుపంచె నట్లు కడగన వలయున్ – స; గావిధి కృత మైన యట్లు గాక నరేంద్రా – ఎ. ఐ. 5. గతి దప్ప దనికి గడగనవలయున్ – ల. 6. గడవగ వశమే – అ. ఆ. గ. బ వ; లేఁగఁగఁ దగునే – ఖ. వ. వీ. శ. ష.

50. 1. కదిసి – వ. 2. సేయు – బ. వ.

51. 1. నరు నరుడును – ర; నరుని నరుఁడ – వ. 2. లెగసె – ఈ. ఝ. బ. వ లెసగ – డ.

52. 1. చావున దుఃఖితుం – బ. ర. 2. వారింప దలఁడచి – కొన్ని ప్రతులు. 3. పాండవ బలంబు మీద – ఝ. న.

నాలుగింటను నొప్పించి కేకయచేదిప్రముఖయోధ[4]వరుల ననేకసాయ
కంబుల [5]బెట్టు వఱిచి సింహనాదంబు సేసిన.

53. క. ఆధర్మనందనుఁడు స
క్రోధాత్ముం డగుచు నేసెఁ గోదండము ను
గ్గై ధరఁ దొరఁగఁగ [1]నాతఁ డ
బోధంబునఁ దేరిమీఁదఁ బొలుపటి వ్రాలెన్.

54. తే. ఇట్లు [1]మూర్ఛిల్లుటయుఁ [2]గారవేశ్వరుండు
సచ్చె ననియెడు నెలుఁగులు శంఖకాహ
[3]ళారవంబులు సెలఁగఁ బ్రియంబు నొంద
వారిబలములు ద్రోణుఁ డేపారి కదిసె.

55. వ. అంత.

56. క. తెలివొంది [1]యుధిష్ఠిర నిలు
నిలు మని రభసము[2]నఁ దాఁకు నీసుతుఁ గని యా
బల మేచిన నీబలముం
బెలుచ [3]నిగుడ నపుడు [4]రణము భీషణ మయ్యెన్.

57. వ. అనిన విని ధృతరాష్ట్రుం డట్టియెడ నాచార్యుం డెవ్విధంబున నరివధంబు
[1]సేసె నిందలియందలి చేయంగల నైనికోత్తము [2]లెత్తెఅంగునం [3]బెనంగిరి
[4]చెప్ప మనవుడు సంజయుం డిట్లను నట్లుభయబలంబులుఁ బురికొని
[5]పోరుచు నుద్దండరయంబు మెఱసి యుధిష్ఠిరప్రముఖపాండవులును నైనే

---

4. వీరుల – వ. 5. బెండువరిచి – ద. వ; బిట్టు వరిచి – ల.

53. 1. నత డంభోధరమన – ద. ప. బ.

54. 1. మూర్ఛిల్లుటకు – ర. 2. గారవేంద్రు డపుడు – వ. 3. ళాదిరవములు – ల. వ.

56. 1. యుధిష్ఠిరు – ల, హ. 2. నదూకు – వ. 3. నిగుడు నపుడు – వ. 4. వోరు – ణ.

57. 1. బొనరించె – ఇ. 2. లెవ్విధంబునం – వ. 3. గడంగిరి – హ. 4. వివరింపు మనవుడు – ఊ. ఏ. 5. పోరుచుండ – ల.

యాదియాదవులును ద్రుపద[6]ప్రభృతిపాంచాలురును విరాటపురస్సరమా
త్స్యులును [7]గుమారవర్గంబును మఱియు ననేకదండనాయకులును సాయ
కాసారంబు పరగించుచు భారద్వాజు [8]పై నడరిన నతం డత్యుదీర్ణుం డయి
కర్ణుండు మొదలుగాఁ గలబలుమగ లిరుగెలంకుల సంరంభంబునం దఱుమ
విజృంభించె నయ్యవసరంబున నెగసినధరణీపరాగంబు జనంబులచూడ్కులు
నిగుడ నీక యుండె నాలోనన శుండాలసుభట[9]ఘోటకంబులయంగంబులం
గ్రమ్మదెంచురుధిరం బది యడంచిన నమ్మొనలకడంక రెట్టించె నప్పుడు
కోరవులదిక్కున ఘూకసృగాలరవంబులు నెలంగ వా రది సరకు[10]సేయక
[11]సమరోన్మత్తు లై నెత్తురుఁజేఱులు వాఱఁ గేలి సలిపి రాసమయంబునఁ
గేకయరథికులను ధృష్టద్యుమ్నతనయులును లోనగువారిం బెక్కండ్ర
నక్కుంభసంభవుం[12]డు నుఱిపియు మఱియుఁ బలువురఁ బఱపియుఁ గడిమి
[13]నెఱపం బ్రతాపశీలుం డగుళిబి సాహసరసికుం డై.

58. క. [1]ఉరవడిఁ దాఁకటయును బది
శరము లతనిమేనఁ గ్రుచ్చె సాయకగురుఁ డ
[2]చ్చెరు వగుమగఁటిమి నతఁ డు
ద్ధురుఁ డై తత్సూతు[3]శిరము ద్రుంచెం బెలుచన్.

59. తే. త్రుంచి తోడన ముప్పదితూపు లతని
[1]యొడల నాటుడు హయములమెడలు సూతు
గళము నజ్జనపతికుత్తుకయును దునిమె
ఘోరభల్లషట్కమ్మునఁ గుంభభవుఁడు.

60. వ. [1]అప్పుడు.

---

6. ప్రముఖ – వ. 7. గురువర్గంబును – వ. 8. పయింబడిన – ల. 9. ఘోటక శరీరంబుల – ఇ. 10. గొనక – గ. జ. వ. 11. సమరోత్సాహోన్మత్తు లై – ర. 12. డుడిపియు – వ. 13. నెరపిన – వ.

58. 1. ఉరువడి – ద. న. ప. బ. ర. వ. 2. చ్చెరువుగ – ర. 3. రథము – వ.

59. 1. తొడల – వ.

60. 1. పై వచనము కొన్ని ప్రతులలో లేదు.

61. తే. ఖాసుమంతునిఁ జంపినపగ మనమునఁ
బెట్టికొని యుండి యాతని పట్టి భీమ
సేనుపై [1]వడిఁ గాళింగసేనఁతోడ
గవిసి నారాచధారలఁ గప్పి యొప్పె.

62. క. కినిసి బకమర్దనుఁడు వెసఁ
దన[1]యురదము వానితేరు దాఁక బఱపి యా
తనిమీఁద నుఱికి [2]క్రుమ్మెం
గనుకని నెంపపొడి సెదరఁ గాలం [3]గేలన్.

-: భీమసేనుఁడు దుర్మదదుష్కర్ణులం జంపుట :-

సం 7_130_22

63. వ. అమ్మహోగ్రసముద్ధతిం జూచి పాంచాలసైనికులు సింహనాదంబులు సేసిన సహింపక సూతసుతుండును దత్సోదరులును నవ్వీరుం బొదివిన [1]నతం డద్భుతంబుగా [2]ధ్రువునరదంబుమీఁదికి లంఘించి [3]వానిఁ బిడికిట[4]పోటునఁ జావం బొడిచి [5]జయరాతునైనఁ గవిసి యాతని నతనిసూతునిఁ గాళ్లు లిరుగేలం బట్టి [6]బెట్టిలపై వేసి గతాసులం జేసిన నలిగి కర్ణుండు శక్తి వైవ మలంగి వెరవున నొడిసికొని దానిన యవ్వడముడి యతని[7]పై వైచినం గని గాంధారమహీవల్లభుండు భల్లంబున నడుమన నఱకె నంత గురుకుమారు లమ్మారుతిం జుట్టుముట్టి [8]విశిఖంబులు నిగిడించిన గోపించి [9]దుర్మదునితేరి కురవడించి తురంగంబులం బొరివుచ్చి సారథిం జదిపిన

---

61. 1. వెస - వ; బడి - స. న.

62. 1. తేరును వానితేరు - ప. బ. ర. ల. హ. 2. క్రమ్మెం - వ. శ. 3. చేతన్ - ఆ. ఠ. ద. బ. ల.

63. 1. నందుధ్రువు - కొన్ని ప్రతులు. 2. ధృమునర - స. పెక్కు ప్రతులు. 3. మతండు వాని - కొన్ని ప్రతులు. 4. తోడన చావం - కొన్ని ప్రతులు. 5. జయంతుని - న. య. ర. 6. బెట్టిలతోనేసి, బెట్టిలవేసి - స; బెట్టిలలోవేసి - కొన్ని ప్రతులు. 7. వైచినం - ద. న. హ. 8 విశిఖ శిఖలం గోపించి, గుప్పినవిశిఖంబులు గుదియించినఁ గోపించి-స; విశిఖశిఖలం గుందించినం - కొన్ని ప్రతులు; విశిఖశిఖలం గప్పినం- ఐ. ఔ; విశిఖంబు లడరించిన - మ; విశిఖశిఖ లడరించిన - ఝు. న. 9. దుష్ప్రవాహుని - కొన్ని ప్రతులు.

నాతండు దుష్కర్ణస్యందనం బెక్కి నయ్యురువురు నప్పాండుతనయు తనువున మెఱుంగుటమ్ములు గిఱి[10]గొలుపం గిట్టి యారథంబు గూల నవ లీలం దన్ని దుర్యోధనద్రౌణికృపకృతవర్మకర్ణశల్యశాహ్లీకులు సూచుచుండ నక్కుమారుల నిద్దఱం గాల నొక్కనిం గేల నొక్కనింగా సమయించె నివ్విధంబునం జిత్రవధవిహారంబున విజృంభించు నాభీమసేనుం జూచి రుద్రుండు రథసోద్రేకంబునం ఖాండవేయులకుఁ దోడ్పడం జనుదెంచెం [11]గాక మానవు లిట్టివారునుం గలరే యనుచు నివారెల్లను [12]వెఱచఱచి యిద్ద ఱొక్కతెరువునం బోకపఱచి రక్కుమారకంఠీరవుం డుక్కునం దమసేనదిక్కు సూచి యెట్టివిరిదామరలం దెగడుకన్నులం గౌంతేయా గ్రజు నుపలక్షించి కేలుమొగిచి ఫాలంబునం జేర్చునప్పుడు తన్మూర్తినతం డును నకులసహదేవద్రుపదవిరాటులును దేఱిచూడశంకించి మాఱుమొగంబు లతో నగ్గించి రాసమయంబున.

64. క. కడువడి గరుఁ డనిలజుపై
నడరినరాధాతనూభవాదులు దో డై
కడఁగుటయుఁ గనుంగొని నీ
కొడుకుగమియుఁ [1] గదిసె నుదితకోపస్ఫురణన్.

65. తే. వారిఁ దలపడి పోరిరి దారుణముగ
ధర్మసుతుఁడును గవలు నుద్దండవృత్తిఁ
దఱుమ ద్రుపదవిరాటసాత్యకులు మఱియుఁ
జేయఁ గలయట్టి మేదినీనాయకులును.

66. వ. అయ్యవసరంబున సోమదత్తుండు దనకు సాత్యకి సన్నిహితుం డగుటయు నతనితో ని ట్లనుఁ శ్రాయోపవిష్టుం డగు భూరి[1]శ్రవుం జంపి తది బోయ చం[2]దంబు గాక [3]రాజధర్మం బగునే యీ కేయి నీవు నాచేత బ్రబికిపోవువాఁ

---

10. కొలుపం – బ. వ. వీ. హ. 11. గావలయు మానవు – వ. 12. వెరచి పరచి రక్కుమార – వ.

64. 1. గవిసె – కొన్ని ప్రతులు.

66. 1. శ్రవసుం – కొన్ని ప్రతులు. 2. దం బగుగాక – ఈ. 3. రాచధర్మం బగునే – శ. ప. వెక్కు ప్రతులు.

డవే యని పలికి సింహనాదంబు సేసి శంఖం[4]బు పూరించిన నాశై నేయుఁడు భూరిశ్ర[5]వుండు సచ్చుట యొప్పదేని [6]ని న్నొప్పెడునట్లు సంపెద నిట్లు రమ్మ [7]శలునిఁ[8]చా వొప్పు నొప్ప దని యుగ్గడింప [9]వది యేమి నీ [10]కెట్లయినం గాని కా దని భంగించె నిత్తెఱంగున నొండొరుల నో నాడి యేటు లాడం దొడంగి రప్పుడు నికొడుకు ఘోటకస్యందనసందోహసమేతం బుగా నక్కొఱవునకుం దోడ్పడియె శకునియుఁ దనబలంబునుం దానును నాతనిం గూడుకొనియె [11]నవ్విధంబునం బలువు రొక్కనివైఁ గవిసినం గని ధృష్టద్యుమ్నుండు భూరిసైన్యసమేతుం డై వారల నెదుర్కొ[12]నం బోరు ఘోరం బయ్యె నట్టియెడ.

67. తే. సోమదత్తుండు తొమ్మిది సునిశితాస్త్ర
ముల శినిప్రభు నేసిన నలిగి [1]యతఁడు
నతని [2]నన్నియమ్ములన మూర్ఛితునిఁ జేయ
రథము దొలఁగంగఁ దోలె సారథి [3]గలంగి.

68. మ. కని ద్రోణాత్మజుఁ డేచి సాత్యకిభూజాగర్వంబు [1]మాన్పింతుఁ బో
మ్మని [2]పోఁ బో నడుమఁ ఘటోత్కచుఁడు ఘోరాకారదైత్యవ్రజం
బును దానుం బటుభంగిఁ దాఁకటయు నీపుత్రుండుఁ గర్ణుండుఁ ద
క్కినవారుఁ [3]వెఱ వానితోడియనికిం [4]గ్రీడించి రుర్వీశ్వరా.

---

4. బొత్తిన - పెక్కు ప్రతులు. 5. వుని జంపుట - ఐ క. ణ. బ. 6. నొప్పెడు నట్లు - కొన్ని ప్రతులు 7. సౌభద్రుని - ఉ బ ళ. వ. ఇచ్చట మూలమున శలుఁడనియే యున్నది. "హతో భూరిశ్రవా వీర స్తవపుత్రో మహారథః । శల శ్చైవ మహారాజ భ్రాతృవ్యసనకర్శితః - 7–156–15 చిత్రశాలాప్రతి. చావొప్పదని - కొన్ని ప్రతులు. 9. విది - కొన్ని ప్రతులు. 10. కట్లయి - కొన్ని ప్రతులు. 11. నివ్వి- కొన్ని ప్రతులు. 12. నినంబోరు - పెక్కు ప్రతులు.

67. 1. యాత డతని - పెక్కు ప్రతులు. 2. బదిసాయకముల మూర్ఛ - స. పెక్కు ప్రతులు. 3. గడం (ణం) గి - కొన్ని ప్రతులు.

68. 1. మానింతు - అ. ఆ. క. ఝ. ర; మాయింతు - ఏ. గ. న. వ. 2. పోగా - ఓ. గ; పోబో గని యాఘటో - వ; పోపో నడుమన్ - న. శ. ష. 3. బెఱవారి తోడి - స; దగ వాని తోడి - ర; వెరగంది కుంది - న. 4. గేడించి - పెక్కు ప్రతులు

69. వ. అట్లు సంధ్యాసమయసంవర్ధితబలుం డగు నప్పూర్వగీర్వాణునికోల్తల
కోర్వక మేటిమగ లెల్లం [1]దొలంగిన.

70. క. గురుసుతుఁ డొక్కఁడుఁడును సు
స్థిరుఁ డై తద్బాణ[1]నిహతిఁ దెరలక యతిని
ష్ఠుర[2]నారాచంబులు [3]పది
యురమున [4]నాటింప దానవో తముఁ డలుకన్.

71. క. వడిఁ జక్రంబున వైచిన
నడుమున గురు[1]నందనుండు నలుకెం బుణ్యం
బెడలిన నరుసంకల్పము
వడువున నది వమ్మి గాఁగ [2]వసుధాధీశా.

-: అంజనపర్వం డశ్వత్థామతో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7–131–44

72. వ. అప్పు డద్దనుజునితనయుం డంజనపర్వం డశ్వత్థామం దలపడి బలుతూపులం
బొదివిన [1]బెదరక యతం డయ్యసుర[2]వీరునివిల్లు ద్రుంచి విరథుం జేయు
టయు వాఁడు కరవాలంబు [3]గొనినం దునిమె గద వైచిన దుమురు సేసె
నింగి కెగసి [4]క్రమోఁగుచుం బాషాణవర్షంబు [5]గురియ నదియును వారించి
యమ్మాయావిమేన మేఘంబున గిఱికొను తరణికిరణంబులం గ్రేణిసేయు
పటుబాణంబుల నిగిడించె [6]మగిడి యొండురథంబున [7]నరుదెంచి[8]నఁ దల
ద్రెంచె నిట్లు గురుపుత్రుం[9]డు వానిం బరిమార్చి పాండవ[10]బలంబులఁ

---

69. 1. గలంగిన – ఏ. ఖ.

70. 1. హతికిదెర – ఇ. ఝ; వితతిదెర – ద. వ. 2. తరబాణంబులు – ఈ. 3. వడి–
కొన్ని ప్రతులు. 4. నాటుటయు దాన – ఝ.

71. 1. సుతుడు దాని నరకె – ఈ. 2. వసుధం గూలెన్ – మ.

72. 1. బదరి – పెక్కు ప్రతులు. 2. వరుని – పెక్కు ప్రతులు; వల్లభు – కొన్ని ప్రతులు.
3. వైచినం – ల. 4. పొంగుచుం – ఓ. 5. గురిసిన – పెక్కు ప్రతులు; గుఱి
యించి సైన్యంబు సమయింపం దొడంగిన నమ్మాయావి – ఏ. 6. మగుడి – పెక్కు
ప్రతులు. 7. కరుదెంచి – పెక్కు ప్రతులు. 8. న వాని తల – బ. 9. డయ్య
సుర కుమారుం – ట. ప. 10. సైన్యంబు సమయింపదొడం – పెక్కు ప్రతులు.

బరిమార్పం దొడంగినం [11]గని కడంగి హిడింబానందనుండు నిలు నిలు
నాబారిం బడి [12]యెందుఁబో వచ్చు ననవుడు నారథికుం డతని [13]నవలోకించి.

73. ఆ. వలదు [1]రన్న పిన్నవాఁడవు దండ్రి నే
నకట నిన్ను జూచి [2]యలుగ రాదు
వెనఁగు మొరులతోడ ననవుడుఁ బుత్ర[3]శో
కాభితప్తుఁ డైన యతఁడు [4]గనలి.

74 క. ఎక్కడి తండ్రివి [1]నీ వే
నక్కాంతేయులకుఁ గొడుక నై పగతురవే
రుక్కు సహింతునె తనయుం
గ్రక్కించెద నిపుడ పట్టి కండలు దిందున్.

75. క. అని [1]పలికి యిరుసులంతలు
సునిసితబాణమ్ము లేయుచుం దటిమిన ద్రో
ణునికొడుకు వాని నన్నిటిఁ
దునుమ నసురమాయఁ బెఱిగి [2]దుర్దాంతగతిన్.

76. క. గిరి యై పఱతేర నశని
శరమును మేఘత్వ మొంది సాయకవృష్టిం
గురిసినఁ బవనాస్త్రంబును
బరువడి నిగిడించి [1]గురునిపట్టి దెరల్చెన్.

---

11. గని - పెక్కు ప్రతులలో లేదు. గని కడంగి - కొన్ని ప్రతులలో లేదు.
12. తెందు - కొన్ని ప్రతులు. 13. నాలోకించి - పెక్కు ప్రతులు.

73. 1. రోరి - న. య; వలదు - ఇ. ఓ. 2. యలుక రాదు - ర. ల. స. హ. పెక్కు ప్రతులు. 3. శోకాగ్ని - ద. వ. 4. నలిగి - కొన్ని ప్రతులు.

74. 1. వినునే - వ.

75. 1. పలుకుచు దానవపతి - వీ. స. దుర్వారగతిన్ - ఔ; దుర్వారుం డై - న.

76. 1. ద్రోణుపట్టి - కొన్ని ప్రతులు.

77. సీ. హైడింబుఁ డల్గి యుగ్రాకృతిఁ గవిసిన దనుజగణంబు మాతంగతురగ
రథనివహంబుతో రారాజుమొన లెల్ల [1]నొక్కెత్తుగాఁ బ్రేల్చి యురవడింప
నన్నరనాథుండు [3]విన్నఁబోయిన గురుతనయుండు నీకు నీయనికి నేమి
పని నీవు [4]సంభమింపకుము దానవుల నక్కడిమానవులను వ్రేల్మిడి నోడంతు

ఆ. వనిన సంతసిల్లి యతఁడు సౌబలుఁ జూచి
వీరె ద్రౌణిబాణదారితాంగు
లై రి పాండుసుతులు దేరిగములతోడ
సత్వరముగ [6]నరిగి జయము గొనుము.

78. వ. అని యవ్వలను సూపి కృపకృతవర్మకర్ణవృషసేనులను దుశ్శాసనప్రముఖు
లై నకొందఱు దమ్ములను నిరూపించి వీరును నీవును గూడుకొని కవియుం
డని పనిచిన నతండును బింకంబుతోడం బోయె నశ్వత్థామభీమనందనుల
[1]సంగ్రామంబు భీమం బయ్యె నట్టియెడ నాఘటోత్కచుండు.

79. మ. పటుబాణాహతి ద్రౌణియంగము చలింపం జేసి తచ్చాప ము
త్కటవేగంబునఁ [1]ద్రుంచినం గినిసి యాతం డొండువి ల్లెత్తి యు
ద్భటబాహాబలశౌర్యముల్ నెఱపె నాదైత్యుండు సైన్యంబు నొ
చ్చుటయుం జచ్చుటయున్ మహీపతికి మెచ్చుం బ్రీతియుం జేయఁగన్.

80. వ. ఇట్లసురబలంబు నశ్వత్థామ సించి చెండాడం బాండవ [1]బలంబులు దర్పం
బేది మార్పెట్ట లేక చూచుచుండ నుద్దండపరాక్రముం డగు నాఘటో
త్కచుండు [2]దర్పంబున నెక్కటొక్కటి తలపడి పరిఘంబున వైచినం
బట్టుకొని యతండు [3]దానిన యద్దానవు పై వైచుటయు వాఁడు

---

77. 1. నువ్వెత్తుగా – ఆ. ట. ప. బ. వీ. స. 2. బేర్చి – అ. ఆ. ఇ. ఈ. ఉ. పెక్కు ప్రతులు. 3. చిన్నబోయిన – పెక్కు ప్రతులు. 4. సంశయింపకుము – ఏ. వ. 5. ద్రుంతు – కొన్ని ప్రతులు 6. నడిరి – పెక్కు ప్రతులు.

78. 1. పరాక్రమంబు – అ. ఆ. ట. ప. బ.

79. 1. దున్మినన్ – ద. ప. వ.

80. 1. సైనికులు – పెక్కు ప్రతులు. 2. దర్పంబున – పెక్కు ప్రతులలో లేదు. 3. దాన నద్దావవుని – పెక్కు ప్రతులు.

దొలంగ నుజికి ద్రుపపదనందనస్యందనంబునకుం బోయె నయ్యుగ్రసాధనం
బతనితురంగసా[4]రథిరథంబుల రూపడంచిన.

81. ఆ. ఒక్కతేరిమీఁద నుండి ధృష్టద్యుమ్న
భీమసేనసుతులు వెనఁగి రస్త్ర
గురుతనూజుమీఁకఁ దెరలక యంత ను
ద్దామసేనతోడ భీముఁ డడరె

82. వ. అప్పు డశ్వత్థామ నవ్వుచు నమ్మువ్వురం గ్రొవ్వఱు నేసి [1]భానమాన మార్గ
ణంబులు నిగిడించిన.

83. మ. భటగాత్రంబుల ఘోటకాంగముల శుంభత్కుంభికాయంబులం
జటులస్యందన ఖండసంచయములఁ సంగ్రామరంగంబు గ
ప్పుట చూడఁ వెఱఁగయ్యె నబ్బలములుం బో[1]కేచి క్రమ్మంగ నె
త్తుటఁ దేల్చెం బొరి[2]మార్చె నాతఁ [3]డడరం ద్రుంచెన్ [4]మథించెం గడున్.

84. వ. ఇట్లేకాక్షౌహిణీబలద్వయం బాపాదించి యాతపత్ర [1]శతపత్త్రంబును జామ
రమరాళంబును గేళకై వాలంబును వాయుధమీనంబును మాంసమేదో
మస్తిష్కపంకంబును రక్తజలోద్రిక్తంబును నగునదీప్రవాహంబు నుత్పా
దించె నప్పుడు దర్పంబున సురథుండును శత్రుంజయుండును బలానీకుండును
[2]బృపద్రుండును జయానీకుండును జయుఁడును జంద్రసేనుండును జండ
రయంబున గదిసి బాణంబులు వరగించిన నప్పాంచాలకుమారుల నమానుష
విక్రమంబున సమయించినం గోపించి కుంతిభోజతనూజు లొక్కపెట్టఁ బదు
మవ్యూ [3]రతనిం బొదివిన బదుమూఁడు మేటితూపులం గీటడంచి కెరలి జము
చందంబున గర్జిల్లి ఘటోత్కచుం గాలదండంబుఁ బోని కోలం దేరిపైఁ ద్రెళ్లి

---

4. రథి సంచితంబుగా రథంబు రూపణంచిన - అ. ఔ. ట.

82. 1. భానుసమానమార్గణవర్గంబులు - హ.

83. 1. కేచినన్ బేర్మి నెత్తుట - స. 2. మాల్చె - కొన్ని ప్రతులు. 3. డదయన్ - పెక్కుప్రతులు. 4. గడున్నుగ్రుడై - ఉ. ఠ.

84. 1. పుండరీకంబులును - ఇ. ద. 2. బృధుండును - శ. ష. పెక్కు ప్రతులు. మూలము నందు పృషధ్రుఁ డనియేయున్నది. "జఘానస పృషధ్రంచ చంద్రసేనం చ మారిష" 7–156–83. చిత్రశాలాప్రతి. 3. రు దన్ను బొదివిన - పెక్కు ప్రతులు.

మూర్ఛిల్ల నేసిన నోసరిల నయ్యురదంబు దోడన ధృష్టద్యుమ్నుండు గొని పోవుటయుఁ బొంగి సింగంబుచాడ్పున గర్జిల్లిన నిర్జరు లగ్గురునందను నగ్గించి రంతయుం గనుంగొని.

85. ఆ. పాండవాగ్రజుండు పవనాత్మజునిఁ గూడి
తటిమి సాత్యకియును దాను [1]గవిసె
నంత మూర్ఛదేటి హైడింబుఁ డొక్కతే
రనువుగాఁగఁ జేసికొని కడంగె.

86. వ. తోడన ధృష్టద్యుమ్నుండును బరవసంబు సేసినం దత్సైన్యంబు లొక్క మొగిన [1]మొనయుటయును మనమూకలును సోమదత్తబాహ్లీకపురస్స రంబుగా నురవడించిన సందడికయ్యం బయ్యె నందు [2]సంజచీకటి చూపు నకుఁ జొరవ యీాకున్నను సైనికనికరవిచిత్రాభరణమణికిరణకలాపంబులుఁ జర్మవర్మితపత్ర[3]కేతుకీలితరత్న రశ్మిజాలంబులు నాలోకనంబు నాపాదించె న ట్లిరువాఁగును గలయ బెరసి పోరు నప్పుడు.

-: భీమసేనునిచేత బాహ్లీకుఁడు సచ్చుట :-

సం. 7–132–8

87. క. శినివరుఁడు సోమదత్తుఁడు
బెనఁగఁగ దోడ్పడియె వచ్చి భీముఁడు గడఁకం
దనమఱఁదికి నక్కారవుఁ
డెన[1]యే యని [2]బిరుదులాడి యే డ్తెఱ నొంచెన్.

88. వ. అట్టియెడ.

---

85. 1. గవిసి రంత – పెక్కు తాళపత్రప్రతులు.

86. 1. గవియుటయు, దరుమటయు, నడరుటయు – అని పాఠములు. 2. సందెచీకటి– ఉ. ఏ. త; సంధ్యచీకటి – ర. ల. హ. కొన్ని ప్రతులు. 3. కేతుకిరీటకీలిత – ఊ. ఏ; కేయూరకిరీట – ఒ.

87. 1. బిరుదులతోడి యనికి నేడ్తెఱ నోర్చెన్ – శ. ష. పెక్కు ప్రతులు. 2. బిరుదులాడి– ఓ. స; బిరుదువాడి – వా.

89. క. అనలశిఖ వోనినారస
మున సాత్యకి [1]యేయునెడను ముద్గరమున [2]భీ
మునికొడుకు వైచె రెంటం
దనువున నొవ్వాడరి సోమదత్తుఁడు సోలన్.

90. చ. తనయుఁడు మూర్ఛవోయిన నుదగ్రత భాహ్లికుఁ డచ్యుతానుజ
[1]న్మని దలపడ్డ నాతనికి మించి వృకోదరుఁ డన్న రేంద్రు నే
సిన నతఁ డుగ్రశక్తి [2]వయిచె [3]మెయి నాటుడు సోలి యంతలో
నన తెలివొంది ముద్గరమునం బవనాత్మజుఁ డేచి వైచినన్.

91. క. తల[1]వ్రయ్య లైన నిష్ఠుర
కుల[2]శహతిం బగిలి కూలుకులపర్వతముం
దలపించుచుఁ గురువృద్ధుం
డిలఁ గూలెం బ్రతిబలంబు లే పారంగన్.

92. వ. అయ్యవసరంబున [1]దశరథసుతసన్నిభం బగుభవత్కుమారదశకం భా కిమ్మీ
రవైరిం బొదువుటయు దశనిశితబాణంబులం బ్రాణంబులు గొనియెఁ
గర్ణానుజుం డగు[2]వృకరథుండు గడంగి వచ్చినం బొరివుచ్చె సౌబలసోదరులు
పన్నిరువురు బరవసంబు సేసినం బడ నేసి నిట్లు పటుపరాక్రమంబునం బేర్చిన
భీమసేనుమీఁద శూరసేనవసాతి మాళవత్రిగర్త[3]భాహ్లికప్రముఖంబు లగు
దేశంబులబలంబు[4]లు బలువిడిం గవిసినం గని కౌంతేయాగ్రజుండు సైన్యసం

---

89. 1. యేయునపుడు - కొన్ని ప్రతులు 2. సోమదత్తునిమీద పరిఘ ప్రయోగించిన వాడు భీమసేనుఁ డని మూలము.

90. 1. న్మని దలపడ్డ.....ముంచివృకో - ర. శ. ష. స. కొన్ని ప్రతులు. అనుజన్మి యను రూపము క్రొత్తగా తోచుచున్నది. గుణి, ధని మున్నగు రూపముల వంటిదిగా నున్నది 2. మెయి చేకొని - అ. ఆ. ఓ. జ. స. కొన్ని ప్రతులు.

91. 1. వ్రయ్య లయ్యె - ఈ. ట. ద; వ్రక్క లైన - వ 2. శాహతి బగిలి కూలు - వ; శనిహతి బగిలి - కొన్ని ప్రతులు.

92. 1. దశవదన (ముఖ) సన్నిభం బగు - ఊ. ఏ. ఝు. 2. పృషరథుడు, పృషధరుడు, పృషసేనుడు - అని పాఠములు. ఇచ్చట మూలమునందు వృకరథుఁడు అనియే కలదు. "తతో వృకరథో నామ భ్రాతా కర్ణస్య విశ్రుతః" 7-157-21 చిత్రశాలాప్రతి. 3. బ్రాహ్లిక - కొన్ని పతులలో లేదు. 4. లురవడిం గవిసిన - కొన్ని ప్రతులు.

తానసమేతంబుగా నురవడించి భుజాటోపంబు సూపిన నవి మడిసియుఁ జడి
సియు జిక్కువడియు నుక్కుమడిగియు వెఱంగుపడి చూచుచుండ నాచార్యుని
దుర్యోధనుండు పురికొల్పిన నతం డుత్సాహదీప్తుం డై యాధర్మతనయుఁ
డాఁకి వాయవ్యయామ్య వారుణాగ్నేయత్వాష్ట్ర సావిత్రంబు లగు సాయ
కంబులు వరుస నేయ నయ్యస్త్రంబుల నవ్విభుండు [5]ప్రత్యస్త్రంబుల
వారించిన నతం డైంద్రాస్త్రంబున నిజప్రతిజ్ఞ నెఱపం జూచిన నదియు నట్ల
యడంగుటయుం గోపించి సకలభూతభయంకరం బగు బ్రహ్మాస్త్రంబు
ప్రయోగించిన నమ్మహీపతియు నమ్మహనీయాస్త్రంబునన [6]సమయించె
నంత ధృష్టద్యుమ్నుం డతని కడ్డపడిన సారథికుతోడి [7]యనికిం గ్రీడించి కుంభ
సంభవుండు.

93. చ. ద్రుపదుని సేన పై నడరి [2]తోలినఁ జూచి వృకోదరుండు దే
వపతిసుతుండుఁ దాఁకి యనివారణ నగ్గురు నొంప నేచి యు
గ్రపు[3]వడి మాత్స్యకేకయముఖం బగు పాండవసైన్య మొక్కపె
ట్ట పరగి నీబలంబులకడంక యడంచి మదించి వేర్చినన్.

94. వ. కనుంగొని కౌరవేశ్వరుండు కర్ణుని కిట్లనియె.

95. క. పాండవపాంచాలాదులు
గండుమిగిలి బెట్టు దఱుమఁ గౌరవబల మొం
డొండ కలంగెడు [1]నీదగు
దండితనము సూపి కావఁదగుతఱి వచ్చెన్.

96. వ. అనవుడు.

97. శా. చంపం జాలుదు నేనొకండన భుజాశక్తిఁ నరుఁ వెండి మ
ర్దింపం జుల్కన భీమముఖ్యుల భవత్తేజంబు రాజ్యంబుఁ బా

---

5. ప్రత్యస్త్రంబుల-పెక్కు ప్రతులలో లేదు. 6. మాన్చె, వారించె - అని పాఠములు.
7. పోరికి - కొన్ని ప్రతులు.

93. 1. పైకడరి - వ. 2. త్రోచిన - ఘ. డ. వ. 3. గతి మాత్స్య - శ. ష. కొన్ని ప్రతులు.

95. 1. నడె నీదండితనము - ఖ. చ. వ. శ. ష. సూ.

లింపం బూనిన యేను గల్గఁగ రిపు ల్జృంభింతురే చూడు నా
తెంపుంబెంపు[1]ను నంచుఁ గర్ణుఁడు మహోదీర్ణాకృతిం బొల్చినన్.

-: కృపాచార్యుండు గర్ణు నుపాలంభించుట :-

సం 7-113-12

98. వ. కనుంగొని కృపాచార్యుం డలంతినవ్వుతో నతని కి ట్లనియె.

99. చ. అగు నగు మేలుమేలు మనుజాధిపుఁడుఁ మహి యేలుమాటల
న్మగఁటిమి యిమ్మెయిఁ నెఱపినం జెడుఁ జాండుతనూజకోటియుం
దగు మును ఘోషయాత్రను బదంపడి గోగ్రహణంబు నందుఁ బే
రు గొనిన నీకు ని ట్లనుట [1]క్రొవ్వులు దక్కుము సాలు నిన్నియున్.

100. వ. అని వెండియు.

101. క. నిన్నును జాండుతనూజుల
నెన్నండును బోరఁ జూచి యెఱుఁగని వారిం
గన్నట్లు [1]వలుక నేటికి
[2]నిన్ని నెనఁటిరజ్జు లనికి నివి దోడ్పడునే.

102. క. క్రీడికి మును మన మందఱు
నోడు నెఱుఁగు దన్నలును ఘటోత్కచుఁడుఁ దగం
దోడుపడ బంధున్నృపతులుఁ
గూడి నడవ మనకు గెలుపుగొన నెట్టు లగున్.

103. చ. అనవుడుఁ గర్ణుఁ [1]డిట్టులను నాడినయంతయుఁ జేయఁ జాలుబం
టున కెటులన్న నేమగుఁ గడుం బెలుచఁ మును [1]మోసి కాదె దృ

---

97. 1. నటంచు - కొన్ని ప్రతులు.

99. 1. క్రొవ్విన పలుకులు సాలు - వీ; క్రొవ్వులు పల్కకు సాలు - కొన్ని ప్రతులు.

101. 1. వలుకు దేటికి - కొన్ని ప్రతులు. 2. నెన్నగ నీరజ్జు లనికి - వ. వీ. స.

103. 1. డిట్టు లను - ఆ. ఐ. జ. ద; డి ట్లనియె - వా. కొన్ని ప్రతులు.

ష్టి నిగుడఁజేయు నంబుదము నెల్లదు నీపలు కింతపట్టు నై ఁ
పన తగునింక నేమనినఁ బాఱుఁడ నాలుక గోయుదుం జుమీ.

104. వ. అని పలికి మఱియును.

105. క. నరు నద్దెసఁ గలవారిని
గురుబల ముబ్బు నెడఁ[1]బొగడి కొఱికొఱగాఁగఁ
గురుని గురుశనయు మ్రదే
శ్వరునను నేమిటికిఁ గానివారిం [2]జేయన్.

106. క. అని మామఁ బలుకుపలుకులు
విని యశ్వత్థామ క్రోధవిషుం డయి గ్ర
క్కున వాలు వెటికికొని క
ర్ణుని[1]దెసకుం గవియ భూవరుం డెడసొచ్చెన్.

107. ఆ. నృపతితోడఁ గూడి కృపుడును నెడసొచ్చె
వార లతనిఁ బట్టి వలదు రోష
ముడుగవలయు ననిన నుగ్రత నాతఁడు
పెనఁగఁ గర్ణుఁ డిట్టు లనియెఁ గనలి.

108. క. [1]విడు విడు మాతం డిమ్మొయి
నడిచిపడఁగ నేల పల్టె దవనీశ్వర నీ
వుడి వెడు తెఱఁగున [2]నాబిరు
దుడుగునె నాచేయిదాఁకి యుడిగినథంగిన్.

109. క. అనుడుఁ గృపాచార్యుం డి
జ్జనపతికిం గాఁగ నేను సైరిం[1]చిన నే

---

105. 1. బొగడ గోరె దెపుడుతా – కొన్ని ప్రతులు; బొగడి గొనకొని యిచటన్ – సు; బొగ(డు)కొనె నిప్పుడు – శ. కొన్ని ప్రతులు. 2. జేసెన్ – శ. ష. వెక్కు ప్రతులు.

106. 1. మీదం గవియ – కొన్ని ప్రతులు.

108. 1. విడువు విడువు వాడిమ్మొయి – వ. 2. నాతం డుడుగునె – ల.

109. 1. చితి నేమని – ఇ. ఉ. ఊ. ఐ. ర. ల. హా.

మని పలికితేని నీకుం
[2]జనియెం బొమ్మింక వలదు సంభ్రమ మనియెన్.

110. వ. అవ్వు డక్కురుపతి గురుపుత్రు నుద్దేశించి.

111. క. గురుఁడును నీవును మ్రాదే
శ్వరుఁడును గర్ణుండుఁ గృపుఁడు సౌబలుఁడు ననుఁ
ధర యేలింపఁగ నున్నా
రరు మీకుం దగునె [1]సంగరములోఁ గలఁగన్.

112. క. ఉమియింపు మనుడు నతఁ [1]డురు
శమ మొందిన గర్ణుఁడుం బ్రశాంతుం డై వి
క్రమకేలి సలుపఁ బ్రతినై
న్యము దెస మొగ మయ్యోఁ బటుగుణధ్వని నెలఁగన్.

113. వ. ఇట్లు గడంగినం బ్రత్యర్థి పార్థివు లయ్యోధవరు నాలోకించి పాండవులకుఁ
గాటిల్లిన యనర్థంబుల కెల్లను మూలంబు వీఁడ కాఁడే వీనిం బొదువుఁడు
[1]పోనీకుఁడు పడవై వుం డనుచుఁ దలపడిన నాసూతసూనుఁడు నిజనామాం
కితంబు లగునారాచంబుల నన్నరపతులఁ గరుల నరులఁ దురంగంబుల నర
దంబుల రూపుమాపి యేపునఁ దదీయాంగంబులు రుధిరంబున మునుంగునట్లు
సేసినం జూచి సవ్యసాచి సాయకజాలంబులు [3]నిగిడించుచుం గవిసిన నతండు
మూఁడుమార్గణంబు[3]లు దన తనువునఁ జొనుపుటయుం గినిసి యక్కరిటి
ముప్పదిశరంబుల నొప్పించి భుజశిఖరంబున బలునారసంబులు నాఁటించినం
జేతివిల్లు వడియెం బడుటకుఁ దలంకక యక్కర్ణుం డాహవణంబ విల్లువుచ్చు
కొని వివ్వచ్చుండు [4]వెడంగుపడు నట్టి వేగంబున వివిధవిశిఖంబులు
నిగిడించిన.

---

2. జనియెం బొమ్మేల రిత్త జగడము మనకున్ - న. య.

111. 1. సంభ్రమంబున - ఉ. ఠ.

112. 1. డుపశమ మొంది - ఇ. ఓ. ఘ. శ. ష.

113. 1. పోనీక పడవై వుడు - వీ. శ. ష; పొదివి పడవై వుడు - ర. 2. గవియించుచు - వెక్కు ప్రతులు. 3. లతనితనువున - వెక్కు ప్రతులు. 4. వెరగుపడునట్టి - కొన్ని ప్రతులు.

114. మ. కడక న్నెట్టనిచెల్వుఁ దాల్ప నతఁ డుగ్రస్ఫూర్తి విల్ ద్రుంచి యె
క్కుడువేగంబున సూతుమస్తకముతోఁ గూడం దురంగాంగముల్
గడి[1]కండంబులు సేసి యారథికు మై గాఁడంగ బెక్కమ్ము లే
యుడు నొవ్వారినఁ బాటి యెక్కెఁ గృపుతే రుర్వీశ నిర్లజ్జుఁ డై.

115. వ. ఇవ్విధంబున రాధేయుం డోడి పాఱిన [1]నీడంబోవు మనసై నికులం గనుం
గొని కురువిభుండు.

116. క. నిలువుఁడు వెఱ పేటికి నేఁ
గలుగఁగ గాండీవిఁ దక్కుఁగలపాండవులఁ
గెలిచెద నిదె చూడుఁడు నా
యలవుఁ జలము ననుచు [1]నడచె నన్నరుమీఁదన్.

117. వ. అప్పుడు కృపాచార్యుం డాచార్యనందనున కిట్లనియె.

118. చ. శలభము వహ్నిమీఁదఁ జనుచందము గాదె నృపాలుఁ డర్జునుం
దలపడఁ బోక యాతని శితప్రదరంబులబారి కగ్గ మై
[1]యెలసినఁ గావఁగా వళ మె యీతని నీవును నేను నుండి మొ
క్కలమునఁ బోవనీఁ దగదు [2]గ్రమ్మిన నెయ్దుము నిల్పు మవ్విభున్.

119. క. అనుటయు గురునందనుఁ డ
మ్మనుజాధిపు నెయిది యేను మాన్పెద బీభ
త్సునిని[1]కడఁక యేమి మూఁడినఁ
జనియెదు తలకడిచి సాహస[2]క్రియ ననుడున్.

---

114. 1. ఖండంబులు – శ. ష. పెక్కు ప్రతులు.

115. 1. తలగ – ఉ. ఠ. హ.

116. 1. నడ రె నన్నరు మీదన్ – కొన్ని ప్రతులు

118. 1. యలసిన ... యాతని – ఆ ఇ. ఉ. ఊ. ల. కొన్ని ప్రతులు. 2. గ్రక్కున – కొన్ని ప్రతులు.

119. 1 కడిమి – ఔ. 2. క్రియ కనుడున్ – పెక్కు ప్రతులు.

120. ఆ. గురుఁడు పాండవులకుఁ గూర్చు నీవును దాని
నెఱిఁగి బవరమున నుపేక్ష సేయు
[1]దిది మదీయభాగ్యహీనత గాక నీ
వేచితేని నెవ్వ రెదురు సెపుమ.

121. క. పలువురుబంధులు నాకై
పోఁసిరి మీ రింకఁ బాండుపుత్త్రుల దెస రా
వలవదు పాంచాలాదుల
వలన నిలిచి గెలువుఁ డేను వారల దీర్తున్.

122. వ. అవిన విని యశ్వత్థామ భూమిశ్వరున కిట్లనియె.

123. క. గురునకు నాకును బాండవు
లరయఁగఁ గూరిమికిఁ [1]బాత్ర మగుదుర యైనఁ
దురమునఁ జుట్టరికం బను
గరు సిడికొను చేల కలుగుఁ గౌరవనాథా.

124. ఉ. వెక్కుఱణఁబులం గనియుఁ బెద్దయు నమ్మఁగ నన్ను [1]మగ్గురుం
దక్కినవారు మేము విను దాఁపము ప్రాణము లోపినట్లు వే
రుక్కునఁ బోర దైవగతి యున్నటు లుండెడఁగాక పాండవుల్
మిక్కిలి వారు నీతలఁపు మే గెలువఁ బ్రళమే మహీశ్వరా.

125. వ. మా కిరువురకుం దోడు కృపకర్ణకృతవర్మసుద్రపతులు గల రెట్లును బాం
డవసైన్యంబు సమయింతు మూఁడు మని వెండియు.

126. తే. మమ్మ కాదు నీ వెవ్వరి నమ్మ వెట్లు
నమ్మకున్నను నే మగు నరవరేణ్య
ప్రతిబలంబులలోనికిఁ బసులనడుము
సొచ్చుపులివోలెఁ జొచ్చెదఁ జూడు నన్ను.

---

120. 1. టిది మదీయ - వెక్కు ప్రతులు.

123. 1. బాత్రు లగుదుర - కొన్ని ప్రతులు.

124. 1. నగ్గురుం - కొన్ని ప్రతులు.

127. వ. నీ చెప్పినపాంచాలురం బఱవెదఁ దక్కినబలంబులం గలంచెదం గొంతే
యులు [1]దార్కొనినను మార్కొని నిలువరించెద ననిపలికి తలకడచి నడచె
నప్పుడు గడంగిన [2]కవ్వడికి మించి పాంచాలకేకయప్రభృతిసేన లొక్క
పెట్ట కవియుటయు నాజెట్టిఖరుదు వివిధవిశిఖపరంపరలు వరగించినఁ బడలు
వడియును బలుదెసలం జాటియు నబ్బలంబులు వికలంబు లైనఁ బదుంద్రు
రాజులు నిలునిలు మనుచు బరవసంబు సేసిన [3]వారల జమునివళంబు సేసి
యేచినయయ్యాచార్యసుతుం జూచి [4]రోషావిష్టుం డై ధృష్టద్యుమ్నుండు
దాఁకి నీవు గొందఱి నిర్జించితి ననిదుర్జయత్వం బెక్కించుకొనకు మేను
జుమ్మ్రి వచ్చినవాఁడ ననుటయు నతండు నిన్న కాదె వెదకెద మద్బాణం
బులకుఁ బ్రాణంబు లిత్తుగా కనపుడు నప్పాంచలవరుం డతని నుపలక్షించి.

128. క. మితండ్రికిఁ నే మృత్యువ
నై తోఁచినవాఁడ నగుట యట్లుండె నినుం
జూత మట [1]సనక డగలు
మా తలఁకక వలదు రిత్తమాటలు మనకున్.

129. వ. అని యె న ట్లయ్యిరువురు నొండొరులం బరుసంబులు వలుకుచుం బలుదెఱం
గుల మెఱుంగుటమ్మ్రుల నే ట్లా[1]డి రట్టియెడ.

130. మ. ధనువుం గేతువుఁ ద్రుంచి సారథిని రథ్యవ్రాతముం గూల్చి యే
పునఁ కాంచాలతనూజు వెల్గొడుగు సొంపున్ [1]వమ్మ్రి గావించి యా
తనిపార్శ్వంబుల యోధవీరశతముం దన్మ్లేన్యులఁ మువ్వురం
దునిమెన్ ద్రోణసుతుండు రాజు వొగడఁ దోర్గర్వసుర్వారుఁ డై.

---

127. 1. మార్కొనిన నే నెదుర్కొని నిలువ – వ. 2. వడముడికి మించి – ఇ. ణ. త. 3. నగ్గురుసుతుం డు వారిం బడనేసి – ఐ. 4. రోషోద్దీపితుం డయి – ఓ.

128. 1. యిట్లు డగ్గరుమా – కొన్ని ప్రతులు.

129. 1. డుచున్నట్టి సమయంబున – ఉ. ఠ.

130. 1. వమ్మ్రుగావించి – వీ. స; జింపి – వా. కొన్ని ప్రతులు; బెంపు (జింపి) మాయించి – ఐ. ణ. ష.

131. వ. ఆవ్విధంబున వైరివధం బాపాదించి సింహనాదంబు సేసిన యశ్వత్థామక ట్టె దుర నిలువ లేక పాండవపాంచాలసైనికులు సెల్లాచెద రైనం [1]గని ధర్మజ సమీరసూనులు ససైన్యంబుగా నతనిం బొదివినం గురుపతియును గురు సమేతుం డయి సేనలతోడ నడరినన్ బలుకయ్యం బయ్యె నప్పుడు విజ యుండును మనప్రజమీఁదఁ గవిసె నాసమయంబున నంబష్ఠశిబివంగాది దేశం బులబలంబులు భీమసేనుచేత ప్రమ్గై నాసమయంబున మగధమద్రవంగాంబ ష్ఠాదిదేశంబులబలంబుల సవ్యసాచి సమయించినం గని కినిసి ద్రోణుండు వాయవ్యబాణంబునఁ గౌంతేయులమొనలఁ బొక్కాకులచందంబునం దూలం జేసిన.

-: సోమదత్తుఁడు సాత్యకితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7–136–12

132. క. అలిగి నరుఁడు భీముఁడు నిరు
గెలఁకుల నయ్యస్త్రగురునిఁ గిట్టి శరౌఘం
బులఁ దేల్చిన మగుడ ననికి
దలకొని వడి నురవడించెఁ దత్సైన్యంబుల్.

133. తే. అధిపతియు నస్త్రగుఁరుడు బేరగ్గలికలఁ
దఱుమఁ జతురంగములుఁ బేర్చి యుఱక వారి
మొనలతోఁ దాఁకి గాండీవము క్తవిశిఖ
శిఖల వేఁడిమి [1]కోటలి చెదరి పఱచె.

134. వ. అట్టియెడ సోమదత్తుండు సమరోల్లాసంబునం బాండవసైనికుల నిలునిలు మని యదల్చుచు [1]నిల్చినం గనుంగొని సాత్యకి యతనితోడం దలపడినం దత్సంగ్రామంబు భీమం బయ్యె నందు.

---

131. 1. దరమి – పెక్కు ప్రతులు. 2. ప్రముఖానీకంబులు – కొన్ని ప్రతులు. 3. బలంబులఁ– వీ. శ. ష. స. కొన్ని ప్రతులు.

133. 1. కోర్వక – ఓ. ఘ. వ; కోటరి – ఒ. శ. ష. స.

134. 1. నడరం గని – వీ.

135. సీ సాత్యకివి ల్లర్ధచంద్రబాణంబున నఱికి యాబాహ్లికనందనుండు
ముప్పదేనమ్మల నొప్పింప నతఁ డొండువిలు గొని యాతని నలుఁగుటమ్మ
లై ందింట నేసి మహారజతధ్వంజం బిలఁ గూల్చి ధనువు నెక్కలుగఁ జేసెఁ
జిఱునవ్వుతో [1]నాతఁ డుఱక వేఱొకవింట నే ట్లాడఁగా భీముఁ డేసె
[2]నపుడు

తే. దాఁకి మీతండ్రివై ఘటోత్కచుఁడు వై చెఁ
బరిఘమును నది దునిమె నక్కురవరేణ్యుఁ
డపుడు హయసారథులఁ జంపి యతనిధనుసు
గొనియెఁ బలునారసమున నాళినివరుండు.

136. క. మారుతి యిమ్మెయి నక్కురు
వీరునిఁ జంపించి మోము వికసిల్లఁగఁ దాఁ
బోరెడు నెప్పటిమునుము మ
హీరమణులమీఁదఁ దలిమె నిభపురనాథా.

137. ఉ. చచ్చినసోమదత్తుఁ గని సాత్యకివై మనవారు గ్రమ్మినం
జెచ్చెర ధర్మజుం డతనిఁ జేకొని వారలఁ దూలఁ దోలుడుఁ
వచ్చి గురుండు విల్ నటికి వై చి సిడంబును డొల్లఁ జేసి మే
నుచ్చి చనంగ నేయ నతఁ డుద్భటరోషమహోగ్ర[1]మూర్తి యై.

138. క. వేఱొకవిలు గొని యెమ్మల
[1]గీఱు మెఱుఁగునారసములు గిటికొలిపిన నో
టాటి మెయిం గ్రొన్నెత్తురు
వాఱ నతఁడు దేరి మీఁదఁ బడి మూర్ఛిల్లెన్.

139. వ. కొండొకసేపునకు నేద దేఱి యక్కుంభసంభవుండు విజృంభించి వాయు
వ్యాస్త్రం బగుశరం బేయుటయు నాభూవిభుండు దద్దేవతాకం బగుసా
యకంబున శమియింపం జేసి వెల్లేసినం గని కృష్ణుం డతని కిట్లనియె.

---

135. 1. నేయ నుర(అ)క – పెక్కు ప్రతులు. 2. నెడవుదాకి – ఆ. ఇ. ఓ. జ. డ. త. బదిట – ణ. 3. యసువు గొనియెఁ – చ. జ. ఠ. ద.

137. 1. చిత్తు డై – గ.

138. 1. గీఠి – కొన్ని ప్రతులు.

140. క. నినుఁ బట్టఁ గుంభజుండు ప్ర
తినసేయు మెఱుంగు దతనిఁ దేకువ సెడి మా
ర్కొనఁ దగదు నీకు భీముం
డని సేయు[1] మొగమునఁ బొదువు మక్కురుసేనన్.

141. తే. ఇతని వధియించుటకు జనియించె నెవ్వఁ
డతఁడ యీతనితోడఁ బోరాడుఁ గాక
యనుడు నొక్కింత యూహించి యూనృపాలుఁ
డరిగె ద్రోణుండు ద్రుపదుసై న్యమున కడరె.

142. వ. ఇట్లు సని యుధిష్ఠిరుండు దనతమ్మునకుఁ బెను[1]బ్రా పయ్యె నయ్యనిలసు తుండును సాత్యకియు ధృష్టద్యుమ్నుండును బరవసంబు సేసినఁ గృపకర్ణ కలశభవులు గడంగి రయ్యుభయసై నికో త్తములు సంరంభంబునం బేర్చిన సై న్యద్వయంబును రయంబునం గలయఁ బెరసినం [2]బెందూళి యెగసి తఱితోఁ గవియుదెంచు[3]తమంబునకుం దోడుపడి చూడ్కులు నిగుడనీకున్నను దమకంబునం దమతమపేళ్లు బిరుదులు నుగ్గడించుచు నగ్గలికసొంపునను సన్నల నుద్దేశంబుల నద్దెసనిద్దెస వీరులు వోరుచుండ నంధకారం బతిసాంద్రం బై చిక్కువఱిచె నట్టియెడ [4]బిట్టడరి పాండవు లుద్దండబాహాసంపదలు సూపిన నేపరి కారఁబలంబులు గలఁగి చీకాకుపడి చీఁకటికతంబునం గూడు కొనం గానక పలుదెసలఁ దొలంగి పొలుపఱిన నయ్యాచార్యుండు ధైర్యంబు మెఱయ దుర్యోధనుం గూర్చుకొని యుద్ధామసామర్థ్యంబున సకలచతురం గంబులం [5]బూఁచున ట్లొనర్చి యొక్క మోహరంబుగా నమర్చి యందగ్ర భాగంబునం దాను నిలిచి యిరుగెలంకుల నశ్వత్థామసౌబలుల [6]నునిచి నడు కొన శల్యు నిలిపి యన్న రేఁ[7]దుఁడు వెన్నుదన్ని నిలుచునట్లు సేసె ననుటయు ధృతరాష్ట్రుండు సంజయునితో ని త్తెఱంగునం బన్ని బహులతిమిరంబున సమరం బెట్లు సేసిరని యడిగిన నతం డతని కిట్లను నాసమయంబున నక్కురుభూపాలుఁడు దమకాలుబలంబుల వెల్ల నాయుధంబులు వెట్టి దివియలు పట్ట [7]నియోగించిన.

---

140. 1. ముఖమున - వెక్కు ప్రతులు.

142. 1. బ్రాపైయుండె - కొన్ని ప్రతులు. 2. బెంధూళి - వెక్కు తాళపత్రప్రతులు. 3. సంతమసంబు - కొన్ని ప్రతులు. 4. బెట్టడరి - కొన్ని ప్రతులు. 5. గూడు న ట్లొనర్చి - శ. ష. వెక్కు ప్రతులు. 6. నిలిపి - కొన్ని ప్రతులు. 7. నియమించిన - ఓ. ఔ.

148. క. మున్నాపని మానుసు[1]లం
గ్రన్నన పతి సంఘటింపఁగాఁ బనిచిన సం
పన్నంబుగ నొడఁ గూర్చిన
నున్నతకరదీపనికర ముజ్జ్వలితముగన్ .

144. వ. చేసికొని యప్పదాతివర్గంబులు దివియలు దెచ్చిన న[1]ద్ధరణివరుండు రథం బున [2]కైదును గరికి మూఁడును దురంగంబున కొండును నియతంబుగాఁ బట్టించి మఱియు వానికెలంకులను గేతనంబులకును దగం బట్టునట్లు సేసి వెండియు మోహరంబు ముందటను శార్ఙ్గంబులను బిఱుందను బ్రభలు నిగుడం బొడవుగా నెత్తి పట్టం బనిచిన నవ్వెలుంగు నింగికి నేలకుం జాలి పొలిచె నట్టియెడ మణిభూషణంబులను రత్న కేతనంబులను వివిధాయుధం బులను బ్రతిప్రభలు ప్రజ్వరిల్ల శోభిల్లి నీనైన్యం బొప్పె నప్పుడు పాండవ బలంబునను [3]రథంబునకుం బదియును గరి కేడును దురంగంబునకు రెండును గాఁ దత్ప్రకారంబునం గరగదీపికా[4]లోకం బాలోకనీయం బయ్యె నయ్య వసరంబున నయ్యస్త్రగురుండు మధ్యందినమార్తాండుపగిదిం బ్రదీప్త మూర్తి యై వెలుంగ నమ్మనుజపతి యనుజన్మలతో నిట్లనియె.

145. తే. శల్యకృతవర్మముఖయోధసమితిఁ గూర్చి
కొని మహోద్యోగమున మీరు కుంభజన్మ
చెంత కాద్రుపదాత్మజుఁ జేరకుండ
నాఁగుఁ డొరు లెల్లవారల నతఁడు గెలుచు.

---

143. 1. లదగన్నరపతి – కొన్ని ప్రతులు.

144. 1. ద్ధరణీవరుండు – వీ. శ. ష కొన్ని ప్రతులు. 2. పదియు – శ. ష. పెక్కు ప్రతులు. ఇచ్చట వావిళ్ల పాఠమే మూలానుసారముగా నున్నది "రథేరథే పంచవి దీపకాస్తు। ప్రదీపకా స్తత్ర గజే త్రయ శ్చ" ప్రత్యశ్వ మేక శ్చ మహాప్రదీపః । కృతా స్తు తై ఃపాండవై ఃకారవేయైఃi 7-163-16, 17 చిత్రశాలాప్రతి. భండార్కరు ప్రతియం దీ శ్లోకములు పాదసూచియం దీయ నైనవి. 3. పాండవు లెత్తించిన కరదీపికలసంఖ్య అన్ని తాళపత్రప్రతులయందును శ.ష.ప్రతులందును విడువబడినది.భండార్కరుప్రతియం దిది చెప్పబడినది. "గజేగజేస ప్తకృతాశ్ప్రదీపా । రథేరథే చైవ దశ ప్రదీపాశ్ద్వావ శ్వపృష్ఠేపరిపార్శ్వతోఽన్యే ద్ధ్వజేషు చాన్యే, ద్ధనుషేషు చాన్యే – 7-138-25. 4. నికరంబా లోక – కొన్ని ప్రతులు.

-: పాండవ కౌరవ వీరుల ద్వంద్వయుద్ధము :-

పం. 7-139-22

148. వ. పదంపడి యాధృష్టద్యుమ్నుం బరిమార్చుఁ గిరీటిం కర్ణుండును భీమసేనుని నేనును గెలుతు మని పలికి బలంబులకుఁ జేయి వీచి కడంగిన నెదిరిసేనయు నురవడింప నెన్నండును జూడ వినంబడనియట్టి బవరం బయ్యెఁ బాండవాగ్రజుండుఁ దనదొరల ద్రోణుమీఁదం గవియుం డని పనిచి తానును దటిమిన వమ్మనుజపతిం గృతవర్మయు సాత్యకిని భూరియు సహదేవు రాధేయుండును వాయుసూను సుయోధనుండును నకులుని శకునియు శిఖండిఁ గృపాచార్యుండును ప్రతివింధ్యుని దుశ్శాసనుండును ఘటోత్కచుని గురుపుత్రుండును బాంచాలవిభుని వృషసేనుండును మత్స్యరాజును మద్రేశ్వరుండును శతానీకునిఁ జిత్రసేనుండును నక్షుని [1]యలంబసుండును దలపడిరిట్లు గురుని [2]నొంపను రఱింపను బూని మటియు ననేకు లనేకులఁ జారొక్కనిరి సోమకసైన్యంబు నమయించు నక్కుఁభసంభవుని ధృష్టద్యుమ్నుండు మారొక్కనియె నట్టియెడ.

147. సీ. పాండవాగ్రజునిచాపము ద్రుంచెఁ గృతవర్మయతఁ డొండువిలు గొని
యతని నొంచె
ధనువును దునిమి హస్తం బుచ్చిపో శక్తి యడరింప వేఱశరాసనంబు
గొని వాయసూతులఁ గోదండమును బొడి సేసి హార్దిక్యుండు నెలఁగి [1]యే నె
నరనాయకుడుఁ గృపాణము గొన్న నఱకెఁ దోమరముఁ [2]బూనిన
రూపుమాపి మఱువుఁ

---

148. 1. ఇచ్చట యర్జునునితో తలపడినవాఁడు అలంబుసుం డని మూలము. 'పి' ప్రతియందును నిట్లే యున్నది. "అర్జునం చ యుధాం శ్రేష్ఠమ్। ప్రాక్రవంతం మహారథమ్ అలంబు సో మహారాజ। రాక్షసేంద్రోన్యవారయత్" 7-165-16. చిత్రశాలాప్రతి. 7-140-16. భండార్కరుప్రతి. 'భం' ప్రతిపాఠసూచియందు మాత్రము అలాయుధుఁ డని పాఠ మున్నది. సోరెన్సన్ మహాభారతనామానుక్రమణికయందు 'అలాయుధుని' ప్రశంస కలదు (పుట. 29) హలాయుధుండు - వా. శ. ష. వెక్కు ప్రతులు.
2. నొప్పింపను - కొన్ని ప్రతులు.

147. 1. యారెచ్చె - కొన్ని ప్రతులు. 2. బూన్చిన - కొన్ని ప్రతులు.

తే. బటీయలుగఁ జేసి తనువునఁ బఱపె నార
సంబు లిట్లమ్మహాబలు చటులవిక్ర
మంబు దుస్సహ మగుడు నమ్మానవేంద్రుఁ
డనికిఁ దొలఁగిన గురుబల మలరె నధిప.

148. క. భూరియు శినివరుఁడు శరా
సారము లొండొరులమీఁద సరిఁ బఱపి వడిం
బోరునెడ భల్లమున నా
కారవువిలు ద్రుంచె సత్యకసుతుం డధిపా.

149. ఆ. త్రుంచి మేను గాఁడఁ దూపులు నిగిడింప
నాతఁ డొండువింట నతని నొంచి
ధనువు దునమిఁ గోప మినుమడి యై శక్తిఁ
ద్రెళ్ల వైచె శినివరేణ్యుఁ [1]డతని.

150. వ. ఇట్లు సాత్యకిచేతం జచ్చినభూరిం జూచి భారద్వాజపుత్రుం డతనిపయిం గవి
యుటయు ఘటోత్కచుండు నిలునిలు మని [1]యెలుంగుసూపి దొడ్డతూపు
లడరించిన నతం డవి మగిడించి వెల్లేసిన నేదు వెటిగి నట్లయ్యురవరుండు
దళవిశిఖంబులు రయంబున నురంబున గ్రుచ్చిన మూర్ఛ వచ్చి యమ్మోటి
జోదు కేతుదండం బవలంబించి.

151. క. ఆలోనన తెలిసి మెఱుఁగు
వాలికనారసము [1]దై త్యవతమున వెసం
గీలించిన నరదముపై
సోలి [2]పడుడుఁ దేరు దొలఁగ సూతుఁడు దోలెన్.

152. క. భీముఁడుఁ గురుపతియు శర
స్తోమము లొండొరుల మీఁదఁ దొరఁగించుచు ను

---

149. 1. డతని – పెక్కు ప్రతులు; డధిప – వా.

150. 1. యదల్చి – ఐ.

151. 1. దైదు వతమున – వ. పీ. శ. ష. కొన్ని ప్రతులు. 2. న దద్రథము దొలగ – గ. ఙ.

ద్దామాంభోదపిహితరవి
సోములచందమున నొప్పుచుం బోరునెడన్.

153. చ. ధనువు సిడంబుఁ ద్రుంచి సముదగ్రత భీముఁడు మేను నొంప న
మ్మనుజవిభుండు వేఱొకసమగ్రబలం బగుచాప మెత్తి యా
యనమెయిఁ గాఁడ విల్ విఱుగునట్లుగ [1]నేసిన నొండువింట న
య్యనిలజుఁ డేడునారసము లానృపుగాత్రమునందుఁ గ్రుచ్చుచున్.

154. చ. విలు దునుమాడి వెండియును [1]విందులు నా ల్గతఁ డెత్త నెత్త ను
త్తలముగఁ ద్రుంచి వైచె గదఁ దత్తురగంబుల సూతుఁ [2]జావ న
గ్గల మగుభీతి రాజు దొలఁగఁ వెస [3]దాఁటుడుఁ గాన కాతడుం
బొలిసెనకాఁ దలంచి మడిఁ బొంగి వృకోదరుఁ డార్చె నార్చినన్.

155. వ. మనమూఁకలు నట్లకాఁ దలంచి హాహాకారంబులతో నాకులతం బొందె
నందలిజనంబులు ప్రమదంబునం జెలంగి రక్కారవేంద్రుండు వేఱొక్కతే
రెక్కి తోఁచినం గని యెల్లవారును డిందుపడిరి కర్ణసహదేవులు సముదీర్ణ
విక్రమంబు వెలయం బెనంగునప్పుడు.

158. క. అమ్మాద్రిసుతుఁ డేపునఁ
దొమ్మిదివాలమ్ము లొడలఁ దూర్చిన నతి[1]రో
షమ్మునఁ గర్ణుండు దదం
గమ్ములు నొప్పించెఁ దీవ్రకాండశతమునన్.

157. వ. ఇట్లు సహదేవుం బొదివి రాధేయుండు.

158. చ. రయమున విల్లు ద్రుంచినఁ బరాక్రమమ మొండొకవింటఁ జేయఁగా
హయముల సూతుఁ జంపుటయు నాతఁడు ఖడ్గము ఖేటకంబు ని
ర్భయముగఁ బుచ్చుకొన్న బహుబాణములం దునుమాడె నన్యదు
ర్జయ మగులావునం గడువెస గద వైవ నడంచె నవ్వుచున్.

---

153. 1. జేసిన - కొన్ని ప్రతులు.

154. 1. విండ్లును - కొన్ని ప్రతులు. 2. జంప - కొన్ని ప్రతులు. 3. దాటుట గాన డాతడున్ - కొన్ని ప్రతులు.

156. 1. కోపమ్మున - కొన్ని ప్రతులు.

159. వ. దానం బెండువడక యప్పాండునందనుండు.

-: కర్ణుఁడు సహదేవుని వింటికోపునం బొడుచుచు నవమానించుటు :-

సం. 7–141–12

160. ఆ. శ క్తి వై వ నిశితచక్రంబు నిగిడింప
వరుస నదియు నిదియు వ్రయ్య లయ్యుఁ
[1]దునియ లయ్యు నేలఁ దొరగంగఁ జేసి వె
ల్లేసి తెరలుటయును నెద్దె నతఁడు.

161. వ. ఇ త్తెఱంగునఁ గర్ణుండు గదిసి నిశ్చేష్టితుం డగుసహదేవు నాలోకించి కుంతి మాటలు దలంచి యొండు సేయ నొల్లక యల్లన వింటి[1]కోపునం గడుపు వొడిచి నవ్వుచు నెక్కు డైనపగఱ నుక్కునం దలపడకు మల్లవాఁడె నరుండు గురుసేనతోడ బిరు దై వెనంగెడు నతనికడకుం [2]బో మ్మని పలికి పోయె నక్కుమారుండును నట్లు గర్ణ[3]నేటులను మాటలను గడు నొచ్చి తనబ్రదుకునకు రోయుచుం బోయి వేఱొక్కరథం బెక్కి మత్స్యమద్రేశ్వ రులు జంభవాసవుల చందంబున సమరంబు సేయుసమయంబున నాశల్యుండు.

162. క. హరులను సూతునిఁ జంపిన
విరటుఁడు పొలివోక వివిధవిశిఖచయంబుల్
గురియ శతానీకుఁడు శ
ల్యురథం బస్త్రములఁ బొదివె [1]నుద్ధతభంగిన్.

163. వ. ఇట్లు మత్స్యానుజుండు దాఁకిన.

164. తే. అతనిఁ గూల్చె మదేభ్రుఁ డయ్యురద మెక్కి
విరటుఁ [1]డడలును గినుకయుఁ బిరి గొనంగ

---

160. 1. దునకలయ్యు – ఇ. ఈ. ఉ. ఊ. హ. కొన్ని ప్రతులు.

161. 1. కొప్పు, కొమ్ము – అని పాఠములు. 2. బోయి బ్రతుకు మనియె – ఐ. 3. డే(నే)టులను మాటల నొప్పించిన మనంబున – వీ. శ. ష.

162. 1. నుద్ధురభంగిన్ – పెక్కు ప్రతులు.

164. 1. డలుకయు గడ(ణ)కయు – ఇ. ఉ. ఊ. ఏ.

ముట్టె నాతని నాతండు మూర్ఛ వోవ
[2]నేయ సారథి దొలగంగ నెగచె రథము.

165. వ. ఇవ్విధంబున విరటుండు వికలుం డగుటయు నాచక్కటిసై న్యంబులు శల్యు
నురవడికిం గాక [1]తెరలినం దటీమి ధనంజయుండు నిలువరించిన బలాఢ్యుం
డగు [2]నలంబుసుం డతనిమేన మార్గణంబులు గ్రుచ్చి వేర్చిన నప్పాండవ
మధ్యముండు.

166. ఉ. చాపముఁ గేతువుం దునిమి సారథి వళ్వములన్ వధింపఁ ను
త్కోపవికారుఁ డై యసుర క్రూరకృపాణము గొన్న నేసె ను
గ్గై పృథివీస్థలిం దొరఁగున ట్లలయించి [2]చతుశ్శతిన్ సమా
టోపము నూప నాతఁడు గడుఁ బాఱె భయార్తమూర్తి యై.

167. సీ. నకులనందనుఁడు నీనందనుతోఁ బోరునెడ నాళతానీకుఁ డేచి యతని
కంకట మంగంబు గ్రక్కునఁ బాసి పోఁబడ నేసి విల్లును సిడముఁ ద్రుంప
దలఁకక యొండుకోదండంబు గొని నీదుపుత్త్రుండు నొంప నా చిత్రసేను
శరముల కోర్చి తత్తురగంబులను సూతు ధరఁ గూల్చె వెస
భవత్పుత్త్రుఁ డపుడు

తే. [1]గలఁక లేక యతండు శీఘ్రమున నిరువ
దేనుదూపుల నొంచిన నెసక మెసఁగఁ
[2]గనుక నాతఁ డాధనువును దునుమ నక్క
మారుఁ డేఁగె హార్దిక్యుని తేరిపైకి.

---

2. నేసె - కొన్ని ప్రతులు.

165. 1. చెదరిన - ణ. 2. చూడు ద్రోణ -5-146 పాదసూచి.

166. 1. చినన్, గోపవికారు డై - పి. శ. ష. కొన్ని ప్రతులు. 2. చతుశ్శిలీముఖాటో
పము - ష. కొన్ని ప్రతులు; కనకచ్ఛరాసనాటోపము - శ. కొన్ని ప్రతులు.

167. 1. గలగ కతడును నతనిని శీఘ్రమున - న. 2. తోమరంబును గొని ధన్వి దునుము-
ఊ. ఏ; ధన్వీరూపము శ్రుతిహితముగా లేదు.

169. క. ద్రుపదుడు వృషసేనుండును
నుపమానాతీతఘోరయుద్ధంబున బా
ణపరితశోణితప్లుత
వపురుజ్జ్వలు లైరి కౌరవక్షితినాథా.

169. వ. అట్టియెడ నాకర్ణపట్టచేయి బెట్టిదం బయి వచ్చినం శాంచాలబలంబు నిజ పతికిం దలకడచి యతనిం బొడివి యాసైనికోత్తము నంపసోన కోటలి పఱచినం [1]బ్రదీప్తుం డై యతండు మెఱసె దుశ్శాసనుండు ధర్మనందన నందనుండును బోరునెడ నప్పాండుపౌత్త్రుం డతనిఫాలంబున వాలికవార సంబులు మూఁడు నాటించినం ద్రిశిఖరయుతశైలంబులీల నయ్యువరా జొప్పి యవ్వీరుం గ్రూరశరంబులం గప్పి కేతుసారథిరథంబులఁ దిలప్రమాణశ కలంబులు సేసిన.

170. క. వింధ్యాద్రివోలె నాప్రతి
వింధ్యుఁ డచలితోగ్రమూర్తి వెలయ నిలిచి [1]ద
ర్పాంధ్యమతి నడరి దీప్తా
వంధ్యాస్త్రము లక్కుమారవరుపైఁ బఱపెన్.

171. ఆ. అడిగి వెడఁదవాతియమ్మున నాతని
ధనువుఁ దునియ నేసి తనువునందు
నిశితవిశిఖచయము నిగిడించె నీకొడు
కంతఁ దత్సహోదరాళి [1]గదిసి.

172. వ. కయ్యంబు సేయ నందు భీమసేననందనుం డగుశ్రుతసోము నరదం బయ్యు ధిష్ఠిరతనయుం డెక్కి యొక్కసముద్దండం బగుకోదండంబు వుచ్చికొని ఖండనంబు సేసె మనవారు నయ్యువరాజున కడ్డంబు సొచ్చి వెనంగిరి నకు

---

168. 1. తీతాతిఘోర – వెక్కు ప్రతులు. 2. తాప్లుత – కొన్ని ప్రతులు.

169. 1. ప్రదీప్తమూర్తి యై – వీ. శ. ష.

170. 1. గర్వాంధ్యమ రథముగ – వెక్కు ప్రతులు.

171. 1. గవిసె – వెక్కు ప్రతులు.

లుండును శకునియు [1]సమానవిక్రమంబుల సమరంబు సేయునెడ నా సొబలుండు.

173. చ. ఒకబలు[1]తూ పురంబు గొని యుచ్చి చనం గర మల్లి యేయుడుఁ
నకులుఁడు మూర్ఛ వోవుటయు నాదము రోదసి నిండ నార్చె నం
తకుఁ దెలి వొంది చాపముఁ బతాకయుఁ ద్రుంచి యతండు నీమఱం
దికి నరసా వొనర్చె ఘనతీవ్రవసముజ్జ్వలమార్గణంబులన్.

174. వ. ఇట్లు గాంధారపతి పడుటయుఁ దశ్వారథి దేరు దొలంగఁ దోలుకొని పోయెఁ గృపాచార్యతోడ రణక్రీడఁ జలుపుచుండ శిఖండికోదండంబు బిసకాండంబుగా ఖండించి యతండు శక్తి వైవ నదియును దునిమిన ఘనం బగుధనువు గొని తోరంపునారసంబున నతనిం దేరిపై నొగయ నేసి యగ్గా తముండు గోపంబునం [1]జంపఁ దలం పెత్తి వెండియు నేయ నిగుడునంతకు వద్దెసయోధులు పలువు రొక్కట నుక్కున నురువడించిన మనదిక్కుసైని కులు శారద్వతుం గడచి కడిమి నెఱయఁ బోరిరి మఱియు ననేకద్వంద్వ యుద్ధంబులు సెల్లుచుండ సంకులసమరం బయ్యె నయ్యవసరంబున.

175. సీ. ఏచి ధృష్టద్యుమ్నుఁ డాచార్యునురమున వెస నాఁచె నై దునారసము లాతఁ
డాతని నిరువదేనమ్ముల నొంచి విల్ దునిమిన నొండువిల్ గొని యతండు
మంటలు గ్రమ్మెడు మహితాస్త్ర మేయుడుఁ గాలంబు [1]గా కిది కలశజునకు
ననుచు నీవారు భయం బంద నేకాదశాస్త్రంబు లొకముష్టి నలవరించి

తే. యేసి కర్ణుండు దునియలు సేసె నడుమ
నంతఁ గురురాజు యువరాజు నడర గురుసు
తుండు శకునియు శల్యుండుఁ దోడుపడిరి
వార [2]లేద్వురతాఁకు నవ్వీరుఁ డొర్చె.

---

172. 1. నసమాన విక్రమంబుల - ల. వీ. శ. ష. కొన్ని ప్రతులు.

173. 1. నారసంబు - ఊ. ఏ; తోమరంబు - ణ త.

174. 1. జంపుతలం పెత్తి - కొన్ని ప్రతులు.

175. 1. సమకూరె - ఊ. ఏ. 2. లేవుర, లార్వుర - అని పాఠములు.

176. క. ద్రుమసేనుఁ డడరి పటుశా
ణము లుద్ధతిఁ బఱపె సూతనందనుపైఁ గో
పము గదిరి యతఁడు వానిశి
రము గుండలదీప్తమై [1]ధరం బడ నేసెన్.

177. వ. ఇట్లు ద్రుమసేనుండు సచ్చినం బేర్చిన[1]కోపంబునం గర్ణుకోదండంబు దునిమి ధృష్టద్యుమ్నుండు శితమిన నొండుబలువింటం బెనంగునతనిం గూడుకొని కురురాజు మొదలగు నేగురురథికులు పెలుచ నేసి రాసమయంబున సాత్యకి సమదగతిం గవిసి నిలు నిలు మని యదల్చి రాధేయుం దలపడియె నయ్యిరువుర యుక్కును నొక్కరూపున నక్కజం బై యుండె నట్టియెడ వృషసేనుండు వచ్చి చేనేయు నేయుటయు నతండు వాలమ్ములు నిగిడించి వానిం దేరివయిం ద్రెళ్లి మూర్ఛిల్లం జేసినం బుత్రశోకపీడితుం డగుసూతపుత్రుఁ డచ్యుతానుజు నానాస్త్రపీడితుం గావించె నంతకుం దెలిసి తనయుండునుం దోడుపడియె న ట్లడరునయ్యిద్దఱ నాశినివరుండు గినుక యెక్కిన యేడ్తెఱం బిక్కు వటిచె నప్పుడు గాండీవగుణ దేవదత్తమహారావంబును మహాకారంబున వీతెంచిన నయ్యంగరాజు రారాజున కిట్లనియె.

-: కర్ణదుర్యోధనులు దురాలోచన సేసి సాత్యకిం దలపడుట :-

సం. 7–145–65

178. క. అదె పార్థుఁడు దనమునుమున
కొదవినసేనలఁ గలంచునులి వతఁ డితనిం
గదియఁగ రాకుండగ మును
పొదువుద మే సాత్యకిం బ్రభూతబలముతోన్.

179. వ. అ ట్లయిన వీఁ డభిమన్యుపోయినపోకం బోవునది నీకు విజయంబునకుఁ గారణం బగు వీనిం బలువురు మట్టుముట్టుట యెఱింగెనేని విస్వచ్చుండు వచ్చునతం డెఱుంగకుండ నక్కడ నిలువరించి పోరం జాలుబల్లిదుల నట పుచ్చ

---

176. 1. ధరం దొరగించెన్ – ఘ. ఙ.

177. 1. రోషంబునం – కొన్ని ప్రతులు. 2. దరమిన – పెక్కు ప్రతులు.

వలయు ననుటయు నమ్మనుజవిభుం డిది లెస్సకర్జం బని గాంధారపతిం గనుంగొని నీవు పదివేలేనుంగులు నన్నియరదంబులుం గొని దుశ్శాసన మహాహు[1]దుష్ప్రధర్షణదుర్విషహులు దోడుగాఁ గ్రీడిపై నడచి కయ్యంబు సేయు మద్దిక్కునం దక్కిన పాండవులు నున్నవా రయ్యన్నదమ్ములం బొదివి గెలువు మనిన నతం డమ్మెయికిం జనియెఁ దదనంతరంబ.

180. క. చేయ గలరథికులును రా
ధేయుఁడు బలయుతము గాఁగఁ దెప్పదెరల నై
నేయుపయిఁ గవిసి బహువిధ
సాయకములు గురిసి రధికసంరంభమునన్.

181. వ. అతండును గోపాటోపంబున.

182. క. కరులకరంబులు హయంబుల
శిరములు రథసంచయంబు చెక్కలును సమి
ద్ధరఁ గప్పి క్రమ్మఱఁగ నె
త్తురుచేఱులు వఱపి వానిఁ దొలఁగం ద్రోచెన్.

183. క. శినివరునద్భుతవిక్రమ
మున [1]కోర్వక కలఁగఁబడిన మొనఁ గనుఁగొని నీ
తనయుఁడు దనయరదము నా
తనియరదముమీఁద నత్యుదగ్రతఁ [2]బఱవెన్.

184. వ. అయ్యిరువురు నక్కజం బగుకయ్యంబు సేయునెడ నాకై నేయుండు.

185. క. తురగముల సూతుఁ జంపినఁ
గురుపతి పొలివోక యతని [1]గురుసుత నేయం
గర మలిగి ధనువు దునుముడు
బరవస మటి యొరుని తేరుపైకిం బోయెన్.

---

179. 1. దుష్ప్రహా దుర్మర్షణ - కొన్ని ప్రతులు.

183. 1. కోర్వమి - కొన్ని ప్రతులు. 2. దోలెన్ - ద. ప.

185. 1. గురుసర - కొన్ని ప్రతులు.

186. వ. ఇవ్విధంబున.

187. తే. పతి [1]గలంగ శ్రే నేయుఁ డబ్బలము ఱాణ
నివాతిఁ దూలించె నక్కడ నీమఱంది
యడరి యర్జునుతో విస్మయావహముగ
నాహవము సేసెఁ దగు[2]సహాయంబు [3]కలిమి.

188. చ. అతనిసుతుం డులూకుఁడు నుదగ్రతఁ గృష్ణునిమేనఁ బార్థుపై
శితశరకోటి నించి విలసిల్లఁగ సౌబలుసూతుఁ జంపి యు
ద్ధతిఁ దురగంబులం దునిమి తద్ధనచాపము ద్రుంచె నన్నరుం
డతఁడు దనూజుతేరిపయి [1]కాత్మ [2]చలింపఁగఁ బోయి వెండియున్.

189. తే. వాఁడుఁ దోడ్పడఁ గడగి వివ్వచ్చ నేసె
నతఁడు వారలు [1]సేడ్పడునట్లు గాఁగ
గడఁక గలయోధవీరులు బడలు వడఁగ
బలము సెడి పాఱఁ దనవింటి[3]బలువు సూపె.

190. వ. ఇట్లు వివ్వచ్చుండు పేర్చినయాసమయంబున ధృష్టద్యుమ్నుండు

191. క. తఱిమి గురువింటిగొనయం
బఱిముఱిఁ దునియంగ నేయ నతఁ డాతని నే
డ్తెఱ నొండువింట నేసిన
నుఱక తునిమె నాతఁ డమ్మహో[1]గ్రశరంబుల్.

192. వ. వెండియు నాచార్యుం డేయుసాయకంబులు ద్రుంచుచు నంగంబులు
నొంచుచు మిగిలి మార్గణజాలంబుల నైన్యంబు దైన్యంబు నొందించె
నట్లు సాత్యకి సవ్యసాచిధృష్టద్యుమ్నులచేతం గలయం గలంగి కౌరవా[1]ని

---

187. 1. గలంచి – స. 2. సహాయత కలిమి – వీ. 3. కలిగి – కొన్ని ప్రతులు.

188. 1. కాత్తజనింప – వ. 2. చలింపకపోయె – కొన్ని ప్రతులు.

189. 1. నొచ్చెడునటు – మ. 2. బలము – కొన్ని ప్రతులు.

192. 1. సీకంబులు కాందిశీకంబు లగుటయు – కొన్ని ప్రతులు.

కంబు గాందిశీకం బగుటయుఁ బాంచజన్యదేవదత్తాదిశంఖరవంబులు నెలంగం
బాండవబలంబులు గూడికొని శివెన్నడిం గవిసినం గని భీషణరోషాతిరేక
విధేయుం డయి రాధేయుండు.

193. మ. తలలుం జేతులుఁ గాళ్లునుం దనువులుఁ ధాత్రీస్థలిం బెక్కుతి
ట్టలు గావించి రథప్రతానములు ఘోటశ్రేణులుఁ వారణా
వలులుం [1]జేడ్పడ వైపయిం దటిమి దుర్వారైకదర్పోద్ధతిం
జలముం జేవయుఁ జూపి నుద్భటభుజాసంరంభరౌద్రంబుగన్.

194. వ. ఇవ్విధంబున విజృంభించి నొంచినం బటిపటి యై పటుచనవ్వాహినుల వెను
కొను నాసూతనందనుం జూచి తలంకి ధర్మతనయుం డర్జునునితో ని
ట్లనియె.

195. క. నడురేయి తీవ్రభానుఁడు
పుడమి వెలసె ననుతలంపు పుట్టించుచు [1]ను
గ్గడు వగు తేజంబున వెలిఁ
గెడుఁ గర్ణుఁడు బాణరుచులు గిటికొన దెసలన్.

196. ఆ. ఇట్లు దటిమెనేని యిప్పుడ యీతఁ డి
ద్దిక్కువారి నెల్ల నొక్కయెత్తు
గాఁగ బిలుకుమార్చుఁ గావున నెమ్మెయి
నైనఁ బ్రతివిధాన మాచరింపు.

197. వ. అనిన విని యతం డచ్యుతు నాలోకించి రాధేయురభసంబున కిమ్మోహరం
బోహటించిన భూపతి భీతుం డయ్యె భారద్వాజుండును బైకొని యొక్క
వలన మొనలఁ దెరల్చెడి నే నదల్చి యిక్కర్ణును క్కడించి యక్కుంభసంభ
వసంరంభంబు హరించెదఁ దేరు నడపు మనుటయు నద్దనుజమర్దనుం డతని కి
ట్లనియె.

---

2. వెన్నాడి - ఈ. ఊ. ఐ. ణ. త న.

193. 1. జేడ్పడ వైపయిం దటిమి - వీ. శ. ష. పెక్కు ప్రతులు; గిడ్పెర నైవడం దటిమి - వా.

195. 1. నున్ గడువగు తేజంబున - కొన్ని ప్రతులు.

198. క. వినుము నిశాసనుయంబున
దనుజులకుం బేర్చు ఱాహుదర్పము శౌర్యం
బును గావున హైడింబుం
డనిఁ గర్ణుని నోర్చుఁ [1]బనుత మతని [2]నతనికిన్.

199. వ. అని వెండియు.

200. క. మన మంతకు వేఱొకది
క్కున నడతము భీమసుతునకును మాయలుఁ బెం
పొనరినదివ్యాస్త్రంబులు
ననేకములు గలవు వలవ దనుమానింపన్.

201. వ. అని చెప్పి ఘటోత్కచుం బిలిచిన నతం[1]డు సన్నాహసంరంభమూర్తిస్ఫూర్తి మెఱయం జనుదెంచి పని యేమి యనుటయు.

202. ఉ. పాండవసైన్యముల్ [1]సెదరి పాఱెడుఁ గర్ణునిచేత నొచ్చి యు
ద్దండత నీదుశౌర్యమును దర్పము నేర్పడ నిల్వరింపు మీ
తం డని రాత్రి నీకుఁ గడుఁ దక్కువ దండ్రులకుఁ జయంబు పు
త్రుం డొసఁగంగఁ గాన్పు మహి రూఢికి నెక్కొదె గెల్వు మీతనిన్.

-: అలంబసుండు ఘటోత్కచునిచేతఁ జచ్చుట :-

పం. 7–149–15

203. వ. అనియె ధనంజయుండును దదనురూపంబు లైనయాలాపంబుల ననుమతి సేసినం గడంగి ఘటోత్కచుండు గర్ణుదెసకుం గవిసె నట్టియెడ జటాసుర సుతుం డగు[1]నలంబుసుం డేతెంచి కురుపతిం గాంచి నాకు ఱాండవులదెసం బూర్వవైరంబు గలదు నీకును ప్రియంబుగా వారిని వారివారిని వధియించెద

---

193. 1. బనుపు మతని – కొన్ని ప్రతులు. 2. నచటికిన్ – కొన్ని ప్రతులు.

201. 1. డును సంగరంబు సేతకు ననురూపంబైన ఘనమూర్తిస్ఫూర్తి – ఈ.

202. 1. గలగి – ఇ. ట. త.

203. 1. భండార్కరు ప్రతియందు 'అలంబలుండ' నికలదు. 7–149–15.

నని పలికి యతండు ప్రీతుం డై యభినందింప నాసూతనందనుం గలసి తల
కడచి హిడింబానందనుం దాఁకిన దారుణరణం బయ్యె నయ్యిరువురును వివిధ
విశిఖస్ఫురణంబుల నొండొరులఁ [2]దెరల్పం జాలక రథికు లగుట యుడిగి
మాయలకుం జొచ్చి మహోరగగరుడాకారంబులను [3]వారణకంఠీరవ
రూపంబులను రవిసైంహికేయాకృతులను మేఘమారుతమూర్తులను
మఱియు బహు[4]విధవికారాకారంబులను జూపుచుం బోరి యేపునం గదిసి
[5]బాహాబాహిం బెనంగునపుడు మేనులు బెరసిన నాభీమనందనుండు.

204. క. పట్టి బలువుగ జటాసురు
పట్టిం బడవైచి యురము పాద[1]మున గడుఁ
బిట్టుగఁ ద్రొక్కి యతనితల
యట్టకుఁ జాయంగఁ జేసి యార్చెం బెలుచన్.

205. ఆ. ఆర్చి నెత్తురుట్ట నమ్మస్తకము వట్టి
కొని యతం డుదాత్తఘోరభంగి
భ్రమరి వాఁటి కురునృపాలకునరదంబు
నందు వైచి యిట్టు లనియె నధిప.

206. క. కొను మిదె నీమిత్రునితల
విను మిట్టుల మాఱులేని విక్రమమునఁ గ
ర్ణునిఁ ద్రుంచెద వరుసం బొరి
గొనియెద విను భీమసేనుకొడుక నెఱుఁగవే.

207. వ. అని పలికి యసురవరుం [1]డరుణం బగుతనయరదం బెక్కి గృధ్రకేతనంబు
గ్రాల నీలోన్నతం బయినతనరూపంబున కనురూపం బై నదంష్ట్రాయుగళం
బును బింగళోదగ్ధజటాకేళకలాపంబును భీషణంబులుగాఁ గనకభూషణం
బుల కతంబునఁ దటిల్లతావికటం బగునంబుదంబుకై వడిఁ గర్ణుపయిం గవిసి

---

2. మరల్పంజాలక - ఇ. ఔ. 3. దారుణ - కొన్ని ప్రతులు. 4. విధాకారంబుల - కొన్ని ప్రతులు. 5. ఖడాఖడ్గిం - కొన్ని ప్రతులు.

204. 1. తలమునన్ - ఖ. చ. ఝ. శ. ష.

207. 1. డురూక్షం బగు - ట. బ. 2. ళోదత్కేశ (జటా) కల్యా - వీ. స; ళోద్వ్యుత్త నయన - న. 3. సహితం బగు - జ. వ; రాజితం బగు - ఓ.

ఘనశరంబు లేయ నతండు జండభంగి నెదుర్కొని నిశితనారాచంబులఁ గప్పె నిప్పురుసునం దలపడి యమ్మనుజదనుజులు మహోద్భుతకరం బగు సంగరంబు సేయునెడ వివిధాయుధవ్యాపారఘోరవిచేష్టితవిగళితరక్తసిక్తంబు లగునంగంబులయచలత్వంబున గైరికగిరిద్వయంబుచందంబున నొప్పిర ప్లైక్కువతక్కువలు లేక పోరిపోరి రాధేయుండొక్కదివ్యాస్త్రంబు ప్రయోగించిన నది భైమసేని ప్రత్యస్త్రంబున నడంచి మాయాసైన్యం బడరించిన నమ్మాయాసైన్యంబు సాయకశూలముద్గరాదిహేతిప్రాతంబులుఁను బలలవర్షంబులునుం గురియం గురువాహిని గలంగి పాఱిన నాసూతసూనుండొక్కరుండును నవష్టంభవిజృంభణంబు మెఱయ నిలిచి మహనీయాస్త్ర బలంబున నమ్మాయ మాయించుటయు హైడింబుండు చక్రంబు వైచినం జక్కడిచె గద నిగిడించిన మగిడించె గగనంబున కరిగి తరుపాషాణపటలంబులు వరగించినం దునిమి ధరం దొరగించె మఱియు రథికత్వంబునం గడంగిన నయ్యోధవరుండు తురగసారథిసహితంబుగా రథంబు శకలంబులు సేసి యతనితను వేదు వెఱిగినతెఱంగుగా మెఱుంగుటమ్ములు గిఱిగొల్పినం గెరలి యన్నిశాచరనాథుండు.

208. సీ. మాయా[1]ముఖంబున మార్గణజాలంబు ద్రావఁ గర్ణుం డది ప్రయ్య నేసి
చెలఁగినఁ గడుబెక్కుశిరములతోడి మహోకృతి గైకొన నదియుఁ దునుమ
జచ్చె వీఁ డని మనసైన్యంబు లుబ్బంగఁ బడియుండి వివిధరూపములు దాల్చి
భంగించె నవియును [2]ద్రుంగఁగ నేసిన శైల మై తద్వ్రజసాయకమున

తే. సమసి రథికుఁ డై తనచుట్టుఁ జాతురంగ
మైనబల మేచి [3]తఱుమంగ నడరి దీప్త
భూరిశరముల వాసూతపుత్రు నొంచి
యెక్కు డై త్రుంచె నతనివి ల్లక్కజముగ.

209. వ. ఆసమయంబున బకునితోడంబుట్టు వగు[1]నలాయుధుం డనునపు రేంద్రుండు

---

4. డాశుభంగి – ఔ. ప. 5. నుపలలవర్షంబును – స. పెక్కు ప్రతులు. 6. కెగసి – కొన్ని ప్రతులు.

208. 1. బలంబున – ఓ. ఓ. 2. భగ్నంబు – ఖ. చ. 3. నడువంగ – వ. ప.

209. 1. హలాయుధుండను – శ. ష. పెక్కు ప్రతులు.

వడముడివలనివైరంబు పెద్దకాలం బేనియు మనం బెరియింపం దటి వేచి కొని యుండి యన్నిశాసంగ్రామంబునకు సన్నద్ధంబుగాఁ జనుదెంచి దుర్యోధనుం గని తన్నెటింగించుకొని యతనితో నిట్లనియె.

-: అలాయుధాసురుండు ఘటోత్కచునితో యుద్ధంబు సేసి చచ్చుట :-

సం. 7-161-1

210. క. భీమునిఁ దత్సోదరులను
భూమీశ్వర యిపుడ పట్టి పొరివుచ్చెద ను
ద్దామత మ్రింగెదఁ గృష్ణుని
తో మిత్రగణంబుతోఁ సుతులతోఁ గూడన్.

211. వ. నీకును నీవారికిం గయ్యంపుటలజడి గాకుండునట్లుగా నరిసేన సమయించెద ననియె నప్పుడు ద్రోణద్రౌణికృపకృతవర్మమద్రపతిప్రముఖయోధవీరులు వెఱఁగుపడి చూచుచుండం బేర్చి హైడింబుండు గనిసినం గర్ణుదెస నఖిల జనంబులును నిరాశు లై రి సుయోధనుం డలాయుధు నాలోకించి.

212. తే. భీమతనయుండు మాయపుఁబెనఁకువలను
గర్ణు నొప్పించుచున్నాఁడు గడఁగి వానిఁ
దాఁకి గెలువు నీ వనవుడు దైత్యవిభుఁ డు
దగ్రగతిఁ జని తాఁకె నాదైత్య[1]విభుని.

218. క. [1]అరదము మొదలై న సకల
పరికరములు రూపునేపుఁ బ్రాయంబును న
య్యిరువురు దనుజాధిపులకు
సరి యై యొప్పారెఁ జూడ [2]జగతీనాథా.

214. వ. ఇ ట్లేపుమెఱయ నిరువురుం దలపడి పోరువారలం జూచి సూతసూనుండు మరుత్సూనుపయిం గవిసిన నతండు దనసుతుం డలాయుధుచేత నొచ్చునో యనుతలంపునఁ గర్ణునిం బ్రేరేపించి యమ్మేటిరక్కసునిమీఁద నాటోపంబున

---

212. 1. వరుని - కొన్ని ప్రతులు.

213. 1. అరదమ్ము మొదలుగాఁ గల పరి - పీ. 2. సంగరభూమిన్ - ఙ.

నడరుటయుఁ దదనుచరు లగునిశాచరు లనేకు లొక్కమొగి నతనిం బొది
విన నొదవిన శినుక నమ్మిలగములు [1]వఱపి యవ్వీరుండు వారిం బఱపిన.

215. తే. పోక నిలిచి యమ్మారుతపుత్రుఁ డేయు
సాయకంబులఁ గొన్నింటిఁ జంచదస్త్ర
కుంఠితంబులఁ గావించి కొన్ని యురము
నందు డిందంగ మెఱసె నయ్యసురవరుఁడు.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.

216. క. భీముఁడు గద వై చిన ను
ద్దామగదాప్రహతి నది య[1]తండు శిసదిపి యు
గ్రామేయవివిధవిశిఖ
స్తోమంబుల నతని నొంచె దుర్జయలీలన్.

217. వ. నిజబలంబులం బురికొల్పిన నవి పాంచాలసైన్యంబుల బడలువఱిచె నప్పుడు
శౌరి సవ్యసాచిం జూచి రాత్రియుద్ధంబున రాతుసులు వేర్చిరి వీరి మరల్ప
నకులసహదేవసాత్యకిప్రభృతుల నిహోగింపుము కర్ణుదెసకు శిఖండిధృష్టద్యు
మ్నప్రముఖులం బనుపుము గురునిప్రాపున నురవడించునరపతుల నీవు నిలు
వరింపు మనునెడ నలాయుధుం డనిలతనయుధనువు [1]దునిమి యతండు
వేఱొక్కవి ల్లెత్తికొను సందున సారథిరథ్యంబుల సోల నేసినం బొలివోవక
యబ్బలుమగండు గదాహస్తుం డయి [2]గొదకొన వాఁడును గద గొని
మారొక్కని ఘోరంబుగాఁ బోర గదలు దుము రగుటయు రథావయవం
బులుఁ గరిదంతంబులు లోనుగా దొరకొన్నవియ సాధనంబులుగా నొండొ
రుల నొప్పింపం దొడంగిన.

218. క. కని వారి గర్ణునితోడం
బెనఁగుఘటోత్కచునిఁ [1]బిలిచి భీముఁడు వలది

---

214. 1. పరగించి – కొన్ని ప్రతులు.

216. 1. తడు సదిపిమహా భీమంబు లై నవిశిఖ – వీ. ష. స. 2. నిలిపి – పెక్కు ప్రతులు.

217. 1. ద్రుంచిన నతండు – కొన్ని ప్రతులు. 2. గొద గొనిన – కొన్ని ప్రతులు.

218. 1. బనిచె – పెక్కు ప్రతులు.

ద్దనుజుని మర్దింపుము నీ
వన నాతం డతని విడిచి శియతనికిఁ గవిసెన్.

219. క. నకులాదులు నాద్యై
త్య ప్రకరంబుఁ దెరల్చి రేఁచి రాధేయుఁడు నే
లకుఁ గొలకుఁ దెచ్చెను సో
మకుల శిఖం[1]డ్యాదిరథికమర్దనుఁ డగుచున్.

220. వ. ఆవిక్రమంబు వీక్షించి సన్నద్ధుం డయి సమీరనందనుం డాసూతనందనుం దలపడినం దోడ్పడి నకులాదులు నానాస్త్రంబులు గురిసిరి కిరీటి పాంచాలురం గూర్చికొని కుంభసంభవసైన్యంబుఁ బొదివి సమయించుచుండె నలాయుధుండు ఘటోత్కచునిం బరిఘ[1]పాతనంబున సోలంజేసిన నాలోనన తెలిసి యతండు.

221. క. గద ద్రిప్పి బెట్టు వైచిన
నది రథ్యంబులను సూతునరదము సిడముం
జిదురుపలు సేయఁ నతఁ డం
బుద మై గర్జిల్లె నభము బూరటిలంగన్.

222. వ. ఇట్లు మాయ గైకొని నెత్తురుసోనతోఁ బిడుగులు వడంజేయ వాయు తనయతనయుండును దివి కెగసి తనమాయ నమ్మాయ మాయించినఁ గ్రమ్మఱి బకభ్రాత భూచారి యయినఁ దోడన హైండింబుండును డిగ్గిన నయ్యిరువురకుం దరువులఁ శాపాణంబుల భీషణం బగురణంబు వాలిసుగ్రీ [1]వసమరసమం బై చెల్లె మగుడ వివిధాయుధంబుల నాయోధు లాయోధ నంబు సేసి రట్టియెడఁ గర[2]వాలంబు గొని మదంబునఁ గవిసినచో ఘటో త్కచుం డలాయుధుం దల వట్టి బలువిడి నిలంబడఁ దిగిచి మెడ దెగ్రవేసి

---

2. యాతనిఁ దాఁకెన్ - వీ. ష.

219. 1. డి ముఖరథికమర్దను - పెక్కు ప్రతులు.

220. 1. తాడనంబున - వీ; పాతంబున - కొన్ని ప్రతులు.

222. 1. వులచందమై చెల్లె, వుల సమరంబై చెల్లె - అని పాఠములు. 2. వాలుగొని - కొన్ని ప్రతులు.

యార్చినం బేర్చినపాండవబలంబులఁ దూర్యనినదంబులు సింహానాదంబులుం
జెలంగె నప్పుడు.

228. క. పటుగతిఁ జని కురుపతిముం
దట వైచెం జేతనున్నతల రౌద్రం బు
ద్భటముగ ఘటోత్కచుం డు
త్కటశోకము వొంది రతఁడుఁ దత్సైన్యికులున్.

224. క. మును బకుననుజునివలనం
దనతమ్ములు చాను బ్రబుకఁ దలఁ[1]చి యతఁడు స
చ్చిన విభుఁడు భీమసేను[1]ప్ర
తిన [2]పారం బెద్దు నని మదిం దలఁచె నృపా.

225. వ. అట్టియెడఁ గర్ణుండు కౌంతేయసైన్యసంఘానంబు నానాస్త్రఘట్టనంబుల
విఘటితంబు సేయుచున్న నవ్వాయునందననందనుండు నిజస్యందనం బెక్కి
యుక్కు మెఱయం దలపడియె నయ్యిద్దఱుం బెద్దసేపు శరపరంపరల సరి యై
సంగరంబు సేసిరి పదంపడి రాధేయుండు రథ్యంబులం జంపిన రథసమేతంబు
గా నాఘటోత్కచుం డదృశ్యం డై న నీసైనికులు దల్లడిల్లి యొక్కఁడ వచ్చి
యెవ్వరి నేమి సేయునో యనుచు మేనులు వడంక నలుగడలుం గనుం
గొనుచుండిరి హైడింబుండును మహోంబుదంబుచందంబునఁ జదలం దోఁచి
[1]మెఱుముచు నఱుముచు బాణకృపాణములమొగ్గరకుంతతోమరికాదిపాతి
వ్రాతంబులుం బరుషోపలపటలంబులుం దొరఁగింపం దోడిదానవులు మొగి
ళ్లయి యొక్కమొగి నట్ల చేయ నాసూతసుతునకుం బ్రతివిధానం బాచరింప
నలవిగామిఁ గౌరవబలంబున రథంబులు గజంబులుఁ దురగంబులుఁ ద్రెళ్లను
గూలను డొల్లను దొడంగె నొండుగడకుం గడంగుతలంపులు దక్కి తలలు

---

224. 1. చెనతడు-కొన్ని ప్రతులు; చె విభుడుభీ।మునికొడుకె వాని జంపగ । తను భీముప్రతిజ్ఞ
మదిని దలచె నృపాలా – వ. 2. సెల్లె నటంచు తనమదిం – ఇ. ఓ; దలచి కలంగి తన
మదిం దలకె నృపా – ఘ. డ. వ; పారం బేదు నని – కొన్ని ప్రతులు.

225. 1. మెరచుచును – కొన్ని ప్రతులు. 2. లుం బరుషోపల – వ. శ. ష. హ. కొన్ని
ప్రతులు; లు వర్షోపల – వా. వీ.

[3]గుట్టుకొని యుండి యోధులు భగ్నాపరభాగు లై పడం జొచ్చి రప్పు డిద్దెసవా రెల్ల నాఖండలప్రముఖబృందారకులు పాండునందనులకుం దోడ్పడి యిట్లు [4]సేసెద రనువగ వెగడంది కలంగంబడి రయ్యవసరంబున.

228. శా. ధీరత్వం [1]బొకఁడుఁ [2]సహాయముగ రాధేయుండు దివ్యాస్త్రసం
చారోల్లాసము సూపెఁ జూపుటయు రథస్సంచయానేక మా
యారూపావలి భాస్కరాంశుల నదృశ్యాకార మై పోవునీ
హారంబుం దలఁపించుచుఁ విరిసె [3]నే నాశ్చర్యముం బొందితిన్.

227. చ. మగుడఁగ [1]దానవప్రవరుమూయ [2]సమంచితదివ్యబాణశ
క్తిగుదియఁ జేసి తొంటితనతీవ్రత గైకొని నీదుసైన్యముల్
బెగడువడన్ మదించి యతిభీమసముద్ధతి నింక నెమ్మెయిం
దెగఁ డనుభీతి యోధులమదిన్ జనియింపఁగ నాక్రమించినన్.

228. వ. వార లందఱు సూతనందనుం జూచి యాతండు గలంగమికి నచ్చెరువందుచు నగ్గించి యతని నుద్దేశించి యిన్నిశాచరుం డిందఱ సమయింపకుండం గాచి కొనుము నీవును బ్రదుకు మాఖండలుండు గవచకుండలంబులు గొను నప్పుడు నీకు నొసంగిన మహోశక్తి యింక నెన్నఁటికి భీమార్జునులు ని న్నేమి సేసెద రిప్పుడు బ్రదికిన మఱి చూచికొంద మప్పరమసాధనంబు వీని మీఁదం బ్రయోగింపు మనునెడ నారక్కసుం డామేటిమగని గీటడం చువాఁ డై యాటోపంబునం గదిసి తదీయరథ్యంబులఁ బటుగదాపాతం బునం బొలియించె న ట్లవ్వీరుండు విరథుం డగుటయుం దమి యద్దను జుండు గదాంతరపాతాభితాడితుం జేసిన [1]నోసరిలి యతం డాసైనికుల యాలాపంబుల నాలించి తనకుఁ జావు దప్పించుకొన నది దప్ప నొండుపా యంబు లేమిం జేసి.

---

3. గప్పికొని - శ. ష; - (గట్టుకొని) కొన్ని ప్రతులు; వంచికొని - త. మ. 4. సేసె దరుగాక మానవు లిట్టి వారునుం గలరే యనువగ - ఐ.

228. 1. బు కడున్ సహాయముగ - వ. హ. 2. సహాయుడుగ - ష; సహాయుడగు రాధే యుండు - చ. వ. శ. 3. నత్యాశ్చర్యముం బొందగాన్ - వ. స. హ. కొన్ని ప్రతులు.

227. 1. దానవాధిపుని - ఉ. ఊ. ఘ. శ. ల. కొన్ని ప్రతులు. 2. యడంచి తదీయ బాణ - వ.

228. 1. నొచ్చి - ఐ. ర. వీ. శ. ష.

-: కర్ణుఁ డింద్రదత్తం బైనశక్తిచేత ఘటోత్కచునిం జంపుట :-

సం. 7–154–6

229. ఉ. వైరివినాశనక్రియకు వాసవుఁ డిచ్చిన [1]డాఁచి యున్నయా
ఘోరపుశక్తి నాలుకలు గ్రోయ మెఱుంగులు ప్రజ్వరిల్ల ఘుం
టారవ మభ్రవీథి నిగుడం దగఁ గేల నమర్చి వేర్చి య
వ్వీరునికిఁ [2]బూఁచినం దలఁకి వాడు [3]మహోన్నతఘూర్ణితాకృతిన్.

230. తే. తెరలి పాఱఁగఁ దలచుచో దృష్టితోడఁ
[1]గూడికొను ముష్టి మృత్యువు తోడఁబుట్టు
వనఁగఁ జాలునద్దివ్యసాధనము వైచె
గగన[2]తలమున భూతసంఘములు ద్రెళ్ళ.

231. వ. ఖిన్నవిధంబున రాధేయుండు మహోగ్రంబుగా వైచిన.

232. క. మును మాయ ద్రుంగి దనుజేం
ద్రునియురము వగిల్చికొనుచు దుర్భరగతి వీఁ
పున వెడలి శక్తి యొగసెను
వినువీ[1]థికి నుడుగణంబు [2]వెలుకం బాఱన్.

233. వ. అప్పుడు.

234. క. [1]సోలుచు బోరగిలం బడి
నాలుక వెడలంగఁ బెట్టి నడుము గఱచుచున్

---

229. 1. డాఁచి (దాఁచి) యున్న – మ. య. శ. ష. సూ. హ. పెక్కు ప్రతులు; నుంచి యున్న – వా. 2. బూన్చినన్ – ఇ. ఈ. ఐ. ఒ. ల. కొన్ని ప్రతులు. 3. మహోగ్రత – ర. హ.

230. 1. గూడి కొన (ని) ముష్టి-కొన్ని ప్రతులు. 2. భూతలభూత – ఊ. ఏ. క. ర. హ.

232. 1. థిని నుడు గుణంబు – ద. స; ధి మరుద్గణంబు – వ. వీ; థి నమర్త్యగణంబు – సం. హ. 2. వెలువెల బారన్ – ఈ. ఊ. ఏ. స. హ.

234. 1. రోలుచు – ఇ. ఈ. ఉ. య. ర. ల.

లాలలు గ్రమ్మఁగ రథుఁ
పాలుఁడు వికృతాస్యుఁ డగుచుఁ గ్రాణము పిడిచెన్.

235. వ. ఇట్లు ఘటోత్కచుండు వడిన మనసై న్యంబున శంఖభేరిస్వనసహితంబు లగు సింహనాదంబు నెలంగె నీపుత్త్రుండు బంధుమిత్రసమేతంబుగాఁ [1]బ్రమోదంబు నొంది సూతనందనుం గౌఁగిలించి తనయరదం బెక్కించికొని యుల్లసిల్లె ననిన విని ధృతరాష్ట్రుండు సంజయున కిట్లనియె.

236. క. బలు[1]మాయాబలభావ
బలములు గలవాఁడు భీముపట్టి వడిన న
గ్గల మగుశోకముం గోపము
[2]నలఁచుం బాండవుల నెట్టు లైరొకో వారల్.

237. వ. అని యడిగిన నమ్మహీపతికి నతం డిట్లను నట్లు మృతుం డైన హిడింబా సుతుం జూచి కౌంతేయు లత్యంతదీనమానసు లై కన్నీరు గడలుకొన నడలునఁ గుందిరి గోవిందుండు ప్రమోదంబు నొంది సింహనాదంబు సేసి శంఖంబు పూరించి పగ్గంబుల నొగల ముడిచి మందమారుతాందోళితం బగు మందారంబుచందంబు దోఁప నర్తించుచు నరదంబునడిమి కరిగి కిరీటం గౌఁగిలించికొని వీఁ పప్పళించి వెండియు నార్చిన నాతం డయ్యో వేంద్రు నుపలక్షించి.

238. ఉ. చచ్చె ఘటోత్కచుండు మనసై న్యము లెల్లఁ గలంగి నల్లడ
న్విచ్చుటఁ జూచి యేము వగ నెక్కొన్న వందెద మిప్పు డెమ్మెయిఁ
వచ్చెఁ బ్రమోద మెట్లు గరువంపుఁ జరిత్రము దక్కి లాఘవం
బచ్చపడం జెలంగెదు మహాపురుషా యిది యేమి నెప్పవే.

---

235. 1. నుబ్బునం బొంగుచు - హ.

236. 1. శౌర్యోద్ధతి మాయా - ఆ. గ. 2. నలఁపగఁ బాండుసుతు లెట్టు - ఖ. ఝ. వీ. ళ. ష స.

-: కృష్ణుండు ఘటోత్కచుండు పడఁ దాను సంతసించుటకు నిమిత్తం బర్జునుతోఁ జెప్పుట :-

సం. 7–165–11

289. వ. అనుటయు నయ్యచ్యుతుం డతని కిట్లను నింద్రుండు గుండలంబులు [1]కొను చుండి కర్ణుని కిచ్చినశక్తి యతనికడ నున్నంతకాలంబును నిన్ను బ్రదికించుట దుష్కరం బని తలంచుచుండుదు నేఁడు హిడింబానందను మీఁద నది వోయినం బ్రమోదంబు నొందితి నాసూతనందనుం డదిసేత నుండె[2]నేనిఁ జక్రగాండీవధరులమై మన మిరువురముం గవిసితి మేనియు [3]జయించు నతండు దేవసన్నిభుండు దివిజపతి వేఁడినఁ గవచకుండలంబులు [4]వికృత్తం బులు సేసి యిచ్చుట వైకర్తనుం డనం బరగె నీకై మితంద్రి యిట్లు సేయఁ డయ్యె నేని వాని కెదు రెవ్వరు కవచకుండలవిహీనుం డై మానవ సామాన్యంబు నొందుటను శక్రదత్తసాధనంబు లేమిం జేసియు నింక నీకు గెలువ వచ్చు నిట్ల యేకలవ్యశిశుపాలజరాసంధాదుల నీక కానొక్కొక్క తెఱంగునం [5]బిలుకుమార్చితి నిత్తఱి వార లున్నఁ గౌరవపతి వారలం దెచ్చుకొను నమ్మువ్వురుఁ గూడిన నెవ్వరికి నోర్వరాకుండు ఘటోత్క చుండును గిమ్మీరబకహిడింబులతోడివాఁడ ధర్మద్వేషంబును రోషంబును గలిమిం జేసి యొక్కప్పు డొప్పమి వచ్చుం గావున నద్దానవులయట్ల వీని పొలిసిపోకయు నాకభిమతంబు వీఁడు రావణు[6]నట్టివాఁ డగుట నిపుడు సావకుండెనేనిఁ బదంపడి నాకుం జంపవలయు నిది సంతోషకాలంబు గాని శోకసమయంబు గాదు మనమొనలు గలంగెఁ గురుబలంబు వైకొనియెడు నీవుఁ దెలిసి యుత్సాహంబు వాటింపు మనియె నని చెప్పిన విని ధృత రాష్ట్రుండు సంజయుదిక్కు మొగం బై.

---

289. 1. గొనునప్పుడు – వీ. 2. నేని చక్ర – ఔ. ఖ. జ. ణ. ద. న. ప. బ. ఇట్లు కొన్ని తాళపత్ర ప్రతులలో 'ఏని' శబ్దము కళగా కన్పించుచున్నది. 3. గెలుచు – కొన్ని ప్రతులు. 4. వికర్తనంబులు – కీ. వీ 5. దీర్చితి – ఆ. ఈ. ఐ. ఔ. య. ల. కొన్ని ప్రతులు; గడతేర్చిరి – ద. ప; నిర్జించితి – ర. 6. నంతవా డగుట నిప్పుడు తెరలకుండెనేని – బ.

240. చ. [1]ఒకనివి జంపి యిట్లు సనునుజ్జ్వలశ క్తి నెఱింగి కర్ణుఁ డే
టికి నరుమీఁద దాని నిగిడింపక యిన్నిదినంబు లప్రయో
జకముగఁ జేసెఁ గయ్యము భుజాబలశాలి నరుండు వడ్డఁ బో
రికి మఱి యుత్సహింపఁ గలరే పెఱవారలు సూతనందనా.

241. క. పిలిచికొని యైనఁ బార్థుం
బొలియింపఁడ శక్తి నతఁడు పోరికి నెవ్వా
రలు రమ్మన్నను [1]వ్రత మయి
తలకొని చనుఁ గర్ణుఁ డేల [2]తప్పంజేసెన్.

242. వ. అని వెండియు.

243. తే. నాతనూజులు దుర్బుద్ధు లీతెఱంగు
నీవుఁ దలఁపవ యూశక్తి నీరజాతుఁ
డొడిచికొనియెనె [1]మొఱకుచే నున్నతియ్య
పండు వెస నాఁచికొనిన నేర్పరియుఁ బోలె.

244. వ. అనిన నమ్మహీపతికి సంజయుం డిట్లనియె.

245. తే. రాత్రు లీపని కర్ణుతో రాజు ననుజ
సమితియును నేనుఁ దగఁ జెప్పుదుము నరేంద్ర
యతఁడు లెస్సగ విని యెల్లి యక్కఱిటి
సచ్చుఁ బటుశక్తి నని భాస యిచ్చు మాకు.

246. వ. ఏము వెండియు నాకర్ణునితో ని ట్లందుము విచ్చుండు సచ్చినం దక్కటి
పాండవులం [1]దొక్కనిఁ బద్మనాభుండు పట్టంబు గట్టుం గావున ననర్థ
మూలం బగు నమ్మాధవుండు దెగిన జగతీరాజ్యంబు మనకు దక్కు నింద్ర
దత్తం బయినశక్తి నతని సమయించుట గార్యంబు.

---

240. 1. ఒకరుని – ర. వ.

241. 1. శూరత దలగొని – య. 2. తప్పెం జెపుమా – కొన్ని ప్రతులు.

243. 1. శిఖువుచే నున్న – అ. బ. వ. స; మూఢుచేనున్న – ఈ. ద. ల. హ.

246. 1. దొక్కరుని – కొన్ని ప్రతులు.

247. క. అని చెప్పినయమ్మాటలు
విని యెల్లవిధముల గృష్ణవిజయులలో నొ
క్కనిఁ బొరివుచ్చెదఁ జూడుం
డనుచుఁ జనుఁ సూతసుతుఁ డహంకారముతోన్.

248. తే. వినుము వేగిన సంగ్రామమునకుఁ బోయి
నప్పు డక్కర్ణునకు మాకు నందఱకును
దోఁప బాబుద్ధి వెండియుఁ దోఁచి మగిడి
వచ్చి శిబిరంబు సొరఁగ దైవంబుకతన.

249. వ. దైవం [1]బన వేఱొకండు గలదె కృష్ణుండ యది యెట్లనిన నట్లర్జును
శోధించునప్పుడు సాత్యకి శౌరితో నాసూతసుతుం డీశక్తి యిన్ని దినంబులు
ధనంజయుమీఁదఁ బ్రయోగింపమికిఁ గారణం బేమి యని యడిగిన నతండు.

250. తే. వానివా రెల్ల నీపసివాని కెపుడుఁ
గఱపుదురు వాఁడుఁ బూన్కిమైఁ గడఁగి వచ్చు
బాఁకుదల నేను వారలందఱును మఱచు
నట్లు సేయుదు నరునకునై కుమార.

251. వ. అని పలికి ధృష్టద్యుమ్నాదులం బేర్కొని యాతనిం గలిపికొని సాత్యకి
నుద్దేశించి.

252. క. మీరును ప్రాణములు ద్రిలో
కీరాజ్యము నాదుబుద్ధికిం బార్థక్రియం
గూరిమికిం బాత్రంబులె
యీ రేయి గదా సుఖించి యే నిద్రింతున్.

253. వ. అని చెప్పె నట్లు గావున [1]మనకుఁ బశ్చాత్తాపంబు వలవ దనుటయు ధృత
రాష్ట్రుండు మీరు దైవోపహతుల రమ్మహాశక్తి ధృణీభూతుం డగుఘటో
త్కచునకుగా వ మ్మయ్యె నింక మీవా రెవ్వరు నెప్పరుసున బ్రతికెదరు
చేయునది లే దట మీఁదివృత్తాంతంబు నెప్పు మనవుడు నజ్జనపతికి సంజయుం
డి ట్లనియె.

---

249. 1. బు వేరొకండు లేడు – ఏ. ఐ. ఓ. ఓ. బ. య. ర. ల. కొన్ని ప్రతులు.

253. 1. మన మనంబునం బశ్చాత్తాపంబు – ల. వ.

254. తే. భీమనందనుచావునఁ బ్రేముడించి
ధర్మతనయుండు ఘాస్రాంబుధార [1]లడర
మేను డిల్లంబుగాఁ దేరిమీఁద వివశుఁ
డగుచుఁ జదికిలఁ బడుటయు నచ్యుతుండు.

255. వ. రయంబునం జని కరంబులం బొదివి యతని నాలోకించి.

256. క. ప్రకృతిజనునట్టు లిమ్మెయి
వికృతిం బొందంగఁ దగునె విను మిట్లయినం
జకితం బగు నీసైన్యము
సకలము లె మ్మ్మత్సహింపు సమరంబునకున్.

257. వ. నీవు వహించుగురు[1]భారంబు దలంపక యింతయలంత నొందిన జయంబు
నేకుఱునే యనిన నతండు గన్నీరు కరతలంబున నొత్తికొని మెత్తనిమాటల
ఘటోత్కచగుణంబులు గణుతించి కామ్యకవనంబునను గంధమాదన
యాత్రను దమకుఁ జేసినసాహాయ్యం బుగ్గడించె వాఁడు నాకు భక్తుం
డేనును సహాదేవుకంచెను వానికిం గూర్తు నట్టిపట్టి లే కున్న నాకు
శోకంబు గాకుండునే యని తత్ప్రతివీరునిదెసకు నెలసిన యంతరంగంబు
రోషాక్రాంతం బగుటయు నిక్కుమారు నిట్లు సేసిన యీదుర్జాతుండ
కాఁడె మున్ను నభిమన్యువిల్లు నటికి చిక్కువఱచి యశ్వాలునిం బలు[2]వుర
చేతఁ జంపించె నప్పుడు దవ్వుల నున్నసైంధవుని సవ్యసాచి సమయించె నది
దానికి మాఱుగా దిరెండుక్రూరకర్మంబులకుఁ గర్ణునిఁ గడికండలు సేయక
శాంతిం బొంద నేర్తునే యని బిగువుచెలుంగునం బలికి దిగ్గన లేచి
[3]యద్రోహికి నిన్నయు నేఁడును దోడ్పడినద్రోణుం దెగటార్పవలయు
నప్పనికిఁ జావని [4]వోవునే సూతసూనుం డున్నెడకుం బోయెద నని శంఖం
బొత్తి చాపంబు పుచ్చికొని రథంబు నడప సూతు నియమించి చనుచుండె
నప్పు డచ్యుతుండు దమ తేరిపైకి వచ్చి విచ్చు నీఱించి.

---

254. 1. లొలుక - ఐ. ఓ. క.

257. 1. భారకార్యంబు - హ. 2. వురం బనిచి (బంచి) చంపించె - ఆ. ఓ. క. ఘ. ఢ. ణ. య. ర. ల. వ. హ. 3. ద్రోహునకు - శ. ష. పెక్కు ప్రతులు. 4. యోపునే - ఊ. జ. బ.

258. క. తనచేతన సూతసుతుం
దునుముదుఁ గా కనుచు నలుకతోడ రయమునం
జనియెడు ధర్మసుతుం డీ
తని నూరక చూచుచునికి దగునే [1]మనకున్.

259. ఆ. అని రథంబు వెలుచఁ జన నిచ్చె నట్లు క్రో
ధాంధవృత్తి నరుగునవ్విభునకు
సమ్ముఖంబు గాఁగ సత్యవతీసుతు
డరుగుదెంచి కరుణ నాదరించి.

260. వ. అతండు ప్రణతుం డైన దీవించి యి ట్లనియె.

261. సీ. అనిమిషనాథుఁ డిచ్చినశక్తి యర్జును సమయింపఁ గర్ణుండు సంగ్రహించె
నది యున్న దాన నయ్యాపద వాటిల్లె నేని నయ్యలఁత సహింప వశమె
యీఘటోత్కచునకు నింతియ కాల మై యానెపంబునఁ దెగటాఱఁ జూవె
యిట్లు మే లిది దైవ మిచ్చినదురితనిస్తారంబు [1]నీకింత దలఁచి నీవు

ఆ. సంభ్రమంబు దక్కి సైన్యంబు దోడ్పడ
మనుజపతులఁ దమ్ములను సుహృజ్జి
నములఁ గూర్చికొని రణంబు సేయుము కురు
ప్రవతితోడ నీదుబలము [2]మెఱయ.

262. క. కలఁక యుడిపి చిత్తము ని
ర్మలధర్మోదాత్తముగ నమర్చి నెగడు మె
వ్వలనఁ గలుగు ధర్మం బ
వ్వలనికి [1]జయమంగళము లవశ్యముఁ గలుగున్.

---

258. 1. నీకున్ – మ.

259. 1. సరవి నెదురు గాగ – వ.

261. 1. వాక్కింత దలచి – వ; మీ కింత దలచి – ల. స; మీ దింత దలచి – స. 2. వెలయ – కొన్ని ప్రతులు.

262. 1. జయ మగ్గలం బవశ్యము – న.

263. వ. అని హితోపదేశంబు సేసి.

264. క. విను మేనగుదివసంబున
నినుఁ బొందు [1]ననూనమేదినీరాజ్యశ్రీ
యనుమాన మేమియును లే
దని గ్రక్కున నమ్మునీంద్రుఁ డరిగె నరేంద్రా.

265. వ. ఇటమ్మహాముని సనుటయు సావధానుం డై పాండవాగ్రజుండు ధృష్టద్యుమ్నుం గనుంగొని గురునిపురోభాగంబునఁ గౌరవసేన భీమసేనుండు దాఁకి తెరల్చుచున్న వాఁడు నీ వక్కుంభసంభవుసంరంభంబు మాన్పుము తద్వినాశం బాచరించుట కయి యనలంబున జనియించినవాఁడవు శిఖండి ప్రముఖపాంచాలకుమారులం గొని యరవాయి గొనక యడరు మని పలికి కెలంకుల నున్న నకులసహదేవద్రుపదవిరాటద్రౌపదేయు లై నేయకేకయుల నాలోకించి మీరును ఫల్గునపురస్సరంబుగా ద్రోణవధంబునకుం గడంగుఁడనుటయు.

266. క. వారలు దమతమబలములుఁ
దారును గవియుటయు నత్యుదగ్రత గురుఁ డ
వ్వీరానీకము మార్కొని
పోరికిఁ దనసై న్యసమితిఁ బురికొల్పి తగన్.

267. వ. బరవసంబు వాటించెఁ గురువిభుండును గొల్తల సేసె నప్పు డిరుదెఱంగుల నాహినులును దగ యెత్తి తూలంజొచ్చె నీసైనికులు డప్పియు నిదురయుం గదిరి మేను లలయం గొందలంపడి రెల్ల వారికి నాత్రియామ సహస్రయామ యయి తోఁచె నట్లైనను నిజధర్మంబు ప్రతిపా[1]లింప నడరి వెనంగుచుండిరి నిద్రాపరవశత్వంబున దివియలవారును హీనప్రయత్నులై నం దమంబు గవియం దొడంగె నట్టియెడం [2]గునికి కునికి యాయుధంబులు వడ [3]విడుచు

---

264. 1. ను సకలమేదినీ - బ.

267. 1. లించు వెనంకువం బెనంగుచుండిరి - వ. శ. స. హ. కొన్ని ప్రతులు.
2. గూరికి యాయుధంబులు - వెక్కు ప్రతులు. 3. వైచువారును - ఔ. గ. ప.

వారును వాహనంబులు వోయినట్ల పోవం 4దెరలువారును 5జొక్కునం
దమవారిం చాము యెదిరి పొడుచువారును మఱియు ననేకప్రకారంబు
లగువికలసంచారంబుల గాసి యగువారును నగుటయుం గని గాండీవి
యిరువాఁగు నుద్దేశించి యెలుంగెత్తి.

268. క. అడరెడునిద్రా[1]భరమునఁ
గడు డస్సితి రెల్లవారుఁ గలనను జాడ్యం
బెడలఁగ జొక్కుమడుఁపుఁ డి
ప్పుడ చంద్రుఁడు వొడుచు వెండి పోరుట యెప్పున్.

269. వ. అనిన విని మనవారలందఱు నట్ల మే లని కర్ణదుశ్శాసనుల యనుమతి
వడసి విశ్రమించిరి పాండవసైన్యంబును విశ్రామంబు నొందె గగనంబున
దేవగణంబు ధనంజయు ధర్మజ్ఞత్వంబు ప్రస్తుతించె నయ్యవసరంబున.

270. ఆ. కరుణ గలవు మమ్ము గారవంబున సుఖా
న్వితులఁ జేసి తనఘ నీకు సురలు
వరము లెపుడు నిచ్చువారు గావుత మనో
రథముఁ బొందు మమరరాజతనయ.

271. క. అని యక్కొఱవసైన్యము
జనములు సంప్రీతి సవ్యసాచికిఁ బలుదీ
వన లిచ్చుచు నాతనిఁ గీ
ర్తన సేయుచు నిద్ర వొందె ధరణీనాథా.

272. వ. ఆసమయంబున నుభయబలంబులయందును.

273. క. తరుణులకుచములపై రతి
పరవశు లై యొఱగుపతులపగిది సమరసం

---

4. నిదుర పోవువారును – ఆ. ఉ. శ. ష. కొన్ని ప్రతులు. 5. రోలుచు – ఉ. ర; రొప్పుచు – క. ర; రొచ్చుచు – అ. ఆ. ఇ. ల. కొన్ని ప్రతులు. శ. ర. లో యిట్టి ధాతువు కనబడలేదు.

268. 1. వశమున – ఊ. ఏ. ఓ. క. య. ల. హ; వేశము – ఇ. ఈ. ఉ. ర. డ. ర. వ.

భరితశ్రమమున నిద్రిం
చిరి కరికుంభములఁ [1]జేఁది చెన్నుగ జోదుల్ .

274. క. తురగంబులపై నాళ్వికు
లరదంబులమీఁద రథికు లప్పుడు నిద్రం
బొరసిరి [1]గొందఱు భూస్థలి
నిరవుగ సుఖనిద్ర సేసి రి ట్లున్నంతన్ .

275. సీ. నలువ చెందొవలఁ బోకులకు [1]నన్నువ వెట్టఁ గోరి కావించినగుళిక యనఁగ
నఖిలద్విజశ్రేష్ఠ మగుచకోరచయంబు తపము[2]సముల్లసత్ఫల మనంగఁ
జిగురుజొంపము మనుజిగి [3]యొప్ప నుదయాద్రిఁ బొలుపారు
నవకల్పభూజ మనఁగఁ
బూర్వపయోరాశి పొంతఁ గెంజాయచె న్నొదవిన పవడంపుఁ [4]బొద
యనంగ

తే. నరుణరుచిఁ దనమండల మతిశయిల్లఁ
బొడిచి దివిఁ బ్రాఁకి దీధితు లడరఁ జేసి
యంతకంతకు నెక్కుచు సంతమసముఁ
[5]గాలుకొన నీక చంద్రుఁడు గ్రాలె నధిప.

276. వ. ఇట్లు ప్రౌఢుం డై కామినీగండపాండుచ్ఛవిం దొట్టి కుముదంబులకు జగ
న్నేత్రంబులకు నానందం బాపాదించుచుఁ జంద్రుఁడు మహేంద్రప్రముఖ
దిఙ్ముఖంబు లలంకరింపఁ గౌరవబాండవబలంబులు మేలుకని యాలంబునకుఁ
దొడఁగె నప్పుడు కురురాజు గురునికడకుం జని యతనియస్త్రవీర్య

---

273. 1. మీద - కొన్ని ప్రతులు.

274. 1. భటులును - హ.

275. 1. వన్నియ - ఇ. గ. స. హ; వన్నువ - పెక్కు ప్రతులు. అర్థము విచార్యము. 2. సంపుల్లసత్ఫల - న. 3. యొప్పు, సొంపు - అని పాఠములు. 4. బోడ యనగ - ఊ. ఐ. ఔ. ద. స. 5. గడలు కొనసీక చంద్రుడు పొడిచె నధిప - కొన్ని ప్రతులు.

శౌర్యంబు [1]లగ్గించి యిట్టివాఁడవు నీకు సరిగానివారిం జాండవులఁ బెద్ద
సేసికొని శిష్యత్వంబు వాటించి పోటునకుం జొరక తిరుగుట నాభాగ్యంబు
చందంబు గాక నే నేమి సేయవచ్చు ననవుడు నతండు గనలి యర్జునుండు
శిష్యుం డని మన్నించియ కాదె ఖాండవం జాఖండలుండు గోలుపోయె
ఘోషయాత్రఁ జిత్రసేనాదిగంధర్వులు నిన్ను [2]విడిచి వలియం జాఁతిరి
నివాతకవచకాలకేయాదులు వొలిసి [3]రిది యేల వలవనిదురు కు లనుటయు
నమ్మనుజపతి గోపించి సంరంభంబుగా నక్కుంభసంభవుతో నీవు సవ్యసాచిఁ
జాలవేనిం జాలవ కాక నిలువుము కొంతసై న్యంబు గొని నీయోపినవారి
తోడం బెనంగు మేనును దుశ్శాసనశకునికర్ణులు నాకవ్వడిం గూల్చెద
మనిన నవ్వి యవ్వీరుం డట్ల చేయుం డిది గర్జం బత్తెఱంగునన గెలుతురు
గాని పొం డని పలికి వెండియు.

277. క. కుడిచితి కట్టితి [1]వెట్టితి
పుడమి సమస్తంబు [2]నఖిలభోగంబుల నె
క్కుడుపేర్మి ననుభవించితి
తొడరుము వెఱ పుడిగి పార్థుతోడఁ గుమారా.

278. వ. అని యప్పాంచాలబలంబు[1]దిక్కు [2]పేరుక్కున నడచెఁ గౌరవపతి
యును జాండవులవలనికి నురవడించె నిట్లు [3]వేకువజామున సంగ్రామంబు
సెల్లఁ బదంపడి తూ ర్పెట్టి నగుచు వచ్చె నప్పు డచ్యుతుం డర్జును నాలోకించి
[4]రెండు[5]మైల గండు మిగిలి వచ్చి [6]పోరెడు నిమ్మాఁకల నన్నిఁటిని డాపట
నిడి తఱుమవలయు నని యతం డొడంబడ నమ్మెయి నరదంబు [7]నడపె
భీముండును [8]బరవసంపుమాటల భీభత్సునిం బురికొలిపె నివ్విధంబున గడం
గినగాండీవిం బొదివి దుర్యోధనదుశ్శాసనశకునికర్ణులు పె ల్లేసిన నయ్యోధ
వరుం డందఱ కన్నిరూపు లై యేట్లాడ నిరువాఁగును బెరసి [9]తలలు వట్టి
కొని పోట్లాడెఁ దదనంతరంబ.

---

276. 1. లుగ్గడించి – కొన్ని ప్రతులు. 2. విడిచి విరియంజారిరి, విడిచి వినువీధి జీవంబుతో పారిరి – అని పాఠములు. 3. రివి యెల్లను వలవని – కొన్ని ప్రతులు.

277. 1. పెరిగితి – హ. 2. సకల – వీ. శ. ష; నిఖల – ఒ. గ. బ. హ.

278. 1. దెసకుం – ఒ. 2. బేరుక్కున నడపె – శ. ష. 3. వేగుజామున – కొన్ని ప్రతులు. 4. ద్రోణుప్రాపున గండుమిగిలి – జ. ట. వ. 5. మెయిల – పెక్కు ప్రతులు. 6. పోరెద రిమ్మాకల – ఊ. ఏ. ఔ. ఝ. 7. వరపి – కొన్ని ప్రతులు. 8. బవరంపు మాటల–పెక్కు ప్రతులు; బీరంపు–ద. వ. 9. యని తలం దలకొని–వీ. స.

279. క. మొనలో నిలువక యుత్తర
మునకై చని యేకతంబు మొనసినగురునిం
గని పాండసైన్యము పులిఁ
గనిన[1]హరిణకులమునట్లు కంపము నొందెన్.

280. వ. ఇత్తెఱంగున [1]నెఱి గలిగి యద్దెసవారిం బిలిచిన నాసైనికు లచ్చెరువడు వారును గోపించువారును గడంకలు [2]దెచ్చుకొనువారును నివ్వెఱఁ గందు వారును నయి రందు విరాటద్రుపదులును ద్రుపదు [3]మనుమలలోన మువ్వు రును గేకయపతులును సబలంబుగా బలువిడిం గవిసి యక్కుంభసంభవుం జుట్టుముట్టిన నతండు.

281. మ. ప్రజ నెల్లం దునుమాడి యుగ్రముఖుఁ డై పాంచాలపౌత్రత్రయం
బు జముం జేరఁగఁ బుచ్చి కేకయుల కేపుం జేవయుం జూపి యం
బుజముల్ గోసిసకై వడిం దలలు సంఫుల్లాస్యభల్లంబు ల
క్కజ మైయుండ నిగిడ్చి త్రుంచెఁ బటుదోర్గర్వం బఖర్వంబుగన్.

282. వ. వెండియు.

-: విరాటద్రుపదులు ద్రోణునిచేతఁ జచ్చుట :-

సం. 7-161-34

283. శా. చంచద్బాణపరంపరాప్రహతులన్ సైన్యంబుఁ గ్రూరోద్ధతిం
జించెం జించిన నింక నెన్నఁటికి నిస్సీ భూరిశావాబలం
బంచుం గూడి కడంగి నొంపఁ గుపితుం డై మత్స్యభూవల్లభుం
శాంచాలక్షితినాథునిం దునిమె దర్పస్ఫూర్తి శోభిల్లఁగన్.

---

279. 1. హరిణచయము - పెక్కు ప్రతులు.

280. 1. నరిగి, యేగి, దరిమి, యెడగలిగి - అని పాఠములు. 2. దేర్చుకొను వారును - ఆ. ఉ. ఠ. వ. 3. కొడుకులలోన - శ. ష. స. పెక్కు ప్రతులు. ఇచ్చట మూలమునందు పౌత్రులనియే కలదు 'తథాచరం తంసంగ్రామే భృశంసమరదుర్జయమ్, ద్రుపదస్యతతః పౌత్రాస్త్రయ ఏవ విశాంపతే' చిత్రశాలాప్రతి ద్రోణ - 186 - 32.

284. వ. ఇవ్విధంబున విరాటద్రుపదులు వడినం జూచి ధృష్టద్యుమ్నుండు ద్రోణుం జంప నయితినేనిం గులా[1]చారధర్మంబులకుఁ దప్పినవాఁడ నగుదు నని పలు వ్రుచిన బాస యిచ్చి పాంచాలసేనాసమన్వితుం డై యతనిపయిం గవిసినం గురుపతి గర్ణాదులుం దానును నడ్డపడి వెనంగెఁ బెనంగినం దవులంబడిన యాద్రుపదనందనుం గనుంగొని యనిలతనయుం డదల్చి నన్నుఁ జూడు మనుచు నడరిన నప్పార్షతుండును గూడికొనిన నక్కొరవేళ్వరుండును బరవసంబు సేయుటయు నుభయబలంబులుం బురికొని తలపడిన సంకుల సమరం బయ్యె నంత.

285. క. విరియించి [1]తామరలలో
నరు[2]ణాంశులు సొచ్చి సుభగ మగు సౌందర్య
స్ఫురణము నొందఁగఁ దోఁచెం
దరణి యుదయశిఖరిమీఁద ధరణీనాథా.

286. వ. అప్పు[1]డు రెండుదెఱంగులజనంబులుం గాలోచితకృత్యంబులు సలిపి క్రమ్మఱఁ గయ్యంబు సేయం దొడంగిరి ప్రొద్దెక్కిన నెండతాఁకును రేయింటియలజడియు నప్పటియాఁకలియు నొడళ్లు డిల్లపడం జేసినను మొగంబులు వెడంగు పఱపినను బొలివోనిపోరుపంబుల నయ్యురువాఁగునుం గడంగి కలయఁ బెరసి వెనంగు నారభసంబునం [2]బెల్లెసఁగుధూళికతంబునం బోయినరాత్రి మగుడ వచ్చె ననుబుద్ధి యెల్లవారికిం బుట్టె నట్టియెడ ద్రోణధనంజయులు మిసిమింతులు గాక సేనలం జీకాకుపడ నీక పొదివి పోరించిరి బెట్టిదంబు లగు వివిధాస్త్రశస్త్రపాతంబులం గరితురగపదాతివ్రాతంబుల శరీరంబులం దొరం గురుధిరం బారేణువు నడంచిన కొలఁది నిలువక బహులప్రవాహంబుల నుత్పాదించె నార్పులు బొబ్బలుం [3]బోట్లనొఱలు చప్పుళ్లును జిందంబుల మ్రోఁతయు బెరసి పరగి నలుదిక్కులుం బిక్కటిల్లె నాసమయంబున.

---

284. 1. చారంబునకుం దప్పిన – కొన్ని ప్రతులు.

285. 1. తామరలతో – వా (1965) ఊ. మ. య. వ. 2. ణచ్ఛవి బొచ్చి – బ. వ.

286. 1. డిరుదెరంగుల – ఊ. ఏ. 2. బెల్లెగయు, బిట్టెగయు – అని పాఠములు.
3. భేరీధ్వనులును – గ. జ.

287. తే. పతియు యువరాజుఁ గవలను భార్థు గురుఁడు
భీముఁ గర్ణుండుఁ దాఁకి రుద్ధామలీల
వారి రథబహుగతులు దుర్వారవిళిఖ
[1]విసరణంబులు నద్భుతవిధము లయ్యె.

288. క. నకులుఁడు నృపతి[1]యు నొక్కం
డొకనిం జుట్టుకొని వచ్చు[2]నొప్పును బలుపుం
[3]బ్రకటీకృత శౌర్యమ్ములను
సకలజనముఁ బ్రస్తుతించె జగతీనాథా.

289. క. విను సహదేవుఁడు దుశ్శాసనసూతునిఁ
దనుమ నతఁడు సారథికృత్యం
బును జలుపుచు నేయుచుఁ [1]గవి
సిన నాతఁడు నొంపఁ బఱచెఁ జెడి తురగంబుల్.

290. ఉ. భీముఁడుఁ గర్ణుఁడుం గదిసి భీమ[1]సముద్ధతి నేటు లాడి రు
ద్ధామగదాని[2]పాతనవిధంబులు నప్పుడు గల్గె నయ్యెడ
భీమునివాజులఁ రయము వెంపునఁ గర్ణుఁడు గూల్చె మార్గణ
స్తోమమునం గురుప్రతతి చూడ్కులకుం బ్రమదం బొనర్పుచున్.

-: ద్రోణార్జునుల ద్వంద్వయుద్ధము :-

సం. 7_163_20

291. వ. పవననందనుండు నకులస్యందనం బెక్కి గురుండును గిరీటియు వివిధ[1]బాణా
సారంబుల నంబరంబు గప్పుచు సమరవిహారంబు సలిపి రట్టియెడ.

---

287. 1. విస్ఫులింగంబు లద్భుత - గ. ట. బ. వ; విస్తరంబులు నద్భుత - వ.

288. 1. యును నొకళ్ళొకళ్ళ జుట్టికొని - వెక్కు ప్రతులు. 2. నొరపును - ఔ.
3. బ్రకటిత శౌర్యము గనుగొని - ట. స.

289. 1. నిలిచిన, అలసిన - అని పాఠములు.

290. 1. బలంబులు - ఔ. వ. 2. పాతముల దల్పులుఁ జప్పుడుఁ గల్గె - స.

291. 1. బాణ ప్రసారంబుల, బాణ ప్రహరణంబుల - అని పాఠములు.

292. క. గురుఁ డేయ నరుఁడు ద్రుంపఁగ
నరుఁ డేయఁగ గురుఁడు ద్రుంప నానావిశిఖ
స్ఫురణ[1]పరిహారణముల క
చ్చెరు వందుచు నుండి రుభయసేనలజనముల్.

293. చ. దొరకొని దివ్యబాణములు ద్రోణుఁడు బల్విడి నైంద్ర మాదిగా
నరుపయి నేయ నాతఁడు మనంబునఁ గొంకక తత్తదస్త్రము
ల్వారవున నేసి [1]డసి [2]యఫలీకరణం బొనరించి వేర్చుఁ ద
ద్వరశరజాలముఁ గురునివారిత మై [3]యడఁగుం బొరిందొరిన్.

294. వ. ఇట్లు సదృశంబు లగుశస్త్రబలబాహువీర్యశౌర్యంబు లసదృశంబుగాఁ బోరు
వగ్గురుశిష్యుల నుపలక్షించి సురఖచరవిద్యాధరులు దమలోన.

295. క. హరుఁడు వినోదా[1]ర్థముగా
నిరుమే నయి రణ మొనర్చె నింతియ కా కి
స్ఫురుసున నక్కజ మగుసం
గర మొనరింపంగ [2]నొరులఁ గంటిమె యెందున్.

296. వ. అనుచుండి రప్పుడు.

297. మ. క్షితియుం బర్వతకోటియున్ వడఁకె నగ్నిచ్ఛాయ లయ్యెన్ దిశ
ల్చతురంభోనిధులుం గలంగె భయలోలం బయ్యె దేవవ్రజం
బతిసంక్షోభము నొందె నొక్క మొగి సైన్యద్వంద్వముఁ ద్రోణుఁ డు
ద్ధతి బ్రహ్మాస్త్రము మౌర్వితో నియతమంత్రస్ఫూర్తి సంధించినన్.

298. వ. ఇట్లు [1]సువిహితసంధానుం డై యతం డమ్మహాస్త్రంబుఁ బ్రయోగించిన.

---

292. 1. కరణ పరిణతి కచ్చెరువు – ఖ. చ. ఝ. వ. శ. ష.

293. 1. యగ్గలిక వీరరణంబొ – ఆ. గ; యగ్గలిక వేచి రణం బొ – ఓ. ఏ. ఝ.
2. యతివిస్ఫురణం బొన – ఆ. ఖ. చ. వ. శి. యడరంగ బోరిలోన్ – ఓ. ట. బ. వ.

295. 1. ర్థంబుగ – వ. కొన్ని ప్రతులు. 2. నరుల గంటిమె – వ.

298. 1. నియతసంధానుం డై – స; సన్నిహిత – ర. ల.

299. తే. అంతరంగంబునం దొక యింతయేని
[1]యలుకు లేక తనర్చి బ్రహ్మాస్త్రమునన
వేడుకకు [2]మరలించినవిధము దోఁప
నద్భుతంబుగ వారించె నర్జునుండు.

300. వ. ఇత్తెఱంగున గెలు[1]పోటమియు లేక యయ్యిరువురుఁ బోరుటయు నత్తటిం గెరలిన సందడికయ్యంబుకతంబున మాని యగ్గురుపార్థులు పాంచాలకౌరవ బలంబులపై దటీమి రాసంకులసమరంబున దుశ్శాసనుండు ధృష్టద్యుమ్నుం డాఁకి యోర్వలేక తొలంగె నతండు ద్రోణుమీఁదం గవిసినఁ గవలును దోడ్పడం గృతవర్మ యడ్డపడి పెనంగె సుయోధనుండును సాత్యకియుఁ దారొక్కని తమకైశవక్రీడలు [2]దలంచి యుగ్గడించి రాజధర్మం బిట్టిద కాక యని తలంచి పోరంజొచ్చి రట్టియెడ నాశినివరుండు భూవరువిల్లు ద్రుంచి మేను [3]నొంచిన నోహటించి యోసరించి డప్పి దీర్చికొని మగుడ నమ్మాధవానుజుం దలపడి యెప్పటియట్ల [4]పెనంగం జొచ్చినం జూచి రాధేయుఁ డయ్యోధవరుదెసకు నడరినం గని వడముడి యతని మార్కొని తూపులు నిగిడించిన నవి నిలువరించి నవ్వుచు నాతం డవ్వీరు సారథి సొగయను శరాసనంబు దునియ లై [5]తొరఁగను జేసిన నాబల్లిదుండు బలుగద ద్రిప్పి విట్టు వై చిన సూతుండును రథంబును బొడి యైననుం దెరలక సూతసుతుండు శరవ్రాతంబు [6]నిగిడించె నపు డనేకచతురంగంబు లెడసొచ్చె ధర్మశనయుండు మాత్స్యాదిబలంబులం బురికొల్పుకొని కుంభసంభవుదిక్కున కురవడించె నంత మధ్యాహ్నం బగుచు వచ్చె నాసమయంబున నకులసహదేవ సమీరనందను లర్జును నుద్దేశించి యెలుంగెత్తి.

301. తే. కోలుమసఁగి గురుండు పాంచాలసేన
నేలకును గోలకును దెచ్చె నీవు గడఁగి

---

299. 1. నలుక లేక - కొన్ని ప్రతులు. 2. విస్మరించిన - కొన్ని ప్రతులు; విక్రమించిన - క.

300. 1. పోటములు - ఔ. ఖ. గ. వీ. శ. ష. 2. పలికి - కొన్ని ప్రతులు. 3. నొప్పించిన - ఆ. జ. త. బ. 4. కలంగం జొచ్చి - వా; పెనంగం జొచ్చి - ఖ. గ. చ. ఝు. వ. వీ. శ. ష. 5. తొరుగను - కొన్ని ప్రతులు. 6. పరగించె - కొన్ని ప్రతులు.

కౌరవులఁ గాయవఱపు మేకతమ యైన
నతనిఁ బరిమార్చుఁ [1]బై కొని యబ్బలంబు.

302. వ. అనుచు నయ్యాచార్యుపైఁ గవిసి రిట్లు వెక్కుబలంబులు గ్రమ్మినఁ బటు ప్రదరజాలంబులు వఱపి పొడిసేయు నమ్మహాత్ము నాలోకించి ధర్మతనయ భీమసేనమాద్రీతనయులు గూడికొని తమలోన.

303. మ. కరులం [1]గూల్చుచుఁ దేరులఁ నఱకుచుఁ గర్జిల్లి ఘోటమ్ములఁ
సరులఁ నెత్తుటఁ దేల్చుచుఁ దొరల నానారూపఖండంబు లై
తొరఁగం జేయుచుఁ గుంభజుండు విలసద్ధోర్దండచండాకృతిం
[2]దెరలం బైఁ జనుదెంచు నేపు మనలం దీర్పంగ నోపుం దుదిన్.

304. వ. ఎవ్వరికిని నిలువరింప నలవి గాదు నరుండును ధర్మపరుఁ డై యూరకున్న వాఁడు దెగువకుఁ జొరం డనుచుఁ దలంకిరి వారి తెఱంగు గనుంగొని కమలనాభుండు దమతేరు వారలకడకుం గొనిపోయి కిరీటితో ని ట్లనియె.

305. చ. అనిమొన దేవదానవులకైనను గెల్వ నశక్య మిమ్మహా
త్ముని నొకమందు నెవ్వేద [1]సుతుఁ హతుఁ డయ్యె ననంగ విన్నయం
తన యితఁ డాయుధంబు దిగఁ ద్రావి యచేష్టతఁ బొందు నప్పు డీ
తనిఁ బరిమార్ప వచ్చు నిది తప్ప నుపాయము గల్గ [2]దెమ్మెయిన్.

306. వ. కావున నశ్వత్థామ సచ్చె నని యొక్కరుం డతనికిఁ జెప్పుటయ కర్జం బనిన విని యచ్చటియందఱు నిదియ మే లని ధర్జునుండు చాని కొడంబడక యుండెఁ గాండవాగ్రజుండు విషాదంబుతో విచారించెఁ దదనంతరంబు.

307. క. భీమునిచే నని నశ్వ
త్థామ యనం బరగుభద్రదంతి వడిన ను

---

301. 1. బై కొని – వెక్కు ప్రతులు; జేకొని – వా.

303. 1. గూర్చి రథంబులన్ – ర. 2. ద్ధోర్ధర్వచండాకృతిన్ – బ. వ. 3. తిర మై వే జను దెంచునేపు – బ. వ.

305. 1. సుతుండు మృతుండ (హతుండ) యనంగ విన్న – శ. వ. స. 2. దేమియున్ – కొన్ని ప్రతులు.

ద్దామగతి [1]నన్నెవమ్మొగ
నామాఱుతపుత్రుఁ డేఁగి యగ్గురుతోడన్.

808. వ. అశ్వత్థామ సచ్చె నని చెప్పుటయుఁ జిత్తంబు జల్లని చెదర బెదరియు నతండు దనకొడుకు నస్త్ర[1]వీర్యాదిగుణంబులు గణుతించి యప్పలుకులు పెడచెవులం బెట్టి కలంక లేక ధృష్టద్యుమ్నుఁ వైఁ గవిసి పెల్లేసి యతని కడ్డ పడిన పాంచాలరథికుల నిరువదివేవుర వధియించి మాత్స్యబలంబున కుఱికి యేనూఱురథంబులఁ బదివేలుమాతంగంబుల నన్నియతురంగంబులం బొరి గొని తేజరిల్లి రాజులగముల[2]కు నాదిగొనునప్పుడు విశ్వామిత్ర జమదగ్ని భరద్వాజగౌతమ కశ్యపవసిష్ఠాత్రిప్రభృతిమునివర[3]ప్రకరం బాతనిపాలి కేతెంచి భారద్వాజా నీవు బ్రాహ్మణుండవు [4]వేదవేదాంగవిదుండవు నీకు సంగ్రామంబు సేయ ధర్మం బగునే యింతకు మున్ను చేసితేనియుఁ జేసితి గాని కాలంబు పూర్ణం బయ్యెఁ గాన నింక సమరంబు నుడుగుట మేలు మామాటలు పట్టి యాయుధంబులు వెట్టి శాంతిఁ బొందు మని చెప్పి యంతర్ధానంబు సేసిన నవ్విప్రవరుండు వారలపలుకు [5]లూహించి భీమసేను వచనంబులం దలంచి యగ్రభాగంబునకు వచ్చియున్న ధృష్టద్యుమ్నుం గనుంగొని వికలచిత్తుండును శోకాయత్తుండును నగుచు నిజపుత్రుండు సచ్చుట బ్రదుకుట యజాతశత్రువలన నున్నరూపు దెలియువాఁ డై యతని నడిగె నయ్యవసరంబున వాసుదేవుం డవ్వసుమతీపతి కిట్లనియె.

809. తే. అడరి యీదివసము నప[1]రాహ్ణమునను
ద్రోణుఁ డని సేసిన శ్లోకం ద్రుంగిపోక
యుండ నేర్తురె యిక్కడి యోధు లెవ్వ
రైన [2]విను [3]నుతి గాదు సత్యమ్ము సుమ్ము.

---

807. 1. నదినెవమ్మొగ - వీ. శ. ష.

808. 1. విద్యాదిగుణంబులు - కొన్ని ప్రతులు. 2. కు గొదగొను నప్పుడు, కురుకు నప్పుడు - అని పాఠములు. 3. సకలామ్నాయవేదివి - ట. బ. వ. 4. లు హి తంబుగా దలంచి - ఇ.

809. 1. రాంశమున - స. కొన్ని ప్రతులు. 2. సన్నుతి కాదు - ఖ. శ. ష. 3. మిథ్య గాదు - అ. వీ; మృష గాదు - ర.

310. క. మము సీతని కొప్పింపక
సముచితముగఁ గాచికొను మసత్యవచనదో
షము లేదు ప్రాణరక్షణ
సమయంబున నతనికొడుకు సచ్చెన యనుమీ.

311. వ. అని [1]పలికె నట్టియెడ నయ్యుధిష్ఠిరుతో భీమసేనుం డే నప్పుడు కృష్ణుండు సెప్ప నశ్వత్థామవరు వధియించునుపాయంబు విని యదియ మనంబున నుండ మాళవేంద్రుం డగునింద్రవర్మవారణం బశ్వత్థామ యనుపేరిటిది నాచేతఁ జచ్చె నది నెపంబుగ నతనికి నశ్వత్థామ సచ్చె నని చెప్పితిఁ జెప్పిన నొక్కింత విచారించి యమ్మాటదెస ననాదరంబు సేసె నీకు విజయంబు గోరి హితం బుపదేశించు నీగోవిందునివాక్యం బుల్లంఘింపక నీవు నట్లు చెప్పుము నీవచనమ్ము నమ్ము నమ్మి యతండు గయ్యంబు సేయఁ జేయాడక చెడు నని యొత్తి చెప్పుటయు.

-: ధర్మజుఁడు ద్రోణునితో నశ్వత్థామ సచ్చె నని యేనుఁగు నెపంబునఁ జెప్పుట :-

సం. 7–164–105

312. క. మది నయ్యురువురమాటలుఁ
బదిలంబుగఁ బట్టికొనుటఁ బట్టియు నెట్లుం
దుది నది యట్టుల కాఁగల
యది యై యుండుటను దాని కతఁ డొడఁబడియెన్.

313. వ. ఇట్లు సమ్మతించి

314. క. అనృతభయము నాజి జయముఁ
గొనియెడు తమకంబు పెంపు గుదియింపఁగఁ బాం
డునరేంద్రునగ్రతనయుం
డనుమానము వాయఁ బెట్టి యస్త్రగురునితోన్.

315. తే. వలయుకొలఁది నెలుం గెత్తి వర్ణసమితి
యచ్చుపడఁగ నశ్వత్థామ సచ్చె ననియె

---

311. 1. పలికె – కొన్ని ప్రతులు.

నని పదంపడి యల్లన యతనిచెవికి
[1]వినఁగ రాకుండఁ గుంజర మనియె నధిప.

316. వ. ఇవ్విధంబునం బలుకుటయు.

317. క. నేలకు నల్లెఁడు పొడువునఁ
గ్రాలుచు మును మెఱయు గురునిరథ[1]చక్రము ల
క్కాలంబున సమరజయ
శ్రీలోపము దెలియ [2]నంటసిలఁ బడియె నృపా.

318. వ. అప్పుడు.

319. క. తనుఁ బాండుతనయులకు ద్రో
హునిఁగా నక్కుంభజన్మఁ డూహించుచు న
మ్మును లట్టు సెప్పి రటు గా
వునఁ గాకేమి యిది దగ వవుం బొమ్మనుచున్.

320. శా. ధృష్టద్యుమ్ననిఁ జూచుచుఁ రణసముద్రేకంబు బాహాబలా
వష్టంభంబును శౌర్యనిర్వహణగర్వస్ఫూర్తియుం దొంటియు
త్కృష్టత్వంబును దక్కఁ [1]బ్రుక్కవగ బుద్ధిం బీఁకువీఁ కాడఁగాఁ
జేష్టాహీనతఁ బొంది యగ్గురుఁడు సంక్షిప్తాంగుఁ డై యున్నెడన్.

321. వ. అతని[1]వధంబునకై పాంచాలవిభుని వేలిమిం బుట్టినవాఁ డగుట నప్పార్ష
తుండు దత్సమయజనితోత్సాహారోషవిశేషాయత్త చిత్తుం డగుచు నమ్మ
హీసురవరుమీఁదం గవిసి యేసిన ననికి నొల్లని[2]యుల్లంబును బరుని[3]యుల్లా
సంబు సహింపలేనితేజంబును బురికొనిన యతండు వోరం దొడంగిన
దివ్యాస్త్రంబులు ప్రతిభాసింపక యుండె వట్లయినను మనసుబలిమికలిమిం

---

315. 1. తెలియకుండ కుంజర మని పలికె నధిప - ర. కొన్ని ప్రతులు.

317. 1. సత్తమమ - కొన్ని ప్రతులు. 2. నంట నిలబడియె - కొన్ని ప్రతులు.

320. 1. ప్రుగ్గి - కొన్ని ప్రతులు.

321. 1. వధియించుటకై - ఐ. 2. యుల్లం బయ్యును బరని - ఏ. ఖ. వ. శ. ష.
3. యుత్సాహంబు - ఐ. త. న.

బకృతిశాణంబుల నాతనిశాణశాణాసనరథరథ్యసూతకేతనంబులు వొడిసేసె నాధృష్టద్యుమ్నుండు గద గొనినం దునియలు గావించెఁ బలకయు వాలు నుం గొని వచ్చి యవ్వీరుండు సారథితురంగంబులయంగంబుల వ్రయ్యనేయఁ దక్కరవాలఖేటపాటనంబు సేసి తనువునం జండకాండంబులు నించె [4]నట్లు నించి నొంచినం గని శినివరుండు గృపకర్ణకృతవర్మలతోడం బెనంగుచుండియుఁ గ్రూరనారాచదశకం బయ్యాచార్యుమేన నిగిడించె నంత నత్యంతరయంబునం జనుదెంచి యనిలనందనుండు ద్రుపదనందనుఁ గుంభసంభవుంజారికిం [5]దప్పించుకొని పోయినం బో పొమ్మని పలికి డెందం బెప్పటిచందం బగుటయు నిశ్చలభావం బొందె నివ్విధంబున నాలుగుదివసంబులు నొక్కరాత్రియు నేనగుదివసంబులో నిరునదిగడియలు నిరువదియొక్కవే లట్టి లాడ ఖండనంబు సేసి పాండవబలంబుల నుఱుమాడి పేరడవి [6]గొని కాల్చి పొనుంగువడిన కార్చిచ్చుకైవడిం [7]గుదిసి యమ్మహాత్ముండు.

822. సీ. సంగరంబునఁ దన్వి సనిశాంతిఁ బొందిన చిత్తంబుతోఁ [1]దమసేనదిక్కు
గనుఁగొని [2]వెలుచ నోకర్ణ యోకృప యోసుయోధన [3]పోర
నన్నొత్తి యెపుడుఁ
[4]జెప్పుదు రేను నాచే నయినంతయుఁ జేసితి నింక నిశ్చింతవృత్తి
మగతికిఁ జనఁ గోరి తగ నుజ్జగించెద శాణాసనంబును శాణములును

తే. దెలివి గలిగి మనుం డని పలికి శరశ
రాసనము [5]లూడ్చి తేరిపై ననఘమూర్తి
యెప్పుఁ గూర్చుండి సంభృతయోగనిష్ఠ
నొంది తేజోమయాత్ముఁ డై యుండె నధిప.

823. వ. అట్టియెడ ధృష్టద్యుమ్నుండు గృపాణపాణియుఁ బాదచారియు నై ఖార్వాజుదెసకుం గవియుటయు నుభయసైన్యంబుల హాహాకారంబు లెసఁగె

---

4. నట్లు నొచ్చినం గని – కొన్ని ప్రతులు. 5. దొలంగ గొని పోయినం – కొన్ని ప్రతులు. 6. దరికొని కాల్చి – ఒ. క. డ. న. ల. 7. గలగి – ఇ.

822. 1. తనసేన, మనసేన – అని పాఠములు. 2. పిలిచి యోకర్ణ – ఒ. ల. వ. 3. వినుడు మీ కొక్క హితము (వు) – ఔ. చ. ఝు. వ. వీ. శ. ష. 4. నెప్పెద నేను – వ. వీ. ష. 5. లిడి తేరిపై – పెక్కు ప్రతులు.

[1]నంతం దనువు విడిచి యప్రమ్యాపురుషుండు [2]ప్రకటజ్యోతీరూపంబున నెగసి పరమస్థానంబునకుం జనియెఁ దత్తేజోమూర్తి యేను గంటిఁ గృష్ణార్జున ధర్మనందనకృపాచార్యులనుం గనిరిదక్కటిమానవులు గానరు సురలు సూచి సంతసంబునం బొదలి రట్లడరిన యాద్రుపదనందనుండు.

-: ధృష్టద్యుమ్నుఁడు మృతుం డైనద్రోణునికంతంబు దనుముట :-

సం. 7_165_47

824. చ. అరదముపైకి దాఁటి [1]కుపితాత్మత ద్రోణుళవంబు కేళముల్
గరమున బెట్టమర్చికొని ఖడ్గహతిఁ మెడ [2]ద్రుంచి వైచె స
త్వరముగ మాను మాను మనువాక్యముతో నరుఁ డేఁగఁ [3]దప్పు సు
మ్మర యని ధర్మజుండు దివి ముట్టునెలుంగున బిట్టదల్పఁగన్.

825. వ. ఇత్తెఱంగునం దునిమి యతం డయ్యట్టయుం దలయును ధరణీతలగతంబు సేసె [1]నిట్లు శతవృద్ధుం డగునయ్యస్త్రగురుండు నీదుర్మంత్రంబునఁ ద్రుంగి పోయినం బొంగి పాండవానీకంబు పైకొని తఱిమిన మనమొనలు వెఱచుచు కనుకనిం బఱచెం బఱచిన మనంబు గలంగి యప్పుడు నీకొడుకు [2]లేటమొగంబులు వడఁదొరలతోడం గూడఁ దిరిగె నట్టియెడ దుర్యోధన దుశ్శాసనకృపకర్ణకృతవర్మమద్రేశ్వరులు మాతంగంబులం దురంగంబుల ముందఱ వెట్టికొని కటకటా యనుచు నింత వుట్టునే యనుచు నింక నేమి గల దనుచు నెట్లు సేయం గలవార మనుచు నేది దుది యనుచు మరలి మరలి చూచుచుం జనుచుండఁ దక్కినయలంతిమానుసు లెల్ల[3]ను దలచీర వాటించు తలంపు లేక యొండొరుల నిలునిలు మని పలుకుచుం గాలు నిలువక పలు

---

823. 1. నంతకుమున్న - వెక్కు ప్రతులు. 2. పరంజ్యోతి రూపంబున; ప్రకటజ్యోతి స్స్వరూపంబున - అని పాఠములు.

824. 1. కుటిలాత్మత - ఇ. ఒ. ద. ల. 2. ద్రుంచెవచ్చిస, త్వరముగ - కొన్ని ప్రతులు. 3. వల్దుసుమ్మర - వ. వీ. శ. ష. స. కొన్ని ప్రతులు

825. 1. నిట్లతివృద్ధుం డగు - కొన్ని ప్రతులు. 2. బేడమొగంబులు, వెడమొగంబులు - అని పాఠములు. 3. ను వెర చరచి తలచీర వాటించు - ఇ.

4దిక్కులకుం బాటి రత్తటి నశ్వత్థామ ము న్నొక్కకెలనం గయ్యంబు సేయుచుండి నిసేన 5య ట్లగుట గనుంగొని యక్కురుపతికడకుం జని యతని కిట్లనియె.

826. తే. బలము లిది యేమి నలుగడఁ బాఱఁ జొచ్చె
గర్ణకృపముఖ్యు లేటికిఁ గలఁగి లేట
మొగము వడి రేల నీవును మున్ను వోలె
నిలువరింపంగ దగియెడు 1నిలు3పు లేవ.

827. వ. అని యడిగిన నతం డతనిమొగంబు సూచి యాచార్యుతెగుట నెప్పం బోయి డగ్గుత్తికవడి యూరకుండె శారద్వతుండు వెలువెలం బాఱుచు నెట్ట కేలకు నెలుంగు దెచ్చికొని.

828. సీ. పాంచాలపాండవప్రముఖసైన్యంబుల ద్రోణుండు బలువిడిఁ
1ద్రుంచుటయును
నుక్కటి పాండవు లొక్కచోటికి వచ్చి నిలువరింపఁగ లేక 3తలఁకుటయును
వాయుతనూజుఁ డశ్వత్థామ సచ్చెఁ జు మ్మని కుంథజునితోడ
నాడుటయును
నమ్మాట గొనక ధర్మాత్మజు నవ్వార్త యాచార్యుఁ డేర్పడ
నడుగుటయును

తే. భీముచేత నశ్వత్థామనామగజము
మున్ను 3చచ్చుటకతమున నన్నరాధి
పతియు నది నెపముగ నట్ల పలుకఁ జాల
నడలి యతఁ డాయుధంబులు విడుచుటయును.

---

4. దెసలకుం, దెరంగులం – అని పాఠములు. 5. గలంగుట గనుంగొని – ఓ. ఖ. చ. న. బ. శ. ష.

328. 1. నేర్పులేవ – ఊ. ఏ. ద. వ. 2. ప వేల, పు లేక – అని పాఠములు.

328. 1. ద్రుంచుటయును – వెక్కు ప్రతులు; ద్రుంచుచుండ – వా. 2. కలగుట యును – కొన్ని ప్రతులు. 3. చచ్చిన కతమున – బ.

329. వ. అప్పుడు

330. క. గురుఁ డమలయోగనిష్ఠం
దిర మై యుండంగ వచ్చి ధృష్టద్యుమ్నుం
డరదము మీఁది [1]కెగసి త
చ్ఛిరోజములు [2]వట్టికొని యసిం దునుముటయున్.

331. వ. చెప్పి యప్పుడు ధర్మనందనధనంజయులు వారింప నతం డుడుగక యట్లు
సేసె నవియు నెఱింగించి యిట్లు భారద్వాజుండు పడిన బలంబులు విఱిగె
నేమును నిరుత్సాహుల మయితి మేనుంగు పేరినెపంబుగా నట్టిమాట
వుట్టుట కృష్ణకృతం బయినకపటోపాయంబు గానోపు నని [1]యంతయు
నేర్పడం బలికె ననుటయు ధృతరాష్ట్రుండు సంజయుదిక్కు మొగం బై.

332. మ. వరదివ్యాస్త్రవిదుండు ద్రోహ[1]మనుఁ డశ్వత్థామ శ్రీరాముతో
సఁ సేయం దగువాఁడు దండ్రితల పాంచాలాత్మజుం డట్లు ని
ష్ఠురుఁ డై పట్టె ననంగఁ ద్రుంచె నన వించుఁ వారితోఁ గూడ నా
తురుఁ డై పోయెనొ పోక నిల్చి [2]యలుకఁ దోర్దర్పముం జూపెనో.

333. క. తను నాధృష్టద్యుమ్నుం
దునుమటకై కోరి [1]కనియె ద్రోణుఁడు పరమా
స్త్రనిరూఢిఁ బరశురాముఁ డ
తని కిచ్చినయంతవట్టు దన కతఁ డిచ్చెన్.

334. వ. అట్టిజనకు నాద్రుపదనందనుం డట్లు సేసిన నక్కొడు కెట్లు సేసెనో విన
వలతుం జెప్పు మనవుడు నమ్మహీపతి కతఁ డి ట్లనియె.

---

330. 1. కెగరి, కెగసి, కుటికి - అని పాఠములు; కరిగి - వా. 2. వట్టిదల యసిం దును
ముటయున్ - ఇ. న. ర. ల.

331. 1. యెల్ల నేర్పడం - కొన్ని ప్రతులు.

332. 1. బలు డశ్వత్థామ - కొన్ని ప్రతులు. 2. విలసద్దోర్దర్పముం జూపెనో - ఓ. ఏ.

333. 1. కొనియె - ఔ. ల.

335. తే. కృపునివలుకులు విని [1]దట్టకెంపు గదురు
గన్నఁగవ నశ్రుజలములు గ్రమ్మ్మదేరఁ
ఖాణితలమున నొత్తి యాద్రోణతనయుఁ
డిట్టు లనుఁ దగఁ గౌరవాధీశుతోడ.

336. ఉ. చావులు లేవె యెందు ననిఁ జచ్చుట యొప్పదె యిట్లు లోకసం
భావితు నమ్మహాత్ముఁ దల వట్టె నొకం డను[1]వాఁడిమాట య
మ్మై వడిఁ దాఁకి చిత్తమున కార్తి యొనర్ప సహింపరాదు గా
[2]కే విన నున్కి వాఁ డెఱుఁగఁడే నను నిమ్మొయి భంగవెట్టునే.

337. క. నాదివ్యాస్త్రంబులు శా
ఖాదర్పము [1]నింకఁ గాల్పనా గురుఁ డాజిం
దా దిక్కుమాలి పగతుని
చే దైన్యముఁ బొందె నటె యిసి యేమందున్.

338. క. దీనికి మూలము ధర్మజుఁ
డానిక్కము గల్గురాజు నని దండితుఁగా
నే నెట్లు నేసి పుత్తునొ
కో నా[1]చిత్తము కలంకయును నెవ్వగయున్.

339. ఆ. పుత్రుఁ గనుట యెల్ల శత్రునిచేఁ దల
వట్టి కాను దునుమఁ బడుట కయ్యె
నస్త్రగురున కింక నన నేమి గలదు నా
యిచ్ఛకాస కౌరవేంద్ర వినుము.

---

335. 1. దొడ్డకెంపు – అ.

336. 1. రెవేడిమాట – ఊ. ఏ. ద. ర. వ. హ. 2. కే విధి నోర్చువాడ నను నిమ్మొయి దైవము – వీ.

337. 1. గాల్చు టొప్పు – కొన్ని ప్రతులు; కాల్పు కాల్పు – స. కొన్ని ప్రతులు.

338. 1. చిత్తంబు నలుకయును – కొన్ని ప్రతులు.

**340.** మ. హరియుం గాండవులుఁ బ్రమదించి యొకటుగాఁ బోళ్ళ[1] క్తిదివ్యాస్త్రని
ర్భరసంతాపపరీతు లై యొదుఁగ ఘోరస్ఫారసంక్రీడఁ ద
త్తురగస్యందన వారణప్రకరముల్ ద్రుంగఁ విజృంభించెద
న్నరసంఘంబులు వచ్చి యడ్డుపడిన న్దుర్వారదర్పోద్ధతిన్.

**341.** క. తనుఁ దాన చెప్పికొ ను టొ
ప్పనిపని యగు నైనఁ దండ్రిపరిభవము
గనలు గదిరి యి ట్లంటిని
విను మే నే మనిన [1]నేమి వృథ[2]వో దధిపా.

-: అశ్వత్థామపూనిక్కవలనఁ గౌరవయోధులు మరల ననికిఁ గడంగుట :-

సం. 7-166-43

**342.** వ. అని పలికి మఱియు ని ట్లను మాతండ్రి నారాయణు నారాధించి [1]యొక్కమహాస్త్రంబు వడసె నది నాకు నిచ్చె నద్దివ్యసాధనంబు వధ్యు లవధ్యు లను [2]విభాగంబు లేక విరోధివిధ్వంసనంబు సేయుఁ దత్ప్రయోగం బున జయంబు సేకొని యొదం జూడు మనుటయు నమ్మహీపతియు ననుజుల సేనాపతులును శంఖంబులు పూరించి సింహనాదంబులు సేసి మరలిన భేరీమృదంగాది తూర్యధ్వనులు నింగిముట్టఁ దురంగరింభారథనేమిగజపద ఘట్టనంబుల నేల గ్రక్కదల మనసైన్యంబులు మరలి యురవడించె ననిన విని ధృతరాష్ట్రుండు.

**343.** ఆ. అట్లు గడఁగుకౌరవానీకములఁ గని
పాండుపుత్రు లేమిభంగివార
లై రెఱుంగఁ జెప్పు మనవుడు నమ్మహీ
శ్వరున కిట్టు లనియె సంజయుండు.

---

340. 1. ముక్త - కొన్ని ప్రతులు.

341. 1. యంత - బ. వ. 2. గా దధిపా - అ. ఆ. న. బ.

342. 1. నారాయణాస్త్రంబు - ఊ. ఏ. ఖ. వ. 2. విభేదంబు, విచారంబు - అని పాఠములు.

344. వ. ఇత్తెఱంగునం గురుబలంబులు పురికొనం గౌంతేయులుం గూడుకొని సైన్యంబు [1]సుసంగతంబు సేసికొని సంగరక్రీడ కమరి రప్పుడు గ్రీడి నాలోకించి ధర్మతనయుండు.

345. క. గురుఁడు వడిన నవ్విధమునఁ
బరమభయాకులతఁ బొంది పఱచియు నట వే
తిరిగి కురుబలము పోరికిఁ
గర ముద్ధతి [1]నగ్గలింపఁ గత మెయ్యదిహో.

346. క. ఇలయును నింగియు నద్రువం
జెలఁగె [1]మహారవము వారిసేనల గురుచా
వలుక నొనర్చిన నక్కడ
బలరిపుఁ డేతెంచి [2]తోడుపడి నడచెనొకో.

347. వ. అనిన విని యమ్మనుజపతికి నతం డిట్లనియె.

348. ఆ. న్యస్తశస్త్రుఁ డైన యాచార్యుఁ జంపిన
నెవ్వ రొక్కొ వారి కివ్విధంబు
బలిమి గలుగఁ జేసి రలుక మై ననుచు సం
దియము పడఁగ నేల తెలియ వినుము.

349. చ. జనకు నధర్మవృత్తి మెయిఁ జంపుటకై తల వట్టె నొక్కరుం
డన విని రిత్త వోవునె మహాద్భుతశౌర్యము నస్త్రవీర్యముఁ
[1]మనము జగంబుఁ గన్న యతిమానుషవిక్రమశాలి వీని నె
వ్వని [2]కెదురంగ రా దనఁగ వ్రాలిన ద్రోణసుతుండు భూవరా.

---

344. 1. బురికొల్పుకొని – ట. బ.

345. 1. సంఘటింప – అ. ఆ. ట. బ; గవయు తెరంగు – గ.

346. 1. మహాహవము – గు. 2. తోడుపడ నడచె – కొన్ని ప్రతులు.

349. 1. మనము బలంబునుం గల యమానుష – ర. స. హ; మనము చలంబును గలయ మానుష–కొన్ని ప్రతులు; మనమున నమ్మియుండినయమానుష – వ. 2. కి జయింప రా దనగ – ద. ప. వ.

350. తే. జన్మవేళన యాతఁడుచ్చైశ్రవంబు
భంగి [1]హేషించెఁ బృథివి గంపంబు నొంద
నప్పు డతని కశ్వత్థామ యని యొనర్చెఁ
బేరు జనములు విన నశరీరవాణి.

351. వ. అతఁడు నూవె కౌరవసైన్యంబు నిప్పటిసంరంభంబునకుం గారణం బని చెప్పి పెండియు.

352. ఆ. అనఘ నిన్ను శిష్యుఁడును ధార్మికుండు స
త్య[1]వ్రతుండు నని మహోదరమున
నడిగె నీవు ధర్మహానికి నోర్చిన
గురుఁడు నిశ్చయించెఁ గొడుకుచావు.

353. క. చలము గొని యిట్లు వడయఁగ
వలయునె [1]రాజ్యంబు దీన వచ్చినకలిమిం
గలుగునె పెంపుం బేరును
వెలి యైతిమి లోకమునకు వేయును నేలా.

354. వ. అదియునుం గాక.

355. మ. వల దిచ్చే లని యేను బేరెలుఁగునఁ వారించుచుం బాఱఁగాఁ
దల యిచ్చేటికిఁ బట్టి [1]తెవ్వ నడిచెఁ ధర్మ[1]ప్రణాశం బెదం
దలఁపం డాగ్రహవృత్తిఁ బార్షతుఁడు దద్దైన్యంబునం గ్రోధవి
హ్వలుఁ డై యాతనిపై వడిం బడక యశ్వత్థామ నైరించునే.

356. క. మనసేనల నొక్కెత్తునఁ
గొనఁ దలఁచి కడంగి వచ్చుగురుపుత్రుని మా

---

350. 1. ఘోషించె - పెక్కు ప్రతులు.

352. 1. ప్రతుండ వని - ఒ. ఘ. త. న.

353. 1. విజయంబు - ర.

355. 1. ప్రకారం బెదం - ఉ. ఐ. శ.

రొక్కన ధృష్టద్యుమ్ను నిఁ గా
వను శక్యమె నీకు నిచటివారికి నధిపా.

857. వ. అనినం గోపించి యనిలనందనుం డాసంక్రందననందనున కి ట్లనియె.

858. చ. అడవుల నుండుతాపసులయట్టులు వల్కెదు రాజనీతి యి
ట్లొడఁబడి చేయ వచ్చి వథ కొల్లమి యొప్పునె ధర్మనిష్ఠ యొ
క్కడఁ గల దాసభక్త ద్రుపదకన్యకపాటున కిట్టి వెన్నియుం
గడుకొని చేసినఁ మనలఁ గల్మష మొందఁగ నేర దర్జునా.

859. తే. అరులు మనమీఁద నురవడి నరుగుదేర
నేము సిడిముడిపడుచుండ నిట్టు లనుట
యొప్ప దురిసినపుండుల నుప్పు వెట్టి
దరయ దీనికి నిన్ను నే మందుఁ దార్థ.

860. క. కురువీరు లెఱుఁగుదురు ననుఁ
గురువీరులతెఱఁగు నేనుఁ గొంత యెఱుఁగుదుఁ
శర[1]పరిఘప్రహరణములఁ
బొరిగొనియెదఁ గాక వాఁడఁ బోనిచ్చెదనే.

861. వ. అని పలికె నప్పుడు ధృష్టద్యుమ్నుండు వీథత్సున కి ట్లనియె.

862. చ. వెరవును లావు లేనిప్రజ వేయువిధంబుల దివ్యబాణవి
స్ఫురణము సూపిచూపి పొరివుచ్చె మహోగ్రత ధార్మికుండె య
గ్గురుఁ డది గాక యే నతనిఁ గూల్చన పుట్టినవాఁడ నింతవ
ట్టరయక నన్ను నిట్లు సెడనాడఁట పాడియె నీకు వాసవీ.

863. క. పితృసఖుఁ డగుభగదత్తునిఁ
బితామహుం డైనవృద్ధు భీష్మునిఁ నీ వు
ద్ధతిఁ జంపుట పుణ్యంబే
ప్రతివిక్షునిఁ జంపు చేల పాపం బయ్యెన్.

---

860. 1. పరికర పరిఘంబుల – ష.

364. క. భూనాథుఁడు బొంకఁడు విను
మేనును ధర్మంబు దప్ప నిది యేటికి మి
థ్యానింద [1]శిష్యవంచకుఁ
డైన గురుఁడు సచ్చె గెలువు మరిసైన్యంబున్.

365. ఆ. అనియె ననుడు సంజయున కాంబికేయుఁ డి
ట్లను మునీంద్రజాతుఁ డైన ద్రోణు
నట్లు సేసి యద్దురాత్ముఁ డమ్మెయిఁ [1]బల్క
వినుచు నచటివారు గనల రెట్లు.

-: ద్రోణుపరిభవంబునకుఁ గోపించి సాత్యకి ధృష్టద్యుమ్ను నాక్షేపించుట :-

సం. 7-169-8

366. సీ. అనుటయు నాసూతతనయుఁ డవ్విభునకు నిట్లను నతని రూక్షేక్షణముల
నరుఁ డుపలక్షించి తొరఁగు[1]కన్నీరితో నిట్టూర్పు నిగిడించి యిట్టి రోఁత
మాట లేటికి నన మాఱు వల్కక హరి ధర్మపుత్రాదులు దలలు [2]వంప
నలిగి సాత్యకి ద్రుపదాత్మజుఁ గనుఁగొని నీజిహ్వా దునియదు నీశిరంబు

తే. వగుల దమ్మెయి గురునకుఁ బరిభవంబు
సేసి యిమ్మెయిఁ బలుకంగఁ జేయునదియుఁ
గలదె యీరాజుసన్నిధిఁ గాన బ్రదికి
తింకఁ బలికిన నోరు ద్రేయింతుఁ జుమ్ము.

367. క. తనమాఱే యని గంగా
తనయు శిఖండియ వధించెఁ దత్కార్యం బా
తనికిఁ ద్రియ మైనఁ బనిచెం
దన మనుమనిఁ బనుపునేఁత దగదె నరునకున్.

---

364. 1. శిష్యమత్సరు డైన - చ.

365. 1. బలుకంగ నచటి వారలు గనలరెట్లు - కొన్ని ప్రతులు.

366. 1. కన్నీటితో - ట. ణ. వ; కన్నీళ్ళతో - న. 2. వాల్ప - ర.

868. వ. ఆళిఖండియు నీవు నుద్భవించి పాంచాలకులంబు గీ ర్తికిం బుణ్యలోకంబునకుం
ఖాపితి రనిన ధృష్టద్యుమ్నుండు నవ్వుచు నతని నవలోకించి.

869. క. సై రించిన నెఱుఁగవు నీ
చారిత్రము దలఁప [1]నన్యశరకృత్తకరుఁ
శూరిశ్రవుఁ జంపి తదియు
వీరవ్యవహారమే వివేకవిహీనా.

870. తే. అతఁడు నీయొమ్మ ద్రొక్కిన యపు డొకండుఁ
జేయఁ జాలవ యగ్గురుసాయకములఁ
ఖాండవానీకములు విచ్చి పాఱ నెన్ని
యెడల మార్కొంటి వాతని నెఱుఁగ వెట్లు.

871. క. వలవని ప్రేలరిమాటల
నలిగింపకు నన్ను నేమి యాడిన నింకం
దల ద్రెవ్వ నేయుదుం గురు
బల మదె [1]పురణించె బడలుపఱుతము రమ్మా.

872. వ. అని పలికిన శినివరుండు [1]రోషారుణితలోచనుం డై కోదండంబు రథంబున
నిడి గద వుచ్చికొని మాటల నలిగె దేని వ్రేటున శిఱించెద ననుచు ధరణికి
లంఘించి కవిసినం గని కేశవుండు పనుపం బవనతనయుండు రథంబు డిగ్గి
రయంబునం జని పట్టి యాఱడుగులకొలఁది నిలువరించె నట్టియెడ సహా
దేవుం డాశై నేయు నుద్దేశించి మిమ్మును ఖాంచాలురం గడచినబంధువులు
మాకును మమ్మును మిమ్మును మిగిలినఖాంధవు లాపాంచాలురకును
వారలకంఱె మాకంఱె నెక్కుడు మహాజ్ఞులు మీకును లే కునికి దెల్లం
బిట్టివీఁలో మీశిరెరవుపడం దగునే యలుక [2]దక్కు మనునెడ నాధృష్టద్యు
మ్నుండు వడముడితో నతనిం బట్టక విడువుము నాచేతంగాని నీచేత నిలు

---

869. 1. వన్యశర కృత్త – కొన్ని ప్రతులు. 2. వ్యాపార మెయిది విక్రమహీనా–ద. వ.

871. 1. పురుడించె – ఔ. ల.

872. 1. రోషలోహిత నేత్రుం డై – పెక్కు ప్రతులు. 2. రేవపడుట – వ. 3. మాను
డ(మ)నునెడ – ఉ. ఊ. ఏ. ఠ.

వండు నేనొక్కచేతి భూరిశ్రవుండనే యేల యడిచిపడియెడు ననవుడు నాభీమసేనుబాహువులలోనం దిరుగుడువడుచు నురగంబుచందంబున సాత్యకి రోజు చున్నం గృష్ణయుధిష్ఠిరు లయ్యిరువురం బ్రయత్నంబున వారించిరి తదనంతరంబ.

873. క. భేరీమృదంగశంఖమ
హా[1]రవములు సెలఁగ బాండవానీకంబుం
గౌరవసైన్యముఁ దాకెను
వారిధు లొండొంటిఁ దాఁకువడు [2]వమరంగన్.

874. క. మునుద్రోణునిఁ [1]బొలియించితి
మని పాండవబలము [2]బలియు నశ్వత్థామం
గొని కురుసేనయు నత్తఱి
ననూనగర్వమున నుద్భటాటోపమునన్.

875. వ. వెనంగం దొడంగె నప్పుడు ద్రౌణి దుర్యోధనుం గనుంగొని.

876. క. అనృతంబు వలికి బ్రదికెద
మని చూచినరాజుమూఁక లన్నియు నెట్టె
యనిఁ బడియెడునొ యెమ్మెయి
గనుకనిఁ [1]బఱచెడునొ చూడు కన్నారంగన్.

877. వ. అని పలికి నియతుం డయి యతండు నారాయణాస్త్రంబు ప్రయోగించిన.

878. మ. ధరణీచక్రము దిర్దరం దిరిగె మార్తాండుండు గుంఠీభవ
త్కిరణుం డయ్యె దిశావిభాగము వడంకెఁ మి న్నదిర్పెఁ మహీ

---

873. 1. రావము సెలంగ - కొన్ని ప్రతులు. 2. వున గడిమిన్, వున మరలన్ - అని పాఠములు.

874. 1. వధియించితిమి, బొరియించితిమి - అని పాఠములు. 2. లెల్ల నశ్వత్థామం - వ. వీ. శ. ష. కొన్ని ప్రతులు.

876. 1. పోరెడినొ - వెక్కు ప్రతులు.

ధరసంతానము [1]లోలి గ్రక్కదలె నుద్భ్రాంతంబు లై యంబుధు
ల్వారలెం గట్టులమీఁద బిట్టపిడుగు [2]ల్మ్రోసెఁ [3]మహోదగ్రతన్.

879. వ. ఇట్లు [1]భీకరప్రాదుర్భావం బైన యద్దివ్యసాధనంబు మండలార్ధచంద్రభల్ల
నారాచశురప్రముఖంబులు ననలమయంబులు నగుననేకదేదీప్యమానమార్గ
ణమూర్తులు గైకొని కౌంతేయసైన్యసంతానం బంతయు నొక్కపా
యగాఁ గవిసినం గని తెంపుపెంపునం దత్సైనికనికరంబులు వివిధవిశిఖం
బులఁ బరపుచు నయ్యాయిముఖంబుల మగిడించుచు [3]బలువునం గడంగినం
బొంగుచు నింగిని నేలను నడుమను నాఖిలజ్వాలాచ్ఛటాజటిలంబుగాఁ
బైపయి నడరి యమ్మహాస్త్రంబు చతురంగంబులం ద్రుంగించుచు నెదు
రెంతెంత పెనంగె నంతంతియ పేర్చి యేర్చుచుం బఱవం దొడంగిన నమ్మో
నలు పఱవందొడంగె నప్పుడు నరుం డూరకునికి సూచి నారాయణుండును
నతండును వినుచుండ ధర్మసూనుండు సాత్యకిధృష్టద్యుమ్నుల నాలోకించి
యి ట్లనియె.

880. సీ. ఆసభఁ బాంచాలి గాసిసేయఁగ నుపేక్షకుఁ డయి చూచెఁ
బెక్కండ్రఁ గూర్చి
కొని బాలు నభిమన్యుఁ గూల్చె నించుకవడి యూఁగిన నర్జునుఁ
డగ్నిఁ జొచ్చు
ననువగ మనల నాతనికిఁ దోడ్పడఁ బోవనీ కాఁగె నమ్మోయి నిట్టిధర్మ
పరుఁ డైనకలశసంభవుతోడ సరివచ్చు టుచితంబె యీవచ్చునుజ్జ్వలాగ్ని

తే. వలని కరిగెద మీరు మీవాహినులును
బాటిపాం డెక్కడేని నప్పార్థుకోర్కి
యంత సఫలతఁ బొందెడు నచ్యుతుండు
నెట్లు [1]దనకు రుచించెఁ దా నట్లు సేయు.

---

378. 1. గ్రక్కునం గదలె – పెక్కు ప్రతులు. 2. ల్మ్రోసె న్నమోహోగ్రతన్ – చ. వ. (ద్రుతద్విత్వ సంధిగా చూడవలెను;) ల్మ్రోసె న్ని తాంతధ్వనిన్ – వీర 3. విమే
హోగ్రతన్ – ర; విమోహోగ్రతన్ – కొన్ని ప్రతులు.

379. 1. భీకరప్రాదుర్భావం బైన యద్దివ్య–పెక్కు ప్రతులు; భీకరాకారం బై దుర్వారం బయిన యద్దివ్య – వా. 2. బలుపునం గడంగిన – కొన్ని ప్రతులు.

380. 1. దనకును రుచియించునట్లు సేయు – పెక్కు ప్రతులు.

881. వ. అనిన విని జనార్దనుండు సత్వరుం డై పెద్దయెలుంగున నెల్లవారును విన
నై నికులారా సామజహాయరథంబులు డిగ్గి యాయుధంబులు వెట్టి నిలు
వుండు భూమిగతు లగునిరాయుధుల నిమ్మహాస్త్రం బేమియుం జేయ దది
యెట్లనిన నిట్లగుట దీనికిఁ బ్రతివిధానంబుగా దీని నొసంగినమహాత్ముండు
విధియించె ననుటయు సకలజనంబులు నమ్మాట కియ్యకొని యట్లు నేయం
జూచినసమయంబున సమీరనందనుండు.

882. చ. డిగకుఁడు వాహనంబులు గడిందిమగంటిమి గోలుపోవ మీ
రు గడఁక దక్కి వెట్టకుఁడు రూపఱి నాయుధముల్ మహాస్త్రశ
క్తి గెలుతు [1]గోత్రభిత్కులిశతీవ్రశరంబుల[2]వై భవంబు భూ
రిగదవిహారభంగియు నరిప్రకరంబులు పిచ్చలింపఁగన్.

883. వ. [1]అని బరవసంబు సేసి శంఖం బొత్తి మల్ల చటీచి సింహానాదంబు నెలంగ
నశ్వత్థామ[2]కు మార్కొనుటయు [3]నవ్వీరుం డదల్పుతో నన్నారయణా
స్త్రంబు నిగుడం జేసిన.

884. క. అనలశిఖాసదృశము లగు
నానేకబాణములు భీమునరదము వొదువం
గని యమ్మొనయోధులు వా
హనములు వెస డిగ్గివెట్టి [1]రాయుధము లిలన్.

885. వ. పదాతిజనంబులుం గైదువులు [1]వెట్టి రప్పు డద్దివ్యసాధనం బెవ్వరికి బాధ
కంబు గాక యాభీమసేనుదెస[2]కు మొగం బగుటయు.

886. క. నరుఁడు గని సత్వరంబుగ
వరుణాస్త్రం బేయుటయును వావిరి నది త

---

882. 1. సంపతత్కులిశతీవ్ర - చ. తి; నేన మత్కులిశతీవ్ర - ఱి. ఏ. ఖ. చ. శ. ష.
2. ధీరబుద్ధిభూరిగను విహార - తి.

883. 1. ర. ప్రతిలో ఈ వచనము లేదు 2. ను - కొన్ని ప్రతులు. 3. నవ్వి యతం డ
దల్పుతో - శ. ష. వెక్కు ప్రతులు.

884. 1. రాయుధచయముల్ - కొన్ని ప్రతులు.

885. 1. వైచిర, విడిచిర - అని పాఠములు 2. కమోహం బగుటయు - ఈ. ఒ. డ. త.

త్పరుషత మానెడునట్లుగఁ
బరగిన గురుసుతుఁడు పెద్దప్రబలం జేసెన్.

-: నారాయణాస్త్రవీడితుం డగుభీముఁ గృష్ణార్జునులు రథంబు డిగ్గఁ జేయుట :-

సం. 7-171-12

887. వ. ఇవ్విధంబున నశ్వత్థామ యమ్మహాస్త్రంబు దీపింపం జేసిన నది చేర్చి కార్చిచ్చు వొదవుచందంబున సమీరనందనుం జుట్టుముట్టి నట్లు సమరవిముఖులై యేమియుం గాకున్న ధర్మనందనాదులను బలిమి [1]వదలనిచలంబున ననలంబుచేతం బొదువంబడినవృకోదరునిం గని కృష్ణార్జునులు దేరు డిగ్గి [2]రిత్తచేతులం బాటి వారుణాస్త్రంబువలంబునం బెద్ద గాలక యున్నయా భీముని రథంబు డిగ్గఁ ద్రోవ డిగక బిగిసిన నచ్యుతుం డతని కిట్లనియె.

888. తే. ఇమ్మహాస్త్రంబుఁ గడిమిమైఁ గ్రమ్మఱింప
నెవ్వరికి రామిఁ జేసి కా కేము శక్య
మైన నూరక యుండుదు మయ్య వలవ
దుడుగు నాబుద్ధి విని డిగనుఱుకు తేరు.

889. వ. అనుచు నతని నిరాయుధుం జేసి యర్జునుండును దోడ్పడ నరదంబు డిగ్గఁ ద్రోచె నిత్తెఱంగునఁ జాండవసైన్యం బంతయు దైన్యంబు నొందుటయు నారాయణాస్త్రంబు ప్ర[1]శాంతిం బొందెఁ దదనంతరంబ.

890. క. హరి వనుప వారిబలములు
పుటికొని వాహన[1]వితానములు శస్త్రాస్త్రో
ద్ధురభంగి నొప్ప నడరెం
గురుసేనలమీఁదఁ దూర్యఘోషము [2]సెలఁగన్.

---

887. 1. వదలమి ననలంబుచేత - ల. శ. ష. - పెక్కు ప్రతులు. 2. చేతులు మొగిచి రయంబునం బారి - డ.

889. 1. శాంతం బయ్యె, శాంతత నొందె - అని పాఠములు.

890. 1. విలాసములు - కొన్ని ప్రతులు. 2. లెసగన్ - శ. ష. కొన్ని ప్రతులు.

891. వ. ఆసంరంభంబు సూచి సుయోధనుం డశ్వత్థామతో నింకను నమ్మహాస్త్రంబు ప్రయోగింపు మనుటయు నతం డది పునఃప్రయోగంబున కర్హ్యాంబు గా దట్లయినం బ్రయోగించినవారిని వధియించు నిట్లగుట గురునకు వర దానకాలంబునం గేళవుం [1]డానతిచ్చెఁ జావోటములు రెండును నొక్కరూప కావున నమ్మహానీయాస్త్రంబు పగతుర నోడించి యంతటితోడఁ దెగియెఁ గృష్ణుఁ డీయుపాయంబున నప్పరమసాధనంబు గడపిపుచ్చె మన మేమి సే యుద మనుచు నిట్టూర్పు నిగిడించె ననవుడు నాంబికేయుండు సంజయుని కిట్లనియె.

892. క. నారాయణాస్త్ర మిమ్మెయి
వైరిచమూసంచయంబు వధియింపక పో
రారాజును ద్రౌణియుఁ దా
రేరూపున సంచరించి రెఱిఁగింపు తగన్.

893. వ. అని యడిగిన నమ్మనుజపతికి సూతసూనుం డిట్లనియె.

894. క. అమనుజపతికి నశ్వ
త్థామ యటులు సెప్పుటయు నతం డస్త్రాస్త్ర
స్తోమంబునఁ బాండవసే
నామర్దన మాచరింపు నావుడుఁ గడిమిన్.

895. తే. ద్రౌణి గాంతేయసేనమై బాణవితతిఁ
బరగఁ జేయుచు నాచార్యమరణ మంత
రంగసంతాప మొనరింప నక్కజముగఁ
దటిమి పాంచాల[1]తనయునిఁ దాఁకె నధిప.

896. తే. తాఁకి యిరువదేనమ్మ లుదగ్రవృత్తి
నతనితనువునఁ బటుపి రయంబు మెఱయ
మఱియు నిరువదిమూఁ డుగ్రమార్గణములు
నిగుడఁ జేసిన నాతండు వెగడుపడక.

---

891. 1. డాదిమూర్తి యైన నారాయణుడు - ట. బ. వ.

895. 1. తనయుతో - కొన్ని ప్రతులు; బలముతో - ఈ. ఏ.

397. వ. నిశితనారాచంబుల నొప్పించినం గోపించి.

398. మ. గురుపుత్రుండు గడంగి సూతు[1]హరులం గోదండమున్ గేతువున్
ధరణిం గూల్చినఁ జూచి సాత్యకి మదౌద్ధత్యంబునం దాఁకుడుఁ
శర మొక్కింటన మూర్ఛ వుచ్చి వెస ధృష్టద్యుమ్నుఁ పాలంబు ని
ష్ఠురనారాచ[2]హతంబు సేయుటయు వాఁడుం దేరిపై సోలినన్.

399. వ. కనుంగొని రోషవిషాదంబులు మనంబునం బెనంగొన గిరీటియు భీమసేనుం
డునుం గవిసినఁ బాసట యై శిఖుపాలపౌత్రుం డగుయువరాజును మాళవుం
డగు సుదర్శనుండును [1]బౌరవుం డగు వృద్ధక్షత్రుండునుం గూడుకొని
యయ్యేవురు నయిదయిదుసాయకంబు లేయ నక్కుంభసంభవసంభవుండు
వానిం బంచవింశతి[2]కాండంబుల ఖండించె నిట్లు దొడంగి యందఱకు నన్ని
రూపు లై యేపునం బోరుచుండి ప్రచండభల్లత్రయంబున భుజంబులు
శిరంబునుం దునిమి సుదర్శనుఁ గృతాంతదర్శనంబున కనిచి పౌరవు తేరునుం
దలయును నటికి విశిఖశిఖలం జేదికుమారు [3]క్రమందించి మదంబున సింహ
నాదంబు సేసి శంఖం బొ త్తినం జిత్తంబులు గలంగి పాంచా[4]లురుం పాండవ
బలంబులుం జలం బెడలి పాఱినం బోక నిలిచి భీమార్జును లమ్మొన మరల్చి
రప్పుడు పాకశాసనతనయుఁ డతని నిలు నిలు మని యదల్చి పంరంభవిజృం
భితుం డై.

400. క. గురుసుత నీదుభుజావి
స్ఫురణము దివ్యాస్త్రవీర్యమును గురుధరణీ
వరుదెస కూర్మియుఁ [1]జూపితి
[2]దెరలకుమీ యనుడు నతఁడు దీప్తాకృతి యై.

401. మ. నియతిం బావకబాణ మేయుడు మహాగ్ని జ్వాలికామాలి
ల్హాయసందోహరథవ్రజద్వారదమాలాసదృటశ్రేణికా

---

398. 1. తలయుం - డ. త. 2. ముచేతనేయుడును - ద. వ. వీ.

399. 1. పౌండ్రకుం డగు - ఊ. ఏ. 2. సాయకంబుల - కొన్ని ప్రతులు. 3. మర్దించి- కొన్ని ప్రతులు. 4. లురుం బవమానసూనుండు లోనుగాగల పాండవబలంబులుం- ళ. ష. పెక్కు ప్రతులు.

400. 1. జూచెద - పెక్కు ప్రతులు. 2. తిరుగకుమీ - ఉ. ఠ.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.I.
Acc. No.

ఉయమును జేయుచు సర్వభూతభయదాకారంబునం బేర్చి [1]య
త్యయకాలజ్వలనోద్ధతిం గవిసి యేకాక్షౌహిణిం ద్రుంపఁగన్.

402 క. కురుసేన యుబ్బి యార్చుచు
హరియు నరుఁడు మడియుదురు శరానలశిఖల
సరి గలరే త్రిభువనముల
గురుసుతునకు ననఁగఁ దూర్యఘోషము [1]లెసఁగెన్.

403. తే. ఎల్లదివ్యాణంబులుఁ [1]బొల్లవోవఁ
జేయునట్లుగ బ్రహ్మ సృజించినట్టి
కీర్తనీయమహోస్త్రంబు గ్రీడి మంత్ర
నిష్ఠ యొప్పఁ బ్రయోగించె నృపవరేణ్య.

404. వ. ఆబ్రహ్మాస్త్రంబుచేత నద్భుతం బగునశ్వత్థామయాగ్నేయాస్త్రంబు సంక్షీణం
బగుటయుఁ గైటభాంతకుండును గిరీటియుం బాంచజన్యదేవదత్తంబు[1]లు
పూరించినఁ బాండవసైన్యంబున సింహనాదశంఖభేరీమహారావంబులు
నెలంగెఁ గౌరవసేన [2]లేటమొగంబు వడియె నప్పు డగ్గురునందనుండు.

405. ఆ. తెల్ల మయ్యె నాకు దివ్యాస్త్రబలము లే
కునికి [1]సిగ్గుమాలి యనికి నింకఁ
గడఁగ నేల దీని నుడిగెదఁ గా కని
యుల్లమునఁ దలంచి విల్లు వైచి.

406. వ. అరదంబు డిగ్గి తొలంగి పోవంబోవ.

---

401. 1. యంత్యయ - ల. కొన్ని ప్రతులు.

402. 1. లడఁకెన్ - కొన్ని ప్రతులు.

403. 1. బొల్లు వోవు - కొన్ని ప్రతులు.

404. 1. లొత్తిన - కొన్ని ప్రతులు. 2. పెడమొగంబు - కొన్ని ప్రతులు.

405. 1. దిక్కుమాలి - ర.

407. క. జిగి [1]దొలఁకాడఁగ నేలకు
మొగి లే[2]లోకో డిగ్గె నవఁగ ముందటఁ దోఁచెన్
విగతదురి[3]తత్వభాసుం
డగువేదవ్యాసుఁ డమ్మహాపురుషునకున్.

-: అశ్వత్థామకు వ్యాసుఁడు గృష్ణార్జునులమహిమ చెప్పుట :-

సం. 7–172–43.

408. వ. తోఁచిన వినయసంభ్రమంబులతోడ వినతుం డై గద్గదకంఠుం డగుచు మునీంద్రా మదీయం బగునాగ్నేయాస్త్రంబు [1]వృథ మయ్యె నిది యేమి మాయయొ యెఱుంగ సురాసురగంధర్వాదిజాతులకును దుస్సహం బయినయద్దివ్యసాధనంబు మనుష్య లగు కృష్ణార్జునుల దహింపఁ జాల దయ్యె ననవుడు నాతపోధనవర్యుండు వినుము నీసంశయంబు వాపెద నని యతని కిట్లనియె.

409. ఆ. ఆదిదేవుఁ డైన యవ్విష్ణుఁ డఖలలో
కాభిరక్షణార్థ [1]మై జనించి
మహితతపము సేసె మైనాక శై లంబు
నందుఁ బెద్దకాల మథవుగుఱిచి.

410. సీ. పవనాశనుఁడు నూర్ధ్వకాహుండు నగుచు నవ్నారాయణుం డతిఘోరనిష్ఠఁ
జలుపునాతపమున సంతుష్టుఁ డై కాలశశిరేఖ [1]నొప్పారుజడముడియును
శూలపినాకాదిసు[2]మహాదాయుధముల వెలిఁగెడుచేతులు విలసదురగ
యజ్ఞోపవీతసమంచితవక్షుండు శోభిల్లఁగాఁ బొడసూపె శంభుఁ

---

407. 1. దళుకొత్తగ – ఇ. ట. 2. లకొయొరగ – పెక్కు ప్రతులు. 3. తనిర్వాసుం డగు వేద – అ. ఊ. క. గ. ష. కొన్ని ప్రతులు.

408. 1. నిరర్థక మయ్యె, మిథ్య యయ్యె – అని పాఠములు.

409. 1. మరుగుదెంచి – ఊ. ఏ.

410. 1. నొప్పిన – కొన్ని ప్రతులు. 2. మహితాయుధ – గ. జ. య. వీ; సునిశిత – ఉ. మ.

తే. డపుడు పద్మాతుఁ డవ్విరూపాతునకు ధ
రాతలము జానుపాణిశిరంబు లొంద
ప్రమొక్కి నిలుచుండి నుదుటిపై మోడ్చుఁగేలు
భక్తిఁ గదియించి యిట్లని ప్రస్తుతించె.

411. క. స్థావరములు జంగమములు
నీవలనం గలిగెఁ దద్వినిర్మలరక్షా
ప్రావీణ్యము దగఁ బ్రభువుల
[1]కేవారల కైన [2]నీవ యిత్తు మహేశా.

412. క. సురలాదిగఁ గలజీవులు
పురుషార్థచతుష్టయంబుఁ బొంది సుఖత్వ
స్ఫురణము నొందుట నీదగు
కరుణాతిశయంబు వడసి కాదె కపర్దీ.

413. క. వేదములు ధర్మ[1]వాచక
వాదంబులుఁ దద్విలాసవంతం బగుధా
త్రీదేవోత్కరము భవ
త్పాదుర్భావములు గావె [2]బాలేందుధరా.

414. క. వినుఁ దనుఁగా నతినిర్మల
మనస్సమాధిప్రకర్ష మగ్నతవలనం
గనుఁగొని తద్రూపభజన
మొనరించు మహాత్ముఁ డమృత మొందుఁ [1]బశుపతీ.

415. వ. ఆని మఱియు ననేకభంగులం బ్రస్తుతించి దేవా నిన్ను భక్తి భజియించు నాకు ననన్యసులభప్రభావం బొసంగు మని యభ్యర్థించుటయు దేవముఖ్యుం డగువిష్ణుదేవుం బ్రసన్నదృష్టి నాలోకించి యప్పరమేశ్వరుండు నీవు వర

---

411. 1. కేవిధమున కైన - బ. వ. 2. వరము లిత్తు - అ. బ.

413. 1. వాక్ప్రయ - స; పాలక వాదంబులు - వ. 2. పార్వతినాథా - త.

414. 1. పినాకీ - ఊ. ఏ.

[1]సురగంధర్వకిన్నరగరుడోరగాదిభూతంబుల నవలీల గెలిచి పరమతేజో విరాజమానుండ వై వర్తింపుము నీకు నస్త్రంబులశస్త్రంబుల నగ్నిజలంబుల నళనిసార్ద్రంబునను శుష్కంబునను స్థావరంబునను జంగమంబునను జావు నొప్పులు లేకుండంగలయవి దొడరిన నన్నైనజీయింపు మని వరం బిచ్చెం గావున నన్నారయణుం డవిజయ్యుం డై నెగడె నతనియంద జనియించిన నరుండును నట్టివాఁ డై కూడి సంచరించునరసఖుం డగునద్దేవుండు నిజ మాయావిశేషంబుల జగన్మోహనుం డై విహరించు నమ్మహాత్ము లిరువు రును దానవుల వధియించుటకును ధర్మసంస్థాపనంబు సేయుటకు నై వలసిన యప్పుడెల్లను జననాదికృత్యంబులు గైకొని [4]వినోదింతురు వారలు గదా యీకృష్ణార్జును లని చెప్పి కృష్ణద్వైపాయనుండు వెండియు ని ట్లనియె.

416. క. నీవుఁ దపస్తేజోవి
ద్యావిభవసమగ్రమూర్తి వగు వైవమ నీ
కే వినిపించెదఁ దెలియం
గా విను వారలకు నీకుఁ గలయంతరముల్.

417. తే. శుభ్ర మగు నుర్వియ్మృత్తిక సురుచిరంపుఁ
బ్రతిమ గావించికొని యందుఁ బరము నావ
హించి పూజావిశేషంబు లెల్లఁ జేసి
నీవు దొలుమేనఁ గొలిచితి నిష్ఠతోడ.

418. క. వారలు లింగాధిష్ఠా
నారూఢుఁగా నొనర్చి యర్చించిరి భ
వ్యారాధనపరు లై మును
గౌరిపతి నతులనియమకల్పన [1]వెలయన్.

---

415. 1. సురాసురగంధర్వ – ల. వ. వీ. శ. ష. హ. – కొన్ని ప్రతులు. 2. గెలువు మని– ల. వ. 3. విజేయుం డై – శ. ష. పెక్కు ప్రతులు. 4. విహరింతురు– ల.

418. 1. వేళన్ – కొన్ని ప్రతులు.

419. వ. ఎ త్తెఱంగునం జేసినను బరమేశ్వరారాధనంబు సర్వార్థసాధనం బగు నందును లింగంబునందుఁ బూజించుట [1]యర్చయుం దారాధించుటకంటె ననేక గుణంబు లెక్కుడు గావున లింగార్చనపరు లగువారల [2]నర్చారాధకుండ వగు నీకు నెట్లు జయింప వచ్చు మీమీపూర్వజన్మంబులయర్చనంబుల ఫలం బులు దారతమ్యంబులతో ననుభవింపవలవదే యని తెలియం బలుకుటయు నశ్వత్థామ పులకితాంగుండును సమాహితాంతరంగుండు నై రుద్రునిం దలంచి నమస్కరించి గేశవుం గొనియాడి పరాశరనందనున కభివందనంబు సేసిన నమ్మహామని యంతర్ధానంబు సేయఁ దానును మరలి వచ్చి నిజ రథారూఢుం డై యరుణగభస్తి యస్తగిరిసమీపంబున కరుగుటఁ గనుం గొనుచుఁ గురుపతిపాలికిం జని యతనికిం గాలోచితం బెటింగించినవాఁ డై బలంబులఁ దివియ నియమించె నట్లు తిరిగి దీనంబు లగు నాననంబులతోడం గౌరవులు విడిదలకుం బోయిరి పాండవులు బహుతూర్యనినదంబులు సింహ నాదంబులుం జెలంగం బొంగారినసముద్రంబుచందంబున నుల్లసిల్లుసైన్యంబు మగిడించికొని నిశ్చింతంబు లగునంతఃకరణంబులతోఁ గృష్ణోపలాలితు లగుచు నిజశిబిరంబులకుం జనిరి తదనంతరంబ ధనంజయుండు.

-: వేదవ్యాసమునీంద్రుఁ డర్జునునకుఁ బరమేశ్వరుమహిమ సెప్పుట :-

సం. 7-178-2

420. మ. మహనీయాకృతి సంయమిప్రవరు ధర్మస్ఫూర్తిసంకీర్తనీ
యు హుతాగ్నిప్రతిమానతేజుఁ గరుణాయుక్తుం [1]బ్రదీప్తాన్వయో
ద్వహు నాశ్చర్యకరప్రబోధనిధి వేదవ్యాసుఁ బుణ్యక్రియా
వహుఁ డై వచ్చినవాని నాగమముఖావాసాననాంభోరుహున్.

---

419. 1. వ్యక్తియందు, ప్రతిమయందు - అని పాఠములు. యవయవసమేతుం డైన యభవు నారాధించుటకంటె ననేక గుణంబు - ట. బ. వ; యెల్లపూజనంబులకు కారణంబు లెక్కు డగు - ఝ. న. 2. ప్రతిమారాధకుం డగు - కొన్ని ప్రతులు. 3. కడకుం - గ. జ.

420. 1. బ్రదీప్తాన్వయోద్వహు - శ. ష. - పెక్కు ప్రతులు; బ్రతీపాన్వయోద్వహు - వా. వీ.

421. వ. అంతంతం గనుంగొని యత్యంతవినయసంభ్రమంబులతో దండప్రణామంబు
సేసి యాసనార్ఘ్యపాద్యాదిపూజనంబుల నారాధించి సమీపభూమిం
గూర్చుండి కృతాంజలి యై సుప్రసన్నం బగునమ్మహాముని వదనంబు వీక్షించి.

422. తే. అవధరింపు మహోగ్ర కయ్యమున నేను
శాత్రవుల నేయఁ [1]బూనుచో సరభసముగ
నడరి ముందట నొకరుఁడు పుడమి నడుగు
లిడక [2]పావకనిభమూర్తి యెసక మెసఁగ.

423. చ. కిరణము లుల్లసిల్లఁ దనకేల నుదగ్రపుశూల ముండఁగా
బొరిఁబొరి నందు ఘోరముగఁ బుట్టిన శూలపరంపరల్ గరం
బరుదుగ వారినెల్లఁ దెగటార్పఁగ నే వెనుకఁ శరంబులం
గురియుచుఁ [1]జంపినాఁడ ననికొందు జయంబు సముద్భటంబుగన్.

424. క. అప్పురుషుఁ డెవ్వఁడో యని
యెప్పుడు మదిఁ దలఁతు నతని నేర్పడ నాకుం
దెప్ప [1]వలయు [2]నని యడిగిన
నప్పార్థున కిట్టు లనియె నమ్మునిప్రీతిన్.

425. వ. నీయడిగినయతండు.

426. ఉ. ఆది[1]కి నాది లోకముల కన్నిఁటికిం బ్రభుఁ [2]డవ్యయుండు వే
దాదిపవిత్రవాచక[3]సమగ్రపరిస్ఫుట[4]వాచ్యరూపుఁ డం

---

422. 1. జూచుచో - వ. కొన్ని ప్రతులు. 2. దినకరప్రతిమూర్తి - ఉ. క. మ. హా° పావకప్రభమూర్తి - కొన్ని ప్రతులు.

423. 1. జంపె నాగ గయికొందు జయంబు - ష; జంపినాడ నయికొందు జయంబు- అ. ఇ. ఏ. క. కొన్ని ప్రతులు.

424. 1. వలె నన్న పార్థున కప్పుడు మది సంతసిల్ల యమ్మునిప్రీతిన్ - ఉ. ర. 2. మీరన వుడు - ర.

426. 1. పినాకి - చ. 2. వవ్యయుండు - కొన్ని ప్రతులు. 3. సమగ్రపరిస్ఫుట గోచరుండు - స. 4. వాచ్యరూపు - అ. ఒ. ఓ. ఔ. క. గ; వాచ్యమాను, కీర్తనీయు, గోచరుడునంహో - అని పాఠములు; వాక్యరూపు - వా.

వోదళనప్రకారకశుభోదయకారకదివ్యనామ ముఁ డం
బాదయితుండు దృఙ్మహితఫాలుఁడు లోలుఁడు భక్తియుక్తికిన్.

427. క. యోగీంద్రుచిత్తకమలా
భోగమధుపవిభుఁడు ప్రకృతిపురుషాత్ముఁడు ని
ర్భోగస్వరూపుఁ డవ్య
క్తాగోచరుఁ డధికసులభుఁ డమలాత్మలకున్.

428. ఉ. నీలగళుండు శంకరుఁడు నిత్యుఁడు సత్యసురూపుఁ డుజ్జ్వల
జ్వాలమహానలప్రళయక ప్రచురామృత[1]వృష్టివిస్ఫుర
ద్భాలమృగాంకశేఖరుఁడు దైత్యకుల[2]ప్రవిదారణక్రియా
లోలపరశ్వధుండు [3]సకలుం డమలుండు ప్రియుండు శాంతికిన్.

429. వ. అని ప్రళంసించి [1]కవ్వడి గనినవాఁడు రుద్రుం డగుటఁ దేటపడచి దక్షమఖ
మథనత్రిపురమర్దనాదు లగు నద్దేవునిదివ్యలీల లుపన్యసించి మహాదేవపశుపతి
శివప్రముఖంబు లగు తదీయభవ్యనామంబులకుం బ్రవృత్తినిమిత్తంబు లగు
నర్థంబులు దెలియ [2]నిర్వచనంబు సేసి యట్టిపరమేశ్వరుండు నీకు వరదుం
డయి సన్నిధి సేసె నతనిం గని పెన్నిధిఁ గన్న వేదవోలెం గృతార్థుండ
వై తయ్యంధకాసురభంజనుకతంబున గడిందిపగ అడంగుదు రయ్యాదిమ
ధనుర్ధరుం డివ్విధంబున వైరివధం బాపాదింప నీకు గెలుపు గొనుట
పుకరం బయ్యె నీతపంబు పెంపునం దొల్లి సన్నిహితుం డై నీకుం బ్రియంబుగా
దివ్యాస్త్రంబు లొసంగె నంతటం దనివి సనక యిత్తెఱంగున భక్తపరాధీన
త్వంబు ప్రకటించె నీవు [3]పుణ్యాత్ముండ వప్పరమాత్మ నాత్మ నిలిపి నమస్క
రింపు మాసర్వలోకశరణ్య శరణంబు సొరు మక్కరుణాకరుండు శరణా

---

428. 1. దృష్టి - కొన్ని ప్రతులు. 2. ప్రళయాంతకక్రియా - ల. 3. కుళలుండు గలం డఘతాపశాంతికిన్ - స; డచలుం డమలుండు - ల.

429. 1. కవ్వడి నీ కనినవాడు రుద్రుం డని తేటపరచి - వ. వీ. శ. ష. 2. వ్యుత్పన్నం బులు సేసి - కొన్ని ప్రతులు. 3. మహావీరుండు - కొన్ని ప్రతులు. 4. మహాత్మా గుండ - ఇ.

గతులకు వాయురారోగ్యైశ్వర్యాదిసకలాభిమతంబులు నిత్యంబులుగాఁ బ్రసాదించు నని నిర్దేశించిన వయ్యర్జునుండు దండప్రణామపూర్వకంబుగా భక్తిరసాయత్తం బగుచిత్తంబునం [5]జంద్రధరు నెలకొలిపి సాంద్రానందం బనుభవించి సాత్యవతేయచరణంబుల కెఱంగిన నమ్మునీంద్రుం డయ్యింద్ర నందను నభినందించి సుఖవి గమ్మని దీవించి విజయంచేసె నని యిట్లు సంజ యుండు ధృతరాష్ట్రున కెఱింగించె నని జనమేజయునకు వైశంపాయనుండు సెప్పుటయు.

480. క. మునివర ద్రోణుని[1]వృత్తము
విని సంతుష్టుండ నైతి విను వేడుక నా
మనమునఁ దోడ్తో నొదవెడు
వినిపింపు దగంగ మీఁదివృత్తాంతంబున్.

481. వ. అని యడుగుటయు.

482. చ. అమరకిరీటకోటి[1]కలితారుణరత్నమరీచివీచికా
సముదయఖేల[2]నోల్లసనచారుపదాంబుజకాంతిపూర దు
ర్దమ[3]దనుసూనుసంచయవిదారణ చిత్తవిహారబోధనా
గమహితనాదనిర్వహణకౌతుక[4]విశ్రుత రక్షితాశ్రితా.

483. క. [1]జనవినుత బాదరాయణ
ముసీంద్ర వాగమృతనిధిసముద్భూతాహ్లో
దనకీర్తిసుధాకిరణా
వినతాఖిలభద్రకరణ విశ్రుత[2]చరణా.

---

5. నిందుధరు – కొన్ని ప్రతులు.

480. 1 వర్తన – కొన్ని ప్రతులు.

482. 1. ఘటితారుణ – బ. వ. 2. నోల్లసిత – వ. శ. ష. కొన్ని ప్రతులు. 3. దను జానుశాసన విధానత విత్తవిహార – స. 4. విశ్రుత – అ. ఆ. ఇ. ఈ. కొన్ని ప్రతులు; మిశ్రిత – వా.

483. 1. వినుతిపర – క. ఘ. హ; వినుతపద – కొన్ని ప్రతులు. 2. కరుణా – కొన్ని ప్రతులు.

434. మాలిని అమృతమయవిలాసా యాగ[1]భాస్వద్విలాసా
విమలహృదయరమ్యా [2]వీతరాగాదిగమ్యా
కమలభవనమస్యా గౌరవాధిక్యశస్యా
శమదమపరివర్తి శాశ్వతానందమూర్తీ.

గద్యము. ఇది శ్రీమదుభయకవిమిత్ర కొమ్మనామాత్య
పుత్ర బుధారాధనవిరాజి తిక్కనసోమయాజి ప్రణీతం
బయిన శ్రీమదాంధ్ర మహాభారతంబున
ద్రోణపర్వంబునందు సర్వంబును
బంచమాశ్వాసము.

శ్రీమదాంధ్ర మహాభారతము నందలి ద్రోణపర్వము సంపూర్ణము

---

434. 1. భాస్వద్విలాసా - వ; భోగోద్వికాసా - వా. 2. విశృతజ్ఞాన రమ్యా - ఏ. ర. వేదసారానుగమ్యా - వ. 3. సేవ్యా - కొన్ని ప్రతులు.

| పద్యము | పుట |
|---|---|
| అట్టియెడఁ గృష్ణార్జునులు | 28 |
| అట్టియెడ జయద్రథుండు | 141 |
| అట్టియెడ ధర్మతనయుం | 198 |
| అట్టియెడ ధృష్టద్యుమ్నుండు | 76 |
| అట్టియెడ నకులనందనుండు | 142 |
| అట్టియెడ నర్జునుండు | 211 |
| అట్టియెడ నీకొడుకు | 68 |
| అట్టియెడ నీకొడుకు | 118 |
| అట్టియెడ భీష్ముండు | 18 |
| అట్టియెడ శిఖండి | 220 |
| అట్టియెడ సౌబలుండు | 150 |
| అట్టి సంకులసమరంబున | 151 |
| అట్టి సంకులసమరంబున | 185 |
| అట్టి సమయంబున | 149 |
| అట్లు దనవారు మేలుచే | 59 |
| అట్లు దాఁకుటయు బకాంతకు | 160 |
| అట్లు దాఁకుటయు వారల | 187 |
| అట్లువచ్చునా గదఁగని | 156 |
| అట్లు శ్రుతాయువు మూర్ఛిల్లినం | 75 |
| అడరి కురుసేనపై | 215 |
| అడరిన దానవుండు | 165 |
| అడరెఁ గాళింగనాయకుం | 72 |
| అడవి దరికొనిన | 106 |
| అడిదముఁ బలుకయునుం | 156 |
| అడుగుటయు నతండతని | 145 |
| అతఁడు దానికిఁ దలఁకక | 185 |
| అతఁడు దివ్యాస్త్రజాలంబు | 221 |
| అతఁడు ధన్వియగుట | 163 |
| అతఁడు నొచ్చిన తఱి | 12 |
| అతఁడు నొచ్చియు నాఁటించె | 213 |
| అతఁడు మఱియును | 43 |
| అతఁడెంత సాటిచెప్పిన | 132 |

| పద్యము | పుట |
|---|---|
| అతఁ డొండొక విల్లెత్తిన | 195 |
| అతనింగాంచి యధిక | 203 |
| అతని కప్పుడెదుర | 219 |
| అతని జయించునంచు | 60 |
| అతనితో నిట్లనియె | 25 |
| అతని మునుమటు | 215 |
| అతని యరదంబు | 76 |
| అతని రథరక్షకులు | 155 |
| అతిగుహ్యంబిది | 40 |
| అతి దృఢంబగు పాఁతు | 5 |
| అతిరయమున గురుఁడు | 97 |
| అతులిత రథప్రతానో | 21 |
| అత్తటి నీతనయుం | 136 |
| అత్తటి సురఖచరాదుల | 29 |
| అత్తెఱంగాచరింపనుం | 229 |
| అదలిచిద్రోణుఁడు భీష్ముఁడు | 85 |
| అది యట్లుండెనప్పుడు | 161 |
| అది యట్లుండె నమానుష | 26 |
| అది యాభాణములెల్ల | 147 |
| అదియునుంగాక | 215 |
| అదియునుంగాక | 234 |
| అదియునుంగాక విను | 4 |
| అది శిక్షగాని రోషంబు | 233 |
| అధిప నానాప్రకార | 4 |
| అధిప నీతనయుండు | 28 |
| అధిప నీపు సెప్పినట్టిద | 13 |
| అధిప పాండుసుతుల | 7 |
| అధిప భీమసేనుఁ డడరిన | 132 |
| అధిప యోగీశ్వరేశ్వరుండైన | 45 |
| అనఘ నీకెదిర్చియని | 31 |
| అనయము నుగ్రంబగు | 45 |
| అనల జ్వాలలు పర్వు | 42 |

| పద్యము | పుట |
|---|---|
| అన విని గాంగేయుఁడక్కట | 31 |
| అన విని నవ్వి పాండవుల | 171 |
| అన విని నవ్వి యొక్కఁడు | 127 |
| అన విని భీష్మఁ డిట్టులను | 235 |
| అన విని యూఅడి నిద్రా | 146 |
| అనవుడు | 178 |
| అనవుడు | 202 |
| అనవుడు ధర్మతనయుండు | 61 |
| అనవుడు నతండు | 218 |
| అనవుడు నతండు దుర్దమ | 183 |
| అనవుడు నప్పరమేశ్వరుం | 42 |
| అనవుడు నప్పలుకులకు | 33 |
| అనవుడు నయ్యిరువురు | 191 |
| అనవుడు నవ్వికవ్వడికిం | 206 |
| అనవుడు నాంబికేయ | 186 |
| అనవుడు నేఁబెనఁగఁగ | 204 |
| అని తలంచి కుంభసంభవాది | 130 |
| అని తలంచి తొలంగి | 217 |
| అనితల నీవు పాండు | 114 |
| అని తెలివొందిన మొగంబుతో | 203 |
| అని తెలివొంది పలికిన | 235 |
| అని దేవాసురకోటి | 224 |
| అనినం గోపించి శిఖండియు | 209 |
| అనినం బ్రాగ్జ్యోతిషపతి | 172 |
| అనినఁ బ్రియమంది నగరికి | 180 |
| అనిన గుడాకేశు పలుకు | 36 |
| అనిన నట్లకాక యని | 114 |
| అనిన నట్లకాక యని | 230 |
| అనిన నాంబికేయుండు | 13 |
| అనిన నాతని పలుకులు | 212 |
| అనిన నా సూతనందనుం | 186 |
| అనిన విని కుంభసంభవుండు | 119 |
| అనిన విని కృష్ణుం | 206 |

| పద్యము | పుట |
|---|---|
| అనిన విని చిఱునవ్వు | 87 |
| అనిన విని దేవకీ | 33 |
| అనిన విని ధృతరాష్ట్రుం | 27 |
| అనిన విని ధృతరాష్ట్రుం | 45 |
| అనిన విని ధృతరాష్ట్రుండు | 102 |
| అనిన విని నదీసూనుండు | 161 |
| అనిన విని నవ్వి యతఁడె | 146 |
| అనిన విని నీపుత్రుండు | 34 |
| అనిన విని పరాశర | 3 |
| అనిన విని యచ్యుతుం | 40 |
| అనిన విని యతండట్లు | 63 |
| అనిన విని యతండట్లు | 81 |
| అనిన విని యతండట్లు | 182 |
| అనిన విని యతండు | 223 |
| అనిన విని యనిమిష | 68 |
| అనిన విని యమ్మనుజ | 7 |
| అనిన విని యరునుం | 91 |
| అనిన విని యాంబికేయుండు | 9 |
| అనిన విని యాంబికేయుఁడు | 25 |
| అనిన విని యా భూపాల | 148 |
| అనిన విని యోధవీరులం | 136 |
| అనిన విని వారలందఱు | 19 |
| అనిన విని విష్ణుఁడాజిష్ణుని | 66 |
| అనిన విని వైచిత్రవీర్యుండు | 6 |
| అనిన విని సంజయుం | 4 |
| అనిన విని సంజయుం | 13 |
| అనిన విని సంజయుం | 34 |
| అనిన విని సంజయుం | 88 |
| అనిన విని సంజయుం | 151 |
| అనిన విశ్వచ్చుండు | 194 |
| అనిన విశోకుండు | 135 |
| అనిన సవ్యసాచిసమయ | 96 |

| పద్యము | పుట |
|---|---|
| అని నియమించి కొలువు | 15 |
| అని నియోగించిన నతం | 181 |
| అని పలికి గాంగేయుం | 87 |
| అని పలికి గొనయంబు | 47 |
| అని పలికి దీనమానసుండగు | 231 |
| అని పలికినం బద్మనాభుండు | 175 |
| అని పలికిన విని | 177 |
| అని పలికిన విని | 207 |
| అని పలికిన శాంతనవునకుం | 204 |
| అని పలికి పారాశర్యం | 14 |
| అని పలికి పార్థునిం | 39 |
| అని పలికి యచ్యుతుండుచిత | 67 |
| అని పలికి యప్పరమ | 45 |
| అని పలికి యలుకవొడమి | 178 |
| అని పలికి యూరకుండెం | 231 |
| అని పలికి సంజయు కరంబు | 13 |
| అని పలికి సంరంభంబున | 88 |
| అని పలికి సమరప్రకారం | 218 |
| అని పలికి సుదర్శనంబుం | 94 |
| అని పలుకునంత | 197 |
| అని పలుమాటలాడి | 12 |
| అని పురికొల్పికొని | 110 |
| అని ప్రార్థించినం | 198 |
| అని బహుప్రకారంబులం | 12 |
| అని మఱియు ననేక | 116 |
| అని మఱియు నీదృశంబు | 40 |
| అని మఱియును | 38 |
| అని మఱియును | 179 |
| అనిమిషులప్డు సూచి | 227 |
| అనిమొన దేవదానవుల | 178 |
| అనిమొన నోర్తుభీష్మ | 206 |
| అని యగ్గించినం బొంగి | 62 |

| పద్యము | పుట |
|---|---|
| అని యగ్గించిరంత | 70 |
| అని యగ్గించె నంత | 77 |
| అని యతనికి దివ్యదృష్టి | 41 |
| అని యవ్వల నెఱింగించిన | 135 |
| అని యాడుతులువ మాటలు | 180 |
| అని యాతనివలనను | 164 |
| అని యిట్లయ్యిరువురు | 232 |
| అని యిట్లు నాలవనాఁడు | 114 |
| అనియె నని చెప్పిన | 161 |
| అనియె నప్పుడు గాంగేయుండు | 210 |
| అని యెఱింగించి బ్రహ్మ | 117 |
| అని రట్టియెడ | 124 |
| అనిలజ భీష్ములు దమతమ | 121 |
| అనిల తనూజుఁ డొక్కరుఁడు | 159 |
| అని వారలవలను సూప | 154 |
| అని వెండియు | 28 |
| అని వెండియుఁ బుండరీకాతుండు | 44 |
| అని వెండియు వివిధ | 40 |
| అని వేడికొని వినతుండయి | 116 |
| అని సంజయుండు పలవించు | 10 |
| అని సంజయుండు భీష్మా | 57 |
| అని సంప్రార్థనంబు నేసి | 43 |
| అని సకౌతుకంబుగా | 143 |
| అని సమయంబునేసి | 29 |
| అనుచుఁ బటుశక్తి నప్పార్థుని | 225 |
| అనుచు నేచి యెదిరిన | 93 |
| అనుచు మఱియు నయిదమ్ము | 210 |
| అనుచు మొనగడచి | 119 |
| అనుచు వగచు పలుకు | 189 |
| అనుజుఁడు వడ్డ శంఖుఁడు | 55 |
| అనుటయుఁ గౌరవులును | 230 |
| అనుటయుఁ గ్రీడియిట్టు | 206 |

| పద్యము | పుట |
|---|---|
| అనుటయు నట్లకాక | 91 |
| అనుటయు నతఁడిట్లను | 232 |
| అనుటయు నర్జునుండు | 194 |
| అనుటయు నాతం డిట్లను | 114 |
| అనుటయు నా సూతనందనుం | 207 |
| అనుటయు నిట్లను గంగా | 204 |
| అనుటయు వైశంపాయను | 1 |
| అనుటయు సంజయుండతని | 45 |
| అనుటయు సంజయుండది | 25 |
| అనుడు దయార్ద్రచిత్తు | 43 |
| అనుడు నతండు ఘోరముగ | 2 |
| అనుడు నతఁడు పాండవా | 192 |
| అను నట్టియెడ నర్జునుండు | 95 |
| అనునెడ శిఖండి చాపము | 225 |
| అనురూపములగు మాఱొడ్డనముల్ | 65 |
| అపరాహ్ణసంగతుండగు | 129 |
| అపరాహ్ణసమయమున | 139 |
| అపుడు నేరి భీముఁడతనికి | 174 |
| అప్పలుకు లాకర్ణించి | 226 |
| అప్పుడనూపభూపాలుండును | 170 |
| అప్పు డపరాహ్ణంబయ్యె | 110 |
| అప్పు డర్జునుండు కేశ | 97 |
| అప్పుడా కళింగపతి | 73 |
| అప్పు డింద్రనందనుండు | 147 |
| అప్పు డిరావంతుండు | 163 |
| అప్పుడు | 195 |
| అప్పుడు | 226 |
| అప్పుడు కృష్ణార్జునులు | 35 |
| అప్పుడు క్రోధమునంగను | 215 |
| అప్పుడు గయ్యంబు సాలించి | 57 |
| అప్పుడు గాంగేయుండు సేయు | 187 |
| అప్పుడు దేవవ్రతుండు | 225 |

| పద్యము | పుట |
|---|---|
| అప్పుడు ద్రౌపదేయులు | 183 |
| అప్పుడు ధర్మజ భీమ నకుల | 212 |
| అప్పుడు నెక్కుఁద్రు రథికుల | 184 |
| అప్పు డుబ్బి దుర్యోధనుఁడతి | 111 |
| అప్పు డుభయసైన్యంబుల | 183 |
| అప్పుడు భీష్ముఁ డెంతయు | 95 |
| అప్పుడు మధ్యందినమున | 137 |
| అప్పుడు మన బలంబుల | 188 |
| అప్పుడు రెండుసైన్యములు | 29 |
| అప్పుడు శల్యనందనుండు | 100 |
| అభిమన్యు ద్రుపదసుత | 105 |
| అమరతటినీతనూజుపై | 33 |
| అమరతరంగిణీ తనయు | 54 |
| అమరు తొడవుల వజ్రాంశు | 18 |
| అమ్మాట మనమునకు | 178 |
| అమ్మల నేనుఁగు కొమ్మల | 112 |
| అమ్మెయిఁ గౌరవులును | 120 |
| అయిదు నారసముల | 75 |
| అయిన నీతో నప్పటప్పటి | 194 |
| అయ్యవసరంబున | 111 |
| అయ్యవసరంబున గాంగేయుండు | 19 |
| అయ్యవసరంబున దుర్యోధనుండు | 64 |
| అయ్యాదవసింహుండు | 153 |
| అయ్యిరావతుం డొక్కరుండును | 165 |
| అయ్యేడ్పుతో నిట్లని | 10 |
| అరదంబు రవము సెలఁగఁగ | 107 |
| అరదంబులు పొడిపొడియై | 134 |
| అరదములు దీవులున్నత | 27 |
| అరదములు రథికవరులును | 82 |
| అరదములు సవరణలతో | 16 |
| అరిబలంబుపై నొక్క దివ్యాస్త్ర | 221 |
| అరుణములును సితంబులు | 27 |

| పద్యము | పుట |
|---|---|
| అర్కునుదయా స్తమయముల | 3 |
| అర్జున చూచితే మన | 194 |
| అర్జునుండడరి ద్రోణాచార్య | 186 |
| అర్జునుఁ డప్డు భీష్ముఁగని | 48 |
| అఱవఱలైన రథంబులు | 90 |
| అటిముటి గుట్టపుదడముల | 162 |
| అటిముటి నడరిన | 78 |
| అటిముటి నీకుమారవరు | 121 |
| అలయ కరయనోపిన | 229 |
| అలవి యెఱుంగనేరక | 60 |
| అలికి యతఁడు సూతుతల | 122 |
| అలిగి దశార్ణాధీశుఁడు | 173 |
| అలుకదక్కి నన్ను నధిక | 233 |
| అవని గంపింప లలిత | 94 |
| అవియెల్లను బ్రీఁగురియఁగ | 67 |
| అశని కల్పము లివి యర్జును | 225 |
| అసుర కినిసి కృతాంత | 167 |
| అసురదశన లీలావ్యా | 143 |
| ఆసుర వెండియుఁ బెక్కు | 184 |
| అస్త్రవర్షంబుఁ గురియంగ | 136 |

## ఆ

| | |
|---|---|
| ఆఖండల నందనుండును | 219 |
| ఆ ఘటోత్కచుండు దివిజులకు | 168 |
| ఆచార్య ప్రభృతులగు | 113 |
| ఆచార్యుఁ దీవ్రఘననారాచము | 70 |
| ఆతఁడు చిత్రసేనుని | 125 |
| ఆ తూపులు నటికి పరిస్ఫీతం | 213 |
| ఆత్మయోధులకెల్ల | 10 |
| ఆ ధృష్టద్యుమ్నుండును గలయ | 26 |
| ఆ ధృష్టద్యుమ్నుఁడు సక్రోధుండై | 70 |
| ఆ నినదము విని పాండవ | 28 |

| పద్యము | పుట |
|---|---|
| ఆపగా నందనుండు మురారి | 69 |
| ఆ పదివేవురు నెఱ | 191 |
| ఆపన్నిద్దఱు సైన్యాటోప | 137 |
| ఆపృషతపౌత్రుఁ డుద్ధత | 101 |
| ఆబెట్టిదంపుటంపఱచే | 195 |
| ఆరథనివహంబులు | 121 |
| ఆరయ వివృత స్వర్గద్వారము | 19 |
| ఆరాత్రి ధర్మతనయుండు | 59 |
| ఆరాత్రి నిన్ను వీడుకొని | 14 |
| ఆరెండు బలములందును | 28 |
| ఆ రౌతులు వీఁడు గాలుమానిసి | 164 |
| ఆర్తుఁడై యవ్వియోకుని | 134 |
| ఆర్వురును గడంగి హాయముల | 164 |
| ఆలోనన తెప్పిటిలయ | 183 |
| ఆలోనన తెలిసి మెఱుఁగు | 185 |
| ఆలోనన మెయిఁ దొమ్మిది | 190 |
| ఆ విల్లు ద్రుంచి రౌద్రరసావేశం | 137 |
| ఆ వెల్లువ శరజిహ్వాల | 69 |
| ఆ శౌర్యం బాసత్త్వం బాశీలం | 11 |
| ఆసమయంబునం గృపశల్య | 221 |
| ఆ సాత్యకి వేఱొక విల్లాసుర | 185 |
| ఆ సేనకుం దలకడచి | 96 |
| ఆ సౌభద్రుండుగ్రపువేసవి | 125 |

## ఇ

| | |
|---|---|
| ఇంకఁ బశ్చాత్తాపం బుడిగి | 133 |
| ఇంక నమ్మాటలాడుట | 162 |
| ఇంక నేమేనియుం జెప్ప | 228 |
| ఇంటం దెవులునఁ జచ్చుట | 19 |
| ఇంత పాపంబు సేయంగ | 37 |
| ఇచ్చటకి మీరలందఱు | 203 |
| ఇటు దగునయ్య కృష్ణ | 95 |

30. ఠ Theosophical Society Library, Adyar, Madras. No. 75075. Palmleaf. 1–124 leaves. The Manuscript also contains Aswamedha, Asramavasa, Mousala, Mahaprasthanika and Swargarohana Parvas. Condition fair.

31. ప్రపత్తికలు | For description of these symbols, please see the introduction of Volume I. Adi & Sabha parvas.

32. ఫ Theosophical Society Libray, Adyar, Madras. No. 75051. Bhishma, Drona, Karna, Salya parvas. Bhishma parva spread over 285 leaves. Condition injured but complete in extent.

———

# Critical Apparatus

## Drona Parva

1. ఌ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada No. 160/15. Palm leaf (same as discribed under ౯ (No. 12.) of Bhishma Parva).
2. ఎ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 159/15. Palm leaf. (Same as described under ఎ (No. 2) of Bhishma Parva.
3. ఇ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 142/15. Palm leaf.
4. ౘ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 210/16 (Same as described under ఎ (No. 7) of Bhishma Parva.)
5. ఉ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada, No.7/17 (Same as described under ఖ (No. 14) of Bhishma Parva).
6. ఊ Drona Parva. Osmania University Library, Hyderabad. No. 892. Palm leaf (Same as described under ఠ (No. 21) of Bhishma Parva).
7. ఎ Drona Parva. Osmania University Library, Hyderabad No. 888. Palm leaf (Same as described under ట (No. 20) of Bhishma Parva).
8. ఏ Drona Parva. Osmania University Library, Hyderabad. No. 952. (Same as described under ఝ (No. 19) of Bhishma Parva).
9. ఐ Drona Parva. Andhra Mahabharata Project, Osmania University. No. 193. (Same as described under ఘ (No. 24) of Bhishma Parva).
10. ఒ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 143/16. Palm leaf. (Same as described under ఙ (No. 23) of Bhishma Parva).
11. ఓ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 11/16. Palm leaf.

12. ఔ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 228/16. Palm leaf. 215 leaves. Complete. Condition Good. Nattam Subrahmaniyam presented the manuscript to Andhra Sahitya Parishat, Kakinada. This seems to be a Southern manuscript as the invocation reads as 'మీనాక్షీ సహాయం'

13. క Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 246/16. Palm leaf. Leaves 239. Complete and condition Good.

14. ఖ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada, No. 250/16. Palm leaf. Complete.

15 గ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 241/16. Palm leaf. Leaves 181. Complete. Condition Good. Writing is good. At the end of the work, the following verse is found along with date.

ఉరుసంతోషముతోడను
నిరతము జదువవలెనని నిగ్రహశక్తిన్
వెరవొప్ప ద్రోణపర్వను
ధర వెలయంగ వద్దిపర్తి శేషయ వ్రాసెన్.

Pramadi Phalghuna Suddha 4 Thursday. (17-2-1820) Scribe: Vaddiparthi Seshayya.

16. ఘ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 245/10. Palm leaf.

17. చ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 226/16. Palm leaf. Leaves 145. Complete. Condition very Good. Scribe : Vyasulu son of Jonnalagadda Muttanna copied as per the copy of Avantcha Ramanujulu. Date. Rakshasa Kartika Bahula 5 Jayavaram. (1-12-1795).

18. ఙ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 189/15. Palm leaf.

19. ఝ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 181/15. Palm leaf.

20. ఞ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 91/15. Palm leaf.

21. ఠ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 23/16. Palm leaf. Leaves 199. Condition fair and complete.

22. ఢ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 122/15. Palm leaf.

23. ణ Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 223/16. Palm leaf. 326 leaves. Manuscript contains Bhishma and Drona Parvas. (Same as described under ఉ (No. 5) of Bhishma Parva).

24. త Drona Parva. Andhra Sahitya Parishat, Kakinada. No. 145/16. Palm leaf.

25. ద Drona Parva. Andhra University Library, Waltair. No. T. 563. Palm leaf. Leaves 145. (Same as described under న (No. 25) of Bhishma Parva).

26. న Drona Parva. Andhra University Library, Waltiar. No T. 109. Palm leaf. (Same as described under ప (No. 26) of Bhishma Parva).

27. ప Drona Parva. Sri Venkateswara University, Tirupati. No. 582. Palm leaf. (Same as described under ఐ (No. 27) of Bhishma Parva).

28. ఐ Drona Parva. Sri Venkateswara University, Tirupati. No. 581. (Same as described under మ (No. 28) of Bhishma Parva).

29 మ Drona Parva. T. M. S. S. M. Library, Tanjore. No. M. 70. Palm leaf. Leaves 95. Condition not bad. Complete. Scribe. Peda Ayyaparaju son of Gurva Raju, grandson of Ayyaparaju who belonged to Kowndinya Gotra, Apastambha sutra, Yazurveda, Completed copying of the manuscript on the evening of Wednesday Adhika Vaisakha Suddha 11 of Pramoduta Samvastara. Saka 1612. (9–4–1690).

30. య Drona parva. T. M. S. S. M. Library Tanjore. No. 68. palm leaf. Leaves 122. Condition good, and complete. No details are given.

31. ర Drona Parva. Theosophical Society, Library, Adyar, Madras. No. 74861. Palm leaf. Leaves 155. Complete and condition good. Date: Vikriti Kartika Bahula 10 Wednesday. (12–11–1770).

32 ఇతర పుస్తకములు | For full description of these symbols, please see the introduction of Volume I. Adi & Sabha Parvas.

33. ఱ Drona Parva. Theosophical Society Library, Adyar, Madras No.74793. palm leaf. Leaves 152. Incomplete. Stopped with verse No. 398 in 5th Canto. Condition fair but last leaves are missing.

———

# శ్రీ మదాంధ్ర మహాభారతము

## భీష్మ - ద్రోణ పర్వములు

— (o) —

## మహాభారతము - యుద్ధతంత్రము

ప్రాచీనభారతీయులు పంటపొలమును - బంటుపొలమును సమానాదరముతో చూచెడి వారు. హలముపట్టి భూమిని సస్యశ్యామలముగా చేసెడివారు. చలముపట్టి వీరస్వర్గమును చూర గొని కీర్తికౌముదులను వెదజల్లెడివారు "ఇదమ్ బ్రాహ్మ్యమ్ - ఇదమ్ క్షాత్రం - శాపాదపిశరా దపి" అని భంగించెడివారు. యోగముచేత తను త్యాగము చేయువారును, రణభూమియందు వీరమరణము పొందువారును - ఉభయులును సూర్యమండలము భేదించుకొని పోవుదురని వారు విశ్వసించిరి. 'హతోవాప్రాప్స్యసి స్వర్గమ్ - జిత్వావా భోక్ష్యసే మహీమ్' అని శ్రీకృష్ణుడు అర్జునుని ప్రబోధించెను. రణమును యజ్ఞముగా రూపకల్పన చేయుట భారతీయ వాఙ్మయము లందు తరుచు కన్పించును. మహాభారతము కర్ణపర్వము చివర ఈ భావము చక్కగా ప్రకటింప బడినది.

"అనలుడు భాస్కరుండును సుధాంశుఁడు నధ్వరసంప్రవర్తకుల్
వినుము నరేంద్ర యీ క్రతువు విష్ణుమయం బిది నిర్వహించి ర
ర్జునుఁడును గర్ణుఁడున్ సమరరూపమునం దగ నీ ప్రబంధ మిం
పొనరఁ బఠించినన్ వినిన నొందు నరుం జిరసౌఖ్యసంపదల్."

(కర్ణ-3-397)

ఇది వీరజాతుల ఆలోచనాపద్ధతి. వీరజాతులకు గాని స్వాతంత్ర్యములవడదు. అలవడినను నిలువదు.

భారతీయుల యుద్ధతంత్రవిజ్ఞానమునకు మహాభారతయుద్ధము పరాకాష్ఠయని చెప్ప వొప్పును. ఇంత దీర్ఘవ్యవధియు, ఇంత సైన్యబాహుళ్యము, ఏకత్ర సమావిష్టులైన ఇందరు అతిరథ మహారథులు, ఇంత వ్యూహవిజ్ఞానము మరి యే యితర ప్రాచీన సంగ్రామమునందును మనకు గాన్పించుటలేదు. దేవాసురసంగ్రామములు జరిగినవనియే కాని వాని తీరుతెన్నులు

మనకు తెలియరావు. రామాయణమునందు మహాయుద్ధవర్ణన కలదు. కాని యందు పాల్గొనిన వారిలో రామలక్ష్మణులును రావణేంద్రజిత్తులును తప్ప తక్కినవారందరును ప్రుక్కడిమూక లనియే చెప్పవచ్చును. రామలక్ష్మణు లిరువురే పరమధానుష్కులు. రావణుడును ఆతని కుమారుడును ధనుర్వేదవిదులైనను దాశరథులకు ఈడుకారు. రాక్షసులును వానరులును గూడ ప్రధానముగ దేహబలముమీద ఆధారపడినవారే. వారి ఆయుధములు శిలలు వృక్షములు ముసలములు మొదలయినవి. యుద్ధతంత్ర కౌశలమును బట్టి చూచినచో రామరావణయుద్ధము దొమ్మియుద్ధముగా మాత్రమే భాసించును. రాక్షసులు కూటయుద్ధనిపుణులు. ఇంద్రజిత్తు మాయాయుద్ధమును సాగించుటకు యత్నించి విఫలుడయ్యెను. శ్రీరాముడు అలౌకిక వీరుడు. ఆయన మూర్తీభవించిన ధర్మము. 'రామః సత్యసంగరః' అనియు 'యస్యబిభ్యతి దేవాశ్చ జాతరోషస్యసంయుగే' అనియు వాల్మీకి ఆయనను సంభావించెను.

## ఋగ్వేద కాలము-దాశరాజసంగ్రామము

రామాయణకాలమునకు ఇంకను వెనుకకు పోయి వేదయుగమునందే యుద్ధతంత్ర బీజములను మనము కాంతుము. రుద్రుడు యుద్ధాధిదేవతగను బిభేతవ్యుడుగను వేదమునందు కాన్పించును ఆయనకోపము భయంకరమైనది. ప్రసాదము శుభకరమైనది. ఆయన చాప ధారి "నమస్తే రుద్ర మన్యవ ఉతోత ఇషవే నమః నమస్తే అస్తుధన్వనే" ఓ రుద్రా! నీకోపమునకు నమస్కారము. నీశరమునకు నమస్కారము. నీధనస్సునకు నమస్కారము! దీనినిబట్టి వేద కాలమునకే ఆర్యులయందు ధనుర్వేదవిజ్ఞానము నెలకొనె ననుట విదితమగుచున్నది. ఋగ్వేదములో వర్ణింపబడిన దాశరాజయుద్ధము నందు రణసంబంధమైన ఎత్తుగడలు, దానికి ప్రతివిధానములు మొదలైనవి మనకు కన్పించును.

దివోదాసుని కుమారుడైన సుదాసుడు ఆర్యరాజన్యుడు. తండ్రివలెనే ఈతడును గొప్పవిజేత. ఆకాలమునం దార్యులు సింధునదికి ఉపనదులైన పంచనదుల ప్రాంతమున వసించు చుండిరి. వారు యజ్ఞశీలురై ఇంద్రుడు వరుణుడు, అగ్ని, మిత్రుడు, మరుత్తులు మున్నగు దేవతులను ఆరాధించుచుండిరి. పంచనదముల కావల అనార్యజనులు బలవత్తరులై దుర్గాది బలిష్ఠయుద్ధసాధనములు గలిగియుండిరి. ఆర్యగణములలో భరతులు, యదువులు, అనువులు, ద్రుహ్యులు మున్నగు తెగలవారుండిరి, భరతులకే తృత్సులని పేరు గలదని సాయణాచార్యులవారు వచించిరి. దివోదాససుదాసులు భరత – తృత్సుగణమునకు చెందిననారు. వీరులైన భరతగణమువారు ఇతర ఆర్యగణములను అనార్యులను గూడ జయించి ఏకచ్ఛత్రాధిపత్యమును స్థాపించుటకు బద్ధకంకణులై యుండిరి. దివోదాస సుదాసులకు భారద్వాజులు, వాసిష్ఠులు విశ్వామిత్రుడు క్రమముగా పురోహితులుగా నుండిరి. ఆకాలపు పురోహితులు కేవలకర్మకాండ యందు మాత్రమే సహాయులు కారు. తమయాజ్యులైన రాజులకు సంగ్రామములందు మంత్రబలముచేతను, బుద్ధిసంపదచేతను, భుజబలముచేతను గూడ తోడ్పడుచు వారిపక్షమున దేవతలను స్తుతించుచు కవులుగా కూడ వేరుగాంచిరి.

సుదాసుని నాయకత్వమున భరతగణమువారు ప్రాచ్యదేశముపై విజయమునకు నడుముకట్టిరి. దీనిని హర్షింపని ఆర్యానార్య రాజన్యులందరను కలిసి పదిమంది రాజులు ఒక బల వత్తరమైన సమాఖ్యగా ఏర్పడి సుదాసుని కడ్డమై నిలిచిరి. ఇదియే ఋగ్వేదప్రసిద్ధమైన దాశరాజయుద్ధము. సుదాసుడు విజయయాత్రను ప్రారంభించి అసిక్ని (చీనాబునది) పరుష్ణి (రావినది) నదుల యంతర్వేదిని ప్రవేశించెను. దాశరాజసమాఖ్యవారు పరుష్ణినది దక్షిణతీర మున విడిసి యుండిరి. సుదాసుని మున్మందుకు ఎలయించుకొని వచ్చుటకై కాబోలు వారు తమమిత్రవర్గమైన యదువులు భృగువులు మున్నగువారిని ప్రేరేపించి సుదాసుని పశుమైన మత్స్యజనపదముపై కవియించిరి. యదువులు మున్నగువారికి తుర్వశు డనువాడు నాయకుడై మాత్స్యులగోధనమును హరించెను. ఈ తుర్వశుడు మహాభారతము దక్షిణ గోగ్రహణము నందు మనకు పరిచితుడైన సుశర్మవంటివాడుగా నున్నాడు. తనమిత్రవర్గసహాయార్థమై సుదా సుడు అసిక్నినదిని దాటివచ్చి, పరుష్ణి – అసిక్న నదులనడుమ విడిసి యుండెను.

## సుదాసుని తిరోగమనయుక్తి

ఈ యదను గైకొని దాశరాజకూటమువారు ఒక గొప్ప పన్నుగడను ప్రయోగించిరి. సుదాసుడు తుర్వశునితో యుద్ధము నందు చిక్కి తలమునకలుగా ఉన్నప్పుడు ఆతని సైన్యముల మీదికి పరుష్ణినదీప్రవాహములను విడువవలెనని వారు ఉపాయమును పన్నిరి. పరుష్ణినది గట్టు లను తెగగొట్టినచో వెల్లువలు సుదాసుని ముంచెత్తి ఆతని సర్వనాశనము కావించు ననియు, ఆ యలజడిలో తా మాతనిని తుదముట్టింప వచ్చుననియు వారి మంత్రాంగమై యుండును.

పరుష్ణినదికి ఎగువభాగమునందు వైకర్ణులను జనులుండిరి. వీరు సుదాసునకు వ్యతిరేకులు. దాశరాజసమాఖ్యకు అనుకూలురు. అట్లు ప్రేరేపింపబడి వైకర్ణజనులు తమ దిగువ భాగము నందు పరుష్ణినదికి గండ్లు కావించి నదీజలములను పల్లపుప్రాంతములపై ఉవ్వెత్తుగ విడిచిరి. ఈ యమోఘమైన ఎత్తుగడలో సుదాసుడును ఆతని సైన్యములును నశింపవలసి యుండెను. కాని అదృష్టవశమున వసిష్ఠులవారి దూరదృష్టిచేతను కాబోలు సుదాసుడు సర్వనాశము నుండి తప్పించుకొనెను. పరుష్ణినది వరదజలముల నుండి దూరముగా తమ సైన్యమును అసిక్ని నది వంకకు ఉపసంహరించు కొనుటచే ఇది సాధ్యపడెను. సమాఖ్యపశుము వారి మిత్రుడైన తుర్వ శుడు మాత్రము ఆవరదలను తప్పించుకొనలేక అందే నశించెనట. తానొకటి తలచిన దైవ మొకటితలచినట్లైనది దాశరాజకూటమువారికి వినాశమునుండి సుదాసుని తప్పించి నందులకై వసిష్ఠమహర్షి ఇంద్రుని మిన్నగా స్తుతించెను.

ఈలోపులో పదిమందిప్రభువులు సుదాసుని వెన్నంటవలెనను సంకల్పముతో పరుష్ణి నదిని దాటి ఉత్తరతీరమునకు వచ్చిస్కంధావారమును నెలకొల్పు కొనిరి. ఇప్పుడు సుదాసుని

---

1. వివరములకై చూడు "లక్ష్మీరంజనవ్యాసావళి" దాశరాజ్ఞయుద్ధము, పుటలు – 261 – 277.

స్థితి మిక్కిలి ఇరకాటమున పడెను. పరుష్ణివరదలచే సైన్యము కొంత చెల్లాచెదరయ్యెను. శత్రువులు విక్రాంతితో సమీపించు చున్నారు. తానింకను అసిక్నినదికి దక్షిణతీరమునసే ఉండెను. ఈ వంకనుండి యాతనికి మరొక ప్రమాదము ఎదురయ్యెను. అసిక్ని నదికే ప్రాచీన కాలమున యమున అను పేరుకూడ ఉండెను. యమునానదీ తీరమున భేదనామకుడగు అనార్య ప్రభు వొకడుండెను. వీడు జరాసంధునివలె దురంతపరాక్రముడు దుర్జనుడు ఇంద్రుని ఆరాధించు వారిని వీడు బాధించుచుండెనట. సుదాసునకీతడు ప్రబలవిరోధి. తనపార్ష్ణి దేశమునందు విజృంభించి యున్న భేదుని నిర్మూలింపక సుదాసుడు ముందుకు పోయినచో వాడు సుదాసుని వెనుకనుండి దెబ్బతీయవచ్చును. లేదా ఆతని రాజ్యముపై బడి నష్టము కలిగింపవచ్చును. భేదుని ఉన్మూలింపక దాశరాజవర్గమువారి నెదుర్కొనుట ప్రమాదకరమని తెల్లమయ్యెను. సుదాసుడు మహా శూరుడును వజ్రసంకల్పుడును కాకున్నచో ఆతని యాటకట్టి యుండును మహానీతివిదుడైన వసిష్ఠమహర్షి యాతనికి ఉపాయము చెప్పువాడు గానుండెనుగదా. కర్తవ్యనిర్ణయమును చేసి కొనుచున్నసుదాసునకు ఇంద్రప్రసాదముచే మిత్రసహాయము లభించెను. ఆతనికి మిత్రకక్షీయులైన పక్థసులు అవినాసులు భలాసనులు మున్నగు గణములవారు ఈయావత్సమయమున సుదాసునకు కాసటగా వచ్చిరి. ఇట్లు మిత్రబలముచే సంవర్ధితబలుడైన సుదాసుడు కాలహరణము చేయక భేదనాయకుని పైపడి ఆతనిని రూపుమాపెను. ఇది మహాయుద్ధమునందే జరిగెనో లేక నయవంచనచే జరిగెనో తెలియదు. భేదుడు సంహరింపబడుటచే సుదాసునకు పార్ష్ణిభాగమునుండి రాగల మహాప్రమాదము నివారిత మయ్యెను. ఈ పోరాటమునం దాతనికి పెక్కుయుద్ధాశ్వములును లభించినట్లు కాన్పించును. దాశరాజ సమాఖ్యపై బడి దానిని భేదించుటకీ యుద్ధాంగమాతనికి విస్తారముగా ఉపకరించెను.

సుదాసునిశత్రువు లీవర కాతని వెనుకభాగముపై విజృంభించి యాతనికి తనవ్యూహమును సమకూర్చు కొనుటకు అవకాశము ఈయకుండవలసి యుండెను. కాని వారట్లు చేసినట్లు కాన్పించదు. అమూల్యమైనకాలమును వారు వృథబుచ్చిరి. సుదాసుడు మాత్రము మిక్కిలి జాగృతుడై యుండెను, శత్రువులు తనపై బడు అవకాశమును వారి కీయక తానే వారి పైబడి నిర్మూలించుటకు నిశ్చయించుకొని యుండెను. ఇప్పటి యాతని వ్యూహ మిట్లున్నది. ఆతనికి పార్ష్ణిభాగమున ప్రమాదములేదు. కావున పరుష్ణినది యుత్తరపుటొడ్డున విడిసియున్న దాశరాజసమాఖ్య వైపు సైన్యముల నడపెను. ఆతని వామపార్శ్వమున రివు పటీయులగు వైకర్ణజనులుండిరి. దాశరాజుల ప్రధానసైన్యముతో తాను తలపడుటకుముందే వైకర్ణజనులనెడి కంటకమును నిర్మూలించుట క్షేమమని యెంచి ఆత డట్లు కావించెను. సమాఖ్యపటుమువారు వైకర్ణజనుల కేల ఆపదలో తోడ్పడలేదో ఊహింపజాలము. సుదాసుడు భేదనాయకుని జయించుటతో దాశరాజపటుమువారు దిగ్భ్రాంతి చెంది విక్రమవ్యూహమును విడిచి సంరక్షకవ్యూహము నాశ్రయించి యుండవచ్చును. లేదా రామాయణయుద్ధమునందు రావణుని వలె దుర్భరమైన ఆత్మవిశ్వాసముతో అల్పసైన్యపరివృతుడగు సుదాసుడు తమ్మేమి

చేయజాలు నని ఉపేక్ష వహించిరేమో ఎట్లైనను విక్రమవ్యూహమును సుదాసునిపరము చేసి యూరకుండిరి.

## సుదాసుని విజయము

సుదాసుడు పరుష్ణినదీతీరముపై పు వాహినులను తరలించెను. ఆతనికి దైవ మనుకూలించెను. ఒక పెనుతుపాను వీవ నారంభించెను. దాశరాజసైన్యములు చికాకుపడి భ్రమత్తములై యుండెను. ఈ యదను చూచుకొని సుదాసుడు శత్రువులపై హఠాత్తుగ విరుచుకొని పడెను. వారు యుద్ధము చేయలేక చెల్లాచెదరై పరుగెత్త జొచ్చిరి. గాలివాన చే పరుష్ణినది వెల్లువలకు లోనయ్యెను. కొండలపై మంచు కరిగి వరదలు వచ్చినను వచ్చియుండ వచ్చును. దాశరాజ సైన్యములు పెక్కులు నదిలోపడి మరణించెను. వారు దక్షిణమునకు పారిపోవుటకును వీలు లేకుండెను. అసిక్ని–పరుష్ణి నదుల సంగమస్థానము సమీపమునందే యుండెను. అదియును జలార్ణవ మయ్యెను. ఏ దిక్కునకు పలాయనము చెందుటకును వీలులేక సమాఖ్యవీరులు నిర్దయగ సంహరింపబడిరి. అసంఖ్యాకులు నదీజలములలో మడిసిరి. ఇంద్రావరుణుల ప్రసాదముచే సుదాసునకు అఖండవిజయము అపారమైన కొల్లధనము లభించెను. ఆతని ఘనవిజయమునకు ఆశ్చర్యపడి కవులిట్లు దేవతల స్తుతించిరి. "ఇంద్రుడు దరిద్రునిచేత మహాదానము చేయించెను. మేకపిల్లచేత సింహమును చంపించెను. సూదిమొనతో యూపస్తంభమునకు బెజ్జము పొడిపించెను".

దాశరాజ సంగ్రామము నందు రెండుమూడు విషయములు గుర్తింప వచ్చును. మనుష్య యత్న మెంత యున్నను దైవ మనుకూలించిన గాని కార్యసిద్ధి కలుగదు. మహాభారతమునందు ధృతరాష్ట్రుడు దీనిని గూర్చియే తరుచు వాపోవు చుండును ఋగ్వేదకాలము నకే మత్స్యజనపదము గోసంపదకు వాసికెక్కి యుండెను. మహాభారత మందలి గోగ్రహణ వృత్తాంతమునకు నాంది ఋగ్వేదమునందే లభించు చున్నది. ఈకాలమునఆర్యుల యుద్ధసాధనము లెట్టివి అనుప్రశ్న జనించును ధనుర్బాణములు వారికి తెలిసి యుండ వచ్చును కాని ధనుర్వేదము ఎక్కువసాధన పొంద లేదేమో అనిపించును. భరతవీరులు గోసంపదను వెదకికొనుచు ప్రాగ్దిశకు పోవునప్పుడు వారు పెద్దగండ్రగొడ్డళ్ళను ధరించినట్లు వర్ణింప బడినది. "యువాం నరాపశ్య మానాస ఆప్యం ప్రాచాగవ్యంతః పృథుపర్మవోయయుః" ఓ ఇంద్రావరుణులారా ! మీ బంధుభావమును చూచుకొని గోవులను ఆచ్ఛించుచు (జనులు) పృథుపర్మవులై తూర్పుదిక్కునకు పోవుచున్నారు. నాయకులైన వీరులు శరచాపములతోను సామాన్యసైనికులు గండ్రగొడ్డళ్లు మొదలగు వానితోను యుద్ధముచేసి యుందురు. యజుర్వేదకాలమునకు ధనుర్విద్య చక్కగా అభ్యస్త మయ్యెను కావుననే రుద్రుని ప్రశంస యందు ధనుర్బాణములు తరుచు వినవచ్చును. యుద్ధసాధనము లెట్టివైనను ఋగ్వేదకాలమునకే యుద్ధతంత్రము గొప్ప ప్రావీణ్యము పొందెనను గమనింపదగినది. యుద్ధయుక్తి (Strategy), ఆకాలమువారికిని బాగుగా తెలిసియుండుట దాశరాజ సమాఖ్యవారు జలార్ణవము కల్పించుటలోను, సుదాసుడు ఉపాయముగ తిరోగమనము చేయుటలోను మనము చూతుము. అననుకూల సమయమునను అననుకూలపరిస్థితుల

యందును శత్రువును నిర్బంధముగా రణమునకు దింపుటయే నిపుణుడైన సేనాని చేయు విధానము ఇది యంతయు దాశరాజయుద్ధమునందు పుష్కలముగా గలదు.

## మహాభారత కాలము- సంగ్రామ శాస్త్ర పురోగతి

మహాభారతకాలమునకు భారతీయుల యుద్ధశాస్త్ర పరిజ్ఞానము విశేషపురోగతి నొందినది. సైనికజీవితమే ముఖ్యధర్మముగా గల క్షత్రియజాతి ప్రాధాన్యము నొందుట – యుద్ధ సాధనములు యుద్ధాంగములు స్పష్టరేఖలతో ఏర్పడుట – యుద్ధయుక్తి – వ్యూహ నిర్మాణ పాండిత్యము అభివృద్ధి నొందుట – ఈమున్నగునవి మహాభారతయుద్ధము యొక్క ముఖ్య లక్షణములు.

## క్షత్రియజాతి ప్రాధాన్యము

మహాభారతకాలమునకు వర్ణాశ్రమవ్యవస్థ దేశములో నిరూఢమయ్యెను. దుర్బలులను రక్షించుట రాజ్యధర్మము. దానికి దండ మవసరము ఈదండ వ్యాపారము అనగా ప్రజారక్షణ వ్యాపారమునకై ఒకకులము ఏర్పడుట హిందూమతమునందలి ప్రత్యేక వ్యవస్థ. క్షత్రియుని ధర్మము ప్రజాపాలనము – ప్రజారక్షణము అని నాటివారు భావించిరి ఈ గురుతరబాధ్యతను నిర్వహించువా రగుటచే సంఘమునందు క్షత్రియుల కధిక ప్రాధాన్యము కలిగెను క్షత్రియులలో దుష్టులు దురాగ్రహాపేక్షితులును బయలుదేరి ప్రజాపీడనము కూడ జరుగు చుండెను. వీరి యౌద్ధత్యమును అడచుటకు సంఘము నందితరవర్గములవారు పూనుకొనుచుండిరి. మహాభారతారంభమునందే శమంతపంచకవృత్తాంతముకలదు. (ఆది-1-78,79) త్రేతాద్వాపరసంధియందు పరశురాముడు క్షత్రియజాతిపై కోపించి యిరువదియొక్కమారు వారిని చంపి, రక్తపుమడుగులు కట్టించె ననియు, ఆ మడుగులే శమంతపంచక మనబడు ననియు అదిపుణ్యక్షేత్ర మనియు వర్ణింపనైనది. దీనినిబట్టియే ఆనాటి కొందరుక్షత్రియుల ఔద్ధత్యము తెల్ల యగుచున్నది. మహాభారతమందలి ద్రోణ ద్రుపదవృత్తాంతము గూడ దీనినే బలపరచు చున్నది. దుర్భర దారిద్ర్యపీడితుడై ద్రోణుడు తన్ను సమీపించి నప్పుడు ద్రుపదుడన్నమాటలు క్షత్రియజాతియౌద్ధత్యమునకు నిదర్శనము (ఆది-5-203) ఇట్టివారు కొందరున్నను ఆ నాటిక్షత్రియు లందరును ప్రజాపీడకు లనుటకు గాదు. భీష్ముడు ధర్మరాజు మున్నగు వినీతులైన క్షత్రియసత్తము లెందరో వినవత్తురు

యుద్ధమే ప్రధానవృత్తిగా గల ఒకకుల ముండుట రణపాండిత్యమునకు దోహదకారి అయెను. ఈకాలమున ధనుఃకౌశలము అనిదంపూర్వమై విలసిల్లెను. గదాయుద్ధనైపుణ్యము మేర మీరెను. ఖడ్గసాధనము కూడ ప్రకర్ష నందెను. దీనికి మాదేయుడైన నకులుడు ఉదాహరణముగా చెప్పబడు చున్నాడు. సేనాంగాములైన రథ గజతురగ పదాతులు సంఘాతముగను ప్రత్యేకముగను సుశిక్షణకుగురియయ్యెను. వ్యూహజ్ఞానము ఈకాలమున ప్రదర్శింప బడి నంత నిశితముగా మహాభారతపూర్వకాలమునను, అనంతరకాలమునను ప్రదర్శింప బడెనా యను సందియమును కలిగించును.

ధనుర్వేదపు పరమప్రావీణ్యమునకు పరశురాముడు, గాంగేయుడు, ద్రోణుడు, అర్జునుడు మున్నగువారు పేరొక్కన దగినవారు. ధనుస్సుతో వీరుసాధించిన కార్యములు అద్భుతావహముగా నుండును. ఇవి యతిశయోక్తులను భావము జనింపచేయు చుండును. గాంగేయుడు బాల్యమునందు ధనువభ్యసించుచు బాణములతో గంగాప్రవాహమునకు సేతువు నిర్మించుట చూచి తండ్రియైన శంతనుడుకూడ ఆశ్చర్యభరితు డాయెను. (ఆది-4-164,165) ఆకాలమున ప్రసిద్ధ ధనురాచార్యులలో భార్గవరాము డగ్రేసరుడు. గాంగేయుడీ యాచార్యునివద్ద చాపవిద్యను గ్రహించి గురువును మించినశిష్యుడుగా వర్ధిల్లెను. కాశీరాజుకూతురగు అంబవిషయమై భీష్ముడు తనగురుని అనుచితాదేశమును పాటింపలేక శత్రుభయంకరుడగు పరశురాముని తో పెక్కుదినములు హోరాహోరిని పోరాడి ఆతనిని 'జితోస్మి' యనిపించెను. కౌరవపక్షమున మాననీయులై మహా ధానుష్కులలో అగ్రేసరుడు కుంభజన్ముడైన ద్రోణాచార్యుడు, ఉద్యోగపర్వమునందు స్వపక్ష పరపక్ష వీరుల బలాబలముల నుగ్గడించుచు భీష్ముడు ద్రోణుని ప్రశంసించినవిధానము నిరుపమానము. ద్రుపదునిచే అవమానింపబడి ద్రోణుడు కౌరవరాజ్యమున ఆశ్రయము కోరివచ్చెను. హస్తినాపురముబయట రాజకూరులు క్రీడావశమున ఒకకందుకమును నూతిలోపడవైచి దానిని వెలువరించుమార్గములేక మిన్నకుండిరి. అప్పుడు భారద్వాజుడు బాణరజ్జువునుకట్టి కందుకమును నూతిలోనుండి వెలువరించి తనయద్భుతనైపుణ్యమును చూపెను. నాటినుండియు ఆతడుహస్తినాపురమునందు ధనుర్విద్యాచార్యుడై మకాలిక రాజకుమారు లందరకును విలువిద్యను శిక్షించెను.

కుంతీనందనుడగు అర్జునుని మించిన మహాధానుష్కుడు కాలరంగమునం దెన్నడును ఏదేశమునను అవతరించినట్లు వినము. కౌసల్యానందనుడైన శ్రీరాముడొక్కడే ఆతనికి సాటి రాగల వీరవరేణ్యుడు. వీరిద్దరును భారతీయచరిత్రకే అలంకారప్రాయులు. ఇద్దరును సత్త్వస్వభావులే. ఆడినమాట తప్పనివారే. అర్జునుని జననసమయమున ఈతడు పరమాస్త్ర వేదియై ఇంద్రాదుల కూడ ఓడించునని దివ్యవాణి ప్రశంసించెను. (ఆది. 5-124) అస్త్రవిద్యాసాధనము నందీతని శ్రద్ధయు అభినివేశమును అనన్యసాధ్యములు. ఈతడు ద్రోణుని ప్రియశిష్యుడు, విలువిద్యయందు పార్థునిమించు వీరుడు లేకుండ నేర్పుదు నని యాచార్యుడు ప్రతిజ్ఞ చేసెను. (ఆది. 5-239,240) గురునందనుడైన యశ్వత్థామ అర్జునుని యెడ మత్సరగ్రస్తుడై యుండెను. కార్ముకవిద్య యందాతడు తనను మించిపోవు నని యాశాటము. అర్జునునకు చీకటిలో అన్నము పెట్టవలదని యశ్వత్థామ వంటవానికి రహస్యమున ఉపదేశించెను. ఒకనాటిరాత్రి పృథాసూనుడు కుడుచుచుండ గాలివలన దీప మారిపోయెను. చీకటి యందే భుజింప వలసి వచ్చెను. అభ్యాసవశమున భుజించి, అభ్యాసమున నెట్టిపనులనైన సాధింపవచ్చునని యర్జునుడు గ్రహించి యంధకారమునందు బాణప్రయోగము చేయుట నేర్చుకొనెను: (ఆది. 5-228,229) ధీమంతులు అల్పాల్ప సన్నివేశములనుండి మహత్తరవిషయములను గ్రహింతు రనుటకు అర్జునుడు పరమసాక్ష్యము. ఫల్గునుని శ్రద్ధను, సౌజన్యమును, అక్రూరస్వభావమును చూచి ద్రోణు డాతనికి అమోఘప్రభావములును, దారుణములును అగు మహాస్త్రములను ప్రయోగోపసంహారపూర్వక ముగ ఉపదేశించెను. తన కుమారుడగు అశ్వత్థామ క్రోధ తీవ్ర స్వభావుడని గుర్తించి వానికి

గూడ ఈ మహాస్త్రముల నాత డుపదేశింపలేదు. ఆచార్యుని నిష్పక్షపాతబుద్ధియు లోకసంక్షేమ దృష్టియు ప్రశంసాపాత్రములు. ఘోరసాధనములను క్రూరస్వభావులచేత నుంచినచో వారు లోకసంక్షోభము గావింతురను అంశమును ద్రోణుడు కనిపెట్టెను.

అర్జునుని ధనుర్విద్యాకౌశలమును చూపు సన్నివేశములు మహాభారతమున అసంఖ్యాకములు. తొలుదొల్త నే యాతడు గురుదక్షిణగా మహారథు డగు ద్రుపదుని అవలీలగాపట్టితెచ్చి గురునకు నివేదించెను. ఖాండవదహనమునందు శరపంజరము గావించి ఎట్టిజీవులును అగ్నిసంహారమును తప్పించు కొనకుండ జేసెను. ఇది యాతని నేర్పున కుదాహరణమైనను ఆతని సహజమైన అక్రూరస్వభావమునకు విరుద్ధము. దీని ప్రతిధ్వని మహాభారతయుద్ధము నందు మనకు తిరిగి వినిపించును. ఖాండవదహనము నుండి తప్పించుకొన్న యశ్వసేను డను నాగకుమారుడు కర్ణుని ప్రాపున నుండి మహాయుద్ధమునందు సూతనందనునిచే పార్థునిపై ప్రయోగింప బడెను. (కర్ణ. 3.316) అంగారపర్ణు డను గంధర్వరాజును జయించుట (ఆది. 7-39-49); ద్రుపదునిపీట మన్యయంత్రభేదనము; అరణ్యవాసము నందు పినాకపాణిని మెప్పించి పాశుపతము పొందుట; ఘోషయాత్ర యందు గంధర్వుల నిర్జించుట; నివాతకవచ కాలకేయాదిసంహారము; ఉత్తరగోగ్రహణవిజయము; భీష్మునకు శరతల్పము నిర్మించుట; ఆమహావీరునకై పాతాళజలము పుట్టించుట; సైంధవవధ; కర్ణవధ; అపాండవము గావలెనని యశ్వత్థామ ప్రయోగించిన బ్రహ్మశిరోనామకాస్త్రమును మోఘీకృతము చేయుట మొదలైన మహాసన్నివేశము లెన్నియో అర్జునుని ఏకైక ధనుర్ధరప్రతీతికి ఉదాహరణములు. ఇట్టి లోకైకవీరుడైన యర్జునుడు, శ్రీకృష్ణుని భార్యల నపహరించికొనిపోవు వ్యర్థకిరాతులను నిలువరింప లేకపోవుట కాలదురత్యయము. ఎట్టిమహానుభావులును మహావీరులను కాలాధీనులని భగవానుడగు కృష్ణద్వైపాయనుడు నిరూపింప దలచినాడు.

కర్ణుడుకూడ మహాస్త్రవేత్త అయినను లఘుస్వభావుడును దుర్జనమిత్రుడును అగుటచే ఆతనివిద్య రాణింప లేదు.

## ధనుర్వేద పాఠశాలలు

మహాభారతయుగమునందు యుద్ధవిద్యను నేర్పుటకై ముఖ్యనగరము లందు సైనిక పాఠశాలల వంటివి ఉండినట్లు కాన్పించును. వానిలో మిక్కిలిప్రసిద్ధ మైనది హస్తినాపుర యుద్ధవిద్యాలయము. దీనికి మొదటియాచార్యుడు కృపుడు. ఈతని తండ్రి శరద్వంతుడను బ్రాహ్మణుడు మహాస్త్రవిదుడు, శరద్వంతుడు తనకుమారునకు చతుర్విధంబగు ధనుర్వేదము నేర్పెను. కృపుడు ప్రథమాచార్యుడుగా హస్తినాపుర పాఠశాలయందు పాండవధార్తరాష్ట్రులు, యాదవులు మున్నగు పెక్కురు రాకుమారులు ధనుర్వేద మభ్యసించు చుండిరి (ఆది. 6-192). కృపుని తరువాత యాతని సోదరి భర్తయైన ద్రోణుడు హస్తినాపుర ధనుర్వేదవిద్యాశాలకు అధ్యక్షు డయ్యెను. ఈయన యస్త్రగాంభీర్యము నందు మహాసాగర సన్నిభుడు. అగ్నివేశ్యుడమహాముని యొద్దను పరుశురామునివద్దను ఈతడు శుశ్రూషచేసి

దివ్యాస్త్రనిపుణతను సాధించెను. యుద్ధపాఠశాల యందలి పాఠ్యాంశములు వివిధములుగా నుండెను. ద్రోణుడు అర్జునునకు ఈ క్రింది యంశములు నేర్పెను.

సీ ..... ద్వంద్వసంకీర్ణ యుద్ధములదెఱఁగు
రథమహీవాజివారణముల పైనుండి దృఢచిత్ర పౌష్కలగతుల నేయ

తే. బహువిధవ్యూహ్యభేద నోపాయములను సంప్రయోగ రహస్యాతిశయముగాఁగ గఱపె...
(ఆది. 5-230)

విద్యాశాలల యందు ఛాత్రులను ప్రవేశ పెట్టుకొనుటలో ఆ కాలమున ఆచార్యునకు పూర్ణస్వాతంత్ర్య మున్నట్లు తోచును. ఉన్నతకులజులకు మాత్రమే ప్రవేశార్హత యుండెను. ఏకలవ్యుని వంటినిశితబుద్ధికి హస్తినాపుర కళాశాలయందు ప్రవేశము లభింపకుండుట గమనింప దగినది. కర్ణుడు సూతనందనుడుగా భావింప బడుటచే అతనికి ఈవిద్యాస్థానము నందుప్రవేశము లభించెనో లేదో తెలియదు. కుమారాస్త్రవిద్యా సందర్శనసమయమున ఈతడు పాల్గొనుటను భీమాదు లధిక్షేపించిరి. క్షత్రియబాలు రధికముగా నుండిన ఈవిద్యాస్థానమున వేగలేకయే కాబోలు కర్ణుడు మహేంద్రనగమువై తపస్సుచేయుచున్న భార్గవరామని ఆశ్రయింప బోయెను. ఇక్కడను అతనికి సూతకులసంభూతి అడ్డువచ్చెను. క్షత్రియకులాంతకు డగు పరుశురాముడు బ్రాహ్మణులకు గాని ధనుర్వేదము ప్రసాదింపడని యెరిగి కర్ణుడు తాను బ్రాహ్మణుడ నని బొంకి బ్రహ్మాస్త్రము భార్గవాస్త్రము మున్నగు మహాస్త్రములబడసెను. కాని దురదృష్టవశమున ఇంద్రకృత మాయచే కర్ణునికులము భార్గవరామునకు తెలిసి ఆ మహానీయుడు కర్ణుని దివ్యాస్త్ర పరిజ్ఞానము వితథ మగునట్లు శపించెను. (కర్ణ. 2-83,89) మహేంద్రపర్వతము ప్రాక్సముద్ర తీరమున నున్నది. కావున భార్గవరాముని విద్యాస్థానము దక్షిణాదిఛాత్రులకు ఉపయుక్తముగా నుండెడి దని భావింప వచ్చును.

ద్రోణుని గురువగు అగ్నివేశ్యు డనుమహాముని (అగ్నివేశుడనియు కలదు) ఆ కాలపు చాపవిద్యా గురువులలో పేరెన్నిక గన్నవాడు. ఈతని ఆశ్రమ మెక్కడ నుండెనో కచ్చితముగా తెలియదు. ద్రోణుని తండ్రియైన భరద్వాజమహర్షి యాశ్రమము గంగాద్వారము నందుండెనని చెప్పబడినది. (ఆది. 5-184) ద్రుపదుడు గూడ భరద్వాజాశ్రమమునందే పెరిగెను. ద్రోణ ద్రుపదు లిరువురును ఒకగురువువద్దనే వేదాధ్యయనము చేసి విలువిద్య గరచిరి. తండ్రి యనంత రమున ద్రుపదుడు పాంచాలాధిపతియగుటకు వెళ్లిపోయెను. ద్రోణుడు అగ్నివేశ్యుడను మహా మునినిజేరి ధనుర్విద్యా పారగుడై ఆగ్నేయాస్త్రము మున్నగు మహాస్త్రములను పొందెను. దీనినిబట్టి అగ్నివేశుని ధనుర్వేదకళాశాల హిమవత్పాదమున పాంచాలదేశమునకు సమీపములో నుండెనని యూహింప దగియున్నది. శ్రీకృష్ణుడను బలరాముడును సాందీపనివద్ద వేదాధ్యయనము చేసిరి. సాందీపని యాశ్రమ మెచ్చట నుండెనో ఆతడు ధనుర్వేదాచార్యుడగునో కాదో తెలియదు.

ఆకాలపు యుద్ధసాధనములలో గదాదండము ప్రాముఖ్యము వహించెను. బలభద్రుడు, శల్యుడు. భీముడు, దుర్యోధనుడు వీరు గదాయుద్ధవిశారదులు. గదాప్రయోగమునందలి విశేష రీతులను అభ్యసించుటకై దుర్యోధనుడు ద్వారకానగరమున కేగి బలరాముని సేవించెనని చెప్పబడు చున్నది. సుయోధనుడు నిరంతరాభ్యాసముచే గదాపాండిత్యము నందు భీముని మించిపోయెను

శిష్యుల విద్యావ్యాసంగమును గురువులు పరీక్షించుట ప్రాచీనకాలమునందును గలదు. ఆచార్యుడు ఛాత్రులను తాను మున్ముందు పరీక్షించి సంతృప్తినందినచో పెద్దల సమక్షమున బహిరంగప్రదర్శనము చేయించును. ఇందు మొదటిది ఈనాటి కళాశాలపరీక్ష వంటిది. భారతము నందట్టి సన్నివేశములు రెండును కలవు. ఒకనాడు ద్రోణుడు శిష్యులను పరీక్షింపగోరి కృత్రిమమైన యొకపక్షిని శాఖాగ్రముపై రచించి దానిని భేదించుటకై ఒక్కరొక్కరుగా రాకుమారులను పిలుచుటకు నిశ్చయించి ధర్మనందనుని ముందు పిలిచిలక్ష్యమును ప్రక్కనున్న వారిని అందరను చూచితివా యని యడిగెను. లక్ష్యముతో పాటు ఇతరులను జూచుచున్నానని యుధిష్ఠిరుడు బదులు పలికెను. వెంటనే ఆచార్యుడు కోపగించి ఆరాకుమారునకు ఏకాగ్రదృష్టి లేదని నిరసించి తొలగి పొమ్మనెను. పలువురు రాకుమారు లిట్లే పరీక్షకు నిలువలేక పోయిరి. ఒక్క అర్జునుడు మాత్రము పక్షి శిరమును దప్ప అన్యవస్తువులు తనదృష్టిలో లేవని చెప్పగా ఆచార్యుడు సంతసించెను. అర్జునుడు లక్ష్యమును పడనేసెను. (ఆది. 5-248,254).

మరియొక పరీక్ష యందర్జునుడు తన శరకౌశల్యమును జూపి గురుని మెప్పించెను. ఒకనాడు ద్రోణుడు గంగానది యందు స్నానము చేయుచుండగా మొసలి యాతని పాదమును పట్టెను శిష్యు లందరును ఏమియు చేయనేరక ఠొక్కిడి పడుచుండిరి. అప్పుడర్జునుడు నీటిలో శరీరము కనబడకున్న యా మొసలిని ఐదుబాణములు ప్రయోగించి సంహరించెను. (ఆది 5-258) ఈ జలభేదనవిద్య నాతడు ఉత్తరోత్తర గాఢముగ సాధన చేసి యుండును. తత్సహాయముననే యాతడు నివాత కవచ కాలకేయాదులైన సముద్ర గత రాక్షసులను నిర్మూలించెను.

కుమారాస్త్ర విద్యాసందర్శనఘట్టము హస్తినాపుర యుద్ధకళాశాలావిద్యార్థులబహిరంగపరీక్ష. కర్ణుడీ సందర్భమునందే తన చాపనైపుణ్యమును చూపి దుర్యోధనున కాత్తమిత్రుడయ్యెను. ద్రుపదరాజును పట్టుకొని తెచ్చుట కూడ కురుపాండవరాజకుమారుల విద్యాపరీక్షయే భాగమే. వీరులు వినయప్రదర్శనమునకును కుశలవార్తలు తెలుపుటకును శరములనే ప్రయోగించుట చిత్ర మనిపించును. ఉత్తరగోగ్రహణము నందు అర్జును డిట్టి శూరసంప్రదాయమును అనుష్ఠించెను. ద్రోణుడిట్లు చెప్పుచున్నాడు "ఇప్పుడు నాకు బ్రణామంబులుగాఁ బాదంబుల మొదలంబడ రెండమ్ము లేసి పెద్దకాలం బేనిఁ బాసియున్నవాడు గావునఁ గుశలప్రశ్నంబుగాఁ జెవులు సోఁకియుం జోకములుగా రెండమ్ము లేసెఁ (విరాట-4-252),

# II

## ఆ యు ధ ము లు

మహాభారతకాలము నందలి ఆయుధములలో ధనుర్బాణము ల్రగేసరములని సూచింప నైనది. యుద్ధవిద్యకు ధనుర్వేద మనుపేరు కలుగుట గమనింపదగినది. *ఆయుధములు నాలుగు విధములని చెప్పబడినది, ముక్త, అముక్త, ముక్తాముక్త, యంత్రముక్త అనునవి. నీతిప్రకాశిక అనుగ్రంథము వానిని మూడువిభాగములుగా మాత్రము చేసినది. ముక్త, అముక్త, మంత్ర ముక్త - అనునవి మూడుతెగలు. ధనుర్బాణములు ముక్త ఆయుధశ్రేణికి చెందినవి. కోదండము కార్ముకము, మున్నగునవి ధనుర్భేదములు కావచ్చును. ధనుస్సులు, బాణములు చేయుట సంహితాకాలమునే జనులకు వృత్తిగా ఏర్పడెను. 'ఇషుకృద్భ్యో ధన్వ కృద్భ్యశ్చ' అని యజుర్వేదము. కమ్మరులు బాణముల శిరస్సును చేయుదురు. ఇతరులు శరము యొక్క తదితరభాగములు చేయుచుండిరి. ఐతరేయబ్రాహ్మణము దేవతలు శరనిర్మాణ మెట్లచేసిరో వర్ణించినది. ఒకప్పుడు పురోహితున కీయవలసిన దక్షిణకు బదులు ఒకచాపము, మూడుబాణములు ఇచ్చినట్లు కౌశీతకీబ్రాహ్మణము వర్ణించినది. చాపము సాధారణముగా నాలుగు లేక ఐదు మూరల పొడవు ఉండెడిది. దానిని ఉక్కుతోగాని, కొమ్ముతోగాని దారువుతోగాని చేయుచుండిరి. అర్జునుని గాండివము వెదురుతోను శ్రీకృష్ణునిశార్ఙ్గము కొమ్ముతోను చేయబడినట్లు కన్పించును. అల్లెత్రాటి యందు రెండుత్రాళ్ళుండును. ధానుష్కుడు ఎడమచేతికి చర్మపు తొడుగును ధరించును. అతడు కుడిచేతితో నారిని, ఎడమచేతితో ధనుస్సునడుమును పట్టుకొనును. అమ్ము యొక్క వేగమును ఒరపిడిని తట్టుకొనుటకై హస్తకవచము అవసరము. కుమారాస్త్ర విద్యాసందర్శనము నందుఁ బద్ధ గోధాంగుళిత్రాణుల్ మార్గణ పూర్ణతూణులు'అని రాజకుమారులు వర్ణింపబడిరి (ఆది-6-10) చెట్లపట్టలతోను, నరములతోను, జనుముతోను నారి చేయబడుచుండెను. రణమునందు చాపము త్రుంచుట, నారిని ఖండించుట, బాణములను ప్రతిబాణములతో ఎదుర్కొనుట మున్నగునీతులు మహాభారతయుద్ధము నందు తరుచు వినవచ్చును. ధనుస్సుపిరిగిన వీరుడు ఒండొకవిల్లు వెనువెంటనే చేపట్టుటకు ఏర్పాట్లు ఉండెడివి.

బాణములు, బాణాసనములు మొదలగు యుద్ధసాధనములను బండ్లమీద రణరంగమునకు గొనిపోవు చుండిరి. నారాచములు మొదలైన ఘోరసాధనములను బండ్లమీద తెచెద్దునని కర్ణుడు దుర్యోధనునితో చెప్పెను (కర్ణ-1-236). భీముడు కూడ ఇట్లే చేసెను. భీముడు తన సారథియైన విశోకునితో 'మనశరంబుల కొలంది యొట్లున్న దరయు మనవుడు నీతండు--అస్త్ర శస్త్రముల సంపద యడుగ వలదు. నేఁడు దెచ్చినవాని లోన నాఱెడు ప్రేగుపడి పూని వచ్చు బండియొక్కటి యించుకయు వెలితిగాక యున్నయది" యని చెప్పెను (కర్ణ-3-141) ఏడు రకముల శరములు వేరొకటి బడినవి. భల్లము, తురప్రము, ప్రదరము, తురికాముఖము, అర్ధచంద్రబాణము, నారాచము, బాణము (భీష్మ-3-73) భీముడు ఏడురకములైన శరములతో

---

2 War in Ancient India - V.R. Ramachandra Dikshitar. Madras University Publication. Page 93.

ఏడుగురు వీరులను సంహరించెను. వెడదవాతియమ్ము అనునదిమఱి యొకటి. ఇవి వేర్వేరు తీరుల బాణములై యుండును. పర్యాయపదములు కాక పోవచ్చును. లోకోత్తర వీరుడైన యర్జునునకు అక్షయతూణీరముండుట యాతని విశేషమని కర్ణుడే అంగీకరించెను. ఎగతెగని శరపరంపర కలది అక్షయ తూణీరము, ఇది యగ్నిదత్తమని చెప్ప బడినను (కర్ణ-1-235) యంత్రనిర్మితమైన సాధన విశేషముగా భావింపవలెను. అది యెట్టిదియో చెప్పజాలము. విశిష్టమైన అస్త్రములను వీరులు మిక్కిలి జాగరూకతతోను భక్తితోను కాపాడుకొనుచుండిరి. కర్ణుని సర్పాస్త్రమునుగూర్చి యిట్లు చెప్పబడినది, "అశ్వసేనాభిధానుండగు నాగకుమారుండు సర్ప ముఖశరాకారంబు గైకొని తనయొద్దనుండఁ దానుఁ బసిండి యొఱంబెట్టి యనుదినంబును గంధపుష్పంబుల నక్షతంబుల నర్చించుచు నయ్యర్జును మీఁదం బ్రయోగించు వాఁడై యున్న యట్టి యమ్మహనీయాస్త్రంబు" (కర్ణ-3-316).

మహాభారతకాలమున అగ్ని ప్రయుక్తమైన యుద్ధసాధనము లుండెనా యనునది విచారణీయము. ఆగ్నేయాస్త్రమను మహాసాధన ముండెనని తరుచు వర్ణింపబడును. కాని అది యీనాటి మందుగుండుసామానువంటి దగునో కాదో నిర్ణయింప జాలము. శతఘ్నులు మున్నగు ఆయుధములు దుర్గరక్షణమందు వినియోగింప బడెడివి. ఒక్కొక్క మహాస్త్రము మంటలు గ్రక్కుటయు భయంకర నినాదము చేయుటయు చదువుదుము. కర్ణసంహారకమై అర్జున ప్రయుక్తమగు ఘోరశరము కడంగిన విధము.

"నినద సముద్భట స్ఫురణ నింగి పగుల్వఁగ
సర్వభూతకంపన మగుచమ్మొయిన్ నిగిడి" (కర్ణ - 3-361)

శరశరాసనములు గాక ఇతరమైన ఆయుధములు పెక్కు వాడబడు చుండెను. ముసలము, భిండిపాలము, తోమరము, శక్తి, పాశము, చక్రము మున్నగు నవి మహాభారతమున తరుచు వినవచ్చును. ద్రోణుని యభిమతము తీర్చుటకు ద్రుపదుని పట్టితెచ్చుటకై కురు కుమారులు కాంపిల్య నగరమునై నేగిరి. అచ్చటి జనులు వారిని 'అసి, ముసల, దండంబులు' గొని యెదుర్కొనిరి. (ఆది-ర-72) ఇంద్రు డిచ్చిన ఘోరమైన శక్తిని కర్ణుడు ఘటోత్కచునిపై ప్రయోగించి వానిని సంహరించెను. మరియొక్కవిశేషమును గలదు. ఒక్కొక్కవీరుడొకే ప్రయోగమున అసంఖ్యాకములగు అమ్ములను ప్రయోగింప గలుగు చుండెను. ఇదియును యంత్రసహాయముతో చేయుచుండి రని యూహింపవలెను.

## సేనలు-సేనాంగములు

మహాభారతకాలమునకు సైన్యము నందు చతురంగములు సుప్రతిష్ఠితము లయ్యెను. ఇవి రథ గజ తురగ పదాతులు వేదకాలము నందు గజవిభాగము ఉండిన సూచనలు లేవు. ఆశ్వికసైన్యము కొంతవర కున్నట్లు దాశరాజ యుద్ధ ప్రసంగమున చదివినాము. చదరంగము అను ఆటను బట్టి సైన్యము నందు చతురంగ విభజనము జరిగెనని కొందరు భావింతురు. సైన్య

విభాగము లను బట్టియే చదరంగము నందలి బలములు ఏర్పడెనని మరి కొందరు తలతురు. ఎట్లైనను మహాభారత కాలమున కవినిరూఢము లయ్యెను.

## రథములు

భారతయుద్ధమునందు వీనికి ప్రథమస్థానము కలదు. సైన్యము నందలి శ్రేణులు రథమును బట్టి యేర్పడు చుండెను. అర్ధరథ, సమరథ, మహారథ, అతిరథ అనునవి వీరుల కొసగబడు ఉత్తరోత్తరస్థానములు. ఉద్యోగపర్వమునందలి రథాతిరథసంఖ్యానము, భీష్ముడు తన్ను అర్ధరథుడుగా నిర్ణయించి నందుకు కర్ణుడు కోపించి వెడలి పోవుట సువిదితమైనకథ. రథి, సారథి – వీరి యన్యోన్యప్రాధాన్యమును గూర్చిన సన్నివేశములును భారతము నందు పెక్కులు కలవు. శ్రీకృష్ణుడు, శల్యుడు ఆనాటి మహాసారథులలో చెప్పదగినవారు. కర్ణుడు శల్యుని తనకు సారథిగా చేయుమని దుర్యోధనుని కోరుట, ఈ ఘట్టము నందలి త్రిపురాసురసంహార వృత్తాంతము – రథి సారథుల ప్రాశస్త్యమును వ్యక్తము చేయును. రథమును రథికుని సంరక్షించుటకు చక్రరక్షకు లను యోధులు నియోగింప బడుచుండిరి. యుధామన్యుండును ఉత్తమౌజుండును కిరీటి చక్రరక్షకులుగా కాన్పింతురు. వీరిద్దరును మహారథులు. ప్రసిద్ధవీరుల రథములపై వారి ప్రత్యేకధ్వజములు ఎగురు చుండును. వారివాహనములును ప్రత్యేకవర్ణములును కలవిగా నుండును. వారి ధనుస్సులకును శంఖములకును వేరువేరు నామములు కలవు. వీరవ్రతమును భారతవీరు లత్యంత శ్రద్ధతోను ఉత్సాహముతోను పాటించుచుండిరి.

భీష్మునిది తాలకేతువు. వెల్లగొడుగు. ఆచార్యద్రోణుడు వేదికాధ్వజుడు. ఈతనివి అరుణాశ్వములు. దుర్యోధనుడు నాగకేతనుడు, శల్యునిది కదలికాధ్వజము. కర్ణుని ధనస్సు పేరు విజయము. వీని కేతనము హస్తికక్ష్య (కర్ణ-1-60) యుధిష్ఠిరుని యశ్వములు హంస వర్ణములు. ఈయన శంఖము అనంతవిజయనామకము. అర్జునుడు శ్వేతాశ్వములు, కపికేతనము, దేవదత్తశంఖము కలవాడు. పాండవసోదరుల అశ్వములు, ధ్వజములు వేర్వేరుగా ద్రోణ-1-307 పద్యములో చెప్పబడినవి. ఒక్కొక్కవీరు డొకవిధమైన సైన్యమునకు నాయకత్వము వహించి నట్లున్నది. భీమునిసైన్యము పదాతిభూయిష్ఠము (భీష్మ-1-105) నకుల సహదేవు లాశ్వికబలమున కధిపతులు. నకులుడు అశ్వశిక్ష యందు నేర్పరి యని విరాటపర్వమున వర్ణితమైనది. అదికాకయు కవలు మద్రేశ్వరుని మేనల్లుళ్లు. మద్ర, కాంభోజ, గాంధారాదిదేశములు హయములకును హయశిక్షకును నిలయములు. ఈ విధముగా నకులసహదేవులు ఆశ్విక సైన్యనిర్వహణము నందు నేర్పరులై యుండ వచ్చును. కౌరవులపక్షమున గాంధారరాజైన శకుని ఆశ్వికసైన్యమునకు అధిపతిగా కన్పట్టును. కాళింగులు గజసైన్యమునకు ప్రసిద్ధి. కళింగదేశారణ్యము లందు ఏనుగులు వర్ధిల్లి యుండవచ్చును.

## గజసైన్యము

కౌటిల్యుని అర్థశాస్త్రమున సాంగ్రామికము అను నధికరణమున పత్త్యశ్వరథ హస్తి కర్మలను గూర్చిన ప్రత్యేకాధ్యాయముకలదు. చతురంగబలముల ప్రత్యేక వ్యాపారములు,

వానియుద్ధమున కనువైన భూములు దీనిలో వివరింప బడినవి. ఏనుగులు చేయవలసిన పనులను కౌటిల్యుడిట్లు క్రోడీకరించెను [3]. "ముందుభాగమున నడచుట, క్రొత్తమార్గములను చేవులను నిర్మించుట, నీళ్ళలోకి దిగుట, చెదరిన సైనికుల నొకచో చేర్చుట, సంఘటితమగు సేనలను భగ్నము చేయుట. ప్రాకారములను. గోపురములను ద్వారములను పగుల గొట్టుట, కోశమును దెచ్చుట - ఇది యేనుగులు చేయవలసినకార్యములు" ప్రాచీనయుద్ధతంత్రమునందును మధ్యయుగమునందును కూడ గజములకు సైన్యమునందు అభ్యర్హితస్థానమే కలదు. ఏనుగులు ఈ నాటి టాంకుదళముల వంటివి. అవి స్థిరములు భయంకరములు దుర్భేద్యములు రాజులకు శోభాహేతువులు. ఏనుగులు శత్రుభయంకరము లయ్యును ఒక్కొక్కప్పుడు తమసైన్యమునకే ప్రమాదకారణము లగుచుండును భీష్ముని నాల్గవనాటియుద్ధమున భీముడు విజృంభించి దుర్యోధనునిపై విరుచుకొనిపడగా అతడు మగధరాజును ప్రేరేపించి గజసైన్యమును వాయునందను నిపై కవియించెను. భీముడు మున్నగువారు శరములతో ఆభదళములను చీకాకుపరచిరి. అవి కలగి తమవాహినులనే దిగద్రొక్కెను.

పెనుగాలిఁ దూలు మొగిళులో
యన నిభములు విటీఁగి నిజబలావళి సదియం
దన మీఁదఁ బా ఱ దుర్యో
ధనుఁ డదలిచి సర్వసైన్యతిఁ బురికొల్పెన్

భీష్మ-2-216.

మహాభారతయుద్ధమున ఇద్దరు గజాధిపులయు, వారిఏనుగులయు వృత్తాంతము ప్రస్ఫుట మగుచున్నది. వీరిలో నరకుని కుమారుడు ప్రాగ్జ్యోతిషపతియగు భగదత్తుడొకడు. ఇతని దంతావళము పేరు సుప్రతీకము. భగదత్తుడు కౌరవపక్షమున నుండెను. తనయేనుగును పరపించి పాండవసైన్యమునం దీతడు పెక్కుమారులు బీభత్సము కలిగించెను. (భీష్మ-3-150) తుదకు సుప్రతీకముతో భగదత్తుడు అర్జునునిచేత చచ్చెను(ద్రోణ-1-359) ఉద్దండుడగు మరియొక గజాధిపుడు మాగధుండగు దండధారుడు వీడును భగదత్తుని యంతవాడట.వీడు తనయేనుగుతో పాండవసైన్యముల గలంచుచుండ శ్రీకృష్ణునిచే ప్రేరితుడై పార్థుడు వీనిని సంహరించెను. (కర్ణ-2-315) యుద్ధపుటేనుగులలో నాలుగుదంతములు కలవి ప్రశస్తతరములు కావచ్చును. అర్జునుడు 'చతుర్దంతరుచిస్ఫీతమగు గజము'తో పోల్పబడినాడు (శల్య-1-46).

## అశ్వములు

భారతయుద్ధమున దు అశ్వికసైన్యమునకు సముచితప్రాధాన్యము కలదు. వేగగమనమున కివి అత్యంతావశ్యకములు ప్రధానముగ వీరుల రథములను లాగుట కివి ఉపయోగించు

---

3. కౌటిల్యుని అర్థశాస్త్రము-ఆచార్య మామిడిపూడి వెంకటరంగయ్య. పుట 520.

చుండెను. ఆశ్వికసైన్యములు తెరలు తెరలుగా తాకుటచే యుద్ధసంబంధమైన వర్ణనలలో వీనిని తరంగములుగా రూపించు చుండిరి. సైంధవ వధ నాడు అర్జునుని విజయము ప్రధానముగ ఆతని సారథి రథవాహనములపై ఆధారపడి యుండెను. శ్రీకృష్ణుడు అశ్వహృదయమును చక్కగా నెరిగినవాడు ఆజంతువుల యవసరములను పట్టి భయానకసమయము లందును ఏమ రడు - సైంధవవధ సమీపించుచుండగా ఆతడు గుఱ్ఱములను నేవదేర్చినవిధము ప్రశంసనీయము. అలుగులు పెరికి, మేను గలయ నిమిరి. అర్జునుని దివ్యాస్త్రములతో వెడలిన నీటిని ప్రాపించి, ఘాణము మేపి అశ్వములను నూలుకొల్పెను (ద్రోణ-3-159-165) శత్రుసైన్యమును వెనుకనుండి తాకుటకు అశ్వికబలము ఎక్కువగా ఉపయోగించును. భారతయుద్ధము నందు శల్యుడు మరణించిన తరువాత కూడ కౌరవులు మొండి పట్టుదలతో యుద్ధము చేసిరి. "సుబలసూనుండు ప్రబలతురంగదశసహస్రంబులతో వేగంబు మెఱయ వైరిసేన వెనుకఁగిట్టి" (శల్య-1-337) విజృంభించెను. అప్పుడు ధర్మరాజు తనచిన్నతమ్ముడైన సహదేవుని ఐదువేలగుఱ్ఱములతో శకునిని తాకుటకై పంపెను.

అశ్వదళము చేయవలసిన కార్యములను కౌటిల్యుడిట్లు వివరించెను. "అశ్వామగు ప్రదేశమును నివేశమును అరణ్యములను శోధించుట; విషమముకాని ప్రదేశమును, నీటిని, రేవును గాలిని, వేడిని గుర్తించుట; శత్రువును తరుముట; మొదటిదెబ్బ కొట్టుట; శత్రుసైన్యము ప్రవేశించి చీల్చికొని పోవుట; కోశమునుగాని రాజకుమారునిగాని తప్పించి తీసికొని పోవుట; వెనుక భాగమందును కొనలందును శత్రువుపైపడుట - ఇవి అశ్వదళము చేయవలసిన కార్యములు". ఈప్రకరణమునందే మరియొకచోట కౌటిల్యుడిట్లు వచించెను. "కావలసినన్ని గుఱ్ఱములులేని రాజు గుఱ్ఱములను ఎద్దులను రథములకు కట్టవలెను." మహమ్మదీయులు భారతదేశమును ప్రవేశించు వరకును ఆశ్వికసైన్యములు అంతగా వృద్ధిగొందినట్లు కాన్పించదు. హిందూరాజన్యులను జయించుటకు ఆశ్వికదళములే ముసల్మాను విజేతలకు ఎక్కువగా తోడ్పడెను. వారికి అశ్వపతులను బిరుదు సార్థకమయ్యెను. విజయనగరచక్రవర్తులు ఉత్తమాశ్వములను విదేశముల నుండి కొనుటకై ధనము విస్తారముగా వ్యయము చేయుచుండిరి. అశ్వాధ్యక్షుని విధులను గూర్చి కౌటిల్యుడు అర్థశాస్త్రమునందు వివరముగ సూచన లిచ్చియున్నాడు. యుద్ధాశ్వములను ఎన్నుకొనుటలో వానివయస్సు శుభలక్షణములు పాటింపబడుచుండెను. కాకతి గణపతిదేవుని గజాధ్యక్షుడు జాయపసేనాని. ప్రతాపరుద్రుని వద్ద సాహిణిమారయ అశ్వాధ్యక్షుడు.

## పదాతులు

'సర్వదేశకాలములందు ఆయుధముల ధరించుట; సైనికవ్యాయామము - ఇవి పదాతులు చేయవలసిన కార్యములు' అని పదాతుల ధర్మమును కౌటిల్యుడు సంగ్రహముగా నిర్దేశించినను విష్టి (కార్మికులు) చేయవలసిన పనులను పదాతుల విధులలోనే చేర్చదగియున్నవి. అవి యేవన - శిబిరములను మార్గములను సేతువులను కూపములను తీర్థములను శోధించి శుభ్ర

పరచుట; యంత్రములను, ఆయుధములను ఉపకరణములను గ్రాసమునుమోయుట; యుద్ధరంగమునుండి ఆయుధములను, ఆవరణములను గాయపడినవారిని తీసికొనిపోవుట మున్నగునవి వీరికి సంబంధించి యున్నవి. పత్త్యధ్యక్షుని (పదాతుల యధిపతి) మెలకువలు అర్థశాస్త్రము నందు మరొకచో నిరూపింప బడినవి. "మూలబలము; భృతబలము; శ్రేణీబలము; మిత్రబలము; శత్రుబలము; ఆటవికబలము - వీటిగుణదోషములు, జలములందు, ఎత్తైనప్రదేశములందు చేయవలసిన యుద్ధకర్మలు; ప్రకాశయుద్ధము, కూటయుద్ధము; గోతులలో కాని ఆకాశమందుండి కాని చేయుయుద్ధము; పగటియందు కాని రాత్రిపూటగాని చేయవలసిన యుద్ధము - వీటి నన్నిటిని ఎరిగియుండ వలెను. దీనినిబట్టి పదాతుల కార్యములు కొన్ని తెలియవచ్చుచున్నవి. ఉదాహరణకు మహాభారతమున ద్రోణాచార్యుని నాల్గవనాటి యుద్ధమున రాత్రిసమరముసాగెను. చీకటి దట్టముగా ఆవరించియున్నను ఉభయపక్షమువారును వెనుకీయక ఆవేశముతో పోరుచుండిరి. "అక్కురుభూపాలుండు దమకాలు బలంబుల నెల్ల నాయుధంబులు వెట్టి దివియలు పట్ట నియోగించిన ... యప్పదాతి వర్గంబులుదివియలు దెచ్చిన నద్ధరణీవరుండు రథంబున కైదును. గరికి మూఁడును దురంగంబున కొండును నియతంబుగాఁ బట్టించి" (ద్రోణ-5-144.)

ఆశ్రమవాసపర్వము నందు ధృతరాష్ట్రుడు ధర్మరాజునకు సప్తాంగమైన రాజ్యమును గూర్చి యుపన్యసించుచు ఆరువిధములైన సైన్యములను బేర్కొనెను.

మూలబలంబును మొత్తాలవారును
మిత్రబలంబును శత్రుబలముఁ
గాననంబు బలముఁ గైజీతగాండ్రును. (ఆశ్ర-1-78.)

భారతములో చెప్పబడిన మొత్తాలవారు కైజీతగాండ్రు అనుసైన్యవిభాగములు అర్థశాస్త్రమునందు భృతబలము, శ్రేణీబలముగా కాన్పించుచున్నారు. భృతబలము అనగా అప్పటికి జీతమిచ్చి కూర్చుకొనబడువారు (Mercenaries) అని అర్థము చేయబడినది. శ్రేణీబలము అనగా రాజ్యమునందలి ఆయావృత్తి వ్యాపారసంఘములు సమకూర్చు సైనికులు. మహాభారత కాలమునకును అర్థశాస్త్ర కాలమునకును సాంఘికవిధానమునందు కొంతమార్పు వచ్చియుండవచ్చును. వర్తకసంఘములు కార్మికసంఘములు శ్రేణులని పిలువబడును. రాజ్యవ్యవస్థ యందు ఇట్టి శ్రేణులకు కొంత ప్రాధాన్య మేర్పడినది. ప్రభుత్వమున కవసరమైన సమయములలో వీరు సైనికులను సమకూర్చ వలసిన బాధ్యత కలిగియుండిరి.

## సైన్య సేకరణ - శిక్షణ

సంజయుడు ధృతరాష్ట్రుని పంపున యుద్ధరంగమునకు పోయి సంగ్రామవార్తలు తెచ్చుచుండును. ఆతడు కౌరవులకు పరాజయమును, పాండవులకు విజయమును తరుచు తెల్పుచుండెను. ఇట్టి సమావేశము లందొకనాడు చీకురాజు తమసైన్య పరాజయమునకు వాపోవుచు సంజయునితో ఇట్లు పలికెను.

ఏవం బహుగుణం సైన్య మేవం బహువిధం పరం
వ్యూహ మేతద్యథాశాస్త్ర మమోఘం చైవ సంజయ
నాతి వృద్ధమబాలంచ నకృశం నచపీవరం
లఘు వృత్తాయశ్రాయం సారగాత్ర మనామయం
ఆత్త సన్నాహ శస్త్రంచ బహుశస్త్ర పరిగ్రహం
అసియుద్ధేనియుద్ధేచ గదాయు ద్ధేచ కోవిదం
ప్రాసర్ష్టి తోమరేప్వాజౌ పరిఘేప్వాయసేషుచ
భింది పాలేషు శక్తిషు ముసలేషు కృతశ్రమం
శస్త్రగ్రహణ విద్యాసు సర్వాసు పరినిష్ఠితం
ఆరోహే పర్యవ స్కందే సరణే సాంతర ప్లుతే
సమ్యక్ప్రహరణే యానే వ్యపయానేచ కోవిదం
నాగాశ్వరథయానేషు బహుశస్సు పరీక్షితం
పరీక్ష్యచ యథా న్యాయం వేతనే నోపపాదితం
నగోష్ఠ్యా నోప కారేణన సంబంధ మిత్తతః"

అట్టి బహుగుణోపేతమైన సైన్యము, బహువిధమైన బలము; శాస్తోద్దిష్ట విధాన మున తీర్చబడినదియు అమోఘమునైన వ్యూహము; దేనియందు అతిబాలురు వృద్ధులు, బక్క చిక్కినవారు, స్థూలకాయులు కాన్పించరో; లఘుశరీరము, యుక్తవయస్సు, బలమైన కాయము, నీరోగమైన ఆరోగ్యము ల సైనికులే చేర్చబడుచు దురో; ఏసైనికులకు సంసిద్ధములైన ఆయుధ ములు కలవో, అనేక విధాస్త్రపరిగ్రహము కలదో, ఎవరు ఖడ్గయుద్ధ మందు, ఆయుధములేని రణమున దు. గదాసంగరమందు ప్రాసము మున్నగు ఆయుధప్రయోగము లందు కోవిదులో సర్వశస్త్రాస్త్రము లందుపరినిష్ఠులో, ఎవరు ఆరోహము, పర్యవస్కందము సరణము, సాంతర ప్లుతము, యానము, వ్యపయానము మున్నగు యోధకర్మలయందు నేర్పరులో, ఏసైనికులు ఏనుగులు గుఱ్ఱములు రథములు-వీని యుద్ధము లందు అనేక పర్యాయములు సుపరీక్షితులై నిరూపిత సామర్థ్యము కలవారో, ఎవరు అట్లు పరీక్షలలో కృతకృత్యులై యథార్హమగు వేతన ముల పొందు చున్నారో ఎవరి నియామకము గోష్ఠిచేత గాని (సిఫారసు కావచ్చును) ఉపకా రముచేత గాని బాంధవ్యనిమిత్తముచే కాని చేయబడదో - అట్టి సర్వసంపన్నము సమర్థము అయిన సేనావాహిని ఓడిపోవుట దైవదుర్విపాకమున కదా అని ధృతరాష్ట్రుడు సంజయు నితో వాపోవును.

పై వాక్యమును బట్టి మహాభారత కాలమున సైన్య నియామక శిక్షణ, వారి నేర్పు, వారి వేతన పద్ధతి మున్నగునవి చక్కగా భాసించుచున్నవి. సంగ్రామము నందు వీర మరణము నొందిన సైనికుల కుటుంబములకు భోజనాచ్ఛాదనముల లోటు రాకుండ రాజు ఏర్పాటు చేయవలెనని నారదమహర్షి ధర్మరాజును హెచ్చరించుచున్నాడు (సభా - 1 - 40) సేనాధ్యక్షుడు నానావిధ రణము లందు నిపుణుడై, అవార్యవీర్యుడై, రాజునకు హితుడును నమ్మదగినవాడును అయియుండవలెనని ఆ మహర్షియే బోధించెను మహాభారత యుద్ధము నందు ప్రదర్శింపబడిన అతిలోక శౌర్యము, అసాధారణమాశ్చర్యము, మహాభీభత్సము వర్ణనా తీతములు. మహార్ణవ మంత సైన్యము కృశించి కృశించి గోష్పాద మంత యై నను సుయోధ నుడు తనచలమును వీడక పోరాడు చుండుట కృష్ణార్జునులకు ఆశ్చర్యము కలిగించెను. (శల్య-1-348) ఎట్టి మహాత్ములైనను సత్యాబద్ధగలవారైనను యుద్ధము నందు మత్సరగ్రస్తు లగుట పరమ ధర్మాత్ములైన యుధిష్ఠిరుని చరిత్రనుండియే మము ఉదాహరింప వచును. కర్ణుడన్న ధర్మనందనునకు సింహస్వప్నమయ్యెను. అట్టి దుర్దాంతుడైన కర్ణుడు సంహరింప

బడుట విని ధర్మరాజు దివిటీలు వేయించుకొని వెళ్లి కర్ణుని మృతశరీరమును కండ్లార చూచుకొని తృప్తి పడలేదు. (కర్ణ-3-395).

ఆకాలమునను సైన్యమునందు క్రమశిక్షణ ప్రాముఖ్యము గుర్తింప బడెను. బహు నాయకత్వము వలన దేవతలు పరాజితులై ఈశ్వరునకు తమ తమ యంశములు సమర్పించి ఆయన నేతృత్వమునకు అంగీకరించిన వృత్తాంతము త్రిపురాసురసంహార కథయందు కలదు. ఎంతటి వీరుడైనను సైన్యాధ్యక్షుని యాజ్ఞలను శిరసావహించుటగాంతుము. సైంధవవధ పర్వమున అర్జున డేమయ్యెనో యని యుధిష్ఠిరుడు చింతాక్రాంతుడై భీముని పార్థునకు సహాయముగ బొమ్మనెను. ధర్మరాజ రక్షణమును వీడి తానటు పోవుట ప్రమాదమని వాయునందనుడు భావించియు ధృష్టద్యుమ్ననితో నిట్లనెను "కుంభసంభవుని బలిమియు నతని ప్రతిజ్ఞ తెఱంగును నెఱుంగుదు వేమఱ కుఁడుము. నాకుంబోక కర్జంబుగాదు గాకున్న నేలినవాని యానతి నడప వలయు" భీముని యంత మహావీరుడు ఆజ్ఞాబద్ధు డగుట గమనింప దగినది.

సైన్యముయొక్క సమరస్థైర్యము (morale) అత్యంతావశ్యకమని యానాటి ధీమంతు లెరుగుదురు. ఒకప్పుడు కృష్ణద్వైపాయనుడు ధృతరాష్ట్రునితో నిట్లు చెప్పెను. "కుమారా! యుద్ధమునందు సైనికుని స్థైర్యమే విజయమునకు మూలము. భీరువై యొకడు పలాయితుడైనచో సైన్యమంతయు కలగుండు వడును. మహారథులుకూడ పారిపోవు సైన్యముతో అపయానము చేయుదురు. నిబిడ వ్యూహము ఒక్కమారు భగ్నమైనచో ఎంతటి యోధులను దానిని నిలువరింప జాలరు. కావున ఈ యంశమును చక్కగా మనమునందుంచుకొని సామదాన భేదములతో కార్యము సాధించు కొనుము." ద్రోణుడు కౌరవసేనానులలో మిక్కిలి దృఢవ్రతుడు. అతడు అచ్చపు సైనికుడు. దుర్యోధనుడు అడుగడుగునకును తన సైన్యము తెగుచుండుటను జూచివికలుడై యాచార్యుని వద్దకుపరుగెత్తి నీవుపాండవపక్షపాతివి అని నిందించుచుండును. జయద్రథవధ సందర్భమున అర్జునుడు వానిని సమీపించుచుండుట కార్తి చెంది రారాజు ద్రోణుని వద్దకు పోయి అడ్డుపడమని కోరెను. అంతట యాచార్యు డిట్లనెను. "సేనాముఖంబు విడచి యేనర్జున వెనుకం బోయినం కాండవ బలంబు లురలం దోఁతెంచు. మన యొడ్డుగలంగిన సైంధవుం గాచుట రిది (ద్రోణ-3-114) ఈ సమయమునే ద్రోణుడొక అభేద్య కవచమును దుర్యోధనున కిచ్చెను.

## వీరుల అంత్యక్రియలు

స్త్రీపర్వ మంతయు గాంధారి శోకవచనములతో గడచినది. దానిని గాంధారీ పర్వమన్నను చెల్లును. సంగ్రామ భీకర్ష చిహ్నము లిందు అశేషముగా కనవచ్చును. మృతవీరులకు అంతిమసంస్కారము చేయుటకును ఒక్కొక్క యెడ అవకాశము లేకుండె ననిపించును. ద్రోణాచార్యుని శవమును జూచి గాంధారి విలపించుచు వినయాన్వితులైన శిష్యులు నిత్యము ప్రణమిల్లెడు ద్రోణుని వీర పద ద్వయమును నక్కలు చెడదిన్నవి అని యామె శోకించెను.

ఎంత కరుణాత్మక సన్నివేశము! ఆచార్యుని కగ్ని సంస్కార మిట్లుజరిగెను. "ద్రోణుని భార్య కృపుని తోబుట్టువైన కృపి దైన్యమును, విరియమోసిన జుట్టును ముఖముపై మసుగు నడ పలవించు చుండెను. బహుశిష్యులు అయ్యతిరథోత్తముని యస్త్రశస్త్రములు, రథమును ఆయన యవయవములతో చితి యందుంచిరి. వారందరు సామగానము చేయుచుండిరి. కృపి మున్నగువారు అపసవ్యముగ సొదకు ప్రదక్షిణించిరి. రెండవ యగ్నినివోలె ద్రోణుని వహ్ని కర్పించిరి. శోకార్తములైన యొడళ్ళతో వారు గంగాస్నానమున కరిగిరి. భూమి ఆచార్యుని మరణముతో అపగత శరవిద్య యయ్యె" (స్త్రీ-2-124,25) అసంఖ్యాకులుగా నిహతులైన వీరులకును సైనికులకును యథావిధిగా అగ్నికార్యము నిర్వర్తించువారు లేరైరని ధర్మజుడు చింతించెను. భగ్నరథావయవములు విండ్లు ధ్వజములు మున్నగు వానితో సొంపేర్చి వీరులను అగ్నికర్పించిరి. రాజులను ప్రోవులుగా పెట్టించి దహించిరి.

## మహాభారతము - వ్యూహములు

మహాభారతకాలమునకు భారతీయుల యుద్ధ విజ్ఞానము పరాకాష్ఠ నందె ననుటకు అప్పటి వ్యూహజ్ఞానమే ముఖ్యనిదర్శనము. మహాభారత యుద్ధము నందు అయాసేనాధిపతులు ఎన్నియో వ్యూహములను పన్నినట్లు చదువుదుము. వ్యూహ శబ్ద మిట్లు నిర్వచింప బడినది. "వ్యూహస్తు బల విన్యాసః" సైన్యముల విశిష్టరచన లేక ఏర్పాటు వ్యూహ మగును. దీనికి మరియొక నిర్వచనము చెప్పబడినది. "విశేషేణ ఊహ్యతే ఇతి వ్యూహః" దీర్ఘముగ ఆలోచింప బడునది. ఈరెండర్థములును వ్యూహనిర్మాణము నందు ఇమిడియే యున్నవి. సేనాధ్యక్షుడు తన సైన్యమును మోహరించుటకు ముందు నిశితముగ ఆలోచించును. ఆలోచించి విజయము తనకు కలుగు రీతిని తన వాహినిని పన్నించును. వ్యూహములను ఆంగ్లములో **Military Tactics** అనుచున్నారు. దీనికి సంబంధించినదే యుద్ధయుక్తి **(Strategy)** ఆంగ్ల విజ్ఞాన సర్వస్వములో ఈరెండింటిని ఇట్లు నిర్వచించియున్నారు. **"Strategy is the art of Protected movement from which tactics, the art of protected offensive action is developed. Whilst the one places an army in the best position to over come the enemy's resistance; the other has for its object the economical development of pressure so that movement in the desired direction may be maintained"** యుద్ధయుక్తి అనగా సంరక్షితయానము. దీనినుండి సంరక్షిత విక్రమవిధానము అనబడు వ్యూహము పరిణమించు చున్నది. మొదటిది శత్రువు యొక్క నిరోధశక్తిని కుంచించుటకు ఉపయోగించును. రెండవది తనసైన్య శక్తిని పొదుపుగా వాడు కొనుచు ఉద్దిష్టదిశ యందు విజృంభణమును నిర్వహించుటకు ఉపయోగించును. వ్యూహమును గూర్చి ఈ గ్రంథమే మరియొక చోట ఇట్లు వివరించినది. "శత్రువినాశము వకై త్రివిధసైన్యమును-పదాతులు, అశ్వికదళము, శతఘ్నులు వీటిని అత్యంత శక్తివంతముగా ప్రయోగించుటయే వ్యూహోద్దేశము వీనిలో ఒక్కొక్క దానికిని విశిష్టయుద్ధ శక్తి కలదు. ఒక్కొక్క అంగము తన గరిష్ఠ శక్తిని విజృంభింప చేయవలెనన్నచో తదితర ద్వయము యొక్క సహాయము అవసరము.

భారత యుద్ధకాలము నందు శతఘ్నులు ఉన్నను అవి యీనాటి శతఘ్నిదళముతో పోల్చుట తగియుండవు. ప్రాచీనకాలపు శతఘ్నులు దుర్గసంరక్షణము నందే యెక్కువ వినియోగపడెడివి. క్షేత్రయుద్ధమునందవి వినియోగపడెనో లేదో తెలియదు ప్రాచీన యుద్ధాంగములలో శతఘ్నుల స్థానమున రథగజదళములను మనము ఉంచుకొనవలెను ఇట్లు చేసి చూచినచో ఆధునికయుద్ధవిజ్ఞానమునకు దీటు కాగల భావములును వ్యవస్థయు ప్రాచీన భారతము నందుండెనను సత్యము అసలు వ్యూహముల అవసర మెట్లేర్పడెను. ఎవరి యందు తలచూపెను అను ప్రశ్నలు మనకు కలుగును. ఇది మొదట దేవతల యందును వారి ప్రతీకలైన ఆర్యులందును కలిగి నట్లు కాన్పించును. అల్పసంఖ్యాకమైన సైన్యముకలవారు ఆ బలమును గరిష్ఠ ప్రయోజన వంతముగా ప్రయోగించుటలోనే వ్యూహభావన ఏర్పడినది. దేవగురువైన బృహస్పతి యిట్లు శాసించెను.

"సంహతా యోధ యేదల్పా
కామం విస్తర యేద్బహూ"

అల్పసైన్యమును సుసంశ్లిష్టముగా కూర్చవలెను. బహుళసైన్యమున్నచో దానిని విస్తరింప చేయవచ్చును. సైన్యమును పొందుపుగను గరిష్ఠ శక్తివంతముగను ప్రయోగించుటలోనే వ్యూహములు ఏర్పడినవి ఈ వ్యూహములకు తరుచు పశుపక్ష్యాదుల యొక్కయు, విశిష్ట వస్తువుల యొక్కయు పేర్లు ఉంచుట కాన్పించును. గరుడ, శ్యేన, క్రౌంచ, కూర్మ. మకర, శకట సూచి, శృంగాటక, అచల మున్నగు పేర్లు వ్యూహములకు పెట్టబడినవి. ఆయా పక్షులును, మృగములును తమలో తాము కలహించు నప్పుడు అవలంబించు సన్నద్ధాకారమునను గమనించి వ్యూహముల కా నామములు ఉంచబడి యుండును. వస్తువుల ప్రత్యేక ధర్మములను బట్టియు పేర్లు కల్పించియుందురు. అచల వ్యూహము పర్వతమువలె స్థిరమైనదిగా భావింపబడి యుండును. శృంగాటకము ముమ్మొనవాలు వంటిది. మకరముయొక్క తుండము భయంకరము. కూర్మముయొక్క వీపు దుర్భేద్యము. శ్యేనము నేత్రములు మిక్కిలి చురుకైనవి. క్రౌంచము ముక్కు వజ్రసన్నిభమైనది. ఇట్టి లక్షణములను దృష్టియందుంచుకొని సారవంతమైన దళమును ఆయా స్థానములందు నిల్పుచుండిరి.

ఏ యే వ్యూహముల నే యే సన్నివేశములలో తీర్చవలెనో శుక్రనీతిసారము సూచన ప్రాయముగ ఇట్లు చెప్పుచున్నది. "నద్యద్రివనదుర్గేషు యత్ర యత్ర భయంభవేత్ సేనాపతి స్తత్రతత్రగచ్ఛేద్ వ్యూహకృత్తైర్బలైః యాయాద్వ్యూహేన మహతా మకరేణ పురోభయే శ్యేనేనోభయపక్షేణ, సూచ్యావాధీర వక్రేయా పశ్చాదభయేతు శకటం పార్శ్వయోర్వజ్ర పంజ్ఞకం సర్వతస్సర్వతో భద్రమ్ చక్రమ్ వ్యాలమథాపివా" నదుల యందుగాని అడవులందు గాని, దుర్గములందుగాని, ఇతరస్థలములందుగాని భయము తటస్థించినప్పుడు సేనాపతి తన సైన్యమును వ్యూహ రచన చేసి నడిపించ వలెను. ముందు భాగమున ప్రమాదము కలిగినప్పుడు మకరవ్యూహముతో ఎదుర్కొనవలెను. ఉభయపక్షములందు విషమస్థితి ఏర్పడినచో శ్యేన

వ్యూహము పన్నవలెను. లేదా విప్పారిన ముఖముగల సూచీ వ్యూహము నమర్పవలెను. వెనుభాగమున ప్రమాదమైనచో శకటముగా మోహరింపదగును. పార్శ్వము లందైనచో వజ్రవ్యూహము. నాలుగు ముఖములనుండి ఆపత్తు ఎదురైనచో సర్వతోభద్రముకాని. వ్యాళము. చక్రము కాని పన్నుకొనవలెను.

## వ్యూహ విభజనము

వ్యూహ నిర్మాణసూత్రములను కామందకుడు ఇట్లు సూచించెను.

తిర్యగ్వృత్తి స్తుదండస్స్యాత్
భోగోఽన్యా వృత్తిరేవ చ
మండలస్సర్వతో వృత్తిః
పృథగ్వృత్తి రసంహతః

దండము, భోగము, మండలము అసంహతము, అను నాల్గును వ్యూహములలోని ప్రధాన భేదములు. అందు ప్రవరదృఢకాదులు 17 దండ భేదములు. గోమూత్రికా, హింసక, సంచారిక, శకట, పతంతకములైదును భోగ భేదములు. సర్వతోభద్ర దుర్జయములు. మండల భేదములు. అర్ధచంద్ర, ఉత్థానాదులు అసంహత భేదములు. వ్యూహమునకు వెనుకనుండి చెదరిపోయిన సైనికులను కూర్చుకొని వచ్చు సేనా భాగమును వ్యూహపార్ష్ణి యందురు. దీనికే ప్రత్యాసార మనియు పేరు. 'భగ్నానాత్మీయాన్ ప్రత్యాసరతీతి ప్రత్యాసారః' అని దీని నిర్వచనము. ప్రతిగ్రహమని పేరుగల మరియొక సైన్య విభాగమున్నది. రాజు దీనియందు నిభృతుడైయుండి తన సైన్యముగాసి చెందకుండునట్లు నడిపించుకొని వచ్చును. ప్రతిగ్రహము ప్రధానసైన్యమునకు ఇన్నూరు విండ్లదూరమున వెనుక భాగమున ఉండును. ప్రతిగ్రహమనగా ప్రమాదము నెదుర్కొనుటకు ప్రత్యేకింపబడిన సైన్యమని కౌటిల్యుని అర్థశాస్త్రమున నుడువ బడెను (పుట 528)

సైన్యమును యుద్ధభూమియందు నాలుగు విధముల నిలుపవచ్చును. అడ్డముగా నిలుపుట దండము. సేనాంగములను ఒకదానివెనుక నొకటి నిలుపుట భోగము. వలయాకారముగా, అన్నిమూలల రక్షణ కనువుగా తీర్చుట మండలము. వేర్వేరు సంఘాతములుగా పన్నుట అసంహతము. ఈ ప్రధాన స్థితులనుండి ఆయా వ్యూహము లేర్పడుచున్నవి. *పక్షకక్ష్యోరస్యములు సమముగా యుద్ధముచేయు నట్లమర్చబడినది దండవ్యూహము. ఇది వెనుకకు తిరిగి కొట్టుటకు వీలుకలది. శ్యేనవ్యూహము, సూచీవ్యూహము దీనిలోని భేదములు. ఏకపంక్తియందుండు దండము సూచీవ్యూహము. ఇవి భారతయుద్ధమునందు వచ్చినవి. భోగవ్యూహమునే సర్పవ్యూహ

---

* కౌటిల్యుని అర్థశాస్త్రము. సాంగ్రామికమను పదియవ అధికరణము, పుట 528.

మందురు. పతుకఱోరస్యములు విషమముగా ఉండునది శకటవ్యూహము దీనిభేదము. దీనికి విరుద్ధ మగునది మకరవ్యూహము. పతుకఱోరస్యములు ఏకమగుట మండలవ్యూహము. సర్వతోభద్రము దీనిలోని భేదము. పతుకఱోరస్యములు కలియక వేరుగనుండుట అసంహతము. వజ్రవ్యూహము దీనిభేదము. పదాతులు, గుల్మములు, రథములు, ఏనుగులు-ఇవి యొకటివెనుక మరియొకటి ఉండుట అచలవ్యూహము.

సైన్యాంగ విభాగములకు సంఘటితమగుటకు, విడియుటకు, యానముచేయుటకు వెనుకకు తిరుగుటకు, మార్కొనుటకు నాయకుడు తూర్యఘోషములతోను, ధ్వజములతోను, పతాకములతోను సంజ్ఞలను ఏర్పరుపవలెనని కౌటిల్యుడు. వ్యూహములలోకొన్ని శత్రువుపై దెబ్బకొట్టుటకును, కొన్ని దెబ్బకాచుకొనుటకును అనువైనవని యూహింపవలెను. శ్యేనమకరాదులు విక్రమవ్యూహములుగా కన్పించును, కూర్మసర్వతోభద్రాదులు సంగతుక వ్యూహములుగా కన్పించును. మిశ్రవ్యూహములనేకములు. అక్షౌహిణీపరిగణనము ఆదిపర్వమునందే చేయబడినది. (ఆది-1-81), పత్తి, సేనాముఖము, గుల్మము, గణము, వాహిని, పృతన, చమువు, అనీకిని, అక్షౌహిణియనునవి ఉత్తరోత్తరాధికములగు సేనావిభాగములు. కౌరవపక్షమునందు పదియక్షౌహిణులు మిత్రబలము. ఒకయక్షౌహిణి కౌరవబలము. (భీష్మ-1-45) మహాభారత యుద్ధమునందు ఆంధ్రులను పేర్కొనుట ఒక్కమాటే జరిగినది. (కర్ణ-2-37) వీరు కౌరవపక్షముననుండిరి. "రారాజు పురికొల్పి రాధేయునకుం బ్రాపయి పుళిందబాహ్లిక చేంకణాంధ్ర భోజానీకంబుగవిసినం గాంతేయ బలంబునకు భరంబగుటయు." భారతదేశమునందలి సమస్త జాతులవారును కురుక్షేత్ర సంగ్రామమునందు పాల్గొనిరని తోచును. అందు ప్రధానముగా ప్రాచ్యదేశీయులు కౌరవపక్షముననుండిరి. ఇట్టివారు మాగధులు, కాళింగులు, ఆంధ్రులు, భోజులు, పుళిందులు, చేంకణ (తమిళ) దేశీయులు. భారతవర్షమునందలి జనపదములలో ఆంధ్రదేశము పేర్కొనబడినది. (భీష్మ-1-40).

## మహాభారతము నందలి వ్యూహములు

ప్రముఖ సేనానులందరును మహాభారత యుద్ధమునందు వ్యూహముల నేర్పరచి సంగ్రామ మొనర్చిరి. అందును కౌరవపక్షము నందలి సేనానులు భీష్మ ద్రోణులు దేవదానవులను కూడ సమరముఖమున లెక్కసేయని మహావీరులు. అట్లయ్యును కౌరవులు నిశ్శేషముగా ఓడిపోయిరి. దీనికేమి సమాధానము. ఇచ్చట మనము మహాపతివ్రతయగు గాంధారి పలుకులను స్మరించవలెను. సుయోధనుడు కురుక్షేత్రమునకు పోవుచు తల్లి దీవన లర్థించెను. అప్పుడా సాధ్వి యిట్లుచెప్పెను. "కొడుక ! యెక్కడనుండు ధర్మమక్కడకు జయముసేరు' (స్త్రీ-1-151). ధర్మము పాండవపక్షమున నుండుటచే వారు జయించిరని కృష్ణద్వైపాయన మునీంద్రుడు పరిష్కరించెను. వ్యూహపటిష్ఠత మాత్రమే విజయసాధనము కాదనుట భారతీయుల విశ్వాసము.

అదియట్లుండె. భీష్ముడు రణరంగమునుచేరి కురుపతి కోరికమేరకు 'నిబిడచారు సన్నాహంబుగా' వ్యూహమ మర్మెను "అందు తానును ద్రోణుండును తాలధ్వజంబును వేదికాకేతనంబును గ్రాలుచుండ ముందఱ నిలిచి...నడుమ కురుకుమార సమేతంబుగా నమ్మహీనాథుడు నిలుచునట్లుగా నియమించి. తగనయ్యె సైన్యంబుల కేనుంగులు, నేనుంగుల కరదంబులు, నరదంబులకుం దురగంబులు దురగంబులకు విండ్లవారు, విండ్లవారికి నద్దాయుధులు నడ్డంబగు తెఱంగున నిలువ నియోగించి మానుష వ్యూహంబు సమకట్టిన" ఒక సేనాంగమునకు మరియొక వెనుకనుండు నట్లమర్చుట అచల వ్యూహమని కౌటిల్యుడు భీష్ముని ప్రథమవ్యూహము నంది విధానమే కన్పించుచున్నది. భారతములో దీనినే మానుష వ్యూహమనిరి. పదాతి సైన్యము ముందు నిలుచుటచే దీనికీపేరు వచ్చియుండును. దీనికి ప్రతిగా పాండవులు అచల వ్యూహమునే పన్నిరి. ఇందు భీముడగ్రేసరుడై యుండెను. భీముని సైన్యము పదాతి భూయిష్ఠ మని ఇదివరలో చదివి యున్నాము. రెండవనాడు పాండవులు ప్రథమావకాశము తాము తీసు కొని క్రౌంచ వ్యూహమును పన్నిరి. క్రౌంచముయొక్క ముక్కు వజ్రసన్నిభమైనది. కావున ఫల్గునుడు చంచువు నందు నిలిచెను. కుంతిభోజుడును, సైబ్యుడును చక్షు స్థానములందే దేజరిల్లిరి. దీనికి భీష్ముడు మాఱొడ్డనము కల్పించెను. కాని దానిపేరు లేదు కౌరవులు మూడు మోహరంబు లయిరి అనుటచే ఇది అసంహత భేదమైన వ్యూహమని చెప్పనొప్పును.

మూడవదినమున భీష్ముడు గరుడవ్యూహము నమర్చగా పాండవులు అర్ధేందు వ్యూహముగా మోహరించిరి. గరుడ వ్యూహమునకు గంగానందనుడు స్వయముగా ముక్కై నిలిచెను. అర్ధేందువ్యూహమునే కాబోలు కౌటిల్యుడు అర్ధచంద్రక మనెను. మూడు దళములు అసంహతములుగా నుండుట అర్ధచంద్రకము. పాండవుల యర్ధచంద్రవ్యూహమందు భీమార్జునులిరువురను రెండుకొమ్ముల పన్నిరి. కుండాల మాలికా భీలంబుగా యుధిష్ఠిరుడు మధ్య ప్రదేశమున నిలిచెను. గరుత్మంతుని ముక్కున నిలిచిన భీష్ముని ధాటికాగలేక పాండవ సైన్యములు చెల్లా చెదరగుచుండిరి. అర్జునుని ఉద్దీప్తుని చేయుటకై శ్రీకృష్ణుడు చక్రము ధరించి భీష్ముని మీదికి లంఘించెను పార్థుడు దీనితో విజృంభించెను. నాల్గవ దినమున కురు పాండవులు ప్రత్యేక వ్యూహములు పన్నినట్లులేదు. గత దివసమందలి యేర్పాటునే అనుసంధించి యుందురు. ఐదవ దినమున గాంగేయుడు మకరవ్యూహము సంధించెను. మకర వ్యూహము శకటమునకు విరుద్ధ మని కౌటిల్యుడు. ఇది భోగ వ్యూహాకృతికు చెందినది. దీనికి ప్రతిగ పాండవులు శ్యేనవ్యూహ మును దీర్చిరి. అందు ముఖంబున భీముండును, శిరంబున సాత్యకియు, కంఠంబున కిరీటియు నుండిరి.

కౌరవ పక్షమందొక గొప్ప లోపముండెను. భీష్ముని పదిదినముల యుద్ధమునందును కర్ణుడు పోలికలనికి రాలేదు. ఆతడు భీష్మునిపై అలిగియుండెను. భీష్మ ద్రోణు ల తిలోకవీరుల య్యును వారు సహజముగనే పాండవులయెడ ఈషన్మార్దవము కలిగియుండిరి. దుర్యోధనుడు వారిని విశ్వసింపక ఏ కొంచెము విపర్యాసమయినను ఆ వృద్ధ వీరులను నిందించుచుండెను. ఇది వారికి బాధాకరమయ్యెను. ఐదవనాటి యుద్ధమున దుర్యోధనుడు ఆచార్యుని వద్దకేగి యిట్లు విమర్శించెను.

"పట్టి పాలార్చెదరు మీరు పాండుసుతుల
నీవు భీష్ముండు నలిగిన దేవతలకు
నైన మార్కొనవచ్చునే సేన నరుఁడు
నొంపఁగా నిట్టలొప్పరికింపఁదగునె.

అనిన విని కుంభసంభవుండు గటకటంబడి యతనితో నిట్లనియె.

"ఎన్నఁడును మున్నవారల యేపునోపఁ
గానమెట్లు సముద్రంబులోన బుట్టి
వైవఁ గొన్నంతఁ గొనుఁగాక వారిగెల్వ
మాకు శక్యంబె చవిగాని మాటలేల" (భీష్మ-2-282.)

దుర్యోధనుడు మహామహుడైన గాంగేయుని కూడ ఇట్లే నొవ్వపలికెడివాడు.

రెండు వీళ్ళజనములును రాత్రులందు వివిధ హృద్యసంగీతములతోను. సాహిత్య మధురలలితగోష్ఠి వినోదములతోను ప్రొద్దుపుచ్చెడివారట. ఆరవనాడు పాండవులు మకర వ్యూహముగా మోహరించగా భీష్ముడు క్రౌంచవ్యూహము బన్నెను. కొంచ మొగ్గరమున దానును ద్రోణాచార్యుడును చంచువున నిలిచిరి. ఆరవనాటి రాత్రి దుర్యోధనుడు భీష్ముని స్కంధావారమున కేగి తమ సైన్యనష్టములకై యాతని నధిక్షేపించెను. ఇంతవరకును శాంతనవుడు విక్రమవ్యూహములను పన్నుచు మొదటి దెబ్బకొట్టు స్థితిలో సైన్యముల నడపు చుండెను. కురురాజు మాటలకు నొచ్చి కాబోలు ఆతడిప్పటి నుండియు సంహరణ వ్యూహ ములు నాశ్రయించెను. ఏడవనాడు భీష్ముడు మండలవ్యూహ మొనర్చెను. ధృష్టద్యుమ్నుడు పాండవసేనను వజ్రవ్యూహముగా తీర్చెను. ఐదు సైనికదళము లసంహతములుగా అమ ర్చుట వజ్రవ్యూహములేక గోధావ్యూహమని కౌటిల్యుడు. ఎనిమిదవనాడు కౌరవులు కూర్మవ్యూహము క్రిందను, పాండవులు శృంగాటకవ్యూహము క్రిందను వహారణమొనర్చిరి. ఆనాటి రాత్రి కురురాజు తనమామ శకునిని, ఆప్తమిత్రుడగు కర్ణుని రావించి వారితో రహస్య ముగ మంతనము సలిపెను. భీష్ముడు పాండవపక్షపాతియనియు, ఆతని నింక యుద్ధమునకు తేవలదనియు, సర్వము తానే చూచుకొందుననియు సూతనందనుడు సలహా ఇచ్చెను. (భీష్మ-3-166) వెంగలియగు దుర్యోధను డా మాటఁట్టి ప్రవర్తించె.

నవమదివసయుద్ధమున గాంగేయుడు సర్వతోభద్రమను మోహరమును దీర్చి పాండ వులను నేలకుగోలకు తెచ్చెను. ధర్మరాజు చాలాఖిన్నుడయిఆరాత్రి రహస్యప్రకారమున పితా మహుని పాలి కరిగి యాతని వధోపాయముతెలిసి కొని వచ్చెను. పదవనాడు కురు పాండవులే వ్యూహములు పన్నిరో తెలియదు. భీష్ముడు ప్రచండభానుని వలె పాండవసైన్యమును దహించి, చివరకు ఋత్రధర్మముపై విసవు గొనెను. (భీష్మ-3-383) ఆనాడు అంశుమంతుడు శాంతించు సమయమునకు దేవాసురాతిరథుడైన శాంతనవుడు శరతల్పగతు డయ్యెను.

# ద్రోణుని వ్యూహములు

భీష్ముని తరువాత కౌరవసేనాపతి యైన ద్రోణుడు వ్యూహవిజ్ఞానమునందు సాటిలేని యోధుడు. శంతననందనుడు మహావీరుడయ్యును సత్వస్వభావముకలవాడు. కుంభసంభవుడు బ్రాహ్మణుడయ్యును రాజసస్వభావుడు. అదియుగాక పాంచాలుర యెడ ఆచార్యునకు కోప మధికము. దీనిచే ఆయన సేనాధ్యక్షుడుగా నుండిన ఐదుదినములలో పెక్కుమహావీరులు మడిసిరి. సేనాపతిత్వము నందభిషిక్తుడై ద్రోణుడు దుర్యోధనుని వరము కోరుకొనుమనెను. ధర్మరాజును ప్రాణములతో పట్టితెచ్చి తనకు ఒప్పింపు మని కురురాజు కోరెను. యుధిష్ఠిరునిచే తిరిగి జూద మాడించి పాండవులను అరణ్యములకు పంపుట వాని యుద్దేశము. గురుడు వానిదుశ్చింతనకు రోసి కొన్ని నిబంధనలతో దాని కొడంబడెను.

ద్రోణుని మొదటిదినము యుద్ధమున పాండవులు క్రౌంచవ్యూహమును బన్నిరి దీనికి ప్రతిగ ఆచార్యుడు శకటవ్యూహము నమర్చెను. 'పశ్చాదభేద్యం శకటం' అగు శుక్రనీతి. భీష్ముని పతనానంతరము కౌరవులయుద్ధశక్తి కొంత సడలినది. పాండవసైన్యము నుండి వెనుక భాగమున ప్రమాదము నేమైన ద్రోణుడు శంకించెనేమో. ఇప్పటినుండియు కర్ణుడు రణదీక్షితు డగుటచే కౌరవులకు కొంతయూరటకలిగెను. సంశప్తకులు అర్జునుని సంగ్రామమునకు పిలుచు టచే ఆతడు వారి నెదుర్కొనుటకుపోయెను, సంశప్తకప్రయోగము ద్రోణుని యుద్ధయుక్తిగా భావించవలెను. అట్లు స్వల్పముగా న్యూనబలమైన పాండవసైన్యమును రెండవనాడు ద్రోణుడు గరుడవ్యూహముతో ఎదిర్చెను. ధృష్టద్యుమ్నుడు మండలార్ధవ్యూహమును సంధిం చెను. ఆచార్యుని భాటికి తాళలేక యుధిష్ఠిరుడు రణరంగము నుండి తొలగిపోయెను. పారి పోవుచున్న పాండవసేనలను చూచి కురురాజు కలకల నవ్వెను.

మూడవనాడు కుంభసంభవుడు పద్మవ్యూహమును పన్నెను దీనినే చక్రవ్యూహ మనియు అందురు. అర్జునుడు సంశప్తకులతో భయంకరరణ మొనర్చు దూరమున నుండెను. ధర్మరాజాదు లావ్యూహమును భేదించుట యెరుగమిచే యువకుడగు అభిమన్యుని వ్యూహమున మార్గముచేయుటకై ప్రోత్సహించిరి. ఆతడు ఏకాకియై చాలసేపు యుద్ధముచేసి కౌరవుల వంచనచే పద్మవ్యూహము నందు నిహతుడయ్యెను. ఇది దారుణపరిణామములకు దారితీసెను. అర్జునుడు జయద్రథుని సంహరించుటకు ప్రతిజ్ఞచేసెను. ఆతని శపథమును వమ్ముచేయుటకై ద్రోణాదులు గొప్పప్రయత్నముచేసిరి. సైంధవుని కాచుటకై ఆచార్యుడు బ్రహ్మాండమైనవ్యూహము నమర్చెను. "భారద్వాజుండు ద్వాదశగవ్యూతి దీర్ఘంబును బంచగవ్యూతి విస్తృతంబుగా శకట వ్యూహంబు సమకట్టి, దానికిఁ బశ్చిమార్ధంబున గర్భవ్యూహంబుగాఁ బద్మవ్యూహంబు పన్నించెను." అచ్చటినుండి సేనాముఖంబువరకు సూచీవ్యూహము నేర్పరిచెను. సూచీమూలస్థానమున మూడుయోజనముల దూరమున కర్ణాదులచే పరివృతుడై సింధురాజు నిలిచెను. ఇట్లు దుర్భేద్య మైన వ్యూహము నిర్మించి సేనాముఖమున ద్రోణుడు దండధరునివలె మెరసెను. ఇంతచేసినను కౌరవులు సైంధవుని కాపాడలేకపోయిరి. అర్జునుని యలౌకికపరాక్రమము, శ్రీకృష్ణుని సార

ధ్యము, భీమసాత్యకుల దుస్సాధ్యవిక్రమము ఇన్నియు కలిసి పాండవులకు ఆనాడు జయమును చేకూర్చెను. జయద్రథవధతో కౌరవులయుద్ధస్థైర్యము విస్తారముగా దెబ్బతినెను.

భారతయుద్ధము పదునేనవదివసము ప్రవేశించెను. వృద్ధుడగుటచే ద్రోణుడు అలసి పోవుచుండెను. దీనికితోడు దుర్యోధను డాతనిని పోటుమాటలచే నొప్పించుచుండెను. ఆచార్యు డంత విసివి యోగముచే దేహమును చాలింప నిశ్చయించుకొనెను. అశ్వత్థామ మరణించెనని యసత్యవార్త ప్రకటించి పాండవులు గురుని నిశ్చయమునకు దోహదముచేసిరి. శరశరాసన ములను త్యజించి యోగనిష్ఠచే ద్రోణాచార్యుడు అసువులను విడగా ధూర్తుడై ధృష్టద్యుము డాతని శిరస్సు ఖండించెను.

## అనంతరయుద్ధము

ద్రోణుని యస్తమయముతో కౌరవుల జయాశ లడుగంటియుండవలెను. కర్ణుని ప్రగల్భోక్తులకు లోబడి దుర్యోధను డింకను జయాశను విడలేదు. కర్ణుడు మొదటినాడు మకర వ్యూహమును పన్నించెను. పాండవులు దీనిని అర్ధచంద్రవ్యూహముతో నెదుర్కొనిరి. కర్ణుని రెండవనాటి సమరమున ధర్మరాజు బృహస్పతిమతంబైన దుర్జయవ్యూహమును ఏర్పరపిం చెను. ఈనాడు సూతనందనుడు కల్పించిన వ్యూహము వేరు తెలియదు. కర్ణమరణానంతరము శల్యుడు కౌరవసేనాధీశుడయ్యెను. కౌరవులు వేర్వేరుగా కాక ఏకముఖముగా పాండవులపై బడి వారిని నిర్జింపవలెనని నిశ్చయించుకొనిరి. మహావీరు లంచరును రణభూమికి బలియై సైన్యమంతయు పల్చబడినను దుర్యోధనుడు తనపట్టుదల విడలేదు. శల్యుడు సర్వతోభద్ర వ్యూహమును సంఘటించెను. భయంకరమైన గజసైన్యమును వారుముందు నిలబెట్టిరి. గజ ములకు ముందు చతురంగములతో శకుని నిలిచెను. పాండవులు మూడు మొగ్గరములుగా మోహరించిరి. మద్రేశ్వరుడు సంహరింపబడిన తరువాత గూడ సుయోధనుడు చలము విడలేదు. ఆశ్వికబలసహాయముతో శకుని తుదిప్రయత్నముగా పాండవసేనను వెనుకనుండి తాకి చీకాకుపరచెను. పదునెమిదవనాటి యపరాహ్ణమునకు శకునియు సంగ్రామమున పడెను. అంత నిస్సహాయుడై ఏకాదశాక్షౌహిణీ నాథుడైన రారాజు గదాకలితభుజుడై ఒక్కడును రణరంగము నుండి వెడలిపోయెను.

కర్ణుడు తెగినరాత్రి శిబిరమున నిద్రించుట క్షేమము కాదని కృపాచార్యుడు మున్నగు వారు దుర్యోధనునకు బోధించిరి. (శల్య-1-74) అంత వారందరును సరస్వతీనది వంకకు నడచి బయట విశ్రమించిరి. పదునెనిమిదవనాటి రాత్రి పాండవులీపద్ధతి నవలంబింపవలసి యుండెను. కాని శత్రువులందరు నశించిరని వారు విశ్వాసముతో నుండి రథికత్రయమును - కృప, కృతవర్మ, అశ్వత్థామలను - ఏమరిరి. తత్కలితముగ పాంచాలురును ద్రౌపదేయులును అశ్వత్థామపైశాచిక విహారమునకు గురియయి దుర్మరణము పాలయిరి. కౌంతేయులును కృష్ణ

సాత్యకులును తమవిడిదలలకుపోక కారవశిబిరంబున విశ్రమించుటచే వారు ఆపదకు తక్కిరి. (శల్య. 2-332).

భారతీయయుద్ధ విజ్ఞానమును లోతుగ తెలియదలచినవారు, ఈ క్రింది యాధారము లను అనుబంధగ్రంథములను చూడవచ్చును.

(1) అథర్వవేదము
(2) మహాభారతము
(3) కౌటిల్యుని అర్థశాస్త్రము
(4) అగ్నిపురాణము
(5) నీతి ప్రకాశిక
(6) శుక్ర నీతి
(7) కామందక నీతి
(8) శివవ్యాస ధనుర్వేదము
(9) కోదండమండనము
(10) సమరాంగణ సూత్రధార-భోజుడు
(11) యుక్తికల్పద్రుమము-భోజుడు
(12) విష్ణు ధర్మోత్తరము
(13) హరిహర చతురంగము
(14) మానసోల్లాసము
(15) అశ్వాయుర్వేదము
(16) శాలిహోత్రము
(17) లక్షణప్రకాశిక
(18) శివతత్త్వరత్నాకరము

14-10-1970

ఖండవల్లి లక్ష్మీరంజనం

# శ్రీ మదాంధ్ర మహాభారతము

## భీష్మ - ద్రోణ పర్వములు

— (o) —

### శ్రీ మహాభారతము - ఇతిహాసము - తత్సందేశము

### I

భారతదేశ వాఙ్మయమునసే కాక సమస్త ప్రపంచ వాఙ్మయమందును శ్రీమద్రామాయణ, శ్రీ మహాభారతము లగ్రగణ్యములు. అందు శ్రీ మహాభారతము పంచమ వేదమని ప్రసిద్ధికెక్కినది, ఇహపరములకు సంబంధించిన సమస్త విషయములు భారతమున కలవు. భారతమున లేనిదేదియు ఇతరత్ర లేదు. అందుకే శ్రీ మహాభారతము ధర్మశాస్త్రమని వేదాంతమని నీతిశాస్త్రమని మహాకావ్యమని సర్వలక్ష్య సంగ్రహమని బహు పురాణ సముచ్చయమని ఇతిహాసమని—ఈ విధముగా లోకమున ప్రశస్తి కెక్కినది. పాశ్చాత్య వాఙ్మయమున ఇలియడ్, ఒడిస్సీ, బైబిల్ గ్రంథములు పరిమాణమున పెద్దవి. ఇలియడ్, ఒడిస్సీలు రెండు కలిపిన వానికన్న మహాభారతము ఎనిమిది రెట్లెక్కువ; బైబిల్‌కన్న మూడున్నర రెట్లెక్కువ. మహాభారతము లక్ష గ్రంథ పరిమితము. ఇంత గొప్ప యితిహాస మితరభాషలందు లేదు. మహాకావ్యము, ఇతిహాసము పురాణము—ఈ మూడును ఒక కోవలోనివి. వీనికి రసభావముల సంస్పర్శ యున్నది. మిగిలిన ధర్మశాస్త్రాదికముల కీ లక్షణము లేదు. అందువలన వాని దింకొక కోవ. ఆయా లక్షణములు మాత్ర మీ భారతమం దున్నవి.

మహాభారతము కావ్యము కాదు. భారతీయాలంకారికు లందరును ఏదో విధముగా కావ్యస్వరూపమును నిర్ణయించినవారే. వారెవ్వరను ధర్మశాస్త్రాదికములను కావ్యధర్మములుగా వేరొక్కనలేదు. ఒక కథ—ఒక నాయకుడు—ఒక రసము—ఈ సంపుటిని రమణీయముగా నిర్వహించుట రూపమనసే వారు కావ్యలక్షణమును విచారించిరి. కనుక మహాభారతము కావ్యము కాదు.

మహాభారతము, పురాణమును కాదు. పురాణము పంచలక్షణి. విశేషముగా దశలక్షణి కూడ. ౧. సర్గము—సృష్టి; ౨. ప్రతిసర్గము—మరీచి మొదలుగాగల నవబ్రహ్మలొనర్చిన సృష్టి. ౩. వంశము—సూర్యచంద్ర వంశముల యుత్పత్తి. ౪. మన్వంతము—స్వాయంభువు మొదలైన

మనువుల కాలమున గల ధర్మపద్ధతులు. ౪. వంశాను చరితము—పూర్వ పూర్వ వంశస్థుల సుప్రసిద్ధములగు చరిత్రములు. పురాణములందుండు ఈ యైదు లక్షణములును మహాభారత మందును కొంతలో కొంత యున్నవి. అయినను ఇది పురాణము కాదు. ఏలయన భారతమున నివి ప్రధాన విషయములు కావు. కురుపాండవుల చరిత్ర మొక్కటే ప్రధానము. అట్టిపరమార్థ భూతమైన కథ యొక్కటే ఆద్యంతములు వ్యాపించి యుండుట పురాణ లక్షణము కాదు. అందువలన మహాభారతము పురాణము కాదు.

భోజు డారు కావ్య ప్రభేదములను చెప్పెను. ముం దాతని బుద్ధికి తోచినవి అచ్చమైన కావ్య భేదములు మూడు మాత్రమే. ౧. కావ్యము. ౨. శాస్త్రము. ౩. ఇతిహాసము. ఈ మూడింటి లక్షణములను ఆదాన ప్రదాన రూపమున కలయగలుపగా మరొక మూడు భేదములేర్పడినవి. ౪. కావ్యశాస్త్రము. ౫. కావ్యేతిహాసము, ౬. శాస్త్రేతిహాసము. ఈ విధముగా కావ్యభేదము లారైనవి.

కావ్య ప్రభేదములలో ఇతిహాస మొకటి. అది కావ్యేతిహాసమని శాస్త్రేతిహాసమని రెండు విధములు, భోజు డితిహాసమును నిర్వచించి చెప్పలేదు. గతించిన విషయము ప్రధానముగా గలది యితిహాసమని మాత్రము చెప్పెను. గత కాలము విషయమే అతీతార్థము. అది చారిత్రకమును కావచ్చును.

ఇతిహాసమునం దితివృత్తము దేవాసుర సంబంధ నిబంధితము. ఇతిహాసమున పారంపర్యోప దేశముండును. అదే ఇతిహాసము. పురావృత్తను—అనగా పూర్వచరిత్ర నిబంధన ప్రాయమైనది ఇతిహాసమని యమరసింహుడును విద్యారణ్యుడును ఇతిహాస శబ్దార్థమును వివరించిరి. పరిక్రియ, పురాకల్పమని ఇతిహాసము రెండు విధములుగా నుండునని రాజశేఖరుడు కావ్యమీమాంసలో రామాయణ మహాభారతముల నందుకు వరుసగా నుదాహరణము లొసంగెను. అభినవగుప్తుడు నాట్యశాస్త్ర వ్యాఖ్యానమున కర్మఫల సంబంధముగల సర్వార్థములను ప్రత్యక్షముగా చూపునది యితిహాసమని నిర్వచించెను. ఆనందవర్ధనుడు మహాభారతమును గూర్చి చెప్పినది యితిహాసమును గూర్చి చెప్పినట్లే యున్నది. ఆయన మాటలలో మహాభారతము శాస్త్రరూప కావ్య చ్ఛాయాన్వయిని, అనగా మహాభారతమున కొంత శాస్త్రమున్నది. అది పరమ పురుషార్థమైన మోక్షమును ప్రతిపాదించునది. మహాభారతమున కావ్యమున్నది. కావ్యము కథనాశ్రయించు కొని యుండును. కథ నాయకపురుషు నాశ్రయించుకొని యుండును. భారతకథయందు తృష్ణా క్షయ సుఖ పరిపోషణమున్నది. తృష్ణాక్షయమనగా శమము. శమ, శాంత, మోక్ష శబ్దము లొక యర్థమునే భిన్నముఖముల నుండి ప్రతీతము చేయును. అనగా భారతమునందలి శాస్త్రమే మోక్షవిషయమును ప్రతిపాదించుచున్నదో యందలి కథయు క్రమముగా నందే పర్యవసించు చున్నది. ఈ సందర్భమున ఆనందవర్ధనుల యభిప్రాయ మిట్లు గ్రహింపవలయును. మహాభారత మందలి శాస్త్రము చూచుటకు శాస్త్రముగా కనుపించును. అది పరమార్థముగా కావ్యముతో నన్వయించుకొనిపోవుచు దానిని దీప్తము చేయుచున్నది. అందువలన మహాభారతము పై చూపు

లకు శాస్త్రమువలె నుండి లోచూపులకు కావ్యచ్ఛాయాన్వయముగలది. అనగా శాస్త్రగ్రంథము కావ్యగ్రంథముతో నన్వయము పొంది మహాభారతమైనదని తాత్పర్యము. ఈ విధముగా శాస్త్రము కావ్యచ్ఛాయాన్వయినిగా నుండుటే యితిహాస లక్షణము.

ఇంతవరకు పేర్కొన్న నిర్వచనములను అభిప్రాయములను మననమొనర్చి ఇతిహాస శబ్దార్థమును మన మీవిధముగా నిష్కర్షింప వచ్చును.

౧. ఇతిహాసమున కథ చారిత్రకమై యుండవలెను.

౨. కథకవసరమై కొంతశాస్త్రము ప్రవర్తింపవలెను.

౩. ఆకథకు దేవాసుర సంబంధ ముండవలెను.

౪. అది పారంపర్యోపదేశ విషయాత్మకముగా నుండవలెను.

౫. కథాపురుషుల కర్మఫలానుభవము సర్వము ప్రత్యక్షముగా వర్ణింపబడవలెను కర్మ ఫలానుభవము ఇహ పరభేదముచేత రెండువిధములు. ఇతిహాస మీరెండింటిని వర్ణించ వలెను.

ఈ లక్షణము లన్నియు మహాభారతమున కెట్లన్వయించుచున్నవో పరిశీలింతము.

భారత కథయంతయు కౌరవ పాండవులకు సంబంధించినది. కౌరవ పాండవు లిరువా గుల చీలిపోయి యుద్ధమొనర్చిరి. యుద్ధము చారిత్రక సత్యము. ఆ యుద్ధము జరిగినకాలమును గూర్చి వివాదము లుండుగాక. అది వేరువిషయము. చారిత్రక సత్యమైన కథ కలిగి మహాభారత మితిహాసమైనది.

శాంత్యనుశాసనిక పర్వములందును మరియు నక్కడక్కడ భారతమున శాస్త్రము లెస్సగా ప్రవర్తించినది. అఖిల జ్ఞాతి జనవధమువలని నిర్వేదరూపమైన ధర్మరాజు చిత్తవృత్తి యీ శాస్త్రము ప్రవర్తించుట కాలంబనమై యవకాశము కల్పించినది. శాస్త్రప్రవర్తనమువలని ఫలితము ధర్మజునియందు ప్రకాశమునకు వచ్చినది. ఈ ప్రకారముగా మహాభారతమున శాస్త్ర మును, కథయును అన్యోన్య ముత్కర్షా పాదకములై యున్నవి భారతకథకు దానియందు ప్రవర్తించిన శాస్త్రమంతయు నవసరమైనదే. పాశ్చాత్యులకును వారి ననుసరించిన కొందరు భారతీయులకును శాస్త్రభాగము చాలాభాగము ప్రక్షిప్తము. అది వేరువిషయము.

భారతమున ప్రధానభూమికలు నిర్వహించిన ధర్మరాజాదు లందరును దేవతల యంశము లుగా నవతరించిరి. కౌరవులు రాక్షసాంశములతో పుట్టినారు. శ్రీకృష్ణావతారము పరమేశ్వ రుని సంపూర్ణావతారము .అట్టి శ్రీకృష్ణునికి భారతకథతో నెడతెగని సంబంధమున్నది. ఇది యంతయు భారతమునకున్న దేవాసురసంబంధము. కొందరు పాశ్చాత్యులకు శ్రీకృష్ణపాత్రము ప్రక్షిప్తము. కాని నిజము విచారించిన శ్రీకృష్ణుడు లేని భారతము ప్రాణములేని శరీరము.

భీష్ముడు ధర్మరాజునకు చేసిన మహోపదేశమంతయు నెంతో కాలమునుండి ఆయా వ్యక్తులమధ్య సంవాదముగా ఆ యావిషయములు ఆ యాకాలములలో సందర్భించి పరంపరగా వచ్చుచున్నట్లే యున్నది. శ్రీకృష్ణభగవానుడు పార్థున కుపదేశించిన గీతార్థములు అంతకు ముందు నుండి వచ్చుచున్నవే. కర్మఫల సన్యాసాత్మకమైన జ్ఞాననిష్ఠ యొక్కటే యోగము. వేదవిద్యా ప్రతిపాదితమైన ఆ యర్థమునే భగవానుడు పదునెనిమిది ముఖములనుండి వివరించినాడు. ఆ యర్థము సూర్యునకు, సూర్యుని నుండి మనువునకు, మనువునుండి ఇక్ష్వాకువునకు— ఈ విధముగా పరంపరగా ప్రాప్తించుచు వచ్చుచున్నది. ఈ విధముగా గీతార్థమంతయు పారంపర్యోపదేశ లక్షణలక్షితము.

భారతకథాపురుషుల కర్మఫలానుభవమంతయు నిహపరములయందు రెంటను వర్ణింప బడినది. శ్రీకృష్ణుడు దేహము చాలించి వ్యూహాస్వరూపుడుగా వైకుంఠము చేరుట చెప్పుట జరిగినది. ధర్మరాజు తనువుతో స్వర్గము చేరుటను నిర్వహించి యాతని స్వర్గలోకానుభవ చిత్తవృత్తి గూడ చూపుటయైనది. అతడు నాయకపురుషుడు కనుక నాతని విషయమున నట్టిప్రత్యేక నిరూపణ కవసరమున్నది. భారతమున స్వర్గారోహణ పర్వముండుటే దాని ఇతిహాసలక్షణము.

ఈ విధముగా ఇతిహాసమున కవసరమైన లక్షణములన్నియు మహాభారతమునకు పట్టుచున్నవి. కనుక మహాభారత మితిహాసము.

భారతీయాలంకారికులు స్పృశింపని యితిహాసలక్షణ మింకొకటి భారతమునందున్నది. అది యుద్ధము. ఇతిహాసలక్షణములందు పాశ్చాత్యులు యుద్ధమును ప్రధానముగా వేర్కొని యున్నారు. ప్రాచీనములైన కావ్యభేదములందు ఇతిహాస మొకటిగా పాశ్చాత్యులు గుర్తించినారు. అరిస్టాటిల్ నుండి ఇతిహాస కావ్యప్రక్రియను గూర్చిన మీమాంస జరుగుచునే యున్నది.

ఇప్పుడిక మొత్తము మీద ఇతిహాసస్వరూపము నిట్లు భావింపవచ్చును. ౧. సుదీర్ఘమైన కథ:- ధీరోదాత్త ధీరోద్ధత ప్రకృతులైన పురుషుల వీరకృత్యములతో సంబంధించి యుండవలెను. ౨. ఉపాఖ్యానములు:- ప్రధానకథ దీర్ఘమై యుండుటవలన నేర్పడు విసుగుదలను తొలగించుటకును, ప్రధానకథకు బలము చేకూర్చుటకును, అనేకములైన ఉపాఖ్యానములు మధ్యమధ్యన చేరియుండును. ౩. దైవశక్తి :- ఇతిహాసకథాపురుషులను వారి కృత్యములను దైవశక్తి పాలించుట యనివార్యముగా నిరూపించవలెను. కొంతవరకు దైవశక్తి ప్రత్యక్షముగా ప్రాధాన్యము వహించి యుండుట చూపవలెను. ఇతిహాస మిట్లెందుకుండవలెననగా నది మానవుని యౌన్నత్యమును నిరూపించుటకును, కర్తవ్యమిదియని బోధించుటకును, విధ్యేతరములైన సర్వశక్తులును సాధ్యములని ప్రత్యక్షముగా చూపుట కుద్దేశించినది కనుక, మానవుని ప్రయోజకత్వమంతయును విధికి లోబడి యుండవలసినదేగాని తద్వ్యతిరిక్తముగా నేమియు సాధింపలేదు. ఈ నిరూపణ మితిహాసమందు ముఖ్యము. ఈ విధముగా దైవశక్తితో నితిహాసమునకు సంబంధ మున్నందున నాదైవమును ఏయే జాతు లేయేవిధముగా భావించినవో ఆయావిధము లాయాజాతుల యితిహాసములందుండును. ౪. తాత్త్విక

విషయము :- దైవము ననుసరించి శాస్త్రీయ చింతనము, ఆయా దర్శనములును దృక్పథము లును ఇతిహాసములందుండును. ౫. అమానుషలక్షణము :- మనుషులతోపాటు దేవదానవులును ఇతిహాసమున పాత్రలగుటవలన వారివారి క్రియాకలాపములందలి మానుషలక్షణములు కనబడు చుండును. ౬. ధర్మము :- నానాప్రకారమైన ధర్మప్రపంచము బహుముఖములుగా మధ్య మధ్య ప్రవేశించుచుండును. సాంఘికరాజకీయములను, ఇహపరములను, పుణ్యపాపములను, మంచి చెడ్డలను-ఈ మొదలగు బహువిధద్వంద్వములను చుట్టుకొని ధర్మము ప్రపంచితమై యుండును.

ప్రపంచమందలి యన్ని భాషలందున్న యితిహాసములును ఒక సుదీర్ఘమైన కథ-యుద్ధము-ఉపాఖ్యానములు-ఆయా దేశకాలములందలి మతతాత్త్విక దృక్పథములు-ఇత్యాదుల పడుగు పేకల నిబిడబంధము గలవిగా నున్నవి.

ఈ లక్షణము లన్నియును మన మహాభారతమునందున్నవి కనుక శ్రీ మహాభారత మితిహాసమన్నదే నిష్కర్ష.

## II

పరిక్రియా పూర్వకల్పము లనెడు ఇతిహాసభేదములు రెండింటిని రాజశేఖరుడును, కావ్యేతిహాస శాస్త్రేతిహాసములను రెండుభేదములను భోజుడును పేర్కొన్నారు. రామాయణ మహాభారతములను దృష్టిలో పెట్టుకొని వారట్లు విభజించియున్నచో రామాయణము కావ్యేతి హాసమును పరిక్రియయును, మహాభారతము శాస్త్రేతిహాసమును పురాకల్పమును కావలయును. కాని రాజశేఖరునివలె భోజుడు స్పష్టముగా నట్లు రామాయణభారతములను పేర్కొనలేదు. అందువలన భోజుని కావ్య-శాస్త్రేతిహాస ప్రభేదములు రామాయణమహాభారతములకే సంబం ధించినవని గట్టిగా చెప్పుటకు వీలులేదు. రామాయణమహాభారతములు తప్ప మరివేరే యితి హాసములు లేవు. భోజు డితిహాసము రెండు విధములనుటను బట్టియు, రామాయణ మహాభార తములు రెం డితిహాసము లుండుటను బట్టియు, రాజశేఖరు డారెండింటిని రెండువిధములైన యితిహాసములని చెప్పియుండుటను బట్టియు, భోజుడు చెప్పిన యితిహాస భేదములు రామాయణ మహాభారతములను దృష్టిలో పెట్టుకొనియే జరిగియుండునని యూహింపవచ్చును. కాని కావ్యేతిహాసమును గూర్చి భోజుడు చెప్పిన వైఖరినిబట్టిచూడగా ఆయనదృష్టిలో రామాయణ మితిహాసభేదముగా నుండినట్లు చెప్పుటకు వీలుకాకున్నది. 'కావ్యేతిహాసోయథా' యని శిశుపాల వధ కావ్యమునందలి, "స సంచరిష్ణు ర్భువనాంతరేషు" అను శ్లోకము నుదాహరించి "అత్ర ప్రాగుక్తస్యైవ ఇతిహార్థస్య కావ్యేనాభిధానాత్ కావ్యేతిహాసోఽయం" అనెను. ప్రాగుక్త మనగా అతీతార్థ ప్రాధాన్యాత్ అనునది. అతీతార్థమైన శిశుపాలునికథ యీ గ్రంథమునందు న్నందున నిది యితిహాసము, కావ్యాభిధానమువలన దానికి కావ్యేతిహాసమని పేరువచ్చినది. కావ్యేతిహాసమును భోజుడు వివరించిన తీరిట్టిది. ఇతిహాసగతమైన యొక కథను గ్రహించి దానిని వర్ణనాదులతో పుష్టమొనర్చి రసాత్మకముగా రచించినచో నది కావ్యేతిహాసమగునని

భోజుని తాత్పర్యముగా కనుపించుచున్నది. ఇదియే భోజుని సరియైన తలంపైనచో మన కావ్య వాఙ్మయము దాదాపంతయు నితిహాసమయము కావలసివచ్చును. భారతదేశమందలి వాఙ్మయ మెక్కువగా రామాయణమహాభారతముల మీద నాధారపడి యున్నది. పంచకావ్యములుగా ప్రసిద్ధిపొందిన వానికి మహాభారతమాధారము. అందువలన నవియన్నియును కావ్యేతిహాసములు కావలసియుండును. అయినచో కావ్యమునకును కావ్యేతిహాసమునకును భేదముండదు. లేనప్పుడు కావ్యమన్న పదముండగా కావ్యేతిహాసమను మరొక శబ్దము నేల కూర్చవలసివచ్చినదో బోధ పడుటలేదు. భోజుడు కావ్యేతిహాసమను భేదమును కల్పించుట ఆతరువాత దానికి లక్ష్యమును వేర్కొనుట రెండును అన్వయమగుటలేదు.

రాజశేఖరుడు స్పష్టముగా రామాయణ మహాభారతములను లక్ష్యముచేసియే ఇతిహా సభేదములను వేర్కొనెను. కాని యాతడు చెప్పినదానిలోగూడ నొకచిక్కున్నది. రామాయణము నేకనాయకముగను భారతమును బహునాయకముగను ఆతడు చెప్పెను. కావ్య మెప్పుడును ఏకనాయకమే. బహునాయకత్వము కావ్యమునకుండదు. కావ్యేతిహాస ప్రక్రియలందేకాదు ఇత రములైన సాహిత్య ప్రక్రియలయందు దేనియందును బహునాయకులుండరు. మరి రాజశేఖరు డావిధముగా చెప్పుటయందలి యాంతర్యము నిట్లూహించుకొనవలెను. రామాయణమున కథ యంతయు శ్రీరామచంద్రుని చుట్టుకొనియున్నది. రామాయణము నందున్నంత స్పష్టప్రతి పత్తిగల ఏకనాయకలక్షణము భారతమునలేదు. రామాయణమున లక్ష్మణాదులతో కథ సాగదు. కాని మహాభారతమున భీమార్జునులతోడను, భీష్మద్రోణ కర్ణాదులతోడను కథ సాగుచున్నట్లు స్ఫురించును. భీమార్జునాదులు ప్రతిజ్ఞలు చేయుట - ఆ ప్రతిజ్ఞలు నెరవేర్చుకొనుటయందు బద్ధ బుద్ధులై మెలగుట-ఇట్టి వ్యవహారము భారతమం దధికముగా నుండుటచే ఆయాపరిథులందు వారే నాయకులా యన్నట్లు తోచుట కవకాశమున్నది. కర్ణద్రోణాశ్వత్థామలు కొన్ని పట్టులందు దుర్యోధనుని వెనుకకు నెట్టి తాము విజృంభించుటచేత వారి వారి ప్రాధాన్యము కొట్టవచ్చినట్లు కనుపించుచున్నది. అందువలన భారతము బహునాయకమను భ్రాంతికి వీలుకలిగించుచున్నది. ఇట్టి భ్రాంతిలోనై రాజశేఖరుడు మహాభారతము బహునాయకమనెనో యో మో, భారతమునకు ధర్మరాజొక్కడే నాయకుడు కనుక రాజశేఖరుని మాటను పైన వివరించిన యర్థమునవే గ్రహింపవలయును.

ఈ విషయమున మరియొక విధముగా నిట్లు విచారింపవచ్చును. రామాయణము వ్యక్తి ప్రాధాన్యముగల యితిహాసము. మహాభారతము క్రియాప్రాధాన్యముగల యితిహాసము. రామాయణ ప్రారంభ మిట్లైనది :

"కోన్వస్మిన్సాంప్రతం లోకే గుణవాన్ కశ్చవీర్యవాన్
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః
ఏ తదిచ్ఛామ్యహం శ్రోతుం, పరం కౌతూహలం హిమే,
మహర్షే త్వం సమర్థోఽసి, జ్ఞాతుమేవ విధం నరమ్"—

ఆయా లక్షణలక్షితుడైన వ్యక్తి యెవరని వాల్మీకి నారదు నడిగినాడు. అట్టివాడు శ్రీరామచంద్రుడని నారదుడు చెప్పినాడు. రామకథయే రామాయణమైనది. శ్రీరామచంద్రుని సర్వోదాత్త లక్షణములు నిరూపించునుద్దేశముతో రామాయణము పుట్టినది. మరి భారతము విషయమువేరు.

"కురూణాం పాండవానాంచ భవాన్ ప్రత్యక్షదర్శివాన్
తేషాం చరితమిచ్ఛామి కథ్యమానం త్వయా ద్విజ.
కథం సమభవద్భేద స్తేషామక్లిష్ట కర్మణాం,
తచ్చ యుద్ధం కథం వృత్తం భూతాంతకరణం మహత్"

అని జనమేజయుడు కౌరవపాండవుల చరిత్రమును గూర్చి వ్యాసుల వారి నడిగినాడు. కౌరవ పాండవులు మొత్తము నూఱైదుగురు. అందులో ఎవరు ప్రధానులు? ఎవరనుకాదు. అందరును ఒకటియే. భారతయుద్ధమువఁన వారందరును చరిత్రకెక్కిరి. యుద్ధమునకు కారణము జ్ఞాతి వైరము. అందుకే జనమేజయుడు 'తేషాం చరిత మిచ్ఛామి' యని వెంటనే "కథం సమభవ ద్భేదః తేషాంచ యుద్ధం కథం" అన్నాడు. అనగా కౌరవ పాండవులలో నెవరికి ప్రాధాన్యము వచ్చినను ఆభేదము పుట్టుటకు వలసిన క్రియాపరత్వమువలన రావలెను. ఆ యుద్ధ మట్లగుటకు తగినయుద్యమ క్రియాపరత్వమువలన రావలెను. మొదటి దాని విషయమున దుర్యోధనుడు ప్రధానుడు; రెండవదాని విషయమున ధర్మరాజు ప్రధానుడు. వారు ప్రధానులనుట వారి వెనుక వారివంటి వారు మరికొందరున్నారని యర్థము. కర్ణశకుని దుశ్శాసనులు దుర్యోధనుని వెనుకనున్నారు. శ్రీకృష్ణార్జునులు ద్రౌపది మొదలైనవారు ధర్మరాజు వెనుకనున్నారు. రామాయణమున శ్రీరామునకు వెనుక మరియొక డట్టివాడులేడు. శ్రీరాముడు స్వయంసంపూర్ణుడు. అతని మహోదాత్తతను నిరూపించుటకు శ్రీమద్రామాయణము పుట్టినది. కౌరవపాండవుల ప్రవృత్తిని నిరూపించి స్థాపించుటకు మహాభారతము పుట్టినది. అందువలన రామాయణము వ్యక్తిప్రాధాన్యము కలదనియు, మహాభారతము క్రియాప్రాధాన్యము కలదనియు చెప్పవచ్చును. వ్యక్తి ప్రాధాన్యముగల గ్రంథమున వ్యక్తి ప్రకాశమునకు వచ్చినట్లు క్రియాప్రాధాన్యముగల గ్రంథమున వ్యక్తి ప్రకాశమునకురాడు. క్రియాప్రపంచము బహుప్రకారము. అని బహుజనముల నాశ్రయించియుండును. భారతమునందట్లేయున్నది. అందువలననది బహునాయకమన్న భ్రాంతినికలిగించుట కనువుగానున్నది. రామాయణమునందట్టి భ్రాంతికలుగుట కవకాశమేలేదు. కనుక నది యేకనాయకమని స్పష్టముగా కనుపించుచున్నది. ఈ విధముగా రాజశేఖరుని యాంతర్యము నర్థముచేసికొన్నగాని యాతడుచెప్పినది సమన్వయముకాదు.

మరియొక శంక. రాజశేఖరుడు రామయణమునుగూర్చి యే పరిక్రియాశబ్దమును వాడెను. మరి క్రియాప్రాధాన్యము రామాయణమునందే కలదా? మొత్తముమీద ఈ పరిక్రియా పురాకల్పశబ్దముల కర్థము సరిగా తెలియుటలేదు. రాజశేఖరు డితిహాసమునుపవేదములలో కలిసి చెప్పినాడు. ఇతిహాసమును అర్థవాదముగా చెప్పుటకూడ కలదు.

భోజుడు శాస్త్రేతిహాసమును నిర్వచించినది స్పష్టముగానున్నది. అది మహాభారతమున కన్వయించుచున్నది కూడ. ధర్మార్థకామమోక్షరూప చతుర్విధపురుషార్థములను వినివేశింప జేసినచో నది శాస్త్రేతిహాసమగునను తాత్పర్యము నాతడు స్పష్టముగా ప్రకటించినాడు. శాస్త్ర మనగా శాసించునది, శాసింపబడునది బుద్ధి. బుద్ధియొక్క ప్రవృత్తిని ధర్మార్థకామమోక్షము లందు శాసించునది శాస్త్రము. ఇతిహాసమునందట్టి శాస్త్రమునకు ప్రమేయముకలిగినచో నది శాస్త్రేతిహాసము. ఇతిహాసమున ప్రమేయమనగా ప్రథానేతివృత్తమున కుపబలకముగానని యర్థము. ప్రథానేతి వృత్తము ప్రథాన పురుషునిబట్టి యుండును. అతడే నాయకుడు. మహాభారతమున నాయకుడు ధర్మరాజు. ధర్మరాజుబుద్ధి, ధర్మార్థకామమోక్షములందు శాస్త్రమగుట మహాభారత మున ప్రత్యక్షముగానున్నదిగనుక అది శాస్త్రేతిహాసము. రామాయణమున నిట్టి శాసనములేదు. ఎందుకన రాముడు శ్రీమహావిష్ణువు. ఆయనయే సర్వమును శాసింపగలవాడు. ఆయనను శాసించుటలేదు. ధర్మరాజు యమని యంశమున పుట్టిన మానవుడు. మానవులకు రాగద్వేషము లుండును. రాగద్వేషములతోడి ప్రవృత్తికలవారి బుద్ధులను శాసించుటకే శాస్త్రము పుట్టినది. భారతమునగల శాస్త్రమధికముగా ధర్మరాజుబుద్ధిని శాసించునదియే.

ద్రోణపర్వమున అభిమన్యుడు మరణించినంత వాని యందలి యనురాగమున ధర్మరాజు దుఃఖపరీతచేతస్కుడగును. యుద్ధక్రియనుండి నివృత్తుడు కాగోరును. అతడటుల కాకుండ చేయుట కచట కొంత శాస్త్రము ప్రవేశించినది. యుద్ధమైపోయినంత అఖిలజ్ఞాతివధయే ఫలితముగా కని పించుటతో ధర్మరాజు రాజ్యమొల్లనివాడై తిరిగి యడవులకు పోగోరును. ఆతని నాప్రయత్నము మండి నివర్తింపజేయుటకు శాంత్యనుశాసనాది పర్వముల రూపమునకొంత శాస్త్ర గ్రంథము పుట్టినది. ఆరణ్యపర్వమందును ధర్మరాజు చిత్తమును శాసించుటకే శాస్త్రగ్రంథము పుట్టినది. మహాభారతనాయకుడైన ధర్మరాజు చిత్తవృత్తులను శాసించుటకే భారతమున అటనట శాస్త్రము పుట్టినది. అందువలన మహాభారతమును శాస్త్రేతిహాసముగా చెప్పవచ్చును. పరిశేష న్యాయమున రామాయణమును కావ్యేతిహాసమనవచ్చును.

రాజశేఖరుడొనర్చిన విభజనకంటెను పెట్టిన పేర్లకంటెను భోజుడితిహాసమును విభజించి పెట్టిన పేర్లు రెండును స్పష్టముగానున్నవి. మిక్కిలి యర్థవంతములుగానున్నవి కూడ. అందు వలన నితిహాసము కావ్యేతిహాసము - శాస్త్రేతిహాసమని ద్విధాభూతము. రామాయణ మహా భారతములందుకు క్రమముగా నుదాహరణములు.

## III

పాశ్చాత్యులు కూడ ఇతిహాసమును రెండు విధములుగానే విభజించిరి. 1. Authentic Epic 2. Literary Epic. వీనికే 1. Primary Epic 2. Secondary Epic అనియు 1. Epic of growth 2. Epic of Art అనియు మరికొందరు పెట్టిన పేర్లు.

పాశ్చాత్యులు నిర్వచించిన మొదటి తీరు ఇతిహాసము లక్షణమిది. అది సంపూర్ణముగా నొక రచయిత యొకసారి ప్రవాసిన గ్రంథముకాదు. అది కొంతకాలమూరక వినిపించుటవలననే

ప్రచారమునందును. అందువలన కాలక్రమమున దానిలో ననేక విధములైన మార్పులు కూర్పులు జరుగుచుండును. ఆ తరువాతి కాలమున నెప్పుడో దానికి లిఖితరూప మేర్పడును. ఒకవేళ దానికొక ప్రాతప్రతియున్నను అది శ్రవ్యమగుటయే దాని లక్షణము. ఇట్టి లక్షణము మహాభారతమందున్నది ఆ లక్షణమున కందే ప్రమాణవాక్యములున్నవి. వ్యాసుడు వైశంపాయనాదులకు భారతమును చెప్పినాడు. వా రాయా లోకములకుపోయి తాము గురుముఖత విన్నదానిని వినిపించినారు జనమేజయునకు వైశంపాయనుడు భారతమును వినిపించినాడు. వినుపించుచుండగా ఉగ్రశ్రవసుడు వినిపోయి శౌనకాదులకు వినిపించినాడు. ఆ తరువాత ఎప్పుడో మహాభారతము లిఖితరూపమెత్తినది. వ్యాసుడేమి చెప్పినాడో వైశంపాయనుడేమి వినిపించినాడో, ఉగ్రశ్రవసుడేమి విన్నాడో శౌనకాదుల కేమి వినిపించినాడో ఇదమిత్థముగా చెప్పుట అంత సులభముకాదు. వైశంపాయనుని వలన కొంతగ్రంథము భారతమున చేరినది. ఉగ్రశ్రవసునివలన మరికొంత గ్రంథము చేరినది. వీరుగాక మరియు నెవరెవరెంత గ్రంథము పెంచినారో మనకు తెలియదు. పెంచినది మాత్రము నిజమనుట కవకాశములున్నవి. కనుక మహాభారత మొకరి చేతిమీదుగా వ్రాయబడినది కాదు. అది వ్రాయకపూర్వము రెండుచోట్ల వినిపింపబడినది. భారతమందున్న గణేశ వృత్తాంతము భారతమును వ్యాసుడు వ్రాయలేదను టకు నిదర్శనము. అది వ్రాయబడకపోవుట వలననే తరువాత తరువాత పెరిగి బృహద్గ్రంథమైన దనియు, విషయ విన్యాసమందును మార్పులు కలిగినవనియును, భారతమును వల్లెవేసి జ్ఞాపక మును పురస్కరించుకొని పలుమంది పలుతావుల వినిపించుటవలననే విషయమున మార్పులు కూర్పులు కలిగినవనియు డాక్టరు సూక్తంకర్ గారు వ్రాసినారు. వీని నన్నింటినిబట్టి చూడగా మన సంస్కృత మహాభారతము **Primary Epic** అగుచున్నది.

పాశ్చాత్యులు పేర్కొనిన **Secondary Epic** లక్షణ మిట్లున్నది అది వినుటకుగాక చదువుట కుద్దేశించినది. అది ఏకకర్తృకము దానిలో కావ్యశిల్పరూపమైన నిబిడబంధముండును. మిగిలిన లక్షణము లన్నియు **Primary Epic** లో నెట్లో ఇందును అట్లే. మహాభారతమును **Primary Epic** అన్నాము కనుక రామాయణమును **Secondary Epic** అనవచ్చునా? రామాయణముకూడ ఒక్క వాల్మీకియే వ్రాసినది కాదని కొందరందురు. ఐనను భారతమున కంటె రామాయణము నిబిడరచనాబంధము కలది. ఇతిహాస లక్షణమగు సుదీర్ఘకథ, పెద్ద యుద్ధము, ధర్మ సంస్థాపనము, మొదలైన వన్నియు రామాయణ మందున్నవి. అందువలన రామాయణ మితిహాసమే. **Secondary Epic** కు మరియొక పేరు **Epic of Art**. ఈ యర్థము భారతముకంటె ఎక్కువగా రామాయణమునకే పట్టుచున్నది. నిర్మాణ వైదగ్ధ్యమును బట్టి చూచినచో రామాయణమును కావ్యేతిహాస మనవచ్చును. నిజమునకు భోజుడు రామాయణమును కావ్యేతిహాస మనకపోయినను సమన్వయ దృష్టిని విషయ విచారణ చేసినచో అనవచ్చుననియే తోచుచున్నది. అందువలన పాశ్చాత్యుల విభజననుసరించి మహాభారతము **Primary Epic** రామాయణము **Epic of Art.**

కావ్యేతిహాసము **Primary Epic** ఆదర్శముగాగొని నిర్మితమగునను భావము పాశ్చాత్యులకున్నది. ఆ దృష్టితో చూచినచో ఆంధ్రమహాభారతమును సంస్కృత మహాభారతము

ననుసరించి వ్రాసిన దగుటచేత -కావ్యేతిహాస మనవచ్చును. వ్రాసినంతవరకొకే కవి వ్రాయుట-కావ్యశిల్ప మధికముగా గలిగి నిబిడబంధముతోనుండుట మొదలైన Epic of Art కావ్యేతిహాస లక్షణములు ఆంధ్రభారతమునకు పట్టుచున్నవి. ఐనచో సంస్కృత రామాయణము ఆంధ్రభారతము ఒక జాతి గ్రంథములా ? ఇదియు నందరకు సమ్మతముకాదు.

మొత్తముమీద పర్యవసానము నిట్లు తేల్చి చెప్పవచ్చును. ఇతిహాసము నొక కావ్య ప్రభేదముగా భారతీయులును పాశ్చాత్యులును భావించుచున్నారు. ఇరువురును ఇతిహాసమును రెండు విధములుగానే విభజించినారు. భారతీయాలంకారికుల వచనము ననుసరించి భారతము శాస్త్రేతిహాసము. పాశ్చాత్యుల పద్ధతి ప్రకారము భారతము Primary Epic. వారి వారి వాక్యముల ననుసరించి ఒక్క రామాయణమునే స్పష్టముగా కావ్యేతిహాసమని కాని Epic of Art అని కాని చెప్పుటకు వీలగుటలేదు. రామాయణము మాట యెట్లున్నను భారతము మాత్రము నిస్సందేహముగా శాస్త్రేతిహాసము. ఆంధ్రమహాభారతము ప్రయత్నముమీద కావ్యేతిహాసముగా రచితమైనది. సంస్కృత భారతమునన్న దానికంటె అధిక కావ్య నిర్మాణ శిల్పమును ప్రవేశపెట్టి శాస్త్రేతిహాసమును కవిత్రయము వారు శ్రద్ధాళువులై కావ్యేతిహాసముగా మలచుటకు యత్నించినారన్నమాట. ఇట్లనుట సంస్కృత మహాభారతమునకంటె ఆంధ్ర మహాభారతము శ్రేష్ఠమైనదని యర్థముకాదు. ఆ రెండింటికిని నిర్మాణమునందు భేదమున్నదని మాత్రమే యర్థము. అందువలన సంస్కృత మహాభారతము శాస్త్రేతిహాసము; ఆంధ్రమహా భారతము కావ్యేతిహాసము. కవిత్రయమువారును అప్పకవివంటి లాక్షణికులును మహాభారత మును ఇతిహాసముగానే పేర్కొన్నారు.

## IV

మహాభారతముయొక్క శాస్త్రేతిహాసమహనీయతకు దోహదము చేసినవి సాధారణ మైన ఉపమా రూపకాద్యలంకారముల వినియోగము, ప్రవాహవేగముగల శైలి, అనుష్టుప్ఛం దము, నాతిదీర్ఘములైన సమాసములు, శబ్ద చిత్రములు, శ్రవణసుభగత్వము, మీదుమిక్కిలి రక్తమాంసములతోకూడిన చైతన్యవంతమైన సజీవ వాస్తవిక పాత్రలు. ఇతిహాసకర్త మహా భారత మందలి పాత్రలనెట్లు సర్వాంగ సుందరములుగా మలచినాడో యించుక పరిశీలింతము. ధర్మాధర్మములకు క్రమముగా ప్రతినిధులైన పాండవులొక తీరువారు; కౌరవులింకొక తీరు వారు. పాండవులందొక్క భీముడుతప్ప తక్కిన వారందరొకతీరువారు. భీముడు కొంచెము మోటు; తొందరపాటెక్కువ. ఈర్ష్యాసూయలు మూర్తిభవించినవారు కౌరవులు. మొత్తము మహా భారతమున పేర్కొనదగిన పాత్రలు భీష్ముడు, ధృతరాష్ట్రుడు, శకుని, ద్రోణుడు, కర్ణుడు, దుర్యోధనుడు, ధర్మరాజు, ద్రౌపది మొదలైనవారు. ధర్మరాజు ఆత్మసంయమనము కలవాడు. భీముడు వెనుకముందాలోచనలేనివాడు. అర్జునుడు మహావీరుడు. కర్ణుడు దురహంకారి మరియు దానగుణము కలవాడు. దురోధనుడు ఈర్ష్యాసూయలతో కూడిన స్వాభిమానము, స్వోత్కర్ష గలవాడు. ధృతరాష్ట్రుడు వెన్నెముక లేనివాడు. ద్రౌపది ముఖ్యముగా పతివ్రత; ధైర్యసాహసములు కలది, మర్యాద తెలిసినది.

CENTRAL LIBRARY

ఈ యందరిదొక యెత్తు భీష్ముని దొక యెత్తు. మానవత్వము సంపూర్ణముగా పరిపక్వమునకు వచ్చినప్పుడు భీష్మునివంటి వాడొక డుద్భవిల్లును. భీష్ముడు మహాభారతమునకు మూలస్తంభము. ఆతడు రాజ్యాధికారము కలవాడు; గొప్ప యుద్ధవీరుడు. ధర్మాధర్మములు రాజనీతి ఆతకిని తెలిసినంతగా ఇతరులకు తెలియవు. ఆతని జీవితము మహాభారతమున విచిత్రమైన అననుకూల పరిస్థితులలో సాగినది. రాజ్యము విషయమునను ఆతడు స్వార్థమును త్యజించియే నడచినాడు. తండ్రికి వివాహముచేయుటకు తా నాజన్మ బ్రహ్మచారి యైనాడు. పాండవులతో కౌరవుల పక్షమున యుద్ధముచేసి పాండవులందలి ప్రీతిభావమునకు బలియైనాడు పాండవుల యందలి ప్రీతియనగా ధర్మమునందలి ప్రీతి.

ధృతరాష్ట్రుడు విచిత్రమైన వ్యక్తి. ఆతనియందు మంచి చెడ్డలు రెండును కలగాపులగముగా నున్నవి. రాగద్వేషముల కతీతుడు కాడు. మనోనిశ్చయము లేనివాడు. మంచిని విడువలేడు; చెడు చేయకుండ నుండలేడు. ఆతనిలోని మంచి చాల దుర్బలమైనది. పాండవుల కన్యాయము జరుగుచున్న ట్లాతనికి అంతరాంతములందు తెలియును తన కుమారుల యనుచిత ప్రవర్తనమును తెలియును. కాని తానా యనుచితము నడ్డలేడు. మహా ప్రళయమువలె యుద్ధము మించుకొనిరాగా విధివిలాసమని విలపించును. మంచి చేయవలయునన్న అభినివేశము కలవాడుకాదు. చెడుగు నెదుర్కొన వలయునన్న పట్టుదల కలవాడును కాదు. అందువలన కొడుకుల నేమనలేక పోయెను. తమ్ముని కుమారులపై వాత్సల్యము లేనివాడును కాదు. పాండవులు వారణాసిలో లాక్షాగృహమున మరణించినారని విని ఆత డెంతగానో విలపించెను. భీష్మ ద్రోణ విదురాదులు పాండవుల కన్యాయము జరుగకుండ చూడవలసినదిగా నెంతచెప్పినను ధృతరాష్ట్రుడు వినడు. తా నా పని చేయజాలననికూడ చెప్పును. ఆతనికి పాండవులందు భీముడన్న భయము. భీమునికిగూడ ధృతరాష్ట్రునిపై అంతకోపమే. ఈ యిరువురకున్న పరస్పర ద్వేషము స్త్రీపర్వమును ఆశ్రమవాస పర్వమునను ఇతిహాసకర్త వ్యక్తీకరించినాడు. తానొనర్చిన తప్పిదమును భీముడు క్షమించడని ధృతరాష్ట్రునకు తెలియును. తన నూర్గురు కొడుకులను చంపినాడన్న కోపము భీమునిపై కలదు. అందుకే భీముని తన కౌగిలిలోనలిపి చంప ప్రయత్నించినాడు. తన కొడుకులుచేసిన దుర్మార్గమాతని మనస్సును పట్టుకొని పీడించుట యట్లేయున్నది.

విదురుడు ధృతరాష్ట్రుని సోదరుడుగా చెల్లుచున్నను ఆతని జన్మాదికము కర్ణుని జీవితమువంటిది. కాని కర్ణుడు తన జీవితమున నెట్టి కష్టముల నెదుర్కొన్నాడో విదురుడు తన జన్మాదిక లక్షణముచేత నట్టి కష్టపరంపర నెదుర్కొనవలసిరాలేదు. విదురుడు నిర్భయుడు మరియు ధర్మమున బద్ధబుద్ధి. పాండవులు ధర్మమార్గవర్తనులనియు వారిపక్షమున న్యాయమున్నదనియు విదురుడు గాఢముగా నమ్మినవాడు. అవకాశము లభించినపుడెల్ల ఆ విషయమాతడు ధృతరాష్ట్రునికి చెవినిల్లుకట్టుకొని బోధించినాడు. విదురుడు కూడ యమధర్మరాజు అంశమున పుట్టినవాడే. ఆశ్రమవాస పర్వమందాతడు శరీరమును త్యజించి తేజోరూపమున ధర్మరాజులో ప్రవేశించినాడు. చిత్రమేమన ధృతరాష్ట్రుడు విదురుని మాటలు పాటింపకున్నను మాటిమాటి కాతని పిలిపించుకొని కాలక్షేపము చేయజూచును. విదురుడు ధృతరాష్ట్రుని నిందించి పలికి కూడ ధర్మోపదేశము చేయును.

కర్ణుడు మరొక చిత్రమైనవ్యక్తి. ఏ మార్గమున తనకు నాశనమున్నదని తెలియునో ఆ మార్గముననే ఆతడు ప్రయాణము చేయును. పాండవులతో యుద్ధము కూడదని ఆతనికి తెలియును. ఆ యుద్ధములో పాండవులు గెలుతురనియు తెలియును. దుర్యోధనుడు చేయునది న్యాయవిరుద్ధమనియు తెలియును. అయినను దుర్యోధనుని పక్షమాతడు విడువడు. ఆతని నామార్గమునుండి తప్పించుటకు శ్రీకృష్ణుడు ప్రయత్నము చేసినాడు. కుంతియు ప్రయత్నించినది. ఆ యిరువురును మహాప్రళయ ఝంఝల వంటివారు. కాని కర్ణుడు మహామేరువువలె నచలుడుగా తనను తాను నిలువద్రొక్కుకొనెను. ఒకవిధముగా కర్ణుడు విధివంచితుడు. తల్లిచేత కూడ వంచితుడు. తెలిసితెలిసి మిత్రుని కొరకు మృత్యువును వరించిన స్నేహశీలి యాతడు.

ఇట్లే మహాభారతమున మిగిలిన పాత్రలన్నియును రక్తమాంసములతో చైతన్య వంతములై కనిపించును. ధర్మరాజు - ద్రౌపది ఒకరిని మించినవారు మరొకరు కావ్యపరిభాష యందు భారతమునకు వారు నాయకత్వము వహించువారు.

## V

మహాభారతము దేశీయులను విదేశీయులను చాల కాలమునుండి ఆకర్షించుచున్నది. అది కేవలమొక సింహాసనము కొరకు జరిగిన యుద్ధము మాత్రమేనా? అట్టి యుద్ధకథ యందింత కాలము అభిరుచి నిలిచియుండునా? మహాభారతమందలి పాత్రలు చిత్రములై నందువలన ఇంతకాల మింవరు దానియందు ప్రీతిగలవారై యున్నారా? ఇంతకన్న ముఖ్యమైనదేమైన కలదా? లేనిచో నది సార్వజనీనము సార్వకాలికము కాగల్గునా?

ఆదిపర్వములో మహాభారత పాత్రలేయే దేవాసురాంశలతో జన్మించినారో చెప్పబడినది. దేవాసురులు తమతమ యంశలతో మానవులను జన్మింపజేసి వారిచేత ఇంతఘోరమైన యుద్ధము చేయించి వారిని నాశనము చేయింపవలసి వచ్చిన యవసరమేమి? భూలోకమున రాజులు దుర్మార్గులైనారు ప్రజలు అపవిత్రులైనారు. అధర్మము పెచ్చుపెరిగినది. అందువలన భూదేవి ఆర్తినిపొంది శ్రీ మహావిష్ణువును ప్రార్థింపగా నా పరాత్పరుడు భూభారమును మాన్పుటకును దుష్టులను శిక్షించుటకును శిష్టులను రక్షించుటకును అవతరించెను తనపనికి సహాయ భూతులుగా నుండుటకు దేవాసురులను తమతమ యంశములతో మానవులుగా జన్మించునట్లు చేసెను. ఇది మహాధర్మ సంస్థాపనార్థము జరిగిన కథ. అట్టి కథ నీ మహాభారతము చెప్పుచున్నది అందువలన దీనిని కేవలము హస్తినాపుర రాజ్యసింహాసనమునకై పోరాటముగా మాత్రమే భావించరాదు. దీని వెనుక దేవతలు మహర్షులు, రాజర్షులు, రాక్షసులు మొదలైన అతిమానుష శక్తులవారున్నారు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు శ్రీకృష్ణుడుగా జన్మించి ఈ మహానాటకమున నొక కీలకపాత్ర నిర్వహించినాడు. అయన తన భగవల్లక్షణమును మహాభారతమున రెండు మూడుసార్లు ప్రత్యక్షీకరించి చూపినాడు. దుష్టులైన కౌరవులను వారి పక్షమువారిని హత మార్చుటకును, శిష్టులైన పాండవులను వారి పక్షమువారిని సంరక్షించుటకును శ్రీకృష్ణుడు

తాను భగవంతుడన్న విషయము పూర్తిగా తెలిసినవాడై మెలిగినాడు. ఆయన విధానమును మహాభారతము వివరించుచున్నది.

ఒకవిధముగా మహాభారతమందలి సంఘర్షణము ఒక కాలమునకు ఒక దేశమునకు పరిమితమైనది కాదు. ఈ సృష్టియందు ఆద్యంతముగా ఒకరి యాస్తిని మరియొకడు కాజేయ జూచు భావము వ్యాపించియున్నది. ధర్మరాజాదుల రాజ్యభాగమును దుర్యోధనుడు కాజేయ వలెనని సంకల్పము కలవాడు. అట్లుకానిచో నీ కథయేలేదు. ఈ ప్రపంచకథ మూడువంతులకు పైగా పరపీడన పరాయణత్వముతో నిండియున్నది. భారతకథ ద్వాపర యుగాంతమునాటిది. కలియుగమున మానవుల యందిట్టి ప్రవృత్తిని మనము చూచుచునే యున్నాము. అందువలన మహాభారతమున సంఘర్షణకు మూలభూతమైన భావలక్షణమేది కలదో అది త్రికాలాబాధ్యమైన సత్యము. అది నిన్నయుండినది నేడున్నది. రేపును ఉండును.

భారతమునకు నాయకుడైన ధర్మరాజు ధర్మమూకారము దాల్చినవాడు. మహాభారతమందాతడు ధర్మరాజు ధర్మసుతుడు, ధర్మసూనుడు మొదలైన పేర్లతోడనే ఎక్కువగా వ్యవహృతుడు. ఆతనికి యుధిష్ఠిరుడను పేరున్నను దాని వాడుక తక్కువ. ఇతిహాసకర్త తానే ముఖ్యప్రయోజనమును మహాభారత రచనద్వారా సాధింప నిశ్చయించుకొన్నాడో ఏతత్ప్రయోజనమైన ధర్మ సంస్థాపనమునకు మూలస్తంభముగా నిలిపిన నాయకపురుషుని ధర్మశబ్దముతో కలిపి పేర్కొనుటయే సముచితముగా భావించినట్లు కనిపించుచున్నది. ధర్మరాజు యక్షప్రశ్నలకు సమాధాన మిచ్చుటకూడ ఆయన ధర్మమయత్వమునకే నిదర్శనము. పాండవులలో మిగిలినవారి కట్టి ధర్మప్రపంచజ్ఞానము లేదు. వ్యాసుడు ధర్మప్రతిపాదనార్థము రచించిన భారతేతిహాసమున నాయకపురుషుని ధర్మరాజనుటలో గల విశేషము నిట్లే భావింపవలయును.

ఇంకొక దృష్టితోకూడ మహాభారతమును పరిశీలింపవచ్చును. దేవాసురవైరము సృష్ట్యాదినుండియు కలదు. ఈ యితిహాసమున సంఘర్షించిన యిరుపక్షములును దేవాసురాంశలతో పుట్టినవారు. దేవాసుర సంఘర్షణమే మహాభారత యుద్ధము. ఆరణ్యపర్వమున ఘోషయాత్రా సందర్భమున దైత్యులు రాక్షసులు రాజవంశములలో పుట్టి దుర్యోధనునకు సహాయము చేయనున్నారనియు దానవులును అందుకొరకే భూమినవతరించిరనియు చెప్పియున్నది. మంచి-చెడ్డలు. పుణ్య-పాపములు దేవాసురలక్షణములు పరస్పరము సంఘర్షింపగా భారతమైనది. ఇతిహాసమున నిరుపక్షముల వారికిని పెట్టినపేర్లను పరికించినచో ఇతిహాసకర్త ఈ సృష్టివైచిత్రమును ప్రదర్శించుట కెంత జాగ్రతపడినది తెలియును.

భగవదవతారమైన శ్రీకృష్ణుడుండుటవలన మహాభారతము గౌరవమెక్కువైనది. శ్రీకృష్ణుని భగవల్లక్షణమును మహాభారత మాద్యంతములు జాగ్రత్తగా కాపాడుకొనుచునే యున్నది. భగవంతుడున్నాడు కనుకనే ధర్మసంస్థాపనము జరిగినది. ఆయన అందుకొరకే యవతరించుచుండును.

"యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం.
పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం
ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే."—

కలికల్మషము నీవిధముగా భగవంతుడు తొలగించినాడు. నిజమునకు భారతయుద్ధ మంతయు చేసినది భగవంతుడే. కాని ఆయన చేసినట్లు కనిపించడు. అందువలన అర్జునుడు మహాభారత యుద్ధము చేసినవాడైనాడు.

భారతము నాయకుడు ధర్మరాజు. ధర్మరాజు ధర్మము భగవంతు నాశ్రయించి యుండును. ధర్మరాజు యుద్ధము చేసినది తక్కువ. ద్రోణపర్వములో నొకమారు శల్య పర్వములో నొకమారాతడు యుద్ధమొనర్చినాడు. ఆయన యుద్ధమునకు దిగినది తనబలమును గాని తన తమ్ముల బలమునుగాని చూచుకొని కాదు. భగవద్బలమును నమ్ముకొని దిగినాడు. యుద్ధములో ధర్మరాజు జయించినాడు. అనగా ధర్మము జయించినది, భూభారము తగ్గినది. ప్రపంచమును ధర్మము పాలించుట కవకాశ మేర్పడినది. ధర్మరాజు అశ్వమేధము చేయుట కదియే యర్థము. అధర్మమును జయించి ధర్మము సార్వభౌమాధికారము నెరపుటకు అశ్వ మేధ ముపలక్షకము.

మహాభారతము ధర్మముతోబాటు అర్థకామమోక్షములను గూడ వ్యాఖ్యానించి నది. పురుషార్థములలో మోక్షము పరమైనది. ఈ పరమార్థమును నిరూపించుటవలననే మహాభారతమున శాంతిరస మంగిరసమైనది. యుద్ధమైనప్పటినుండి పాండవులు మోక్షాభిముఖ మైన ఉపశమిత చిత్తవృత్తులు కలవారైనారు. పరమేశ్వరుడైన భగవంతుడు మోక్షోపాయ ముగా గీతల నుపదేశించినాడు. భగవంతు డొనర్చిన యుపదేశము అర్జునుని తత్కాలమున యుద్ధోన్ముఖుని చేసినది. ఆ తరువాత మోక్షపథగామిని చేసినది. వాసుదేవ పరబ్రహ్మము శ్రీకృష్ణుడుగా నింతయుపదేశము చేయుటచేత భారతపరమార్థము మోక్షప్రదర్శనమే యని చెప్పవలెను. మానవజీవితము పరిపూర్ణము కావలెనన్నచో అన్ని పురుషార్థములు అవసరమై నంత సాధింపబడవలెను. మానవజీవితము కర్మరూపమున కొనసాగుచున్నది. కర్మాతీతమై మనుగడలేదు. అట్టికర్మ మానవునకు బంధహేతువు కాకుండచేసి చూపుటకు భగవద్గీత - మహా భారతము తీవ్రముగా కృషిచేసినది. బంధహేతువు కాని కర్మయే ధర్మము. ఈ యర్థమును ప్రపంచించి చూపుటకే వనపర్వము శాంతిత్రయము సాగినవి. ఈ పరమార్థమును గ్రహింపని వారు అవి ప్రక్షిప్తములనియు అధికపాఠములనియు తరువాతి కాలమున చేరినవనియు అందురు. అది నిజముకాదు సకలపురుషార్థసాధనముగా వ్యాసభగవానుడు భారతమును తీర్చిదిద్దినాడు. మానవజీవితముయొక్క ఇహపరములు రెండును మహాభారతమున ప్రదర్శితమైనవి. ఇహము సంఘర్షణ. పరము మోక్షము; ఇహమును కాదని పరమును సాధించుటను మహాభారతము చెప్పదు. ఇహమునుండియే పరము. సంఘర్షణము నుండియో మోక్షము.

## VI

ధర్మాధర్మములనే నీతి యవినీతి యనవచ్చును. మహాభారతము అవినీతి రూపుమాసి పోవుటను నీతివిజయమును నిరూపించినది. భారతేతిహాసము పాఠకులను లేదా శ్రోతలను సత్యమునకు న్యాయమునకు నీతికి మంచికి అభిముఖులుగా చేయుటకై యొనర్చినప్రయత్నము చాల గొప్పది. ఏ యుపకథ చెప్పినను, ఏ పాత్రకదలిక చూపినను ఏ ధర్మముపదేశించినను పాఠకుల విషయమున నీ ప్రయోజనమును సాధించుటను ఇతిహాసకర్త విస్మరించలేదు.

శ్రీకృష్ణార్జునులను జాగ్రత్తగా అర్థముచేసి కొనవలయును. వారు నరనారాయణులు, శ్రీకృష్ణుడు నారాయణుడు, అర్జునుడు నరుడు, నారాయణుడు పరమేశ్వరుడు; నరుడు మహర్షి; అనగా మనుష్యుడు, మనుష్యుడు జీవాత్మ. పరమేశ్వరుడు పరమాత్మ: పరమాత్మసన్నిధి జీవాత్మకు విజయహేతువు. శ్రీకృష్ణుని సహాయమర్థించుటకు దుర్యోధనార్జును లేక కాలమున పోయిరి. కాని దుర్యోధనుడు సైన్యమును అర్జునుడు శ్రీకృష్ణుని కోరుకొన్నారు. పరమాత్ముడర్జునుని పక్షమున చేరుటతో విజయమర్జునునకు కలిగినది. అర్జునుడు పురుషకారము. శ్రీకృష్ణుడు దైవసహాయము. అందుకే యాపురుషకారము ఫలించినది.

మహాభారతమున నే దైవీ ఆసురీ శక్తుల సంఘర్షణము ప్రపంచితమైనదో అది వ్యక్తుల మధ్యనే కాక వ్యక్తి నిష్ఠమైకూడ ఉండును. అంతశ్శత్రువులు - కామక్రోధలోభ మోహమద మాత్సర్యము లెప్పుడును సత్వమును అణగద్రొక్కుటకే ప్రయత్నించును. ఈ సంఘర్షణము నిత్యము సాగుచునేయున్నది. సత్వమనగా ఆత్మ, ఆత్మ - ధర్మము. ఆత్మ-సత్యము. ఆత్మ-నిజ్ఞానము. అట్టిది నిరంతరము కామక్రోధాదులతో జీవాత్మరూపమున ఘర్షణపడవలసియే యున్నది. ఈ ఘర్షణమే మహాభారతము. అందువలననే ఆత్మస్వరూపమును మహాభారత మావిష్కరించినది. కామక్రోధాదుల లక్షణములను వివరించినట్లుగానే ఆత్మపదార్థ లక్షణ వివరణమును భగవద్గీత ముఖమున మహాభారతముచేసినది. కామక్రోధాదులు ప్రవృత్తిలక్షణము. ప్రవృత్తి దుఃఖహేతువు. దానికి విరుగుడు నివృత్తి. ఈ ప్రవృత్తిని వృత్తులను మహాభారతము కథారూపమున, ఉపాఖ్యానముల రూపమున, వేదాంత విషయరూపమున, ధర్మవిషయరూపమున ప్రతిపాదించినది.

మానవజాతి నావరించియుండు నిరంతర సంఘర్షణ లక్షణమును మహాభారత మితిహాసవస్తువుగా స్వీకరించినది. త్రికాలాబాధ్యమైన యా సత్యమును విస్పష్టముగా వివరించినది. మానవ జీవితమే యొక సంఘర్షణ. అందులోపరితప్తులైనప్పుడే మోక్షమున కర్హతగల వారగుదురు. ధర్మార్థకామ మోక్షములలో నేదియు తక్కుకాదు అన్నింటి నావరించి ధర్మముండవలెను. ధర్మబద్ధమైన యర్థకామముల యనుభవమునుండి విరమించుటయే మోక్షము.

మహాభారతము కావ్యకళావిలాసములను ప్రదర్శించుటకు మాత్రమే పుట్టినదికాదు. ప్రపంచమునకొక యాదర్శమును, ఒకనైతిక మార్గమును చూపవలెనను ప్రగాఢాభిప్రాయముతో

తీర్చబడినదా యితిహాసము. ప్రపంచమనగా జీవితము. జీవితసమస్యలను బహుముఖములుగా పరిశీలించి పరిష్కార మార్గములను సూచించినది. భారతేతిహాసము. ఆదర్శప్రాయమైన మానవజీవిత లక్ష్యమెట్లుండవలెనో నిరూపించినది భారతేతిహాసము. మహాభారతము చూపించిన పరిష్కార మార్గములలో ప్రధానమైనది కర్మమార్గము. ఆది స్వార్థములేని కర్మ నిష్కామ కర్మ –

అసతో మా సద్గమయ
తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతం గమయ

బి. రామరాజు

———

BCZ

A0024102B141

## ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA102B141 |
| పుస్తకం పేరు | ఆంధ్రమహాభారతము04భీష్మ ద్రోణపర్వములు |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 707 |
| పెద్ద సైజు పేజీలు | |
| ఖాళీ పేజీలు | 26, 258, 1704 |
| లేని పేజీలు | 28, 29, 65 |
| తయారు చేసినది | Bhargavi Bhargavi |
| పేజీలు విడదీసినది | anusha |
| స్కాన్ చేసినది | |
| పరీక్ష చేసినది | |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |

CI / B CZ